ఆకుపేర్పు : చూ. పర్యా. నేత. ఆకుతో కప్పటం (కో. 42).

ఆకుబల్ల : పల్చటి గుజ్జుపీట (కో. 12).

ఆకుబెజ్జం : చూ. పర్యా. దొల(1). బండి కుండకు ఆకులు దూర్చడానికి వీలుగా అమర్చిన రంధ్రం (రా. 31).

ఆకురాతి మొల : రాతిని నున్నబరచడానికి పనికివచ్చే ఒక రకం మొల. చూ. చిత్రం 114 (రా. 14).

ఆకురెక్కకిటికీ : పలచని చెక్కలను కిటికీచట్రంలో ఏటవాలుగా విలిచేటట్లు బిగించి వాటిమధ్యగా ఒక కొయ్యను విడువుగా ఉంచి తయారుచేసిన కిటికీ. ఇది కొదిపాటి వెలుతురిస్తుంది. అడ్డపలకలు పైకి కిందికి కొద్దిగా కదులుతాయి. చూ. చిత్రం 202 (కో. 6, 8).

ఆకులపట్టీ : విడువు గీతలపు పక్కలనుంచి పాయలుగీసిన ముగ్గు (రా. 7).

ఆక్కమాను : (ఆకు+కమాను). చూ. పర్యా. తమల పాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగా ఉండి పైచివర మొనదేలిఉండే ఆర్చి. చూ. చిత్రం 232 (తె. 23).

ఆగతి : (<ఆహూతి). చూ. పర్యా. బలి1. శాంతికోసం క్షుద్ర దేవతలకు సమర్పించే వెత్తురు కూడు (రా. 11).

ఆగా : ఆర్చికి పక్కల వచ్చే పెద్దవంపు (కో. 8).

ఆగారం : ఆహారం (తె. 39).

ఆగ్నేయంపారవ : ఆగ్నేయచిక్కున ఇల్లు పెరిగి ఎండెడ మనే పెద్ద దోషం (రా. 3).

ఆంగ్రేజిచౌకోటు : పర్యా. ఫెపాస్‌దర్వాజా. పైపట్టికి కిందిపట్టికి పరడాలు తీసిన ద్వారబంధం (తె. 30,31).

ఆచారం : పర్యా. ఒడుపు, ఒరవడి, జీటు, తగల, తీరు, నికంటువు, నికర్షు, రివాజు, వాడుక, సిష్టం, కట్టుబాటు, మర్యాద (కో. 15; తె. 24; రా. 11, 13, 16).

ఆచుకొను : క్రి. ఉ. ఆసుకొను. భరాయించు, సుకారించు. భరించు (రా. 7).

ఆటగెడ : చూ. పర్యా. అరదండ. తలుపు రెక్కల్లో ఒక దానికి బిగించిన పంగటిలిన కొయ్య, రెండవదానికి కదల డానికి వీలుగా ఉన్న కొయ్యముక్కగల గడియ. చూ. చూ. చిత్రం 186 (కో. 24).

ఆటుమాటు : రెండు వస్తువులను కలపటంలో అటికొంచెం ఇది కొంచెం చేర్చటం (తె. 19).

ఆట్పాళీస్తంభం : ఎనిమిది పలకల స్తంభం (కో. 13, 15, 21).

ఆడకం : గానుగలో నున్నాన్ని పిదుసుచేసే పని (రా.31).

ఆడకర్ర : చూ.పర్యా. ఆడవాసం. మరవాసంలో తగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (కో. 4).

ఆడబద్ద : చూ. పర్యా. ఆడవాసం. మరవాసంలో తగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (కో. 10).

ఆడబందు : చూ. పర్యా. బందు1(1). తలుపు రెక్కలు పిడసలమీద తిరిగేటట్లు చేసే ఇనపబద్ది. ఒక వైపుచుట్టగా వంచి ఉంటుంది. రెండోవైపు తలుపు రెక్కకు బిగించి ఉంటుంది. చూ. చిత్రం 174.5 (కో. 38).

ఆడలంకి : చూ.పర్యా. ఆడవాసం. మరవాసంలో తగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (కో. 14).

ఆడవాసం : ఉ. ఆదోసం, ఆదోసాం. పర్యా. ఆడకర్ర, ఆడబద్ద, ఆడలంకి, దొలసెక్క, పెంటికచ్చు, పెంటి బడి తె, పెంటివాసం. మరవాసంలోతగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (కో. 8,18,20; తె. 2).

ఆడి : గానుగ పట్టి (కో. 13).

ఆడిగ : చూ. పర్యా. పరంకొమ్మ. బండిచట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (రా. 20).

ఆడిగసట్టం : ఏటుకోలు, చెక్రం, చోనెమొద్దు, పోగా మిగిలిన చట్రం. ఏటుకోలు బండిది(రా.18).

ఆడించినసున్నం : చూ. పర్యా. గానిగసున్నం. గానుగ లిప్పి దిగుడు, మెత్తదనం కలిగించిన సున్నం(రా.1,7.)

ఆడుబట్ట : చీరె (తె. 37).

ఆతా : పర్యా.జాగా, లేసు. ఇల్లు కట్టే స్థలం, అందుకుతగిన చోటు (కో. 5).

ఆద : విచారం, జ్ఞాపకం, ఆలోచన (రా. 5).

ఆదా : చూ. పర్యా. అర్ద. రెండోవంతు (తె. 30, 31,34 36, 38).

ఆది : చూ. రూ. పాచి[3] (కో. 15).

ఆనప : పర్యా. ఆనిగం. 'ఆనుగు, సొర,సొర్ర'అని కూడా పిలువబడే తీగ. కాయలు తినడానికి పనికి వస్తాయి. తీగ పూరిళ్ల కప్పుమీద అల్లిక పెడ్తారు. Bottle-gourd (creeper), White pumpkin, *Cucurbita lagenaria*, Br., *Lageria vulgaris*, Sank. (కో. 9).

ఆనిగం : (విణ. ఆనిగపు—). చూ.పర్యా. ఆనప.'ఆనుగు, సొర, సొర్ర' అనికూడా పిలవబడే తీగ. కాయలు తినడానికి పనికివస్తాయి. తీగ పూరిళ్ల కప్పుమీద అల్లిక పెడ్తారు. Bottle-gourd (creeper), White pumpkin, *Cucurbita lagenaria*, Br.,*Lageria vulgaris*, Sank. (తె. 13).

ఆను : క్రి. చూ. పర్యా. ఇనుకు. ఇంకిపోవు (రా, 14).

ఆనుడుకట్ట : చూ. పర్యా. బెక్కి. అరుగుకు ఒకవైపున ఆనుకోడానికి వసతిగా కట్టిన, వంపుగా ఉండే భాగం. చూ. చిత్రం 19.5, 245.2 (కో, 50).

ఆనుబద్ద : చూ. పర్యా. బద్ద[2]. గూన పెంకును నున్నబరచడానికి కుమ్మర్లు వాడే పల్చని కొయ్యముక్క (తె.29).

ఆనెకాగు : నీళ్లు కాచే పెద్ద పొయ్యి (రా. 30).

ఆనెగుంజ : అడ్డపట్టీలు వేయడానికి ఆధారంగా ఉండే పంగలగుంజ (తె. 16).

ఆనెం(కర్ర) : 'ఆనెపు, కోరమాను' అనికూడా పిలవబడే ఒక మొక్క. దీని కొయ్య చిన్న చిన్న పరికరాలను చేయడానికి పనికివస్తుంది. *Antidesma bunis*, W.I., *Bridelia retusa*, Man.(కో. 15).

ఆపు[1] : పర్యా.అడ్డి, సన్న. రాతి పొరలు చీల్చేటప్పుడు గడ్డపారకింద మోపుపెట్టే ఉక్కుముక్క. చూ.చిత్రం 117 (కో. 33, 42; తె. 21, 29, 43; రా. 5, 6, 9, 24).

ఆపు[2] : పర్యా. గుర్రం. చిట్టె(1). టయారు, పిట్టు, మెంటి. తలుపులు గాలికి పడకుండా దర్వాజా పైకమ్మికి బిగించిన కొయ్యముక్క (రా. 15, 16, 17).

ఆపు[3] : చూ. పర్యా. సపోటు[2]. బట్టీ గోడలు పక్కలకు వాలిపోకుండా పోటీగా కట్టిన చిన్నగోడ (రా. 12,13).

ఆపుకర్ర : పర్యా. కాలు[1](2), కోను[1], దండి[1](2). ఇసకజల్లెడను పడకుండా నిలిపి ఉంచే పోటీకర్ర (కో. 49).

ఆపుదిమ్మె : మెట్లకింద ఆధారంగా కట్టిన దిమ్మ (కో.38).

ఆపుపాళీ : ఒకదానిలో ఒకటి చొన్పడానికి వీలుగా రెండు కొయ్యల చివరను నరికే తీరు. చూ. చిత్రం 329.2 (రా. 15).

ఆపురాయి[1] : (1) పర్యా. పడుగు. ఆర్చీ గట్టిపడేవరకు మూసమీద ఆధారంగా పేర్చినరాయి. చూ.చిత్రం230.2 (కో 37). (2) బండలను పగలగొట్టేటప్పుడు వాటి కింద ఆధారంగా ఉండటానికి వాడేరాయి (కో. 37).

ఆపురాయి[2] : బట్టీ పక్కనున్న రాతి పరుపుకు నెగ బాగా రగలడానికి వాటి పక్కన పేర్చినరాయి (రా. 5).

ఆపుసెట్టు : (<ఆం. Off-set) ఉ. ఆపుచెంటు, ఆఫ్‌సెంటు. చూ. పర్యా. పల్లింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు, పెంచే పెంపు. చూ. చిత్రం 157.5 (తె. 3, 5, 7, 12, 21, 26, 29, 38, 42, 44).

ఆమ : ఉ. ఆమం, ఆవం. చూ. రూ. ఆము(1). ఇటుక పెంకు, సున్నం కాల్చే కట్టడం (కో. 13, 19-22,26, 32; తె. 24). (2) పెంకు మాత్రమే కాల్చే కట్టడం (కో. 4, 5).

ఆము : ఉ. వాము. రూ. ఆము. చూ. పర్యా. బట్టీ(1). ఇటుక, పెంకు, సున్నం కల్చే కట్టడం. (కో. 6, 9; తె. 27, 39; రా. 21, 22). (2). పెంకును మాత్రమే కాల్చే కట్టడం (కో. 8, 18, 23, 38, 42, 44, 45; తె. 8, 10, 19, 22, 23, 26, 30, 32–34).

ఆముగోడా : పెంకు కాల్చడానికి కట్టిన గోడ. చూ. చిత్రం 62.3 (తె. 34).

ఆముచం[1] : ఉ. ఆమదం, ఆమిదం. రూ. ఆయిదం (విణ. ఆమిదపు–,ఆముపు). లేత ఊదారంగు బోలు కాడలు, పుళ్ళతో నిండిన కాయలు గలిగి 8–10 అడుగుల ఎత్తు వరకు పెరిగే మానెగిండ్ల చెట్టు. దీని ఆకును కప్పుకు, పచ్చిఎరువుగాను, వాడతారు. 'అడవామచం, కొండామచం లేక నేపాళం' (*Baliospermum montanum*) అనే ఈజాతికి చెందిన మొక్క వైద్యంలో బాగా ఉపయోగపడుతుంది. Castor oil tree, *Palma christi*. Sank., *Ricinus communis*, Linn. (కో. 35, 40; తె. 4, 9).

ఆముదం[2] : సేనం మొన (తె. 16).

ఆముపడుగు : బట్టీకి ముందున్న చదును నేల (కో. 9).

ఆముసాల : గుండ్రటి పాయ్యి, దానిమీద పూరిపాక కప్పు ఉండే సున్నపు బట్టి (కో. 6, 8).

ఆయం : ఉ. ఆయ. నిర్మాణపు కొలత (కో. 18, 22,30, 34, 36, 41, 49; తె. 5, 7, 14, 22, 28, 29, 40, 42, 44; రా. 10–12, 16, 20,27,30,32).

ఆయిదం : చూ. రూ. ఆముదం[1] (కో. 48).

ఆయిదారు : చూ. పర్యా. మొన[1](5). మేకులోని పదునైన అంచు (తె. 44).

ఆయిబు : (<హిం.) చూ. పర్యా. పోటీ[2]. నిర్మాణంలో రాకూడని తప్పు (తె. 35).

ఆయిలింపాయ్యా : ఒకే ద్వారం, ఆపరంధ్రాలు ఉన్న బంబపాయ్యా (కో. 7).

ఆయిల్లు : చూ. పర్యా. వట్టిల్లు. ఇంటి మధ్యగది; భాగం (రా. 27).

ఆరక : ఉ. ఆరికి, ఆర్క. రూ. ఆరి, ఆరిగ, ఆరిగి. ఆరుక, ఆల్లు అవబడే మేకకుప్రళస్తమైన తృణవిశేషం. కప్పుకు పనికివస్తుంది. *Paspalum scrobiculatum*, Linn. (తె. 6, 37, 40, 41, 43).

ఆరంటాకీ : చూ. పర్యా. టాకీ. రాతిని చెక్కడానికి, గుంటలు కొట్టడానికి పనికివచ్చే శంక్వాకారపు ఉక్కు పరికరం (తె. 30).

ఆరతి : (<హారతి) ఉ. ఆలి, ఆర్తి. నివాళి (కో. 1,4, 9, 13, 17; తె. 4, 5, 7, 30; రా. 2).

ఆరం : (బ. ఆరాలు). చూ. పర్యా. టాకీ. రాతిని చెక్కడానికి గుంటలు తవ్వడానికి పనికిపచ్చే శంక్వాకారపు ఉక్కు పరికరం (తె. 6).

ఆరరంగు : చూ. పర్యా. పసుపుపచ్చ. వర్ణపట్టికలోని అయిదోవన్నె (తె. 29).

ఆరా[1] : చూ. పర్యా. చెల్కా. తమిచీ (తె. 24).

ఆరా[2] : చూ. పర్యా. సుమారు. దగ్గర, దరిదాపు (రా. 32).

ఆరి : చూ. రూ. ఆరక (తె. 21).

ఆరికిత్తట్ట : వడ్డితట్ట (కో. 13).

ఆరిగ : చూ. రూ. ఆరక (కో. 37, 41).

ఆరిగి : చూ. రూ. ఆరక (కో. 13).

ఆరిచుట్ట : చూ. పర్యా. పూజీ. బండి చక్రం తయారీలో వాడే వంపుకొయ్య (తె. 19).

ఆరుదల : ఎండుదల (కో. 29).

ఆరుపదును : కొద్దిగా ఆరిన స్థితి (కో. 31).

ఆరె : (1) (బ. ఆర్లు). పర్యా. చక్రం, పెట్టు. సారె చక్రం. చూ. చిత్రం 73. 1 (తె. 17, 20, 26, 27). (2) చూ. పర్యా. ఆకు. బండి బండను,చక్రాన్ని కలిపే కర్ర. చూ. చిత్రం 74.2 (తె. 13–21, 23,25,27).

ఆరెకాలు : చూ. పర్యా. ఆకు. బండి కుండను చక్రాన్ని కలిపే కర్ర. చూ. చిత్రం 74.2 (రా. 17).

ఆరెపట్ర : చూ. పర్యా. సారెపలక. సారెలోని ఇరుసు వంటిభాగం. చూ. చిత్రం 73.3 (తె. 20).

ఆర్చి : (< ఆం. Arch) బ. ఆర్చిలు. ఉ. అచ్చి. ఆరిచి, ఆరిసి, ఆర్సి. పర్యా. కమాను[1], మట్రోసు. స్తంభాలమీద అంచులు మాత్రం మోపి, పైకి విలు వంపుతో నిర్మించిన కట్టడం. మధ్యభాగం ఆధార రహితంగా ఉండి పైబరువును మోస్తూ కింది కాళీ స్థలానికి కప్పుగా ఉంటుంది. చూ. చిత్రం 228.3 (కో. 2-6, 9, 21, 23, 26, 28-35, 37-39, 41-46, 48; తె. 2-8, 12, 13, 16, 21, 22, 28-30, 40, 43; రా. 1, 2, 4, 32).

ఆర్చిగూడు : చూ. పర్యా. కచూనుగూడు. త్రిభుజాకారంలో ఉండేగూడు. చూ. చిత్రం 210, 212, 213 (రా. 20).

ఆర్చిమెట్టు : కింద ఆర్చికట్టి దానిపైన కట్టిన మెట్టు (కో. 30,48; తె. 4).

ఆర్పు : క్రి. పర్యా. అగ్గిబెట్టు. ఎండబెట్టు (రా. 10).

ఆర్న : బండినొగ మీది చెక్క (తె. 27).

ఆలుగోడ : దూలాలు మోసే గోడ (కో. 5-7).

ఆలుదూలం : తల్లి దూలానికి పక్కగా గదిలో వేసిన దూలం (కో. 6).

ఆలురాట : నిట్రాళ్ల చుట్టూ పాతిన చిన్న కూచం(కో.6).

ఆవరణ : చూ. పర్యా. స్థలం. ప్రదేశం (కో.23; తె.1).

ఆవరణదోషం : ఇల్లు కట్టే స్థలంలోని తప్పు. శాంతులు మొ.నవి చేయడంచే నివారణ (కో. 32).

ఆవిరి[1] : ఉ. ఆవురి. 'బిళ్లుగడ్డి' అని కూడా పిలువబడే తృణవిశేషం. ఈ గడ్డి ఇంటి కప్పుకు పనికి వస్తుంది. Bulrush, *Saccharum spontaneum*. Br., *Indigofera tinctoria*, Lush. (కో.22,26:తె.1)

ఆవిరి[2] : చూ. పర్యా. నెగ. వేడి. వేడిమి (రా. 9, 10).

ఆశాగూడు : చూ. పర్యా. కార్నిసుగూడు. నగిషీ పని చేసినగూడు. చూ. చిత్రం 216 (రా. 31).

ఆసరకట్టె : పర్యా. గనె[2], చప్పిడి, సరం[1] (3). మూలాలు స్తంభాల మీదినించి పక్కలకు తవలకుండా చిగించిన చెక్క (రా. 18).

ఆసామి : చూ. పర్యా. యజమాని. ఇంటి సొంతదారు (తె. 16, 39).

ఆసు(తాడు): పర్యా. నాభి తాడు. ఆర్చిలు మొ. నవి కొలవడానికి బేల్దారులు వాడే తాడు (కో. 18, 21, 26, 28, 29, 31; తె. 2, 5, 6).

ఆసువేయు : క్రి. ఉ. ఆనేయు. పర్యా. దారంగట్టు, దారమేయు. కొలత పర్యవేక్షణం నమూనాలు గీయు (రా. 1).

ఆస్వాన్ : (< హిం. ఆసమాన్) పర్యా. మబ్బురంగు. ఆకాశపురంగు (Sky blue, azure) (తె. 15).

ఇ

ఇక్కు : క్రి. పర్యా. ఒదుపు, దిమ్మిగుంచు. నొక్కు (తె. 17).

ఇగ : రూ. ఇంగ. ఇక, ఇంక (తె. 4).

ఇగ్గు : (1) క్రి. చూ. పర్యా. పెరుకు. పైకిలాగు (తె. 29) (2) క్రి. పర్యా. తియ్యు, తీయు (తె. 42) (3) క్రి. రూ. ఇరగు. చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (రా. 17) (4) క్రి. పర్యా. చదరపరుచు, మలుచు. ఎత్తు పల్లాలు లేకుండా చదునుగా సుంచు (రా. 18, 20).

ఇంకాలు : అంగుళంలో నాలుగోవంతు (రా. 21).

ఇంగ : చూ. రూ. ఇగ (తె. 44).

ఇంగలం : ఉ. ఇంగ్లం. చూ. పర్యా. అగ్గి(1). మంట (తె. 28, 35).

ఇంగులం : కల్పటం (తె. 32).

ఇంగీషుబట్టి : గోడలు లేని ఇటికబట్టి. పైనాకిందా రెండేసి పొయ్యిలు ఈ చివరనుంచి ఆ చివరకు ఉంటాయి. అటుకు గట్టి దాని మీద కలప, ఆ పైన ఇటిక. ఈ విధంగా పేర్చిన బట్టి (కో. 5).

ఇంగ్లీసుపెంకు : (ఆం. ఇంగ్లీష్. English) చూ. పర్యా. మంగుళూరి పెంకు. యంత్రంతో తయారు చేసే పెద్ద పెంకు. బరువుగా మందంగా ఉంటుంది. చూ. చిత్రం 280.3 (తె. 4, 12).

ఇచ్చిలం : (? < సం. పిచ్చిల-) ఒకే గడ్డగా ఉండటం, చిక్కగా ఉండటం (రా. 10).

ఉ. = ఉచ్చారణభేదం (-భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (-పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

ఇచ్చెన : ఉ. ఇచ్చిని, విచ్చెన. చూ. రూ. నిచ్చెన (కో.11 13, 15, 16).

ఇంచి[1] : (< ఆం. inch) బి. ఇంచీలు, ఇంచులు, ఉ. ఇంచు, వించి. రూ. ఈంచి. చూ. పర్యా. అంగుళం. గజంలో ముప్పై ఆరోవంతు కొలత (కో. 1,2,28, 30; తె. 3,4,6,12,14,15,17, 20-23, 25, 26, 28-31, 34,36,40,43,44; రా. 4, 19, 25, 29).

ఇంచి[2] : పన, చిన్న కట్ట (కో. 13).

ఇంచుమించు : చూ. పర్యా. సుమారు. దగ్గర, దరిదాపు (తె. 12).

ఇటం : చూ. రూ. ఆయిటం (కో. 34).

ఇటిక : ఉ. ఇటక, ఇటికి, ఇటికె. ఇటుక, ఇట్క-, ఇఱ్కె-, యి-, వి—. రూ. ఇటింకి, ఇటుకు, ఇట్టిక, పర్యా. తట్టురాయి[2]. ఒండ్రు మట్టి మొ. నవాటిని దీర్ఘ చతురస్రాకారపు అచ్చులలో నింపి బట్టీలలో కాల్చి తయారుచేసే నిర్మాణద్రవ్యం. చూ. చిత్రం 34 (కో. 1,2, 4-7, 9-12, 15-30, 32-50; తె.1-44; రా. 1-23, 25-32).

ఇటికకంకర : ఉ. ఇటిక్కంకర. ఇటికరాతిముక్క- (తె. 18, 25).

ఇటికగుండ : చూ. పర్యా. సురికీ. ఇటికరాతిపొడి (కో. 1).

ఇటికగూడు : ఉ. ఇటిగ్గూడు. చూ. పర్యా. ఇటిక బట్టీ. ఇటుకరాళ్ళను కాల్చే చోటు(రా. 5,17,18.)

ఇటికచ్చు : పర్యా. ఇటికెపాంచె, దింపుడచ్చు. ఇటికను చేసే దిమ్మ లేక పెట్టె. చూ. చిత్రం 80(కో. 20,21,29, 43,48; తె. 3,13; రా. 1,6,7).

ఇటికబట్టీ : ఉ. ఇటికి—, ఇటికె-. ఇఱ్కె—, పర్యా. ఇటికగూడు, ఇటిక మూల, ఇటికామ. ఇటుకరాళ్ళను కాల్చేచోటు (కో. 1,4,34,37,42,45,47,49; తె. 4, 8-10, 21,23,31,36,39; రా. 8,10,13-16,18-22 30,32).

ఇటిక మొరుం : చూ. పర్యా. సురికీ. ఇటికరాతిపొడి (తె. 1).

ఇటికరాయిగుల్ల : చూ. పర్యా. సురికీ. ఇటికరాతిపొడి (రా. 2).

ఇటికసుత్తె : పర్యా. బుర్రబొడితి. ఇటికను పగల గొట్టడానికి వాడే చిన్నసుత్తె (తె. 44).

ఇటికమూల : చూ. పర్యా. ఇటికబట్టి. ఇటుకరాళ్లను కాల్చేచోటు (కో. 47).

ఇటికామ : (ఇటిక+ఆమ). ఉ. ఇటికాము. చూ. పర్యా. ఇటికబట్టి. ఇటుకరాళ్ళను కాల్చే చోటు (కో. 6,8,9,14, 18,20,26,32).

ఇటికిరాయిపలుకు : చూ. పర్యా. సురికీ. ఇటికరాతిపొడి (కో. 47).

ఇటికీత : పర్యా. బడ్డీ. ఇటికను కోయడానికి వాడే మూరెడు కొయ్య ముక్క- (కో. 20).

ఇటికసాంచె : ఉ. ఇటిక సాంచా, ఇటిక సాంచి. చూ. పర్యా. ఇటికచ్చు. ఇటికను చేసే దిమ్మ లేక పెట్టె. చూ. చిత్రం 80 (తె. 6,14,20,28,29,42).

ఇటిక్కట్టు : పర్యా. జిములచ్చు, రెండుకళ్ళచ్చు. ఒకే పారి రెండు ఇటికలు చేసే అచ్చు. చూ. చిత్రం 78 (కో. 1; రా. 4).

ఇటింకి : చూ. రూ. ఇటిక (రా. 24).

ఇటుకముక్క- : చూ. పర్యా. సురికీ. ఇటికెరాతిపొడి (కో. 28, 32).

ఇటుకు : చూ. రూ. ఇటిక (కో. 13,14).

ఇట్కెపొడి : చూ. పర్యా. సురికీ. ఇటికరాతిముక్క- (తె. 7).

ఇట్టిక : చూ. రూ. ఇటిక (కో. 3,8).

ఇడగపెట్టు : క్రి. చూ. పర్యా. ఇరబోయు. విరబడునట్లు చేయు (రా. 18).

ఇడంబరం : వైశాల్యం (కో. 41).

ఇడవ : కప్పుకు వాడే పెద్ద చీపురుపుల్ల (కో. 48).

ఇడవలి[1] : ఉ. ఇడవలు. చూ. పర్యా. అగురు(గడ్డి). చీపురు పుల్లల వంటి కాడలతో సువాసనగల వేళ్ళతో ఉండే తృణవిశేషం. ఏటి చాళ్లలో పెరుగుతుంది. పశు

గాల్సిం గాను, ఇంటికప్పులమీద పరవటానికి పనికి వస్తుంది. వేరుతో తడికలు విసనికర్రలు అల్లుతారు. తడిపితే చల్లదనం గలిగిస్తుంది. వేసుపేని పెండె కట్ట డానికి తోడుగా కూడా వాడ్తారు. దీన్నే బొరు, ఉశీరం, లామజ్జకం, విడవలి అనికూడా పిలుస్తారు. Cuss-cuss or Khus-khus grass, *Andropogon muricatus*, Watts (కో. 50; రా. 1).

ఇడవలి[2] : చీల్చిన పుల్ల (కో. 50).

ఇడవలు : పర్యా. తుంగ. ఇంటికప్పుకు ఉపయోగపడే తృణవిశేషం. దీన్ని 'వసంతగంధం' అనికూడా అంటారు. ఇందులో చాలా రకాలున్నాయి (చూ. తుంగ) *Cyperus rotundus*, Sank; *Rotteleria tinctoria*. Roxb. (రా. 1).

ఇడవాటం : పర్యా. ఇలారం[3]. గరిసెలమీద, గుమ్మిలమీద పెట్టే గడ్డిమూత. చూ. చిత్రాలు 310.4, 315.5 (తె.8).

ఇడిగిపోవు : ఉ. యిడిగబోపు. క్రి. చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (కో. 38; రా. 17).

ఇత్తిగు : బ. ఇడిగూలు. పర్యా. కోపు[3], నట్టు[2], మట్టికుప్ప (కో. 8).

ఇడిలిపోవు : క్రి. చూ. పర్యా. ఇరులు పగిలి మెత్తటి పొడిగా మారు (రా. 5-7).

ఇడుగు : క్రి. చూ. పర్యా. ఇరులు. పగిలిమెత్తటిపొడిగా మారు (రా 15, 18).

ఇడులు : క్రి. చూ. రూ. ఇరులు (తె. 19; రా. 2).

ఇంటరు : చూ. పర్యా. గాలికిటికే పెలుటరు కోసం గోడల్లో ఎట్టున పెట్టే చిన్నకిటికి (కో. 19,21,26,29, 32; రా. 13,27,32).

ఇంటరుకిటికి : పైనగాలికిటికే ఉన్న పెద్దకిటికే (కో. 6,19, 20,22,29,35; తె. 2, 22).

ఇంటరుగుమ్మం : చూ. పర్యా. మూలజోపు చౌకోటు. పైన గాలికిటికే ఉన్న ద్వారబంధం (కో. 18).

ఇంటరుదర్వాజా : చూ. పర్యా. మూలజోపు చౌకోటు. పైన గాలికిటికే ఉన్నద్వారబంధం (కో. 29).

ఇంటిపెంకు : చూ. పర్యా. కప్పుపెంకు. ఇల్లుకప్పడానికి వాడే మామూలు పెంకు. చూ. చిత్రాలు 37,42 (తె.2).

ఇంటిబద్ద : (ఇంటి < వింటి) రూ. ఎంటిబద్ద. చూ. పర్యా. ఉండేలు. అచ్చు పెంకును కోయడానికి కుమ్మర్లు వాడే విల్లువంటి సాధనం. వెదురుబద్దకు తీగను కట్టి చేస్తారు. చూ. చిత్రం 81.3 (కో. 16).

ఇంటిల్లుదబ్బ : (ఇంటి+ఇల్లు < వింటి+విల్లు) చూ. పర్యా. ఉండేలు. అచ్చు పెంకును కోయడానికి కుమ్మర్లు వాడే విల్లువంటి సాధనం. వెదురు బద్దకు తీగను కట్టి చేస్తారు. చూ. చిత్రం 81.3 (కో. 49).

ఇండిపి : చూ. పర్యా. అందుగు. వేసవిలో పూచే సువాసన గల పసుపు పచ్చ పూలు, మెరిసే నల్లటి పండ్లుగల ఒక కంచె మొక్క. దీని గింజలు వైద్యానికి, ఆకులు పచ్చిఎరువుకు పనికివస్తాయి. దీని కలపను నిర్మాణ ద్రవ్యంగా వాడుతారు. కొండనేలల్లో మానుకట్టి 40 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. పదునైనముళ్లు అభేద్యంగా ఉంటాయి. స్తంభాలకు కలప ప్రశస్తం. Clearing nut plant,? *Commiphora berryi*, Jacq. *Strychnos potatorum*, Linn, Lush (కో. 11).

ఇదిమిపోవు : క్రి. ఇరిగిపోవు (రా. 20).

ఇనపకట్టు : (1) చూ. పర్యా. కుండ కట్టు. బండి కుండకు చుట్టూకట్టిన ఇనపరేకు (కో. 6,8) (2) చూ. పర్యా. బేలుకట్టు. సున్నబ్బట్టి పగలకుండా చుట్టూవేసిన రేకుకట్టు చూ. చిత్రాలు 64.3, 69.4 (కో. 40).

ఇనపగంప : పర్యా. ఇనపతట్ట. ఇనపబుట్ట[1], గమేలా, గుల్ల(1)[2], జబ్బ, టకార, టంకె, డొంగ, బాంట్లి, బొచ్చె, బోకె(1). ఇనుముతో చేసిన వెడల్పాటి పాత్ర. లోతుతక్కువది. చూ చిత్రం 139 (తె. 35.36,38, 42,44; రా. 7,18,22,24,26).

ఇనపచేప : చూ. పర్యా. చెవాల. పొడుగాటి కామగల ఒకరకంపార. మట్టి తవ్వకానికి, గుల్లగాఉన్న నేలను ఎత్తిపోయడానికి పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 135 (తె. 6).

ఇనపతట్ట : చూ. పర్యా. ఇనపగంప. ఇనుముతో చేసిన వెడల్పాటి పాత్ర. లోతు తక్కువది. చూ. చిత్రం 139 (తె. 12,17,33; రా. 2).

ఇనపతాపి : పిడిలేకుండా రెండు వైపులా రేకున్నతాపి. సన్నటి చెక్కడం పనులకు పనికి వస్తుంది. చూ. చిత్రం 91 (కో. 20).

ఇనపదిమ్మిస : ఉ. ఇన్ప—. కొయ్యదిమ్మకు బదులు అమరుగువ ఇవప పలకను బిగించిన దిమ్మిస. చూ. చిత్రం 145 (కో. 3,18,25,30,41,42; తె. 6,7,12,13, 38; రా. 2).

ఇనపబుట్ట[1] : చూ. పర్యా. ఇనపగంప. ఇనుములో చేసిన వెడల్పాటి పాత్ర. లోతు తక్కువది. చూ. చిత్రం 139 (తె. 30; రా. 28).

ఇనపబుట్ట[2] : పర్యా. ఊచకట్టు. సిమెంటుపోతకు నిర్మించిన మూస (కో. 9).

(ఇనప) మట్టం : చూ. పర్యా. మూలమట్టం(1). మూలలు కొలవడానికి తాపీపనివాళ్లు వాడే పరికరం. ఆంగ్లంలోవి "L" ఆకారంలో చేయబడిన ఇనపబద్ది. దీని రెండు భుజాల మీదా నేర్కులు గీయబడి ఉంటుంది. చూ. చిత్రం 105 (కో. 15,23,26).

ఇనపమోట : ఇవపబొక్కెన; పెద్దది (తె. 38).

ఇనపరాయి : ఉ. ఇనప్యాయి. లోహాన్ని జాతులన్నిటి కన్నా ఎక్కువ విస్తృతంగా దొరికే ఈ ఖనిజశిల మట్టు రాళ్లమధ్య (Sedimentary rocks) దొరికే ముఖ్య మైన లోహఖనిజం. గీకితే ఎర్రడాలు చారలు పడటం దీనికి గుర్తు. వల్లటి లోహస్ఫటికాలుగాను, పీచుపీచుగాను లభించే ఈ ఖనిజశిలను పాంకేతికంగా హేమటైట్ *Haematite, Hematite*, Specular Iron, Kidney Ore, Iron Oxide, Fe_2O_3) అని పిలుస్తారు. మాలిన్యం ఎక్కువై ఇందులోనించి లభ్యపడే ఇనము శాతం తక్కువైనందున నిర్మాణద్రవ్యంగా దీన్నివాడుతున్నారు (తె. 5,6; రా. 8).

(ఇవప)రేకు : పర్యా. ఇనపలుగు, కత్తి(2), చెక్కదిమ్మ, జిగిరేచాకు, పీపారేకుచాపు, బేలుకత్తె, బేలురేకు, బేల్కట్టురేకు, మట్టుకత్తి, మడ్చికత్తి. బెత్తెడు వెడల్పున వల్చగాఉండే రేకుముక్కను ఒకవైపున పిడిగా పనికివచ్చేటట్టు చుట్టచుట్టి తయారుచేసిన పనిముట్టు. గోడకున్న పెచ్చులను ఇటుకరాతి మోర్టను చెక్కి పాళ్ళుచేయడానికి పనికివస్తుంది (కో. 28,29; తె. 14,30,31,40,44; రా. 22,30).

ఇవపలుగు : (ఇవప + అలుగు) చూ. పర్యా. (ఇనప)రేకు. బెత్తెడు వెడల్పున వల్చగా ఉండే రేకు ముక్కను ఒక వైపున పిడిగా పనికివచ్చేటట్టు చుట్టి చుట్టి తయారుచేసిన

పనిముట్టు. గోడకున్న పెచ్చులను, ఇటికరాతి మోర్టను చెక్కి సాపుచేయడానికి పనికివస్తుంది (కో. 28).

ఇనప్పార : చూ. పర్యా. కమ్మిపార. రెండు రేకులు ఒకదానికొకటి అతికిన ఇనపకామగల పార (కో. 11).

ఇనప్పెల్చిగూడు : పెల్చిలాగా కనిపించేగూడు (కో. 34).

ఇనమదార : ఆకు కప్పుకు పనికి వచ్చే ఒకరకం మొక్క (రా. 16).

ఇనమద్ది : రూ. ఇనమొద్దు. పర్యా. ఎనుమద్ది, సల్లమద్ది. మద్దిజాతికి చెందిన ఒక పెద్ద చెట్టు. దీని కలప నిర్మాణద్రవ్యంగా మంచి వాడుకలో ఉన్నది. Iron wood, Laurel, *Terminalia coriacea*, T. *tomentosa*, *T. typica*, Man (రా. 16, 31).

ఇనమ్మొద్దు : చూ. రూ. ఇనమద్ది (రా. 14, 21).

ఇనుకు : క్రి. రూ. ఉన్కు. పర్యా. ఆసు. ఇంకిపోవు (రా. 9).

ఇన్పు : క్రి. ఇంపుసెట్లు చేయు (తె. 19).

ఇప్ప : ఉ. ఇప్పి. రూ. విప్ప. పొట్టిగా నిటారుగా ఉండే బోదె, నున్నగా దళసరిగా బూడిదరంగులో ఉండే బెరడు, గట్టిగా బలంగా ఉండే గోధుమవన్నె కలపగల పెద్ద చెట్టు. ఆకుపచ్చరంగులో ఉండే పండ్ల బీజదళాలనుంచి చమురు తీస్తారు. ఆకు పచ్చిఎరువుగా పనికి వస్తుంది. పూలనుంచి సారాయం తీస్తారు. బండిచక్రాల పగైరాలను చేయడానికి, ఇతర నిర్మాణ సామగ్రిని చేయడానికి దీని గట్టి కొయ్య పనికి వస్తుంది. 'కొండ విప్ప' (*Isonandra candollena*, Man.) వంటిదీజాతికి చెందిన చెట్టే. The Butter Tree, Mahua Tree, *Bassia Longifolia* Man., *B. Latifolia*, Roxb. (తె. 4,15,30 31; రా. 16–18,21)

ఇబ్బిళి : (< కన్న.) పర్యా. చేగు, జిట్టేగి, జుట్టేగు, జుట్టేగె, నల్లమాను, టేటు. అడవుల్లో పెరిగే మహా వృక్షాల్లో ఇదొకటి. దీని బోదె సాధారణంగా వంకరగా ఉంటుంది. నిటారుగాను చాలా లావుగాను ఉండే బోదె చాలా ఎత్తుకు పెరుగుతుంది. బోదె మధ్యభాగంలో ఉండే కొయ్య గృహసామగ్రిని తయారు చేయడానికి సర్వత్రా ఉపయోగపడుతున్నది. దీనిరంగు ఆకుపచ్చగానో, ఆకుపచ్చ డాలుగా ఉన్న నలుపుగానో ఉండి భిన్న దిశలకు వ్యాపించే లేతరంగు గీతలతోనో నిండి ఉంటుంది. కలప చాలా బరువుగా ఉండి నీటిలో మునుగుతుంది.

మెత్తగా ఉంచి మంచి మెరుగు తీసుకుంటుంది. తలుపులు దర్వాజాలు చేయడానికి బల్లలు కుర్చీలవంటి ఉపకరణాలు చేయడానికి ఈ చెట్టు కలప ఉత్తమం. దీన్నే 'ఇబ్బెడ, ఇరుగుడు, చిట్టెగి, చేవ, జిట్టగి, జిట్టగిసి, జిట్టిగి, జిట్టెగి' మొ॥న పేర్లతో భిన్న ప్రాంతాల్లో పిలుస్తారు. Black wood., (Indian) Rose wood, *Dalbergia latifolia* Lush; Roxb. (రా. 20).

ఇమిడించు : క్రి. చూ. పర్యా. పొల్చు, కుదుర్చు, సరిపోవునట్లు చేయు (రా. 2).

ఇమురు[1] :క్రి. ఉ. ఇమురు. ఇముడు (రా. 15,16). (2)క్రి. ఇగురు, ఆవిరియగు (రా. 13).

ఇంపగొడ్డు : చూ. పర్యా. ఎనుము, మహిషి (రా. 23).

ఇంపుకొను : క్రి. పర్యా. కుంతుకొను, పూడుకొను, పూడిపోవు, నిండిపోవు (తె. 18).

ఇరకల్లు : దిగుడుబావి మెట్లవద్ద నాటిన జంటరాళ్ళు. చూ. చిత్రం 297.1 (రా. 24).

ఇరగు : క్రి. చూ. రూ. ఇగ్గు(3) (రా. 25).

ఇరపితంతె : చూ. పర్యా. నత్తగుల్ల(కైవారం)మెట్టు. కింద విశాలంగా, పైకి పోనుపోను సన్నగా సుడితిరిగి ఉండే మెట్టు (తె. 17).

ఇరపు : చూ. రూ. ఇరేపు (తె. 30).

ఇరపుకమాను : చూ. పర్యా. ముకోణమార్చి త్రిభుజాకారంలో ఉండే ఆర్చి. చూ. చిత్రం 234 (తె. 21).

ఇరపొత్తు : క్రి. లాదులో తారసరాతిని గోడంగా కరిపించు (తె. 18).

ఇరబెరచు : క్రి. చెక్కకప్పుకు తడియంమీద చెక్కలు పరుచు (తె. 21).

ఇరబోయు : క్రి. ఉ. ఇరబూయు. పర్యా. ఇడగపెట్టు, ఇరసపోయు, ఇర్లించు, ఊరగపోయు, బొత్తికిచ్చు, విసుచు, విరబడునట్లుచేయు (తె. 4; రా. 22).

ఇరమెత్తు : క్రి. (ఇటుకలను) గోడుగా అతుకు(తె. 32).

ఇరమెత్తుడు : ఆర్చికి ఇటికలను ఒకదాని కొకటి అతికిస్తూ నాభి దగ్గర రాయి బిగించటం (తె. 18).

ఇరస : రూ. ఇసరు, ఇసిరె. వడ్రంగులు కొయ్యమీద సన్నని చెక్కడపు పనులు చేయడానికి వాడే పనిముట్టు (తె. 23).

ఇరసపోయు : క్రి. చూ. పర్యా. ఇరబోయు, విరబడునట్లు చేయు (రా. 30).

ఇరికి : పర్యా. నక్కేరు, బతుకు. సర్కారు జిల్లాల్లోని చెమ్మగాలి తగిలే పర్వత ప్రాంతాల్లో పెరిగే చిన్నచెట్టు. అక్కడక్కడ దీన్ని తోటల్లో పెంచుతారు. ఏప్రిల్, మే నెలల్లో పండ్లు తింటారు. చెట్టుబోదెమీద లక్క తయారవుతుంది. పట్టనుంచి నారతీస్తారు. కొయ్యటీడల నిర్మాణానికి చిన్న చిన్న మండలు వంట చెరకుగాను వాడుక. దీన్నే నక్కెర, బొతుకు అనికూడా పిలుస్తారు. 'చిన్న నక్కేరు' (*Cordia dichotoma*, W. I) పెద్దనక్కేరు (*C. Wallichii*, W. I) అనే రకాలున్నాయి. Heart - leaved, Wooly Jacket, Large Sebestens, Scrabid-leaved Sebesten, *Cordia monoica*, Roxb., *C. Myna* or *Myxa*, W. I., *Eriotaena quin quelocuaris*, Wall, *Sapium cordi folium*, Roxb. (తె. 44).

ఇరిడి : పర్యా. కొండ టంగుటి, కొండతంగేడు. కలపనిచ్చే మహావృక్షం. భారతదేశంలోని అనేక భాగాల్లో చాలా ఎత్తుగా పెరిగేచెట్టు. ఎండాకాలంలో ఆకులు చాలావరకు రాలిపోయినప్పుడు పుష్పించడం మొదలు పెడుతుంది. కలప చాలా గట్టిగా మన్నికగా ఉంటుంది. పడవలను బండి భాగాలను తయారుచేయడానికి పనికి వస్తుంది. ముఖ్యంగా వంపుతిరిగిఉండే పరికరాల తయారీకి ప్రశస్తం. పెగూలో దీన్ని 'పెంగాడూ' అని పిలుస్తారు. Tanner's cassia, *Iuga xylocarpa*, Sank', *Mimosa xylocarpa*, Roxb., Willd., *Xylia xylocarpa*, or *dolabriformis*, Lush. (కో 4-6).

ఇరుకు : కంచెకు వాకిలి లాగా నాటబడిన రెండు వంపు కర్రల మధ్యదారి. చూ. చిత్రం 321 (కో. 49).

ఇరుచు : క్రి. చూ. పర్యా. చక్కగించు సాధనాలతో నేలను తిరగవేయు (తె. 21).

ఇరులు : క్రి. ఉ. ఇర్లు. రూ. ఇసులు. పర్యా. ఇగ్గు (3), ఇసిగిపోవు, ఇసిలిపోవు, ఇడుగు, ఇర్లిపోవు, ఊరియు, ఒడియు, చస్కిపోవు, విచ్చిపోవు, విచ్చు, విరబడు. పగిలి మెత్తటి పొడిగామారు (కో. 33, 42; తె. 23, 30).

ఇరుసు : (1) ఉ. ఇర్సు. పర్యా. అచ్చు[1](2). గడారు[2]. చండిచక్రం. చక్రాల మీద తిరగడానికి ఆధారంగా ఉండే కమ్మి. చూ. చిత్రం 75.3 (కో. 5, 13, 20, 25, 29, 30, 34, 35, 39, 41, 43, 45-48, 50; తె. 4, 5, 7 - 14, 16 18, 20 - 23, 25, 27, 29, 32, 34, 38, 39, 44; రా. 12, 15, 16, 19_21, 23-27, 29-32) (2) పర్యా. అచ్చు[1](3). అడ్డనీకు. కంచెనకట్టె, గిరకకట్టె, బిల్లకట్టె (2). గిలక తిరగడానికి వీలుగా దాని మధ్య మంచినకర్ర (కో. 34, 39; తె. 15, 27, 29; రా. 15, 16, 21, 22, 25, 27, 29, 30, 32) (3) ఉ. ఇర్సు. చూ. పర్యా. గానిగకట్టె. గానుగ రాతిని తనిలించే కొయ్యదూలం. చూ. చిత్రం 54.2 (తె. 18).

ఇరేపు : రూ. ఇరపు, ఉరపు. చూ. పర్యా. అయి మూల (1). ఎముడుమూల (తె. 5, 15).

ఇర్రించు : క్రి. చూ. పర్యా. బిగించు. తాడు మొదలయిన వాటితో గట్టిగా కట్టు (కో. 9, 10).

ఇర్లగొట్టు : క్రి. నేలను కుళ్లగించు (తె. 26, 33).

ఇర్లించు : క్రి. చూ. పర్యా. ఇరలోయు. విరబడువట్లు చేయు (తె. 25).

ఇర్లిపోవు : క్రి. చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (కో. 48; తె. 26).

ఇలకాల : ఇంటివెనుక, దొడ్డివైపు (కో. 5).

ఇలంతీరు : ఒక రకం ముళ్లకంప. కంచెగా పనికివస్తుంది (తె. 27).

ఇలపావ : మంత్రించడానికి వాడే చేపకొమ్ము (కో. 7).

ఇలారం[1] : పర్యా. చుట్టుకొలారం. గుండ్రటి పెంకు కప్పు (కో. 25, 29, 30, 40; తె. 2-4, 7).

ఇలారం[2] : చూ. పర్యా. గుండ్రం. వర్తులం. వలయాకారం (కో. 17, 18).

ఇలారం[3] : చూ. పర్యా. ఇడవారం. గరిపెలమీద గుమ్మిల మీద పెట్టే గడ్డిమూత. చూ. చిత్రాలు 310.4, 315.5 (కో. 42).

ఇలారంకచ్చు : చుట్టిల్లి కొప్పువ ఒక వాసానికి గడ్డం తలో వాసానికి పెజ్జం చెక్కి వేసిన వాసాల ఖరీకె (తె. 6).

ఇలాసం : చూ. పర్యా. మొన[1](5). మేటలోని పదునైన అంచు (కో. 32).

ఇల్దొక్కు : క్రి. నట్టింటి మట్టాన్ని సరిజేయు (రా. 9).

ఇల్లారి[1] : ఇంట్లోని వడ్లగది (రా. 15, 16).

ఇల్లారి[2] : గవాక్షుల మీద పెట్టే మూత (రా. 14).

ఇల్లు : ఉ. విల్లు. బ. ఇంట్లు, ఇల్లులు, ఇళ్ళు. పర్యా. కొంప. కాపురముండే కట్టడం (కో. 4, 9, 10, 12 - 15, 20-25, 28 - 33, 42 _ 44, 50; తె. 1, 2, 4, 7 - 11, 13, 15, 20, 27, 29, 35-37, 30-43; రా. 4, 14; 22, 28).

ఇశరం : ఉ. ఇశ్రం. చూ. పర్యా. అడ్డం. పొట్టిగా ఉండే భాగం. నిలువుకు వ్యతిరేకం (తె. 37, 40 - 44).

ఇసక : ఉ. ఇసిక, ఇసికి, ఇసుక, ఇశ్క, ఇసెక; యు-, వ-, రూ. ఇసిక సాధారణంగా 'క్వార్జ్' (Quartz) కణాలతో ఏర్పడిన శిథిల శిలల ధూళి. నిర్మాణద్రవ్యాలలో ఒకటి. (కో. 1-7, 9, 10, 13, 14, 18-23, 26, 31-39, 41-47, 49; తె-2, 35; రా. 1, 2, 4,-6, 8, 12 - 16, 18-22, 25,-28, 31, 32).

ఇసకజల్లెడ : సిమెంటు మొదలైనవాటిలో కలపడానికి తగిన ఇసుకను రాళ్లు మొ॥న వాటినుంచి వేరు చేసుడానికి పనికివచ్చే పెద్దనైజు జల్లెడ. ఇసపతీగలతో చేసింది. ఇది నిలబెట్టినప్పుడు పడిపోకుండా ఒక వైపున పోటీ కర్రను అమర్చుతారు. చూ. చిత్రం 141 (కో. 2, 18, 49; తె. 3, 5, 14).

ఇసకతర : చూ. రూ. ఇసికతెర (కో. 23).

ఇసకనేల : ఉ. ఇసుకనేల. పర్యా. ఇసకపొర, ఇసికతెర, ఉశకభూమి, పర్ర, పొరనేల, మంటిభూమి. పొరలు పొరలుగా ఇసక ఇతర విధాల మటితో కలసిఉండేనేల (కో. 2, 4, 7, 8, 26, 50- తె. 43).

ఇసకపార : చూ. పర్యా. కట్టెపార. ఇనపరేకును బదులు పల్చని చెక్కను బిగించిన పార (కో. 49).

ఇసకరాయి : చూ. వర్యా. కారురాయి, బొంతరాయి, పాంకేతికంగా 'గ్రిట్' (*Grit*) అని పిలువబడే ఈ రాయి సిలికా (Silica), లోహామ్లజనితం (Iron oxide), సున్నం (Calcium carbonate), మిగుతు

మట్టి (Clay) కణాల పల్చని పట్టికలు ప్రధాన ద్రవ్యమైన క్వార్జు (చూ. కనికరాయి) కణాలను బంధించగా ముద్దకట్టి ఏర్పడిన ఒకరకం 'మస్టురాయి' (Sedimentary rock) సమకోణాల్లో బీటలువారటం ఈ రాతికి స్వభావం. ఇది ఎరుపు, తెలుపు వన్నెల్లో దొరుకుతున్నది. బరంతులు నింపడానికి పునాదులు దిమ్మెసజేసి గట్టిపరచడంలోసు దీన్ని వాడుతున్నారు (తె. 15).

ఇసరు : ఉ. ఇసర. చూ. రూ. ఇరస (తె. 21,25).

ఇసికతెర : రూ. ఇసక తెర. చూ. పర్యా. ఇసకనేల. పొరలు పొరలుగా ఇసక ఇతర విధాల మట్టితో కలిసి ఉండేనేల (కో. 28).

ఇసికరాయి : చూ. రూ. ఉస్కెరాయి (కో. 30).

ఇసికాబొసిక : ఇసక మొదలైనవి (కో. 47).

ఇసింపండగ : ఉగాది పండగ (రా. 18).

ఇసిరై : ఉ. ఇనెరై. చూ. రూ. ఇరస (తె. 14, 15, 20).

ఇసుకరాయి : ఇది అనాదికాలంలో గ్రేనైట్ రాళ్ళు (చూ. ఎర్రకంచురాయి) విభక్తమైనప్పుడు ముతకగా ఉన్న క్వార్జు (Quartz) (చూ. కనికరాయి), మైకా ఖనిజ లవణాలతో ఫెల్స్పార్ (చూ. గుండురాయి), ఖనిజ కణాలు ప్రముఖంగా కలిసి ఏర్పడిన 'మస్టురాయి,' (Sedimentary rock) పలచనైన సిలికా, ఐరన్ ఆక్సైడ్, క్యాల్షియం కార్బొనేట్, జిగురుమట్టి కణాలు పై కణాలను సంఘటిత పరచగా ఏర్పడిన ఈ జాతి 'ఇసుకరాయి' (Sandstone) ని సాంకేతికంగా 'ఆర్కోజ్' (*Arkose*) అంటారు. ఇళ్ళ కట్టుబడికి, రోడ్లు వేయడానికి, పరుపుడురాయి (Paving material) గాను దీన్ని వాడుతుంటారు (తె. 3).

ఇసురు[1] : క్రి. చూ. పర్యా. తింపు. తిరిగేటట్లు చేయు (తె. 2).

ఇసురు[2] : చూ. పర్యా. అడ్డం. పొట్టిగాఉండే భాగం. నిలువుకు వ్యతిరేకం. (రా. 14).

ఇసురుగడి : చూ. పర్యా. అరదండ. తలుపు రెక్కల్లో ఒక దానికి బిగించిన పంగటిలిన కొయ్య. రెండో దానికి కదలడానికి వీలుగాఉన్న కొయ్య ముక్కగల గడియ చూ. చిత్రం 186 (తె. 1).

ఇసురుపంకా : చూ. పర్యా. బట్టీలోకి గాలిని పంపే యంత్రం. చూ. చిత్రం 72.6 (తె. 17).

ఇసుర్రాయి : (ఇసురు + రాయి) చూ. పర్యా. జంపురాయి, దిమ్మెరాయి, సుంట. రాతిదిమ్మల కట్టుబడిలో పనికివచ్చే (లేక వాడబడిన) రాయి (రా. 13).

ఈ

ఈంచి : ఉ. వీంచి. చూ. రూ. ఇంచి[1] (తె. 7, 42).

ఈడిక : సన్నదనం, పలచన (రా. 5).

ఈడిగ : రూ. ఈండ్రిగ. ఒకకులం (కో. 26).

ఈడు : క్రి. పర్యా. ఉచ్చు, దాయు. ఉంచు, ఉంచునట్లు చేయు (కో. 12).

ఈడుపు : చూ. పర్యా. ప్లేను. విధానం, పద్ధతి (రా. 19).

ఈడ్చు : క్రి. పైకెత్తు, పైకిచేర్చు తె. 20).

ఈండ్రిగ : చూ. రూ. ఈడిగ (రా.2).

ఈత : ఉ. ఈతి, ఈతె. రూ. ఈదు[1], ఈంత. ఈందు, వీందు. చాలా ఉపయోగకరమైన ఒకానొక ఎచారిచెట్టు. పేదలు దీని మానును దూలాలుగా వాడ్తారు. ఎండుచెట్టు పేళ్ళు వంటచెరకుగా పనికివస్తాయి. దీనిమట్టలు కప్పుకు, పంట్లు తినటానికి, ఎండాకులు చాపల బుట్టల అల్లకంలోను, కాడలనుంచి తీసిననార తాళ్లుపేనడానికి పనికివస్తాయి. చిట్టీత (చూ. జిట్టీత), పెద్దీత (చూ. గట్టియీత) వంటి దీని రకాలు గూడ ఉపయోగకరమైనవే. వీన్ని కంచె మొక్కగా కూడా నాటుతారు. Date palm, Wild Date tree. *Phoenix sylvestris*, Roxb (కో. 2, 4, 6, 18, 30–33, 35, 36, 38, 42, 44, 47; తె. 1, 3, 4, 6–10, 15, 17,–23, 26, 27, 30, 36, 38–42; రా. 2–4, 7, 9, 10, 12, 14–20, 22–25, 29).

ఈదు[1] : చూ. రూ. ఈత (కో. 50. రా. 1).

ఈదు[2] : చూ. రూ. ఈనె[1] (కో. 49).

ఈదు[3] : చూ. రూ. వీధి (కో. 8).

ఈనపుల్ల : తడిసున్నం తోడటానికి వాడే కర్రపుల్ల (కో 3).

ఉ. = ఉచ్చారణభేదం (–భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (–పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

ఈనాం : (<హిం) ఉ. ఇనాం. పర్యా. కట్నం. పని మొదలు పెట్టినప్పుడు, పూర్తి అయిన తర్వాత ముఖ్యులకు ఇచ్చే బహుమానం (తె. 7, 22, 23, 25, 26, 38; రా. 4, 6, 7, 16).

ఈవి : చూ. రూ. ఈనె2 (కో. 18).

ఈనిమొగు : చూ. పర్యా. పిడికిటికర్ర. వేళ్ల సందులనుంచి ముగ్గుపింది వదులుతూ గీసిన సమాంతరేఖలు (కో. 7, 11).

ఈను1 : క్రి. చూ. పర్యా. వాను. కుండలుచేయు (తె. 27).

ఈను2 : పర్యా. కాడచూరు. సన్నగా పల్చగాఉన్న చూరు. చూ. చిత్రం 274.4 (తె. 12).

ఈనె1 : ఉ. వీనె. రూ. ఈడు2. పొడుగాటి గడ్డి కాడ (కో. 48; తె. 2, 44).

ఈనె2 : రూ. ఈని. సన్నగా పొడుగ్గాఉండే గీత (కో. 3 11).

ఈనె3 : సన్నటి చీలిక. బీట (కో. 49).

ఈంత : చూ. రూ. ఈత (కో. 49).

ఈందు : చూ. రూ. ఈత (కో. 43; రా. 23).

ఈరాపె : 'ఈరస' అని కూడా పిలువబడే ఈ మొక్క వంటచెరకుగా వనికివస్తుంది. *Aristolochia indica, F.B.I.* Linn; *A Lanceolata* Wall; **Wt.** (కో. 49).

ఈశానం : ఉ వీశానం. చూ. రూ. ఈశాన్యం (కో. 18, 24, 25; తె. 1, 7).

ఈశాన్యం : ఉ. ఇశాన్యం, వీశాన్యం. రూ. ఈశాన్యం. పర్యా. ఐపాన్‌మూల. జగన్నాధమూల. దేవమూల. తూర్పు ఉత్తరాల మధ్యమూల (కో. 7, 14, 23, 28, 30, 32, 34; తె. 5, 6, 14, 30, 44).

ఈశాన్యంపారవ : చొకపింటి కొలతను ఈశాన్యంలో తక్కువగా ఉంచటం. ఇది మంచిది (రా. 3).

ఈస : చూ. రూ. ఏస1 (కో. 9).

ఈసంతం : విశాలం (కో. 25).

ఈసు : చూ. పర్యా. గోష. వేవని నార (రా. 12).

ఈసుకట్ట : వంపున్నకట్ట; సులకగొడ్డిలు చుట్టడానికి పనికి వచ్చేది (కో. 13).

ఈసులబంది : రెండు నొగలున్న బండి. చూ. చిత్రం 74 (రా. 18, 20).

ఉ

ఉక్క : చూ. రూ. ఊక (తె. 19).

ఉక్కబోయు : క్రి. చూ. రూ. నాస్పు. నాసపెట్టు (తె. 27).

ఉక్కు : ఉ. హుక్కు. చూ. రూ. ఊపు1 (కో. 30-32; తె. 41, 42; రా. 14).

ఉగడి : చూ. పర్యా. సందు1 (1). రాళ్లవరసలపై మధ్యనున్న సందు (కో. 17).

ఉగ్గు : చూ. పర్యా. దోలి. పొడుగాటి బొంగుపై మధ్యలో లడిపెనుగాని బుట్టనుగాని వేలాడదీసి మోతపు వాడే సాధనం. చూ. చిత్రం 143 (తె. 2).

ఉగ్రాణంకొట్టడి : చూ. పర్యా. కొట్టడి. సరుకులు పెట్టుకొనేగది (రా. 16, 17, 20).

ఉంగరం1 : తోరణాలు కట్టేందుకు ద్వారబంధానికి తగిలించిన కొంచి (తె. 9).

ఉంగరం2 : చేపు తిత్తిలోనికి పూర్తిగా పోసుండా చివరి భాగాన్ని ఆపే కొక్కెం (తె. 30).

ఉంగరంవంపు : పర్యా. పొంకడ. గుండ్రటి వంపు (తె. 15).

ఉచ్చు : క్రి. చూ. పర్యా. ఈచు. ఉంచు, ఉంచునట్లుచేయు (కో. 1).

ఉజ్జా : చూ. రూ. ఉజ్జాయింపు (కో. 38).

ఉజ్జాయింపు : రూ. ఉజ్జా. చూ. పర్యా. సుమారు. దగ్గర, దరిదాపు (కో. 14, 17).

ఉజ్జు : క్రి. చూ. పర్యా. పెరుకు. పైకిలాగు (తె. 16).

ఉట్టి : ఉ. వుట్టి. రూ. ఉట్టు, ఉట్టె. చిట్టి తగలకుండా చర్మాజాలకు గుమ్మడికాయ వేలాడదీసే సంచి (కో. 4, 8, 9, 17, 28, 30; తె. 7).

ఉట్టు : చూ. రూ. ఉట్టి (కో. 9).

ఉచ్చె : చూ. రూ. ఉట్టి (రా. 14).

ఉడుకు : క్రి. పర్యా. కాగు[1](2), మాగు(2). వెచ్చ నగు, వేడెక్కు, మరుగు (రా. 10,11).

ఉడుచు : క్రి. ఉ. వుడుసు. చూ. పర్యా. ఒగ్గు(1). విడుచు, వదిలిపెట్టు (రా. 2, 3).

ఉడుము : (<తమి. ఒడై) వెదురులాగా పొడుగ్గా పెరిగే ఒకానొక తృణవిశేషం. అకురాలని అరణ్యాల్లో దీని పెరుగుదల విపరీతంగా ఉంటుంది. చిక్కని పెరుగుదలలో పక్కలకు పొదగా పెరిగే ఈ మొక్క ఎప్పుడో గాని పుష్పించదు. పుష్పించిన వెంటనే చచ్చిపోతుంది. ఈ మొక్క గుజ్జుతో ముతకరకం కాగితాలను చేస్తారు. ఆకు ఏనుగులకు ఆహారంగా ఉత్తమం. కొద్ది ప్రాంతాల్లో ఈ మొక్క గడిలను వాసకట్టుకు వాడుతున్నారు. *Beesha travancoria*, Bedd; *Ochlandra travancoria*, Gamble. (రా. 2).

ఉడ్చు : చూ. పర్యా. ముద్ద[1](1). గుండ్రటిగడ్డ (తె. 22).

ఉడ్డ : చూ. పర్యా. చిప్ప(1). గుట్ట, తిప్ప, తిన్నె (రా. 2,4).

ఉంట[1] : చూ. పర్యా. ఒచ్చె, చిదినం, గడియా, గడ్డ[1](3), చుంట[2](3), పలుకు[2], పలుగు[3], పిక్క, పెచ్చె, పెడ్డ(2), పెళ్ల(2), పొరుక్క[1](1), బిల్ల[2](1) బెచుపు, బెచ్చె, బొండు[4], ముక్క[1](1), రప్ప, రవ్వ (2), సూర. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (రా. 23).

ఉంట[2] : చూ. రూ. ఉండ[1](2) (రా. 16, 20).

ఉండ[1] : (1) ఉ. ఉంట. చూ. పర్యా. గొడ్డ, మట్టిముద్ద. (కో. 11, 17; రా. 8) (2) రూ. ఉంట[2]. చూ. పర్యా. ముద్ద[1](1) గుండ్రటిగడ్డ (కో. 21).

ఉండ[2] : (1) చూ. పర్యా. చక్రం(1). బండి కుండలో బిగించిన ఆకులను పట్టిఉంచే గుండ్రటి కొయ్యచక్రం. (కో. 8) (2) చూ. పర్యా. కుండ బండి ఇరుసుకు తగిలి ఉంచి ఆకులద్వారా చక్రాన్ని పట్టిఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ. చూ. చిత్రం 74.4 (రా. 7).

ఉండకట్టు : చూ. పర్యా. కుండికట్టు. బండికుండకు చుట్టూ కట్టిన ఇనుపరేకు(రా. 17).

ఉండబడు : క్రి. ఉండు (రా. 14).

ఉండీలు : ఉ. ఉండీల. చూ. రూ. ఉండేలు (కో. 18, 20; తె. 2, 3, 5, 17, 21).

ఉండేలు : ఉ. ఉండేల. పర్యా. ఇంటిబద్ద, ఇంటిల్లు దబ్బ,కోతదబ్బ,తంతెబద్ద,బాణం, సింగిడి. అచ్చు పెంకును కోయడానికి కుమ్మర్లు వాడే విల్లువంటి సాధనం. వెదురు బద్దకు తీగనుకట్టి చేస్తారు. చూ. చిత్రం 81.3 (కో. 21, 27, 29, 30, 32; తె. 4. 10; రా. 2).

ఉతక : చూ. పర్యా. కుసి[1]. నేలమీద అనుతూ ఒంటి రెక్క తలుపు తిరగడానికి తోడ్పడే తలుపు పట్టెలోని చెక్కబడిన భాగం. చూ. చిత్రం 177.1 (కో. 41).

ఉతకతలుపు : రెండు వైపులా కుసులున్న ఒంటిరెక్క తలుపు (కో. 27).

ఉతారు : చూ. పర్యా. అందాసు. సుమారు, రమారమి (తె. 19: రా 1, 10).

ఉత్తరాజి : చూ. రూ. ఉత్తరాసి (తె. 18).

ఉత్తరాది : చూ. రూ. ఉత్తరాసి (తె. 4, 12-15, 17, 21, 29).

ఉత్తరాసి : ఉ. ఉత్తరాశి, ఉత్రాసి. రూ. ఉత్తరాజి, ఉత్తరాది. పర్యా. అడ్డకమ్మి(1),అడ్డపట్టె[2](2), కడప[1](2); చూపట్టె, చౌకట్టు[1](3),దారబందం పట్టె,నాగవాసం[2](2) పైకమ్మి, పైగడప, పైపట్టె, పైలోడె, పైమాను, మీది కడప, లక్ష్మికమ్మి, లక్ష్మిపట్టె. దర్వాజా చట్రపు పైకమ్మి. చూ. చిత్రం 173.6 (కో. 3, 29, 31, 32, 34, 38; తె. 3, 6, 8, 9. 11, 24, 26, 30 - 32, 34, 36-38, 40).

ఉత్తరాసిబల్ల : చూ. పర్యా. గొడుగు బల్ల(1). ఉత్తరాసి మీద పరచిన బల్ల (కో. 2, 7).

ఉత్తరౌతు : చూ. పర్యా. కట్కంరౌతు, కట్టుబడిరాయి(4), కట్టురాయి, కల్మిరాయి, కాడురాయి, కారురాయి[1](2). కొండరాయి(2), కొండరౌతు, గుట్టరౌతు,గుట్రాయి(2); గోడరాయి, తిప్పరాయి, తెల్లముక్కింపురాయి, దాంటురాయి, నాటురాయి, బేల్దార్రౌతు, బొంతరాయి[2](3). బొంతరౌతు, ముదిబండ, మోటురాయి, మోడిరాయి, వర్సరాయి, వర్సరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చేరాయి. ఇది తెల్లది (తె. 25).

ఉత్సాయమందిరం : ఉత్సవసమయంలో వాడే చిన్నతేరు (రా. 18).

ఉద్ది : కపిలబావి గట్టున కాలవ తవ్వేందుకు ఎత్తు చేయబడిన ప్రదేశం (రా. 27).

ఉద్దులు : ది. ఐండిచక్రంలోని పట్టెలు (కో. 6).

ఉనుక : ఉ. ఉన్క-. చూ. రూ. ఊక (తె. 8, 10 - 15, 28-30, 38).

ఉనుకబట్టి : రూ. ఊకబట్టి. చూ. పర్యా. పొట్టుబట్టి కాల్పుకు వరిపొట్టు వంటివి వాడే ఇటికబట్టి. చూ. పర్యా. పొట్టు బట్టి. చూ. చిత్రం 61 (తె. 28, 29).

ఉన్క- : క్రి. చూ. రూ. ఇనుకు (తె. 25, 26).

ఉపాయించు : క్రి. ఆలోచించు, ఊహించు (కో. 1).

ఉప్పర : చూ. రూ. ఉప్పరి (తె. 3, 9, 10, 38, 44; రా. 29).

ఉప్పరతట్ట : ఉ. ఉప్పరి. పర్యా. మట్టితట్ట, మేదరితట్ట, వడ్డెతట్ట. మట్టిమోతకు పనికివచ్చే తట్ట (కో. 18, 46).

(ఉప్పర)బుడిమి : వెదురుపేళ్ల వంచి కట్టిన చిన్నగుడిసె. చూ. చిత్రం 2 (కో. 13).

ఉప్పరి : రూ. ఉప్పర. ఒక కులం (కో. 25, 26, 28, 33, 41; తె. 1, 7, 12, 15, 23, 25, 26, 28-30, 36, 37, 40, 43)

ఉప్పారు : క్రి. చూ. పర్యా. ఉప్పరియు. పొడిపొడిగా రాలిపడు (రా. 20).

ఉప్పుచౌడు : ఉప్పువండే చవిటినేల. నిర్మాణ స్థలంగా పనికి రావిది (కో. 41).

ఉప్పురియు : క్రి. పర్యా. ఉప్పారు, ఉప్పుర్లు. పొడిపొడిగా రాలిపడు (రా. 15).

ఉప్పుర్లు : క్రి. ఉ. ఉప్పుల్లు, చూ. పర్యా. ఉప్పురియు, పొడిపొడిగా రాలిపడు (రా. 11).

ఉబ్బి : చూ. పర్యా. కొవిర[2]. కట్టుబిచిలో పొదుచుకొని పట్టిన రాతిపుక్క (రా. 5).

ఉబ్బిరేవు : పెంకాములో కుండలు దాష్టలా పేర్చి అడుసు పట్టుకున్న తర్వాత కుదుర్లమీద గజిపెత్తున పెట్టే గొడ్డం. గాలిబెజ్జం (తె. 13).

ఉబ్బు : చూ. పర్యా. కోసు[1](1), గోగ్గు, పొక్కు-[1](2), బుడక, బుడుపు, బూసు, బెచ్చె, బొజ్జ, ముడుక, ముడుసు, మెటిక[2], మొటిమ. రాతిలో ఎత్తుగా ఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (తె. 7, 30).

ఉబ్బెత్తు : పర్యా. గర్భమొత్తు. మధ్యలో ఎత్తుగా ఉండటం (తె. 7).

ఉమటాం : చూ. పర్యా. గుమ్మటం[2]. గోపురం వంటి నిర్మాణం (కో. 9).

ఉయ్యాల : టూపే సాధనం (కో. 4; తె. 7).

ఉర : జేనకు పైగా పొడుగ్గా లావుగా ఉండే చలి. పెద్ద పెద్ద రాళ్ళను పగలగొట్టడానికి పనికివచ్చేది (రా. 4).

ఉరగపోయు : క్రి. చూ. పర్యా. ఇరబోయు. విరబడు నట్లుచేయు (రా. 20).

ఉరపు : చూ. రూ. ఇరేపు (తె. 43).

ఉరవ : ఉ. ఉరవ. చూ. పర్యా. లెక్క-. సంఖ్య. గణన, పద్దు (రా. 4).

ఉరాకు : చూ. పర్యా. అందాసు. సుమారు, రమారమి (తె. 21).

ఉరామరిక : చూ. పర్యా. అందాసు. సుమారు, రమారమి (కో. 40).

ఉరిగిపోవు : క్రి. కాలిపోవు (రా. 4).

ఉరియు : (1) క్రి. రూ. ఒరియు. పర్యా. ఓర్చిపోవు, ఉప్పు, ఉర్లిపోవు, ఊసిపోవు, చెమ్మగిలి బొట్లు బొట్లుగా జారు (కో. 42, 47, 48; తె. 20, 21, 23, 25, 26, 29, 33, 36; రా. 15,16) (2) క్రి. చూ.పర్యా. ఇసులు. పగిలి మెత్తటిపొడిగామారు (రా.19).

ఉరుగు : చూ. పర్యా. తువ్వ. ఎరుపు నలుపు కలిగిన జిగటమట్టి. పెంపు తయారీకి మేలైనది (రా. 20).

ఉరుట్లు : ది. ఎదురెదురు పిల్లదూలాలు కదలకుండా వాటిని కలుపుతూ అడ్డంగావేసిన పొడుగాటి కమ్మలు (రా. 2).

ఉరుమాల : మొత్తం. వెరసి (కో. 21).

ఉరువ : పెద్ద (తె. 15).

ఉరువు : (1) పర్యా. తండి, లావు. ఎక్కువ. పెద్ద (రా. 4) (2) చూ. పర్యా. ప్రమాణం. పరిమాణం, సైజు, పరిమితి (కో. 49).

ఉరువులు : బ. చూ. పర్యా. ఇంటి కట్టుబడిలో వాడే కిటికీలు, దర్వాజాలు మొ॥న వాటి మొత్తం (కో. 43, 46, 47, 49).

ఉరుసుట్టూ : చూ. పర్యా. చుట్టుముట్టు. అంకట. అన్ని వైపుల (కో. 13).

ఉర్చిపోవు : క్రి. ఉ. ఉర్సిపోవు. చూ. పర్యా. ఉరియు (1). చెమ్మగిలి చొట్లుచొట్లుగా జారు (తె. 19, 22).

ఉర్చు : క్రి. ఉ. ఊర్చు. చూ. పర్యా. ఉరియు (1). చెమ్మగిలి చొట్లుచొట్లుగా జారు (కో 41; తె. 27).

ఉర్లిపోవు : క్రి. ఉ. ఉల్లిపోవు. చూ. పర్యా. ఉరియు (1) చెమ్మగిలి చొట్లుచొట్లుగా జారు (కో. 15; తె. 21).

ఉలవలు : వాస్తుపూజకు కావలసిన నవధాన్యాల్లో ఒకటి. విత్తనాలు పసుర్రగాసరంగా ప్రశస్తం. Horse gram, *Dolichos beflor*, Buch, Roxb., *D.beflorus*, W.I; *D. uniflorus*, Sank., *Glycine tomentosa*, Linn (కో. 37, 41).

ఉలవాయి : చూ. పర్యా. పయ్య[1]. చెక్రానికి ఇరుసును దూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు (కో. 48).

ఉలాస : చూ. పర్యా. అందాసు. సుమారు, రమారమి (కో. 45).

ఉలి : పెద్ద బండలను చిల్చడానికి వాడే ఉక్కుముక్క. దీనిమీద సమ్మెటతో కొట్టి రాళ్లు పగలగొడ్తారు. చూ. చిత్రం 55. 2, 118 (కో. 6, 21, 25, 30, 36, 39; తె. 3, 13, 19, 23, 25, 34, 42; రా. 2, 4, 8, 11, 12, 15, 17, 24, 25, 29, 31).

ఉలిమలుపు : ఉలితో కొయ్యమీద చెక్కడం (రా. 28).

ఉలుచు : క్రి. ఉలితో చెక్కు (రా.2).

ఉలుప : పర్యా బిల్ల, సోలాటం. గృహప్రవేశంలో ఇచ్చే బలి (రా. 39).

ఉలువు[1] : చూ. పర్యా. సందు. రాళ్ల వరసలకు మధ్యనున్న స్థలం (రా. 5).

ఉలువు[2] : సులభం, తేలిక (రా. 4).

ఉల్కాపాతం : సుమువు (కో. 88; రా. 8).

ఉల్లారబోయు : క్రి. కుమ్మరించు (తె. 23).

ఉల్లోపు : విణ. ఉల్లోపట, ఉల్లోపల. పర్యా. గర్భం[1] (1). గిద్ద, గోడల మధ్యనున్న ఇంటిభాగం (కో. 5, 8, 13, 14, 17, 19, 21, 25, 26, 29, 32, 32; తె. 5, 7, 18).

ఉవ్వాయి : చూ. పర్యా. పయ్య[1]. చెక్రానికి ఇరుసును దూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు రా. 18).

ఉశకభూమి : చూ. పర్యా. ఇసకనేల. పొరలు పొరలుగా ఇసక ఇతర విధాల మట్టితో కలిసి ఉండేనేల (తె. 29).

ఉసిక : ఉ. ఉసికి, ఉసిక్కె, ఉసుక, ఉశ్క-, ఉస్క-, ఉస్కె-; యి, వసిక. చూ. రూ. ఇసక. (కో. 29, 30, 40; తె. 1, 3-10, 12-16, 18-21, 23-27, 29-34, 36-44; రా. 10, 24).

ఉసిరి : రూ. ఓసిరి. చాలా ఉపయోగకరమైన ఒకానొక చెట్టు. దీని నుంచి లభించే కలపను వాసాలుగా వాడ్తారు. మెట్టపొలాల్లో కంచె మొక్కగా దీన్ని పెంచుతారు. పుల్లటి పండ్లను లినడానికే గాక తోళ్లను పదును పెట్టడానికి గూడా వాడ్తారు. దీన్నే 'ఇసిరికె', ఉసిరిక, ఉసిరికె, ఉసిరికి, ఓస్తి అనికూడా పిలుస్తారు. *Emblic myrobalan*, Rox., *Phylanthus emblica*, Linn (తె. 3).

ఉసులు : చూ. పర్యా. కొలత. పరిమాణం (తె. 37).

ఉసువు : చూ. పర్యా. అల్క, తేలిక, సులభం (తె. 21).

ఉస్కెరాయి : రూ. ఇసికరాయి. చూ. పర్యా. కట్టుబడి రాయి (1), పనివరసరాయి, మెతకరాయి, కొద్దిపాటి సిలికా కణాలు, లోహామ్లనితం (Iron Oxide), సున్నం, జిగుపమట్టి (Clay) మొదలైన వాటిచేత గట్టిపరచబడిన చిన్న చిన్న 'క్వార్జ్' (చూ. కనికరాయి) కణాలతో తయారైన ఈ రాయి సాంకేతికంగా శాండ్‌స్టోన్ (Sandstone) అనబడుతుంది. స్వచ్ఛమైన ఈ రాతి రకాల్లో క్వార్జ్ సిలికాలు మాత్రమే ఉండగా, మలిన జాతుల్లో ఫెల్‌స్పార్) చూ. గుంపురాయి మొ॥న ఇతర ఖనిజాలు కూడా ఉంటాయి. ఇసకనుంచి ఈరకం రాయిగా పరిణమించి, తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల ఇదే 'క్వార్జైట్' (చూ ఎర్రాయి)గా మారుతుంది. ఇళ్ళ కట్టుబడికి, రోడ్లు వేయడానికి నేలమీద పరవడానికి ఈ రాయి వాడబడుతున్నది (తె. 14, 15).

ఉహుకు : (< ఆం. Hook) చూ. రూ. ఊకు[1]. (రా. 28).

ఊ

ఊక : రూ. ఉక్క. ఉనుక. చూ. పర్యా. పొట్టు. ధాన్యపు గింజల మీది చర్మం గింజలేనిధాన్యం(కో. 1, 4-6, 13, 14, 18-23, 25, 28, 29, 32; తె. 6, 23, 34).

ఊకబట్టి : చూ. రూ. ఉనుకబట్టి (కో 5, 20; తె. 4).

ఊకు[1] : ఐ. ఊక్స్. రూ. ఉక్క. ఉహుకు. చూ. పర్యా. గద్దగోరు. కిటికీ రెక్కలు గాలికి వాలకుండా పట్టి ఉంచే పరికరం. ఒక వైపున వంగి ఉంటుంది. చూ. చిత్రం208 (తె. 1, 43; రా. 25, 30).

ఊకు[2] : చూ. పర్యా. గొడుసు. పిడస మధ్యలోని మేకువంటి భాగం. చూ. చిత్రం 184.7 (తె. 11; రా. 16, 18, 21, 22, 25, 29, 30).

ఊకుగడ్డె : చూ. పర్యా. అరదండ. తలుపు రెక్కల్లో ఒక దానికి బిగించిన పంగటిలిన కొయ్య. రెండోదానికి కదలడానికి వీలుగాఉన్న కొయ్యముక్కగల గడియ. చూ. చిత్రం 186 (రా. 25).

ఊచ : (1) ఉ. వూస, వూసి. చూ. పర్యా. కూను. తాపీ రేకును, పిడివీ కలిపే వంగిన ఇనుపచువ్వ. చూ. చిత్రం 83.2 (తె. 26, 29, 30, 41) (2) చూ. పర్యా. చువ్వ[1] (1). లావుపాటి తీగ (కో. 13, 14, 16, 18-23).

ఊచకట్టు : ఉ. ఊపు___. చూ. పర్యా. ఇనుప బుట్ట[2], సిమెంటు పోతకు విర్మించిన మూస (కో. 17).

ఊచగొళ్ళెం : ఇనువచువ్వమ వంచి చేసిన గొళ్ళెం (కో. 26).

ఊట : పర్యా. జల. బావిలో ఊరిన నీరు (కో. 26, 31, 42; తె. 4).

ఊడిగి : చూ. రూ. ఊడుగ (కో. 7).

ఊడుగ : ఊడిగ, ఊడుగు. రూ. ఊడిగి. మెట్ట నేలల్లో పొదగా పెరిగే కంచెమొక్క. తెలుపు, పసుపుపచ్చ కలిసిన రంగుల్లో మంచివాసనగల పూలు ఉంటాయి.

వెగటైన దీని పళ్లను పేదలు తింటారు. ఆకు పచ్చి ఎరువుగాను, చువ్వ గుమ్మిల అల్లకానికి, చలప పనిముట్ల తయారీకి పనికివస్తాయి. పూరిళ్ళకు చూలాయిగా కూడా కొంచరికలపను వాడుతున్నారట. దీన్నే అంకోలం, ఊడగ, ఊడి అనికూడా పిలుస్తారు. *Alangium decapetalum*. Lamk, *A. hexapetalum*, Br; *A. Lamarckii*, E. P; *A. Salvifolium* Wang (కో. 8; తె 7-9, 11, 12, 38, 40.)

ఊడుపుకంకర : సన్నటి రాతిముక్క (రా. 30).

ఊడ్చు : (1) క్రి. కార్చు, కారునట్లుచేయు (కో. 42) (2) ఋణపరచు (రా. 17).

ఊతకర్ర : పాదు మధ్యలో పాతిన కొయ్య. మన్నుపుమ్మ మనిషి జారిపడకుండా ఆధారంగా ఉంటుంది (కో. 8).

ఊద : చూ. పర్యా. కోళ్లగూడు (1). కోళ్లనుదాచే పెద్ద బుట్ట (కో. 1).

ఊదా : వర్ణపట్టికలోని తొలివన్నె(Violet)(తె. 30).

ఊది : పుల్లల్తో అల్లిన కోళ్లగంప (కో. 1).

ఊదిప్ప : (?< దూదిప్ప) కుంచి, గాద, దూదిప్ప, పొత్తిక అనికూడా పిలవబడే చెట్టు. కలప దూలాలకు వాడ్తారట. Kuthan, *Careya arborea*, Man.(కో. 15).

ఊదుకడ్డి : చూ. పర్యా. ఊదుబత్తి. సాంబ్రాణితో (Benzoin) ఇతర ద్రవ్యాలను కలిపి సన్నటి పుల్లకు పూసి ఆరిన తర్వాత ఉపయోగించే కాడ. 'స్టైరేక్సు' (Styrax) మొదలైన వృక్షజాతులనుంచి సాంబ్రాణి తీస్తారు (రా. 16-18, 20).

ఊదుబత్తి : ఉ. ఊదిబత్తి, ఊదిబత్తె, ఊదుకడ్డి, ఊకొత్తు, పుల్ల, పూజకడ్డి, సాంబ్రాణి(కడ్డీ). సాంబ్రాణితో (Benzoin) ఇతర ద్రవ్యాలను కలిపి సన్నటిపుల్లకు పూసి, ఆరిన తర్వాత ఉపయోగించే కాడ. "స్టైరేక్సు" (Styrax) మొ॥న వృక్షజాతులనుంచి సాంబ్రాణి తీస్తారు. (తె. 4, 5, 7, 28-30, 36-38, 42, 44: రా. 28)

ఊదొత్తుపుల్ల : చూ. పర్యా. ఊదుబత్తి. సాంబ్రాణిలో (Benzoin) ఇతర ద్రవ్యాలను కలిపి సన్నటిపుల్లకు పూసి, ఆరిన తర్వాత ఉపయోగించే కాడ. "స్టైరేక్సు" (Styrax) మొ॥న వృక్షజాతులనుంచి సాంబ్రాణి తీస్తారు. (కో. 4).

ఊను : క్రి. (1) చూ. పర్యా. పెరుకు. పైపైలాగు (కో. 11) (2) ఉలితో చీల్చు (తె. 6.) (3) క్రి. ఉ. వూను. చూ. పర్యా. జిల్లించు, జల్లెడపట్టు (తె. 20) (4) చూ. పర్యా. వాను. కుండలుచేయు (తె. 22).

ఊపిరి : (1) ఎండ (కో. 11) (2) చూ. పర్యా. గాడ్పు వాయువు (తె. 44).

ఊబ : రాతిలో గాదెలాగా కట్టిన శాశ్వత నిర్మాణం (కో. 39).

ఊబత : పొచి, చూర (కో. 29).

ఊబు : చూ. పర్యా. మూస. ఆర్చీలు, స్లాబులు మొదలైన వాటి నిర్మాణానికి పనికివచ్చే తాత్కాలికపు కట్టు. చూ. చిత్రం 77 (రా. 20).

ఊరపెంకు : చూ. పర్యా. నాటుపెంకు. మామూలుగా ఇళ్లకప్పడానికి వాడే పెంకు (కో. 19).

ఊరొచ్చు : క్రి. సందులు ఏర్పచు (తె. 24).

ఊర్చు : (1) క్రి. చూ. పర్యా. నెరుపు. ఎత్తు పల్లాలు సరిచేయు. చదునుచేయు (కో. 8, 9) (2) క్రి. చూ. పర్యా. పెరుపు. పైకిలాగు (కో. 12).

ఊళ్ళపెట్టు : క్రి. నిలబెట్టు (తె. 35).

ఊసగొడ్డలి : పల్చని ఇనపరేకు గల గొడ్డలి. ఓచలను చీల్చడానికి పనికివచ్చే తేలిక రకం గొడ్డలి (కో. 14).

ఊసిపోపు : క్రి. (1) ఊడిపోవు (తె. 21) (2) క్రి. చూ. పర్యా. ఉరియు (1). చెమ్మగిలి బొట్లు బొట్లుగా జారు (రా. 12).

ఊసుబోయినవాడు : ఉ. ంబోయ్నొఁ. పేదవాఁడు (రా. 12).

ఊసెట్టిరాయి : చూ. పర్యా. దాసబండ. దర్వాజా ఉత్తరాసి మీద పరిచే బండ. చూ. చిత్రం 24. 10 (కో. 18).

ఎ

ఎకేరిగుజ్జు : చూ. పర్యా. ఒంటిగుజ్జు. ఒక్కకొయ్యతో నిలిపిన గుజ్జు (తె. 29).

ఎకేరిల్లు : ఉ. ఎక్కేఁ. రూ. ఏకారిల్లు. పర్యా. రోకుటిల్లు. ఒక్కగది ఇల్లు (తె. 27, 29, 30, 37).

ఎకేరిసంక : భవంతికి ముందు ఒకవైపున కట్టే ఒంటిగది ఇల్లు (తె. 29).

ఎక్కడీయు : క్రి. పర్యా. పోల్చు. గోడను పైకిలేపు (రా. 9, 10).

ఎక్కవ : చూ. పర్యా. అధికం (రా. 30).

ఎక్కుడు : చూ. రూ. ఎగుడు (కో. 45).

ఎగయు : క్రి. చూ. పర్యా. లెగుచు. పైకిలేచు (రా. 5).

ఎగవేయు : క్రి. ఉ. ఎగేయు. ఎగరవేయు (కో. 4).

ఎగుడు : రూ. ఎక్కుడు. మెరక, మిట్ట (కో. 25, 43, 46).

ఎగ్గబెట్టు : క్రి. నిలవచేలు, మిగులు (రా. 6).

ఎచ్చిపచ్చి : పర్యా. సులిపడుసు, చులిపొచ్చి. సులపచ్చి, కొద్దిపచ్చి (రా. 2, 5).

ఎచ్చిరాయి : చూ. పర్యా. పచ్చిటిక. కల్లం మీద కాల్చడానికి సిద్ధంగా ఉంచిన ఇటుక (కో. 42).

ఎచ్చు : పర్యా. ఎక్కువ, డాస్తి, దంచి[3], బిగ్గ, బపు. బొల్లు, మస్తు, మెంచు[2], మోపు[2], సముద్ది. అధికం. (కో. 13; రా. 16, 17).

ఎట్టె : (తమి. ఎట్టి) కంప. వంటచెరుకుగాను, దబ్బ కట్టడానికి వచ్చే చిన్నచెట్టు ఆకు. ఇళ్లు కప్పడానికి వాడ్తారు. Strychnine tree, *Strychnos nux-vomica* (తె. 14).

ఎడతాపీ : పర్యా. కట్టకం తాపీ, కట్టుతాపి, డొడ్డుతాపి, మొద్దుతాపి, మోటతాపి. కట్టుబడిలో వాడే మందపాటి రేకుగల కొంచెం పెద్దసైజు తాపి. చూ. చిత్రం 90 (కో. 9, 13, 14, 16-18, 26).

ఎడం : ఉ. వెడమ. చూ. పర్యా. సందు[1] (1). రాళ్ల వరసలకు మధ్యనున్న స్థలం (కో. 15, 18, 42).

ఎడుపుగూడు : చూ. పర్యా. చౌకంగూడు. వలుపంకలుగా ఉండేగూడు. చూ. చిత్రం 209 (రా. 25).

ఎడెలుము : పొట్టిగా ఉండే భాగం, దాని కొలత (తె. 29-31).

ఎడ్డు : చూ. రూ. ఎద్దు (కో. 32).

ఎడ్లమోట : ఎడ్లచే లాగించే మోట (కో. 21).

ఉ. = ఉచ్చారణభేదం (-భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (-పదాలు); రా. = రాయసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

ఎంటి : ఉ. ఇంటి, ఎంటు, యెంటి, వెంటి, గడ్డితోపేనిన తాడు (కో. 19, 20, 28, 30-32, 44, 46, 49, 50; తె.2, 3, 13, 14, 36; రా. 5, 8,31).

ఎంటిబద్ద : చూ. రూ. ఇంటిబద్ద (కో. 14).

ఎంటిలేటరు : (< ఆం. Ventilator) ఉ. ఇంటిలేటుపు, ఇంటిలేటు, ఎంట్లేటుపు, వెంట్రేటు, వెంపు మేటుపు. చూ. పర్యా. గాలి కిటికి. వెలుతురుకోసం గోడల్లో ఎత్తునపెట్టే చిన్నకిటికీ (కో. 5, 6, 8, 9, 14, 23, 26, 30, 31, 37, 45, 46, 48; తె. 4, 5, 12, 14, 20, 26, 33, 35, 36, 38, 42, 43; రా. 14, 25, 28).

ఎంటాకాలం : చూ. పర్యా. అగ్గికాలం. వేసవి (కో. 41).

ఎండుకయ్యి : నీళ్ళు ఎండిన గుంట (కో. 47).

ఎత్తగట్టు : క్రి. పయికెత్తు, ఎత్తుగా ఉంచు (రా. 12).

ఎత్తరం : ఎత్తు (కో. 29).

ఎత్తు : ఒకవరస అడ్డంగా, మరోవరస నిలువుగా ఇటుకలను పేర్చిన పేర్పు (రా. 7).

ఎత్తుడికర్ర : ఆపరెక్క కిటికీలను పైకి క్రిందికి కదిలించడానికి వీలుగా బిగించిన కర్ర (కో. 6).

ఎత్తుడుమూత : గరివె మీది గుండ్రటి తాటాకు మూత, ఇలారం (కో. 29).

ఎత్తొక్కుడు : కొమెరలు నిలిచేందుకు వాటి అడుగున వేసే చెక్క పలక (తె. 9).

ఎదమమ్మ : ఉ. యద- (< చెద(ఱు)). చూ. రూ. చెదలు మమ్మ (తె. 37; రా. 23)..

ఎదర : చూ. పర్యా. అంచు2(1). బావిగోడ లోపలివైపు (కో. 23).

ఎదురాకుతాపి : పర్యా. కాడతాపి. కోతతాపి, గోలుతాపి, చెన్నతాపి, డిజైన్‌తాపి, మూలతాపి, సన్నతాపి, సన్న మొకతాపి, సీవంటాపి, పీర్ణంతాపి, సుడున. సన్నగా, పొడుగ్గా, కోలగాఉండే రేకుగల చిన్నతాపి. సన్నటి వమంకు వాడేది. చూ. చిత్రం 85 (కో. 8).

ఎదురెత్తు : చూ. పర్యా. పట్టీల్లు. ఇంటిమధ్యగదిని భాగం

ఎదురు[1] : ఉ. ఎదర. పర్యా. బవాయి, బాహ్యసదపు[1], నేరు. అభిముఖం (కో. 13, 17, 32).

ఎదురు[2] : చూ. పర్యా. బోటి[2]. నిర్మాణంలో రాహుడిని తప్పు (కో. 47).

ఎదురుచండి : నొగమూసుపు బదులుగా మొదటి అడ్డ పట్టెను కాచిని కలుపుచూ బిగించబడిన పెదుపుబొంగు (కో. 6).

ఎదురుమటి : ఒడ్డానికొంటి ఎదురుగా ఉండటం (రా. 15).

ఎదురుమోపుతలుపు : చొప్పులులేని రెండు రెక్కల తలుపు (తె. 29).

ఎద్దు : ఉ. ఎట్లు, ఎద్దలు, ఎద్దుయి, ఎల్దు. రూ. ఎద్దు. వృషభం (కో. 17, 21, 25, 28, 30, 31; తె. 1, 3, 5, 6, 9, 13, 14, 22, 28, 37, 38, 41, రా. 11, 23).

ఎద్దులపట్టె : పరంమీద గొగమూసుపుండు, ఎద్దులపెనకు అమర్చిన కొయ్య (రా. 12, 13).

ఎద్దు(ల)పీట : ఒకరకం రెండు నగలబండి పరానికి ముందున్న పట్టె, పిర్రపట్టె (రా. 10, 10, 31).

ఎనగర్రకొప్పు : చూ. పర్యా. నడికొప్పు. చెన్నగాపిమీది కప్పు. చూ. చిత్రం 7. 5 (తె. 4).

ఎనికూర్చి : చూ. పర్యా. బేడింబద్ద. రెక్కలను పట్టి ఉంచడానికి తలుపు వెనుక దిగించిన కొయ్యబద్ద (కో. 44).

ఎనిం : పర్యా. తని. విడి, వేరు (రా. 9).

ఎనుబోతు : రూ. ఎనుంబోతు. చూ. పర్యా. దున్నపోతు, మహిషం (రా. 7).

ఎనుమద్ది : ఉ. ఎనమద్ది, ఏసుమద్ది. పర్యా. ఇనమద్ది, నల్ల మద్ది. చూ. ఇనమద్ది. మద్ది జాతికి చెందిన ఒక పెద్దచెట్టు. దీని కలప నిర్మాణద్రవ్యంగా మంచివాటిలో ఉన్నది. Iron wood, Laurel, *Terminalin coriacea T. tomentosa T. typica.* Man. (తె. 28; రా. 10,12, 28).

ఎనుము[1] : రూ. ఎలుము[2]. పర్యా. ఇంపగొడ్డు, గేదె, బర్రి-గొడ్డు, బర్రె. మహిషి (తె. 34; రా. 2, 14, 24).

ఎనుము[2] : చూ. రూ. ఎలుము (తె. 87).

ఎనుంబోతు : చూ. రూ. ఎనుబోతు (రా. 24).

ఎన్నికమ్మి : పర్యా. పట్టా2. కత్తెరమూలల్లో అతికిన రేకు పలక (కో. 6).

ఎంపర : ఉ. ఎంపరి. 2-3 అడుగుల ఎత్తున చుప్పగా పెరిగే చలువు మొక్క. బంజర్లలోను రోడ్ల పక్కన పెరుగుతుంది. ఎర్రటిపూలు, చింతాకు వంటి ఆకు ఉంటాయి. ఆకు పచ్చిఎరువుకు, మండలు కట్టుకు పనికి వస్తాయి. దీన్ని పెంపలి అనికూడా అంటారు. The Purple Galega, *Tephrosia purpurea*, Pers. (తె. 41, 42).

ఎంపుడెదురు : పర్యా. నిటయెదురు, బాడబొంగు. పొడు గాటి వెదురుబొంగు (కో. 8).

ఎంబ : బాడు. పొడుగు, విశాలం. (కో. 25)

ఎమ్మి : చూ. రూ. ఎలుపు (రా. 3).

ఎమ్మెత్తు : క్రి. పర్యా. దారంపట్టు. కొలుచు, కొలతపట్టు. (రా. 2).

ఎయ్య : చూ. పర్యా. సందు1(1). రాళ్ల వరసలకు మధ్య నున్న స్థలం (కో. 14).

ఎరకల : చూ. రూ. ఎరికిల (కో. 26, 32; తె. 7).

ఎరికలితడక : ఈత చటిక (తె. 42).

ఎరికిల : రూ. ఎరుకల, ఎలిక. ఒక కులం (కో. 33, 38, 41, 42).

ఎరిపిదొక్కు : క్రి. గట్టిచేయు, గట్టిపరచు (రా. 4).

ఎరుపుచెడ్డ : చూ. పర్యా. పంచిటిక. బాగా కాలిన ఇటిక (కో. 18).

ఎరుపురంగు(రాయి) : చూ. పర్యా. జాజు మట్టిరాయి, నీలం బెడ్డ, పచ్చసుద్ద1, పీతమట్టి(రాయి), రెడాకైసు. ఇనుమునిచ్చే భిన్న శిలలకు మృద్రూపమైన ఈ రంగు బెగురు మట్టిని సాంకేతికంగా "ఓచర్" (*Ocher, Ochere*) అంటారు. ముదురు గోధుమ పసుపుచ్చ రంగుల్లో ఉండే మట్టిని 'లిమొనైట్'(Limonite) అనే ఇనప ఖనిజానికి, ఎర్రరంగులో ఉండేది. 'హేమటైట్' (చూ. ఇనపరాయి)కు మృద్రూపాలు. ఈ మృత్తికలను రుబ్బి, కడిగి రంగులు తయారుచేస్తారు. వీటిలో కలిపి గోడలకు,నూనెల్లోకలిపి కొయ్య వస్తువులకు ఈ రంగులు పూస్తారు. కృత్రిమంగా లభ్యమైన రంగులు వీటి కన్నా చౌకగా, సమృద్ధిగా దొరికినా ఈ సహజ మృత్తికలకన్నా అవి నాసిరకానివే. ఇది జేగురు రంగులో ఉండే మెత్తటి రాయి. దీన్ని 'రెడిల్'(*reddle*) అనికూడా పిలుస్తారు (రా. 28).

ఎరుపురాయి : ఎర్ర రంగుగల రాయి (తె. 4).

ఎర్రకంచురాయి : చూ. పర్యా. ఎర్ర మొరం1, ఎర్రాయి1, కటవరాయి, కట్టకంరాతు, కట్టరాతు, కట్టుపురాయి1, కట్టురాతు, కడ్డిపురాతు, కత్తిరిపోటురాయి, కొడ్రాయి, కాల్పురాయి1, కాకెరాయి, కొండ్రాయి2, గనెటురాయి, గ్రానైటురాయి, తెల్లమొరం1, తెల్లరాయి1, తేనెరాయి1, నల్లబలపరాయి, నల్లరాయి1, నల్లరాతు2, పచ్చిరాయి1, పీట్రాతు. భూమి, ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొరలు ఏర్పడని ఈ జాతి పేలుపురాయి(Igneous Rock) ఫెల్స్పార్(చూ.గుంపురాయి).క్వార్జ్(చూ. కనికరాయి) మైకాల కలయిక వల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్‌బ్లెండ్ (చూ. నల్లపాలీషురాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్(Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్(Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా దీంట్లో కొద్ది పాళ్లలో కలిసి ఉంటాయి. ఈ జాతి రాళ్లు పర్వతశ్రేణుల మధ్యభాగాలలో పొడుచుకొని వచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. పన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమనిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాయి మసకెరుపు రంగుది. (రా. 30).

ఎర్రగరుసు : ఉ. యర్ర- .ఇసక, సన్నటి గులక కలిసిన ఎర్రనేల (రా. 16, 21, 22).

ఎర్రగాల్పు : ఉ. యర్రగాల్పు. పర్యా. పండుగాల్పు, పూరాగాల్పు, మంచికాల్పు, మట్టసంకాల్పు, మిఠంకాల్పు, మేలుకాల్పు. ఇటుక మొదలైనవి సరిగా కాలడం (కో. 27).

ఎర్రగాల్పురాతు : చూ. పర్యా. పండిటిక. బాగా కాలిన ఇటిక (తె. 19).

ఎర్రచవుడు

ఎర్రచవుడు : పర్యా. కాడమన్ను. ఎర్రమట్టి, చవుడు కలిసిన ఉప్పునేల. మిద్దెలమీద పూతకు మంచిది. (రా. 30).

ఎర్రచెక్కు : ఉ. ాచెక్క. ఎర్రరంగునేల, కంచిమొరం గలనేల (కో. 25).

ఎర్రచౌక : ఎర్రమట్టి కలిసిన ఇసకనేల (తె. 4).

ఎర్రజేయు : క్రి. ఉ. యర్ర—. పర్యా. గావుజేయు. బలియిచ్చు (రా. 8, 10).

ఎర్రదరుక : చూ. పర్యా. జాజు2. కావిరంగు (తె. 33).

ఎర్రదోరమన్ను : పర్యా. మేదరమన్ను. ఇటిక తయారీకి పనికివచ్చే మట్టి (తె. 31).

ఎర్రపెంకు : చూ. పర్యా. మంగుళూరి పెంకు. యంత్రంతో తయారుచేసే పెద్దపెంకు. బహువుగా మందంగా ఉంటుంది. చూ. చిత్రం 280.3 (రా. 10).

ఎర్రపొద్దు : సంజవేళ (రా. 16).

ఎర్రమట్టి : ఉ. —మంటి. పర్యా. పరకమిట్ట, పొతమట్టి(1) ఆంతర్గత శిలల శైథిల్యంవల్ల ఉష్ణదేశాల్లో ఏర్పడే ఎరుపుడాలు మట్టి. నిర్మాణకీటిలో కొద్దిపాటు మాప్పులున్నప్పటికీ, సామాన్యంగా ఇనుము, సత్తు (Aluminum), ఆమ్లజని (Oxygen), మొ. మూలద్రవ్యాలతో కూడిఉంటుంది. చాలా ప్రాంతాల్లో లభిస్తుంది. సున్నం, సిమెంటు, పెంపు, మొ. నిర్మాణ ద్రవ్యాల తయారీలో ఎక్కువగా వాడబడుతుంది. సాంకేతికంగా దీనిపేరు 'లేటరైట్' (*Laterite*). (కో. 1, 4, 7, 8, 10–12, 15, 21, 27, 30, 31, 33, 40, 42–44, 46–49; తె. 1–5, 7–11, 14–16, 19, 20, 22, 24, 26, 28–30, 36–42, 44; రా. 1, 6, 7, 9, 15–18, 20, 23, 28, 30, 31).

ఎర్రమొరం1 : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలం మీద పర్వ సాధారణంగా దొరికే ఈజాతి శిలాసమూహం సాంకేతికంగా 'గ్రేనైట్'(Granite) అంటారు. మోటైన అణువులతో పొరలు ఏర్పడని ఈ జాతి వేడుదురాయి(Igneous rock) ఫెల్స్పార్ (చూ. గుంచురాయి), క్వార్ట్జ్ (చూ. కవికరాయి), మైకాల, కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్న్‌బ్లెండ్ (చూ. నల్లపాలీషురాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్(Apatite), జిర్కాన్ (Zircon) రూటైల్(Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా దీంట్లో కొద్దిపాళ్లలో కలసిఉంటాయి. ఈ రాళ్లు పర్వతశ్రేణులమధ్య పొరలుపొరలుగా పచ్చి గుండ శిలలుగా కనిపిస్తాయి. పన్నెలో, నిర్మాణ ప్రమాణంలో, అనేక విధాలుగా ఉండే ఈ వతిసశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలోఉన్నాయి. ఈ రాయి రంగు బూడుదరెలుపు (రా. 7).

ఎర్రమొరం2 : చూ. ఎర్రమొన్న. ఎర్రటి మొరుసునేల (కో. 35; తె. 4, 5; రా. 7).

ఎర్రమొరం(రాయి) : పర్యా. ఎర్రరాయి1, ఎర్రాటు, కంచెరాయి, కాలుపుబండ, కొండ్రాయి1, కోటిగుండెరాయి, గచ్చురాయిరంగురాయి, చేగుబండరాయి, తెల్లనాపరాయి, తెల్లమొరసరాయి, తెల్లరాయి6, తేనెరాయి1, నల్లగుండు, నల్లబేడురాయి, నల్లరాయి5, నాపరాయి (నుద్ద), నీలంచిప్పరాయి, పచ్చపరంగురాయి, పుంచి గుండెరాయి, పులగంరాయి, బాపనిపచ్చరాయి, బొంత రాయి1, బొల్లిగుండు, మొరసరాయి1, లైంస్టోన్, సిమెంటురాయి, సుద్దరాయి2, సున్నపురాయి1. సాంకేతికంగా 'సున్నపురాయి'(*Calcite*, Calcium Sapr, Carbonate of lime Lime stone: $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాలలో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవ రాశుల శిథిలపరిణామాల్లో ఉన్న 'కైటైట్' అనే ద్రవ్యం లేదా తాపపీడనాదుల వల్ల మొదట ఈ పదార్థాయిగా మారి, పర్వాత దీని పదాలు స్ఫటికీకరించబడగా 'చలవరాయి'(Marble: చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. పరపరకాలుగా ఉండే ఈరాయి శుద్ధరూపు సున్నిధాప లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (—6) దీనిపన్నది. జిగటగా ఉండే ఈ రాతి పదాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే పదాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతి పదాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్‌పౌడరు, మొ. తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా తెల్లగాను, ఇనుము మొ. లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమ రంగు, ఆకుపచ్చ, నీలం, మొ. రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్ళు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణసామగ్రి

గాను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం, ఈ రాతి జాతికి చెందినవే. ఈ రాయి ఎర్రరంగుది (రా. 8).

ఎర్రమొర్స : చూ. రూ. ఎర్రమొరం (తె. 7, 42).

ఎర్రరాయి[1] : ఎర్రాయి. చూ. పర్యా. ఎర్రమొరం(రాయి) సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium Spar, Carbonate of lime, Lime stone: $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భం లో నిక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కాల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాప పీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగా మారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడగా 'చలవరాయి'(Marble:చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధతను, స్వభావ లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (= 3) దీనిపన్నది. బిగటుగా ఉండే ఈ రాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని, తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, టూత్‌పౌడరు, మొ. వాటి తయారీలో పనికి వస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొ. లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొ. రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలా రకాలు ఇలు కట్టడంలో, రోడువేయడంలో, అలంకరణ సామ్రగ్రిగాను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. సుద్ద సున్నం, ఈ రాతి జాతికి చెందినవే (కో. 41, 45; తె. 16, 19, 21, 23; రా. 8)

ఎర్రరాయి[2] : పర్యా. గయిరీరాయి, గోధుమరౌతు. చిక్కు రాయి(1), తెల్లరాయి[3], నల్లబండ[1], నల్లరాయి[2], నాపబండ నాపరాయి[1], పరుపుబండ, పరుపురాయి, పరుపురౌతు, పాల రాయి[1], పాలీపురౌతు, బిక్కురాయి, మసకెరుపురౌతు, మార్బుల్(స్టోన్)[1], మెరుపురాయి, రాయిబండ, సీనురౌతు. ఇది సున్నపు మస్టురాయి (Calcerous Sedimentary rock), 'సున్నపురాయి' కణాలు తీవ్రతాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టపడి చక్కని ఆకారం పొంది ఈ 'చలవరాయి'(*Marble*) ఏర్పడుతుంది. ఈ రాయి కరినంగా, చల్లగా, సున్నగా, ఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడేరకం (Statuary Marble) ఒకటి, పొడలు పొడలుగా మచ్చలు మచ్చలుగా ఉండేరకం (Serpentinous Marble)ఒకటి, ఒక్కొక్కపొర లేక పట్టిక ఒక్కో రంగులో ఉండి అలంకరణ ద్రవ్యంగా వాడబడేది (Onyx Marble) ఒకటి, మొత్తం మూడు ప్రధానభేదాలు ఈ రాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు, ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరచడానికి, కొన్ని చోట్ల ఇంటికప్పుకు కూడా, ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవడం కద్దు: ఉదా. కడప బండ (కో. 35).

ఎర్రరాయి[3] : చూ. పర్యా. నల్లరాయి(1). వన్నెలో, నిర్మాణంలో, భిన్న లక్షణాలుగల ఖనిజ పట్టికలలో ఏర్పడ్డ మిశ్రశిలయిది. దీన్ని 'నీస్'(*Gneiss*) అని సాంకేతికంగా పిలుస్తారు. దీని పట్టికలు(Bands) కొన్నింటిలో ఫెల్స్పార్ (చూ. గుండురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి) ఎక్కువగాను, కొన్నింటిలో హార్న్‌బ్లెండ్ (చూ. నల్ల పాలీష్‌రాయి), మైకాలు ఎక్కువగాను ఉంటాయి. దీన్ని నిర్మాణద్రవ్యంగా వాడుకున్నారు (కో. 45).

ఎర్రరేగడి : ఎర్రమట్టి కలిసిన రేగడినేల (కో. 42, 48, 49; తె. 25, 39).

ఎర్రసుద్ద : ఎర్రరంగు సుద్దనేల (తె. 24).

ఎర్రాయి[1] : (ఎర్ర+రాయి). చూ. పర్యా. ఎర్రతంచు రాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొర లేర్పడని ఈ జాతి పేలుడురాయి(Igneous rock) ఫెల్స్పార్ (చూ. నల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్(Apatite), జిర్కాన్(Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా కొద్దిపాళ్లలో కలిసిఉంటాయి. ఈ జాతిరాళ్ళు పర్వతశ్రేణుల మధ్య

భాగాల్లో పొడుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెల్లో, నిర్మాణక్రమంలో, అనేక విధాలుగా ఉండే ఈ కఠినశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాతిరంగు లేత యెడపు (రా. 4).

ఎర్రాయి[2] : పర్యా. ఏటిరాయి, కంచురాయి[1], కట్టుడురాయి[4] కట్రాయి(1), కణికరాయి, కాకిరాయి[1], కొండ్రాయి,[4] గబ్బిరాయి[2], గుడ్డిరాయి, గుండీసురాయి[1], ఫల్గురౌతు, పులగంరాయి[2], బాపనపల్లిరాయి, సుద్దరాయి[5], సున్నపురాయి[2], ఇది 'క్వార్జు'(Quartz: చూ. కనికరాయి) జాతికిచెందిన మిశ్రశిల (metamorphic rock). తీవ్రతాపోష్ణపీడనాలవల్ల ఇసక(Sand). ఇసకరాయి (Sand stone:చూ. ఉస్కెరాయి)గా మారి, తర్వాత పరిణామదశలో సాంకేతికంగా 'క్వార్జైట్'(Quartzite) అనబడే ఈరాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నది. ఇది చాలా వన్నెల్లో దొరుకుతుంది. ఈరాయి లేతకెంపు వన్నెది (రా. 12).

ఎర్రౌతు : (ఎర్ర + రౌతు), చూ. పర్యా. ఎర్రమొరం (రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium Spar, Carbonate of Lime, Lime Stone: $Ca\ Co_3$)అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో భిన్న లక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్రతాపపీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగా మారి, తర్వాత దీని కణాలు పునఃస్ఫటికీకరింపబడగా "చలవరాయి"(Marble: చూ. ఎర్రరాయి)గా మారుతుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత, స్వభావ లక్షణాలను బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. జిగటగా ఉండే ఈ రాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి చువ్వాన్ని, తయారుచేస్తారు. ఫెల్స్పార్ కాఠిన్యంలో పగం మాత్రమే (= 3) దీనికున్నది. పరిశుద్ధమైన ఈ రాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొ. తయారీలో ఎరికివస్తాయి. ఇది శుద్ధంగా ఉష్ణమ్మడు తెల్లనిది. ఇసుము మొ. లోహాల కలయిక వల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ,

నీలం, మొ. రంగులోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలా రకాలు ఇల్లు కట్టడంలోను, రోడ్లు వేయటంలోను, అలంకరణ సామగ్రిగాను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. ఇది ఎర్రటిరాయి (తె. 21).

ఎలకచుంచు : ఉ. ఏలిచసుంచు. పర్యా. గొయిగుబండ, చుంచుబండ(2), చూపుసల్ప, నారబండ. గోడమీది చూపుబండ (రా. 13, 14).

ఎలకచూరుపట్టె : పర్యా. ఎలగచూరుబల్ల. చుట్టు గోడల మీద దూలాలపై యెత్తున వేసే పట్టి (కో. 3).

ఎలక పరపు : పెణకల పక్కన వేసే బావంచి ఎర్రల పరుపు (కో. 12).

ఎలకసుంచు : పర్యా. రొక్కడబండ, పెద్రాయి, వాలు పీటబండ. దూలానికి ఆధారంగా గోడమీద అడ్డుగావేసే రాయి (రా. 26, 27).

ఎలకసూరు : పర్యా. గేటిలిట్టుసు. చూలాం పైభాగాన కట్టిన గోడ (కో. 3, 9).

ఎలకసూరు వాసం : మూలబుడ్డివాసం పక్కన వేసే సన్నటి వాసం (కో. 16).

ఎలగచూరు దిమ్మ : చెన్నగోడ చూరుమీది కప్పు లేవకుండా వేసిన సున్నప్పట్టి (కో. 1).

ఎలగచూరుబల్ల : చూ. పర్యా. ఎలకచూరుపట్టె. చుట్టు గోడలమీద దూలాల పైయెత్తునవేసే పట్టి (కో. 7).

ఎల్లబార : మొత్తం. పూర్తి (కో. 47).

ఎలిక : చూ. రూ. ఎరికల (తె. 8–11).

ఎలిశ : పెద్ద అటక (కో. 28).

ఎలుపు : ఉ. ఎల్పు. రూ. ఎనుపు, ఎమ్మ, ఎలుము, ఎఱుపు. చూ. పర్యా. వెడల్పు. పొట్టిగా ఉండేపైపు, దాని కొలత (కో. 2, 3, 22, 30, 32: తె. 3, 5–7, 15, 23, 25, 28; రా. 14).

ఎలుము[1] : ఉ. ఎల్మ. చూ. రూ. ఎలుపు (తె. 18, 26, 27, 32–36).

ఎలుము[2] : చూ. రూ. ఎసుము[1] (రా. 8).

ఎలుసు : ఉ. ఎలిసై, ఎల్చి. పర్యా. దోను[2]. గొడ్లపాక లోని అటక (కో. 20, 27, 28, 32).

ఎల్చి : చూ. పర్యా. బల్ల. పొడుగాటి పీట (కో. 27).

ఎల్తి : ఉ. ఎత్తి. చూ. పర్యా. ఎదుర.

నిర్మాణద్రవ్యంగా సర్వసాధారణంగా వాడుకలో ఉన్న లక్షణవిశేషం. స్థల బలాన్నిబట్టి రమారమి 60-70 అడుగుల ఎత్తువరకు పొదగా పెరుగుతుంది. కణుపుల దగ్గర కొన్ని రకాలకు ముళ్ళు ఉంటాయి. జాతి భేదాన్ని బట్టి బోలుగా ఉండే భాగం ఎక్కువ తక్కువలతో ఉంటుంది. కణుపుల దగ్గర దొరికే గింజలను పేదలు తింటారు. ఈ జాతిలో "సాదనం (చూ. కంక, ముల్లం (చూ. ముల్లంపిచుం), కణాదిబొంగు, జాది వెదురు (*Dendrocalamus hamiltonii*, Man.)" మొ. రకాలున్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు. (తె. 29-31, 36).

ఎల్మిపాటు : గుమ్మికింది బల్లకు ఉన్న నిలువు చెక్కల పేర్పు (తె. 27).

ఎల్లగొయ్య : క్రి. పర్యా. ఒప్పుకొట్టు, గుంజు[1](2). ఇటికను కోయు (కో. 30).

ఎల్లబడు : క్రి. వెలికివచ్చు, బయటపడు వచ్చు (రా. 5).

ఎల్లప[1] : చూ. పర్యా. కొపర[2]. కట్టుబడిలో పొడుచుకొని వచ్చిన రాతిముక్క (కో. 31).

ఎల్లప[2] : ఉ. యల్లవ. దూలాల చివర మేపు బంచింపు చేసిన వాసం (కో. 36).

ఎల్లవ(కడ్డీ) : 1. పర్యా. దండి[2](2). వెసుగర్రనుంచి దూలాల చివర్ల మీదపు పరిచిన కడ్డీ (కో. 28,31,32 34,36). 2. కూచాలమీది అడ్డపట్టె (రా. 1).

ఎల్లపమెట్టు : పర్యా. బత్తెనమెట్టు. ఇంటికి వెలపల గోడకు అతికి కట్టిన మెట్టు (కో. 29).

ఎల్లవాలు : చూ. పర్యా. ఏటవాలు. ఎక్కువవాలు (కో. 28).

ఎఱుపు : చూ. రూ. ఎఱుపు (కో. 2).

ఎళల : చూ. పర్యా. చట్టి. చిన్నమట్టిపాత్ర (తె. 31).

ఎస : (1) బ. ఎసలు, ఎసిలు. ఉ. ఎసి. రూ. ఎసలు. చూ. పర్యా. సందు. రాళ్లవరసలకు మధ్యనున్న స్థలం (కో. 46, 48; తె. 22). (2) (బ. ఎసిలు). ఉ. వెస. ఒకదానిపై ఒకటిగా రాళ్లను పేర్చినప్పుడు రాతికి రాతికి మధ్య వచ్చేసందు (కో. 42-44, 46, 47).

ఎసలు : (1) చూ. పర్యా. దుజ్జు. గోడ కట్టేటప్పుడు రాళ్ల మధ్య వచ్చే సందు. చూ. చిత్రం 160.5 (రా.6). (2) బ. ఎసళ్లు. చూ. రూ. ఎస(1). (కో. 45; రా. 5, 8, 13).

ఎసల్దొక్కుడు : చూ. పర్యా. నాట్పాటు. గోడరాళ్లు ఒక వరసలో ఉండి తూకం సరిపోయ్యేటట్లు కట్టటం (రా. 6).

ఎసల్దొక్కు : క్రి. రాళ్ల మధ్య సందులను పూడ్చు (కో. 42, 45).

ఏ

ఏకండితలుపు : ఉ. ఏకండీ—. చూ. రూ. ఏకాండం తలుపు (కో. 14,21,34; తె. 1).

ఏకతలుపు : చూ. పర్యా. ఏకాండం తలుపు. ఒకే చెక్కతో చేసిన తలుపు (కో. 7, 14, 19).

ఏకపునాది : పర్యా. ఏకదిలం. నిర్మాణపు నమూనా ప్రకారం కట్టవలసిన గోడలన్నింటికీ ఒకేసారిగా తవ్విన పునాది (కో. 17).

ఉ. = ఉచ్చారణభేదం (—భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (-పదాలు); రా. = రాయసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

ఏకబిలం

ఏకబిలం : చూ. పర్యా. ఏకప్రవాది. నిర్మాణపు సమూహ ప్రకారం కట్టవలసిన గోడలన్నింటికీ ఒకేసారిగా తవ్విన పునాది (కో. 25).

ఏకాండంతలుపు : ఉ. మేకాండం– రూ. ఏకండి తలుపు. పర్యా. ఏకతలుపు, ఒంటి తలుపు, ఒంటి రెక్క–తలుపు, మూత తలుపు. ఒకే చెక్క–తో చేసిన తలుపు (కో. 1, 29; తె. 6; రా. 31).

ఏకాశిల్లు : చూ. రూ. ఎకేరి (ల్లు). (తె. 26).

ఏకెత్తు : ఉ. యాకెత్తు. సమానమైన మట్టం (కో. 26).

ఏగి : రూ. ఏగిశె, ఏగెనె, ఏగేశి, ఏగేస, ఏగేసి, ఏంగ్స, ఏమిశ. పర్యా. బిజాసాల్. తలుపులు తయారు చెయ్యడానికి, బండిభాగాల తయారీకి, శ్రేష్ఠమైన కలపనిచ్చే పెద్ద అడివి చెట్టు. దీన్నే 'గోమూత్రి, రక్తబీజి, మేగిస, సర్జకం, సాల' అనికూడా పిలుస్తారు. ఈ జాతికి చెందినవే 'జిట్టవేగి, పెద్దవేగి (చూ. పెద్దేగి), ములువేగి' మొ. చెట్లు. 'బిజాసాల్' అన్న మాట దీని వ్యాపారనామధేయం. Indian Kino Tree, Bijasal, *Pterorarpus bilobus*, *P. marsupium*, Br. (తె. 31).

ఏగిశె : చూ. రూ. ఏగి (కో. 26).

ఏగెనె : ఉ. ఏగెను. చూ. రూ. ఏగి (కో. 2, 3, 18).

ఏగేశి : ఉ. ఏగేశె. చూ. రూ. ఏగి (కో. 28, 30; తె. 6).

ఏగేస : చూ. రూ. ఏగి (కో. 32).

ఏగేసి : ఉ. మేగేసి. చూ. రూ. ఏగి (కో. 23, 24).

ఏగొయ్య : చూ. పర్యా. చూరుకుట్టు బద్ద: పూరింటి ఆకు కప్పుమ కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదురు వుల్లకు ఒకవైపు మొన చెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రం వేస్తారు. ఇవసబద్ద అయితే ఒకవైపు వంపు తిరిగిన మొన రెండోవైపు కట్టు వేసిన పిడి ఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (తె. 29).

ఏంగ్స : చూ. రూ. ఏగి (కో. 1).

ఏట : బలిగా ఇచ్చే గొర్రె లేదా మేక. కొందరు గృహ ప్రవేశ సమయంలోను, కొందరు బట్టీ ముట్టించేటప్పుడు బలియిస్తారు (తె. 5, 8, 30; రా. 1, 3).

ఏటతాడు : పర్యా. వాల్నెతాడు. బండి పోలుతాడును బిగ్వాయ్ మోటుకు బిగించే తాడు (తె. 16, 17, 25–27, 29, 32, 34).

ఏటతాడుకొయ్య : బండి పోలుగర్రకు కాడిని కట్టడానికి వాడే తాటిలో దిగించిన ఎర్రమల్ల (తె. 34).

ఏటపోతు : పర్యా. పొట్టేలు. మగగొర్రె (తె. 8).

ఏటవాలు : ఉ. ఏటోలు. పర్యా. ఎల్లవాలు, ఏనొంపు, ఓరొంపు. ఎక్కువవాలు (కో. 22, 28; తె. 12).

ఏటిగుల్ల : ఏటి అడుగున దొరికే గుండ్రటి రాతిముక్క (రా. 9).

ఏటిరాయి : చూ. పర్యా. ఎర్రాయి2. ఇది 'క్వార్ట్జు' (చూ. కనిరాయి) జాతికి చెందిన మిశ్రశిల (metamorphic rock). తీవ్రతాపోష్ణపీడనాల వల్ల ఇసుక (sand) ఇసురాయి (Sand stone : చూ. ఉన్కెరాయి) గా మారి, చర్వాలి ఒరిజా మదళలో వుంటి సాంకేతికంగా 'క్వార్ట్జైట్' (*Quartzite*) అనబడే శిలారాయి నిర్మాణద్రవ్యంగా వాడబడుతున్నది. ఇది చాలా వన్నెల్లో దొరుకుతుంది. (రా. I, II, II). పచ్చ: ఇది పసుపుపచ్చరంగు గల ఏటిరాయి (రా. I).

ఏడె : ఇంటి చప్పరము, పశుగ్రాసానికి పనికి వచ్చే బల్ల పరుపు కాడగల ఎలుపుమొక్క. దీన్నే 'ఎడ్డి, ఎడ్డె, (దుబ్బ) కానిరి, బందెదు (గడ్డి)' అని కూడా పిలుస్తారు. *Andropogon contortus*, Man, *Heteropogon contortus* Beauv. (తె. 14).

ఏను : (1). చూ. పర్యా. ఆయిమూల (1). ఎదురుమూల (తె. 29). (2). పదును (తె. 40).

ఏనుగుమోరపాక : రెండు నిట్టాళ్ళమీద వేసిన పాక (కో. 30).

ఏనుగులద్ది : ఉ. లద్దె. సారెపెట్టుకు పూసే మలం (తె. 10, 31, 36).

ఏనొంపు : రూ. ఏరొంపు, ఏలొంపు. చూ. పర్యా. ఏట వాలు. ఎక్కువవాలు (కో. 33, 43; రా. 5).

ఏపి : ఉ. యేపి, వేపి. రూ. ఏపి. పర్యా. నారేపి. ఒక పెద్ద చెట్టు. ముదురు బూడిదరంగు బెరడు, ఎర్రగా నారజాగుగా గట్టిగా ఉండే కొయ్య, పసుపుపచ్చపూలు దీని లక్షణాలు. చలప తలుపులు దర్వాజాలు. దూలాలు తయారు చెయ్యడానికి, కొమ్మలు పంచె కట్టుకు, ఆకులు పచ్చి ఎరువుగాను, పనికి వస్తాయి. ఎండు కట్టెలను వంట చెరకుగాకూడా వాడ్తారు. 'సాలవృక్షం' అని కూడా దీన్ని పిలుస్తారు. The Anjan, sal Tree *Hardwickia binata*, Roxb, *Shorea robusta* Man. (కో. 24, 32: తె. 4, 16, 22, 23, 25, 26: రా. 10).

ఏపె : ఉ. ఏపె, యేపె, వేపె. చూ. రూ. ఏపి (కో. 31; తె. 6,7,9,11,15,31,37,39,40,44; రా. 21).

ఏమిళ : ఉ. ఏమిసి. చూ. రూ. ఏగి (కో. 1-6).

ఏరు[1] : ఉ. యేరు, వేరు. పర్యా. గడ్డ[4], వాగు, సెలయేరు. కొండల్లో పుట్టి వేగంగా ప్రవహించే కాలవ (తె. 5; రా. 11).

ఏరు[2] : ఎడ్ల లేక దుస్సుల జత (కో. 7).

ఏరుకోలు : చూ. పర్యా. నాగ. బంచి దొలుపులో అమర్చిన లావుపాటి పలుచల కొయ్య. కాడిని బండికి కలిపేది. చూ. చిత్రం 74.8 (రా. 18, 20).

ఏరుకోలుబండి : ఒంటి నాగ బండి (రా. 18, 20).

ఏరుగలి : బ. ంగళ్ళు. పర్యా. పారి. ఏరుకోల బండి చట్రంమీది నిలుపు పలక. చూ. చిత్రం 75.9 (రా.24)

ఏరుమద్ది : మద్దిజాతికి చెందిన పెద్ద చెట్టు. దీని పలప నిర్మాణద్రవ్యంగా మంచి వాడుకలో ఉన్నది. దీన్ని 'దూది మద్ది, పూడు మద్ది' మొ. పేర్లతో కూడా పిలుస్తారు. *Briedelia retusa*, Bedd, *Terminalia berry*, Sank (తె. 4, 38).

ఏరొంపు : చూ. రూ. ఏనొంపు (కో. 37,41).

ఏలాం : చేలో గడ్డికుప్పలు మొ. వాటి చుట్టూ నాటిన కంపదడి (కో. 37, 41).

ఏలొంపు : చూ. రూ. ఏనొంపు (కో. 46).

ఏస[1] : (1). ఉ. ఏస, ఏసు, యాస. రూ. ఈస. చూ. పర్యా. వంపు. వంగి ఉండటం, వంగి ఉన్నది (కో. 28; తె. 5,6,40; రా. 18, 19). (2). ఉ. యాస. చూ. పర్యా. వాటం. ఒరపు, జాడుపు (కో. 41).

ఏస[2] : బండ పడుపులో రాళ్ళమధ్య ఐమూలగా వచ్చే సందు (రా. 8).

ఏసపాళి : ఉ. యాస—. రెండు కొయ్యల చివరలను ఏటవాలుగా నరికి ఒకదాని నొకటి అతికే తీరు. చూ. చిత్రం 329.1 (రా. 15).

ఏసు : ఈనులబండి కాడిని పరాన్ని కలుపుతూ ముక్కోణంగా ఉండే జంటవాసం (రా. 20).

ఐ

ఏగర్ర : ఉ. యాగర్ర. పైనాకిందా లోపలివైపుకు కోసుగా నరికిన వెదురుబద్ద. తాళ్ళు పేనడానికి వాడేది (కో.17).

ఐసాన్‌మూల : చూ. పర్యా. ఈశానం. తూర్పు ఉత్తరాల మధ్య మూల (కో. 1).

ఉ. = ఉచ్చారణభేదం (—భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (—పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

ఒ

ఒకసంకిల్లా : ఉ. వక—— పర్యా. ఒంటిలొద్దిల్లు. ఒకే మూల వచ్చేటట్లు కట్టిన ఇల్లు. చూ. చిత్రం 17 (తె. 29).

ఒగుడు : చూ. పర్యా. వాడి. వాడిపోయిన ఆకు (రా.16).

ఒగ్గీ[1] : అడ్డగడియ (కో. 6).

ఒగ్గీ[2] : ఉ. వగ్గీ. గానుగ మొద్దుకు దూలాన్ని తగిలించడానికి వేర్పరచిన ఇనపవంకె (కో. 32).

ఒగ్గు : (1). క్రి. పర్యా. ఉడుచు, ఒగ్గేయు, ఒడ్డేయు. విడుచు, వదిలిపెట్టు (కో. 9, 18-20). (2). చూ. పర్యా. పునుకు. కుంగు, కుంగిపోవు (రా. 8).

ఒగ్గె : మంచిగాన్ని పరానికి విగించిపట్టే రేకు (కో. 35).

ఒగ్గేయు : క్రి. ఉ. వగ్గేయు, వొగ్గేయు. చూ. పర్యా. ఒగ్గు. విడుచు, వదిలిపెట్టు. (కో. 5, 13; రా. 5).

ఒంకిరాయి : చూ. పర్యా. కొంకిరాయి, కోతిరాయి, గడ్డపురాయి, గుర్రపురాయి (1). దండమోటి (2). పిల్ల సుంచు, అప్ప[2](1). వాల్‌పాటిరాయి. పంచలు దించడానికి వీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చే బట్లుగా బిగించివరాయి. ఈ రాతిముందు భాగంలో వెక్కడిన గాడిలో అడ్డవాసాలు వేస్తారు (కో. 37).

ఒంగు : పర్యా. వంకే[2], వంకెవ. వంచిన మెదురుబద్ద (కో. 17).

ఒంగుడుగుడిపె : ఎత్తు తక్కువగా ఉండే పొట్టిగుడిపె (కో. 30).

ఒచ్చె : చూ. పర్యా. ఉల్లు[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (తె. 22).

ఒంచె[1] : ఉ. వంచె, వొంచె. పర్యా. సరం[2]. పట్టను జోరెలాగా మచిచి తాళ్లరో బిడ్డడు చేలాడిచీసిన సాధనం (కో. 42, 43, 45, 46; రా. 1).

ఒంచె[2] : ఉ. వంచె, వొంచె. చూ. పర్యా. టిప్పు (1). గుట్ట, తిప్ప, రిన్నె (కో. 25, 29; తె. 5).

ఒంచెతట్ట : పావిమీదకట్టిన అంచెనుంచి కిందికి విడిచే తట్ట (కో. 38).

ఒంజి : చుట్ట (కో. 13).

ఒట్టి : చూ. రూ. ఒంటు[1] (1). (తె. 28).

ఒట్టికట్కం : పర్యా. పొడిరాయిరట్టు. అమునులేపుండా కేవలం రాలి మీద రాయి పేర్చి ఎట్టుటం (రా. 28).

ఒట్టికలవ : చూ. పర్యా. ఒంటు[1] (2). పలచగా మెత్తగా ఉన్న అమును (రా. 18).

ఒట్టిచెక్క : నేలమీద గచ్చు చేసేటప్పుడు చదునుచెయ్యడానికి వాడిన పొడిగా ఉన్న కొయ్యతాపీ (కో. 14).

ఒట్టిరౌతు : పున్నంగాని అమునుగాని అతుకనిరాయి (తె. 29).

ఒడక : చూ. పర్యా. పుక్క[1](2). ఇటిక పుంపు (రా. 15, 18, 21).

ఒడి[1] : స్తంభం మీద శ్రేణిని నిలపడానికి వీలుగా పెట్టిన చెక్కడపు పనిచేసిన కొయ్యపీట (కో. 1).

ఒడి[2] : బట్టిపైన ఎర్రగామండే తావు (తె. 28).

ఒడినింపు : క్రి. దక్షిణ ఇచ్చి గౌరవించు (తె. 38).

ఒడియు : క్రి. (1) పర్యా. ఓదు, ఓయు, పోయు (కో. 11). (2). చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (రా. 4).

ఒడిశ : ఉ. వొడిశ. పర్యా. కొడిశ, వడిసి. తుప్పగా సర్కారు జిల్లాల్లోని కొండ ప్రాంతాల్లో పెరిగే ముళ్ల

చెట్టు. ఉష్ణకాలంలో తెల్లని పూలు పూస్తుంది. డిసెంబరు-జనవరులలో విత్తనాలు పంటకు వస్తాయి. రెండేసి కాయలు గుత్తిగా ఉండి చివరలు కలిసి ఉంటాయి. ఆకు పచ్చిఎరువుగాను, ముళ్ళమండలు కంచెగాను పనికి వస్తాయి. బెరడు విషప్రాయమైనది. విత్తనాలు క్రిమి నివారకాలుగా వైద్యంలో వాడబడుతున్నవి. ఎరుపుడాలుగా ఉండే కొయ్య చాల మన్నికగాను, గట్టిగాను ఉంటుంది. వాసాలు, స్తంభాలు ఈ కొయ్యతో తయారు చేస్తారు. బొమ్మలు, దువ్వెనలుకూడా ఈ కొయ్యతో చేస్తారు. దీన్నె 'అంకుడు, కడిసె, కళింగం, కొడస, కొడిస, కొడిసె (పాల). వొడిస' మొ. పేర్లతో పిలుస్తారు. Discous featherfoil, Speckle-barked Rafter-wood, *Cleisanthus Collinus*, Bth., Lush., *Coraya antidysentrika*, Roxb., *Cluyita Collina*, willd., *Echites antidysentrika*, Roxb., *Holarhhena antidysentrika*, Wall., *wrightia tinctoria*, Br. (కో. 2,5).

ఒడుచు : క్రి. (1). పర్యా. జోపు, సోలు[2] (2). (గాలి) మెల్లగావీచు. (రా. 3) (2). ఒలుచు (కో. 11).

ఓడుపు : చూ. పర్యా. ఆచారం. మొదటినుంచీ వచ్చే అలవాటు, మర్యాద (కో. 4).

ఒడుం : ఉ. వొడుం. చూ. పర్యా. బెలుగు (1). పంచ దించడానికి గుర్రపుకొయ్యల మీద వేసిన అడ్డవాసం

ఒడుము : వాసం (రా. 2).

ఒడుసు : కొయ్యలోని ముడి, మొగ్గలాంటి పెచ్చు (రా. 16).

ఒడేపు : ఉ. వడ్రేపు. పర్యా. డాకలి, దాగిలి, వడ్రేకు, వాక[2]. ఇనపబద్దీలను సాగగొట్టడానికి కింద ఆపుగా పెట్టిన రాతిదిమ్మ (రా. 15).

ఒడ్డు[1] : క్రి. చూ. పర్యా. చివ్వు. చెక్కు (కో. 13,15).

ఒడ్డు[2] : బ. ఒడ్లు. పొడుగాటి సున్నపురాయిపప్ప (తె. 29).

ఒడ్డు[3] : పర్యా. దరి[1]. పొవిగట్టు (కో. 29,30,39,42).

ఒడ్డు[4] : ఉ. వడ్డు. పర్యా. ఓర, వాలు[1] (1). ఒడుగు (రా. 10).

ఒడ్డెపార : ఉ. ఒడ్డిపార, వడ్డెపార. రూ. ఒడ్డెరపార. చూ. పర్యా. చెలకపార. మట్టిపని చెయ్యడానికి వడ్డెవారు వాడేపార చూ. చిత్రాలు 129-132 (కో. 49; తె. 28; రా. 8).

ఒడ్డెరపార : చూ. రూ. ఒడ్డెపార. (తె. 3).

ఒడ్డెర బండి : ఉ. ఒడ్రెబండి. ఆకుల్లేని కొయ్యచక్రాల బండి చూ. చిత్రం 75 (తె. 38; రా. 24).

ఒడ్డేయు : క్రి. చూ. పర్యా. ఒగ్గు. విడచు, వదిలిపెట్టు (కో. 11).

ఒంటబిగింపు : ఒంటి గుజ్జును నాటడం (కో. 48).

ఒంటబిగువు : మేలుదూలాల కింది రెండు గుజ్జుకొయ్యల్లో ఒకటి (కో. 42).

ఒంటికొమెర : ఒక్కటిగా ఉన్న కొమరకొయ్య. చూ. చిత్రం 262.5 (తె. 17).

ఒంటిగుజ్జు : పర్యా. ఎకేరిగుజ్జు. ఒక్క కొయ్యలో నిలిపిన గుజ్జు. చూ. చిత్రం 252.2 (కో. 38; రా. 1.4).

ఒంటి తలుపు : చూ. పర్యా. ఏకాండం తలుపు. ఒకే చెక్కలో చేసిన తలుపు (కో. 11, 18; తె. 37; రా. 2).

ఒంటిమొఖంరాయి : పర్యా. పాచిరాతు, ముఖపురాయి, మొకంరాయి, మొఖంరాతు. ఒక పైపున చదునుగా నున్నగా చెక్కబడిన రాయి. చూ. చిత్రం 160.8 (తె. 35).

ఒంటిరెక్కతలుపు : చూ. పర్యా. ఏకాండం తలుపు. ఒకే చెక్కలో చేసిన తలుపు (కో. 32; తె. 5, 7; రా. 25, 26).

ఒంటిలొద్దిల్లు : చూ. పర్యా. ఒక సంకిల్లు. ఒకే మూల వచ్చేటట్లు కట్టిన ఇల్లు. చూ. చిత్రం 17 (తె. 16).

ఒండు[1] : (1) ఉ. ఒండి, వండర, వంచు. రూ. ఒట్టి, ఒండ్రు. పర్యా. కుమ్మరిమన్ను, జేడు (2), రావ, లంకమట్టి. వరదల్లో కొట్టుకొని వచ్చిన మెత్తని మట్టి. కాలవల చెరువుల అడుగున పేరుకొన్న మట్టి. పెంకు తయారీకి ప్రశస్తం (కో. 8, 29, 46; తె. 1, 3, 4, 8, 10, 14, 26, 41). (2) ఉ. అండు, ఒంది, వండు, వొండు. రూ. ఒండ్రు. పర్యా. ఒట్టి కలవ, చేదుము, పాలు[2], బెందడి[2], మాల్. పలచగా మెత్తగా ఉన్న అడుసు (కో. 2, 5, 9, 17; తె. 2, 5-7, 12, 17, 18; రా. 20, 21).

ఒండు[2] : చూ. పర్యా. చేదరం. మెత్తన, సున్నన; ఎగుడు దిగుళ్లు లేకుండా ఉండటం (కో. 13).

ఒండ్రు : (1) ఉ. వండ్రు. చూ. రూ. ఒండు[1] (1). (కో. 18, 19, 22, 25, 29; తె. 1, 43; రా. 22). (2). ఉ. వండ్రి, వొండ్రు. చూ. రూ. ఒండు[1] (2). (కో. 20, 21, 23, 25, 26, 28, 32; తె. 23,43; రా. 1).

ఒత్తరుగు : పర్యా. చుట్టరుగు, పీటి, ముక్కరుగు. గోడలకు చుట్టూ బలానికి కట్టిన ఎత్తుతక్కువగా ఉండే చిన్న అరుగు. చూ. చిత్రం 1.3 (కో. 17).

ఒత్తుకట్టి : చూ. పర్యా. చిర్ర. కాడికున్న రంధ్రంలో పెట్టే కొయ్యముక్క. దీనికి కాడిపలుపును తగిలిస్తారు. చూ. చిత్రం. 54.12 (రా. 18).

ఒత్తుచెక్క : దర్వాజా మొత్తన గోడకు బిగించిన చెక్క (కో. 22).

ఒత్తుపొయ్యి : మట్టితో కట్టిన పొయ్యి. ఇళ్లల్లో వేసుకునేది (తె. 41).

ఒది : చూ. వర్యా. పాదు[2]. గుంజలు మొ. పాతడానికి గడ్డపలుగుతో తవ్విన లోతైన గుంట. చూ. చిత్రం. 156.5 (కో. 18, 25, 27, 29, 31; రా. 11).

ఒదిగించు : క్రి. తొలగించు (రా. 10).

ఒదుపు : క్రి. చూ. పర్యా. ఇక్కు. నొక్కు (కో. 40).

ఒద్దికరం : అనుకూలం, కొత్తసమ్మతం (రా. 30).

ఒప్పు : చూ. పర్యా. ముచ్చు[1] (2). ఇటిక తుంప (రా. 17).

ఒప్పుకొట్టు : క్రి. చూ. పర్యా. ఏల్లగొయ్యు. ఇటికను కోయు (కో. 30).

ఒయిలు : ఉ. వొయిలు. పుస్తకం (తె. 30).

ఒర : ఉ. వడి, వర, మర. బ. వర్లు. పర్యా. ఓడ[1] (1), గాజు[1], గూన[4], బొట్టు[2]. మట్టితోగాని సిమెంటుతోగాని పలచగా గుండ్రగా చేసి ఒకదాని మీద ఒకటి చేర్చి బావిచుట్టూ గోడకు బదులుగా నిలిపిన వస్తువు చూ. చిత్రం 290.1 (కో. 21-23, 28, 29, 31, 32, 34; తె. 1, 10).

ఒరకట్ట : అడివిబంది వెంట్రుకలతో చేసిన దుంచె (తె. 44).

ఒరట : ఉ. వరట. చూ. పర్యా. మట్టం[1]. అంతటా ఒకే ఎత్తులో ఉండటం (రా. 17).

ఒరం : పూర్తి అయిన ఎత్తుగోడ (రా. 28).

ఒరవ : ఉ. వొరవ. చూ. పర్యా. (నదిమి)టుల్లు. చుట్టు భవంతికి మధ్య కప్పునుంచి నీరు పడేందుకు వీలుగా ఏర్పరిచిన తాళి (రా. 27, 29).

ఒరవకుండు : క్రి. ఉరియకుండా ఉండు (తె. 11).

ఒరవడి : ఉ. వరవడి. చూ. పర్యా. ఆచారం. పట్టుదాటు, మర్యాద (రా. 24).

ఒరియు : క్రి. చూ. రూ. ఉరియు (1). (తె. 11).

ఒరుగుడుగద్దె : చూ. పర్యా. పెక్కు. అరుగుకు ఒర వైపున ఆనుకోడానికి వసతిగా కట్టిన వంపుగా ఉండే భాగం. చూ. చిత్రాలు 19.5, 245.2 (తె. 12).

ఒరుపుబల్ల : చూ. పర్యా. పక్కచెక్క. ద్వారబంధపు నిలుపుకమ్మి పక్కన గోడకు అతికే చెక్క (కో. 12).

ఒరువు : క్రి. చూ. పర్యా. నెరుపు. ఎత్తుపల్లాలు సరిచేయు, చదునుచేయు (రా. 18).

ఒరేయు : క్రి. పర్యా. కోడిచ్చు, గూడుబెట్టు, గేడిచేయు, గోడెట్టు. ఇటుకలను నిలువున పేర్చు (రా. 14).

ఒర్జుకట్టు : ఉ. వర్జు_. కప్పుమీద వేసే సున్నప్పట్టి (రా. 13).

ఒర్ర : కారం (కో. 12).

ఒర్రేయు : క్రి. చూ. పర్యా. పూను. తిరగవేయు, లిరగబెట్టు (తె. 18).

ఒల : ఉ. వొల. పక్క_, వైపు (తె. 28).

ఒలి[1] : చూ. పర్యా. తెరుపు. ఆకుకప్పు పేర్పులోని మూరెడు పన (కో. 40).

ఒలి[2] : చూ. పర్యా. చుట్టు. (గానుగ) లిరిగిన ఒక్క_తిప్ప (రా. 12).

ఒలిమె : దిమ్మపు పక్క_సున్న అంచు. చూ. చిత్రం 58.2 (తె. 16).

ఒలుగు : క్రి. ఒలుకు, జారు, పొరలబడు (కో. 8).

ఒల్లేలొల్లేలు : బ. ఒకదాని తర్వాత ఒకటి (తె. 20).

ఒళువు : చూ. పర్యా. మూస, ఆర్చీలు, క్లాబులు, మొ. నిర్మాణానికి పనికి వచ్చే తాత్కాలికపు కట్టు. చూ. చిత్రం 77 (రా. 17, 18).

ఒసి : ఉ. వసి, వొసి. చూ. పర్యా. నాటు(కప్ర). బండి మీద బల్ల పదలకుండా చట్టంలో గుచ్చిన కొయ్యమక్క_. చూ. చిత్రం 75.7 (కో. 16, 29, 30, 33, 34; తె. 3, 4).

ఓ

ఓటు : చూ. పర్యా. బొద్దు[3] (1). కప్పు ఎగరకుండా బరువుకుకట్టిన కట్ట (కో. 7).

ఓటుకుముగ్గు : వేల్ల సందులనుంచి ముగ్గుసున్నాన్ని వదులుతూ గీసిన గీతలముగ్గు (కో. 7).

ఓటుబాదు : చూ. పర్యా. వెల్ల. సున్నపునీటితో గోడల మీద పూసిన పూత (తె. 8).

ఓడ[1] : (1) ఉ. వాడ. చూ. పర్యా. ఒర. మట్టిలోగాని సిమెంటుతోగాని పలచగా గుండ్రగా చేసి ఒకదానిమీద ఒకటి పేర్చి బావిచుట్టూ గోడకు బదులుగా నిలిపిన వస్తువు. చూ. చిత్రం 290.1 (తె. 8, 27-30, 37). (2). చూ. పర్యా. పళ్లెం. బావికి చుట్టూ కట్టిన అరుగు (తె. 26).

ఓడ[2] : పర్యా. సీందా. కూజా అడుగు భాగం (కో. 48).

ఓడ[3] : ఉ. వాడ, వోడ. పర్యా. కందనం, కొల్లా, గూన[2] (3), గోలెం[1] (3), నంద. ధాన్యం నిల్వచేసే పెద్ద మట్టి పాత్ర. చూ. చిత్రం 306.1 (కో. 48; రా. 6, 7, 24).

ఓడసం : పర్యా. చన్ను, సారెపలక మధ్యభాగంలోని కుండకట్టు (తె. 28).

ఓదు : క్రి. చూ. పర్యా. ఓడియు (1). పోయు (కో. 9).

ఓపు : క్రి. ఒప్పుకొను, అంగీకరించు (రా. 1).

ఓబ : మూసకట్టు (రా. 20).

ఓబనం : వాహనం (రా. 30).

ఓయు : క్రి. చూ. పర్యా. ఓడియు (1). పోయు (కో. 19).

ఓర : ఉ. వార. చూ. పర్యా. ఒడ్డు[4]. ఒరుగు (రా. 2).

ఓరతోపుడు : ఉ. వార_. కొయ్యమీద వంపుల దగ్గర సున్నితంగా చెక్కేతీరు (రా. 2).

ఓరబల్ల : చూ. పర్యా. పక్క_చెక్క_. ద్వారబంధపు నిలువు కమ్మిపక్క_ని గోడకు అతికే చెక్క_ (కో. 12).

ఉ. = ఉచ్చారణభేదం (_భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (_పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

ఓరబెట్టు -

ఓరబెట్టు : క్రి. ఉ. వోర___. చూ. పర్యా. హూను. తిరగవేయు, తిరగబెట్టు (తె. 20).

ఓరవాకిలి : ఉ. వార___. పక్కవాకిలి (రా. 28).

ఓరు : చూ. పర్యా. చిలుకు[2]. గోడ అడుగుభాగాన పెట్టే చుక్కలు, బొట్లు. వేళ్లతో సున్నం తీసి ఈతాకుల్లాగా కన్పించేటట్లు వేసిన ముగ్గు (కో. 4, 19, 21; రా. 7).

ఓరొంపు : రూ. ఓలొంపు. చూ. పర్యా. ఏనొంపు. వాలుగా ఉన్న వంపు (కో. 38, 42; రా. 12).

ఓర్పు[1] : చూ. పర్యా. చిలుకు[2]. గోడ అడుగుభాగాన పెట్టే చుక్కలు, బొట్లు. వేళ్లతో సున్నంతీసి ఈతాకుల్లాగా కనిపించేటట్లు వేసిన ముగ్గు (కో. 2, 11, 16).

ఓర్పు[2] : ఉ. వోర్పు. కిటికీ మూలభాగం (కో. 2).

ఓల : ఉ. వోల. పర్యా. తొట్టుబల్ల, పంబరం, పలక[5], మాంజి. చెక్కకు రెండు వైపులా బొంగులు బిగించి మోతకు పనికివచ్చేటట్లు చేసిన సాధనం (తె. 25).

ఓలొంపు : చూ. రూ. ఓరొంపు (కో. 46).

ఓస : చూ. పర్యా. అయిమూల (1). ఎదురుమూల (రా. 9).

ఓసిరి : చూ. రూ. ఉసిరి (కో. 7).

ఔ

ఔజు : చూ. రూ. హౌజు (తె. 8).

క

కక్కపటి : చూ. వర్యా. ముద్దపాకం. మంచి జిగురుగల పాకం (కో. 49).

కక్కోసు : ఉ. కక్కుసు. చూ. పర్యా. ముగుదొడ్డి. మల విసర్జన చేసే తావు (కో. 6, 30; తె. 3; రా. 14).

కంక : రూ. కంగ, కనక. పర్యా. సాదనం. సన్నగా పొడుగ్గా గట్టిగా ఉండే ఒక రకం వెదురు మొక్క. గడలో బోలుగా ఉండే భాగం చాలా తక్కువ. బొడి నేలల్లో బాగా బలంగా పెరుగుతుంది. వాసాలకు, బల్లెం వంటి ఆయుధాలకు దీని వాడుక ఎక్కువ. ఎమారమి 20_50 అడుగుల ఎత్తుకు పెరుగుతుంది. దీన్నే 'పెద్ద వెదురు, సన్న వెదురు, సాదన వెదురు' అని కూడా అంటారు. *Bambusa Stricta*, Man., *Dendrocalamus Strictus*, Lush. (తె. 4, 14, 15, 17, 20_25, 33).

కంకణం : చూ. పర్యా. తడియం[1] (1). స్తంభంచుట్టు తట్టగా వేసిన పలచని రేకుచుట్ట (తె. 11).

కంకబద్ద : రూ. కంకిబద్ద, కనకబద్ద. చూ. పర్యా. బద్ద[2]. గూన పెంపును సున్నబరచడానికి చమ్మార్లు వాడే పలచని కొయ్యముక్క (తె. 34).

కంకరబేడ : చూ. పర్యా. బద్ద[2]. గూన పెంపును సున్న బరచడానికి చమ్మార్లు వాడే పలచని కొయ్యముక్క (తె. 17).

కంకర : ఉ. కంకరి. చూ. పర్యా. మొరం. సన్న గులక నేల. కట్టుబడిలో వాడడానికి పనికిరానిది (కో. 2,6,8, 21,24.)

కంకరమొరం : సున్నపు రాతి ముక్కలు (కో. 21).

కంకర(రాయి) : (< హిం. కంకర్, సంకారా, సంకరీ) ఉ. కంకరాయి(< సంకర+రాయి), కంకరి, సంకరు, కంకిరి, కంక్రార, కింకర. చూ. పర్యా. గిలసు, గిట్టాయి, గులక(రాయి), గుల్ల[1](1), గొట్టరాయి, గోగు ముక్క, గ్రావెల్, చిప్స(రాయి), చీటా, జెల్లి, బొడ్రాయి (2), మెటల్, మెట్లంగి[1](1) మొరం (2), రోలసు, లిప్పసు. పునాదులను దిట్టపరచడం, గ్లాబులు పోత పోయడం, రోడ్లు వేయడం మొదలయిన పనులకు పనికి వచ్చే

రాలి ముక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగా ఉంటాయి (కో. 1, 4, 5, 7, 9, 15, 16, 18, 19, 22, 23, 25, 26, 28–32, 34–36. 38, 39, 43–50; తె. 1, 3–7, 9–16, 18, 19, 21, 22, 25, 28, 30, 31, 34, 36, 38, 40, 42, 43; రా. 9, 13, 15–17, 19–22, 25–27, 29, 30, 32).

కంకరేటు : ఉ. కంకరేటు, కంకిరేటు. చూ. రూ. కాంక్రీటు (తె. 1, 5, 6, 8, 9, 12, 15, 29, 38; రా. 14, 16, 20, 27, 30, 32).

(కంకీ)కర్ర : చూ. పర్యా. దిమ్మెసకట్టె. దిమ్మెస దుక్కానుపెట్టి ఉండే పొడుగాటి కొయ్య (తె. 16, 19).

కంకిటిక్కి : చూ. పర్యా. చిల్లెం. ముదరగాలి నల్లబడిన ఇటిక (కో. 23).

కంకిబద్ద : చూ. రూ. ఎంకబద్ద (తె. 20).

కంకి(బొంగు) : ఉ. కంకె. రూ. కంగి. పొదగా పెరిగే కంచెమొక్క. బలంగా పదునుగా వంకరగా ఉండే అసంఖ్యాకమైన ముళ్లుగల ఈ పొద తరుచుగా కనిపిస్తుంది. కంచెమొక్కగా అద్వితీయమైన ఈ మొక్కనుంచి ముళ్లుచెక్కిన పొడుగాటి గడలను పూరిళ్లకు వాసాలగాకూడా కొన్ని ప్రాంతాలలో వాడుతున్నారు. దీన్నే 'కంకిపత్రి' అనికూడా అంటారు. *Pisonia aculeata*, Willd, Gaertn., Roxb. (తె. 19,20).

కంగ : చూ. రూ. కంక (తె. 16).

కంగాలు : పర్యా. కచ్చా, బంద. అసహ్యం, రొచ్చు (కో. 8).

కంగి : చూ. రూ. కంకి (తె. 27).

కంగినేత : వెదురు బద్దల అల్లకం (తె. 27).

కంగురాయి : చూ. పర్యా. టకోరా. తులసికోట పైఅంచున అందానికి కట్టబడిన ఆకువంటి నిర్మాణం. చూ. చిత్రం 298.1 (తె. 12).

కంగోల్ : చూ. పర్యా. కవురు. కంబానికి చెక్కినగాడి (కో. 40).

కచడా : చూ. పర్యా. సవారి (తె. 9).

కచేరి : రూ. కచ్చేరి. చూ. పర్యా. చావడి². సర్కారు కార్యాలయం (కో. 15).

కచ్చమన్ను : మెత్తగా ఉండే మట్టి (తె. 16).

కచ్చరం : రూ. కచ్చలం. పర్యా. శకటా బండి. గూడు బండి (తె. 11, 17, 18, 25–27, 33, 34).

కచ్చలం : ఉ. కచ్చులం. చూ. రూ. కచ్చరం (తె. 20–23).

కచ్చా : చూ. పర్యా. కంగాలు. అసహ్యం, రొచ్చు (కో. 13).

కచ్చేరి : చూ. రూ. కచేరి (తె. 24).

కచ్చు¹ : (1) ఉ. కచ్చెం. బ. కచేలు, కచ్చేలు. చూ. పర్యా. కేటు, మట్టిగోడ కట్టడంలో తడవకు మూరెడెత్తున నిర్మించే గోడ భాగం. చూ. చిత్రం 163.2 (కో. 4, 41; తె. 3, 5, 8–11, 13–17, 19–23, 25–27. 30–37, 39, 41). (2) ఉ. కచ్చ, కచ్చం. పర్యా. కూసు², కొడితి, గుది¹, లంకె. చుట్టు గుడినెల కప్పుకింది చట్రానికి పోతు. పెంటి వాసాలను తగిలించే పద్ధతి. చూ. చిత్రాలు 257.3, 258 (కో. 37, 38, 41–44, 48, 49; రా. 9–12). (3) మూలవాసం (రా. 2) (4) చూ. పర్యా. గోలు(1). చెక్కడప్పనిలో ఉబ్బెత్తుగా ఉండే భాగం. చూ. చిత్రం 274.5 (తె. 29).

కచ్చు² : (1) వాసాల చివర చెక్కినభాగం. చూ. చిత్రం 276.6 (రా. 11). (2) చూ. పర్యా. మోటు². ఇటికకు అతుక్కున్న మట్టిపెళుసు (కో. 32). (3). చూ. పర్యా. కరుకు², గోచు², జరదరక, పిసరు, సలపన. అచ్చులోఉన్న పచ్చియిటిక నేలమీది సన్నసన్న రాళ్లు, మట్టి అతికినందున ఏర్పడిన బుడిపె (కో. 46).

కచ్చుగీటు : పర్యా. గీటు¹(2), దార. మట్టిగోడ నిరాణంలోని దళలను గుర్తించే గీత (తె. 32, 34).

కచ్చువాసం : (1) ఉ. వాసాం. పెంటి పోతు కచ్చులను కలిపే వాసం (కో. 29, 48; తె. 6; రా. 31). (2)

చూ. పర్యా. మూల వాసం. దూలంమీదినుంచి మూల లకువేవే వాసం (రా. 32).

కచ్చెయిబీక్రె : చూ. పర్యా. అరకాల్పు. కాలీకాలని ఇటుక (తె. 29).

కంచి : చూ. రూ. కంచె. (కో. 24).

కంచె : ఉ. కంచె, కమిచి, కమ్మి. రూ. కాంచి. కైంచి. చూ. పర్యా. కత్తెర[1](1). ముక్కోణం అకారంలో కొయ్య తోనో ఇనుప బద్దీలతోనో నిర్మించిన చట్రం. చూ. చిత్రం 255 (తె. 12, 16, 19-22).

కంచుడు : ఐ. కంచుల్లా. చట్టివంటి మట్టి పాత్ర. చూ. చిత్రం 40.1 (తె. 14).

కంచుబండ : చూ. వర్యా. చానబండ. దర్వాజా ఉత్తరాసి మీద పరిచే బండ (రా. 14).

కంచురాయి[1] : చూ. పర్యా. ఎర్రాయి[2]. ఇది 'క్వార్జ్' (Quartz : చూ. కనికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic Rock). తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand) ఇసక రాయిగా (Sandstone: చూ. ఉవ్కెరాయి) మారి, తర్వాతి పరిణామ దశలోఉండి సాంకేతికంగా 'క్వార్జైట్' (*Quartzite*) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలోనున్నది. ఇది చాలా వన్నెల్లో దొరకుతుంది. ఇది బూడిదరంగు రాయి (రా. 11, 30).

కంచురాయి[2] : చూ. పర్యా. కోసురాయి (1), నల్లకంచు రాయి, వల్లరాయి[5]. ఇది దక్షిణ భారతదేశంలో లభ్యపడే "పేలుడు రాళ్ల" (Igneous Rocks) జాతికి చెందిన వల్లవిరాయి. అధికంగా లోహామ్లజనితం(Iron Oxide) తోకలసిన మెగ్నీసియా, సున్నం (Calcium) వంటి ద్రవ్యాలతో ఏర్పడిన కఠిన శిల ఇది. దెబ్బతగిలినప్పుడు మోగుతుంది. పెరాగ్జినైట్లవంటి మూలశిలా భేదాలు (Ultrabasic rock types) కల ఈ జాతి రాతిని "చార్నకైట్" (Charnockite) అని సాంకేతికంగా పిలుస్తారు. బరంతులు నింపడానికి, పునాదులు గట్టిపరచడానికి, రోడ్లు వేయడానికి ఈ రాళ్లను ముఖ్యంగా వాడతారు (రా. 11).

కంచుసున్నరాయి : చూ. పర్యా. కనికరాయి. దీన్నే 'గుల్ల రాయి' అనికూడ అంటారు. స్ఫటికాలుగా బండలుగా దొరికే ఈ మిశ్రశిల (Metamorphic Rock) ఇసుక (Sand)లో, గ్రేనైట్ (చూ. ఎర్ర కంచురాయి) లాటి అనేక శిలల్లో ప్రధాన ద్రవ్యంగా ఉంటుంది. 'క్వార్జ్' (*Quartz*, Silicon dioxide SiO^2) అనే సాంకేతిక నామంగల ఈ రాయి గొప్ప కాఠిన్యం (= 7) కలది. గాజు గాలగ మెరిసే ఈ రాయి, సాధారణంగా తెలుపు, పసుపుపచ్చ, గోధుమ, ఊదా రంగుల్లో దొరుకుతుంది. 'ఎమిథిస్ట్' (Amethyst) వంటి దీని స్ఫటిక రూపాలు ఆభరణ సామగ్రిగాను, రేడియో పరికరాల తయారీలోను వాడబడుతున్నవి. 'జాస్పర్' (Jasper) వంటి దీని శిలారూపాలు అలంకరణ వస్తువులుగాను, 'స్ఫటిక శిల' (Rock crystal) వంటి రంగులేని రకాలు పంటి అద్దాల తయారీలోను ఉపయోగపడుతున్నవి. ఈ రాతి పొడి గాజు, సిమెంటు-ఇటిక మున్నగువాటి తయారీకి, సబ్బు, మూత్రపేస్టు మొదలైన వాటిని శుభ్రపర్చడానికి పనికి వస్తున్నది. ఎరుపు, నలుపు, బూడిదరంగుల్లోకూడా దొరుకుతున్న ఈ రాయి నిర్మాణ ద్రవ్యంగా మంచివాడుకలో నున్నది (రా. 30).

కంచె : ఉ. కంచె రూ. కంచి. ముళ్లకంపతో కట్టిన దడి (కో. 12, 15, 32, 34, 40; తె. 1, 3).

కంచెరాయి : చూ. పర్యా. ఎర్రమొరం. సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium Spar, Carbonate of lime, Limestone = $CaCo_3$) అనబడే ఈ శిలా జాతి భిన్న రూపాల్లో, భిన్నలక్షణాలతోవిస్తృతంగాదొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల కఠిన భాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాప పీడనాలవల్ల ఈ రకం రాయిగామారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble: చూ. 'ఎర్రరాయి')గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి ఖచ్చిత స్వభావలక్షణాలను బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (= 3) దీనికున్నది. జిగటుగాఉంటే ఈ రాతి

రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని, తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతి రకాలు గాజు, సబ్బు కాగితం, రంగులు, బ్లీచింగు పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలయిన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను, దొరుకుతుంది. ఈ శిలాజాలకిచెందిన చాలా రకాలు ఇళ్లు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణ సామాగ్రిగాను, ఎక్కువగా వాడుకలోవున్నాయి. సుద్ద, సున్నం, ఈ రాతి జాతికిచెందినవే. కంచెగా ఈ రాతిపలకను పాతుతున్నందున కంచెరాయి అనే పేరు వచ్చింది (రా. 32).

కటకి : ఉ. కట్కి. చూ. పర్యా. అర్డంచి. కిటికీరెక్కలను మూసిపుంచే గడియ (తె. 21, 29).

కటకటాలు : బ. చట్రంలో విగించిన ఇనుప ఊచలు (కో. 6, 9, 19, 26, 29, 32, 47-49; రా. 13, 28).

కటకం : (1) ఉ. కట్కం. చూ. పర్యా. కట్టడం. కట్టబడిన నిర్మాణం (తె. 15, 25, 28-32, 36, 41, 43, 44; రా. 25, 26, 28-30). (2) చూ. పర్యా. గుడ్డగోడ. కిటికీరెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం. ఒకవైపున కొడవలిలాగ వంగి ఉంటుంది (తె. 8). (3) మెట్లు కట్టడానికి ముందు రాళ్లతో అంచెలంచెలుగా వేర్చిన పేర్పు (రా. 13).

కటవరాయి : చూ. పర్యా. ఎర్రరాంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠిన శిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి వేలుచురాయి (Igneous Rock) ఫెల్స్పార్ (చూ. గుంపురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజంఎక్కువ పాళ్లల్లో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్నబ్లెండ్ (చూ. నల్లపాలీష్ రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడ దీంట్లో కొద్దిపాళ్లలో కలిసి ఉంటాయి. ఈ జాతిరాళ్ళు పర్వత శ్రేణుల మధ్య భాగంలో పొడుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేకవిధాలుగా ఉండే ఈకఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలోనున్నవి. ఈరాతిరంగు బూడిదరంగు (రా.11).

కటాంజనం : ఇంటి ముందున్న కటకటాలు (రా.29).

కటికేరు : (?<కటిక+వేరు) ఇంటికప్పుకు పనికి వచ్చే తృణ విశేషం (?)Mustard Seed, *Brassia juncea* (కో. 30).

కటువు : రూ. గటువు. పర్యా. బిటువు, విసికత్తు, గట్టి, బలమైన (రా. 8, 14).

కటువురాయి : రాతినార రాని రాయి (రా. 8).

కటోని : మేకులు పీకడానికి వాడేఇనప పనిముట్టు (తె. 36).

కట్కా : చూ. పర్యా. చిలకగడ్డె. కిటికీ రెక్కలను బందిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడిన చిన్న గడియ. చూ. చిత్రం 194.4 (తె. 29).

కట్కాంరౌతు : చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చేరాయి (తె. 31).

కట్ట[1] : (1) చూ. పర్యా. అడుగు ఇంటిముందు ఎత్తుగా బల్లపరుపుగా కట్టిన నిర్మాణం. పైన కప్పుఉన్నా లేకున్నా పక్కలు మూయబడని ఎత్తయిన ప్రదేశం చూ. చిత్రాలు 6. 1, 245 (తె. 36, 41; రా. 24). (2) పర్యా. (చుట్టు) గట్టు. బావి పళ్ళేనికి చుట్టూకట్టిన కొద్ది పాటి యెత్తుగల పలచని గోడ - (కో. 34; రా. 17). (3) చూ. పీని. తులసికోట దగ్గరకట్టిన తక్కువ ఎత్తుగల చిన్నఅడుగు (రా. 22, 25). (4) చూ. పర్యా. పళ్లెం. బావికి చుట్టూకట్టిన అడుగు. చూ. చిత్రం 291. 1 (రా. 21).

కట్ట[2] : (1) పర్యా. కవుల, గద్దె, దిమ్మ. గోడ కట్టుబడిలో గట్టిదనంకోసం మధ్య మధ్య స్తంభాకారంలో కట్టే నిర్మాణం (కో. 26, 28, 37, 45, 49). (2) చూ. పర్యా దిమ్మ[3]. రాతితోకట్టిన స్తంభం. (కో. 38; రా. 1-3).

(3) చూ. పర్యా. గోడ. మట్టి, రాయి మొదలైన వాటితో చాటుకోసం రక్షణకోసం కట్టిన నిర్మాణం. చూ. చిత్రం 247 (కో. 42). (4) కిటికీకి గుమ్మానికి మధ్యఉన్న గోడ (కో. 9).

కట్ట3: (1) చూ. పర్యా. బొద్దు3 (1). కప్పు ఎగరకుండా దానిమీదవేసే పట్టి. చూ. చిత్రం 25. 4 (కో. 33, 41; రా. 3, 8).

కట్ట4: (1) చూ. పర్యా పాదు1(1). మధ్యలో వీళ్ళుపోసి గచ్చును గట్టిబరచడావికి వీలుగా మట్టితో కట్టిన మడి (కో. 28, 32; తె. 5, 29, 37, 41). (2) వీటి మధ్య రాళ్ళుపేర్చి నిర్మించిన దారి (రా. 5).

కట్టం : ఐ. కట్లు. చూ. పర్యా. జత. రెండువస్తువులు (రా. 4).

కట్టకం : ఉ. కట్కాకం. చూ. రూ. కటకం (తె.7, 38).

కట్టకంతాపి : చూ. పర్యా. ఎడతాపీ. కట్టుబడిలో వాడే మందపాటి రేకుగల కొంచెం పెద్దసైజు తాపి. చూ. చిత్రం 90 (రా. 25).

కట్టకంరౌతు : ఉ. కట్కాంరౌతు. చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద దొరికే ఈ జాతి కఠిన శిలలను సాంకేతికంగా 'గ్రేనైట్' *(Granite)* అంటారు. మోటైన అణువులతో పొర లేర్పడని ఈజాతి పేయిడురాయి (Igneous rock) ఫెల్‌స్పార్ (చూ. గుండురాయి) క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకాబదులు హార్‌న్‌బ్లెండ్ (చూ. పల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon) రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా దీంట్లో కొద్దిపాళ్లలో కలిసిఉంటాయి. ఈజాతి రాళ్లు పర్వత శ్రేణుల మధ్యభాగాల్లో పొడుచుకొని వచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగాఉండే ఈకఠిన శిలలు సరోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (తె. 31, 34).

కట్టడం : పర్యా. కటడం (1). కట్టబడిన నిర్మాణం (కో. 18, 37; తె. 24; రా. 2, 14, 19, 20, 22).

కట్టతుమ్మ : తుమ్మలో ఒకరకానికిచెందిన ముళ్లచెట్టు. చూ. పర్యా. జాల(కాయ), తుమ్మ (కో. 41).

కట్టమట్టం : ఎత్తుగాఉన్న పంచ (రా. 24).

కట్టరౌతు : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలం మీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠిన శిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*)అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి పేలుడు రాయి (Igneous rock)ఫెల్‌స్పార్ (చూ. గుండురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువపాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా బదులు హార్‌న్‌బ్లెండ్ (చూ. నల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడ కొద్ది పాళ్లలో కలిసి ఉంటాయి. ఈజాతిరాళ్లు పర్వతశ్రేణుల మధ్యభాగంలో పొడుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగాఉండే ఈకఠిన శిలలు సరోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (తె. 15, 19).

కట్టవ : (1) గద్దీమేటుకు చుట్టూ చదిగాచేసిన ముళ్ళంపె (కో. 20), (2) బలికిన చెట్లలో కట్టిన చది (కో. 27).

కట్టస్తంభం : రాళ్లతో కట్టిన స్తంభం (కో. 11).

కట్టాయం : పర్యా. కుందం. రెండురాళ్లు నిలువున, రెండు అడ్డంగా, ఇటుకలను పేర్చడం (రా. 4).

కట్టు1 : (1) చూ. పర్యా. పట్టా1. బండిచక్రం అరిగిపోకుండా అడుగున బిగించిన ఇనుప బద్దీ. చూ. చిత్రం 74.3 (కో. 13, 44; తె. 21). (2) పర్యా. ముది3. తాళ్లను బిగించే మెలిక (కో. 24, 28, 30, 32; తె. 1, 3, 5, 6, 36, 40, 44). (3) చూ. పర్యా. అనుసు1. తాపీపిడిమీద రేకుచుట్ట. చూ. చిత్రం 88.3 (కో. 22, 23; తె. 19, 23). (4) గాదెమధ్యలో వెంటితో చుట్టిన చుట్టు (కో. 46).

కట్టు[2] : (1) రూ. కట్టుపు. చూ. పర్యా. కట్టుబడి. కట్టే పద్ధతి (కో. 1, 2, 4, 16, 18, 37, 38; తె. 20-24, 26, 27, 34; రా. 3). (2) చూ. పర్యా. గోడ. మట్టి, రాయి మొదలైన వాటితో చాటుకోసం రక్షణకోసం కట్టిన నిర్మాణం (తె. 26; రా. 12).

కట్టుగర్ర : పర్యా. గూటం[1] (3), తగులు[2]. గొడ్లను కట్టివేసే గుంజ. చూ. చిత్రం 12. 2, (కో. 12).

కట్టుగాడు : వాసుకట్టును బిగించే పనివాడు (కో. 4).

కట్టుడు : చూ. రూ. కట్టు[2] (1) (కో. 24, 25, 28-30, 48; తె. 28, 30, 37, 38, 40-42).

కట్టుడురాయి[1] : రూ. కట్టుబడిరాయి, కట్రాయి. చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను సాంకేతికంగా గ్రేనైట్ (Granite) అంటారు. మోటైన అణుపులతో పొరలేర్పడని ఈ జాతి పేలుకురాయి (Igneous Rock) ఫెల్‌స్పార్ (చూ. గుంపురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్‌న్‌బెండ్ (చూ. నల్లపాలీషురాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా దీంట్లో కొద్దిపాళ్లలో కలసి ఉంటాయి. ఈ జాతి రాళ్ళు పర్వత శ్రేణుల మధ్యభాగాలలో పొడుచుకొని వచ్చి గుండు శిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణ క్రమంలో, అనేక విధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (తె. 28, 41, 43).

కట్టుడురాయి[2] : చూ. పర్యా. కారురాయి[1] (1), సుద్దరాయి[4] (1). ఇది ఇటీవలనే గుర్తింపబడిన శిలా విశేషం. వాతావరణ పరిస్థితులకు సులభంగా లొంగి నల్లబడటం, మచ్చలుబడటం, మృత్తికీకరణం (Kaolinisation) పొందటం, దీని స్వభావం కనుక ఇది చాలా నాసిరకం నిర్మాణ ద్రవ్యం. అయినప్పటికి ఇతరజాతులు సరిగా దొరకనందున సాంకేతికంగా 'ఖోండలైట్' (Khondalite) అనబడే ఈ రాతిని ఉత్తరకోస్తాలో గృహనిర్మాణానికి వాడుతున్నారు. ఇది గోధుమరంగు కలసిన బూడిదరంగురాయి (కో. 18).

కట్టుడురాయి[3] : చూ. పర్యా. కట్టుబడిరాయి (2), కట్రాయి, మెట్లంకి, ఇది సాంకేతికంగా 'గ్రేనైట్-నీస్' (*Granite-gneiss*) అని చెప్పబడే మిశ్రశిల నిర్మాణ ద్రవ్యంగా ఇది కొద్దిచోట్లవాడుకలో ఉన్నది. వివరాలు ఎర్రకంచురాయి, ఎర్రరాయి అనేపదాల వద్ద ఉన్నాయి (తె. 3).

కట్టుడురాయి[4] : చూ. పర్యా. ఎర్రాయి. ఇది 'క్వార్జ్' (చూ. కనికరాయి) జాతికిచెందిన మిశ్రశిల (Metamorphic Rock). తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand) ఇసకరాయి (Sandstone = చూ. ఉన్కెరాయి)గా మారి, తర్వాతి పరిణామ దశలోవుండి సాంకేతికంగా 'క్వార్ట్జైట్' (Quartzite) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలోఉన్నది. ఇదిచాలా వన్నెల్లో దొరుకుతుంది. ఇది మందురు నారింజరంగు రాయి (తె. 15).

కట్టుతాపి : చూ. పర్యా. ఎడతాపి. కట్టుబడిలోవాడే మందపాటి రేకుగల కొంచెం పెద్ద సైజుతాపి. చూ. చిత్రం 80 (కో. 2).

కట్టుపెండి : ఐ.-పెండ్లి. తాడుతోకట్టిన పెండె (తె. 25).

కట్టుబడి : పర్యా. కట్టు[2](1), పోల్పు, బందీన్. కట్టే పద్ధతి (కో. 3, 5, 7, 21-23, 26, 31, 33-35, 39, 41, 42, 45, 47; తె. 2, 4, 5, 7, 8, 13, 35; రా. 1, 4, 6, 7, 10, 15, 31, 32).

కట్టుబడిరాయి[1] : (1) చూ. పర్యా. ఉన్కెరాయి. కొద్దిపాటి సిలికా కణాలు, లోహాక్సైజనితం (Iron Oxide), సున్నం, జిగురుమట్టి (Clay) మొదలైన వాటిచేత గట్టి పరచబడిన చిన్నచిన్న 'క్వార్జ్' (చూ. కనికరాయి) కణాలతో తయారైన ఈ రాయి సాంకేతికంగా 'శాండ్‌స్టోన్' (*Sandstone*) అనబడుతుంది. స్వచ్ఛమైన ఈ రాతి రకాల్లో క్వార్జ్ సిలికాలు మాత్రమే ఉండగా, మలిన జాతుల్లో ఫెల్‌స్పార్ (చూ. గుంపు

రాయి) మొదలైన ఇతర ఖనిజాలు కూడ వుంటాయి. ఇసకనుంచి ఈ రకం రాయిగా పరిణమించి, తీవ్రతా పోష్ణ పీడనాలవల్ల ఇదే 'క్వార్జైట్' (చూ. ఏర్రరాయి)గా మారుతుంది. ఇళ్ల కట్టుబడికి, రోడ్లువేయడానికి, నేల మీద పరవడానికి, ఈ రాయి వాడబడుతున్నది (కో. 21).

కట్టుబడిరాయి² : చూ. పర్యా. కట్టుదురాయి³. ఇది పాంకేతికంగా 'గ్రేనైట్-వీన్' (*Granite-gneiss*) అని చెప్పబడే మిశ్రశిల. నిర్మాణద్రవ్యంగా ఇది కొద్ది చోట్ల వాడుకలో ఉన్నది. వివరాలు ఎర్రకంచురాయి, ఎర్ర రాయి అనే పదాలవద్ద ఉన్నాయి (కో. 29).

కట్టుబడిరాయి³: చూ. రూ. కట్టుదురాయి (కో. 31).

కట్టుబడిరాయి⁴: చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికి వచ్చేరాయి (కో. 43).

కట్టురాయి : చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (తె. 19 ; రా. 2).

కట్టురాయి కటుబడి : పర్యా. చెక్కుడు కట్టుబడి, డస్సింగు కట్టు, డ్రస్సింగు కట్టుబడి, పాడికట్టు, మలుపుకట్టు, వరస రాయి కట్టుబడి, సీర్షం కట్టుబడి. వైజు రాయి కట్టుబడి రాతిని చెక్కి కట్టేపద్ధతి చూ. చిత్రం 165 (రా.2).

కట్టురౌతు : ఉ. కట్రౌతు. చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలం మీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను పాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి మేలుదురాయి (Igneous rock) ఫెల్స్పార్ (చూ. గుండురాయి), క్వార్జ్ (చూ. కవికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్బ్లెండ్ (చూ. వల్లపాలీష్ రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon) రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడ దీంట్లో కొద్ది పాళ్ళలో కలసి ఉంటాయి. ఈ జాతి రాళ్లు పర్వత శ్రేణుల మధ్య భాగాలలో పొదుచుకొని రావడంవల్ల గుండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాయి మసకెరుపు రంగుది (తె. 17, 19, 20, 22, 25, 31, 33, 34).

కట్టె¹ : (1) ఉ. కట్టె. చూ. పర్యా. కామ. పార మొదలైన సాధనాలను పట్టుకోడానికి వీలిచ్చే పొడుగాటి కొయ్యపిడి. చూ. చిత్రం 106. 3 (కో. 33, 37, 41-45, 48 ; తె. 19-21 ; రా. 7-9). (2) చూ. పర్యా. దిమ్మెసకట్టె. దిమ్మెసదుక్కుసు పట్టి ఉండే పొడుగాటి కొయ్య (తె. 7, 17, 34). (3) శెవాలకున్న పొడుగాటి కామ (కో. 18).

కట్టె²: ఉ. కట్టి, కట్టె. కొయ్యముక్క, చక్ర, పంటచెరకు (కో. 25, 30, 31, 33, 34, 37-45, 47, 49 : తె. 3, 6-9, 13, 15, 16, 19, 20, 23, 25, 26, 28-31, 35, 37-39, 41, 42, 44 ; రా. 1, 3, 4, 7, 9, 11, 14-23, 25, 26, 30).

కట్టె³ : ఇటుక కోతకు పచ్చిటికను చెక్కడానికి పనికి వచ్చే కొయ్యకత్తి. దీన్నే 'కొయ్యచెక్క' అని కూడా పిలుస్తారు (కో. 37).

కట్టెకప్పి : చూ. పర్యా. చక్ర కత్తి. లాదుమీద మోది చదును చెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (తె. 43).

కట్టెగెడ : చూ. రూ. ఆరదండ. తలుపు రెక్కల్లో ఒక దానికి బిగించిన పంగటిలినకొయ్య, రెండోదానికి ఎదల డానికి వీలుగాఉన్న కొయ్యముక్కగల గడియ. చూ. చిత్రం 186 (కో. 35).

కట్టెచిట్టె : చూ. పర్యా. అర్ధండి. కిటికి రెక్కలను మూసి ఉంచే గడియ (తె. 7).

కట్టెతాపి : (1) చూ. పర్యా. చెక్కతాపి. కొయ్యతో చేసిన తాపి. గరుకుగా ఉన్నచోట్లను చదరం చేయడానికివాడేది. చూ. చిత్రం 92 (తె. 7, 10, 29, 44). (2) చూ. పర్యా. కర్రకత్తి. లాదుమీద మోది చదునుచెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (తె. 37).

కట్టెతాపు : చూ. పర్యా. దిమ్మెసదుక్కి, దిమ్మిస అడుగున ఉండే కొయ్యదుంప. చూ. చిత్రం 144. 1 (తె.10).

కట్టెదాసా : చూ. పర్యా. గొడుగుబల్ల (1). ఉత్తరాసిమీద పరచిన చెక్క (తె. 30).

కట్టెదిమ్మిస : పర్యా. కర్రదిమ్మిస, కొయ్యదిమ్మిస, చెక్కదిమ్మిస. కొయ్యదిమ్మిగల దిమ్మిస. చూ. చిత్రం 144 (కో. 30; తె. 21, 38, 42).

కట్టెపర్పు : చూ. పర్యా. చెక్కకప్పు, పలచని చెక్కలతో వేసిన కప్పు.చూ. చిత్రం 268 (రా.28).

కట్టెపార : పర్యా. ఇసకపార, కట్టెపొడి, కొయ్యపార, చెక్కపార. ఇసపరేకుకు బదులు పల్చని చెక్కకు బిగించినపార (తె. 10, 15, 22, 28, 31).

కట్టెపారదిండు : రాతిగనిలోని రెండో పార (రా. 28).

కట్టెపొడ : చూ. పర్యా. కట్టెపార. ఇసపరేకుకు బదులు పల్చని చెక్కకు బిగించిన పార (తె. 31)

కట్టెబట్టీ : పర్యా. కట్టెసూల, కర్రబట్టీ, కర్రాసు. కట్టె పుల్లలతో కాల్చే ఇటికబట్టీ (కో. 28, 29; తె. 9, 18, 29, 30).

కట్టెబద్ద : చూ. పర్యా. రీపరు (పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. దంతులకు మధ్య బిగించేది. (తె. 15).

కట్టెబొగ్గు : పర్యా. చెక్కబొగ్గు, మానుబొగ్గు, వడ్రబొగ్గు. కర్రలుకాల్చి తయారుచేసిన బొగ్గు (కో.31,37,42-44, 46;తె. 19).

కట్టెమొద్దు : చూ. పర్యా. గానిగకట్టె. గానుగరాతిని తగిలించే కొయ్యదూలం. చూ. చిత్రం 54.2 (తె. 1).

కట్టెసూల : చూ. పర్యా. కట్టెబట్టీ, కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ (కో. 49).

కట్నం : బ. కట్నాలు. చూ. పర్యా. ఈనాం. పని మొదలుపెట్టినప్పుడు, పూర్తి అయిన తరువాత, ముఖ్యులకు ఇచ్చే బహుమానం (కో. 5; తె. 3, 5, 13, 29).

కట్రాయి : (1) [కట్టు + రాయి]. చూ. పర్యా. ఎర్రాయి2. ఇది 'క్వార్జ్' (చూ. కనికరాయి) జాలికి చెందిన మిశ్రశిల (Metamorphic Rock). తీవ్ర తాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand) ఇసకరాయిగా (Sand stone: చూ. ఉసెక్కరాయి)గా మారి, తర్వాతి పరిణామదశలో వుండి సాంకేతికంగా 'క్వార్జైట్' (*Quartzite*) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడబడుతున్నది. ఇది చాల వన్నెల్లో దొరకుతుంది. (రా. 1, 12, 13). (2) చూ. రూ. కట్టురాయి (కో. 42, 43 ; తె. 16, 19).

కట్రాతు : చూ. పర్యా. కట్టురాయి3. దీన్ని 'తెల్రాతు' అనికూడ పిలుస్తారు. ఇది సాంకేతికంగా 'గ్రేనైట్-నీస్' (*Granite-gneiss*) అని చెప్పబడే మిశ్ర శిల. నిర్మాణద్రవ్యంగా ఇది కొద్దిచోట్ల వాడుకలో ఉన్నది. వివరాలు ఎర్రకంచురాయి, ఎర్రరాయి, అనే పదాల వద్ద ఉన్నాయి (తె. 25).

కడగాలు : (1) చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టానికి పైన పునాది గోడమీదినుంచి శాల్తీల కిందిభాగం వరకు కట్టబడిన గోడ. చూ. చిత్రం 159.1 (కో. 48, 50; రా. 2, 3, 9). (2) గోడలమీద చూలంరాళ్ళకు మధ్య ఇటిక ముక్కలు వేయడానికి ఉంచిన ఖాళీ (కో. 19).

కడగాలురాయికట్టడం : చెక్కని రాళ్ళతో కట్టిన నిర్మాణం (రా. 2).

కడగాల్రాయి : (కడగాలు+రాయి) చూ. పర్యా. పునాదిరాయి. పునాదుల్లో వేసేరాయి (రా. 2).

కడగోడ : పర్యా. కడారుగోడ, కడెత్తుగోడ, గోలిగోడ, గోలుగోడ, చంకగోడ (1), చిప్పతట్టు, నాటుగోడ, సందుగోడ, ఇంటిపక్కగోడ. దీని తర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (కో. 19 ; రా. 17).

రాయి) మొదల్తైన ఇతర ఖనిజాలు కూడ వుంటాయి. ఇసకనుంచి ఈ రకం రాయిగా పరిణమించి, తీవ్రతా పోష్ణ పీడనాలవల్ల ఇదే 'క్వార్ట్జైట్' (చూ. ఎర్రరాయి)గా మారుతుంది. ఇళ్ల కట్టుబడికి, రోడ్లువేయడానికి, నేల మీద పరవడానికి, ఈ రాయి వాడబడుతున్నది (కో. 21).

కట్టుబడిరాయి[2] : చూ. పర్యా. కట్టురాయి[3]. ఇది పాంకేతికంగా 'గ్రేనైట్-నీస్' (*Granite-gneiss*) అని చెప్పబడే మిశ్రశిల. నిర్మాణద్రవ్యంగా ఇది కొద్ది చోట్ల వాడుకలో ఉన్నది. వివరాలు ఎర్రకంచురాయి, ఎర్ర రాయి అనే పదాలవద్ద ఉన్నాయి (కో. 29).

కట్టుబడిరాయి[3]: చూ. రూ. కట్టురాయి (కో. 31).

కట్టుబడిరాయి[4]: చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికి వచ్చేరాయి (కో. 43).

కట్టురాయి : చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (తె. 19 ; రా. 2).

కట్టురాయి కటుబిడి : పర్యా. చెక్కుడు కట్టుబిడి, డస్సింగు కట్టు, డ్రస్సింగు కట్టుబిడి, పాడికట్టు, మలుపుకట్టు, వరస రాయి కట్టుబిడి, సీర్షం కట్టుబిడి. వైజు రాయి కట్టుబిడి రాతిని చెక్కి కట్టేపద్ధతి చూ. చిత్రం 165 (రా.2).

కట్టురౌతు : ఉ. కట్రౌతు. చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలం మీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కణికశిలమ పాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోతైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి వేలుడురాయి (Igneous rock) ఫెల్స్పార్ (చూ. గుండురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్బ్లెండ్ (చూ. వల్లపాలీష్ రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon) రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడ దీంట్లో కొద్ది పాళ్ళలో కలసి ఉంటాయి. ఈ జాతి రాళ్లు పర్వత శ్రేణుల మధ్య భాగాలలో పొడుచుకొని రావడంవల్ల గుండ్రశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాయి మసకెరుపు రంగుది (తె. 17, 19, 20, 22, 25, 31, 33, 34).

కట్టె[1] : (1) ఉ. కట్టె. చూ. పర్యా. కామ. పార మొదల్తైన పాధనాలను పట్టుకోడానికి వీలిచ్చే పొడుగాటి కొయ్యపిడి. చూ. చిత్రం 106. 3 (కో. 33, 37, 41-45, 48 ; తె. 19-21 ; రా. 7-9).

(2) చూ. పర్యా. దిమ్మెసకట్టె. దిమ్మెసదుక్కను పట్టి ఉండే పొడుగాటి కొయ్య (తె. 7, 17, 34). (3) శెవాలకున్న పొడుగాటి కామ (కో. 48).

కట్టె[2]: ఉ. కట్టి, కట్టె. కొయ్యముక్క, కర్ర, వంటచెరకు (కో. 25, 30, 31, 33, 34, 37-45, 47-49; తె. 3, 6-9, 13, 15, 16, 19, 20, 23, 25, 26, 28-31, 35, 37-39, 41, 42, 44 ; రా. 1, 3, 4, 7, 9, 11, 14-23, 25, 26, 30).

కట్టె[3] : ఇటుక కోతకు పచ్చిటిరను చెక్కడానికి పనికి వచ్చే కొయ్యకత్తి. దీన్నే 'కొయ్యచెక్క' అని కూడా పిలుస్తారు (కో. 37).

కట్టెకప్పి : చూ. పర్యా. కర్ర కత్తి. లాదుమీద మోది చదును చెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (తె. 43).

కట్టెగెడ : చూ. రూ. ఆరదండ. తలుపు రెక్కల్లో ఒక దానికి బిగించిన పంగటిలినకొయ్య, రెండోదానికి కదల డానికి వీలుగాఉన్న కొయ్యముక్కగల గడియ. చూ. చిత్రం 186 (కో, 35).

కట్టెచిట్టె : చూ. పర్యా. అర్రండి. కిటికి రెక్కలను మూసి ఉంచే గడియ (తె. 7).

కట్టెతాపి : (1) చూ. పర్యా. చెక్కతాపి. కొయ్యతో చేసిన తాపి. గరుకుగా ఉన్నచోట్లను చదరం చేయడానికివాడేది. చూ. చిత్రం 92 (తె. 7, 10, 29, 44). (2) చూ. పర్యా. కర్రకత్తి. లాదుమీద మోది చదునుచెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (తె.37).

కట్టెతాపు : చూ. పర్యా. దిమ్మెసదుక్కా, దిమ్మిస అడుగున ఉండే కొయ్యదుంప. చూ. చిత్రం 144. 1 (తె.10).

కట్టెదాసా : చూ. పర్యా. గొడుగుబల్ల (1). ఉత్తరాసిమీద పరచిన చెక్కా (తె. 30).

కట్టెదిమ్మిస : పర్యా. కర్రదిమ్మిస, కొయ్యదిమ్మిస, చెక్కా దిమ్మిస. కొయ్యదిమ్మగల దిమ్మిస. చూ. చిత్రం 144 (కో. 30; తె. 21, 38, 42).

కట్టెపర్పు : చూ. పర్యా. చెక్కా కప్పు, పలచని చెక్కాలతో వేసిన కప్పు.చూ. చిత్రం 268 (రా.28).

కట్టెపార : పర్యా. ఇనకపార, కట్టెపాడ, కొయ్యపార, చెక్కాపార. ఇనపరేకుకు బదులు పల్చని చెక్కాకు బిగించినపార (తె. 10, 15, 22, 28, 31).

కట్టెపొరదిండు : రాతిగనిలోని రెండో పొర (రా. 28).

కట్టెపొడ : చూ. పర్యా. కట్టెపార. ఇనపరేకుకు బదులు పల్చని చెక్కాకు బిగించిన పార (తె. 31)

కట్టెబట్టీ : పర్యా. కట్టెసూల, కర్రబట్టీ, కర్రాసు. కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ (కో. 28, 29; తె. 9, 18, 29, 30).

కట్టెబద్ద : చూ. పర్యా. రీపరు (పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్కా. దంతులకు మధ్య బిగించేది. (తె. 15).

కట్టెబొగ్గు : పర్యా. చెక్కాబొగ్గు, మానుబొగ్గు, వడ్రబొగ్గు. కర్రలుకాల్చి తయారుచేసిన బొగ్గు (కో.31,37,42-44, 46;తె. 19).

కట్టెమొద్దు : చూ. పర్యా. గానిగకట్టె. గానుగరాతిని తగిలించే కొయ్యదూలం. చూ. చిత్రం 54.2 (తె. 1).

కట్టెసూల : చూ. పర్యా. కట్టెబట్టీ, కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ (కో. 49).

కట్నం : ప. కట్నాలు. చూ. పర్యా. ఈనాం. పని మొదలుపెట్టినప్పుడు, పూర్తి అయిన తరువాత, ముఖ్యులకు ఇచ్చే బహుమానం (కో. 5; తె. 3, 5, 13, 29).

కట్రాయి : (1) [కట్టు + రాయి]. చూ. పర్యా. ఎర్రాయి2. ఇది 'క్వార్జ్' (చూ. కణికరాయి) డాలకి చెందిన మిశ్రశిల (Metamorphic Rock). తీవ్ర తాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand) ఇసక రాయిగా (Sand stone: చూ. ఇసుకురాయి)గా మారి, తర్వాతి పరిణామదశలో పుంటి సాంకేతికంగా 'క్వార్జైట్' (*Quartzite*) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడబడుతున్నది. ఇది చాల వన్నెల్లో దొరుకుతుంది. (రా. 1, 12, 13). (2) చూ. హు. కట్టురాయి (కో. 42, 43 ; తె. 16, 19).

కట్రొతు : చూ. పర్యా. కట్టురాయి3. దీన్ని 'తెల్రొతు' అనికూడ పిలుస్తారు. ఇది సాంకేతికంగా 'గ్రేనైట్-సీస్' (*Granite-gneiss*) అని చెప్పబడే మిశ్ర శిల. నిర్మాణద్రవ్యంగా ఇది కొద్దిచోట్ల వాడుకలో ఉన్నది. వివరాలు ఎర్రకంచురాయి, ఎర్రరాయి, అనే పదాల వద్ద ఉన్నాయి (తె. 25).

కడగాలు : (1) చూ. పర్యా. దేసుమొంటు. భూమట్టానికి పైన పునాది గోడమీదినుంచి శాల్తీల కిందిభాగం వరకు కట్టబడిన గోడి. చూ. చిత్రం 159.1 (కో. 48, 50; రా. 2, 3, 9). (2) గోడలమీద మూలంరాళ్ళకు మధ్య ఇటిక ముక్కలు వేయడానికిడించిన ఖాళీ (కో. 49).

కడగాయిరాయికట్టడం : చెక్కని రాళ్ళతో కట్టిన నిర్మాణం (రా. 2).

కడగాల్రాయి : (కడగాలు+రాయి) చూ. పర్యా. పునాదిరాయి. పునాదుల్లో వేసేరాయి (రా. 2).

కడగోడ : పర్యా. కడాకుగోడ, కడెత్తుగోడ, గోలిగోడ, గోలుగోడ, చంకగోడ (1), చిప్పతట్టు, నాటుగోడ, సందుగోడ, ఇంటిపక్కగోడ. దీని తర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (కో. 19; రా. 17).

కడంచి : చూ. పర్యా. కడిసీల. బండి చెక్రం జారి పోకుండా పక్కన ఇరుసులోకి దించిన మేకు. చూ. చిత్రం 75.4 (రా. 18).

కడంచు : ఇటికబట్టీ చివరి అంచు (తె. 21).

కడత : (1) రూ. కంత. చూ. పర్యా. చెవు(కట్టు) గోడలో దిగించే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1 (తె. 21, 25, 29, 31).

(2) గోడలో దిగించే కిటికీ చట్రపు అంచు (తె. 21).

కడప[1] : (1) ఉ. కడ్ప. రూ. కడపలి[2], గడప (1). పర్యా. అడుగుకమ్మి, అడుగుబిల్ల, అడుగుమాను, అసుబుపెట్టె, కిందడ్డ, కిందిలోదె, గడమాను, తొక్కుడుపట్టె, తొక్కుడుపీట, బురదకమ్మి, బోదె[2], మండిగం[2]. దర్వాజా చట్రపు కిందికమ్మి. తక్కిన వాటికన్నా లావుగాఉండేది. చూ. చిత్రం 172.2. (కో. 35; తె. 4, 7-9, 11, 12, 14, 15, 17-22, 24-27, 29-35, 37-41; రా. 4, 16, 17, 20, 21, 24-27, 29, 30).

(2) చూ. పర్యా. ఉత్తరాసి. దర్వాజా చట్రపు పైకమ్మి. చూ. చిత్రం 173.6 (తె. 43).

కడప[2] : బండిచట్రానికి ముందుభాగాన బిగించబడిన చెక్కపట్టె (తె. 13, 14).

కడపకట్ట : చూ. పర్యా. పొదికట్టు. గడపకింద కట్టిన ఎత్తయిన కట్ట (కో. 50).

కడపబండ : (1) చూ. పర్యా. కడపరాయి, కడప స్లాబ్, కాల్బుబండ, కొరడబండ, గద్దెరాయి[2], గేడి బంట(2), జగతిరాయి, పడతరం(1), బాండురాయి (2), బొండురాయి. దర్వాజా చట్రంకింద బేసు మెంటుపైన గడపగావేసే రాయి (తె. 8, 37, 41)

(2) ఉ. కడ్ప-కడప ప్రాంతమంచి వచ్చే 'చలవ రాయి' (చూ. ఎర్రరాయి = Marble). దీని వన్నె సాధారణంగా నలుపు (కో. 1, 37, 42-44, 46; తె. 35; రా. 28).

కడపరాయి : చూ. పర్యా. కడపబండ(1). దర్వాజా చట్రంకింద బేసుమెంటుపైన గడపగావేసే రాయి (కో. 42).

కడపరాతు : కడపప్రాంతంనుంచి వచ్చే చలవరాయి (చూ. ఎర్రరాయి = Marble). దీనివన్నె సాధారణంగా నలుపు లేక ముదురు బూడిదరంగు (తె. 19).

కడపలి[1] : (1) గోడ అంచుకు, ద్వారం పెట్టినచోటుకూ మధ్యనున్న నేల (కో. 49). (2) తలవాకిలి ముందున్న నేల. దీనికి పక్కన అరుగులుండవు (రా. 2).

కడపలి[2] : చూ. రూ. కడప[1](1) (రా. 8).

కడపస్లాప్ : (స్లాప్ < ఆం. Slab). చూ. పర్యా. కడపబండ(1). దర్వాజా చట్రంకింద బేసుమెంటు పైన గడపగా వేసే రాయి (కో. 30).

కడపస్లాబు : కడపప్రాంతంనుంచి వచ్చే చలవరాయి (చూ. ఎర్రరాయి = Marble). దీని వన్నె నలుపు (కో. 42, 44).

కడభాగం : బట్టీ పక్కన దిమ్మకట్టే భాగం (రా. 6).

కడవ : పర్యా. కుండ[2]. మట్టిపాత్ర. చూ. చిత్రం 3.5 (కో, 29, 31, 32, 38-42, 48; తె. 7, 16, 18, 23, 27, 30, 32, 33, 35, 40, 43; రా. 12-14, 22, 23, 29, 30).

కడసందు : పర్యా. కడెత్తుగది. ఇంట్లోని చిట్టచివరి గది (తె. 15).

కడాకత్తు : చూ. పర్యా. చంక[1]. ఆర్చీకి పక్కనున్న రాతిపేర్పు (కో. 42).

కడాణి : చూ. పర్యా. కడిసీల. బండిచెక్రం జారిపోకుండా పక్కన ఇరుసులోకి దించిన మేకు. చూ. చిత్రం 75.4 (రా. 24).

కడాయి : కాలమీద బోర్లించిన పెంకు పైవంపు (తె. 13).

కడారుగోడ : చూ. పర్యా. కడగోడ. ఇంటిపక్క గోడ. దీనితర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (రా. 19).

కడి : (1) బ.-కడీలు. (<హిం. కడీ) చూ. పర్యా. స్తంబం. ఇటుకతో రాళ్ళతో కట్టిగాని కొయ్యతో చేసి కాని నిటారుగా నిలిపి, పైనున్న వస్తువులకు ఆధారంగా

వాడబడే సన్నటి పొడుగాటి నిర్మాణం (తె. 36). (2) చూ. పర్యా. దడ[1] (2). మూలరాయి(1). పశువుల వల్లగాని బండ్ల వల్లగాని మూలగోడలకు దెబ్బ తగల కుండా రక్షణ నిమిత్తం గోడమూలల్లో వీధి వైపున పాతిన పొడుగాటి రాయి (తె. 30. 36).

కడికిల్చి : మేడమీదికి పోవడానికి అనువుగా కప్పుకు పెట్టిన కంత, బంగళాదిడ్డి (తె. 30).

కడిం : రాతి స్తంభపు తుండికి మీద వలయాకారంగా ఉబ్బెత్తుగా మలిచిన భాగం. చూ. చిత్రం 224. 4 (కో.11).

కడిమ : చూ. పర్యా. గలిత. తలుపులు మొదలైనవాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం. చూ. చిత్రం 194.3 (కో. 7).

కడిమి : చూ. పర్యా.మెడుగు[1]. చుట్టుపాక. గుంజలమీద కంపతోగాని బద్దలతోగాని గుండ్రంగా కట్టిన కట్టు (కో. 17).

కడియ[1] : బ.-యాలు. చూ. పర్యా. సూచికని. బావికి వరలకు బదులుగా అమర్చిన రాతిపలక (తె. 9).

కడియ[2] : చూ. పర్యా. దంతె[2]. గులకరాళ్ళు మొదలైనవి లాగి కుప్పచేయడానికి పనికివచ్చే సాధనం. పళ్ళు బిగించిన అడ్డుకర్ర, పట్టుకోడానికి పొడుగాటి కర్ర, ఉన్నపనిముట్టు (తె. 32).

కడియపర్పు : పర్యా. రాయిసేత. దంతులమీద రాళ్ళను పేర్చడం (తె. 17).

కడియం[1] : (1) ఉ.కడిం. పర్యా.కంకణం, చుట్ట, పన్ను[5]. స్తంభంచుట్టూ కట్టుగా వేసిన పలచని రేకుచుట్ట (కో. 11, 13). (2) పర్యా. కొంకె[3], కొండి[4]. వంచిన ఇనపచువ్వ. చూ. చిత్రం 54.8 (కో. 31).

కడియం[2] : బ.-యాలు. చూ. రూ. కడెం[1] (1). (కో. 31).

కడిరంగు : చూ. పర్యా. తెలుపు. వర్ణపట్టికలోని మూలవర్ణాల మొత్తపురంగు (తె. 29).

కడిసి : చూ. రూ. కొడిశ, పర్యా. ఒడిశ (తె. 16).

కడిసీల : ఉ. కడచీల, కడ్చీల. పర్యా. కడంచి, కడాజీ, కందెనచీల, చీల[2], జీవం, పెడచీల, పైడిసీల, బొడిచీల, సాయచీల, సాయిమేకు, సాయిమొల. బండి చెక్రం జారిపోకుండా, కుండ పక్కవ ఇరుసులోకి దించిన మేకు. చూ. చిత్రం 75.4 (కో. 33, 37, 38, 41-47).

కడీ : (బ.-కడీలు). (<హిం. కడీ). ఉ. కతి. చూ. పర్యా. అభంతం (రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటికలను, రాళ్లను మధ్యవుంచి నందులా తప్పించి పక్కల మూలల్లో బలంకోసం వుంచే పొడుగాటి పెద్ద రాయి. చూ. చిత్రాలు 47, 160. 6 (తె. 5, 29, 30, 36, 38, 40, 42-44).

కడుపు : పెంకాములోపలి గర్భం. చూ. చిత్రం 63.3 (కో. 8).

కడెత్తుగది : చూ. పర్యా. కడసందు. ఇంట్లోని చిట్టచివరి గది (కో. 32).

కడెత్తుగోడ : చూ. పర్యా. కడగోడ. ఇంటిపక్కగోడ. దీని తర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (కో. 32).

కడెం[1] : (1) బ. కడ్తేలు. రూ. కడియం[2]. చూ. పర్యా. చింతకాయ. గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనప కొక్కెం (తె. 3, 4, 8, 13, 21). (2) డంగుసార చివర తగిలించిన వంకి (తె. 18).

కడెం[2] : బ. కడ్తేలు. చూ. పర్యా. కొక్కెం[1] (1). గడ్డగోరును తగిలించే వలయం. చూ. చిత్రం 208.1 (తె. 5, 7, 15, 30).

కడెం[3] : బ. కడ్తేలు.పర్యా. కుదుపు[2] (2), చుట్టకుదుపు[2], మట్టు[2] (3). కావడిలో వస్తువులనుంచే వలయం (కో. 36).

కడెం[4] : చూ. పర్యా. జడ. చుట్టుగుడినె కొప్పు చుట్టూ పేనివేసిన గడ్డి చుట్ట (కో. 40).

కడొత్తు: ఉ కడత్తు.కడర్త,కచుర్త, కడెత్తు.పర్యా.తొక్కుడు పట్టె[2], కూరంకిపట్టి. పరందూలం(1). గుంటదూలా

ఇటి ఆధారంగా గోడలమీద వేసే చిట్టిచివరి వాసం. చూ. చిత్రం 248.2 (కో. 32, 34, 37, 38, 41_48 ; తె. 23, 25, 27; రా. 1, 8, 10, 31, 32).

కడ్డీ1 : (1) ఉ. కడి, కడీ. బి. కడ్డేలు, కడ్డీలు. చూ. పర్యా. దంతె1. దూలంమీద అడ్డంగాగాని, దూలానికి బదులుగాగాని, గోడలమీద కప్పుకు ఆధారంగా వేసే చెక్కవవాసం. చూ. చిత్రం 266.1 (కో. 1, 8, 21_24, 26, 30, 32, 33; తె. 5, 14, 15, 20, 22, 23, 25, 27).(2) చూ. పర్యా. పట్టె1(1). కొయ్య వాసం (కో. 21, 24, 29, 30, 32, 35. 39; తె. 5, 30).

కడ్డీ2 : (1) చూ. వర్యా. కమ్మి2. లావాటి చువ్వ (కో. 9, 30, 31, 34; తె. 11, 16, 22; రా. 13, 15, 16, 25, 32).

(2) చూ. పర్యా కమ్మి1. కిటికీలో అడ్డంగాగాని నిలువుగా గాని బిగించిన ఇనపచట్టీ. చూ. చిత్రం 194.5 (కో. 42).

కడ్డీ3 : చూ. పర్యా. కుసి1. నేలమీద ఆనుతూ ఒంటిరెక్క తలుపు తిరగడానికి తోడ్పడే తలుపుపట్టెలోని చెక్క బడివ భాగం.చూ. చిత్రం 177.1 (తె. 42).

కడ్డీ4 : కాడిమాను కదలకుండా ఉంచే పొడవాటి ఇనప కమ్మి (రా. 12).

కడ్డీకర్ర : తాగాడివిమీద వీళ్ళు తొక్కుకోడానికి వీలుగా అడ్డంగా వేసిన కొయ్యదుక్క (కో. 29).

కడ్డీ : ప్రహరీలోపలిమీద ఇటిక వరసల మధ్య వచ్చే పెద్ద వంపు (తె. 18).

కత్తవరాతి : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠిన శిలను పాంకేతికంగా 'గ్రేనైట్' (Granite) అంటారు. మోతాదు ఆటుపోట్లతో పొరలేర్పడని ఈ జాతి నేరుబురాయి (Igneous Rock) ఫెల్స్పార్ (చూ. కుంపటిరాయి), క్వార్ట్జ్ (చూ. కవికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్ళలోనుంటుంది. ఒక్కొక్కప్పుడు మైకాబదులు హార్న్ బ్లెండ్ (చూ. నల్లపాలీష్ రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడ ఎంట్లో కొద్ది పాళ్ళలో కలసి ఉంటాయి. ఈ జాతి రాళ్ళు పర్వత శ్రేణుల మధ్యభాగాలలో పొడుచుకొని వచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేక విధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. (తె.18).

కణజం : రూ. కనజం, కమజం. రెండు గోడలు కలిసే మూల అరగోడలు కట్టి తయారు చేసిన ధాన్యాగారం. చూ. చిత్రం 305 (రా, 18, 20).

కణాదిబొంగు : వెదురులో ఒకరకం. లావుగాను ఎక్కువ కణుపులతోను ఉంటుంది. వాసాలుగా, పందిరిగుంజలుగా వాడుకలో ఉంది (కో. 22).

కణిం : బి. కణ్ణేలు. చూ.రూ. కనిం (తె.16,19).

కణికరాయి : చూ. పర్యా. ఎర్రాయి . ఇది 'క్వార్జ్' (చూ. కవికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic Rock). తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand) ఇసకరాయిగా (Sand stone = చూ. ఉన్కెరాయి) మారి, తర్వాతి పరిణామ దశలో వుంటి సాంకేతికంగా 'క్వార్జైట్' (Quartzite) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలోఉన్నది. ఇది చాల వన్నెల్లో దొరుకుతుంది (రా. 31).

కణిసి : కణిక, ముక్క (రా. 4).

కంటు1 : (1) బ. కంట్లు1. చూ. పర్యా. కమర్, కుర్ని, సబ్బు. రాతికూచాలమీద అర్ధ చంద్రాకారపు సొట్టలాగా మలిచిన గుంట.చూ. చిత్రం 223.1 (రా. 25). (2) రూ. గంటు. చూ. పర్యా. బొంద1. వేసిన రంధ్రం. (రా. 12, 21).

కంటు2 : దూలాల ఎదురుమోపు (తె. 7, 36; రా. 8, 9).

కంచెగోడ : (1) ఉ. కంచెగోడ. చూ. పర్యా. పిట్ట గోడ. మిద్దెపైఅంచుల దగ్గర, బట్టీ మళల పక్కన. కట్టే పల్చని పొట్టిగోడ. చూ. చిత్రం 23.2 (కో. 40; తె. 3, 6-10, 12-15, 24).

(2) చూ.పర్యా. చేపట్టు గోడ(2). మెట్ల పక్కన కట్టే పల్చని పొట్టిగోడ (కో. 30, 31, 35; తె. 1, 5).

కంచెదూలం : దూలంమీదినుంచి గోడమీదికి వేసే చిన్న దూలం (తె. 3).

కంట్రాక్టుబొగ్గు : చూ. పర్యా. రైలుబొగ్గు, భూగర్భం నుంచి తవ్వితీసిన బొగ్గు. నేలబొగ్గు (కో. 48).

కండ : (1) (బ. కండలు). రాతి గనిలోని ఇరపైరెంతో పొర. ఇది సుమారు 2 అంగుళాల మందంగా ఉంటుంది. గట్టిగాఉంటుంది. దీన్నే డబల్ రాయి అని కూడా అంటారు (రా. 22) (2) ఇనక ఉన్న పొర (కో. 46 ; తె. 5).

కండదూలం : రూ. గండదూలం. చూ. పర్యా. పిల్ల దూలం[1]. దూలానికి సమాంతరంగా గుజ్జులమీద వేసే చిన్న దూలం (కో. 1, 2).

కండవాకర్ర : అడ్డంగా దూలాలమీద వేసే కర్ర (కో. 27).

కండి[1] : చూ. పర్యా. కుయ్యంరాయి. రాతితోకట్టిన ఆర్చీకి మధ్యభాగంలో బిలంకోసం దిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (కో. 11)

కండి[2] : (బ. కండీలు). (<సం. ఖండ-) చూ. పర్యా. గుల్లరాయి (3), చిల్లరరాయి, చెక్క, బిగ్గర్రాతు, బింగ, బిచ్చు[2], బెందడి(రాయి), బెట్ట, మోటురాయి[1](2), సుత్తిరాతు. సరీసు. గోడల కట్టుబడిలో వాడే రాతి ముక్క. చూ. చిత్రం 159.7 (కో. 49).

కండువా : పర్యా. నెల్ల. ఉత్తరీయం (తె. 1, 3, 7).

కండువాదూలం : చూ. పర్యా. పిల్లదూలం. దూలానికి సమాంతరంగా గుజ్జులమీద వేసే చిన్నదూలం (కో.11, 24, 26, 28).

కండెబద్ద : (1) పర్యా. గలతాచెక్క, చూపుచెక్క. చూపుమట్టం సరిచూసి బాగుచేయడానికి వాడే సన్నటి బద్ద (తె. 4, 7, 12, 16, 30). (2) చూ. పర్యా. జేబందు (చెక్క). పొడుగ్గా సన్నగాఉండే కొయ్యతాపి. చెక్కసున్నం పట్టించిన తర్వాత ఎచ్చుపెచ్చులు సరి చేయడానికి తాపీ పనివాళ్ళు వాడే పరికరం. చూ. చిత్రం 93 (తె. 22).

కండెరాయచ్చు : చూ. పర్యా. తారసుసాంచె. తాటస రాయిచేసే అచ్చు (రా. 2).

కండెరాయి : చూ. పర్యా. గజ్జిరాయి[2], గట్టురాయి. గుట్రాయి (1), గోముక్కురాయి (2). నల్లరాయి[7](1). నల్లరాతు[3]. ఇది 'మేగ్నటైట్' (Magnetite, Magnetic iron ore : Fe_3O_4) అని సాంకేతికంగా పిలువబడే వల్లని ఇనప ఖనిజంతో కలసిన క్వార్జ్ రాయి (*Quartz-magnetite*) భేదం, (చూ. కనిక రాయి) (రా. 2, 3).

కండెం : ఉ. కండె. బ. కండేలు. రూ. గండెం. చూ. పర్యా. మట్టు[1]. ఎత్తుగాని లోతుగాని చెప్పే పరిమాణం. రెండు గజాల కొలత కలది (కో. 21, 29, 30 ; తె. 3, 5).

కండ్రిగ : చూ. పర్యా. శివాపు. గ్రామంలోని చిన్న విభాగం (రా. 2).

కండ్లతడికె : పెదుపబద్దల మధ్య పెద్దపెద్ద రంధ్రాలుండే టట్లు అల్లిన తడిక (తె. 1).

కతవ : పెదుపకర్రకు పాస్నువేసి దాంట్లో పదునైన రేకును బిగించిన దోకుపారవంటి సాధనం (కో. 49).

కత్తి : (1) పదునైన అంచు, పిడిగల సాధనం (కో. 13 14. 16, 18, 23, 37. 38, 42-46, 48 ; తె. 21, 23, 25 ; రా. 7, 10). (2) చూ. పర్యా. (ఇనప) రేకు. బెత్తెడు పెదుల్పావ పల్చగా ఉండే రేకుముక్కను ఒకవైపున పిడిగా పనికి వచ్చేటట్లు చుట్టచుట్టి తయారు చేసిన పనిముట్టు. గోడకున్న పెచ్చులను ఇటికరాతి మోట్లను చెక్కి సాపుచేయడానికి పనికివస్తుంది (కో. 34).

కత్తికంకర

కత్తికంకర : పొరలు పొరలుగా ముక్కలు ముక్కలుగా ఉంటే ఏదుపైప రాతిముక్క (కో. 18).

కత్తిర ; మూల (కో. 14).

కత్తిరగర్ర ; పర్యా. కత్తిరికాలు, కత్తిరిబొంగు. కయించి కర్ర, తక్కెడికర్ర, నపోటుకర్ర. పోటీగా పెట్టిన కర్ర (కో. 23, 31).

కత్తిరి : ఉ. కత్తిర. చూ. రూ. కత్తెర²(2). (కో. 14, 18, 37).

కత్తిరికాలు : చూ. పర్యా. కత్తిరగర్ర. పోటీగాపెట్టిన కర్ర (కో. 26).

కత్తిరిగూడు : చూ. పర్యా. కిమానుగూడు. త్రిభుజాకారంలో ఉండే గూడు. చూ. చిత్రాలు 210, 212, 213 (రా. 15).

కత్తిరినడవ : కురువాటం కింది నడిచే దారి. చూ. చిత్రం 277.2 (రా. 2).

కత్తిరిపోటురాయి : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోతాదుల అణువులతో పొరలేర్పడని ఈ జాతి పేలురాయి (Igneous Rock), ఫెల్స్పార్ (చూ. గుంటురాయి) క్వార్జ్ (చూ. కనికిరాయి), మైకా కలయికవల్ల ఏర్పడుతుంది. వీటిలో మొదటిఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్‌బ్లెండ్ (చూ. వల్లపాలిష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడ దీంట్లో కొద్దిపాళ్ళలో కలసి ఉంటాయి. ఈ జాతి రాళ్ల పర్వతశ్రేణుల మధ్యభాగాలలో పొడుచుకొని పెద్ద గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేక విధాలుగా ఉండే ఈ కఠినశిలలు ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. కొత్త తాత్కాలికపుగూడు ఈ రాళ్ళకే వదుము

వృత్తిపదకోశం

పెట్టి ఆయుధాలుగా వాడినందువ ఈ పేరు సచారిత్రక మైనది (కో. 30 ; తె. 7).

కత్తిరిబంగళా : చెన్నగోడలు, మంగుళూరు పెంకు కప్పుగల ఇల్లు (కో. 19, 21).

కత్తిరిబొంగు : చూ. పర్యా. కత్తిరగర్ర. పోటీగాపెట్టిన కర్ర (తె. 43).

కత్తిరింపు : చూ పర్యా. పల్లింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు, పెంచే పెంపు. చూ. చిత్రం 157.5 (రా. 21).

కత్తిరివద్రం : కత్తెరగోడమీద బాజులు, వాటిమీద గుజ్జులు, వాటిమీదవెన్ను, పైన దర్జుబద్దగాని వెదురుతడికగాని వేసి పెంకుకప్పు కప్పేపని (కో. 15).

కత్తిరివాసం : మూలవాసాల పొడుగునా రెండు వైపులకూ మేకు బంధింపుచేసి వేసిన వాసం (కో. 26).

కత్తెర¹ : (1) బ. కత్తెర్లు. పర్యా. కంచి, కవిలి², తస్సు. ముక్కోణం ఆకారంలో కొయ్యతోనో ఇనుపబద్దీలతోనో నిర్మించిన చట్రం. చూ. చిత్రం 255 (కో. 27, 30, 37, 41, 43, 49, 50 ; తె. 40). (2) అడ్డంగా గాని, నిలువునగాని, ఇటికలను ఒకదానికొకటి పోటీపెట్టి పేర్చినపేర్పు (రా. 10, 13, 16, 17, 20).

కత్తెర² : (1) ఉ. కత్తిర,కత్తిరి. చూ. పర్యా. పోటీ¹(1). కట్టుబడి సమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి రెండు కర్రలను పైపైవునకట్టి కింద పంగటించి నిలపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172.5 (కో. 23, 26, 30, 31; తె. 2, 30, 41, 43 ; రా. 2). (2) బ.-కత్తెర్లు. రూ. కత్తిరి. కత్తిరించే సాధనం (కో. 48-50).

కత్తెరగడ్డ : ఉ.- గెడ్డ. కుని తిరగడానికి వీలుగా దానికింద అమర్చిన గుంటగల రాయి (తె. 41).

కత్తెరగాడి : చూ. పర్యా. కత్తెరగొయ్య. కత్తెర అడుగున ఉన్న కమ్మి (కో. 27).

కత్తెరగొయ్య : పర్యా. అడ్డపట్టె²(4), కత్తెరగాడి, గడియ. కత్తెర అడుగునఉన్న కమ్మి (కో. 37, 41, 43).

కత్తెర(గోడ) : ఉ. కత్తిరి-, కత్రి-. చూ. పర్యా. చెన్న(గోడ). చుట్టుగోడలమీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్కగోడ. చూ. చిత్రాలు 17.5, 247.3 (కో. 13, 19, 33, 42-46, 48).

కత్తెరజాయి : రెండు కర్రలు పైన కలినేటట్లు ఒకదాని కొకటి మోటించటం (కో. 13).

కత్తెరపట్టు : ఒకదానిమీద ఒకటిగా చేతులు పెట్టి కూనను లేపే పట్టు (తె. 28).

కత్తెరమళ : కుని తిరగడానికి వీలుగా దానికింద అమర్చిన గుంటగల ఇనపదిమ్మ (రా. 18, 20).

కత్తెరమూల : చూ. పర్యా. అయిమూల(1). ఎదుపు మూల (కో. 29, 32; తె. 38, 42).

కత్తెరార్చి : చూ. పర్యా. ముక్కోణమార్చి. త్రిభుజాకారంలో ఉండే ఆర్చి. చూ. చిత్రం 234 (కో. 44).

కదగరచు : క్రి. గట్టిగా అతుక్కొను (రా. 16).

కదం : పర్యా. గడకా. మిగిలిన (రా. 31).

కదిలింపు : పర్యా. బబ్బెరకచ్చు, బెండనాము, రెప్పనాపు. దర్వాజానిలువు పట్టెకు రంగులు వేయడానికై తీసిన గాడి. చూ. చిత్రాలు 172.3, 173.4 (రా. 2).

కద్ద : ముంత (తె. 41).

కనక : చూ. రూ. కంక (తె. 29).

కనకబద్ద : చూ. రూ. కంకబద్ద (తె. 29).

కనజం : చూ. రూ. కణజం (రా. 17).

కనం : బ. కనాలు. చూ. రూ. కనిం (తె. 21).

కనాకత్తు : చూ. రూ. కనాకటు (కో. 37).

కనాకటు : రూ. కనాకత్తు. కొంచెం ఎక్కువ (కో. 43).

కనికరాయి : ఉ. కనకరాయి, కనికిరాయి. చూ. పర్యా. కంచుసుద్దరాయి, కాల్పురాయి². కొండరాయి(1), గచ్చురాయి¹, గుండీసురాయి², పలుగురాయి¹. స్ఫటికాలుగా బండలుగా దొరికే ఈ మిశ్రశిల (Metamorphic Rock) ఇసకలో (Sand), గ్రేనైట్ (చూ. ఎర్ర కంచురాయి)లాటి అనేక శిలల్లో ప్రధానద్రవ్యంగా ఉంటుంది. 'క్వార్జ్' (*Quartz*, Silicon dioxide SiO_2) అనే సాంకేతిక నామం గల ఈ రాయి గొప్ప కాఠిన్యం (= 7) కలది. గాజులాగా మెరిసే ఈ రాయి సాధారణంగా తెలుపు, పసుపచ్చ, గోధుమ, ఊదా, రంగుల్లో దొరుకుతుంది. 'ఏమెథిస్ట్' (Amethyst) వంటి దీని స్ఫటికరూపాలు ఆభరణ సామగ్రిగాను, రేడియో పరికరాల తయారీలోను వాడబడుతున్నవి. 'జాస్పర్' (Jasper) వంటి దీనిశిలారూపాలు అలంకరణ వస్తువులుగాను, 'స్ఫటిక శిల' (Rock crystal) వంటి 'రంగు లేని' రకాలు కంటిఅద్దాల తయారీలోను ఉపయోగపడుతున్నవి. ఈ రాతిపొడి గాజు, సిలికా-ఇటిక మున్నగువాటి తయారీకి, సబ్బు, టూత్‌పేస్టు మొదలైనవాటిని శుభ్రపరచడానికి పనికి వస్తున్నది. ఎరుపు, పలుపు, బూడిదరంగుల్లో కూడా దొరుకుతున్న ఈ రాయి నిర్మాణద్రవ్యంగా మంచి వాడుకలో ఉన్నది (రా. 11, 15, 22, 23, 30).

కనిం : (బ. కనిలు), కన్నేలు. రూ. కణిం, కనం. పర్యా. జలి, తొల్ల(2), పట్టెడతులి. కాడిమానులోని రంధ్రం (తె. 11, 14, 15, 17, 18, 20-23, 25-27, 33).

కనిలురాయి : ఉ కనీలురాయి. చూ. రూ. కనేలు(రాయి). (తె. 5, 12, 15).

కనీలబాయి : వరలకు బదులు రాతిపలకలు వాడి కట్టిన బావి (తె. 11).

కనుపు : క్రి. చూ. రూ. కలుపు (రా. 25).

కనేలు(రాయి) : (కనేలు < హిం. కనే). రూ. కనిలురాయి. చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటికలను, రాళ్లను మధ్యఉంచి

నుండుట తప్పించి పక్కల మూలల్లో బలంకోసండంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (తె. 17, 21. 22, 33).

కంత[1] : ఉ. కాంత. రూ. గంత. పర్యా. కన్నం, కానా[1](1), తొర్ర(1), నాటు[4], రంధ్రం. చిన్నబొక్క (కో. 5,31, 32, 41, 44, 49; తె. 6, 12; రా. 8, 9).

కంత[2] : ఉ. కంతె. చూ. రూ. కడత (తె. 7, 12–15, 17, 30).

కంత[3] : పొట్టుబిట్టలోని గాలి పొయ్యే రంధ్రం (కో. 49).

కందకం : లోతైనగాడి (కో. 29, 39; తె. 6, 15, 24).

కందనం : చూ. పర్యా. ఓడ[3]. ధాన్యం నిల్వచేవే పెద్ద మట్టిపాత్ర. చూ. చిత్రం 306.1 (రా. 14).

కంది : పర్యా. మడ్డె. ఆహారధాన్యంగా పనికివచ్చే మొక్క. కంప ఇళ్లకు కప్పడానికి పనికివస్తుంది. దీన్ని 'తువరి' అని కూడపిలుస్తారు. చిన్న కందులను 'No-eye or Pigeon Pea' అంటారు. పెద్దవాటిని 'Congo-Pea' అంటారు. *Cajanus cajan*, W. I., *C. indicus*, Spreng., *Morinda bracteata*, Roxb., *M. citrifolia*, Ainslia., Linn., Lush.(Shining-leaved Dyeing Mulberry) *M. tinctoria*, Roxb. (Dull-leaved Dyeing Mulberry). (కో. 22, 23, 29–31, 37, 38, 41; తె. 5–7, 9, 38–40, 42, 44).

కందివచీల : ఉ. కందింజీల, కందివచూలు. చూ. రూ. కందిమేల (తె. 17, 19, 23, 25).

కందివి : ఐ. కందిమ్ల. పెద్దదీపం. లాంతర (కో. 30).

కందిపొడరాయి : చూ. పర్యా. కన్నురౌతు, చక్కరాయి (2), తొక్కుడురాయి, మలివిరాయి, మలుపురాయి, వరస రాయి.(1),పాపురాయి, వైజారాయి.(దీన్నే మలుపురాయి అని కూడా (కో. 13) అంటారు.) కట్టుబడికిగాని నేలపై పరవడానికిగాని వాడే తొక్కుడు తేక మలిచిన రాయి. ఈ రాయి ఎర్రరేని మన్నుయిటుకి కాబట్టి ఈ పేరు వచ్చింది. చూ. చిత్రాలు 44, 165.4 (కో. 13).

కందీల : చేత్తో పట్టుకోడానికి వీలుగాఉండే దీపం (తె.30).

కందెన : బండిఇరుసు అరిగిపోకుండా వేసే నల్లటి పదార్థం (రా. 31).

కందెనకబ్బె : చూ. పర్యా. ఇరుసు. గిలక లరగడానికి వీలుగా దాని మధ్యనుంచిన కర్ర (తె. 9).

కందెనచీల : రూ. కందినచీల. చూ. పర్యా. కడిసీల. బండిచెక్రం జారిపోకుండా కుంత పక్కన ఇరుసులోకి దించిన మేకు. చూ. చిత్రం 75.4 (తె. 18, 20, 21).

కన్నం : ఉ. కనం. రూ. కన్నాం. చూ. పర్యా. కంత[1]. చిన్నబొక్క (కో. 6, 8, 9, 13, 15, 16, 19, 21–23, 28; తె. 1, 29).

కన్నాం : చూ. రూ. కన్నం (కో. 3, 35).

కన్ని : రూ. కన్నె(2). చూ. పర్యా. పలుపు. గొడ్లను కట్టివేసేలాటి తాడు (కో. 12, 17).

కన్ను[1] : (1) రాతిలో తొలచిన రంధ్రం. చూ. చిత్రం 223.2 (కో. 26,47; తె. 3,7,12, 41). (2) కన్ను సుత్తె ఇనపదిమ్మలోని రంధ్రం (కో. 13; తె. 2; రా. 12–14, 15). (3) పర్యా. తూటి. గుబ్బిగడ్డలోని బెజ్జం. చూ. చిత్రం 73.9 (తె. 8, 9, 27). (4) చూ. పర్యా. దడ్డ. గోడ కట్టేటప్పుడు రాళ్ల మధ్య వచ్చే సందు. చూ. చిత్రం 160.5 (రా. 4).

కన్ను[2] : (1) చూ. పర్యా. అరవడి. బావికిచుట్టు గోడ కట్టుబడి చేయవలసిన గుండ్రటిస్థలం (తె. 35). (2) పర్యా. గొత్తు. బావి పరిధికి కేంద్రం (రా. 21).

కన్ను[3] : (1) గచ్చుమీద గళ్ల గళ్ళుగా గీసిన గీత (కో. 38). (2) సాంచెలోని అర (తె. 15).

కన్నుగంటిదూలం : చూ. పర్యా. కుంటదూలం. గోడ మీదినుంచి దూలంమీదికి వేసే మరో చిన్నదూలం. దీనిమీద గుజ్జులు బిటిస్తారు. చూ. చిత్రం 249.1 (రా. 2. 9).

కన్నురౌతు : చూ. పర్యా. కందిపొడరాయి. కట్టుబడికి గాని నేలపై పరవడానికిగాని స్తంభాలుగా నిలపడానికి

గాని వాడే చెక్కిన లేక మలిచిన రాయి. చూ. చిత్రాలు 44, 165.4 (తె. 29).

కన్నుసుత్తి : రూ. కన్నుసుత్తె. తలలో బెజ్జాలున్న సుత్తె (తె. 2; రా. 12, 13, 25).

కన్నుసుత్తె : చూ. రూ. కన్నుసుత్త (రా. 14).

కన్నె : (1) చూ.పర్యా. మోకు (1). నారతో పేనిన లావు పాటి తాడు (కో. 4; తె. 15). (2) చూ. రూ. కన్ని (కో. 10).

కపారం : రూ. కొపారం. పెంకు కప్పుకముందున్న కప్పు చట్రం (కో. 11).

కపిలబావి : ఉ. కపిలై-చూ. పర్యా. మోటబావి. పొలాలకు పట్టడానికి నీళ్లిచ్చే పెద్దలోతైన బావి (రా. 26,27,30).

కప్పబండ : చూ. పర్యా. దాసబండ. చార్వాజు ఉత్తరాసి మీద పరిచే బండ (రా. 28).

కప్పరి : చూ. పర్యా. కొప్పు. ఇంటికప్పుపైనున్న మొనదేలిన భాగం (రా. 21).

కప్పి : పనికిరాని సున్నం (కో. 49).

కప్పీ[1] : చూ. పర్యా. చక్రం. బండికుండలో దిగించిన ఆకులను పట్టివుండే గుండ్రటి కొయ్యచట్రం. చూ.చిత్రం 71.1 (కో. 19).

కప్పీ[2] : కర్రకు దవడలను అతికినచోటు (కో. 32).

కప్పు[1]: పర్యా. చెత్తు, టాపు. ఇంటిమీది మూత (కో. 7, 8, 15, 21-30, 32-35, 37-49; తె.2, 3, 6-23, 25-30, 34, 36, 38-44; రా. 2, 4, 5-8, 11-20, 22, 25, 28, 31).

కప్పు[2] : చూ. పర్యా. గాడి. చెక్కలమీద ఉలితో చేసిన సన్నటి కాలవ (కో. 3, 30, 32).

కప్పు[3] : చూ. పర్యా. నట్టు[1]. మరమేకులను బిగించడానికి పనికివచ్చే సాధనం (కో. 29).

కప్పు[4] : కూనకున్న బియటికి కనిపించే వంపు (కో. 36).

కప్పు[5] : చూ. పర్యా. గొబుగుబల్ల (1). ఉత్తరానిమీద పరచిన చెక్క (తె. 41).

కప్పుకట్టె : చూ. పర్యా. రేపటు(పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. వంటలను మధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 37).

కప్పుచెక్క[1] : చూ. పర్యా. రేపటు(పట్టె). ఇంటి కప్పువేయడంలో వాడే పల్చని చెక్క. వంటలను బిగించేది. చూ.చిత్రం 268.1 (తె. 30, 40, 43).

కప్పుచెక్క[2] : చూ. పర్యా. గొబుగుబల్ల (1). ఉత్తరాని మీద పరచిన చెక్క (తె. 29).

కప్పుడుగాడు : పర్యా. పేప్పగాడు. పెంకు పేప్ప పనివాడు (తె. 4).

కప్పుడుపొయ్యి : పర్యా. తప్పుడుపొయ్యి. కొల్లిములో గాలి పోవడానికి ప్రత్యేకంగాడుంచిన పొయ్యి (కో. 20).

కప్పుడుబద్ద : చూ. పర్యా. మట్టిపల్లకి. ఆకుకప్పుమీది మిట్టపల్లాలు సరిచేసే చెక్కసాధనం. చూ. చిత్రం 95 (కో. 38).

కప్పుపరాట : చూ. పర్యా. రేపటు (పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. వంటలకు మధ్యబిగించేది. చూ. చిత్రం 268.1 (తె.15).

కప్పుపలక : చూ. పర్యా. మట్టిపల్లకి. ఆకుకప్పుమీది మిట్టపల్లాలు సరిచేసే చెక్కసాధనం. చూ. చిత్రం 95 (రా. 11).

కప్పుపెంకు : ఉ. కొప్పు,-పెంక. పర్యా. ఇంటిపెంకు, చాలుపెంకు, దొంతిపెంకు, విలువుపెంకు, నేతపెంకు. ఇల్లుకప్పడానికి వాడే మామూలు పెంకు. చూ. చిత్రాలు 37, 42 (కో. 9, 13, 14, 25; తె. 14, 29).

కప్పుపెండె : ఇంటి కప్పున పుల్లలపై పట్టిన పట్టు (రా. 3).

కప్పుబండ : చూ. పర్యా. కప్పురాయి[1](1). చుంచు రాయి(2), తల్రాయి, సబ్జాబండ. ఇంటికప్పుకు వాడే రాయి (కో. 45).

కప్పురాయి[1] : (1) చూ. పర్యా. కప్పుబండ[1](1). ఇంటి కప్పునకువాడే రాయి (కో. 8). (2) చూ. పర్యా. దాన బండ. దర్వాజా ఉత్తరాసిమీద పరిచే బండ. (తె. 41).

కప్పురాయి[2]: శంకువుమీదగాని (కో. 22; తె. 13) ఇటికబట్టీమీదగాని (తె. 30) మూతగాపెట్టే పెద్దబండ

కప్పూరం : ఉ. కప్పురం. చూ. రూ. కర్పూరం (కో. 4; తె. 4,7).

కబోదం : 'S' ఆకారంలోని చెక్కడిపు మలుపు. చూ. చిత్రం 328.4 (రా. 15).

కమజం : చూ. రూ. కణజం (రా. 21).

కమర్ : (<హిం; పర్షి. కమర్). బ. కమ్లు. రూ. కవరు[1] (2). చూ. పర్యా. కంటు[1] (1). రాతికూచాల మీద అర్ధచంద్రాకారపు సొట్టలాగ మలిచిన గుంట. చూ. చిత్రం 223.1 (రా. 2).

కమాన్ : బ. కమాన్లు. పర్యా. కమానుకట్టె. కయించి[1], తరయ్, దూలం (2), నాలికపెళ్లు, మట్టు[4] (2). బట్టీ పొయ్యిమీద అడ్డంగా ఉంచిన రాయి. చూ. చిత్రాలు 59.5, 60.6 (కో. 49; తె. 30, 32).

కమామ[1]: (<హిం.). చూ. పర్యా. ఆర్చి. స్తంభాలమీద అంచులు మాత్రం మోపి, పైకి విలువంపుతో నిర్మించిన కట్టడం. మధ్యభాగం ఆధారరహితంగా ఉండి పైబరువు మోస్తూ కిందికాళీ స్థలానికి కప్పుగా ఉంటుంది. చూ. చిత్రం 228.3 (తె.3, 9-12, 16-18; 20-23, 25-30, 32, 34, 37, 39, 42, 44; రా. 15-22, 25-28).

కమామ[2]: చూ. పర్యా. పొయ్యి. బట్టీలలో నిప్పు పెట్టి కాయి పెరిపించిన రంధ్రం. చూ. చిత్రం 58.1 (తె. 29).

కమానుకట్టె : చూ. పర్యా కమాన్. బట్టీపొయ్యిమీద అడ్డంగాఉంచిన రాయి. చూ. చిత్రం 59.5 (రా. 4).

కమానుగూడు : పర్యా. ఆర్చిగూడు. కత్తిరిగూడు. కోంచిగూడు, గోపురంగూడు, ముక్కగూడు, ముక్కోణంగూడు, మూలగూడు. త్రిభుజాకారంలో ఉండేగూడు. చూ. చిత్రాలు 210, 212, 213 (తె. 11, 34 : రా. 17, 26, 27).

కమానుపొవ్వు : పర్యా. గరనంపొవ్వు. ముక్కోణాకారంలో ఉండే బట్టీపొయ్యి (రా. 10)

కమానురాయి : (1) (కమాను<హిం ; పర్షి., కమాన్) చూ. పర్యా. కమానురౌతు(1). ఆర్చీలో బిగించినరాయి; ఆర్చీ నిర్మాణానికి వాడినరాయి (కో. 48, 49 , తె. 9). (2) చూ. పర్యా. కుయ్యంరాయి. రాతిరోకట్టిన ఆర్చీకి మధ్యభాగంలో బలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (కో. 42, 44).

కమానురౌతు : (1) (కమాను < హిం., పర్షి., కమాన్). చూ. పర్యా. కమానురాయి(1). ఆర్చీలో బిగించినరాయి ; ఆర్చీనిర్మాణానికి వాడినరాయి (తె. 22) (2) చూ. పర్యా. కుయ్యంరాయి. రాతిరో కట్టిన ఆర్చీకి మధ్యభాగంలో బలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (తె. 23).

కమానొర్న : చూ. పర్యా. చంక[1]. ఆర్చీకి పక్కనున్న రాతిపేర్పు (తె. 23, 27).

కమిచి : ఉ. కంచీ. చూ. పర్యా. చువ్వ[1](1). లావుపాటి తీగ (కో. 43, 44, 46, 48).

కమురుగాల్పు : (1) చూ. పర్యా. రేగాల్పు. ముదరగాలిన ఇటిక (కో. 13, 15 ; తె. 2) (2) చూ. పర్యా. చిట్టెంగాల్పు. ఇటుక మొదలైనవి ఎక్కువగా కాలడం (కో. 9).

కమురుపెంకు : ఉ. కవుపు-. ముదురగాలి నల్లబడిన పెంపు (కో. 6, 8).

కంప : ముళ్లపొద, ముళ్ళచెట్టుకొమ్మ (కో. 1, 2, 4, 5, 7, 9, 10, 14, 16, 20-23; 25-27, 32, 36-

38, 40, 41, 43, 46; తె. 2, 3, 5, 8–10, 14, 16, 22, 27, 29, 33, 39; రా. 1, 2, 7–9, 25).

కంపకాలకట్టె : పొడుగాటి వెదురుకర్రకు చివర సన్నటి ఇనపకొక్కెంగల సాధనం. ముళ్లు గుచ్చుకోకుండా కంపను లాగడానికి వాడేది (రా. 7).

కంపనాటు : వామిదొడ్డిచుట్టూ నాటిన కంపదడి (తె. 21).

కంపెనీపెంకు : (<ఆం. Company). చూ. పర్యా. మంగుళూరిపెంకు. యంత్రంతో తయారుచేసే పెద్ద పెంకు. ఎరుపుగా మందంగా ఉంటుంది. చూ. చిత్రం 280.3 (కో. 3, 9).

కంబ : పర్యా. దద్దుగు, బండారు. సాగరతీరారణ్యాల్లో చాలపెద్దచెట్టుగాపెరుగుతుంది. సాధారణంగా నిటారుగా ఉండేబోదె, దళసరిబూడిదరంగు బెరడు, పసుప్పచ్చ పూలుఉంటాయి. కొయ్య, మామిడికొయ్యలాగా గట్టిగా, పసుప్పచ్చగాఉంటుంది. తలుపులు, దర్వాజాలు, గృహోపకరణ సామగ్రి తయారుచెయ్యడానికి దీని కలప ప్రశస్తం. నీరు తగలకపోతే చక్కగా మన్నికగా ఉంటుంది. పచ్చికర్రకూడ నిప్పుతగిలితే మండుతుంది. చెదలు పట్టవు. తేలికగా ఉంటుంది కాబట్టి కుర్చీలు, బల్లలు చేయడానికి ప్రశస్తం. వానకాలంలో పుష్పిస్తుంది.ఏప్రిలు ప్రాంతంలో విత్తనాలు పంటకొస్తాయి. ఆకు త్వరగా చీకుతుంది కాబట్టి పచ్చి ఎరువుగా ప్రశస్తం. దీన్నే 'దదుగ, దొదగ, బిందార, రుద్రగనప,' మొదలైన పేర్లతో పిలుస్తారు. కంచెమొక్కగాకూడ పెంచుతారు. The Karum Timber Tree, *Adina cordifolia*, E.P; Hkf., *Anthocephalus cadamba*, *Miq*; *Cinchona excelsa*, Ainsl., *Hymenodictyon excelsum*, Br., *Dodonea Viscosa*, Lush, *Nauclea cordifolia*, Willd., Jamaica Switch Sorrel., *Stephegyne Parvifolia*, Korth. (కో. 1, 13).

కంబం : ఉ. కంబ, కంబీ, కంబుల. చూ. పర్యా. స్తంబం. ఇటుకతో రాళ్ళతో కట్టిగాని కొయ్యతో చేసిగాని నిటారుగా నిలిపి, పైనున్న వస్తువులకు ఆధారంగా వాడబడే సన్నటి పొడుగాటి నిర్మాణం (కో. 1. 2, 46; తె. 18, 27, 28, 32, 41; రా. 23, 24).

కంబారుతాడు : కొబ్బరిపీచు తాడు (కో. 32).

కంబి¹ : చూ. రూ. కమ్మి¹ (కో. 43–45).

కంబి² : చూ. రూ. కమ్మి¹ (రా. 17, 18, 20).

కంబీ¹ : చూ. రూ. కమ్మి (కో. 43, 45–47).

కంబీ² : పర్యా. కుసి²(2), కోసు, గడాస్తంబు, పాతుకర్ర, మొలికి. గానుగమొద్దు మధ్యనాటివ మేకు. చూ. చిత్రం 54.3 (కో. 42).

కంబీ³ : చూ. రూ. కమ్మి² (రా. 4, 8, 9, 12).

కమ్మ¹ : కొబ్బరిజాతిచెట్ల కొమ్మ, లేక ఆకు (కో. 1, 2, 7–10, 18, 20, 21; తె. 2, 4, 9–11, 13–19, 21, 23, 25, 27, 29, 30, 32–34, 36, 40, 41; రా. 25).

కమ్మ² : చూ. పర్యా. చెవు(కట్టు)³. గోడలో బిగించే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1 (రా. 21, 22).

కమ్మనేత : చూ. పర్యా. నేత. ఆకుతో కప్పటం (కో. 13, 16).

కమ్మపరుపు : పర్యా. పబ్బుపరుపు. మట్టికప్పుమీద ఆకులు పేర్చటం (తె. 33).

కమ్మరంమేకు : ఇనపమేకు (కో. 26).

కమ్మలగొడుగు : తాటాకుల గొడుగు (కో. 2).

కమ్మలిల్లు : పర్యా. జూపిడి. ఆకుకప్పుగల ఇల్లు. చూ. చిత్రం 3 (కో. 11; తె. 16, 21, 23).

కమ్మాకు : తాటాకు (తె. 7).

కమ్మి¹ : రూ. కంబీ¹, కమ్మె². పర్యా. కడ్డీ²(2), చువ్వ¹(1), పట్టీ³(2), సలాక¹(2). కిటికీలో అడ్డంగా గాని నిలువుగాగాని బిగించిన ఇనపబద్దీ. చూ. చిత్రం 194.5 (కో. 6, 38, 46, 49; రా. 2).

కమ్మి² : (1) ఉ. కమ్మె. రూ. కంచి. పర్యా. చీల⁵. మోకు తగిలించడానికి వీలుగా గానుగమాను చివరనాటివ

మేకు (కో. 37, 38, 49). (2) చూ. పర్యా. చెవి1. గిలకకు రెండువైపులా ఆధారంగా నిలబడిన చిన్న కొయ్యముక్క. చూ. చిత్రం 294.4 (రా. 21, 22).

కమ్మి3 : చూ. పర్యా. జంపకు. సుమారు మూడెకరం పొడుగుండే ఇవపచువ్వ. ఒకవైపు మొనదేలి ఉంటుంది. మధ్యలో కణుపుంటుంది. రాతికి కన్నాలు వెయ్యడానికి, కన్నాల్లో మందుకూరడానికి పనికివచ్చే పరికరం. మొనగల భాగం గుండ్రంగాను, కణుపుమీది భాగం పలకలుగాను ఉంటుంది (కో. 30 ; తె. 3, 13).

కమ్మిక : కప్పు, మూత (కో. 32).

కమ్మించు : క్రి. చూ. పర్యా. కలుపు. కలినేటట్లుచేయు (తె. 33)

కమ్మిపార : పర్యా. ఇవప్పార. రెండు రేకులు ఒకదాని కొకటి అతికిన ఇనపకామగల పార (కో. 49).

కమ్మి1 : రూ. కంటి2. చూ. పర్యా. పట్టా1. బండిచక్రం అరిగిపోకుండా అడుగున బిగించిన ఇనపకమ్మి (తె. 12-16, 19, 27, 29; రా. 13, 15, 16, 19, 21, 23, 25, 27, 29, 30).

కమ్మి2 : ఉ. కమ్మి, కమ్మి. రూ. కంటి3, కమ్మె1. పర్యా. కడ్డి2(1), గజం, పట్టి3(1). లావాటిచువ్వ (కో. 38, 41, 48, 49; తె. 1, 28).

కమ్మి3 : చూ. పర్యా. పట్టె1 (1). కొయ్యపాసం (తె. 2, 15).

కమ్మివలగు : చూ. పర్యా. జంపకు. సుమారు మూడెకరం పొడుగుండే ఇవపచువ్వ. ఒకవైపు మొనదేలి ఉంటుంది. మధ్యలో కణుపు ఉంటుంది. రాతికి కన్నాలువేయడానికి కన్నాల్లో మందుకూరడానికి పనికివచ్చే పరికరం. మొనగల భాగం గుండ్రంగాను, కణుపుమీది భాగం పలకలుగాను ఉంటుంది. (కో. 31).

కమ్మె : చూ. పర్యా. అడుగగ్ర. అటక లమర్చేందుకు గోడలో వాటిని కొయ్యముక్క (కో. 34).

కమ్మె1 : చూ. రూ. కమ్మి2 (కో. 4, 33, 47; తె. 16, 28; రా. 8).

కమ్మె2 : చూ. రూ. కమ్మి1 (కో. 33).

కమ్మె3 : వాసాలమీద వేసే మండలచుట్ట (రా. 7).

కమ్మెరాయి : చూ. పర్యా. అడుగురాయి1(1). ఇటినేల మీద పరిచే వల్చనిరాయి. చూ. చిత్రం 46 (కో. 11).

కంసాదినంపని : పర్యా. బల్లపడ్చు. చెక్కలతో ఇంటిని కప్పే పని (తె. 34).

కంసాలిలాజు : చూ. పర్యా. మట్టపులాదు. సమానమైన మట్టంలో ఇటికలను నిలువున అతికి కప్పువేయటం (కో. 20).

కంసూరి : ద్వారబంధపు పైకమ్మిమీద అడ్డంగా నిలిపిన చిన్నపట్టె (రా. 2).

కయ : చూ. రూ. కయ్య (రా. 20, 32).

కయించి1 : చూ. పర్యా. కమాన్. బట్టీపొయ్యిమీద అడ్డంగాఉంచిన రాయి. చూ. చిత్రం 59.5 (తె. 5).

కయించి2 : చూ. పర్యా. పోటీ1(1). కట్టుబడి సమయంలో చర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి రెండు కర్రలను పైపైపున బిగించికట్టి కింద పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172.5 (తె. 36).

కయించికర్ర : చూ. పర్యా. కత్తిరిగర్ర. పోటీగా పెట్టిన కర్ర (తె. 36).

కయిరశాల : పర్యా. తావారం. వరండా (రా. 17, 18).

కయ్య : ఉ. కయ్యి. రూ. కయ, గయి, గాయ. చూ. పర్యా. పాదు1(1). మధ్యలో నీళ్లుపోసి గచ్చును గట్టిబరచడానికి వీలుగా మట్టితో కట్టిన కట్ట (కో. 42, 43, 46, 50; తె. 26; రా. 8).

కరక(కాయ) : ఉ. కరక్కాయ, కర్కాయ. నార పరిశ్రమలో, వైద్యంలో, మెరుగుపనిలో, పనికివచ్చే కాయనిచ్చే ఒకమొక్క. Gallnut, Chebulic, Myrobalan, Yellow Myrobalan, *Terminalia Chebulia*, Ainslie. (కో. 3, 5, 11, 18,

19, 25, 32; తె. 1, 3, 7, 16, 22, 25, 26, 29, 34, 36, 43; రా. 31).

కరకు : చూ. పర్యా. నొక్కు. రాతిలోని గుంట (రా. 28).

కరగాడి : కంచెవేసిన చోటు (కో. 49).

కరపచ్చిటిక : చూ. పర్యా. అరకాల్పు. కాలీ కాలని ఇటిక (కో. 30; తె. 5).

కరపుపని : ఉ. కరప్పని. వాసకోతకు సంబంధించిన పని (కో. 30).

కరమద్ది : పర్యా. కరిమి, కలేకంప, కేల. దీన్నే 'కరమర్దం, కరివె, కలివి, కలివె, కృష్ణపాకఫలం, వాక' అనికూడ పిలుస్తారు. ఉత్తర సర్కారులలోను, దక్కన్ కర్నాటక ప్రాంతాల్లోను వర్షపాతం తక్కువగా ఉండే అడవుల్లో పెరిగే ముళ్ళ మొక్క. ఇది పొదగా పెరుగుతుంది. చిన్న చెట్టులాగ కనిపిస్తుంది. పసుపచ్చడాలుగా ఉండే గోధుమవన్నె బెరడు, తెల్లనికొయ్య, పండినపుడు నల్లగామారి తినడానికి బాగుండే పండ్లు తెల్లగానో, లేత రంగులోనో ఉండే పూలు, దీని ప్రత్యేకతలు. ముళ్ళ కొమ్మలను కంచెగా నాటుతారు. కొయ్యను వంటచెరకు గాను, దువ్వెనలు, కొయ్యతెట్లు చెయ్యడానికి వాడుతారు. Blistering papaya of Brazil. *Carissa carandus*, Linn., Roxb., *C. diffusa*, Sank. (కో. 49).

కరమలపని : చక్రాలకు, ఇరుసులకు ఇనపతొడుగులు వేయటం మొదలైన కమ్మరి పని. సమ్మెట వాడవలసివ పెద్ద పని (రా. 2).

కరాబు : (< హిం. ఖరాబ్). చూ. పర్యా. గయిరి గృహనిర్మాణంలో పనికిరాని కొయ్యజాతి (తె. 19).

కరాబుమట్టి : పర్యా. గట్రమన్ను. నిర్మాణానికి పనికిరాని మట్టి (తె. 16).

కరిణి : (బ. కరిణిలు, కరిణీలు). ఉ. కర్ణి, కర్ని. రూ. కరిజె. చిన్నసైజు తాపీ. ఆకారాన్నిబట్టి, ప్రయోజనాన్ని బట్టి, ఇది అనేకరకాలు. చూ. చిత్రం 86 (కో. 14, 25, 26, 29; తె. 2–7, 9–18, 21, 24, 26–38, 41–43).

కరిజె : ఉ. కరిజె, కరిజె., కర్నె. చూ. రూ. కరిణి (తె. 22, 35; రా. 1, 2, 4, 6, 9, 17).

కరిదిండు : పర్యా. బందబ్బర్ద. మొగరప్పీలకు దూలానికి మధ్యవేసే చెక్క. ఇది దూలం కదలకుండా విలుపు తుంది. చూ. చిత్రం 23.7 (రా. 29).

కరిపిచ్చు : క్రి. పర్యా. అంటబెట్టు, అంటించు, అంచేయు, అతికిచ్చు, అద్దేయు, కపుపు, కర్చబెట్టు, లంకించు, లతారిచ్చు, నేనుచేయు, అటుకు, కలుపు, అంటుకొనేటట్లు చేయు (తె. 9; రా. 19, 25, 29–31).

కరిమి : చూ. పర్యా. కరమద్ది. దీన్నే 'కరమర్దం, కరివె, కలివి, కలివె, కృష్ణపాకఫలం, వాక' అనికూడ పిలుస్తారు. ఉత్తర సర్కారులలోను, దక్కన్ కర్నాటక ప్రాంతాల్లోను వర్షపాతం తక్కువుగా ఉండే అడవుల్లో పెరిగే ముళ్ళ మొక్క. ఇది పొదగా పెరుగుతుంది. చిన్న చెట్టులాగా కనిపిస్తుంది. పసుపచ్చడాలుగా ఉండే గోధుమవన్నె బెరడు, తెల్లనికొయ్య, పండినప్పుడు నల్లగామారి తినడానికి బాగుండే పండ్లు, తెల్లగానో, లేత గులాబి రంగులోనో ఉండే పూలు, దీని ప్రత్యేకతలు. ముళ్ళకొమ్మలను కంచెగా నాటుతారు. కొయ్యను వంట చెరకుగాను, దువ్వెనలు, కొయ్యతెట్లు చేయడానికి, వాడుతారు. Blistering Papaya of Brazil, *Carissa carandus*, Linn., Roxb., *C. diffusa*, Sank. (తె. 39).

కరుకు[1] : ఉ. కొరుకు. పర్యా. ఒరి[1], కరువు, మునుం. ఆకుకప్పు పేర్పులోని మూరెకు పన (కో. 2, 4, 32–34, 37, 41–44, 46–50; తె. 18, 21, 23, 25, 26; రా. 1, 6, 7, 11, 14).

కరుకు[2] : (బ. కరుకులు). చూ. పర్యా. కచ్చు[2] (కో). అచ్చులోఉన్న పచ్చిఇటికకు నేలమీద సన్నపన్నరాళ్ల, మట్టి అతికివుండువ ఏర్పడివ బుడిపె (రా. 18).

కరుకు[3] : చూ. రూ. గరువు (కో. 50).

కరుచు : క్రి. చూ. పర్యా. అత్తుకొను. అత్తుకోను, కలిసిపోవు (తె. 9).

కరుచూపం : ఉ. కర్దబిం. పొగవల్ల పట్టిన మసి (కో. 17; తె. 1, 5, 10; రా. 26, 32).

కరుపు : క్రి. చూ. పర్యా. కరిపిచ్చు. అతుకు, కలుపు, అంటుకొనేటట్లు చేయు (రా. 2).

కరుపువాసం : పర్యా. గాలివాసం. మూలవాసాలకు మధ్య బిగించే లావుపాటి వాసం (కో. 12).

కరువు : చూ. పర్యా. కరుకు. ఆకుకప్పు పేర్పులోని మూడెడు పవ (కో. 12, 20).

కర్చబెట్టు : క్రి. చూ. పర్యా. కరిపిచ్చు. అతుకు, కలుపు; అంటుకొనేటట్లు చేయు (తె. 18).

కర్జాలగూడు : చూ. పర్యా. చౌకంగూడు. నలుపలకలగా ఉండే గూడు. చూ. చిత్రం 209 (రా. 13).

కర్జు : చూ. పర్యా. బూజు. సాలెగూడు; చెమ్మవల్ల ఏర్పడిన మకిల (కో. 12, 15).

కర్జుకొట్టు : క్రి. బూజుదులుపు (కో. 15).

కర్జవంగూడు : ద్వారబంధంమీద బొమ్మలు పెట్టుకోడానికి ఏర్పరచిన గూడు (రా. 13).

కర్పాయిలం : (< ఆం. turpentine). కర్పూర తైలం. రంగులు త్వరగా ఆరడానికి వాడే మానె (కో. 11).

కర్పూరం : ఉ. కిరుపూరం, కల్పూరం. రూ. కప్పూరం. తెల్లగా స్ఫటికాత్మకంగా ఉండే సుగంధద్రవ్యం. కర్పూరవృక్షం (Camphor tree, *Cinnamonum camphora*) మంచి గాని, ఆజాతికే చెందిన ఇతర వృక్షాలమంచిగాని, దొరికే పదార్థం (కో. 1; తె. 30, 37, 42).

కర్ర[1] : కట్టె, కలప, దంటు, కొయ్యముక్క (కో. 1, 3-6, 8, 9; 12-19, 22-24, 27-30, 32-35, 37, 38, 40, 41; తె. 1-6, 13-15, 31, 44; రా. 31).

కర్ర[2] : చూ. పర్యా. కామ. పార మొదలైన పాదనాలమ పట్టుకోవటానికి పిడిచ్చే పొడుగాటి కొయ్యపిడి. చూ. చిత్రం 186.3 (కో. 1, 28, 29, 32, 49; రా. 31).

కర్రకత్తి : పర్యా. కట్టెకప్పి, కట్టెతాపి, కోపిరికట్టె, కోపిరి చెక్క-2, చెక్క-దిమ్మ, పట్టెచెక్క. లాదుమీదమోది చదును చెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (కో. 8, 9, 18; తె. 6).

కర్రగుమటాం : బ. గుమటాలు. చూ. పర్యా. గూటం[2] (1). బేల్దారులూ వడ్రంగులూ వాడే కొయ్యసుత్తె. చూ. చిత్రాలు 98, 147 (కో. 10).

కర్రగురుజు : తలుపుచట్రాన్ని బిగించడానికి వాడే కర్ర పుల్ల (తె. 31).

కర్రతుమ్మ : తుమ్మలో ఒకరకం ముళ్ళచెట్టు. చూ. పర్యా. జాల (కాయ), తుమ్మ (కో. 47, 49).

కర్రదిమ్మిస : చూ. పర్యా. కట్టెదిమ్మస. కొయ్యదిమ్మ గల దిమ్మెస. చూ. చిత్రం 144 (కో. 3-5, 18, 24; తె. 5).

కర్రబట్టీ : చూ. పర్యా. కట్టెబట్టీ. కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ (కో. 1; తె. 2).

కర్రముగ్గు : చూ. పర్యా. పిడికిటికర్ర. వేళ్ళసందుల నుంచి ముగ్గుపిండి వదలుతూ గీసిన సమాంతరరేఖలు (తె. 13, 20).

కర్రమేకు : చూ. పర్యా. సీల (2). కొయ్యతో చేసిన మేకు (తె. 6, 43).

కర్రాము : చూ. పర్యా. కట్టెబట్టీ. కట్టెపుల్లల్తో కాల్చే ఇటికబట్టీ (కో. 13).

కర్రిబొగ్గు : చూ. పర్యా. రైలుబొగ్గు. భూగర్భంనుంచి తవ్వి తీసిన బొగ్గు. నేలబొగ్గు (కో. 46).

కర్రిరాయి : చూ. పర్యా. చిల్లెం. ముదరగాలి నల్లబడిన ఇటిక (తె. 39).

కర్రీకట్టి : ఉండేలుబద్ద (కో. 26).

కర్రు : బొంతరాతి నేలను చెక్కే సాధనం (కో. 49)

కర్రుకర్రునదేలు : క్రి. (గడ్డపార)దిగకుండాఉండు (తె. 23).

కలగుమ్మ : క్రి. పర్యా. కలదొక్కు. మదాయించు, మద్దించు. కాళ్లతో తొక్కి అడుసు కలుపు (రా. 1, 2, 10).

కలదొక్కు : ఉ. కల్దొక్కు. క్రి.చూ. పర్యా. కలగుమ్మ. కాళ్ళతో తొక్కి అడుసు కలుపు (రా. 5).

కలప : గృహనిర్మాణంలో పనికివచ్చే దారువు (కో. 4. 5, 8, 10, 20, 22, 23, 32; తె. 14, 31).

కలపగడ్డ : ఏమారమి 20 అడుగుల పొడుగున పెరిగే మొదలుగల పొదగా పెరిగే మొక్క. దీన్నే 'అడివి నాభి, గంజేరి, పొతి దుంప' అనికూడ పిలుస్తారు. దీని దుంప విషప్రాయమైనది. కంచెకంపగా పెంచుతున్నారు. Flame Flower, Hary's plant, Malabar Glory Lily, Plough Root, Serpent's tongue, *Gloria superba*, Linn.(తె. 30).

కలపగొట్టు : క్రి. చూ. పర్యా. కలుపు. కలినేటట్లు చేయు (కో. 42).

కలబం : రూ. కలం. రంగులు మొదలైనవి నూరే కల్వం (తె. 29).

కలబంద : ఉ. కలబందు. రూ. కలమంద. పర్యా. దయ్యంమట్ట. 4-5 అడుగుల పొడుగు, అంతే వెడల్పు గల దళసరి మట్టలవంటి ఆకులు, ఆకుల అంచుల్లో ముళ్ళు, ఉండే ఎడారి మొక్క. కంచె మొక్కగా నాటుతారు. ఆకుల నుంచి నార తీస్తారు. పురిటిళ్ళలో రక్షణగా ఈ మట్ట లను ఉంచుతారు. దీన్ని 'కత్తాళి, కర్తాళి, కలబంద, తట్టాయి, నాగరమట్ట. రాక్షసి మట్ట' అనే పేర్లతోగూడ పిలుస్తారు. Aloe plant, The Barbadoes Aloe, Indian Aloe, *Agave americana*, *Aloe americana*, *A. barbadensis*, *A. Indica or vulgaris*, Sank. (కో. 5,6, 15, 18, 24. 38, తే. 18- 34; రా. 4, 13, 14).

కలబెట్టు : క్రి. పర్యా. తేము. కలినేటట్లు తిప్పు (రా. 6).

కలం : చూ. రూ. కలబం (కో. 14).

కలమంద : చూ. రూ. కలబంద (కో. 1, 13; తె. 7, 39, 43).

కలంపుఊచ : పర్యా. కుట్టుగర్ర, వల్లబిల్ల. కాలితువ్వ బట్టీపాయ్యిలోని ఊక లాగడానికి వాడేకర్ర (కో. 19).

కలవారంచేయు : క్రి. చూ. పర్యా.కలుపు. కలినేటట్లు చేయు (కో. 8).

కలశం : ఉ. కలిశం. పర్యా. బుడ్డి²(4). మంతకొల్లె, బంగారకప్పు మూలల్లో బోర్లించే మట్టిపాత్ర. దీనిపైన మరో చిన్నగుమ్మటంలాటి భాగముంటుంది. చూ. చిత్రాలు 27.8, 40 (కో. 43, 48, 49).

కలికుండ : గంజికుండ (తె. 41).

కలుపు : క్రి. ఉ. కల్పు. రూ. కసుపు. పర్యా. కమ్మించు, కలపగొట్టు, కలవారంచేయు, మిలాయించు, మెదుపు². కలినేటట్లు చేయు (తె. 9; రా. 2).

కలేకంప : చూ. పర్యా. కరమద్ది. దీన్నే 'కరమర్దం, కరివె, కలివి, కలివే, కృష్ణపాకఫలం, వాక' అనికూడ పిలుస్తారు. ఉత్తరసర్కారులలోను, దక్కన్ కర్ణాటక ప్రాంతాల్లోను వర్షపాతం తక్కువుగా ఉండే అడవుల్లో పెరిగే ముళ్ల మొక్క. ఇది పొదగా పెరుగుతుంది. చిన్న చెట్టులాగ కనిపిస్తుంది. పసుపచ్చడాలుగా ఉండే గోధుమవన్నె బెరడు, తెల్లనికొయ్య. పండినపుడు వల్లగా మారి తివడానికి బాగుండే పండ్లు, తెల్లగానో, లేత-గులాబీరంగులోనో ఉండే పూలు, దీని ప్రత్యేకతలు. ముళ్ళకొమ్మలను కంచెగా నాటుతారు. కొయ్యను వంట చెరుకుగాను, దువ్వెనలు, కొయ్యతెట్లు చెయ్యడానికి, వాడుతారు. Blistering Papaya of Brazil, *Carissa Carandus*, Linn; Roxb; *C.diffusa*, sank. (రా. 9.).

కల్చడం : కలపడం (తె. 16).

కల్తాతు : (బ.- రాతులు) చూ. పర్యా. చిన్నరాయి, చెడిపొడిరాయి, చెడుకురాయి, బిల్లరాతు. చిన్నదైన రాయి (తె. 26).

కల్పామాదం : మట్టి, నీరు, కలిపి అడుసు తొక్కుటం (రా. 4).

కల్ల : ముళ్ళకంపనాటి ఏర్పాటుచేసిన దడి (రా. 24).

కల్లం : ఉ. కల్లాం. రూ. కళ్లం. పర్యా. పొలం, మైదానం, ఎట్టీలదగ్గఉన్న చదునుచేసిన నేల (కో. 5, 8, 9, 11. 13, 18, 19. 23, 25-32, 37, 41-48 ; తె. 2-5, 7, 12, 14, 23, 25, 30-33, 37, 38, 41, 42, 44 ; రా. 1, 3-8, 13, 17, 19, 28, 31).

కల్లాపు : రూ. కల్లేపు. పర్యా. సామిడి. చల్లిన పేడనీళ్ళు, కలయంపి (కో. 17).

కల్లి[1] ; రూ. కళ్ళి. 'నాగజెముడు లేక సన్నజెముడు' అని కూడా పిలువబడే ఒకకంచెమొక్క. పొదగా పెరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో దీన్ని 'నాగదాలి లేక నాగమల్లి' అనికూడా పిలుస్తారు. Prickly pear, *Opuntia dillenii*, Man. (రా. 18).

కల్లి[2] : రాలి ఎండల్లో ఉండేమట్టి (తె. 23).

కల్లి[3] : (< కు+పెళ్లి) చూ. పర్యా. బాజు[2]. పక్క. వంక, వెంట (కో. 31).

కల్లిసున్నం : చూ. పర్యా. రాతిసున్నం. సున్నపురాతిని కాల్చి దబ్బాల కెత్తివ సున్నం (తె. 3, 5, 6, 10, 15, 22, 28).

కల్లీ : (బ. కల్లీలు). ఉ. కలీ(బ. కల్లెలు), కల్లి. (<హిం. కలీ) చూ. పర్యా. కాల్వారాయి, కొళ్లపుబండ. సున్నంకోసం కాల్చివ తర్వాత మిగిలివరాయి (తె. 3-5, 7, 9-12, 29, 31).

కళ్లేపు : చూ. రూ. కల్లాపు (కో. 8).

కళ్ళి : (బ. కళ్ళిలు). సుమారు 5 అంగుళాల మందంలో ఉండే చిక్కని రాతిపొర (రా. 28).

కళ్ళికిందిచచ్చు : (బ.- చచ్చులు). రాతిగనిలోని పొర. ఈ పొరతోని రాయి చెక్కలుచెక్కలుగా ఉండి సరిగా రాదు (రా. 28).

కళ్ళిమీదిచెక్కు : (బ.-చెక్కలు). రాతిగనిలోని మూడో పొర. ఈ పొరతో మచ్చేరాయి గోడ కట్టుబడికి పనికి వస్తుంది (రా. 28).

కల్మిరాయి : చూ. పర్యా. ఉత్తరాయి. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (కో. 40).

కళ్ళం : చూ. రూ. కల్లం (కో. 34 ; తె. 9).

కళ్ళి : చూ. రూ. కల్లి[1] (రా. 17).

కళ్ళికోటపెంకు : చూ. పర్యా. మంగుళూరిపెంకు. యంత్రంతో తయారుచేసే పెద్దపెంకు. బరువుగా మందంగా ఉంటుంది. చూ. చిత్రం 280.3 (కో. 38, 47).

కవట : చూ. పర్యా. పంగ[1]. కొయ్యకు సహజంగా ఉన్న పాయ. దీన్నే 'కుర్ని' అనికూడ పిలుస్తారు. చూ. చిత్రం 156.4 (రా. 24).

కవరగుజ్జు : చూ. రూ. కొమరగుజ్జు (కో. 16).

కవరు[1] : చూ. పర్యా. పంగ[1]. కర్రలకుచివరు సహజంగా ఏర్పడే పాయ. చూ. చిత్రం 156.4 (కో. 47; రా. 17, 20). (2) చూ. రూ. కవర్ (రా. 17).

కవరు[2] : (<ఆం. Cover). చూ. పర్యా. కేసు. తోపు మీది చర్మపు తొడ్డు. చూ. చిత్రం 124.1 (తె. 7).

కవలకిరికి : రెండు కిటికీలజంట. దీన్నే 'చిల్తారి' అని కూడా పిలుస్తారు. చూ. చిత్రం 27.6 (తె. 30).

కవలగూడు : ఉ. కవుల-. ద్వారానికి ఇరువైపులా పెట్టిన జంటగూళ్ళు (తె. 30, 36).

కవలసూరు : కవల కిటికీమీద జంటచూరు (తె. 30)

కవాడి : ఇటికల చప్పు. చూ. చిత్రం 27.5 (తె. 10)

కవిడి : లేతమట్ట (కో. 11).

కవిరి : అటవకంది రాట (రా. 17).

కవిలి[1] : ఉ. కవ్వాలి. బ. కవిళ్ళు. చూ. పర్యా. నట్టు[1]. మరమేకులను బిగించడానికి పనికివచ్చే సాధనం (కో. 19, 20, 22, 24).

కవిలి[2] : ఉ. కావిలి. బ. కవిళ్ళు. చూ. పర్యా. కత్తెర[1](1). ముక్కోణం ఆకారంలో కొయ్యతోనో ఇనప బద్దీలతోనో నిర్మించిన చట్రం చూ. చిత్రం 255 (కో. 2, 9).

కవిలు : (బ. కవిళ్ళు). చూ. పర్యా. పాదు3. చీలికలాగా ఉండే రంధ్రం (కో. 46).

కవురు : పర్యా. కంగోల్, నెలయ్. కంబానికిచెక్కిన గాటి (కో. 21, 25).

కవుల : (1) ఉ. కవుల్తె. దర్వాజా పక్కన గోడముందుగా కట్టబడే రాతి దిమ్మ. చూ. చిత్రం 27.10 (తె. 29, 37, 41).

(2) చూ. పర్యా. కట్ట2 (1). గోడకట్టుబడిలో గట్టిదనం కోసం మధ్య మధ్య స్తంభాకారంలో కట్టే నిర్మాణం (తె. 30).

కవులకాలు : కవుల పక్కనున్న రాతిదిమ్మ (తె. 29).

కవులచెక్క : కవుల పక్కన అమర్చే చెక్క (తె. 29).

కవేలి(పెంక) : ఉ కవిల్తె-,కవేల-. చూ. పర్యా. దోనెపెంకు. ఇంటి వెన్నుగాడిమీద పరిచే పెంపు. చూ. చిత్రం. 73.14 (తె. 8, 10, 31, 36, 38-42).

కవేల్లిల్లు : ఉ. కవిల్లిల్లు. చూ. పర్యా. పెంకుటిల్లు. పెంపు కప్పున్న ఇల్లు. చూ. చిత్రం. 16 (తె. 10, 11, 31, 38).

కశ్మి : (<హిం. కశ్మీ). ఉత్తరసర్కారులలోని అడవి ప్రాంతాలన్నిటిలోనూ పెరిగే చెట్టు. రమారమి 3500 అడుగుల ఎత్తువరకూఉన్న కొండల్లో పెరుగుతుంది. కోసుగాఉండే చిన్నముళ్ళు లేతకొమ్మలమీద, మొదలు మీద ఉంటాయి. బూడిదరంగులోనో, గోధుమవన్నె లోనోఉండే బెరడు, బూడిదరంగునుంచి నలుపు కలిసిన ఆకుపచ్చవన్నె వరకూ అనేకచ్ఛాయల్లోఉండే కొయ్య, ఈ చెట్టునుంచి దొరుకుతాయి. దీనికలప ఉపయోగకరమైనది; చాలమన్నికగాఉండేది. దీన్నే 'కోరమద్ది, వెర్రికరక' అనికూడా అంటారు. *Cluyita spinosa*, Roxb., (కో. 30).

కసపిస : ఉ. కసబిస. పర్యా. బిగ్గి. ఆతుర్దా, తొందర. (కో. 9, 13, 17).

కసబా : పర్యా. శివాచపల్లె. పెద్దగ్రామపు హద్దుల్లో ఉన్న చిన్నపల్లె (రా. 15).

కసురుగొట్టు : క్రి. గాలి వేగంగా వీచు (కో.48).

కసువు : పర్యా. చెత్త, తుక్కు, వమ్ము (2). చిమ్మివేసిన గడ్డి గాదం మొదలైనవి (కో. 43, 48, 50; రా.1,4).

కాక : చూ. పర్యా. నెగ, వేడి, వేడిమి (కో. 29, 45; తె. 2, 5, 8_10, 14; రా. 1, 13, 18, 22).

కాకిమొర్స : ఆకాశంరంగు మొరసనేల (తె. 5, 7.)

కాకిరాయి1 : చూ. పర్యా. ఎర్రాయి2. ఇది 'క్వార్జ్' (చూ. కనికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic rock) తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand) ఇసకరాయి (Sand stone: చూ. ఉస్కెరాయి) గామారి, తర్వాతి పరిణామదశలో ఉండే సాంకేతికంగా 'క్వార్జైట్' *(Quartzite)* అనబడే ఈ రాయి నిర్మాణ ద్రవ్యంగా వాడుకలో ఉన్నది. ఇది చాలా వన్నెల్లో దొరుకుతుంది (తె. 5; రా. 30).

కాకిరాయి2 : బండమీద నడుకులను గుర్తిస్తూ గీతలు గీయడానికి వాడే ఎర్రటి రాయి (కో. 36).

కాకివాసం : పర్యా. పిల్లవాసం, సన్నవాసం. సన్నటివాసం (కో. 30, 31; తె. 6).

కాగించు : క్రి. కాచు, కాలునట్లుచేయు (తె. 22).

కాగు1 : క్రి. (1) ఎండు, ఆరు (రా. 2, 3). (2) క్రి. రూ. కావు. చూ. పర్యా. ఉడుకు. వెచ్చనగు, వేడెక్కు, మరుగు (రా. 6).

కాగు2 : నీళ్ళు కాచుకొనే రాగిపాత్ర (కో. 18).

కాంకీటు : (బ. _కీట్లు.) చూ. పర్యా. కొండ, గడ్డవతు, గుట్ట, తిప్ప, దిబ్బి1 (2), పడక2 , బొద్దు6, బోదు4, మెట్ట, మెట్లంగి1, (2), మొరంపొచ్చ. కట్టుబడికి కావలసిన రాళ్ళు దొరికే గుట్ట (కో. 7).

కాంక్రీటు : (< ఆం. Concrete) ఉ. కంక్రీటు, కంక్రెట్టు. రూ. కంకరేటు. సిమెంటు. సన్నగులక, ఇసక కలిసిన మిశ్రమం (కో. 4, 6, 9, 13, 15,20_22, 24, 25, 28_30, 32, 34, 37_39, 41, 42,

44-48; తె. 1, 3-6, 9, 10, 13, 14, 16-19, 21, 23-28, 42; రా. 1, 7, 14, 15, 17-19, 21, 22, 24, 28, 29).

కాచు : ఉ. కాసు. పోకను కాపగా అడుగుకు చిగిన మడ్డి, కవిరి. లామ గట్టిపరచడానికి జిగురునీళ్ళతో కలివి వాడే ద్రవ్యం (తె. 1).

కాంచి[1] : (1) ఉ. క్తేంచి. చూ. రూ. కంచి (తె. 23,35) (2) పర్యా. కాలా[1] (3), నిలువు[1] (2). టికిటిలో వాలుగా ఉన్న భాగం. చూ. చిత్రం 101.1 (రా. 8).

కాంచి[2] : చూ. పర్యా. జంపడు. సుమారు మూరెడు పొడుగుండే ఇనపచువ్వ. ఒకవైపు మొనదేలిఉంటుంది. మధ్యలో కణుపుంటుంది. రాతికి కన్నాలు వెయ్యడానికి కవ్వాల్లో మందు కూరడానికి పనికివచ్చే పరికరం. మొనగల భాగం గుండ్రంగాను, కణుపుమీది భాగం పలకలుగానుఉంటుంది (రా. 17).

కాటా : డెబ్బైడ్రు వేర్ల తూకం (తె. 29).

కాటు[1] : (1). రూ. గాటు. చూ. పర్యా. గాడిచెక్కల మీద ఉలితో తీసిన సన్నటి కాలవ (కో. 44; తె. 31, 36, 40, 43). (2) (బి. కాట్లు). చూ. పర్యా. వక్కు[3], వలికం[2]. పెద్దరాతిబండలనుంచి పొరలు పొరలుగా రాతి పలకలను వేరుచేయడానికి, కొలత పరికారం పగలగొట్టడానికి, గుర్తుగా గీసిన గీత (రా. 12, 13).

కాటు[2] : చూ. పర్యా. పగులు[1]. చీల్పు (తె. 29).

కాటుకొయ్య : చూ. పర్యా. కాటుమొద్దు. వరికే కొయ్య కింద పొవ్వుగాఉండే కొయ్యదిమ్మ (తె. 3)

కాటుచెక్క : చూ. పర్యా. కాటుమొద్దు. వరికే కొయ్య కింద పొవ్వుగాఉండే కొయ్యదిమ్మ (తె. 21).

కాటుమొద్దు : పర్యా. కాటుకొయ్య. కాటుచెక్క. వరికే కొయ్యకింద పొవ్వుగాఉండే కొయ్యదిమ్మ (తె. 4-6, 11, 15, 43).

కాటుగడ్డి : పొలంలో తవ్వుకు మిగిలేచ్చే ఒక రకం గడ్డి (కో. 15).

కాడ[1] : (1) చూ. పర్యా. మట్టు[2](1). పారను పట్టుకొనే పిడి (కో. 44; తె. 40, 44). (2) పర్యా. చెయ్యి పిడి. ఇటికచ్చును పట్టుకోడానికి పెట్టిన పొట్టికామ (కో. 49). (3) చూ. పర్యా. కట్టె[1]. సుత్తిపిడి (రా. 2).

కాడ[2] : చూ. పర్యా. కూను. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (కో. 36; తె. 23).

కాడకర్ణి : పర్యా. దుతాడుకర్ణి, మొత్తుకరిణె, సన్నకర్ణి, సీర్ణంకరిణె. డిజైన్‌పనికివాడే చిన్నకరిణి (కో. 14).

కాడచూరు : చూ. పర్యా. ఈను[2]. సన్నగా పల్చగాఉన్న చూరు. చూ. చిత్రం 274.4 (కో. 30).

కాడతాపి : చూ. పర్యా. ఎదురాకుతాపి. సన్నగా పొడుగ్గా కోలగాఉండే రేకుగల చిన్నతాపి. సన్నపనులకు వాడేది. చూ. చిత్రం 85 (కో. 49).

కాడముగ్గు : మెలికగీతలకు చివర ఆకులుంచుతూ వేసే ముగ్గు (కో. 4).

కాడి[1] : రూ. కాణి, కాండి, కాని, పర్యా. కాడిమాకు, కాడిమాదం, కాడిమాను, పూజు. ఎద్దుల మెడమీద మోపే కొయ్య; బండిపోలుకు కట్టినది. చూ. చిత్రాలు 54.11, 74.7 (కో. 13, 17, 19, 25, 30, 31, 33, 37, 42-46, 48-50; తె. 7, 9, 38, 43, 44; రా. 2, 9, 22, 26, 27, 32).

కాడి[2] : జడ్డి పక్కలసున్న బొంగు (కో. 20).

కాడి[3] : చూ. పర్యా. స్తంబం. ఇటుకతో రాళ్లతో కట్టిగాని కొయ్యతో చేసిగాని నిటారుగా నిలిపి, పైనున్న వస్తువులకు ఆధారంగా వాడబడే సన్నటి పొడుగాటి నిర్మాణం (తె. 24).

కాడికట్టె : చూ. పర్యా. చిర్ర. కాడికున్న రంధ్రంలో పెట్టే కొయ్యముక్క. దీనికి కాడిపలుపును తగిలిస్తారు. చూ. చిత్రం 54.12 (రా. 17).

కాడిపీట : పర్యా. కాడిమానుపీట. బండి పోలుగర్రను కాడికట్టే వైపు పైన అతికివపీట, పైపీట (కో. 48).

కాడిమాకు : చూ. పర్యా. కాడి[1]. ఎద్దుల మెడమీద మోపే కొయ్య; బండి పోలుకు కట్టినది. చూ. చిత్రాలు 54.11, 74.7 (తె. 37, 38, 44).

కాడిమాదం : చూ. పర్యా. కాడి[1]. ఎద్దుల మెడమీద మోపే కొయ్య. బండి పోలుకు కట్టినది. చూ. చిత్రాలు 54.11, 74.7 (రా. 5).

కాడిమాను : చూ. పర్యా. కాడి[1]. ఎద్దుల మెడమీద మోపే కొయ్య. బండి పోలుకు కట్టినది. చూ. చిత్రాలు 54.11, 74.7 (కో. 34, 35, 38, 39, 41, 42, 47; తె. 39, 42; రా. 2, 4, 8, 11-20, 23-26, 29, 30).

కాడిమానుపీట : చూ. పర్యా. కాడిపీట. బండిపోలుగర్రకు కాడికట్టే వైపు పైన అతికినపీట, పైపీట (రా. 7).

కాడురాయి : చూ. పర్యా. ఉత్తరాపు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (రా. 24).

కాఠ్రాయి : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (Granite) అంటారు. మోటైన అణువులలో పొరలేర్పడని ఈ జాతి పేలుడు రాయి (Igneous rock) ఫెల్స్పార్ (చూ. గురుడు రాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయిక వల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్ళలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్బ్లెండ్ (చూ. నల్లపాలీషురాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడ కొద్దిపాళ్ళలో కలిసి ఉంటాయి. ఈజాతి రాళ్ళు పర్వత శ్రేణుల మధ్యభాగంలో పొడుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేక విధాలుగాఉండే ఈ కఠినశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (తె. 42).

కాణి : చూ. రూ. కాడి[1] (తె. 5, 8, 10, 11, 13).

కాండి : చూ. రూ. కాడి[1] (కో. 15; తె. 17, 21, 25-27, 29).

కాతేరుకంకర : కాతేరు గ్రామంనుంచి తెచ్చే రాతిముక్క (కో. 18).

కానగ : చూ. రూ. కానిక[1] (రా. 15).

కానా[1] : (1) చూ. పర్యా. కంత[1]. చిన్నబొక్క (కో. 4, 12, 14, 24; తె. 13, 30, 33). (2) చూ. పర్యా. సందు[1](1). రాళ్ళ వరసలకు మధ్యనున్న స్థలం (కో. 19, 28).

కానా[2] : ఉ. కోవ. చూ. పర్యా. పొయ్యి. బట్టీలలో విప్పు పెట్టడానికి తెరచిఉంచిన రంధ్రం (కో. 4,11; తె.28, 30, 32, 43).

కానా[3] : అలమర బిగించడానికి గోడలో వదిలిన ఖాళీ (కో. 30).

కానాగమ్మి : మంటవేసే బట్టీపొయ్యి (రా. 3).

కానాచెక్క : చూ. పర్యా. పరదాచెక్క(2). అలమరను అరలుగా విభజించే చెక్క. చూ. చిత్రం 218 (కో. 16, 27).

కాని : చూ. రూ. కాడి (తె. 1, 3, 4, 12, 14-16, 18-23, 29, 32-34, 36).

కానిక[1] : రూ. కానగ, కానిగ. 'కాగు, కానుగ, గానుగ' మొదలైన పేర్లతో పిలవబడే పెద్దచెట్టు. సాగరతీర ప్రాంతాల్లో బాగా పెరుగుతుంది. నీడనిస్తుంది, క్షయ నివారకమని ఈమధ్య ఈ చెట్టును వేల సంఖ్యలో రహదార్ల పక్కన నాటుతున్నారు. రమారమి 40 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. చెట్టు ఆకు పశు గ్రాసంగాను పచ్చిఎరువుగాను పనికివస్తుంది. గింజల చమురు దీపారాధనకు, వైద్యానికి ప్రశస్తం. చేవదేరిన కొయ్య నారలుసాగుతూ నరుకుడుబడదు. వంటచెరకుగా ఇది సుప్రశస్తం. Indian beech tree, *Dalbergia arborea*, Ainslie., *Galedupa arborea*, Roxb., *G. punga*, Heyne., *Pongamia glabra*, Vent. (రా. 3, 7).

కానిక[2] : చూ.పర్యా. గవాచి[1](1). గోడలో పెట్టిన రంధ్రం; చువ్వలులేని కిటికీ. చూ. చిత్రాలు 196-198 (తె. 41).

కానిగ : చూ. రూ. కానిక[1] (తె. 18).

కానిగపని : సామాన్యపు పని (తె. 21, 22, 25, 26).

కానితాడు : కాడికి ఎడ్లను కట్టేతాడు, పగ్గెడ (తె. 19,20).

కాను[1] : ఐ. కాస్ట్ర. చూ. పర్యా. గాడి[2](1). చెక్కలమీద ఉలితో తీసిన సన్నటికాలవ (కో. 15, 32).

కాను[2] : ద్వారాలవ్వ గోడల మధ్యదూరం; అడ్డుగోడల మధ్య జాగా (కో. 8).

కానెం : (ఐ. కాన్లేలు). బూడిదగుంట (తె. 13, 36).

కాపుతొడుగు : క్రి. పంటు, పంటకువచ్చు (రా. 2).

కాపురనం : రైతుగా ఉండటం (తె. 30).

కాపురనంపార : చూ. పర్యా. చెలకపార. మట్టిపని చేయడానికి వడ్డెవాడు,రైతులు వాడే పార. చూ.చిత్రాలు 129-132 (తె. 38, 44).

కాష్టానం : వ్యవసాయం (తె. 30).

కామ : ఉ. కామ, కోమ. పర్యా. కర్రె[1](1), కర్ర[2]. పార మొదలయిన సాధనాలను పట్టుకోడానికి వీలిచ్చే పొడుగాటి కొయ్యపిడి. చూ. చిత్రం 106.3(కో. 6, 8, 15, 18_20, 22, 23, 32; తె. 1-5, 7, 12, 13, 15, 17, 18, 21_23, 25-32, 34, 37, 41-43; రా. 28).

కామంచి : పర్యా. కాశె. బోదగడ్డివంటి తృణవిశేషం. పట్నగావంగాను, పూరిళ్ళు కప్పడానికి పనికివస్తుంది. Camel's hay, Lemon grass, Roussa-grass, Spice-grass, Sweet rush, *Andropogon nardus*, Sank., *A. schoenanthus*, Ainsl., *Cymbopogon caesius*, Staf. (కో. 38; తె. 7; రా. 31).

కామందు : ఉ. కామందు. చూ. పర్యా. యజమాని. ఇంటి పాలకరాయ (కో. 33).

కామ : (1) చూ. పర్యా. పిడి(1). తాపే మొదలైనవాటివి పట్టుకోవడానికి వీలుగా ఆమట్టిపై కొయ్యమొక్క (కో. 8; తె. 23; రా. 24). (2) చూ. పర్యా. కర్ర[1]. సుత్తి పిడి (తె. 21, 25).

కాంపౌండుగోడ : (కాంపౌండు < ఆం. Compound). ఉ. కంపౌండు-.చూ. పర్యా. ప్రహరీగోడ. ఇంటి ఆవరణచుట్టూ కట్టినగోడ. చూ. చిత్రం 283 (కో. 24, 25 31, 46; తె. 3, 5-7, 13, 15, 21, 28, 30, 38, 40_42, 44; రా. 2, 25-27, 29).

కాయ[1] : పర్యా. గుంపు. వడంబంలోని వేలాడే లోహపు ముద్ద. చూ. చిత్రం 100.1 (కో. 27, 42, 47; రా. 9).

కాయ[2] : కొయ్యస్తంభపు పీటకు రెండువైపులా అలికిన గుండ్రటి కొయ్యముక్క (కో. 40).

కాయపోస్టు : నమూనా, రూపురేఖలు (కో. 21).

కాయలు : ఐ. బేసిసంఖ్యలు (కో. 19).

కాయవాసం : తుండేటిబల్లకీ ఎలుకసూరుకూ నాటే వాసం (కో. 3).

కారంగి : (? < సం. కేరంగి). వాసాలకు పనికివచ్చే కలప నిచ్చే చెట్టు. Capsy, Harmless nettle, *Debregeasia longifolia*, W. I., *D. velutina*. Gaud. (తె. 3).

కారిటిక : చూ. పర్యా. రేగాల్పు. ముదరగాలిన ఇటిక (కో. 18).

కారుదిండు : రాతిగనిలోని ఇరవైనాలుగో పొర (రా. 28)

కారుదిండుకల్ల : (ఐ.- కల్లలు). రాతిగనిలోని నాలుగో పొర (రా. 28).

కారునలుపు : ముతకనలుపు వన్నె (రా. 7).

కారునేల : తడిసినప్పుడు ఊబిలాగా, ఎండినప్పుడు గట్టిగా ఉండే తెల్లటి ఉప్పునేల (కో. 5, 17).

కారుబెడ : చూ. పర్యా. రేగాల్పు. ముదరగాలిన ఇటిక (కో. 5).

కారుమన్ను : చూ.పర్యా. ఎర్రచవుడు. ఎర్రమట్టి, చవుడు కలసిన ఉప్పునేల. మిద్దెలమీద పూతకు మంచిది. (కో. 5).

కారురాయి[1] : (1) ఉ. కార్రాయి, కాలురాయి. చూ.పర్యా. కట్టురాయి. ఇది ఇటీవలనే గుర్తింపబడిన శిలావిశేషం. వాతావరణ పరిస్థితులకు సులభంగాలొంగి నల్లబడటం, మచ్చలుపడటం, మృత్తికీకరణం (Kaolinisation) పొందటం, దీని స్వభావంకనుక ఇది చాలా నాసిరకం నిర్మాణద్రవ్యం. అయినప్పటికీ ఇతరజాతులు సరిగా దొరకనందున సాంకేతికంగా 'ఖోండలైట్' *(Khondalite)* అనబడే ఈ రాతిని ఉత్తరకోస్తాలో గృహనిర్మాణానికి వాడుతున్నారు. ఇది గోధుమరంగు కలిసిన బూడిదరంగు రాయి. (కో. 1, 9, 21, 22, 24, 25, 28-30, 32-34 ; తె. 1, 6). (2) చూ. పర్యా. ఉత్తరాసు. గోడల కట్టుబడికి పనికివచ్చేరాయి (కో.3).

కారురాయి[2] : చూ. పర్యా. ఇసకరాయి. సాంకేతికంగా 'గ్రిట్' *(Grit)* అని పిలువబడే ఈ రాయి, సిలికా (Silica) లోహాక్సజనితం (Iron oxide), సున్నం (Calcium carbonate), బెరుమట్టి (Clay) కణాల పల్చని పట్టికలు ప్రధానద్రవ్యమైన క్వార్జ్ (చూ. కనికరాయి) కణాలను బంధించగా, ముద్దకట్టి ఏర్పడిన ఒకరకం మట్టిరాయి (Sedimentary-rock). సముద్రాల్లో వీటలువారటం ఈ రాతి స్వభావం. ఇది ఎరుపు, తెలుపు వన్నెల్లో దొరుకుతున్నది. బరంతులు నింపడానికి, పునాదులు దిమ్మెసజేసి గట్టిపర చడంలోను దీన్ని వాడుతున్నారు (తె. 12).

కార్నీసు[1] : (< ఆం. Cornice). (1) ఉ. కేర్నీసు చూ. పర్యా. చూరు. గోడలమీద ముందుకు పొడుచుకొని వచ్చినట్లు వేసిన కప్పు. చూ. చిత్రాలు 10. 6, 274 (తె. 4-7, 12, 13, 15, 22, 23, 25-27, 29, 30, 32, 34, 41, 43) (2) చూ. పర్యా. బొద్దు[3] (1). కప్పు ఎగరకుండా దానిమీదవేసే కట్ట. చూ. చిత్రం. 25. 4 (తె. 18, 19, 21).

కార్నీసు[2] : (1) వెడల్పయిన 'తరిజె' (రా. 15, 21). (2) చూ. పర్యా. జాలు[2]. చెక్కడప్పని. చూ. చిత్రం 276. 20 (రా. 19).

కార్నీసుగూడు : పర్యా. ఆకాగూడు. కిస్తీగూడు, నల్లికంగూడు, మచ్చికాయగూడు. నగిషీపనిచేసినదిగూడు. చూ. చిత్రం 216 (రా. 15, 32).

కార్నీసుచలువ : చూ. పర్యా. కిస్తీచలువ. అంచులు పాలుగా నరికి, మధ్యభాగం చదునుగా ఉంచి, తయారుచేసిన చెక్కడపు చట్రంలో బిగించిన చలువ (రా. 21, 27).

కార్నీసుపని : చూ. పర్యా. చూరుపట్టు. చూపడించడం (తె. 44).

కార్రాయి : (కారు + రాయి). (ఉ-రాళ్లు). చూ. పర్యా. వలుపురాయి, నల్రాయి, నల్లరాయి[7] (2). నల్లరంగుగల రాయి(కో. 33).

కార్క్లే : చూ. పర్యా. చూర. నన్నటి ముక్కలు (తె. 5).

కాల : పర్యా. పచ్చెన. కప్పేటప్పుడు వెల్లకిలి పెట్టివపెంకు. చూ. చిత్రం 265. 1 (తె. 29).

కాలబోడె : చూ. పర్యా. మూన. ఆర్చీలు, క్లాజులు మొదలైనవాటి నిర్మాణానికి పనికివచ్చే తాత్కాలికపు కట్టు. చూ. చిత్రం 77 (రా. 21).

కాలవ[1] : (1) ఉ. కాలువ, కాల్వ. నీళ్లు ప్రవహించేదారి (కో. 3, 9, 15, 17, 19, 23, 26, 28, 30, 32-34, 37, 39, 44-46, 48; తె. 3, 7, 8, 12, 16, 24; రా. 2, 3, 8, 28, 29, 31, 32). (2) ఉ. కాల్వ. కప్పుమీద వీరు పారడానికి వీలుగాతీసిన గాడి (తె. 22, 25).

కాలవ[2] : చూ. పర్యా. గాతం (1). పునాదికైతవ్విన పొడుగాటి గుంట (తె. 30).

కాలిగుంజ : ఉ. కాలగుంజి, కాళిగుంజి, క్రేళిగుంజి. రూ. కాలుగుంజి. పర్యా. తగ్గుగుంజ, పక్కగుంజ, పక్కరాట, పిల్లకూచాం. నిట్రాటికి చూట్టూగాని, పందిరిగుంజలకు పక్కనగాని, పాతిన పొట్టిగుంజ. చూ. చిత్రాలు 13.2, 317. 2 (కో. 28, 30, 34, 39, 40, 45-47; తె. 2, 6, 12-14, 37, 44; రా. 8. 25-27, 29, 31).

కాలిరస్తా : పర్యా. గొండిరస్తా. కాలిబాట (రా. 27)

కాలు[1] : (1) పర్యా. చండి[1](1). నిలువు (3), నిలువు కర్ర(2). పక్కబొంగు, విచ్చెవకర్ర. నిచ్చెనకు రెండువైపులాఉండే పొడుగాటి కర్ర. చూ. చిత్రం 148. 1 (తె. 13, 17, 30, 31). (2)చూ. పర్యా. ఆపుకర్ర. ఇసకజల్లెడను పడకుండా నిలిపిఉంచేపోటీకర్ర (తె. 3, 5, 14). (3) చూ. పర్యా. కాంచి[1] (1). ఓకిటీలో వాలుగాఉన్న భాగం. చూ. చిత్రం 101. 1 (తె. .18)

కాలు[2] : (1) ఇటికాము పొయ్యిని ఏర్పాటుచేస్తూ సూత్రం చూపి నిలిపే ఇటికలవరస (కో. 13, 19, 20). (2) పర్యా. దిమ్మె[2], బెండు[6]. ఇటికబట్టీ పొయ్యిల మధ్యవచ్చే దిమ్మ. చూ. చిత్రం 60. 7 (తె. 6, 14).

కాలు[3] : చూ. పర్యా. చెయ్యి[1]. సారెపలకను చుట్టును కలుపుతూ మీగంచే కొయ్యముక్క. చూ. చిత్రం 73. 2 (తె. 27).

కాలుకండి : గోడల కట్టుబడిలో వాడే ఇటికరాతిలోని వాలుగోవంపు ముక్క (కో. 49).

కాలుగుంజ : చూ. రూ. కాళిగుంజ (కో. 18, 22, 25 29; తె. 4, 5. 33).

కాలుపుబండ : చూ. పర్యా. ఎర్రమొరం. సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Limestone = $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో, భిన్నలక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన పీడనాల శిలాకరీరభాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్రతాపపీడనాలవల్ల మొదట ఈ రకంరాయిగా మారి, తర్వాత దీనికణాలు స్ఫటికీకరింపబడి, 'చలవ రాయి' (Marble = చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. ధవళవర్ణంగా ఉండే ఈ రాయి శుద్ధతస్వభావ లక్షణం బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడు తుంది. కైరోఫ్యాక్ కాఠిన్యంలో పగం మాత్రమే(= 3) ఉంటుంది. తరుగుతుంటే, ఈ రాతిరకాలను కాల్చి సున్నంగా, లేదా సున్నంకాల్చి, మన్నాన్ని,

తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతిరకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్‌పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇవి శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను, దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలారకాలు ఇళ్లు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణసామాగ్రిగాను వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం, ఈ రాతిజాతికి చెందినవే. మందు పెట్టి కాల్చి తీసే బండ కాబట్టి కాలుపుబండ అనే పేరు వచ్చింది (రా. 16, 17, 25).

కాలురాయి : ఉ. కాల్రాయి, నిట్రాటకు చుట్టూ పాలిన రాయి (రా. 12, 13).

కాల్పుపొవ్వు : కట్టె బెట్టె బట్టీపొయ్యి (రా. 11).

కాల్పుబండ : చూ. పర్యా. కడపబండి(1). ఎర్వాణా చట్రం కింద బేసుమెంటుపైన గడపగా వేసే రాయి (రా. 3).

కాల్పురాయి[1] : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలం మీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి పేలుసురాయి (Igneous rock) ఫెల్స్‌పార్ (చూ. గుంపురాయి), 'క్వార్జ్' (చూ. కనిక రాయి), మైకాల కలయిక వల్ల ఏర్పడ్డది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్ బ్లెండ్ (చూ. నల్లపాలీష్‌రాయి) కనిపిస్తుంది. వీటితో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడ కొద్ది పాళ్ళలో కలసి ఉంటాయి. ఈ జాతిరాళ్లు పర్వతశ్రేణుల మధ్య భాగాలలో పొడుచుకొని వచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేకవిధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాయి ఎరుపుజీరగల తెలుపురంగులో ఉంటుంది. (తె. 41-44; రా. 6, 22, 24, 31).

కాల్పురాయి[2] : చూ. పర్యా. కనికరాయి. స్ఫటికాలుగా బండలుగా దొరికే ఈ మిశ్రశిల (Metamorphic rock) ఇసకలో (Sand), 'గ్రేనైట్'(చూ.ఎర్రకంచురాయి) లాటి అనేక శిలల్లో ప్రధానద్రవ్యంగాఉంటుంది. 'క్వార్జ్' (*Quartz*, Silicon dioxide: SiO_2) అనే సాంకేతికనామం గల ఈరాయి గొప్ప కాఠిన్యం (= 7) కలది. గాజులాగా మెరిసే ఈరాయి సాధారణంగా తెలుపు, పసుపచ్చ, గోధుమ, ఊదారంగుల్లో దొరుకుతుంది. 'ఎమెథిస్ట్' వంటి దీని స్ఫటికరూపాలు ఆభరణసామగ్రిగాను, రేడియో పరికరాలతయారీలోను వాడబడుతున్నవి. 'జాస్పర్' (Jasper) వంటి కొని శిలారూపాలు అలంకరణవస్తువులుగాను, 'స్ఫటికశిల' (Rock crystal) వంటి 'రంగులేని' రకాలు కంటి అద్దాల తయారీలోను, ఉపయోగపడుతున్నవి. ఈరాతి పొడి గాజు, సిలికా-ఇటిక మున్నగువాటి తయారీకి, సబ్బు, టూత్‌పేస్ట్ మొదలైన వాటిని శుభ్రపరచడానికి పనికివస్తున్నది. ఎరుపు, నలుపు, బూడిదరంగుల్లో కూడా దొరుకుతున్న ఈ రాయి నిర్మాణద్రవ్యంగా మంచి వాడుకలోఉన్నది. తెల్లని తెలుపురాతిమీద నల్లటి చుక్కలుఉన్నాయి (రా. 8).

కాల్పురాయి[3] : చూ. పర్యా. కల్లీ. సున్నంకోసం కాల్చిన తర్వాత మిగిలినరాయి (రా. 3, 5-7, 24).

కాల్పురాయి[4] : చూ. పర్యా. పండిటిక. బాగా కాలిన ఇటిక (కో. 43).

కాల్వ[1]: చూ. పర్యా. తూము[2]. నీళ్ళు పొయ్యేదారి. చూ. చిత్రం 168 (తె. 25, 24).

కాల్వ[2] : చూ. పర్యా. గాడి[1]. గానుగరాతి చక్రం తిరిగే సన్నటి గుండ్రటి గుంట (తె. 36).

కాళీ : ఉ. కాలీ, ఖాళీ. రూ. గాలి[2]. చూ. పర్యా. సందు[1] (1). రాళ్ళ వరసలకు మధ్యనున్న స్థలం (కో. 1, 4-6, 12, 15, 23, 26, 27, 34, 37; తె. 8, 9, 22, 30, 38, 43).

కాళ్లనిచ్చెన : రెండు పొడుగాటి కర్రలకు (మామూలుగా వెదురు) అడ్డకర్రలను బిగించి చేసిన నిచ్చెన. 'మామూలుగా దేశమంతటా వాడుకలో ఉన్నది. దీన్నే 'సాదా నిచ్చెన' అనికూడా పిలుస్తారు. చూ. చిత్రం 148 (తె. 30).

కాళ్లాము : (కాళ్ల+ఆము) పర్యా. పీటిబట్టి, బచ్చాము. సుమారు 80 పొయ్యిలుంటి అయిదారు అంతస్తులుగా పేర్చబడిన ఇటుకలను కాల్చే పెద్ద బట్టి. చూ. చిత్రం 58 (కో. 6, 18, 20).

కాళ్లు : చూ.పర్యా. జత. రెండువస్తువులు (కో. 19).

కావం : ఘాయం, నిర్హారణ (కో. 6).

కావలిపని : మూలవచ్చేటట్టుగా కొయ్యబిగింపు చేయడం (కో. 1).

కావిడి : ఉ. కావడి, కావిత. (ఏ. కావిట్లు. కావిప్ప). రూ. గావుడి. పొడుగాటి కర్రకు రెండుఅంచుల్లోను బరువును వేలాడదీసి మోసేసాధనం (కో. 1, 3, 9, 19, 22, 28, 34, 41, 46; తె. 3, 12, 14, 36).

కావిరావిరంగు : ఇటికరాతి రంగు (కో. 32).

కావు[1] : క్రి. చూ. రూ. కాస[1] (కో. 13).

కావు[2] : చూ. పర్యా. పలుపు. వర్ణపట్టికలోని మూడో వన్నె (రా. 18, 22).

కావు[3] : చూ. పర్యా. కాక. వేడి (రా. 20).

కాశిరాయికట్టుబడి : పర్యా. దొడ్డిరాయికట్టుబడి, మూగకట్టు, మొవరాయికట్టుబడి, మోటువారి, మోడిరాయికట్టుబడి, సాధారణకట్టు. చెక్కని రాళ్లకో కట్టేపద్ధతి. చూ. చిత్రం 164 (రా. 1, 2).

కాశె : ఉ. కాసె. చూ. పర్యా. కామంచి. దీన్ని 'కాంసి, కాశరెల్లు' అనికూడా పిలుస్తారు (తె. 10, 14, 29, 38-40, 44). దోదగడ్డివంటి తృణవిశేషం. పశుగ్రాసంగాను, పూరిళ్ళు కప్పడానికి పనికివస్తుంది. Camel's hay, Lemon grass, Roussa-grass, Spice-grass, Sweet rush, *Andropogon nardus*, Sank, *A. Schoenanthus*, Ainso, *Cymbopogon caesius*, Staf. (తె. 10, 14, 29).

కాశెపని : పర్యా. రాతివడ్డ. రాపుమలిచే పని (తె.6,29).

కాశెరాయి : ఉ. కాశరాయి, కాశిరాయి. చూ. పర్యా. ఎర్రకంపురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అమరికలతో పొరలేర్పడని ఈ రకం పేలుపురాయి (Igneous rock) ఫెల్స్పార్ (చూ. గుంపురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్న్‌బ్లెండ్ (చూ. నల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడ దీంట్లో కొద్ది పాళ్లలో కలిసిఉంటాయి. ఈ జాతిరాళ్ళు పర్వతశ్రేణుల మధ్య భాగాలలో పాదుచుకొనివచ్చి గంభశిలలుగా కనిపిస్తాయి. వస్త్రాల్లో, నిర్మాణక్రమంలో అనేకవిధాలుగా ఉండే ఈ కఠినశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. కాశపని లేక రాతిపనిలో చీసికిగల వాడుకను ప్రశస్తినిబట్టి ఈ పేరు వచ్చి ఉంటుంది (కో. 45; తె. 10, 11, 43 ; రా.5).

కాశెవాడు : ఉ. కాశివాడు, కాశోడు (బి.-వాస్లు, వాళ్ళు.) రాళ్ళుచెక్కడం, రాళ్లతో ఇల్లుకట్టడం, చేసేవాడు (తె. 6, 7, 13, 17-19, 26, 29, 31, 32, 34, 37, 42, 43).

కాము(గడ్డి) : 'కాచి', 'కాకమాచి' అనబడే, పొదలాగా పెరిగే తృణవిశేషం. ఎర్రగాను, వల్లగాను ఉండే పళ్లంటాయి. ఓషధిగా పనికివస్తుంది. *Solunum indicum*, Br. (తె. 1; రా. 28).

కామలి : (కాపు+ఉలి) బాగా మొవదేలి శంకువు ఆకారంలోఉండే ఉలి. రాతిపనివాళ్ళు వాడేది. చూ. చిత్రం 55.3 (రా. 17).

కిట్టికి : (<హిం. ఖిడ్కి). రూ. కిట్టుకి, కిరికిటి, కిరికి, కిటికి. వ్యా. జన్నాల్. పెలుతురుకోసం గోడలో బిగించిన కలపచట్రాల మధ్యతో విలువుగాగావి అద్దంగా గాజు అమరుస్తారు. చూ. చిత్రాలు 194, 195 (కో. 1-4, 6-10, 13-16, 18-22, 24-27, 29 31, 32, 34, 35, 37, 38, 41-44, 46-48, 50; తె. 1-3, 6, 8, 10, 15, 19-25, 33, 38-44 ; రా. 4, 6, 7, 10, 12, 13, 15-19, 21, 22, 25-27, 29-32).

కిట్టికి : చూ. రూ. కిటికి (కో. 36).

కిత్తలి : కలబందజాతికి చెందిన మొక్క. దీన్ని 'కిత్తనార' అనికూడా పిలుస్తారు. కంచెమొక్కగాను, అలంకారంకోసమూ పెంచుతారు. నార రాళ్ళుపేనడానికి పనికివస్తుంది. *Agave americana*, Linn,, *Fourcroya cantala*, Sank. (కో. 4).

కిత్తి : సారెమీదతిరిగే మట్టిముద్దను గీరివేసే చెక్క (కో. 44).

కిందకట్టు : పునాది కట్టుబడి (కో. 42).

కిందడ్డ : (కింది+అడ్డ). చూ. పర్యా. కడప[1](1). దర్వాజాచట్రపు కిందికమ్మి, తక్కినవాటికన్నా లావుగాఉండేది. చూ. చిత్రం 172.2 (కో. 48).

కిందపల్లె : ఇరుసుకుపైన, పరానికి కిందఉండి మొత్తం పరాన్ని మోసే పెద్దకొయ్య (రా. 2).

కిందపెచ్చె : చూ. పర్యా. మూడి. గూనచివరి సన్నటి భాగం. చూ. చిత్రం 36.2 (తె.19).

కిందాపు : మెట్లు కట్టేటప్పుడు కింద ఆధారంగా పెట్టిన పోటీగుండ్లు (కో. 47).

కిందిబోదె : చూ. పర్యా. కడప[1] (1). దర్వాజా చట్రపు కిందికమ్మి. తక్కినవాటికన్నా లావుగా ఉండేది. చూ. చిత్రం. 172. 2 (కో. 39).

కిరసనాయిలు : (<ఆం. Kerosineoil). ఉ. కిరసనాయిలు, కిర్సనాయిలు. పర్యా. కిరసనూనె. గబ్బునూనె, గాజునూనె, గ్రేసునూనె. భూగర్భంనుంచి తీసిన ఒకరకంనూనె (కో. 25, 32, 24, 42; తె. 7).

కిరసనూనె : చూ. పర్యా. కిరసనాయిలు. భూగర్భంనుంచి తీసిన ఒకరకం నూనె (కో. 43).

కిరాకు : (<ఆం. Crack). చూ. పర్యా. పగులు1. చీల్పు (కో. 9, 15, 17, 29, 30, 32; తె. 28).

కిరాయి : (<హిం. కిరాయా). పర్యా. అద్దె. బాడుగ. ఇంటినిగాని బండినిగాని వాడుకొన్నందుకు నియమిత కాలానికి ఇంతఅని చెల్లించే డబ్బు (తె.14, 24, 29).

కిరికి : చూ. పర్యా. కూను. తాపీరేకును విడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (రా. 24).

కిరికిటీ : ఉ. కిటికిటీ. కిరిటికీ. చూ. రూ. కిటికీ (కో. 23, 28, 30; తె. 7, 20, 21; రా. 8, 14, 28).

కిరికిడి : (ఐ. కిరికిప్లె). చూ.పర్యా. చెండు(1). వడంబిం గుంచునుమోనే దారాన్ని పట్టుకొనిఉంచే రేకుబిళ్ళ. దీని మధ్యలో రంధ్రం ఉంటుంచి. చూ. చిత్రం 100.2 (తె. 25).

కిరికీ : ఉ. కిటికీ, కిడ్కి. కిరికి, కిర్కి. చూ. రూ. కిటికీ. (కో. 5; తె. 4, 9, 12-14, 17, 18, 26-31. 34-37).

కిరికీలబాయి : చూ. పర్యా. గిలకబావి. గిలకవేసిన బావి. చూ. చిత్రం 294 (తె. 20).

కిరిటీ : చూ. రూ. కిటికీ (కో. 39).

కిరిదీపావళి : దీపావళి తర్వాత వచ్చే అమావాస్య (రా. 15)

కిర్రగ్గి : మంచిఎంప (కో. 48).

కీలావరుకమాను : పర్యా. కిలావారార్చి, గల్లాలకమాను, పులేవాపకమాను. కళావరు రూపంలోఉండే ఆర్చి (తె. 27).

కిలావారార్చి : చూ. పర్యా. కిలావరుకమాను. కళావరు రూపంలోఉండే ఆర్చి (తె. 4).

కిస్తీ : పర్యా.నస్కం, మస్తకం. పక్కలు పల్లుగా, మధ్య ఎత్తుగాఉండే కిటికీతలుపు రెక్కలమీద చెక్కడపు పని గల భాగం (తె. 5-13, 21, 24, 29-31, 36, 40. 41, 43; రా. 25).

కిస్తీ గూడు : చూ.పర్యా. కార్నిసు గూడు, వగిషీపనిచేసిన గూడు (తె. 10).

కిస్తీ చట్రం : కిస్తీలు చెక్కిన చట్రం (కో. 30).

కిస్తీ తలుపు : పర్యా. కార్నిసుతలుపు, నస్కం తలుపు, మస్తకంతలుపు. అంచులు వాలుగావరికి, మధ్యభాగం చదునుగా ఉంచి తయారు చేసిన చెక్కలను చట్రంలో బిగించిన తలుపు (తె. 3, 8-11, 15, 26, 29, 38, 40, 41, 43; రా. 25, 29).

కిస్తీ దర్వాజా : చట్రంమీద మరోచట్రం బిగించిన దర్వాజా (తె. 31).

కిస్తీరెక్క : కిస్తీతలుపురెక్క. చూ. చిత్రం 203 (తె. 7. 30, 31).

కీటు : రూ. గీటు. పర్యా. కచ్చు1(1). దింపు1 (1). మన్నువారి. మట్టిగోడ కట్టడంలో తడవకు మూరెడెత్తున నిర్మించే గోడభాగం. చూ. చిత్రం 163.2 (కో. 13, 20, 22, 26, 28, 30-34, 37, 38, 41, 46, 47, 50; రా. 2).

కీతు : ఆకులను చాపలాగా అల్లిన చెంకాయమట్ట (రా. 2).

కీల : (< తమి. కేల). దీన్నే కలేకంప అంటారు. చూ. పర్యా. కరమద్ది. దీన్నే 'కరమర్దం', కరివె, కలివి, కవిలి, కృష్ణపాకఫలం, వాక' అనికూడా పిలుస్తారు. ఉత్తర సర్కారులలోను, దక్కన్ కర్నాట ప్రాంతాల్లోను వర్షపాతం తక్కువగాఉండే అడవులలో పెరిగే ముళ్ళ మొక్క. ఇది పొదగా పెరుగుతుంది. చిన్న చెట్టులాగా కనిపిస్తుంది. పసుపుపచ్చదాలుగాఉంటే గోధుమవన్నె బెరడు, తెల్లనికొయ్య, పండినప్పుడు నల్లగామారి తినడానికి బాగుండే పండ్లు, తెల్లగానో, లేతగులాబీ రంగులోనో ఉండేపూలు, దీని ప్రత్యేకతలు. ముళ్ళకొమ్మలను కంచెగా నాటుతారు. కొయ్యను వంటచెరకుగాను, దువ్వెనలు, కొయ్యతెట్లు చెయ్యడానికి వాడుతారు. Blistering papaya of Brazil, *Carissa carandus*, Linn., Roxb., *C. diffusa*, Sank. (రా. 9).

కీలకప్పు : ఒక పెక్కువ చూరునుంచి వెనుగాడిదాకా కప్పి, దాన్ని నాలుగువైపులా కలిపి తయారుచేసిన కప్పు. వర్షానికి అంతమంచిదిగాదు (రా. 9).

కీలం : చూ. పర్యా. దడ్డు. గోడ కట్టేటప్పుడు రాళ్లమధ్య వచ్చే సందు. చూ. చిత్రం 160.5 (రా. 1).

కీలు[1] : చూ. పర్యా. తాపు[1]. కొయ్యకు చెదలు పట్టకుండాను దాదాకప్పు ఉరవకుండాను పూసే నల్లటి చిక్కనిద్రవ్యం (కో. 48; రా. 3, 8, 10, 12).

కీలు[2] : పర్యా. బిందు[1], బిగువు[2]. కిటికీరెక్కలు ఆడటానికి వీలుగా రెక్కలనూ చట్రాన్ని కలుపుతూ బిగించిన ఇవపబద్దీ (కో. 48).

కీలు[3] : దర్వాజాపైన వేసిన చెక్కలలోనుంచి పైకి వచ్చిన కునితలుపు భాగం (తె. 27).

కీలు[4] : సన్నటి గొళ్ళెం (రా. 2).

కీలుబిందు : ఉ. కీలుబిందు. చూ. పర్యా. మడతబిందు. రెక్కలు తెరుచుకోడానికి మూసుకోడానికి వీలుగా కమ్మలకు పట్టిఉంచే రెండు రెక్కల పరికరం. చూ. చిత్రం 194.2 (రా. 13, 15).

కీవాడుమట్టి : జిడ్డుగాఉండే మట్టి (కో. 29).

కుక్క : పంగలకర్రమీద వేసే బిగుదంతె (రా. 23).

కుక్కకొయ్య : చూ.పర్యా. చెవి[1]. గిలకకు రెండువైపులా ఆధారంగా విలపబడివ చిన్న కొయ్యముక్క. చూ. చిత్రం 294.4 (కో. 39).

కుక్కమూతిరాయి : చూ. పర్యా. అబ్బుగుల్ల. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమిలోపలి పొరల్లోఉన్న సుద్ద నీరు ఉపరితలానికివచ్చి, ఆతర్వాత బెట్టగాఉండే దీర్ఘ కాలంలో ఎండి, భూమిపైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈ పొర సాధారణంగా ముద్దముద్దగా; మూడిమూడిగా, గుల్లగుల్లగాఉండి ఇసుముతో, సుద్దతో, కలిసిఉంటుంది. దీన్నే సాంకేతికంగా 'కేల్సైట్, కంకర' (*Calcite, Kankar*) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారుచేస్తారు. శీఘ్రతాపోష్ణవీడనాదులవల్ల

కాలక్రమాన ఇదే 'సున్నపురాయి' (Limestone) గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (తె. 4).

కుక్కాసి : పర్యా. మొట్టి. గేటుకుమధ్య రెక్కలు ఆనడానికి వీలుగా పాతిన కొయ్య లేక రాతిదిమ్మ (తె. 43).

కుక్కపెట్టు : క్రి. పర్యా. తట్టు[1](4). గట్టిగానొక్కి, ఒత్తు (రా. 19).

కుంకుడి : రూ. కూకిడి. ఇంటి ఆవరణలో పెంచుకొనే ఉపయోగకరమైన చెట్టు. కాయలనుంచి వచ్చే నురుగు అభ్యంగనానికి ప్రశస్తం. నీడనిస్తుంది. 'కుంకుడు' అని కూడ దీన్ని పిలుస్తారు. The Soap-nut Tree, *Sapindus detergens* or *emaragitus*, Br.

కుంకుదంగు : కుంగిపోవటం (కో. 48).

కుచ్చిమట్ట : పర్యా. కుచ్చె[1], కుంచెమట్ట. తాడి, కొబ్బరి మొదలైనచెట్ల మట్టలను ఒకవైపున నలగ్గొట్టి తయారు చేసిన కుంచె (రా. 3, 6).

కుచ్చిరి[1] : గడ్డిమోపుకింద బడ్డి కట్టి నిర్మించిన కట్టడం (కో. 4).

కుచ్చిరి[2] : చూ. రూ. కుచ్చె[2] (కో. 6).

కుచ్చు[1] : క్రి. రూ. గుచ్చు. పర్యా. తాయు (2), నాటు[1] (2), మాటు[3]. ప్రవేశపెట్టు, పాతు (తె. 10, 39, 41; రా. 21).

కుచ్చు[2] : చూ. పర్యా. కొప్పు[1]. ఇంటికప్పుపైనున్న మొన దేలిన భాగం (రా. 17).

కుచ్చె[1] : చూ. పర్యా. కుచ్చిమట్ట. తాటి, కొబ్బరి మొదలైన చెట్ల మట్టలను ఒకవైపున నలగ్గొట్టి తయారు చేసిన కుంచె (రా. 9, 10).

కుచ్చె[2] : రూ. కుచ్చిరి. పర్యా. గూడు[3] (1). పిడకలవంటివి దాచుకునే పెద్దబుట్ట (తె. 37).

కుంచం[1] : చూ. పర్యా. కుండ[1]. బండిఇరుసుకు తగిలి ఉండి ఆకులద్వారా చక్రాన్ని పట్టిఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ. చూ. చిత్రం 74. 4 (కో. 6, 13, 19).

కుంచం[2] : నాలుగు మానికలు (కో. 48; తె. 15).

కుంచం[3] : కత్తెర మధ్యలోని ఇనపచుట్ట (కో. 6).

కుంచంకట్టు : చూ. పర్యా. కుండకట్టు. బండికుండకు చుట్టూకట్టిన ఇనపరేకు (కో. 16).

కుంచి : (బ. కుంచులు). చూ. రూ. కుంచె (కో. 9, 46),

కుంచు : క్రి. కుంచెతో సున్నం పూయు (తె. 8).

కుంచె : ఉ. కుంచె. రూ. కుంచి, కుంచెం. పర్యా. గుడ్డకట్టె, బాలంచ, బుడసు, బ్రష్షు. పన్నని కర్రకు ఒకచివర నారనో గుడ్డనో కట్టి తయారుచేసిన సాధనం. సున్నం కొట్టడానికి వాడేది. సాధారణంగా గోగు, కొబ్బరి, జనప, నారలు వాడుతుంటారు (కో. 14, 25, 29, 32, 37, 41, 42, 44, 45; తె. 1, 6–8, 13, 14, 29, 32, 36, 38, 40, 44; రా. 1, 4).

కుంచెకట్ట : కుంచెలాగాకట్టిన చిన్న గడ్డిమోపు (కో. 44).

కుంచెం : (బ. కుంచేలు). చూ. రూ. కుంచె (కో. 49).

కుంచెమట్ట : చూ. పర్యా. కుచ్చిమట్ట[1]. రాటి, కొబ్బరి మొద లైన చెట్లమట్టలను ఒకవైపు నలగ్గొట్టి తయారుచేసిన కుంచె (రా. 4).

కుట్ట : చూ. రూ. గుట్ట[1](2). (కో. 14, 26, 46).

కుట్టు : ఇంటికప్పునకు ఆకుపరిచి కుట్టటం (కో. 28).

కుట్టుగర్ర : చూ. పర్యా. కలంపుకోల. కాలుతున్న బట్టీపొయ్యిలోని ఊకను లాగడానికి వాడే కడ్డీ (కో. 13).

కుట్టుపొడుచు : క్రి. ఆముపొయ్యిని కర్రతో కదిలించు (కో. 13).

కుట్టుబద్ద : చూ: పర్యా. చూరుకట్టుబద్ద. పూరింటి ఆకు కప్పును కుట్టడానికివాడే పరికరం. సాధారణంగా వెదురు పుల్లకు ఒకవైపు మొనచెక్కి మొనకు కొంచెంపైగా రంధ్రం వేస్తారు. ఇనపబద్ద అయితే ఒకవైపు వంపు తిరి

గిన మొన, రెండోవైపు కట్టువేసిన పిడిఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (కో. 36; తె. 26, 33).

కుడక : కొబ్బరి మొదలైనవాటి చిప్ప (తె. 22).

కుడిదూలం : మూలగజ్జుల కింది భాగాన్ని కప్పుతూలతో కలిపే అడ్డదూలం (కో. 32).

కుడినం : (బ. కుడినాలు). చూ. పర్యా. ఉంట[1]. కట్టు బడిలో పనికిరాని రాతిముక్క (కో. 36).

కుడిముక్క : చూ. పర్యా. కొక్కికడ్డి. గుజ్జులమీద నిగించే అడ్డకర్ర. చూ. చిత్రం 248.4 (కో. 22).

కుడుక : చూ. పర్యా. పెల్ల(2). మట్టిముద్ద (తె. 14, 29).

కుడుంతలుపు : చూ. పర్యా. కుసితలుపు. మునిమీద తిరిగే తలుపు. చూ. చిత్రం 177 (రా. 2).

కుడుపు : భోజనం (తె. 29).

కుడుమాడుపట్టి : పంచ కప్పుమీద వేసే పట్టి (తె. 14).

కుట్టి[1] : చూ. పర్యా. గూటం[2](1). బేల్దారులూ, వడ్రంగులూ వాడే కొయ్యసుత్తె. చూ. చిత్రాలు 98, 147 (రా. 24).

కుడ్డి[2] : పశువులకు నీళ్లుపెట్టే తొట్టి (రా. 23).

కుంట[1] : (1) చూ. రూ. గుంత(1). (కో. 30; తె. 3, 16, 19; రా. 1). (2) పర్యా. చెరువు. రేపువర్షపు నీటి కోసం తవ్వివగుంట (తె. 7, 8).

కుంట[2] : బ. కుంట్లు. చూ. పర్యా. పొయ్యి. బట్టీలలో నిప్పు పెట్టడానికి తెరిచిఉంచిన రంధ్రం. చూ. చిత్రం 58.1 (కో. 8).

కుంట[3] : బావికైవారం కొలత; రెండు గజాల విడివి (కో. 29).

కుంటదూలం : ఉ. కుంటి–, కుంటిన–, కుంటిల–, కుంటెవ–,–దూలాం. రూ. గుంటదూలం, పర్యా. కమ్మ గంటిదూలం, కొమరదూలం, తుంటదూలం, తొక్కుడు[4],

మాతుదూలం. గోడమీదనుంచి దూలంమీదికివేసే మరో చిన్నదూలం. దీనిమీద గుజ్జులు బిగిస్తారు. చూ. చిత్రం 249.1 (కో. 37, 38, 41_44, 48; తె. 16_18, 21_23, 25, 27, 30, 33).

కుంటబావి : పుంటల కొక్కానకొలిచి కట్టిన బావి (కో.30)

కుంపెన : మూలంమీద అడ్డంగా పరిచే వాసం (తె. 13).

కుండ[1] : ఉ. కుండు. పర్యా. అడ్డ[2], ఉండ[2](2), కుంచం[1], కుంబం, బుడ్డి[1]. బండిఇరుసుకు తగిలిఉండి ఆకులద్వారా చక్రాన్ని పట్టిఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ. చూ. చిత్రం 74.4 (కో. 8, 31, 33_35, 37_39, 41_49; తె. 5, 37_39, 42, 44; రా. 2, 13, 15, 16, 19, 21, 23, 26, 27, 29_32).

కుండ[2] : చూ. పర్యా. కడవ. మట్టిపాత్ర. చూ. చిత్రం 3.5 (కో. 1, 2, 8_10, 12, 14, 15, 20, 21, 23, 30, 40, 43, 45; తె. 3, 4, 10, 12, 14, 15, 17, 36, 41, 42, 44; రా. 2, 4, 6, 8, 28).

కుండ[3] : పర్యా. పుడత. ఇటుకనుకాల్చే కట్టడం (కో.36)

కుండ[4] : చూ. పర్యా. అర్రండి. కిటికీరెక్కలను మూసి ఉంచే గడియ (తె. 25).

కుండకట్టు : ఉ. కుండు_. పర్యా. ఇనపకట్టు, ఉండకట్టు, కుచంకట్టు, పుంబికట్టు, బుడ్డికట్టు, మూతికట్టు. బండి కుండకు చుట్టూకట్టిన ఇనపరేకు (కో. 33_35,37_39, 42, 48; తె. 21_38, 39; రా. 8, 13, 15, 16, 19, 21, 25_27, 29_32).

కుండకాల్పు : ఉ. కుండగాల్పు. పరిగాకాలిన ఇటిక (కో. 25; తె. 36, 40, 42).

(కుండ)గీడు : చుట్టుగుడిపె కొప్పువ తగిలించే పగిలిన కుండ పైభాగం (కో. 15).

కుండపెంకు : పరిగాకాలిన పెంకు (కో. 19).

కుండబండి : చూ. పర్యా. పల్ల. సున్నం, గులక, మొద ప్రతిపాదికి కొలతకు వాడే పాత్రం (తె. 7).

కుండమట్టు : (1) గుడిసె నడికొప్పున తగిలించే పగిలిన కుండఅంచు (కో. 7). (2) కుండమూతికిగల అంచు (తె. 12).

కుండవర : పర్యా. పెంకటిగాజు. మట్టితోచేసిన బావి వర (కో. 21).

కుండి : బి. కుండీలు. చూ. పర్యా.అవుజు[2]. పులసికోటలో మొక్కను పాతడానికి ఉంచిన జాగా (తె. 29).

కుండీ[1] : (1) బ. కుండ్లు. రూ. కుంది[4]. చిన్న మట్టిపాత్ర (కో. 2, 7_9, 14, 17, 20, 33, 37; తె. 15,29). (2) (బ. కుండీలు, కుండ్లు). పర్యా. రొట్టి[1](2). పూల మొక్కలను పెంచే మట్టిపాత్ర (కో. 25, 31; తె. 5, 29).

కుండీ[2] : (1) చూ. పర్యా. పాదు[1](1). మధ్యలో నీళ్ళుపోసి గచ్చును గట్టిపరచడానికి మట్టితో కట్టిన కట్ట (తె. 3, 14, 31). (2) సున్నపుకుప్ప కొప్పున చేసిన పాదు (తె.3).

కుండీ[3] : రూ. గుండీ. కప్పులో ఎగించిన కొక్కెం (రా. 6).

కుత్తు[1] : క్రి. (1) పర్యా. జిమచేయు, జిమూయించు(2), టపాయించు, పుడ్సు, పేర్పు, బేయు(1), లగాయించు, వేర్పు, పేర్చు, ఒకదానిపై ఒకటి క్రమంలో నిలుపు. (రా. 17). (2) క్రి. చూ. పర్యా. వత్తు. (తారసరాతి) కప్పువేయు (రా. 18).

కుత్తు[2] : పొవ్వులమీద కాలడానికి వేసే ఇటుకపేర్పు (రా. 3, 17).

కుదించు : క్రి. చూ. పర్యా. కుళ్ళగించు. సాధనాంతో నేలను తిరగవేయు (తె. 23).

కుదురు[1] : (1) పర్యా. అరివేణరుగు, చుదుర్లరుగు, చేట్లరుగు, చుట్టుకుదురు[3], దొంతలరుగు, దొంతి[2], పొది గట్టు(1). పొయ్యికిపక్కన ఎత్తుతక్కువగా కట్టిన చిన్న అరుగు (కో. 4, 10, 12, 17). (2) చూ. పర్యా. కుప్ప. గుట్ట, తిప్ప, తిన్నె (కో. 41).

కుదురు[2] : (1) పెంకాముపెనక పెట్టబడే బండమట్టు. చూ. చిత్రం 62.2 (తె. 3, 30) (2) బి. కుదుళ్లు. చూ.పర్యా. కడెం[3]. కావడిలో వస్తువులనుంచే వలయం (కో. 43).

కుదుర్లరుగు : చూ. పర్యా. కుదురు[1](1). పాయ్యికి పక్కన ఎత్తుతప్పుకవగా కట్టిన చిన్న అరుగు (రా. 2).

కుదులు : క్రి. పర్యా. జిపుసు, నునిగకు, పానకు, వనసు. పాటుదప్పు (రా. 7).

కుద్దుముగ్గు : చూ. రూ. గుద్దుముగ్గు (తె. 13).

కునికి : ఇంటికప్పునకు పనికివచ్చే ఒకరకం గడ్డి (తె. 6).

కునుకు : క్రి. ఆనుకొనిఉండు, విశ్రమించు (రా. 7).

కుంత : చూ. రూ. గుంత(1). (తె. 22, 23).

కుంతుకొను : క్రి. చూ. పర్యా. ఇంపుకొను. పూడిపోవు, నింపిపోవు (తె. 23).

కుంద[1] : రూ. కుంది[3]. స్తంభంమీద మోపుగాఉండే గుంట గల చిమ్మ. చూ. చిత్రం 7.10 (కో. 2, 3, 9, 13).

కుంద[2] : చూ. పర్యా. చుప్ప. గుట్ట, తిప్ప, తిన్నె (కో. 27).

కుందనం : గుండ్రటిపెంకుల కుప్ప (20, 25).

కుందపోటు : చూ. పర్యా. గాటపోటీ. వసారాగుంజలు, పంచరికాలిగుంజలు, ఒకేవరసలో లేకపోవడమనేతప్పు, వరసలో ఉండటమే నివారణ. చూ. చిత్రం 326 (కో.3)

కుందం : చూ. పర్యా. కట్టాయం. రెండురాళ్ళు నిలువున, రెండు అడ్డాన, ఇటుకలను పేర్చడం (రా. 6).

కుందామ : చూ. పర్యా. పెంకుబట్టి. పెంకును కాల్చేబట్టి (కో. 32).

కుంది[1] : ఇటికబట్టీలోని నిలువుపొయ్యి పైభాగం (కో. 30-32, 34).

కుంది[2] : పుండకింది పదుపు (కో. 42; తె. 4).

కుంది[3] : చూ. రూ. కుంచ[1] (కో. 20).

కుంది[4] : (బ. కుందులు). చూ. రూ. కుంకి[1](1). చిన్న మట్టిపాత్ర (తె. 30).

కుంది[5] : చూ. పర్యా. పాదు[1](2). నీరు నిల్వచేసి చుట్టూ కట్టిన గుండ్రటి మట్టికట్ట (రా. 11).

కుందు[1] : కొయ్యదిమ్మ. రాతిస్తంభాలకింద ఆధారంగా ఉంచినది (కో. 16).

కుందు[2] : చూ. పర్యా. గుచ్చుగుద్ద. భూమిలో పాతిన రాతి దిమ్మ. సారెను సులువుగా తిప్పడానికి ఉపయోగపడేది. చూ. చిత్రం 73.8 (తె. 33).

కుందెన : 'కుందర, ఉర్రంకి' అని కూడా పిలవబడే ఒకరకంగడ్డి. ఇంటికప్పుకు పనికివస్తుంది. *Ischaemum pilosum*, Hack. (తె. 15).

కున్నె : పిడక, సుగ్గు (తె. 28).

కుప్ప : (1) రూ. కువ్వ.పర్యా. ఉడ్డ, ఒంచె[2], కుదుపు[1](2), కుంద[2], గడ్డ[5], గుడి[2], తడుం, దుంప, దిబ్బ[1](1), పోగు[1](1), బొత్తె[1], మడరాశి(1), వాము(1). గుట్ట, తిప్ప, తిన్నె (కో. 1, 2, 4, 9, 12, 13, 21, 25, 26, 30, 35, 37, 49; తె. 1-3, 5-12, 14, 15, 17, 22, 25, 26-28_32, 36_38, 41, 43; రా. 2, 7, 12, 13, 21, 28, 30), (2) చూ. పర్యా. వామి. పరకలను పేర్చి వెంటితో దిగించిన దిబ్బ. చూ. చిత్రం 320.4 (కో. 6, 11, 19).

కుప్పాము : (కుప్ప+ఆము). పర్యా. బూసబట్టి, వాడబట్టి. ఊకతో రాళ్ళను కాల్చే గుండ్రటి ఇటికబట్టి (కో. 18, 20).

కుంపటామ : పర్యా. పొయ్యిబట్టీ, పొవ్వులబట్టీ. చాలా పొయ్యులున్న గుండ్రటి బట్టీ. చూ. చిత్రం 71 (కో.20).

కుంపటి : (బ. కుంపట్లు). (1).పగిలినకుండ.వంటపొయ్యిగా పనికివచ్చేది (కో. 40; తె. 15; రా. 14). (2) పూరి కప్పు లేవకుండా వేసే పగిలినచట్టి (రా. 23).

కుంబికట్టు : ఉ. కుంబం_, కుంబుం_. చూ. పర్యా. కుండకట్టు. బండికుండకు చుట్టూ కట్టిన ఇనపరేకు (రా. 4, 18, 20).

కుంబం : ఉ. కుంచి, కుంబు. చూ. పర్యా. కుండ1. బండి ఇరుసుకు తగిలిఉండి ఆకులద్వారా చక్రాన్ని పట్టిఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ. చూ. చిత్రం 74.4 (కో. 4; రా. 4 17, 18, 20).

కుంబి : గోతలోని చిమ్మమీది మాడు (రా. 24.)

కుంబిగోడ : రూ. కుమ్మిగోడ. పర్యా. బొద్దుగోడ(1). బావికి కట్టిన గుండ్రటిగోడ. చూ. చిత్రం 292.1 (తె.1. 35, 37, 41: రా. 18, 24).

కుమ్మరిపెంకు : ఉ. పెంక. చూ. పర్యా. నాటుపెంకు. మామూలుగా ఇళ్ళు కప్పడానికి వాడే చిన్న పెంకు (కో, 3; తె. 31).

కుమ్మరిబట్టి : చూ. పర్యా. పెంకుబట్టి. పెంకును కాల్చే బట్టి (కో. 30).

కుమ్మరిమన్ను : చూ. పర్యా. చంకు1(1). వరదల్లో కొట్టుకొనివచ్చిన మెత్తటిమట్టి. కాలవల చెరువుల అడుగుచ పేరుకొన్నమట్టి. పెంకు తయారీకి ప్రశస్తం (కో. 2, 34; తె. 20, 22, 32_34).

కుమ్మి : చూ. పర్యా. బొద్దు3(1). కప్పు ఎగరకుండా దానిమీదవేసే కట్ట. చూ. చిత్రం 25.4 (తె. 38).

కుమ్మిగోడ : చూ. రూ. కుంబిగోడ (తె. 38_40, 44).

కుమ్ము : క్రి. పర్యా. గుమ్మించు, లొగ్గ, బిర్రేయు, మట్ట గిచ్చు, మట్టు. కాలితో తొక్కు (కో. 1, 6).

కుమ్మేయు : క్రి. చూ. పర్యా. బిగించు. తాడు మొదలైన వాటికో గట్టిగా కట్టు (రా. 7).

కుయ్య1 : పర్యా. ఉలవాయి, ఉఱువాయి, కువ్వ2, గిద్దె, లొడవ, చిద్ది, బిల, బిల్ల1(1), లక్కాపు. చక్రానికి ఇరుసును దూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు (తె. 8_11, 14, 15, 19).

కుయ్య2 : పర్యా. చెక్క3, వెమ్ము2(1). ఏరావికి అడ్డంగా వేసే ఇనపబద్ది లేక కొయ్యపట్టి (తె. 18, 26, 33).

కుయ్య3 : చూ. పర్యా. చింతకాయ. గానుగదూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం. దీన్ని 'వంకే' అనికూడా పిలుస్తారు (తె. 5).

కుయ్యమొల : చూ. పర్యా. సీల(2). కొయ్యతో చేసిన మేకు (తె. 33).

కుయ్యంరాయి : ఉ. కుయ్యాం_. పర్యా. కండి1, కమానురాయి (2), కమానురౌతు(2), కుయ్యంరౌతు, గూటంరాయి(1), చాపరౌతు, చీకు3, చౌటీరాయి, నక్కురాయి, నక్కురౌతు, నాభి(రౌతు), పాచి2, పోటీరౌతు, బలి2(1), సీవు. రాతితో కట్టిన ఆర్చిమధ్యలో బలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (కో. 28, 31).

కుయ్యంరౌతు : చూ. పర్యా. కుయ్యంరాయి. రాతితో కట్టిన ఆర్చిమధ్యలో బలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (తె. 20).

కుయ్యాంకట్ట : చూ. పర్యా. చిలకగడ్డె. కిటికీ రెక్కలను బంధిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడిన చిన్నగడియ (రా. 2).

కుయ్యి : చూ. పర్యా. పూటీ. బండిచక్రం తయారీలో వాడే వంపుకొయ్య (తె. 17).

కురిపె : పాపుగాటి తూముగల కొడవలివంటి సాధనం (తె. 18).

కురుకుట్టుబద్ద : చూ. పర్యా. చూరుకుట్టుబద్ద. పూరింటి ఆకుతప్పును కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదురుపుల్లకు ఒకవైపు మొనచెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రం వేస్తారు. ఇనపబద్దీ అయితే ఒకవైపు వంపుతిరిగిన మొన, రెండోవైపు కట్టువేసిన పిడి ఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (కో. 32).

కురుచ : ఉ. కురస. చూ. పర్యా. అడ్డం. పొట్టిగాఉండే భాగం, నిలువుకు వ్యతిరేకం (రా. 5).

కురుచకుండ : చూ. పర్యా. దిష్టికుండ. దిష్టితగలకుండా ఇంటిమీద, గడ్డివాములమీద పెట్టే కుండ. కుండకు సున్నపుబొట్లు పెట్టారు. చూ. చిత్రం 10.5 (తె. 40).

కురుమడి : (బ.–మళ్లు). చూ. రూ. కురుమాడు (తె. 27, 31, 37).

కురుమాడిల్లు : పక్కా–పంచలు, పెంకుకప్పుగల ఇల్లు. చూ. చిత్రం 21 (కో. 28; తె. 31, 37).

కురుమాడు : (1) ఉ. కురుమాము, కురమాము, కురుమడి, కురుమారు. (బ.–మాళ్లు). పర్యా. చిప్పపెణక. పక్కా వాకిలి ముందున్న పంచ (కో. 29, 32, 33; తె. 4–7, 12, 13, 29, 31) (2) ఉ. కురుమాడి. రూ. కురుమడి. పర్యా. కురువాటం. కొప్పున కోణాకారంగా, కిందికి రానురాను విశాలంగాఉండే పెంకు కప్పు.చూ. చిత్రం 270 (కో. 27, 28. 34, 50).

కురువాటం : చూ. పర్యా. కురుమాడు (2). కొప్పున కోణాకారంగా కిందికి రానురాను విశాలంగాఉండే పెంకు కప్పు. చూ. చిత్రం 270 (రా. 2).

కుర్చి[1] : చూ. వర్యా. కొక్కి. అడుగుకు ఒకవైపున అను కోడానికి వసతిగా కట్టిన వంపుగాఉండే ఒక భాగం. చూ. చిత్రాలు 19. 5, 245. 2 (తె. 13).

కుర్చి[2] : (<హిం. కుర్సీ). చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టానికిపైన పునాదిగోడమీదినుంచి శాల్తీలకింది భాగంవరకు కట్టినగోడ (తె. 39).

కుర్చి[3] : చూ.పర్యా. పీని. తులసికోట దగ్గర కట్టిన తక్కువ ఎత్తుగల చిన్న అడుగు (తె. 41).

కుర్చిగద్దె : చూ. పర్యా. గద్దె. రాతిస్తంభాలకింద ఆధారంగాను అలంకారంగాను పెట్టే మలిచిన రాతిపీట. దీన్నే "బొద్దు" అనికూడా పిలుస్తారు. చూ. చిత్రం 221.3 (రా. 25).

కుర్చిమట్టం : చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టానికిపైన పునాదిగోడమీదినుంచి శాల్తీల కిందిభాగంవరకు కట్టబడిన గోడ (తె. 12).

కుర్చిరాయి : (కుర్చి <హిం; అర. కుర్సీ). ఉ. కుర్సిరాయి. పర్యా. కుర్చిరౌతు, గద్దెరాయి, గద్దెరౌతు, తీనె[1], పాదం[1], బోద(రాయి)(1), బోదిగైరాయి, మొకరంరాయి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకిందడుంచబడివ గుంటగల బండరాయి. ఈరాతిగుంటలోనే కూచం లేక స్తంభం నిలిచిఉంటుంది. చూ. చిత్రం 221.7 (తె. 29, 30).

కుర్చిరౌతు : (కుర్చి <హిం; అర. కుర్సీ). ఉ. కుర్చిరౌతు. చూ.పర్యా. కుర్చిరాయి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకిందడుంచబడివ గుంటగల బండరాయి. ఈరాతిగుంటలోనే కూచం లేక స్తంభం నిలిచిఉంటుంది. చూ. చిత్రం 221.7 (తె. 17, 27, 32. 34).

కుర్చీ : చూ. పర్యా. బల్ల[3]. మొగరంమేచ మూలంకింపుగా పెట్టిన పీట (కో. 3).

కుర్చు : క్రి. కురియు, ధారగాజాడు (కో. 44; తె. 22).

కుర్ని : (బ. కుర్నులు). చూ. పర్యా. కంటు[1] (1). రాతి కూచాలమీద అర్ధచంద్రాకారపు సొట్టలాగా మలిచిన గుంట. చూ.చిత్రం 223.1 (రా. 24).

కుర్సీదారు : చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టానికిపైన పునాదిగోడమీదినుంచి శాల్తీల కిందిభాగంవరకు కట్టబడివ గోడ (తె. 40).

కుల్లా[1] : ఉ. ఖుల్లా. రూ. గుల్లా. చూ. పర్యా. సందు[1](1). రాళ్లవరసలకు మధ్యనున్న స్థలం (తె. 7, 23, 29, 44).

కుల్లా[2] : రాళ్లగుట్ట (తె. 16).

కుళ్ళగించు : క్రి. ఉ. కుల్లగిచ్చు. రూ. గుల్లగించు. పర్యా. ఇరుచు, కుదించు, గడబిడజేయు, గలిబిలిచేయు, గుద్దలించు, గులకరించు, గుల్లెట్టు, గువ్వించు. చెలుగు, మెడ్డాయించు, మొర్రేయు, వొరబెట్టు. సాధనాలతో నేలను తిరగవేయు (కో. 33; రా. 2).

కుళ్లుదిండు : (బ.–దిండ్లు). రాతిగనిలోని ఆరో పొర. చెక్కలు చెక్కలుగాఉండే ఈ పొరలో రాయి సరిగా రాదు (రా. 28).

కువ్వ[1] : చూ. రూ. కుప్ప (కో. 33, 40, 42, 43, 50; తె. 13, 23, 27; రా. 8, 32).

కువ్వ[2] : చూ. పర్యా. కుయ్య[1]. చెక్రానికి ఇరుసునుదూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు (తె. 5).

కుళమొద్దు : ఉ. కుఱు_.చూ. పర్యా. మొద్దు[2]. గానిగకట్టె ఎరగడానికి ఆధారంగా నాటబడిన కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (తె. 1, 7).

కుసి[1] : ఉ. కుచి. కుశి, కుఱు. రూ. గుసి. పర్యా. ఉతక, కడ్డీ[3], కూకు[1], కొండె[3], గుబ్బగూడుబు, గొడిమి, బొడవ, బొడ్డె[2]. నేలమీద ఆనుతూ ఒంటిరెక్కలపు ఎరగడానికి తోడ్పడే తలుపుపట్టెలోని చెక్కబడిన భాగం. చూ. చిత్రం 177.1 (కో. 2, 6, 9, 16, 19, 26; తె. 1, 4, 5, 7, 15, 27, 30, 41; రా. 21, 25, 27, 32).

కుసి[2] : (1) పర్యా. గుజ్జు[5], నక్కు[2], పిన. చెక్కబిగింపు పనివాడే చిన్న కొయ్యమేకు (కో. 41). (2) చూ. పర్యా. కండి[2]. గానుగమొద్దుమధ్య నాటిన మేకు. చూ. చిత్రం 54.3 (తె. 21).

కుసితలుపు : రూ. గుసితలుపు. పర్యా. కుడుంతలుపు, కుసిమానితలుపు, కూసంతలుపు, గుబ్బితలుపు, గుబ్బ గూడుతలుపు. కుసిమీద తిరిగే తలుపు. చూ. చిత్రం 177 (కో. 2, 7; రా. 26, 27, 32).

కుసిమానితలుపు : చూ. పర్యా. కుసితలుపు. కుసిమీద తిరిగే తలుపు. చూ. చిత్రం 177 (కో. 40).

కూకిడి : చూ. రూ. కుంకిడి (తె. 14).

కూగూలు: బ. ద్వారాలా కిటికీలా లేని గోడల్లోవి గూళ్ళు (కో. 5).

కూచం[1] : ఉ. కూచాం, కూపం, కూసాం. చూ. పర్యా. గుంత[1]. మన్నుగా బొడుగ్గాఉండే కొయ్యస్తంభం. చూ. చిత్రం 220 (కో. 33, 37, 42; తె. 19, 20, 22, 26, 27, 29, 30; రా. 2, 4-11, 13, 17).

కూచం[2] : ఉ. కూసం. చూ. పర్యా. కూను. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (కో. 16, 36; తె. 10, 26).

కూచిక : కొయ్యస్తంభంమీద పీటను ఎగిలించడానికి నాటిన చెక్కిన కొయ్యముక్క (రా.1).

కూజా : సన్నమూతిగల మట్టిపాత్ర (కో. 29, 44).

కూటం : మాలవాడ్ళుండే గ్రామభాగం (కో. 47).

కూటిమొద్దు : చూ. పర్యా. మొద్దు[2]. గానిగకట్టె ఎరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (తె. 28).

కూటీ[1] : చూ. పర్యా. పూటీ. బండిచెక్రం తయారీలోవాడే వంపుకొయ్య (కో. 46).

కూటీ[2] : చూ. పర్యా. గొడుసు. పిడసమధ్యలోని మేపుపంటి భాగం. చూ. చిత్రం 184.7 (రా. 15).

కూటు : పర్యా. బడ్డీ[1](2). ధాన్యం నిలవచేసే చెక్కపూత్ప గల నిర్మాణం (కో.45).

కూన[1] :(1) ఉ. కూనం. చూ. రూ. గూన (తె. 17, 25_30, 32, 36, 37, 41).(2) పెంపులోని వంపు. చూ. చిత్రం 265.2 (తె. 34).

కూన[2] : పర్యా. వెల్తుగూన. వెల్తురు కోసం గోడలో "○○" రూపంలో బిగించిన గూనపెంపులు (తె. 21);

కూనదిడ్డి : చూ. పర్యా. గవాచి. గోడలో పెట్టిన రంధ్రం. చువ్వలులేని కిటికీ. చూ. చిత్రాలు 27.7, 196-198 (తె. 30).

కూనదొప్ప : పెంకులుగా పగలగొట్టని నింపుగూన (తె. 32).

కూనపెంకు : ఉ._పెంక. చూ. రూ. గూనపెంపు (తె. 17, 25_30, 32, 34, 36, 37, 41).

కూనవంపు : ఉ. కూనొంపు. పెంకుపేర్చేటప్పుడు వెల్లికిల పెట్టిన రెండుపెంకులమీదుగా బోర్లించిన బంటి పెంకు ఉన్న తీరు (తె. 32).

కూనిల్లు · రూ. గూనిల్లు. కూనపెంపు కప్పిన ఇల్లు (తె. 7, 25, 26, 28, 32, 34, 37).

కూను : రూ. కూడు, కూలు. పర్యా. ఊచ(1), కాడ2, కిరికి, కూచం2, కొంకె2, గొంతు, మట్టు2 (2), ముక్కె3, వంకె2. లాపీరేకును, పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (తె. 5, 17, 21, 22).

కూరాడికుండ : పర్యా. కూరాడు. గృహప్రవేశ సమయంలో దృష్టిదోషం నివారించడానికి మూలనుంచే కుండ (తె. 30).

కూరాడు : చూ. పర్యా కూరాడికుండ. గృహప్రవేశ సమయంలో దృష్టిదోషం నివారించడానికి మూలనుంచే కుండ (తె. 14).

కూరింగ్ : పర్యా. బూడిపు. పూడ్చటం (రా. 22).

కూరు1 : చూ. పర్యా. కుసి1. నేలమీద ఆనుతూ ఒంటి చెక్కతలుపు చిరగడానికి తోడ్పడే తలుపుపట్టెలోని చెక్కబడిన భాగం.చూ. చిత్రం 177.1 (రా. 2).

కూరు2 : చూ. పర్యా. చెవు(కట్టు). గోడలో బిగించే దర్వాజా కమ్మి.చూ. చిత్రం 173.1 (రా. 3, 4).

కూరు3 : చూ. రూ. కూను (రా. 4).

కూరుచు : క్రి. ముగించు, పూర్తిచేయు (కో. 8).

కూరుమట్టు : చూ. పర్యా. పాదు2. గుంటలు మొదలైనవి పాతడానికి గడ్డపలుగుతో తవ్విన లోతైన గుంట. చూ. చిత్రం. 156.5 (కో. 49).

కూరువాముక్క : గడియ వెయ్యడానికి వసతిగా తలుపు వెనక దిగించిన కర్రముక్క (కో. 24).

కూర్చాను : క్రి. సిద్ధమగు, తయారగు (తె. 23).

కూలి : (బ. కూలులు). చూ. పర్యా. కైకలం. కూలిపని; దినభత్యం (తె. 5, 6).

కూలివాడు : ఉ. కూలోడు. రూ. కూలెగాడు. పర్యా. కూలీ, కైకలవాడు, పారకాడు, లేబరి, లేబరువాడు. పనివాడు. దివభత్యం తీసుకొనేవాడు (కో. 1, 22, 29, 33, 47, 48; తె. 7, 16, 20, 22, 24. 31, 33, 37; రా. 13).

కూలీ : (< ఆం. Coolie; హిం. కులీ). చూ. పర్యా. కూలివాడు. పనివాడు. దివభత్యం తీసుకొనేవాడు (కో. 13, 17, 18, 23, 27, 28, 34, 37, 38, 41, 42; తె. 35; రా. 31).

కూలు : ఉ. కూలి. చూ. రూ. కూను. (కో. 16. 27, 49; రా. 17).

కూలెగాడు : (బ. -గాండ్రు). చూ. రూ. కూలివాడు (తె. 19).

కూసంతలుపు : చూ. పర్యా. కుసితలుపు. కుసిమీద తిరిగే తలుపు.చూ. చిత్రం 177 (తె. 9).

కూసు1: చూ. పర్యా. కొప్పు. ఇంటికప్పుపై నున్న మొవ దేలిన భాగం (కో. 43, 50).

కూసు2 : చూ. పర్యా. కచ్చు1 (2). చుట్టుగుడివెల కప్పు కింది చట్రానికి పోసు, పెంటి వాసాలకు తగిలించే పద్ధతి (తె. 33).

కూసుబెట్టు : క్రి. కూర్చోబెట్టు (తె. 18).

కూసుముడి : నిట్రాడించి కొప్పుమీద కట్టినకట్టు (కో. 43,50).

కూసుముడిల్లు : ఒంటినిట్రాడిల్లు. కొప్పుమీద కోనుగా ముడి వేసిఉంటుంది (కో. 50).

కేట్టిపెయ్యు : పళ్ళురాని లేతదూడ (కో. 2).

కేపు : చూ. రూ. క్రేపు (కో. 30).

కేరు : క్రి. ఏడ్చు (కో. 12).

కేసు : (< ఆం. Case). చూ. పర్యా. కవచు. చేపు మీది చర్మపుతిత్తి. చూ. చిత్రం 124.1 (కో. 9,17).

కైకలం : పర్యా. కూలి. కూలిపని; దివభత్యం (తె. 11, 17, 29).

కైకలవాడు : ఉ. కైకలోడు. చూ. పర్యా. కూలివాడు. పనివాడు. దినభత్యం తీసుకొనేవాడు (తె. 29).

కైంచి : ఉ. కైంచి. చూ. రూ. కంచి (తె. 6, 7, 25; రా. 7, 14).

కైంచికమాను : ఉ. కోంచికమాను. చూ. పర్యా. ముక్కోణమూర్చి. త్రిభుజాకారంలోఉండే ఆర్చి. చూ. చిత్రం 234 (తె. 9, 25, 28, 30).

కైతుండు : గోడమీదినుంచి చూడవలకు పరచిన పంచ వాసం (రా. 2.)

కైపిడిగోడ : ఉ. కైపీడుగోడ. రూ. చెయిపిడిగోడ. చూ. పర్యా. పిట్టగోడ. మిద్దెపై అంచులదగ్గర, బట్టీ మళల పక్కన, కట్టే పల్చని పొట్టిగోడ. చూ. చిత్రం 23.2 (కో. 49; రా. 1, 2, 4, 6).

కైలు[1] : చూ. పర్యా. చీల[1]. మొనగల ఇనప లేక కొయ్యముక్క (కో. 27).

కైలు[2] : (బ. కైళ్ళు). కత్తెర మూలల్లోని అరుకు (కో. 50)

కైలు[3] : కూలి, (తె. 34).

కైలుగడ్డి : ఉ. ఖైలుగడ్డి. కళ్ళంలో సరిగ్గా నలగక కొద్ది పాటి గింజలు మిగిలిఉన్న గడ్డి. ఇంటి కప్పుమీద వేస్తారు (కో. 32).

కైవారం[1] : ఉ. కవారం. పర్యా. వల(యం). గుండ్రటి వస్తువుల చుట్టుకొలత, వరిధి; చుట్టుకొలత కొలిచే పాధవం (కో. 3, 5, 9, 11, 17, 25, 26, 29-34, 36-38, 44, 45, 47, 49, 50; తె. 1, 3, 5, 6, 13, 41-43; రా. 7, 12, 14, 16, 21).

కైవారం[2] : చూ. పర్యా. అడుగుబద్ద. వడ్రంగులువాడే అడుగు పొడుగున్న కొలబద్ద (కో. 38; రా. 17).

కైవారమిల్లు : చూ. పర్యా. చుట్టిల్లు. గుండ్రటి ఇల్లు. చూ. చిత్రం 4 (రా. 11).

కైవారంబావి : చూ. పర్యా. గోలబావి. గుండ్రటి చుట్టు గోడగల బావి. చూ. చిత్రం 282 (కో. 48).

కైవారంమొద్దు : చూ. పర్యా. గానిగకట్టె. గానుగ రాతిని తగిలించే కొయ్యదూలం. చూ. చిత్రం. 54.2 (రా. 22).

కైవు : పోటీపెట్టడానికి వాడే సన్నటి, పొట్టి, గట్టి వాసం. (రా. 3).

కొక్కిసేల : దూడం చివర ఎల్లవపీటను బిగించే ఇనప కమ్మి (కో. 28).

కొక్కి[1] : చూ. పర్యా. చెవు(కట్టు)[3]. గోడలో బిగించే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1 (తె. 8-11).

కొక్కి[2] : బ. కొక్కిలు. రూ. కొప్పు. చూ. పర్యా. చెవి[1]. గిలకకు రెండు వైపులా ఆధారంగా నిలపబడిన చిన్న కొయ్యముక్క. చూ. చిత్రం 294.4 (తె. 39).

కొక్కు : ఉ. కుక్కు. రూ. కొక్కెం[1](4), కొక్కెం. కొంకెం. చూ. పర్యా. గద్దగోరు. కిటికి రెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం. ఒకవైపు వంగి ఉంటుంది. చూ. చిత్రం 208 (రా. 15, 18, 21).

కొకుక్క[1] : చూ. రూ. కొక్కి[2] (తె. 5, 36).

కొకుక్క[2] : పందికొప్పు (రా. 18).

కొక్కెం[1] : (బ. కొక్కేలు). (1) ఉ. కొక్కెం. పర్యా. కడ్డెం[2], కొంకి[2]. గలిత, మొల్ల. గద్దగోరును తగిలించే వలయం. చూ. చిత్రం 208.1 (కో. 6, 12, 13, 16, 17, 47). (2) చూ. పర్యా. నాగవాసం[1]. గొళ్ళెం తగిలించడానికి వీలుగా దర్వాజాకమ్మిలో బిగించిన ఇనపకొండి. చూ. చిత్రం 192.4 (కో. 42, 45, 47). (3) చూ. పర్యా. చింతకాయ. గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనప కడియం (కో. 45 46; తె. 4). (4) చూ. రూ. కొక్కి (కో. 6, 28).

కొక్కెం[2] : చూ. పర్యా. చెవు(కట్టు)[3]. గోడలో బిగించే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1 (తె. 39).

కొక్కేం : చూ. రూ. కొక్కి (రా. 16, 17).

కొంకి : చూ. పర్యా. గర్జోడు. రాతిగోడలో సందుతప్పించి అటుకుగా వేసినరాయి (తె. 34).

కొంకిరాయి : చూ. పర్యా. బంకిరాయి. పంచలు దించడానికి వీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకొనివచ్చేటట్లుగా దిగించినరాయి. ఈ రాతి ముందుభాగంలో చెక్కబడిన గాడిలో అడ్డవాసాలు వేస్తారు (కో. 32).

కొంకె[1] : చూ. పర్యా. నాగవాసం[1]. గొళ్ళెం తగిలించడానికి వీలుగా దర్వాజా కమ్మిలో దిగించిన ఇనపకొక్కెం. చూ. చిత్రం 192.4 (కో. 33, 37; తె. 19).

కొంకె[2] : చూ. పర్యా. కూను. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (తె. 16).

కొంకె[3] : చూ. పర్యా. కడియం[1](2). వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 54.8 (తె. 15).

కొంకెం : చూ. రూ. కొక్కెం (తె. 1).

కొంచె : పర్యా. కోపు[2], కోను[1](2), గొక్కె, పెచ్చు[2]. రాతిలోని మొనచేలిన భాగం (తె. 41).

కొంచపోవు : క్రి. పర్యా. కొండపోవు. తీసికొనిపోవు (తె. 29).

కొంజా : (1) పర్యా. గంటసూరి, చెప్పు, వాలుసూరు. వాలుగాఉన్న చూరు (కో. 7). (2) చాపాకు దించిన పంచ (కో. 8).

కొట్టడి : ఉ. కొటీము, కొట్టిడి, కొట్టిము, కొట్టీము, (బ. కొట్టడ్లు). పర్యా. ఉగ్రాణంకొట్టడి, కొట్టు(గది), కోతా. గుమ్మాగది, దొంతులగ్ర, సామానగ్ర, సామానుకొట్టడి, సామానుగది. నడుకులు పెట్టుకొనే గది (తె. 29, 36-38, 41, 43, 44; రా. 15-17, 20, 25, 27, 28).

కొట్టం : ఉ. కొష్ఠం. రూ. కొట్టాం, కొట్టారం. పర్యా. సాల. గొడ్లుకట్టేసే తావు. చూ. చిత్రం 319 (కో. 29, 30, 32; తె. 2, 7-9, 11, 12, 14, 15, 17, 29-31, 35-37, 40, 42, 44; రా. 1, 7, 9, 14-16, 19-21.)

కొట్టాం : ఉ. కొష్ఠం. చూ. రూ కొట్టం (కో. 37, 42, 44; రా. 8, 11-13, 18).

కొట్టారం : చూ. రూ. కొట్టం (రా. 24).

కొట్టు[1] : క్రి. చూ. పర్యా. అడ్డవించు(1). కొయ్యసాధన లతో మెల్లగాకొట్టు, వాచు (తె. 13, 15).

కొట్టు[2] : (బ. కొట్లు) చూ. పర్యా. దుంపు[1](1). నరికిన మానుముక్క. గుండ్రంగావాచేది (కో. 12, 16).

కొట్టు[3] : ధాన్యం దాచే పెద్ద మట్టిపాత్ర. చూ. చిత్రం 313 (కో. 49).

కొట్టు[4] : అంకెలవరుసలో ఒకదాని పక్కన మరొకటి గాని ఒకదానిపైన మరొకటిగాని వేర్చే విడివిడి చెక్కల తలుపున్న చట్రం. చూ. చిత్రం 179 (రా. 2).

కొట్టు(గది) : చూ. పర్యా. కొట్టడి. నడుకులు పెట్టుకునే గది (కో. 2, 13, 16-18, 22, 24, 34).

కొట్టుచెక్క : పర్యా. దొంకిగ(1), దోపుడుచెక్క(1), మడిగచెక్క, మలిగ. గాడివర్వాజాలో అమర్చే చెక్క తలుపు. వరసక్రమంలో ఒకదానితర్వాత ఒకటిగా పక్కపక్కని వేర్చవలసినది. చూ. చిత్రం 179.3 (తె. 5).

కొట్టుడుగడ్డి : వట్లు దులిపివేసిన గడ్డి (కో. 28).

కొట్టుపిడి : ఉ. కొట్టాపిడి. చూ. పర్యా. గూటం[2](1). బేల్దారులూ వడ్రంగులూ వాడే కొయ్యసుత్తె. చూ. చిత్రాలు 98, 147 (రా. 3, 4).

కొడతంకర్ర : గానుగచెక్రం జెరగకుండా దిగించే కొయ్య ముక్క (కో. 13).

కొడపానం : చూ. పర్యా. బిందె. పిల్లలతెప్పకొనే లోహ పాత్ర (రా. 24).

కొడవలి : ఉ. కొకివిలి. రూ. కొడేలు. ఆకుకోసే సాధనం. వంపుతిరిగిన కత్తి (కో. 10, 26; తె. 3; రా. 2, 10, 14, 21, 24, 28).

కొడిక : తెల్లటికంకి, నల్లటివి త్తనాలుఉన్న కలుపు మొక్క. ఇనపమొక్కవంటిది. ఇంటికప్పునకు వాడు తారు. దీన్నే 'కొడికి, కొరికి, గుడుగు, గుడుం, గుడువు, గొరిగె' అనికూడా పిలుస్తారు. *Chrozophora rottert*, Klotzch. (తె. 21).

కొడితి : చూ. పర్యా. కచ్చు[1](2). చుట్టుగుచినెల కప్పు కింది చట్రానికి పోతు పెంటి వాసాలను తగిలించే పద్ధతి. చూ. చిత్రాలు 257.3, 258 (రా. 17).

కొడిమేన్ : చర్వాజాపక్కసున్న గోడ (తె. 30).

కొడిశ : ఉ. కొడిశి, కొడిసి, కొడుసు, కొర్సు. రూ. కడిసి. చూ. పర్యా. ఒడిశ (కో. 16, 24; తె. 2–4, 14, 15). తుప్పగా సర్కారుజిల్లాల్లోని కొండప్రాంతాల్లో పెరిగే ముళ్లచెట్టు. ఉష్ణకాలంలో తెల్లనిపూలు పూస్తుంది. డిసెంబరు–జనవరిలలో విత్తనాలు పంటకువస్తాయి. రెండేసి కాయలు గుత్తిగా ఉండి చివరలు కలిసిఉంటాయి. ఆకు పచ్చిఎరువుగాను, ముళ్లమండలు కంచెగాను, పనికి వస్తాయి. బెరడు విషప్రాయమైనది. విత్తనాలు క్రిమి నివారకాలుగా వైద్యంలో వాడబడుతున్నవి. ఎరుపు రంగులుగా ఉండేకొయ్య చాలమన్నికగాను, గట్టిగాను ఉంటుంది. వాసాలు, స్తంభాలు ఈ కొయ్యతో తయారు చేస్తారు. బొమ్మలు, దువ్వెనలుకూడా ఈ కొయ్యతో చేస్తారు. దీన్నే 'అంకుడు, కడిసె, కళింగం, కొడస, కొడిప, కొడిపె(పాల), వొడిస' మొదలైన పేర్లతో పిలుస్తారు. Discous featherfoil, Speckle-barked rafter-wood, *Cleisanthus collinus*, Bth., Lush., *Coraya antidysentrika* Roxb., *Holarhena antidysentrika*, Wall., *Wrightia tinctoria*, Br. (కో. 16, 24; తె. 2–4, 14, 15).

కొడుగు : పర్యా. చూతమట్టి. ఇటికబట్టి బయటపూతకు వాడే ఎర్రమట్టి (రా. 24).

కొడేలు : చూ. రూ. కొడవలి (రా. 3).

కొఱవాలు : ఐ. రెండోపాకికాల్చిన మన్నపురాళ్ళు (రా. 4).

కొంటు : చూ. పర్యా. దుమ్ము. పొల్లు (కో. 5).

కొండ : చూ. పర్యా. కాంకీటు. కట్టుబడికి కావలసిన రాళ్ళు దొరికే గుట్ట (కో. 13, 44; రా. 13).

కొండటంగుడి : చూ. పర్యా. ఇరిడి (కో. 15). కలప నిచ్చే మహావృక్షం. భారతదేశంలోని అనేక భాగాల్లో చాలాఎత్తుకు పెరిగేచెట్టు. ఎండాకాలంలో ఆకులు చాలా ఎరకు రాలిపోయినప్పుడు పుష్పించడం మొదలుపెట్టుతుంది. కలప చాలాగట్టిగా మన్నికగా ఉంటుంది. పడవలను, బండిభాగాలను, తయారు చేయడానికి పనికి వస్తుంది. ముఖ్యంగా వంపుదిరిగిఉండే పరికరాల తయారీకి ప్రశస్తం. పెగూలో దీన్ని 'పింగాడూ' అని పిలుస్తారు. Tanner's Cassia, *Inga xylocarpa*, Sank., *Mimosa xylocarpa*, Roxb., Willd., *Xylia xylocarpa* or *Dolabriformis*, Lush (కో. 15).

కొండతంగేడు : చూ. పర్యా. ఇరిడి. కలపనిచ్చే మహావృక్షం. భారతదేశంలోని అనేక భాగాల్లో చాలాఎత్తుగా పెరిగే చెట్టు. ఎండాకాలంలో ఆకులు చాలావరకు రాలిపోయినప్పుడు పుష్పించడం మొదలుపెట్టుతుంది. కలప చాలాగట్టిగా మన్నికగాఉంటుంది. పడవలను, బండి విభాగాలను తయారు చేయడానికి పనికివస్తుంది. ముఖ్యంగా వంపుదిరిగిఉండే పరికరాల తయారీకి ప్రశస్తం. పెగూలో దీన్ని 'పింగాడూ' అనిపిలుస్తారు. Tanner's Cassia, *Inga xylocarpa*, Sank., *Mimosa xylocarpa*, Roxb., Willd., *Xylia xylocarpa* or *Dolabriformis*, Lush.(కో. 30)

కొండపిక్క : కొండరాతి ముక్క (రా. 10).

కొండపోవు : క్రి. చూ. పర్యా. కొంపపోవు. తీసికొని పోవు (తె. 37).

కొండరాయి : (1) చూ. పర్యా. కనికరాయి. స్ఫటికాలుగా బండలుగా దొరికే ఈ మిశ్రశిల (Metamorphic rock) ఇసక(Sand)లో, 'గ్రేనైట్' (చూ. ఎర్ర కంచురాయి) వంటి అనేక శిలల్లో ప్రధానభాగంగా ఉంటుంది. 'క్వార్జ్' (*Quartz*, Silicon dioxide = SiO_2) అనే సాంకేతికనామంగల ఈరాయి గొప్ప

కాఠిన్యం (= 7) కలది. గాజులాగా మెరిసే ఈ రాయి సాధారణంగా తెలుపు, పసుపచ్చ, గోధుమ, ఊదా, రంగులలో దొరుకుతుంది. 'ఎమెథిస్ట్' (Amethyst) వంటి దీని స్ఫటికరూపాలు ఆభరణ సామాగ్రిగాను, రేడియో పరికరాల తయారీలోను, వాడబడుతున్నవి. 'జాస్పర్' (Jasper) వంటి దీని శిలారూపాలు అలంకరణ వస్తువులుగాను, 'స్ఫటిక శిల' (Rock Crystal) వంటి 'రంగులేని' రకాలు కంటి అద్దాల తయారీలోను ఉపయోగపడుతున్నవి. ఈరాతిపొడి గాజు, సిలికా–ఇటిక మున్నగువాటి తయారీకి, సబ్బు, టూత్ పేస్టు మొదలైన వాటిని శుభ్రపరచడానికి, పనికివస్తున్నది. ఎరుపు, నలుపు, బూడిదరంగుల్లో కూడ దొరుకుతున్న ఈ రాయి నిర్మాణద్రవ్యంగా మంచివాడుకలో ఉన్నది. ఇది తెల్లని తెలుపురంగుది (కో. 45).

(2) ఉ. కొండ్రాయి. చూ. పర్యా. ఉత్తరాతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (కో. 27,31–33,36 38, 41, 42, 44, 48; రా. 1, 24,32).

కొండరౌతు : చూ. పర్యా. ఉత్తరాతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (తె. 19).

కొండి[1] : చూ. పర్యా. గడ్డె. తలుపు రెక్కలను మూస్తూ కలిపిఉంచడానికి వాడే కొయ్యముక్క (తె. 35; రా. 3, 11, 24).

కొండి[2] : చూ. పర్యా. కొక్కెం. గద్దగోడను తగిలించే వలయం. చూ. చిత్రం 208.1. (తె. 13; రా. 2,25, 28).

కొండి[3] : చూ. పర్యా. గళీత. తలుపులు మొదలైనవాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం. చూ. చిత్రం 194.3 (తె.7).

కొండి[4] : చూ. పర్యా. కటియం[1](2). వంచిన ఇనపచువ్వ. చూ. చిత్రం 54.8 (తె. 13).

కొండి[5] : రూ. కొండెం. తెపులోని రేకు, లేక గుడ్డచుట్టను తిత్తినుంచి బయటకునెట్టే గుండీ. చూ. చిత్రం 124.4 (తె. 30).

కొండి[6] : (ఐ. కొంప్లె). చూ. పర్యా. తూము[1]. పారమొదలైన సాధనాలకు కామను దూర్చడానికి వీలుగా చాలచిన కవ్వం (తె. 40).

కొండి[7] : చూడుకుట్టుబడ్డ చివరి వంగినభాగం (రా.22).

కొండికర్ర : మోటబావి గిలకదగ్గరి పంగబించిన కొయ్య (కో. 16).

కొండిచేకు : ఆంధ్రప్రాంతంలో దొరికే నానిరకం చేపు. ఈ చెట్టుకొయ్యకు ముడి ఎక్కువ. కన్నే 'నైజాంచేకు' అనికూడా అంటారు. చూ. చేకు (కో. 46).

కొండీ[1] : (ఐ. కొండీలు, కొంప్లె). చూ. పర్యా. చింతకాయ. గానుగదూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనప కొక్కెం (తె. 4, 14, 31; రా. 24).

కొండీ[2] : చూ. పర్యా. గడ్డం[2]. పోటువాసంలోని మొన చెక్కిన భాగం. చూ. చిత్రాలు 259.1, 260.4 (కో. 16).

కొండె[1] : ఉ. కొండి. (బ. కొండెలు). చూ. పర్యా. నాగవాసం[1]. గొళ్లెం తగిలించడానికి వీలుగా దర్వాజా కమ్మిలో బిగించిన ఇనపకొక్కెం. చూ. చిత్రం 192.4 (కో. 41, 43, 44, 50; తె. 22; రా. 3, 11, 24).

కొండె[2] : (బ. కొండెలు). చూ. పర్యా. పంగ. కొయ్యకు సహజంగా ఉన్న పాయ. చూ. చిత్రం 156.4 (తె. 27).

కొండె[3] : చూ. పర్యా. కుని. నేలమీద ఆనుతూ ఒంటి రెక్క తలుపు తిరగడానికి తోడ్పడే తలుపు పట్టెలోని చెక్కబడిన భాగం. చూ.చిత్రం 177.1 (రా. 11).

కొండెదూలం : ఉ. కొండి–.గుజ్జులమీది చిన్నదూలం. (కో. 1,2).

కొండెం : చూ. రూ. కొండి[5] (కో. 17).

కొండె[1] : చూ. పర్యా. జిల్ల. ఆకుపెంకు కప్పులున్న ఇళ్ల చూరు జారకుండా వాసాలచివర వేసిన బెజ్జంలో బిగించిన కొయ్యముక్క. చూ. చిత్రం 276.7 (కో.16).

కొండ్రై 2 : రూ. కొండ్రి. చూ. పర్యా. గద్దగోపు. కిటికీ రెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం. ఒక వైపున వంగిఉంటుంది. చూ. చిత్రం 208 (రా. 25).

కొండ్రాయి 1 : చూ. పర్యా. ఏరురాయి. సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of Lime, Lime stone:$CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో భిన్నలక్షణాలతో మిళ్ళితంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీరభాగాల్లోఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్రతాపపీడనాలవల్ల మొదట ఈరకంరాయిగా మారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble = చూ. ఏరురాయి)గా పరిణమిస్తుంది. ఏకరకాలుగాఉంటే ఈరాయి శుద్ధత స్వభావ లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్‌స్పార్ కాల్సియంలో సగంమాత్రమే (= 1) దీనిలున్నది. జిగటగాఉంటే ఈరాతి ఏకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉంటే ఏకాలను కాల్చి సున్నాన్ని, తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతిరకాలు గాజు, పళ్ళు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైన తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగాఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎఱుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్ల కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణపామగ్రిగాను, ఎక్కువగా వాడుకలోఉన్నాయి. మర్ద, సున్నం ఈరాతి జాతికి చెందినవే. ఈరాయి చాకలేట్ రంగుది (రా. 8).

కొండ్రాయి 2 : చూ. పర్యా. ఎఱ్ఱకంచురాయి. భూమి ఉపరితలంమీద పర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠిన శిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోతాదైన ఆకృతులతో పొరలేర్పడని ఈజాతి పేలుడురాయి (Igneous rock) ఫెల్‌స్పార్ (చూ. గుంటురాయి), క్వార్ట్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడింది. వీటిలో మొదటిరెండింటి ఎక్కువ పాళ్ళలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్న్‌బ్లెండ్ (చూ. కంబుపోలేరాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడ దీంట్లో కొద్ది పాళ్లలో కనిపిస్తాయి. ఈ జాతిరాళ్లు పర్వత శ్రేణుల మధ్యభాగంలో పొడుచుకొని వచ్చి గండశిలలాగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేకవిధాలుగాఉండే ఈ కఠినశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (కో. 25).

కొండ్రాయి 3 : చూ. పర్యా. మెట్లంగి 2. దీన్నేనల్లరాయి అని కూడా పిలుస్తారు. ఇది ఫెల్‌స్పార్ (చూ. కండెరాయి) ప్రధానంగాఉండి, క్వార్ట్జ్ (చూ. కనికరాయి) అసలు లేకుండానో లేక అత్యల్పంగానోఉన్న ఒకరకం పేలుడురాయి (Igneous rock). ఇది 'మాఫ్బుల్' (చూ. నాపరాయి) జాతికిచెందిన శిల. సాధారణంగా నలుపు, ముదురుబూడిదరంగుల్లో దొరుకుతుంది. సాంకేతికంగా దీన్ని డోలెరైట్ (Dolerite) అని పిలుస్తారు. చాలా కఠినంగా, దృఢంగా ఉండే ఈ రాతిని గృహనిర్మాణానికి, రోడ్లు వేయడానికి వాడతారు (రా. 8).

కొండ్రాయి 4 : చూ. పర్యా. ఎఱ్ఱరాయి 2. ఇది 'క్వార్ట్జ్' (చూ. కనికరాయి) జాతికిచెందిన మిశ్రశిల (Metamorphic rock). తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల ఇసక (Sand), ఇసకరాయి (Sand stone = చూ. ఉన్కెరాయి)గా మారి, తర్వాతి పరిణామదశలోఉండి సాంకేతికంగా 'క్వార్ట్‌జైట్' (*Quartzite*) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలోఉన్నది. ఇది చాలా వన్నెల్లో దొరుకుతుంది. ఇది తేనెరంగుగల రాయి (రా. 13).

కొండ్రి : చూ. రూ. కొండ్రై 2 (తె. 4).

కొండ్లసుత్తె : మేకులు పీకడానికి వాడే సుత్తె (తె. 21).

కొత్త : నయాపైస (తె. 30).

కొద : చూ. పర్యా. గాడి 2(1). చెక్కలమీద ఉలితో తీసిన సన్నటి కాలవ (కో. 10).

కొన : చూ. పర్యా. కొస. దూలం చివరిభాగం (రా. 15, 17, 18).

కొనవాసం : పర్యా. కొసవాసం. చిట్టిచివరి వాసం (తె. 36).

కొన్ను : పర్యా. వగ్గె. పలుపు ముడివేయడానికి వీలుగా కాడికి ఏగించిన ఇనపకొక్కెం (రా. 30).

కొపారం: చూ. రూ. కపారం (కో. 12).

కొపిర[1] : ఉ. కొపిరి. రూ. కొప్పెర[3]. చూ. పర్యా. కొప్పు[1] ఇంటికప్పుపైనున్న మొనదేలిన భాగం (కో. 11, 33, 37, 40, 45).

కొపిర[2] : (బ. కొపిల్లు). పర్యా. ఉబ్బ. ఎల్లవ[1]. పెచ్చు[1], పొక్కల్లు, మిచ్చిమి. కట్టుబడిలో పొడుచుకొనివచ్చిన రాతిముక్క (రా. 5, 6, 12).

కొపిర[3] : (బ. కొపిల్లు). మొగరంరూపంలోఉన్న గ్రామ దేవత కొప్పు (కో. 48).

కొపిరార్చి : (కొపిర+ఆర్చి). చూ. పర్యా. తమల పాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగాఉండి, పైచివర మొనదేలిఉండే ఆర్చి.చూ. చిత్రం 232 (కో.38).

కొప్పు[1] : పర్యా. కప్పరి, పెచ్చు[2], కూసు[1], కొపిర[1], పిలక[1], సిగ. ఇంటికప్పుపైనున్న మొనదేలిన భాగం (కో. 9, 12, 14–19, 21, 23, 32, 34, 38, 41, 42, 44; తె. 1, 2, 4, 6, 14, 15, 23, 24; రా. 1, 7).

కొప్పు[2] : పర్యా పిలక[2]. ఆర్చిలో. నాభిరాయిని బిగించే ప్రదేశం (తె. 17).

కొప్పుకర్ర : చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసే కర్ర. చూ. చిత్రం 15.7 (కో.31).

కొప్పుకర్రగుజ్జు : చూ. పర్యా. కొమరగుజ్జు. వెనుగాడిని మోసే పెద్దగుజ్జు. చూ. చిత్రం 248.5 (కో. 29).

కొప్పుగర్రపీట : చూ. పర్యా. కొమరపీట. కొమరమీది పీట. చూ. చిత్రాలు 248.6. 264.3 (తె. 5 ,23).

కొప్పునూరుబండ : కొప్పునూరు ప్రాంతంనుండి వచ్చే చలువరాయి. (చూ. ఎఱ్ఱరాయి = Marble) (తె. 40).

కొప్పుసీల : వాసాలను మూలాలను దిగించే కొయ్యమేకు (కో. 29).

కొప్ప : ఆర్చిమూసిపట్టును ఆధారంగాఉన్న స్తంభానికి చుట్టూ పేర్చిన రాతిగుట్ట (తె. 9).

కొప్పెర[1] : చూ.రూ. కొపిరి, కొబ్బెర, గొబ్బెరి (తె.27).

కొప్పెర[2] : ఆముదగ్గర ఏదీ చేసేటప్పుడు తక్కువున్న ఉన్ని శాలవ (తె. 37).

కొప్పెర[3] : చూ. రూ. కొపిర (తె. 42).

కొబ్బరి : ఉ. కొపురి. రూ. కొప్పెర, కొబ్బెర, గొబ్బరి. పర్యా. ఔంకాయ. చాలాఉపయోగకరమైన పొడుగాటి చెట్టు. కలపను దూలాలకు, దంకులకు వాడ్తారు. కాయలు తినడానికి, ఆకు కప్పుటకు పనికివస్తాయి. కొబ్బరినూనె,ఉప యోగకరవస్తువులు. *Cocos nucifera*. W.I.(కో.1, 6, 9, 10, 14,15,18,19,23,25,26,30,32,35,39; తె. 2,3,6,9,11,12,22,23,26,30,36,41,43,44).

కొబ్బెర : చూ. రూ. కొబ్బరి (కో. 2; తె. 5,7,29,38).

కొమర : (బ. కొమర్లు, కొమరేలు.కొమ్రలు).ఉ కొమ. కొమిర, కొమిరి, కొమిరె, కొమెర, కొమెరి, కొమెరు, కొమెరె, కొమ్ర, కొమ్రె, కొవిరె పెద్దదూలాంమీద పిల్లదూలాన్ని నిలిపే కొయ్యముక్కలు. చూ. చిత్రం 264.2 (కో. 2–4, 9–11, 13, 15,16,18–20,23, 24,26–30,32, 34; తె. 2–3,5,6,8–12,14,15,17, 18, 21–27,29–35,39; రా. 8,14,21,27,30,31).

కొమరకాలు : చూ. పర్యా. కొమరకొయ్య. కొమరగా వాడిన కొయ్య. (కో. 14).

కొమరకొయ్య : ఉ. కొమరుగొయ్య, కొమరుకొయ్య.రూ. కొమెరకొయ్య, కొమ్మరగొయ్య. పర్యా. కొమరకాలు, కొమరబడితె, కొమరుగర్ర. కొమరుగా వాడిన కొయ్య (కో. 8,11,15,25; తె. 1, 35,38; రా. 10,12,13).

కొమరగుజ్జు : ఉ. కొమరె_.రూ. కవరుగుజ్జు. పర్యా. కొప్పుకర్రగుజ్జు, నటంగు, మేలుగుజ్జు, వెనుగాడిగుజ్జు, వెనుబద్దగుజ్జు, వెన్నుగుజ్జు, వెనుగాపిని మోసే పెద్దగుజ్జు. చూ. చిత్రం 248.5 (కో. 11,27,36,37,41,44,49; తె. 6).

కొమరదూలం : చూ. పర్యా. కుంటమూలం. గోడమీది నుంచి దూలంమీదికి వేసే మరో చిన్నదూలం. దీనిమీద గుజ్జులు విగిస్తారు. చూ. చిత్రం 249.1 (కో. 2,11).

కొమరపని : పర్యా. బ్రాందుపని. కొమర్ల నాటడం (కో. 3).

కొమరపీట : రూ. కొమిరపీట, కొమెరపీట. పర్యా. ఎనుగర్రపీట, కొప్పుగర్రపీట, కొమరబల్ల. కొమర మీది పీట. చూ. చిత్రాలు 248.6, 264.3 (కో. 19 20,26, 29, 31,32,44,49).

కొమరచిడితె : చూ. పర్యా. కొమరకొయ్య. కొమరగా వాటినకొయ్య (కో. 17).

కొమరబల్ల : చూ. పర్యా. కొమరపీట. కొమరమీది పీట. చూ. చిత్రాలు 248.6, 264.3 (కో. 2,16).

కొమరిల్లు : పర్యా. కోరిల్లు. కొమరలు నాటిన పూరిల్లు. చూ. చిత్రం 8 (కో. 17).

కొమరుగర్ర : రూ. కొమిరెకర్ర. చూ. పర్యా. కొమర కొయ్య. కొమరగా వాడిన కొయ్య (కో. 16).

కొమిరపీట : చూ. రూ. కొమిరపీట (తె. 5,23).

కొమిరెకర్ర : చూ. రూ. కొమరుగర్ర (కో.5)

కొమెరకొయ్య : చూ. రూ. కొమరకొయ్య (కో. 29; తె. 36).

కొమెరగోడ : ఉ. కొమ్రె_.చూ. పర్యా. చెన్న(గోడ). చుట్టుగోరంమీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్కగోడ. చూ. చిత్రాలు 17.5, 247.3 (తె. 12; రా. 14).

కొమెరపీట : చూ. రూ. కొమరపీట (తె. 17,30,31,34).

కొంప : చూ. పర్యా. ఇల్లు. కాపురంఉండే కట్టడం (కో. 19,26; రా. 11).

కొమ్మ : పర్యా. నత[2]. చెక్క_మీద చెక్క_న తీగె(తె. 5).

కొమ్మరగొయ్య : చూ.రూ. కొమరకొయ్య (తె. 2).

కొమ్మి : ఉ. కొమ్ము: మైదానాల్లోని అడవుల్లో పొదగా పెరిగే చెట్టు. సువాసనగల పూలతో గుడుసుగా తళతళ లాడే ఆకులతో సంవత్సరం మొత్తం పచ్చగా కని పిస్తుంది. ఆకులు ఎండబెట్టినప్పుడు నల్లబడుతాయి. కొయ్య గోధుమవన్నెలోఉండి గట్టిగాను, తేలికగాను ఉంటుంది. దీని చువ్వలను గాడెల్లడానికి ఉపయోగిస్తారు. *Chomelia asiatica*, O. Kze; *Stylocoryne webera*, W. & A., *Webera corymbosa*, Willd. (కో. 25,29).

కొమ్ము[1] : పర్యా. చెవి. ఇటికచ్చును పట్టుకోడానికి పెట్టిన పిడి (తె. 5,7).

కొమ్ము[2] : పర్యా. చిమ్ము[3]. పెంకాముగోడ చివరిఅంచు (తె. 15, 30).

కొమ్ముసుత్తె : రాతి పనివాళ్ళు వాడే ఒక రకం సుత్తె (తె. 38).

కొమ్ముపెండె : గరిసెలమీద అల్లిన పెండె (రా. 9).

కొమ్రాకొట్టు : కొమరగుజ్జులోని ఒక్క_ కొయ్య (కో. 16).

కొయ్య[1] : ఉ. కొయ్యి. కలప, కర్ర; చెరుకుతీసిన చెట్టు బోదె (కో. 9, 10, 12, 13, 18, 20, 21, 23, 29, 30, 32, 33, 37, 38, 42_49; తె. 1, 3, 7, 13_22, 25, 26, 29, 30, 33, 34, 43, 44; రా. 4, 7, 10, 13).

కొయ్య[2] ; చూ. పర్యా. కట్టె[1](1). సుత్తెపిడి (కో. 47).

కొయ్య[3] : చూ. పర్యా. మోటి(1). చూపుకు ఆధారంగా గోడమీద నిలిపిన కర్ర. చూ. చిత్రం 276.13 (తె. 19).

కొయ్యకాలు : పంట కోసిన తర్వాత మిగిలే మొదలు (తె. 33).

కొయ్యచిలుకు : చూ. పర్యా. అర్దండి. కిటికీ రెక్కలను మూసి ఉంచే గడియ (కో. 43).

కొయ్యచెక్క : ఇటిక కోతకు పచ్చిటికను చెక్కడానికి వనికివచ్చే కొయ్య కత్తి. దీన్నే 'కట్టె' అనికూడా పిలుస్తారు (కో. 37).

కొయ్యతాపి : చూ. పర్యా. చెక్కతాపి. చెక్కతో చేసిన తాపి. గరుకుగాడున్న చోట్లను చదరం చేయడానికి వాడేది (కో. 38, 41, 43, 44).

కొయ్యతుండు : పర్యా. దిమ్మ[1] (2), ముద్దర, మొద్దు[4]. అచ్చుగా వాడే కొయ్యదుంప (రా. 9).

కొయ్యదిండు : చూ. పర్యా. దోనె(కొయ్య). అచ్చు పోసిన పచ్చి పెంకును వంచే సాధనం. చూ. చిత్రం 81.5 (రా. 9).

కొయ్యదిమ్మిస : చూ. పర్యా. ఎట్టెదిమ్మిస. కొయ్య దిమ్మగల దిమ్మిస. చూ. చిత్రం 144 (కో. 41; రా. 8).

కొయ్యపార : చూ. పర్యా. కట్టెపార. ఇనప రేకుపై దిదులు పల్చని చెక్కను విగించిన పార (కో. 1).

కొయ్యబండ : ఇటికమందానికి అచ్చుమధ్యలో వేసే కొయ్య ముక్క (కో. 47).

కొయ్యమెట్టు : పర్యా. చెక్కతంతె, చెక్కమెట్టు, దబ్బి సిడి. కర్రలతో కట్టిన మెట్టు (కో. 28).

కొయ్యమేకు : కర్రలతో చేసిన సీల (కో. 30).

కొయ్యరోలు : పర్యా. గాసు[2]. రోలుగావాడే కొయ్య దిమ్మ (కో. 11).

కొరడబండ : చూ. పర్యా. కడపబండ (1). దర్వాజా చట్టంకింద బేసుమెంటుపైన గడపగా వేసే రాయి (తె. 43).

కొరడా(కర్ర) : చూ. రూ. దోనె(కొయ్య). అచ్చు పోసిన పచ్చి పెంకును వంచే సాధనం. చూ. చిత్రం 81.5 (కో. 13, 20).

కొరవడి : మిగిలిపోయిన, మిగిలిన (రా. 1).

కొరుకు : చూ. పర్యా. సందు[1](1). రాళ్ళ వరసల మధ్యనున్న స్థలం (రా. 8).

కొరుకుడు : గోడలోకి దొన్నిన దంతులు మొదలైనవాటికి రంగు వేయకపోతే కాలక్రమాన వచ్చే చారలాటి గుంటలు. తాపుపూస్తే ఈ లోపం రాదు (కో. 41).

కొరుట్రాయి : చూ. పర్యా. అడుగురాయి[1] (1). ఇంటి నేలమీద పరిచే పల్చనిరాయి. చూ. చిత్రం 46 (రా. 6).

కొరుడురాయి : చూ పర్యా. గడ్డి. రాతిస్తంభాలకింద ఆధారంగాను, అలంకారంగాను పెట్టే మలిచిన రాచపీట. చూ. చిత్రం 221.3 (రా. 2).

కొర్రలు : ఐ. ఇండ్లకప్పుమీద పరవబడే ధాన్య విశేషం. Millet, *Panicum italicum*, Heyne, Rox. (కో. 37; తె. 37; రా. 28).

కొర్రముట్టు : పర్యా. పనిముట్టు, సామగ్రి, సామాను. పనులు చేయడానికి వాడే పరికరం (కో. 40, 44, 45, 47; రా. 2).

కొర్రు : (ఐ. కొర్లు). చూ. పర్యా. దుంకు[1] (1). కొయ్య ముక్క (కో. 15, 17).

కొల : చూ. రూ. కొలత (కో. 3, 9).

కొలత : ఉ. కొల్త. రూ. కొల. పర్యా. ఉసులు, పట్టు దల, పాది[3], పరిమాణం (కో. 21, 22–28, 30–35, 41, 43; తె. 4, 6, 9, 12, 13, 16; 19, 20, 29, 30, 35, 42–44; రా. 2, 15, 18, 20–22, 28, 32).

(కొలత)కుండ : చూ. పర్యా. పర[1]. సున్నం, గులక, మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (తె. 29, 44).

కొలతట్ట : ఉ. కొల్తట్ట. చూ. పర్యా. పర[1]. సున్నం, గులక, మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (కో. 11).

కొలతతొట్టి : చూ. పర్యా. పర[1]. సున్నం, గులక, మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (కో. 8).

కొలబట్ట : చూ. పర్యా. పర[1]. సున్నం, గులక, మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (కో. 31).

కొలసాలు : డొల్లుమిద్ది కప్పుకింది వాసాలు (కో. 1).

కొలాబ : చూ. పర్యా. గలీత. తలుపులు మొదలైన వాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం. చూ. చిత్రం 194.3 (తె. 11).

కొలిమి : మంచుతున్న పెద్దకుంపటి (కో. 36; తె. 4; రా. 28).

కొలుసుడు : కొలత. కొలగారం (తె. 31).

కొల్తట్ట : కొలతకువాడే తట్ట (కో. 11).

కొల్తపెట్టె : చూ. పర్యా. పర[1]. సున్నం, గులక, మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (తె. 38).

కొల్లా : చూ. పర్యా. బిడ[3]. ధాన్యం నిల్వచేసే పెద్ద పట్టిపాత్ర. చూ. చిత్రం 306.1 (కో. 10).

కొల్లాం : చూ. పర్యా. తట్ట. పెదుపు మొదలైనవాటితో అల్లిన పెద్దబుట్ట (కో. 49).

కొల్లి : కాల్చిన సున్నపురాళ్ళ కుప్ప (రా. 24).

కొశకి : లోపల కళాయిచేసిన ఇత్తడిపాత్ర (రా. 5).

కొశ్శపుబిండ : చూ. పర్యా. కల్లీ. సున్నంకోసం కాల్చిన తర్వాత మిగిలిన రాయి (రా. 23).

కొశ : పదుమ (తె. 28).

కొస : పర్యా. కొన, కోపు[1], బాజు[3] (1). ముక్కె[1] (1). మూతి[2] (1). మోటు[1] (1). దూలం చివరిభాగం (కో. 30; తె. 31; రా. 22).

కొసపట్టె : కుసిఉన్నవైపు గల తలుపుపట్టె (రా. 11).

కొసవాసం : చూ. పర్యా. కొనవాసం. చిట్టచివరివాసం (తె. 15).

కోచు : క్రి. చూ. పర్యా. తరుము. కోయు (రా. 10).

కోంచిగూడు : చూ. పర్యా. కమానుగూడు. త్రిభుజాకారంలోడుండే గూడు. చూ. చిత్రాలు 210, 212, 213 (తె. 8, 9).

కోటు : (<ఆం. Coat). పూతవరస (తె. 3. 13, 15, 30, 32, 36, 37, 40, 42, 43; రా. 7, 10).

కోతా : (< హిం). చూ. పర్యా. కొట్టడి. సరుకులు పెట్టుకునే గది (తె. 10, 11).

కోడికట్టె : చూ. పర్యా. కోడిపీట. ఒక రకం రెంపు నగల బండికి డొంకి మొద్దుకింద వేసిన పట్టె (రా. 11).

కోడిగుడ్డుగూడు : చూ. పర్యా. బాదంగూడు. అండాకారంగాడున్న గూడు (కో. 39).

కోడిగుండైరాయి : చూ. పర్యా. ఎర్రమొరం. సాంకేతికంగా 'సున్నపురాయి' (Calcite, Calcium spar Carbonate of lime, Lime stone : $CaCO_3$, అనబడే ఈ శిలాజాతి భిన్న రూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీర భాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్రతాపపీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగా మారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble= చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత, స్వభావ లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (= 3) దీనికున్నది. జిగటగా ఉండే ఈ రాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని, తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు మొదలైన వాటి తయారీలో

పనికివస్తాయి. ఇది శుద్ధంగాఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికిచెందిన చాలారకాలు ఇళ్ల కట్టడంలోను, రోళ్లు వేయడంలోను, అలంకరణ సామగ్రిగాను, ఎక్కువగా వాడుకలోఉన్నాయి. సుద్ద, సున్నం, ఈ రాతి జాతికి చెందినవే. కోడిగుండె లాగా నలుపుగలిసిన ఎరుపురంగులో ఉన్నందున ఈ రాతికీపేరు వచ్చింది (రా. 32).

కోడిగ్రె : ఉయ్యాలగొలుసులను తగిలించే కొక్కెం (రా. 24).

కోడిచీల : బండిఇరుసుకు తగిలించే చీల (రా. 5).

కోడిచ్చు : క్రి. చూ. పర్యా. ఒరేయు. ఇటుకలను నిలువున పేర్చు (తె. 24).

కోడిజాబు : చూ. పర్యా. కోళ్లగూడు(1). కోళ్లనుదాచే పెద్దబుట్ట (రా. 13).

కోడిపట్టె : (1) చూ. పర్యా. కోడిపీట. ఒకరకం రెండు నగలబండికి డొంకిమొద్దుకింద వేసిన పట్టి (కో. 42, 44; తె. 22. 23). (2) చూ. పర్యా. పర[2]. బండి పరంసుండి నొగమానుమీదికి బిగించిన పట్టె (కో. 47).

కోడిపీట : (1) పర్యా. కోడికట్టె, కోడిపట్టె, కోసంపీట. ఒక రకం రెండునగల బండికి డొంకిమొద్దుకింద వేసిన పట్టె (కో. 33; తె. 27; రా. 8, 13). (2) చోనె మొద్దుమీద, పరంకిందఉండే పీట (రా. 16,19, 20).

కోడు : క్రి. చూ. పర్యా. జల్లించు. జల్లెడపట్టు (తె. 36).

కోడ్డేర : 'కోడరి, కోడారి, కోడారె' అనికూడా పిలవబడే ముళ్లమొక్క. ముళ్లకర్రను దర్వాజామీదఉంచితే ఏబ్బులురావని నమ్మకం. Thorny Blue-druped Featherfoil, Spinous Kino tree, *Bridelia retusa*, Lush., Spreng., Willd. (కో. 31).

కోడ్లయిలు : చూ. పర్యా. కోళ్లగూడు(2). కోళ్లను దాచే మట్టికట్టడం (తె. 36).

కోణం : రూ. కోనం. రెండుభుజాలు కలిసిన మూల (కో. 28, 32, 47).

కోండ్లకమాను : చూ. పర్యా. పళ్లార్చి. పక్కా ఛాగాలు, వంపులొంపులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (రా. 27).

కోత : నడుము (తె. 6).

కోతచెక్క[1] : ఇటీకచ్చుకు మిగిలినమట్టిని వేసే చెక్క (కో. 18).

కోతచెక్క[2] : చూ పర్యాం, రేపడు(పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చనిచెక్క. దంపులకు మధ్య బిగించేది. చూ. చిత్రం 268. 1 (తె. 7).

కోతచ్చు : రెండుగదుల ఇటీకఅచ్చు (కో. 47).

కోతతాపి : చూ. పర్యా. ఎదురాకుతాపి. సన్నగా, పొడుగ్గా, కోలగాఉండే రేపుగల చిన్నతాపి. సన్నని పనులకు వాడేది. చూ. చిత్రం 85 (కో. 2, 18).

కోతదబ్బ : చూ. పర్యా. ఉంతేలు. అచ్చుపెంకును కోయడానికి కుమ్మర్లువాడే విల్లువంటి సాధనం. పెదుసుదిద్దకు తిగను కట్టి చేస్తాడు. చూ. చిత్రం 81.3 (కో. 44).

కోతపెంకు : చూ. పర్యా. పక్కాకూన. కూనసుంచి పగలగొట్టి తీసిన సగభాగం (తె. 6).

కోతరాయ : (బ-. రాల్లు). చూ. పర్యా. బాటు, బింగ (రాయి), మోరరాయి[3]. రాతిపలకల ముఖాలకు మెరుగు పెట్టడానికి వాడే కఠినమైన రాయి (కో. 26).

కోతిగూడుకమాను : చూ. పర్యా. పళ్లార్చి. పక్కాఛాగాలు వంపులొంపులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (తె. 10).

కోతిపట్టి : గదిగోడలకు సరిగా పైకప్పుమీద వేసే పట్టి చూ. చిత్రం 16.1 (కో. 2).

కోతిముక్కురాయి : చూ. పర్యా. తొక్కుడు[1]. గోడకట్టేటప్పుడు మునుముందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొనివచ్చేటట్లు వేర్చిన పెచ్చురాయి. చూ. చిత్రం 159.5 (రా. 5).

కోతిరాయి : చూ. పర్యా. ఒంకిరాయి. పంచలు దించడానికి వీలుగా, అడ్డవాసాలు వేయిడానికి అనువుగా ఇంటి గోడల్లో ముందుకు పొడుచుకొనివచ్చేటట్లుగా చిగించిన రాయి. ఈ రాతి ముందుభాగంలో చెక్కబడిన గాడిలో అడ్డవాసాలు వేస్తారు (కో. 36).

కోనం : చూ. రూ. కోణం (కో. 37, 42).

కోనంపీట : చూ. పర్యా. కోడిపీట. ఒకరకం రెండు నగల బండికి ముద్దుకింద వేసిన పట్టె (రా. 18).

కోను[1] : (బ. కోన్లు). చూ. పర్యా. అవుకర్ర. ఇనపబద్దలను పడకుండా నిలిపిఉంచే పోటీకర్ర (కో. 18).

కోను[2] : కుప్పపుమీద శంఖంలాగా ఉండే భాగం (కో. 20).

కోపార్చి : (కోపు + ఆర్చి). చూ. పర్యా. తమలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగాఉండి, పైచివర మొనదేలి ఉండే ఆర్చి. చూ. చిత్రం 32 (కో. 33, 243).

కోపిన్ : చూ. పర్యా. బొద్దు[3] (1). కప్పు ఎగరకుండా దానిమీద వేసేకట్ట. చూ. చిత్రం 25.4 (తె. 36).

కోపిని : రూ. కోపిరి. ఒకరకం చెట్టు. కలప గృహనిర్మాణంలో పనికివస్తుంది (తె. 12).

కోపినికట్టె : చూ. రూ. కోపిరికట్టె (తె. 12).

కోపిరి : చూ. రూ. కోపిని (తె. 13,15).

కోపిరికట్టె : రూ. కోపినికట్టి. చూ. పర్యా. కర్రకత్తి. లాదుమీద మోది చదును చెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం. 146 (తె. 13).

కోపిరికొట్టు : క్రి. లాదుమీద చెక్కలతో కొట్టు (తె.13).

కోపిరి(గడ్డి) : అరణ్యప్రాంతాల్లో పెరిగే పన్నగడ్డి. పూరిళ్లకప్పుమీద పరుస్తారు (కో. 10,25; తె. 15).

కోపిరిచెక్క[1] : తలవరెక్కలను చొప్పుగావాడే చెక్క (తె. 5).

కోపిరిచెక్క[2] : చూ. పర్యా. కర్రకత్తి. లాదుమీద మోది చదును చెయ్యడానికివాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (తె. 15).

కోపు[1] : చూ. పర్యా. కొన. దూలం చివరిభాగం (కో.35; రా. 21).

కోపు[2] : చూ. పర్యా. కొచ్చె. రాతిలోని మొనదేలిన భాగం (కో. 33).

కోపు[3] : చూ. పర్యా. ఇడిగు. మట్టికుప్ప (తె. 29).

కోపుకమాను : చూ. పర్యా. తమలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగాఉండి పైచివర మొనదేలిఉండే ఆర్చి. చూ. చిత్రం. 232 (తె. 17; రా. 16).

కోపురాయి : చూ. పర్యా. కోసురాయి, కోసురాతు, గూటారాయి, తోకరాయి, లోకరాతు, నాపురాయి, సూదిరాయి[2]. ఒకవైపు కోసుగాఉండేటట్లు మలచబడిన మొనదేరిన రాయి. చూ. చిత్రాలు 161.4, 229.4 (కో. 33).

కోపెన్ : ఉ. కోపిన్. చూ. పర్యా. మగులు. ప్రహరీ గోడమీద ఆకు, మట్టి, రాయి, మొదలైనవాటితో రక్షణ కోసం గోడకంటె వెడల్పుగా పెట్టిన కప్పు. చూ. చిత్రాలు 284.2, 285.3, 286.5 (తె. 7,36).

కోబిన్‌చూరు : (కోబిన్_. < ఆం. Cabin). చూ. పర్యా. అనుగుచూరు. గుండ్రంగాఉన్న చూరు (తె. 42).

కోర్ర[1] : ఉ. కోపు. చూ. పర్యా. దొక్కిన. లోహంతో చేసిన చేద (తె. 29,30,41).

కోర్ర[2] : చూ. రూ. కోల (తె. 8).

కోరడ : చూ. పర్యా. బగ్గపరుపు. వాసాలమీద రాళ్లు పరిచి సున్నంతో అతికివేసిన కప్పు. చూ. చిత్రం 267 (కో. 42).

కోరడి : మట్టిగట్టు (కో. 26).

కోరాటం : పర్యా. మేలాటం, మేలువాటు[2]. ఎక్కువ వాలుగాఉన్న ఆకుకప్పు. చూ. చిత్రం 272 (రా. 31).

కోరాడి : 'కోరడి, కోరణి' అనికూడా పిలవబడే చెట్టు. ఆకు పశుగ్రాసంగాను, వైద్యంలోను వాడ్తారు. ఆవరణలో అందానికి పెంచుతారు. కొమ్మలు కంచెకు, వంటచెరకు

గాను, పనికివస్తాయి. Cupid's Arrow, Flame of the forest, Scarlet Ixora, West Indian Jasmine, *Ixora coccinea*, Linn., Lush. (కో. 26).

కోరా మొక్క : రాతిపుక్క (కో. 11).

కోరాసున్నం : చూ. పర్యా. రాతిసున్నం. సున్నపురాతిని కాల్చి దడ్డాలకెత్తిన సున్నం (కో. 17).

కోరాస్తంభం : పొడుగైన రాతిస్తంభం. (కో. 11).

కోరిల్లు : చూ. పర్యా. కొమరిల్లు. కొమరులునాటిన పూరిల్లు. చూ. చిత్రం 8 (కో. 16).

కోరీ : (< ఆం. Quarry) ఉ. కోరి. చూ. పర్యా. క్వారీ, గని. కట్టుబడికి కావలసిన రాళ్లను తవ్వితీసే లోతైన గుంట (కో. 8, 13, 21, 22, 30, 31, 33, 43; తె. 3, 15, 30).

కోరు[1] : చూ. పర్యా. సపాటం. వాలుగాఉన్న ఆకుకప్పు. చూ. చిత్రం. 319.4 (తె. 3, 7, 15).

కోరు[2] : చూ. పర్యా. వాటం. వాలు (కో. 13, 21).

కోరు[3] : చలసికోట గోడలోని భాగం (కో. 28).

కోరు(పట్టీ) : బంగారపెంపులను ఒకదానికొకటి తగిలించ దానికి వీలుగా పక్కలందుంచిన గాడి (తె. 29, 31).

కోల : ఉ. కోలు, కోఁ. రూ. కోర[2], గోల. చూ. పర్యా. మట్టు. ఎత్తుగాని లోతుగాని చెప్పే పరిమాణం. రెండు గజాల కొలతకలది (తె. 3, 7, 14-16, 29, 32, 41, 42).

కోలకమాను : చూ. పర్యా. ముక్కోణమార్చి. త్రిభుజాకారంలోఉండే ఆర్చి. చూ. చిత్రం. 234 (తె. 34).

కోలం : పేడతో, మట్టితో అలికినపూత (రా. 2).

కోలమేయు : క్రి. చేత్తో అలుకు (రా. 2).

కోలాటంకొయ్య[1] : చూ. పర్యా. గజంబద్ద. గజంపొడు గున్న బద్ద. కొలతలకు, సున్నంపూతను సమమట్టంలో ఉంచేందుకు బేల్దారులు వాడే సాధనం. చూ. చిత్రం 91 (కో. 45).

కోలాటంకొయ్య[2] : కత్తెరకొయ్య (కో. 45).

కోలు : కోణం, సూదిలాగాఉన్న (తె. 29).

కోలుకర్ర : కొలతలకు పనికివచ్చే కర్ర. మట్టిపనివాళ్లు వాడే గజంపొడుగు కర్ర. చిన్న కొలతలను సూచిస్తూ మధ్య మధ్య పొన్నులువేసిఉంటుంది (తె. 39).

కోలెడు : విణ. రెండు గజాల పొడుగైన (తె. 15, 38).

కోళ్లగంప : చూ. పర్యా. కోళ్లగూడు(1). కోళ్లనుదాచే పెద్దబుట్ట (కో. 43, 45, 46, 50; తె. 19; రా. 11).

కోళ్లగూడు : (1) ఉ. కోల్లగూడు. పర్యా. ఊచ, కోడిజాబు, కోళ్లగంప, (కోళ్ల)బొట్ట. కోళ్లనుదాచే పెద్దబుట్ట. (కో. 6, 7, 11, 13, 29, 33, 37, 38, 42; తె. 7, 15; రా. 4, 7, 9, 10, 12, 28). (2) ఉ. కోలగూడు, కోలగూడు. పర్యా. కోడ్డఇల్లు, జాపు[1], మక్కిడు. కోళ్లనుదాచే మట్టికట్టడం (కో. 4, 45, 50).

(కోళ్ళ)బొట్ట : చూ. పర్యా. కోళ్లగూడు (1). కోళ్లనుదాచే పెద్దబుట్ట (కో. 47; రా. 13).

కోవ : చూ. రూ. గోవ (తె. 25).

కోసి : చూ. షర్యా. వంపు. వంగిఉండటం, వంగిఉన్నది (కో. 16).

కోసు[1] : (1) చూ. పర్యా. ఉబ్బు. రాతిలో ఎత్తుగాఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (తె. 19). (2) చూ. పర్యా. కొచ్చె. రాతిలోని మొనదేలిన భాగం (కో. 37).

కోసు[2] : చూ. పర్యా. కంటె[2]. గానుగమొద్దుమధ్య నాటిన మేకు. చూ. చిత్రం 54.3 (తె. 19).

కోసుకమాను : చూ. పర్యా. ముక్కోణమార్చి. త్రిభుజాకారంలోఉండే ఆర్చి. చూ. చిత్రం 234 (రా. 29).

కోసుపుల్ల : పునాది ప్లాను నిర్దేశించడానికి పురికొసగట్టి పాతిన పుల్ల (తె. 21).

కోసురాయి : (1)చూ. పర్యా. కంచురాయి[2]. ఇది దక్షిణ భారతదేశంలో లభ్యపడే 'పేలుచురాళ్ల' (Igneous rocks) జాతికి చెందిన నల్లనిరాయి. అధికంగా లోహామ్లజనితం (Iron oxide)తో ఈ కలిసిన మెగ్నీషియా, సున్నం (Calcium) వంటి ద్రవ్యాలతో ఏర్పడిన దటిన శిల ఇది. దెబ్బతగిలినప్పుడు మోగుతుంది. పెరాగ్జనైట్లవంటి మూలశిలా భేదాలు (Ultrabasic rock types) కల ఈ జాతిరాతిని "చార్నకైట్" *(Charnockite)* అని సాంకేతికంగా పిలుస్తారు. బండలు నింపడానికి, పునాదులు గట్టిపరచడానికి, రోడ్లు వేయడానికి ఈ రాళ్ళను ముఖ్యంగా వాడతారు (కో.37).

(2) చూ. పర్యా. కోపురాయి. ఒకవైపు కోసుగాఉండే ట్లు మలచబడిన మొనదేలినరాయి (కో. 37).

కోసురాతు : చూ. పర్యా. కోపురాయి. ఒకవైపు కోసుగా ఉండేటట్లు మలచబడిన మొనదేలినరాయి (తె. 19).

కౌలచేకట్టు : ముందు కవుల గట్టిన దర్వాజా (తె. 33).

కౌలా : (<హిం. కౌలా) (బ.లాలు). చూ. పర్యా. మూలరాతు. రెండువైపుల చదునుగా చెక్కబడి దర్వాజా పక్కనగాని తక్కిన మూలల్లోగాని కట్టుబడికి వాడబడే రాయి. చూ. చిత్రం 48 (తె. 24,35).

కౌసు : ముందువైపు (రా. 17).

క్వారీ : (<ఆం. Quarry). (బ. క్వారీలు).చూ. పర్యా. కోరీ. కట్టుబడికి కావలసినరాళ్ళను తవ్వితీసే లోతైన గుంట (కో. 8; రా. 28).

క్షేపు : రూ. కేపు. చూ. పర్యా. మందు[1]. రాళ్ళను పగల గొట్టడానికి వాడే పేలుద్రవ్యం (కో. 16).

ఖ

ఖలంపెల్ల : వేలమీదిమంచి రెండడుగుల ఎత్తున బట్టీలో పేర్చిన ఇటిక (తె. 41).

గ

గగ్గ : పొట్ట (కో. 12).

గగ్గలం : ఉ. గగ్గలం. గట్టి, కఠినం (కో. 44. 46).

గగ్గు : చూ. రూ. గొగ్గు (కో. 27).

గగ్గులు : (బ. కంపలు) (రా. 21).

గంగ : ఉత్తర దిక్కు (తె. 35).

గంగమొగపం : చూ. పర్యా. శంకు. శాస్త్రపద్ధతిలో చెక్కిన గృహనిర్మాణానికి ఓంప్రథమంలో ఈశాన్యమూలను పాతే కొయ్య. దీన్ని మంచిరోజున పూజించి పని మొదలుపెట్టారు. చూ. చిత్రాలు 154.2, 155, 156 (తె. 30).

గంగరాయి : బావి అడుగుభాగం పట్టుబడికి వాడే రాయి (తె. 13, 29-31).

గంగాళం : చూ. పర్యా. అండలం. పెద్దరాగిపాత్ర (కో. 28).

గంగిరేణి : రేగి(చూ.) జాతికి చెందిన ముళ్లచెట్టు. దీన్ని 'గంగరేగు, గంగరేసు', అనికూడా పిలుస్తారు (కో. 49; రా. 1).

గచ్చ : పసుపుపచ్చపూలు, గుంత్రంగా లేతబూడిదరంగులో ఉండే కాయలుగల ముళ్ల మొక్క. గుబురుగా పెరుగుతుంది. కాయలు ఆటలకు, వైద్యానికి ఏనికి వస్తాయి. కంప కంచెకు మంచిది. Bonduc, The Fever nut, Physic nut, *Caesalpina bonducella*, Flem; C. *crista*, W. I., *Guilandia bonducella*, Ainsl. (కో. 27; తె. 7).

గచ్చకాయరంగు: లేతబూడిద వన్నె (తె. 7).

ఉ = ఉచ్చారణభేదం(-భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (-దాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

గచ్చకాయరంగురాయి : చూ. పర్యా. ఎర్రమొరం. సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Limestone : $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్న రూపాల్లో, భిన్నలక్షణాలతో, విస్తృతంగా దొరకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీర భాగాల్లోఉండే 'కాల్సైట్' అనేద్రవ్యం తీవ్రతాప పీడనాదులవల్ల మొదట ఈరకం రాయిగా మారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి' 'చలవరాయి' (Marble = చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగాఉండే ఈ రాయి శుద్ధత స్వభావలక్షణాలనుబట్టి భిన్నప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. పెల్‌స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (=3) దీనికున్నది. జిగటగాఉండే ఈరాతి రకాలను కాల్చి సిమెంటును, నల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని, తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతిరకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికి వస్తాయి. ఇది శుద్ధంగాఉన్నపుడు తెల్లగాను, ఇనుము, మొదలైన లోహల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను దొరకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలారకాలు ఇళ్ళుకట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణ సామగ్రిగాను. వాడుకలోఉన్నాయి. సుద్ద, సున్నం, ఈ రాతిజాతికి చెందినవే. ఈ రాయి మురుపు లేత ఛాయల్లో బూడిదరంగులో దొరుకుతున్నది (రా. 28).

గచ్చు : (<హిం. గచ్). పర్యా. గార, మోటర్. కట్టు బడికి పనికివచ్చే ఇసకకలిపిన సున్నం (కో. 3, 5, 6, 9, 13, 15, 17, 21, 22, 26, 29, 32. 33, 35, 37, 39; తె. 1, 2, 5, 7, 8, 10_12, 14, 15, 28, 37, 38, 40, 42, 44; రా. 1, 4, 9, 11, 13, 25, 26, 31).

గచ్చుకటకం : సున్నపు కట్టుబడి (రా. 30).

గజంకట్టె : చూ. పర్యా. గజంబద్ద గజంపొడుగున్న బద్ద. కొలతకు, సున్నంపూతను సమమట్టంలోఉంచేందుకు, బేల్దారులువాడే సాధనం. చూ. చిత్రం 94. (రా. 8, 13. 21, 22, 30).

గజంకర్ర : చూ. పర్యా. గజంబద్ద. గజంపొడుగున్న బద్ద. కొలతకు, సున్నంపూతను సమమట్టంలోఉంచేందుకు, బేల్దారులు వాడే సాధనం. చూ. చిత్రం 94 (రా. 12).

గజంచెక్క : చూ. పర్యా. గజంబద్ద. గజంపొడుగున్న బద్ద. కొలతకు, సున్నంపూతను సమమట్టంలో ఉంచేందుకు, బేల్దారులు వాడే సాధనం. చూ. చిత్రం 94 (తె. 34; రా. 11).

గజందబ్బ : చూ. పర్యా. గజంబద్ద. గజం పొడుగున్న బద్ద. కొలతకు, సున్నంపూతను సమమట్టంలోఉంచేందుకు, బేల్దారులు వాడే సాధనం. చూ చిత్రం 94 (రా. 27).

గజం[1]: ఉ. గజం. పర్యా. పంగ[2]. మూడు అడుగులు (కో. 25, 29. 31, 42-44; తె. 6-9, 15, 17, 19, 30, 36, 38).

గజం[2]: ఉ. గజం. చూ. పర్యా. గజంబద్ద. గజం పొడుగుండే కొలతకర్ర. చూ. చిత్రం 94. (కో. 9, 13, 14, 20, 27; తె. 30, 32, 33, 36, 37).

గజం[3] : ఉ. గజిం. చూ. పర్యా. కమ్మి. లావాటి చువ్వ (కో. 1-3, 5, 8; తె. 14).

గజంపుల్ల : చూ. పర్యా. గజంబద్ద. గజంపొడుగున్న బద్ద. కొలతకు, సున్నంపూతను సమమట్టంలోఉంచేందుకు బేల్దారులు వాడే సాధనం. చూ.చిత్రం 94(కో.6).

గజం_బద్ద : ఉ. గజింబద్ద, గజెంబద్ద, గెజంబద్ద. చూ. గదంబద్ద. పర్యా. కోలాటంకొయ్య[1], గజంకట్టె, గజంకర్ర, గజంచెక్క, గజందబ్బ, గజం[2], గజంపలక, గజంపుల్ల, సున్నపుబద్ద. కొలతకు, సున్నంపూతను సమమట్టంలోఉంచేందుకు, బేల్దారులు వాడే సాధనం. గజం, బద్ద, అని విడివిడిగా కూడా పిలుస్తారు. చూ. చిత్రం 94 (కో. 4, 6, 8, 9, 12_14, 16, 18_22 24, 26_28, 30, 31; తె. 2, 15, 18; రా. 18, 28).

గజంరాయి : చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటికలను రాళ్లను మధ్యఉంచి పందులు తప్పించి పక్కల మూలల్లో బలం కోసంఉంచే పాతుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (తె. 36).

గజాలగేటు : ఇనపకమ్మీలతో తయారైన గేటు (కో.6).

గజ్జిరాయి[1] : చూ. పర్యా. అబ్బుగుల్ల. ఉష్ణదేశాల్లో వానాకాలం ఆర్వాత భూమిలోపలి పొరల్లోఉన్న సుద్దనీరు ఉపరితలానికి వచ్చి, ఆతర్వాత బెట్టగాఉండే దీర్ఘకాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈ పొర సాధారణంగా, ముద్దముద్దగా ముడిపడిగా గుల్లగుల్లగాఉండి ఇసుకతో సుద్దతో కలిసిఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సిట్, కంకర్' (*Calcite, Kankar*) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారు చేస్తారు. తీవ్రతాపోష్ణపీడనాలవల్ల కాలక్రమాన ఇదే 'సున్నపురాయి' (Limestone)గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (కో. 42, 43; రా. 8, 11).

గజ్జిరాయి[2] : చూ. పర్యా. కంకెరాయి. ఇది 'మ్యాగ్నటైట్' Magnetite, Magnetic iron ore : Fe_3O_4) అని సాంకేతికంగా పిలువబడే నల్లని ఇనప ఖనిజంతో కలిసిన 'క్వార్జ్' రాయి భేదం (*Quartz magnetite*) చూ. కనికరాయి (రా. 1, 14).

గజ్జ : అవసరం (రా. 23).

గజ్జెలచెక్క : గొడుగుచెక్కకూ ఉత్తరానికి మధ్యవేసేచెక్క (కో. 40).

గజ్జె : గూవమాతిదగ్గర చేసిన వగిషీపని (తె. 30).

గంజి : వ్యాపార కేంద్రం (తె. 10).

గండివాటం : చూ. రూ. గండెవాటు (రా. 23).

గంటా : వ్యా. రొచ్చు. మనుషులమూత్రం (రా. 14).

గటువ : చూ. రూ. కటువ (రా. 4).

గట్టియాత : ఈతజాతికి చెందిన ఒకానొక ఎడారిచెట్టు. దీన్ని 'పెద్దీత' అనికూడా అంటారు. ఇది సాధారణంగా కనిపించే పాడుగాటి చెట్టు. Marsh Date tree, *Phoenix paludosa* or *Elatea paludosa*, Man. (తె. 14).

గట్టిదరి : చూ. పర్యా. చట్టు[1](1), గట్టిగాఉండే నేల. పునాది ఇక్కడినుంచి కట్టుకరావడం మేలు (తె. 30).

గట్టినేల : చూ. పర్యా. చట్టు[1](1). గట్టిగాఉండే నేల. పునాది ఇక్కడినుంచి కట్టుకరావడంమేలు (కో. 31; తె. 14).

గట్టిరాయి : చూ. పర్యా. పక్కరాతు, పక్కరాయు, మంచిరాతు. గట్టిగాఉండే రాయి (రా-15).

గట్టు[1] : (1) చూ. పర్యా. బోది[2]. బావిచుట్టూ కట్టిన పొట్టి గోడ (కో. 4). (2) చూ. పర్యా. పల్లెం. బావికిచుట్టూ కట్టిన అరుగు. చూ. చిత్రం 291.1 (తె. 19).

గట్టు[2] : చూ. పర్యా. చట్టు[1](1). గట్టిగాఉండే నేల. పునాది ఇక్కడనుంచి కట్టుకరావడంమేలు (తె. 24).

గట్టు[3] : చెరువుమొదలైనవాటి కట్ట (కో. 1, 32, 46).

గట్టు : గట్టుసమ్మెటలోని గుంటలో దిగించే పదునైన ఉక్కుమొక్క. చూ. చిత్రం 106.2 (రా. 17).

గట్టురాయి : చూ. పర్యా. కంకెరాయి. ఇది 'మ్యాగ్నటైట్' (Megnetite, Magnetic iron ore = Fe_3O_4) అని సాంకేతికంగా పిలవబడే నల్లని ఇనపఖనిజంతో కలిసిన 'క్వార్జ్' రాయిభేదం (*Quartz-magnetite*) చూ. కనికరాయి (కో. 30).

గట్టుసమ్మెట : పర్యా. పల్లుసంపెట, నీరిసమ్మెట. రాతిని చీల్చడానికి పనికివచ్చే ఉక్కుపళ్ళుగల పెద్దసుత్తె. చూ. చిత్రం 106 (రా. 14, 17, 24).

గట్రమన్ను : చూ. పర్యా. ఏరాబుమట్టి. నిర్మాణానికి పనికిరాని మట్టి (తె. 18).

గడ : ఉ. గెడ. గ్రెడ. చూ. పర్యా. వెదురు. నిర్మాణ ద్రవ్యంగా సర్వసాధారణంగా వాడుకలోఉన్న తృణ విశేషం. స్థలబలాన్నిబట్టి ఆరుమారు 60-70 అడుగుల ఎత్తువరకు పొదగాపెరుగుతుంది. కణుపుల దగ్గర కొన్ని రకాల ముళ్ళుంటాయి. జాతి భేదాన్నిబట్టి బోలుగా ఉండే భాగం ఎక్కువతక్కువలతోఉంటుంది. కణుపుల దగ్గర దొరికే గింజలను వేదలు తింటారు. ఈ జాతిలో "సాదనం (చూ. కంక, ముళ్లం (చూ. ముళ్లం పిచ్చం), చిన్నదిబొంగు, జాదివెదురు *(Dendrocalamus hamiltonii*, Man.)" మొదలైనరకాలు ఉన్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు (కో. 9, 10, 14, 19, 26, 27; తె. 7).

గడకా : చూ. పర్యా. కదం. మిగిలిన (రా. 13).

గడకొయ్య : చూ. పర్యా. నాటు(కర్ర). బండిమీద బల్ల కదలకుండా చట్టంలోగుచ్చిన కొయ్యముక్క. చూ. చిత్రం 75.7 (కో. 6; తె. 8-10).

గడగరాటు : చూ. పర్యా. గుడ్రాయి, తుకదారాటు. పిక్కిరాయి, పిక్కిరాటు, పిచ్చికాల్పురాయి, పిలుకురాయి, పిలుగురాయి, పాపురాటు, బిక్కిరాయి, రద్దురాయి, రిద్దురాటు, పిగిలి పినికిరానిరాయి (తె. 20).

గడగాలు : చూ. పర్యా. నాటు(కర్ర). బండిమీద బల్ల కదలకుండా చట్టంలో గుచ్చిన కొయ్యముక్క. చూ. చిత్రం 75.7 (తె. 39).

గడంగు : చూ. పర్యా. గోదాం. సరకులను నిలవచేసే పెద్దకొట్టు (రా. 14, 24).

గడంచ : ధాన్యపు గుమ్మికంద చెక్కబల్ల. చూ. చిత్రాలు 311, 314 (తె. 11, 27).

గడంచి : ఉ. గెడంచి, గెడించి, (బ.గడించీలు). ఎత్తైన బల్ల. పైకి ఎక్కడానికి వీలుగా మెట్లుగలది. చూ. చిత్రం 150 (కో. 6, 9, 17, 23).

గడప : (1) చూ. రూ. కడప[1] (1). (కో. 7-10, 15, 19, 20, 22, 28, 30, 33, 34, 38; తె. 1, 3, 5, 13). (2) చూ. పర్యా. వడవా(1). సింహద్వారానికి ముందు ఆరుగులమధ్యగాఉన్న పడిచేదారి. చూ. చిత్రం 26.5 (కో. 2,12).

గడపబోదై : ఉ.గడబ్బోదై. మంచగం, కడుపు (కో.40)

గడబిడజేయు : క్రి. చూ. పర్యా. కుళ్లగించు. సాధనాలతో నేలను తవ్వగవేయు (తె. 26).

గడమాను : చూ. పర్యా. కడప[1](1). దిగ్ద్వారచిత్రపు కిందికమ్మి. తక్కినవాటికన్నా లావుగాఉండేది. చూ. చిత్రం 172.2 (కో. 10).

గడాటు : చుట్టుగుదెనె కొప్పుచుట్టూ కుంకుడ్డ పరిచి వెంటితో వేసిన కట్టు. (తె. 27).

గడాయిరాతు : చూ. పర్యా. మట్టురాయి. స్తంభాలు మొదలైన రాతికట్టడాల్లో భాగంగా నిలపబడిన పెద్దగుండ్రాళ్ళు(తె. 15).

గడాయించు : క్రి. చూ. పర్యా. బిగించు. రాయి మొదలైన వాటితో గట్టిగా కట్టు (తె. 17).

గడారు[1] : (బ. గడార్లు). ఉ. గడార, గవార. చూ. రూ. గడ్డపార (కో. 43,48; రా. 8,12-18, 21,22,24, 26-28).

గడారు[2] : చూ. పర్యా. ఇరుసు (1). బండిచక్రం చక్రాలమీద తిరగడానికి ఆధారంగాఉండే కమ్మి. చూ. చిత్రం 75.3(రా. 18).

గడార్తుండు : (గడారు + తుండు). చూ. పర్యా. కంపెనిగానుగ మొద్దుమధ్య నాటిన మేకు. చూ. చిత్రం 54.3 (రా. 12).

గడి[1] : ఉ. గెడి. చూ. రూ. గడె (కో. 27,29,38,41,46 48,49; (తె. 1,6-8; రా. 4,8,9,13,15-18,30).

గడి[2] : (బ. గల్లు, గళ్లు). ఆటలలో పావులనుంచే చదరం (కో. 9,11,14,26,29,32; తె. 1,6).

గడి[3] : (బ. గళ్లు). తోటనిచ్చెన (చూ.) మెట్లమధ్యనున్న ముక్కోణంగాఉండే ఖాళీ (కో. 11).

గడికొయ్య: ఉ. గమి-,గడె-.చూ. పర్యా. నాలు (కర్ర). ఐంపిమీది జిల్ల కదలకుండా చట్టంలో గుచ్చిన కొయ్య ముక్క. చూ. చిత్రం 75.7 (కో. 13; తె. 7,20,28 29,38,44).

గడిదిల్ల: రెండు ఎత్తయిన పీటంమీద అడ్డంగా వెసిన అడ్డుపలక గడ దిల్ల (కో. 11).

గడిమాను: ఉ. గడ్డె మాను. పర్యా. గుయ్యి. చోపుడు గడి, దాపుగడియ, లాలుబండి. తలుపుచెక్కలను మూస్తూ గోడల్లోని కంతల్లోకి మార్చబడే రోకలివంటి పెద్దగడియ. చూ. చిత్రాలు 189-191 (రా. 11,13, 21).

గడిమూల: వీధి మొదలు (తె. 29).

గడియ[1]: చూ. రూ. గడె (కో. 2,14,26,31).

గడియ[2]: చూ. పర్యా. కత్తెరగొయ్య. కత్తెర అమిగున ఉన్న కమ్మి (తె. 25).

గడియా: (బ.-యాలు). చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (కో. 2).

గతిసీల: చూ. పర్యా. సీం (1). గానుగచెక్కం బెనగకుంటా బిగించే కొయ్యముక్క (రా. 14).

గడుసు: గట్టి (కో. 30).

గడుసురాయి: చూ. వర్యా. అబ్బిగుల్ల. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమిలోపలి పొరల్లోఉన్న సుద్ద పీచు భూమి ఉపరితలానికి వచ్చి, ఆ తర్వాత బెట్టగా ఉండే దీర్ఘకాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టి పడుతుంది. ఈ పొర సాధారణంగా ముద్దముద్దగా, మడీమడిగా గుల్లగుల్లగాఉండి ఇసుముతో మర్దతో కలిసిఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కే ల్సైట్, కంకర్' (*Calcite, Kankar*) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారుచేస్తారు. తీవ్రతాపోష్ణపీడనాదుల వల్ల ఇదే కాలక్రమాన 'సున్నపురాయి' (Lime-stone) గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడు తుంది (రా. 22).

గడెకాలు: క్రి. వాగా కాలు (కో. 18).

గడె: ఉ. గడె, గడె, గెడె. రూ. గడి[1], గడియ[1], గడె. పర్యా. కొంచి[1], బెడెం. తలుపురెక్కలను మూస్తూ కలిపిఉంచడానికి వాడే కొయ్య లేక ఇనపముక్క (కో. 6,7,9,12,13,22,24.32,35,39; తె. 5,43; రా. 21,22,25,26,28,29,31,32).

గడేకారి: ఉ. గడేకాడు. రాతిపని, మట్టిపని చేసేవాడు (రా. 8,12,13,27,28,31).

గడేయు: క్రి. చూ. పర్యా. బిగించు రాయి మెదలైన వాటితో గట్టిగాకట్టు (రా. 1.).

గడ్డ[1]: (1) ఉ. గెడ్డ. పర్యా. గల్లా, పెళ్ల(1), బెడ్డ[2] (2), లప్ప[3]. పొడిగాఉండే మట్టిదెత్తిక (కో. 4,22,43, 48; తె. 4, 15,17,28,30,31,38,42; రా. 1,2,19). (2) చూ. పర్యా. పెల్ల (1). ఇటికముక్క (కో.13). (3) చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (కో. 46). (4) ఉ. గెడ్డ. చూ. పర్యా. పెల్ల(2). మట్టిముద్ద (కో. 47).

గడ్డ[2]: పర్యా. నేల, భూమి. మన్ను, మట్టి (కో. 26,30 32; తె.4,13,15,28,30,31,36,38,42; రా. 25,29).

గడ్డ[3]: ఉ. గెడ్డ. కొండలమీద ఆనే ఆర్చి అమిగుభాగం (కో. 29,31).

గడ్డ[4]: చూ. పర్యా. ఏట[1]. కొండల్లో పుట్టి వేగంగా ప్రవహించే కాలవ (కో. 5).

గడ్డ[5]: చూ. పర్యా. తుప్ప(1). గుట్ట, తిన్నె, తిప్ప (తె. 29).

గడ్డ[6]: ప్రహరీగోడలో మధ్యమధ్య కట్టే దిమ్మ (తె.43).

గడ్డ[7]: చూ. పర్యా. వాడ. ఒకేపులంవాళ్ళుండే గ్రామభాగం (రా. 7).

గడ్డకిస్తి: పర్యా. మట్టపుకిస్తి, సాదాకిస్తి, సింగల్‌కిస్తి. చట్రంతో సమానమైన మట్టంలోఉండే కిస్తి(తె.7).

(గడ్డ)పలుగు : చూ. పర్యా. గడ్డపార1). నేలను తవ్వడానికి పనికివచ్చే పొడుగాటి ఇనపపనిముట్టు. చూ. చిత్రం 136 (కో. 24, 27-34,39).

గడ్డపార : (1) ఉ. గడిపార, గడ్రపార, గెడ్డిపార. రూ. గదాపు1. పర్యా. (గడ్డ) పలుగు, గునపం. నేలను తవ్వడానికి పనికివచ్చే పొడుగాటి ఇనప పనిముట్టు. చూ. చిత్రం 136 (కో.18,25, 35_38,41-50; తె. 1, 3-8, 10-16, 18_34, 36-40, 42-44; రా. 1, 5_7, 9-11, 19, 25, 29-31). (2) ఉ. గెడ్డపార. చూ. పర్యా. చెలకపార. మట్టిపని చేయడానికి వడ్డెవాడు వాడే పార. చూ. చిత్రాలు 129-132 (కో. 13, 40; రా. 14). (3) కొయ్యస్తంభంమీద పీట లగిలించడానికి నాటిన ఇనపమేక్కు (కో. 36).

గడ్డపారడాగు : పొడుగాటి డాగు (తె. 25).

గడ్డం1 : ఉ. గెడ్డం. చూ. పర్యా. గుర్రం3. పోలుగర్రకు కాపికట్టేపెపు అడుగున వేసిన కొయ్యమేక్కు (కో. 7, 18, 19).

గడ్డం2 : ఉ. గెడ్డం, గెడ్డాం. పర్యా. కొండి2, పోతు2. పోతు వాసంలోని మొనచెక్కినభాగం. చూ. చిత్రాలు 259.1, 260.4 (కో. 21).

గడ్డర్ : (< ఆం. Girder). ఉ. గాడర్, గెడ్డర, గెడ్డరు, గెడ్రస్. పర్యా. గరిటా, గరండా(1). ఇనప దూలం (కో. 14, 15, 19, 22, 25, 26; తె. 31).

గడ్డలాకు : మొదలు సన్నగా తరవాత లావుగాఉండేటట్లు చెక్కిన బండిఆకు (రా. 27).

గడ్డవతు : చూ. పర్యా. కాంకేటు. కట్టుబడికి కావలసిన రాళ్లదొరికేగుట్ట (తె. 15).

గడ్డాపురాయి : చూ. పర్యా. బంకిరాయి. పంచలు దించడానికి వీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటి గోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు విగించిన రాయి. ఈ రాతి ముందుభాగంలో చెక్కబడిన గాడిలో అడ్డవాసాలు వేస్తారు (కో. 4, 8).

గడ్డి : ఉ.గెడ్డి. పర్యా. పూరి. తృణం (కో. 2, 4, 7, 14, 17, 19, 20, 24, 27, 28, 30-32, 43, 45, 48; తె. 1, 2, 4-6, 9,13-16, 29, 30, 35, 36, 38, 44; రా. 9, 23, 28).

గడ్డినేత : చూ. పర్యా. అల్లక. గడ్డితో ఇల్లుకప్పటం. చూ. చిత్రం 263.6 (కో. 32).

గడ్డిమేటు : పర్యా. వెంటిమిపు. వెంటితో విగించిన పెద్ద గడ్డికుప్ప (కో. 19, 27).

గడ్డిల్లు : చూ. పర్యా. పూరిల్లు. గడ్డికప్పుగల ఇల్లు. చూ. చిత్రం 6 (కో. 1_3, 28; తె. 16, 24).

గడ్డిగర్రూ : చూ. పర్యా. గడ్డిగాదం. గడ్డి మొదలైనవి (కో.27).

గడ్డిగాదం : ఉ. గ్రేదం. పర్యా. గడ్డిగర్రూ. గడ్డి మొదలైనవి (కో. 48; తె. 6).

గణితం : చూ. పర్యా. లెక్క. సంఖ్య, గణన, పద్దు (కో. 25, 28).

గణితంకట్టు : క్రి. ఇంటి ఆయువును నిర్ణయించు (కో. 23).

గణుపు : ఐపడుకణుపు. గుండ్రటి భాగాన్ని, పలకల భాగాన్ని, వేడుచేసేచోటఉన్న ఉబ్బెత్తుభాగం (కో 48).

గణె : ఉ. గెణె. (బ. గణ్రేలు). చూ. రూ. గడ్రె (కో. 3)

గణేష్‌పట్టె : ఉ. గనేస్_, పట్టి. వినాయకుడి విగ్రహం చెక్కిన ద్వారబంధపు పైపట్టె (తె. 27, 33, 34).

గంటనామబద్ద : చూ. పర్యా. గందప్పట్టె. తలుపు రెక్క మీద అడ్డంగా విగించే కొయ్యబద్ద. చూ. చిత్రం 174.3 (కో. 32).

గంటం : రాతిమీద పూటలు చెక్కడానికి వాడే పదునైన ఇనప సాధనం (కో. 36).

గంటసూరి : చూ. పర్యా. కొంజా(1). వాలుగాఉన్న చూరు (కో. 20).

గంటి : పర్యా. సజ్జ. దీన్నే గంటె, గంటెకాకు అని కూడా పిలుస్తారు. ఆహారధాన్యంగాను, పశుగ్రాసంగాను, వంటచెరకుగాను. ఇంట్లు కప్పడానికి ఈ తృణవిశేషాన్ని వాడుతారు. Little millet, Spiked millet, *Elensine indica*, Gaertn., *Holcus spictus*, Linn; *Panicum spicatum*, Br., *Penicillata spicata*, Sank., *Pennisatum typhoidicum*. Rich.

గంటిముగ్గు : గంటెమ్మతో వేసిన పిండిముగ్గు (కో. 7).

గంటు : (1)చూ. పర్యా. పగులు1. చీల్పు (రా. 15, 17).
(2) చూ. పర్యా. నొక్కు. రాతిలోని గుంట (కో. 3).
(3) ఇటిక రాతిలోని గుంటపడిన భాగం (రా. 20).
(4) చూ. రూ. కంటు1(2). (కో. 8).

గంటెకర్ణి : పర్యా. గోల్ కర్ణి. గరిటలాగా దొప్పగాఉండే కరిజి. చూ. చిత్రం 89 (తె. 10, 16).

గంటెమ్మ : ముగ్గువేయడానికి వాడే సాధనం. గుండ్రంగా, బోలుగా పొడుగ్గా ఉండే రేకుచుట్ట. రేకుకు రకరకాల ఆకారాలు వచ్చేటట్లు చిల్లులుంటాయి. చిల్లులనుంచి పిండి జారి ముగ్గుపడుతుంది (కో. 7).

గండమాలం : చూ. రూ. కంఠమాలం (కో. 3).

గండి1 : రూ. గండె. చూ. పర్యా. దొంక1. వేసినరంధ్రం (రా. 5, 14, 20, 26, 28, 29).

గండి2 : (బ. గండ్లు). చూ. పర్యా. పొయ్యి. ఇటికలలో విప్ప పెట్టడానికి తెరిచి ఉంచిన రంధ్రం. చూ. చిత్రం 58.1 (రా. 12, 28).

గండి3 : (బ. గండ్లు). దూలానికీ దానిమీది దంతె పైమట్టానికీ మధ్యమమ్న జాగా (తె. 24).

గండి4 : చూ. పర్యా. తూము2. పిల్లపొయ్యే దారి. చూ. చిత్రం 168 (రా. 16).

గండిమక : (గండు+ఇషక). రూ. గండ్రిపక. పర్యా. గుండిమక, దొడ్డుక్క, మరివక. పెద్ద కణాలుగాఉండే [illegible]. కాఫ్రీటులో2 కలపడానికి మంచిది (కో. 35, 38; రా. 29).

గండె : చూ. రూ. గంటి1 (రా. 11).

గండ్రెం : చూ. రూ. కండ్రెం (తె. 12).

గండ్రిపక : చూ. రూ. గండిపక (కో. 32, 41).

గదంపలక : చూ. పర్యా. గజంబద్ద. గజంపొడుగుండే కొలతకర్ర. చూ. చిత్రం 94 (రా. 25).

గదంబద్ద : చూ. రూ. గజంబద్ద (రా. 32).

గది1 : పర్యా. అర్ర(1). ఇంట్లో గోడలవంటి వాటిచే వేరుచేయబడిన భాగం (కో. 5, 7, 9, 10, 15-17, 20-26, 28-32, 39, 43, 47, 48; తె. 1-6, 28, 31, 36, 38, 43; రా. 14, 16-22, 25-32).

గది2 : చూ. పర్యా. అంకణం(1). అయిదున్నర మూరల పొడుగు, నాలుగున్నర మూరల వెడల్పు, లోకొలతగల ఇంటిలోని భాగం. చూ.చిత్రం 25.2 (కో. 4).

గది3 : చూ. పర్యా. రొట్టి. కొయ్యలతోచేసిన పెట్టె (కో. 8).

గది4 : ఇటికబట్టీలో ఇటికలను పేర్చే భాగం (కో. 32).

గద్దగొర్రు : పర్యా. జుట్టు2. కిటికీరెక్కను తెరచిఉంచే ఇనపకొక్కెం (కో. 48).

గద్దగోరు : ఉ. గెద్ద—, గెద్ది—. పర్యా. దుడుపు1, కడపం (2), కొక్కి, కొంతె2, గద్దరెక్క, వంకె2. కిటికీ రెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం. ఒక పైపున వంగిఉంటుంది. చూ. చిత్రం 208 (కో. 20. 26, 39; తె. 5, 7, 9, 11: రా. 29).

గద్దరెక్క : చూ. పర్యా. గద్దగోరు. కిటికీరెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం. ఒకపైపు వంగి ఉంటుంది. చూ. చిత్రం 208 (కో.35).

గద్ది : చూ. రూ. గద్దె1 (రా. 15, 16).

గద్దె1 : చూ. పర్యా. పీని. తులసికోటదగ్గర కట్టిన తక్కువ ఎత్తుగల చిన్నఅరుగు (తె. 4, 8, 12, 15, 16, 29-31).

గద్దె[2]: చూ. పర్యా. కట్ట[2] (1). గోడకట్టుబడిలో గట్టిదనం కోసం మధ్యమధ్య స్తంభాకారంలో కట్టేనిర్మాణం (తె. 27).

గద్దెరాయి[1]: (1) చూ. పర్యా. పుర్చిరాయి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకిందఉంచబడిన గుంటగల బండరాయి. ఈ రాతి గుంటలోనే కూచం లేక స్తంభం నిలిచిఉంటుంది (తె. 28, 31). (2) పర్యా. గద్దె[1]. రాతి స్తంభాలకింద ఆధారంగాను అలంకారంగాను పెట్టే మలిచిన పీట. దీన్నే 'బోదె' అనికూడాపిలుస్తారు. చూ. చిత్రం 221.3 (తె. 36).

గద్దెరాయి[2]: చూ. పర్యా. కడపబండ (1). పర్వాజా చట్రంకింద పేసుమెంటుపైన గడపగా వేసే రాయి (తె. 36).

గద్దెరాతు: చూ. పర్యా. పుర్చిరాయి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకిందఉంచబడిన గుంటగల బండరాయి. ఈరాతి గుంటలోనే కూచం లేక స్తంభం నిలిచిఉంటుంది. చూ. చిత్రం 221.7 (తె. 33).

గద్దె[1]: ఉ. గిద్ద. రూ. గద్ది. పర్యా. అరడి, పుర్చిగద్దె, పుర్చిరాతు, కొపుపురాయి, గద్దెరాయి, బొద్దు[1](4), బోదిగరాయి, బోదె[1](1), మట్టు[3]. రాతిస్తంభాలకింద ఆధారంగాను, అలంకారంగాను పెట్టే మలిచిన రాతిపీట. చూ. చిత్రం 221.3 (తె. 9-11; రా. 26, 27).

గద్దె[2]: చూ. పర్యా. రచ్చ. గ్రామంలో పెద్దలు సమావేశమయ్యే తావు (తె. 8, 22).

గని[1]: ఉ. గబీ, గెని. (బ. గణులు, గనులు, గన్లు, గెన్లు): చూ. పర్యా. కోరి. కట్టుబడికి కావలసిన రాళ్లను తవ్వితీసే లోతైనగుంట (కో. 8, 9, 16, 24, 25, 30, 33, 37, 48; తె. 42; రా. 7, 8, 12, 13, 17, 28,31).

గని[2]: (బ. గన్లు). పర్యా. పొక్క[5], మోరి[2], సున్నపుబట్టీలోని పొయ్యి. చూ. చిత్రం 64.7 (రా. 14).

గనిగొయ్యి: చూ. పర్యా. చాతన. కట్టుబడిరాళ్లను తవ్వితీసిన గొయ్యి, గుంట (కో. 8).

గనుమ: చూ. రూ. గలమ (తె. 43).

గనె[1]: చూ. పర్యా. పేం. సిమెంటుమూలం (తె. 7).

గనె[2]: పాడిగాఉండే మట్టి (తె. 8).

గనె[3]: చూ. పర్యా. ఆసరకర్ర. మొగరంమీది మూలం పాడలకుండా బోదెమీద వేసిన చెక్క (తె. 9).

గనేటురాయి: (గనేటు < ఆం. Granite) ఉ. గనేటి రాయి. చూ. పర్యా. ఏ్రకరంమురాయి. భూమి ఉపరితలం మీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అమిపులతో పాడలేర్పడిన ఈ జాతి పేలుమురాయి (Igneous rock) ఫెల్‌స్పార్ (చూ. గుంపురాయి), క్వార్జ్ (చూ. కనకరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్ళలోఉంటుంది. ఒకోసారిమాత్రమే మైకా (Mica) ఖనిజాలు హార్‌న్‌బ్లెండ్(చూ. వల్లి పాలిష్‌రాయి) వీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్(Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడా కొద్ది పాళ్లలో కలిసిఉంటాయి. ఈజాతిరాళ్లు పర్వతశ్రేణుల మధ్యభాగాల్లో పాపుచుకొనివచ్చి గంభీరంగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేక విధాలుగాఉండే ఈ కఠిన శిలది సర్వోత్తమ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో (తె. 36, 43).

గంత[1]: చూ. రూ. కంత (తె. 8).

గంత[2]: చూ. పర్యా. అరివ. పనుకుమోపే గొడ్డు మీదవేసే బొంత. పంచెవంటిది (తె. 28).

గందపుచెక్క: చూ. పర్యా. గందప్పర్ర. తలుపుచెక్క మీద అడ్డంగా బిగించే కొయ్యబద్ద. చూ.చిత్రం 174.3 (కో. 3).

గందపప్పెట్టె : ఉ.గందపట్టి, గందంపట్టి, గందెపట్టె. పర్యా. అడ్డకమ్మి (2), అడ్డపట్టె[2] (ల) అడ్డచెన్నీ, అడ్డబెండు[1] (1). గంటనామబిద్ద, గందపుచెక్క, గందప్పీట, గంది, గందెపాటు, వడిపట్టె, పట్టి[2], పీట[3], మట్టు[6], మూతపలక (1). తలుపుచెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యబిద్ద. చూ. చిత్రం 174.3 (కో. 1, 2, 33, 37–39, 41–44, 46–50: తె. 32, 34; రా. 2, 8, 10, 20, 31).

గందపప్పెట్టెలతలుపు : ఉ. గందంపట్టెల–. చూ పర్యా. గందెపాటితలుపు. అడ్డపట్టెలు బిగించిన తలుపు. చూ. చిత్రం 176 (కో. 39, 48; రా. 20).

గందప్పీట : చూ. పర్యా. గందపప్పెట్టె. తలుపుచెక్కమీద అడ్డంగాబిగించే కొయ్యబిద్ద. చూ. చిత్రం 174.3 (రా. 4, 9).

గంది : రూ. గంచె. చూ. పర్యా. గందపప్పెట్టె. తలుపుచెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యబిద్ద. చూ. చిత్రం 174.3 (కో. 10, 19).

గందు : చూ. పర్యా. గొడుసు. పిడసమధ్యలోని మేకువంటి భాగం. చూ. చిత్రం 184 7 (కో. 11).

గంచె : ఉ. గ్రంచె చూ. రూ. గంది (తె. 1, 41).

గంచెవాటు : ఉ. గంచట్టు, గందవటి, గంచెటు, గండెవాపు, గండేవోటు. రూ. గంటివాటం. చూ. పర్యా. గందపప్పెట్టె. తలుపురెక్కమీద అడ్డంగాబిగించే కొయ్యబద్ద. చూ. చిత్రం 174.3 (కో. 7,34; తె. 4, 8–13, 15, 35–41, 43; రా. 15–18, 21, 25).

గంచెవాటురెక్క : పర్యా. బిజీబిద్దరెక్క. బిన్నిరెక్క. గంచెవాటితలుపు రెక్క (తె. 40).

గంచెవాటితలుపు : పర్యా. అట్టితలుపు. గందప్పెట్టెల తలుపు. బిజీతలుపు. బిజీబిద్దలతలుపు. బిక్సపట్టీ తలుపు. అడ్డువట్టెలు బిగించిన తలుపు. చూ. చిత్రం 176 (తె. 8–11, 21, 39–41; రా. 15–18, 21, 25).

గన్నె : ఉ. గన్. (బ. గన్ల). ఒకమక్క నాడిమన్నె మధ్య రకం సుత్తె (కో. 36; తె. 7, 15, 16, 18–23, 26, 29, 30, 32, 34, 42–44; రా. 24, 31).

గన్నేరు : ఆవరణలో పెంచే పూలమొక్క. వైద్యంలో భిన్నభాగాలు పనికివస్తాయి. 'అడవిగన్నేరు' (*Plumieria alba*, Linn), మొదలైనవి ఈజాతికి చెందినవే. 'దేవగన్నేరు లేక వాడగన్నేరు' (The pagoda tree) అనే రకం మధ్యలో లేబసుపు రంగులోఉండే సుగంధిలమైన తెల్లపూలు పూసే పెద్ద చెట్టు. దీని కొయ్య తలుపుచెక్కాల తయారీకి పనికి వస్తుంది. The Oleander, Sweet-scented Oleander, *Nerium odorum*, Ainsl.(తె. 5).

గన్‌పిచ్చరు : (బ.పిచ్చట్లు). చూ. పర్యా. పిచ్చుడు. నల్లరాతిని పగలగొట్టడానికి పనికివచ్చే పెద్ద సమ్మెట (తె. 4, 7, 16, 24).

గన్లగోడ : రంధ్రాలున్న పిట్టగోడ (రా. 30).

గబలపట్టె : పర్యా. మేలుపట్టె, మొగ్గలపట్టె. కిటికీమీద చూపుగా దించిన చెక్కడపుపనిగల కొయ్యపలక (కో. 39).

గబేళా : చూ. రూ. గమేలా (కో. 26, 28, 32).

గబ్బిరాయి[1] : చూ. పర్యా. వనికరాయి. (దీన్నే పంచు సుద్దరాయి అనికూడా అంటారు) స్ఫటికాలుగా, బండలుగా దొరికే ఈ మిశ్రశిల (Metamorphic rock) ఇసక (Sand)లో, గ్రేనైట్ (చూ. ఎర్రకంచురాయి) వంటి అనేకశిలల్లో ప్రధానద్రవ్యంగాఉంటుంది. 'క్వార్జ్' (*Quartz*, Silicon dioxide = SiO_2) అనే సాంకేతిక నామంగల ఈ రాయి గొప్పకాఠిన్యం (= 7) కలది. గాజులాగా మెరిసే ఈ రాయి సాధారణంగా తెలుపు, పసుప్పచ్చ, గోధుమ, ఊదారంగుల్లో దొరుకుతుంది. 'ఎమిథిస్ట్' (Amethyst) వంటి దీని స్ఫటికరూపాలు ఆభరణసామగ్రిగాను, రేడియో పరికరాల తయారీలోను, వాడబడుతున్నవి. 'జాస్పర్' (Jasper) వంటి దీని శిలారూపాలు అలంకరణ వస్తువులుగాను, 'స్ఫటికశిల' (Rock crystal) వంటి రంగు

లేని రకాలు కంటిఅద్దాల తయారీలోను ఉపయోగపడుతున్నవి. ఈ రాతిపొడి గాజు, సిలికాఇటిక మున్నగు వాటి తయారీకి, సబ్బు, టూత్‌పేస్టు మొదలైన వాటిని శుభ్రపర్చడానికి పనికివస్తున్నది. ఎరుపు, నలుపు, బూడిదరంగుల్లోకూడా దొరుకుతున్న ఈ రాయి నిర్మాణ ద్రవ్యంగా మంచివాడుకలోఉన్నది (రా. 30)

గబ్బిరాయి[2] : చూ. పర్యా. ఎర్రాయి[2]. ఇది 'క్వార్జ్' (Quartz = చూ. కనికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic rock). తీవ్రతాపోష్ణపీడనాలవల్ల ఇసుక (Sand) ఇసకరాయి (Sand stone = చూ. ఉన్కెరాయి)గా మారి, తర్వాతి పరిణామదశలో ఉండి సాంకేతికంగా 'క్వార్జైట్' (*Quartzite*) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలోఉన్నది. ఇది చాలావన్నెల్లో దొరుకుతుంది (రా. 5).

గబ్బుచీకు : ఉ. సీకు.ఒకానొక కంచెమొక్క. *Mezoneurum cucullatum*, Lush., Wt. & Arn.

గబ్బుతుమ్మ : తుమ్మజాతికి చెందిన ముళ్ళచెట్టు. చిన్న చెట్టయినా పెద్దపొదలాగా కనిపిస్తుంది. ముదురుగోధుమ రంగు బెరడుమీద తెల్లని మచ్చలుఉంటాయి. కంచెమొక్కగా సాధారణంగా నాటుతారు. లావుపాటి ముళ్ళు, సన్నటి పసుపుపచ్చపూలుఉంటాయి. దీన్నే 'తెల్లతుమ్మ, పాకతుమ్మ' అనికూడా పిలుస్తారు. *Acacia latronum* or *leucophloea*, Willd., *Mimosa latronum* or *leucophloea*, Roxb. (కో. 47).

గబ్బునూనె : చూ. పర్యా. కిరసనాయిలు. భూగర్భం నుంచి తీసిన ఒకరకంనూనె (రా. 15, 21).

గబ్బురాయి[1] : చూ. పర్యా పుండ్రాయి. అసహ్యంగా వికృతంగాఉండే రాయి (రా. 1).

గబ్బురాయి[2] : చూ. పర్యా. చిట్టెంరాయి. విపరీతంగా కాలిన సున్నపురాయి (రా. 25).

గమండా : చూ. పర్యా. గొండా (రా. 28).

గమాచి : చూ. రూ. గవాక్షం (రా. 28).

గమేలా : ఉ. గమేళా. (బ. గమేలాలు, గమేల్లా). రూ. గదేళా. చూ. పర్యా. ఇనుపగంప. ఇనుముతో చేసిపెడల్వాటి పాత్ర. లోతుతక్కువది. చూ. చిత్రం 139 (కో. 2, 4, 6, 9, 13, 18, 22, 24; తె. 3, 4, 16, 18, 19, 22, 29, 31).

గంప : పర్యా. పల్లిక, సిబ్బి. పెద్దతట్టి (కో. 5, 12, 19, 20, 32, 33, 38, 42–45, 49; తె. 1, 5, 7, 10, 19, 24, 30, 35, 38, 42, 43; రా. 2, 6, 8, 12–18, 21, 23, 24, 27–29).

గంపతరం : గంపల వరస (తె. 41).

గయబెట్టు : క్రి. గాలితప్పు, గుంటతప్పు (తె. 20).

గయి : చూ. రూ. కయ్యి (తె. 30; రా. 28).

గయిని : (బ. గయిన్లు). అధికారపరిధి (తె. 29).

గయినివర్వాజా : చూ. పర్యా. సింహద్వారం. ఇంటిలోని మొట్టమొదటి ద్వారం. పెద్దది, ముఖ్యమైనది (తె 29)

గయినిమేకు : పన గతను కట్టే కొయ్య, హద్దురాట (తె. 29).

గయిరి : (<హిం. గైర్). రూ. గైరాది, గైరు, గవిరి. పర్యా. కరాబు, మాసుతాలి. గృహనిర్మాణంలో పనికిరాని కొయ్యజాతి (తె. 7, 31).

గయిరీరాయి : చూ. పర్యా. ఎర్రరాయి. ఇది సున్నపు మస్టురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు తీవ్రతాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టపడి, చక్కని ఆకారం పొందగా, ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, సున్నగాఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. విగ్రహాలు చెక్కడానికి వాడేరకం (Statuary marble) ఒకటి, పొడలు పొడలుగా, మచ్చలుమచ్చలుగాఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర, లేక పట్టిక ఒక్కో రంగులోఉండి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onxy myarble) ఒకటి, మొత్తం మూడు

ప్రధాన భేదాలు ఈ రాళ్లల్లోఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు, ఇది ప్రశస్తం. ఇది రకరకాల రంగుల్లో దొరుకుతుంది. సాధారణంగా నేలమీద పరవడానికి, కొన్నిచోట్ల ఇంటికప్పుకుకూడా ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లకంటే దీన్ని పిలవడం కద్దు. ఉదా : కడపబండ (తె. 36).

గరటా : చూ. పర్యా. గడ్డర్. ఇనపదూలం (రా. 9).

గరండా : (1) చూ. పర్యా. గడ్డర్. ఇనపదూలం (రా. 6, 8, 25). (2) మిద్దెకప్పులో వాడే కొయ్యమొద్దు (రా. 24).

గరగంపొవ్వు : చూ. పర్యా. కమానుపొవ్వు. మధ్యకాకారంలోఉండే బిట్టిపొయ్యి (రా. 9).

గరటి : తాటాకప్పుమీద బోర్లించిన కలశం (కో. 8).

గరికి : ఉ. గరికి. పర్యా. దుబ్బుగడ్డి, లోతుగా పాతుకొన్న వేళ్లుగల కలుపుమొక్క. పశువులమేతకు ప్రశస్తం. ఇంటికప్పుమీద చల్లదనానికి పరుస్తారు. దీన్నే 'గడ్డగోరు, దూర్వా' అని పిలుస్తారు. *Agrostis linearis*, Amsl, *Cynodon dectylon*, Pers; *Panicum dactylon*, Linn., *Scuita indica*, Brongn., Lush. (కో. 2, 5, 7, 8; తె. 1).

గరికిరాయి : చూ. పర్యా. గరిపోయినరాయి, గరిరాయి, చెమురౌతు, పచ్చిసున్నపురౌతు, పిరికిరాయి. సరిగా కాలక సున్నం బాగా ఇవ్వనిరాయి (రా. 29).

గరిట : చూ. పర్యా. తాపీ. బేల్దారులు కట్టుబడి చేయడంలో వాడే ప్రధాన పాత్రం. ఆకారాన్నిబట్టి, ప్రయోజనాన్నిబట్టి, చాలారకాలుగాఉంటుంది (కో. 10).

గరిపోయినరాయి : చూ. పర్యా. గరికిరాయి. సరిగా కాలక సున్నం బాగా ఇవ్వనిరాయి (తె. 5).

గరిపోవు : క్రి. కాలకుండాఉండు (తె. 8, 11).

గరిమి : బొగ్గుబట్టీ పొడుగు (తె. 18).

గరిరాయి : ఉ. గర్రాయి. చూ. పర్యా. గరికిరాయి. సరిగా కాలక సున్నం బాగాఇవ్వనిరాయి (తె. 8–10, 33; రా. 20, 22).

గరిశ : ధాన్యం నిల్వచేసుకోడానికి రాతితో కట్టిన కట్టడం (రా. 32).

గరిసె : ఉ. గరిసి, గరిశ, చూ. పర్యా. గాదె(1). తడికలతోగాని, చువ్వలతోగా, అల్లి ధాన్యం నిలవచేయడానికి వాడే నిర్మాణం. చూ. చిత్రం 316 (కో. 28–30; తె. 42; రా. 9–11, 32).

గరు : తాటిమట్టల గరుకైన అంచు (కో. 7).

గరుకు[1] : చూ. రూ. గరుపు (కో. 31, 38; రా. 3, 7).

గరుకు[2] : రూ. గరుగు[2]. బిరకగా ఉండటం (కో. 31, 41).

గరుగు[1] : చూ. రూ. గరుపు (రా. 15, 17, 18).

గరుగు[2] : చూ. రూ. గరుకు[2] (తె. 28, 36).

గడుదిని : (బ. గరుచిన్ను). చూ. పర్యా. గలతా. స్తంభానికి పైన, దూలానికి కింద నగిషీగాచేసిన కట్టుబడిపనిలో, కొన గుండ్రంగాఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం (తె. 38).

గరువు : విణ. గరపు. రూ. కరుకు, గరుకు[1], గరుగు గరుసు. ఇసక, నన్నగులక, కలిసిన నేల (కో. 14, 15, 17, 19, 20, 28, 38).

గరుసు : చూ. రూ గరువు (రా. 16, 19–23).

గరుసురాయి : చూ. పర్యా. అబ్బుగుల్ల. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలిపొరలోఉన్న సుద్దనీరు ఉపరితలానికివచ్చి, ఆతర్వాత బెట్టగాఉండే దీర్ఘకాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది ఈ పొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా, గుల్లగల్లగాఉంటే, ఇసుముతో, సుద్దతో కలిసిఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సైట్, కంకర్' (*Calcite, Kankar*) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారుచేస్తారు. తీవ్రతాపోష్ణపీడనాలవల్ల కాల క్రమాన ఇదే సున్నపురాయి (Limestone)గా మారి నిర్మాణ ద్రవ్యంగా ఉపయోగపడుతుంది (రా. 24).

గర్త : రూ. గర్తనం. చూ. పర్యా. గాతం(1). పునాదికై తవ్విన పొడుగాటి గుంట (తె. 16).

గర్తనం : చూ. రూ. గర్త (తె. 19).

గర్భపచ్చిపెల్ల : చూ. పర్యా. అరకాల్పు. కాలీకాలని ఇటుక (తె. 40).

గర్భకొలత : చూ. పర్యా. లోఆలయం. లోపలికొలత, గోడల మధ్యనున్న స్థలపు కొలత (కో. 25).

గర్భగది : చూ. పర్యా. నట్టిల్లు. ఇంటి మధ్యగది; భాగం (కో. 22, 23; తె. 2).

గర్భగూడు : గర్భగుడి (రా. 25, 32).

గర్భగోడ : ఉ. గరజగోడ. చూ. పర్యా. అడ్డగోడ. ఇంటిలోపల రెండుగదులమధ్యన కట్టిన గోడ (కో. 14, 15, 18, 22-25, 28, 29, 32; తె. 2).

గర్భదూలం : చూ. పర్యా. వెన్నుదూలం. ముఖ్యమైన దూలం (కో. 36).

గర్భదోషం : నట్టింటి నిర్మాణంలోని లోపం. శాస్త్రప్రకారం సరిచేసుకోవలసినది (కో. 32).

గర్భంనాటుగది : చూ. పర్యా. నట్టిల్లు. ఇంటిమధ్యగది; భాగం (కో. 26).

గర్భబండ : గుడికప్పు మధ్యభాగంలో బిగించే పెద్దరాయి (కో. 42).

గర్భం[1] : (1) చూ. పర్యా. ఉల్లోపు. గోడల మధ్యనున్న ఇంటిభాగం (కో. 1, 22-24; 28-30, 32; తె. 41). (2) చూ. పర్యా. నట్టిల్లు. ఇంటి మధ్యగది; భాగం (కో. 5, 13, 14, 17, 36).

గర్భం[2] : చూ. పర్యా. మధ్యవస్తువులోని కేంద్రం, కేంద్ర భాగం (కో. 26, 31, 42, 46; తె. 29).

గర్భమెత్తు : చూ. పర్యా. ఉబ్బెత్తు. మధ్యలో ఎత్తుగా ఉండటం. (కో. 23).

గర్భసార : రాతి మధ్యభాగంలోవున్న పొరను నిర్దేశించే గీత (కో. 43).

గలక : (1) చూ. పర్యా. పాదు[2]. గుంజలు మొదలైనవి పాతడానికి గడ్డపలుగుతోతవ్విన లోతైన గుంట. చూ. చిత్రం 156.5. (కో. 15). (2) చూ. పర్యా. దొంప[1]. వేసిన రంధ్రం (కో. 18).

గలగడ్డి : 'గెలగడ్డి' అనికూడా పిలవబడే తృణధాన్యం. వాగులఒడ్డున, వరిచేలల్లోను, పెరుగుతుంది. ఇంటికప్పు మీద పరవడానికి పనికివస్తుంది. *Coix herbata*, Roxb. (తె. 2).

గలగడం : చిన్నచిన్న రాళ్ల కలిసిన మట్టి (తె. 7)

గలతా : ఉ. గల్తా. పర్యా. గరుడిని, గోలు, గోల్‌గలతా. స్తంభానికి పైన, దూలానికికింద నగిషీగా చేసిన కట్టుబిడి పనిలో కొన గుండ్రంగాఉండేటట్లు కట్టిన చిట్టెత్తుభాగం (కో. 32; తె. 5,12,13,36,43).

గలతాచెక్క : చూ. పర్యా. కంటెదిద్ద (1). చూడమట్టం సరిచూసి బాగుచేయడానికి వాడే సన్నటి దిద్ద (తె. 3,5)

గలమ : రూ. గసుమ. పాకలకు వీర్పరిచిన ద్వారబంధం (తె. 13-15).

గలస : చూ. పర్యా. కంకర(రాయి). పునాదులను దిట్ట పరచడం, గ్లాబులు పోతపొయ్యడం. రోడ్లువేయడం మొదలైన పనులకు పనికివచ్చే రాతిముక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగాడుంటాయి (కో. 30).

గలసమట్టి : సన్నటి గులకరాళ్ల కలిసిన మట్టి (కో.31).

గలస్క : కంకరలేని గరుకిసక. కాంక్రీటులోకి వాడేది (కో. 8).

గలతా : చూ. పర్యా. పిడస[1]. ఆడబిందు తిరగడానికి వీలుగా కమ్మలకు దిగించిన ఇనపడిమ్మ. పైవైపునకు గొడుసుఉంటుంది. చూ. చిత్రాలు 183,184 (తె. 1).

గలసా : నిట్రాడింటి కొప్పువ అమర్చే గుండ్రటిచట్రం (కో. 8).

ACCNO. 31345
690.03
RAD
V-4
50:00

గలి : రూ. గల్లీ. చూ. పర్యా. సందు2. సన్నటివీధి (రా. 21).

గలిత : చూ. పర్యా. కొక్కెం1 (1). గర్భగోమును తగిలించే వలయం. చూ. చిత్రం 208.1 (తె. 29).

గలిబిలిచేయు : క్రి. చూ. పర్యా. కుళ్లగించు. సాధనాలకో నేలను తిరగవేయు (తె. 16).

గలీజా : చూ. రూ. గలీత (తె. 8).

గలీత : ఉ. గలిత. రూ. గలీజా. పర్యా. కడిమ, కొంకి3, కొలాచి, గులాచి2, చెయి, పిసి(3). తలుపులు మొద లైనవాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం. చూ. చిత్రం 194.3 (తె. 29, 36).

గల్జెడు : చూ. రూ. గల్జోడు (తె. 19,21,23).

గల్జోడు : ఉ. గల్జోడె. రూ. గల్జెడు పర్యా. కొంకి. రాతి గోతిలో షందు తప్పించి అతుకుగావేసిన రాయి (తె. 17, 18, 22, 25, 29, 32).

గల్త1 : చెన్నగోడ పంకకింద చూడవచ్చేలాగా పెట్టిన నాపరాయి. దీనిమీద పత్రించి పంక గట్టాడు (తె.25).

గల్త2 : ఆర్చే డొలకలు కలిసినచోటు (తె. 33).

గల్త3 : పర్యా. దొప్ప. చెక్కడంలోని గుంటగాఉండే భాగం. చూ. చిత్రం 328.7 (తె. 40).

గల్తగోలు : తలుపులచర్వాజాకు అంటిఉండేటట్లు చెక్కిన గాడి (తె. 30).

గల్తాలకమామ : చూ. పర్యా. కిలావరుకమాను. కళావరు రూపంలోఉండే ఆర్చి (తె. 28).

గల్ల : చూ. పర్యా. తోడి3. వీడువిల్చే గుంట (తె.38).

గల్లరాయి : కాల్చి మన్నుంతీయడానికి పరిగా పనికిరాని మన్నురాయి (తె. 18).

గల్లా : చూ. పర్యా. గడ్డ1(1). పొడిగాఉండే మట్టిబెత్తిక (తె. 15,30).

గల్లీ : చూ. రూ. గలి (కో. 31).

గవరగవర : ఎండీఎండని స్థితి (కో. 2).

గవాక్షం : రూ.గమాచి,గవాక్షి (1), గవాచి1 (3),గవాజు, గవాసి, గవ్వాజు. పర్యా. బవంచి, వెలుగుదిడ్డెం, వెల్తురుగూడు. వెలుతురుకోసం మిద్దెపప్పులో పెట్టిన రంధ్రం. చూ. చిత్రం 22.7 (కో. 19; తె. 9,40).

గవాక్షి : (1). చూ. రూ. గవాక్షం (తె. 32; రా. 24). (2) రూ. గవాచి1 (2). చూ. పర్యా. పొగగూడు. పొగ బయటకుపొయ్యే దారి. చూ. చిత్రాలు 25.9,279, 280 (తె. 30,31).

గవాచి1 : (1)ఉ. గవాచు, గవాసు. పర్యా. కానిక2, కూన దిడ్డి, గాలిబొక్క, గూబిపొక్క, జేరిగుడ్డు, జేరుగుండె, దిడ్డికంత, దొంక,వెల్తుపొక్క. గోడలోపెట్టినరంధ్రం; చువ్వలులేని కిటికీ. చూ. చిత్రాలు 27.7,196-198 (కో. 36; తె. 38,40-42). (2). ఉ. గవాసి. చూ. రూ. గవాక్షి (2). (కో. 35,39; రా. 16). (3) చూ. రూ. గవాక్షం(తె. 37,38).

గవాచి2 : ఉ. గవాసి. చూ. పర్యా. యాడు2. నీళ్లుపొయ్యే దారి. చూ. చిత్రం 168 (తె. 7,9).

గవాజు: చూ. రూ. గవాక్షం (రా. 14).

గవాసి : చూ. రూ. గవాక్షం (కో. 35,36,39; రా. 16, 21, 22, 25).

గవి : (బ. గవులు). లోలైన గని (కో. 37, 38, 43).

గవిడి : చూ. పర్యా. పొదికట్టు. గడపకిందకట్టిన ఎత్తయిన కట్ట. చూ. చిత్రం 172.1 (కో. 34)

గవిని : అటక ఎక్కడానికి వీలుగా మిద్దెఇళ్లలోఉంచే కన్నం (కో. 12).

గవిరి : చూ. రూ. గయిరి (తె. 3).

గవ్వ : పర్యా. గోకురు. కొన్నిజంతువుల శరీరంచుట్టూ ఉండే రక్షక కవచం (రా. 2).

గవ్వకన్ను : సున్నంతో ఆకుపచ్చలు గీసేటప్పుడు చెయ్యి పొక్కకుండా వేళ్లకు పెట్టుకొనే ఆలిగవ్వ (రా. 7).

గవ్వచిప్పరాయి : బోలుగా గుల్లగాఉండే రాతిముక్క (తె. 13).

గవ్వమేట్టు : చూ. పర్యా. నత్తగుల్ల(కైవారం)మెట్టు. కింద విశాలంగా పైకి పోనుపోను సన్నగా సుడితిరిగి ఉండే మెట్టు (కో. 37, 16, 49).

గవ్వసున్నం : పర్యా. గుల్లసున్నం. గోకుడుసున్నం. గవ్వలను కాల్చి తయారుచేసిన సున్నం (కో. 30, 31, 42; రా. 2).

గవ్వాజు : చూ. రూ. గవాక్షం (రా. 31).

గసి : చూ. పర్యా. బూడిద. వస్తువులు కాలగా మిగిలిన పొడి (తె 8).

గసిక : ప. గసిక. చెక్కిన రాయ్యిముక్క, కొయ్యమేకు (కో. 20, 31).

గసికి : చూ. పర్యా. గూటం1(2). నేలలో పాతిన పెద్ద కొయ్యమేకు. చూ. చిత్రం 28.2 (కో. 22, 26).

గాజ : చూ. రూ. గాజె(1). (రా. 25).

గాజు1 : చూ. పర్యా. ఒర. మట్టితోగాని, సిమెంటుతోగాని పలచగా గుండ్రంగాచేసి ఒడానిమీద ఒకటి పేర్చి పావి చుట్టూ గోడలు బదులుగా నిరిపిన వస్తువు. చూ. చిత్రం 290.1 (తె. 17, 29, 31).

గాజు2 : ఆర్చీ పక్కలసున్న వంపులకు లోపలి భాగం (కో. 8).

గాజుకమానుు : చూ. పర్యా. పల్లార్చి. పక్కధాగాలు వంపులుగాటుండే ఆర్చీ. చూ. చిత్రాలు 231, 235, 236 (రా. 29).

గాజునూనె : (గాజు < ? ఆం. Gas) చూ. పర్యా. కిరసనాయిలు. భూగర్భంనుంచి తీసిన ఒకరకం నూనె (తె, 5).

గేడిగి : చూ. పర్యా. గిడిగి. చిన్నచట్టి (కో. 49).

గేడిచేయు : క్రి. చూ. పర్యా. ఒరేయు. ఇటుకలను, విలువున పేర్చు (తె. 3).

గేడిబండ : (1) పర్యా. నిలువుబండ2, మొత్తబండ. ద్వార బంధపు విలువుకమ్మికి, గోడకూ మధ్యలో బిగించిన రాయి (రా. 21). (2) చూ. పర్యా. కడపబండ(1) తర్వాజా పట్టంకింద బేసుమెంటు పైన గడపగా వేసే రాయి (రా. 30).

గేడిరాయి : (1) రూ. గెండిరాయి. చూ. పర్యా. గోడ రాయి(1). నిలువుగాడించిన పొడుగాటి రాయి (తె. 6; రా. 25). (2) చూ. పర్యా. గోడురాయి)2). గొల్ల కొట్టాల్లో నిలువున పాతిన పొడుగాటి రాయి (రా. 14).

గేడు : క్రి. చూ. పర్యా. దుద్దు. నీళ్లుచల్లి సున్నపురుచు, గట్టిగా అలుకు (రా. 21).

గేడుబిగువు : బద్దను గోడుగాడించి, పైన ఎడంగా పెండె బిగించి, ఈత మెళ్లెల్లో చిక్కగా అల్లి గట్టిగా కట్టి బిగింపు (కో. 47).

గేది : చూ. రూ. గేద్దె (కో. 19).

గేద్దె : రూ. గేది. చూ. పర్యా. ఎనుము. మహిషి (కో. 18, 21; రా. 31).

గేబిలికట్టుడు : చూ. పర్యా. ఎలకనూరు. దూలాం పైభాగాన కట్టిన గోడ (కో. 28, 32).

గేబుల్(గోడ) : (< ఆం. Gable). ఉ. గేబిలి-, గేబులీ-, గేబురు-. (బ. గేబుల్లా-.). చూ. పర్యా. చెన్న (గోడ). చుట్టుగోడలమీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్కగోడ. చూ. చిత్రాలు 17.5, 247. 3 (కో. 14, 17, 19, 21-25, 32, 37, 38, 41, 43, 47; తె. 1, 2; రా. 2, 4, 8-10).

గేర : చూ. పర్యా. చక్రం(1). బండికుండలో బిగించిన ఆకులను పట్టిఉండే గుండ్రటి కొయ్యచట్రం. చూ. చిత్రం 74.1 (తె. 27, 33).

గేరి : చూ. పర్యా. వీధి. ముఖ్యమైన మార్గం, విశాలమైన బాట (రా. 24).

గేరూబోరూ : చూ. పర్యా. గుడ్డీబొడ్డీ. శవికీరావి చెత్త చెదారం (కో. 41).

గ్రేసునూనె : (గ్రేసు—< ఆం. Gas). చూ. పర్యా. కిరసనాయిలు. భూగర్భంనుంచి తీసిన ఒకరకం మానె (తె. 12, 28, 38).

గైరాది : చూ. రూ. గయిరి (తె. 17).

గైరు : చూ. రూ. గయిరి (తె. 36).

గొక్క : చూ. పర్యా. కాచ్చె. రాతిలోని మొవదేలివభాగం (రా. 20).

గొగ్గు : రూ. గగ్గు. చూ. పర్యా. ఉబ్బు. రాతిలో ఎక్కుగా ఉన్న భాగం. చూ. చిత్రం 45. 1 (కో. 44).

గొచ్చు : నారకట్ట (కో. 13).

గొచ్చెట్టు : క్రి. ఏవరసకు ఆవరస దోరియా పెట్టి పెంకు పేర్చు (కో. 8).

గొటిక : రూ. గొట్టి, గొడ్డి. పసుపుపచ్చని పూలపూసే ముళ్లచెట్టు. పొదగా పెరుగుతుంది. కంచె మొక్కగాను, వంటచెరకుగాను, వాడబడుతుంది. దీనిపండ్లు తోళ్లను నలుపు చెయ్యడానికి వాడుతారు. A bramble, Jujube, *Rhamus xylocarpus*. Man., *Zyzyphus xylopyrus*, Willd. (రా. 14).

గొట్టం1 : రూ. గొట్టాం. పర్యా. గూవ3(2), తూము3, తూర, దారి2, దోని2, పైపు, బొండి(2), మోరి1. కప్పు మీది నీరు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పొడుగాటి క్రోవి. చూ. చిత్రం 281 (కో. 6, 10, 16, 19, 20, 28, 30, 32, 36, 38, 40, 43, 49; తె. 4,6, 13, 29, 30; రా. 9).

గొట్టం2 : (1) రూ. గొట్టాం. చూ. పర్యా. రేవు. ఆము నుంచి పొగ పోవడానికి ఉంచిన గొట్టాం (కో 27, 28). (2) ఇటుక కాల్చే కుంపటామ మధ్యనున్న శాఖ బాగా. దీంట్లోనుంచి ఊక పోస్తారు (కో. 20).

గొట్టం3 : బావిగోడ (కో. 19).

గొట్టరాయి : చూ. పర్యా. కంకర(రాయి). పునాదులను దిట్టపరచడం, కాలువ పోతపోయ్యటం, రోడ్డు వేయటం మొదలైన పనులకు పనికివచ్చే రాతిముక్కలు. ఇవి గట్టిగా పిండాకారరంగాడుంటాయి (కో. 1).

గొట్టాం[1] : చూ. రూ. గొట్టం[1] (కో. 19).

గొట్టాం[2] : చూ. రూ. గొట్టం[2](1) (తె. 19).

గొట్టాం[3] : పర్యా. తూము[5]. గూవను కొయ్యకముందున్న రూపం (కో. 38).

గొట్టాంపొయ్యి : పొగపొయ్యే ఏర్పాటున్న బట్టీపొయ్యి (కో. 11).

గొట్టి : చూ. రూ. గొటిక (కో. 40).

గొట్టె : చూ. రూ. గొటిక (తె. 14).

గొడిక : చూ. పర్యా. గోడు[1](1). ఇటుకమ, తారసను వెదల్చుమీద నిలబెట్టిన పేర్పు. చూ. చిత్రం 229.2 (రా. 7).

గొండితె : చూ. రూ. గొడుసు (కో. 6, 7).

గొడిమి : చూ. పర్యా. కుసి[1]. నేలమీద ఆనుతూ ఒంటి చెక్కతలుపు తిరగడానికి తోడ్పడే తలుపుపట్టెలోని చెక్కచిడివ భాగం. చూ. చిత్రం 177.1 (కో. 49).

గొడుక్కమామ : (గొడుగు+కమాను). చూ. పర్యా. తమలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగాఉండి, పైచివర మొవదేలిఉండే ఆర్చి. చూ. చిత్రం 232. (తె. 26).

గొడుగు : వాలుగు వీధుల కూడలిలో నిలిపివ గొడుగురాయి, దానిమీది కమ్మలగొడుగు, వీటి మొత్తం (కో. 2).

గొడుగుచెక్క : (1) పర్యా. గొడుగుపీట, గొడుగుబిల్ల (2) కేమెల్లా బొమ్మలు పెట్టుకోడానికి వీలుగా అమర్చిన చెక్క. చూ. చిత్రం 278.3 (కో. 48). (2) చూ. పర్యా. గొడుగుపీట(1). ఉత్తరాసిమీద వరిచిన చెక్క (తె. 27).

గొడుగుపీట : చూ. పర్యా. గొడుగుచెక్క(1). బొమ్మలకి పెట్టుకోడానికి వీలుగా అమర్చిన చెక్క. చూ. చిత్రం 278.3. (కో. 11).

గొడుగుబండ : చూ. పర్యా. ఎలకచుంచు. గోడమీది చూపుబండ (కో. 40).

గొడుగుబల్ల : (1) ఉ. గొడ్డు. పర్యా. ఉత్తరాసిబల్ల, కట్టె దాసా, కప్పు[5], కప్పుచెక్క[2], గొడుగుచెక్క(2), దాస చెక్క, బిగువు. ఉత్తరాసిమీద పరిచిన చెక్క (కో. 40; తె. 13, 21, 27). (2) చూ. పర్యా. గొడుగుచెక్క (1). బొమ్మలు పెట్టుకోడానికి వీల్లుగా అమర్చిన చెక్క. చూ. చిత్రం 278.3 (కో. 12).

గొడుగురాయి : నాలుగువీధుల కూడలిలో నిలిపిన రాయి (కో. 2).

గొడుసు : ఉ. గొడిశ. రూ. గొడితె. పర్యా. ఒకటు[2], కూటి[2], గందు, గొడ్డలి[2], లుఱగు, లొకు. పిడస మధ్యలోని మేకువంటి భాగం. చూ. చిత్రం 184.7 (కో. 12, 14, 16, 17, 22, 26; తె. 1, 31).

గొడ్డ : పర్యా. అవారు, ఉండ[1](1), పిడచ, పుద్ద[1](2), వాయ(2), సుద్ద (2). మట్టిఉండ (కో. 13).

గొడ్డలి[1] : ఉ. గొడ్లి. చూ. పర్యా. గుదిలి. కొయ్యలు, కర్రలు, చొప్ప మొదలైనవి నరకడానికిని పనికివచ్చే పరికరం. ఇందులో ఊసగొడ్డలి, సీలగొడ్డలి (చూ.) అనే రకాలున్నాయి (కో. 12, 14, 16; తె. 17, 18, 28, 36, 41; రా. 7, 24).

గొడ్డలి[2] : చూ. పర్యా. గొడుసు, పిడసమధ్యలోని మేకువంటి భాగం. చూ. చిత్రం 184.7 (కో. 48, 49).

గొడ్డు : పర్యా. గోద, పసువు. జంతువు (కో. 27, 30, 32-34, 37, 45; తె. 2-4; రా. 31).

గొడ్డసోగ : రాతికూచాలపై దూలాలు వేసి చెరుకాకు పరిచిన పందిరి (రా. 5).

గొండి : చూ. పర్యా. తూము[2]. నీళ్ళు పొయ్యే దారి. చూ. చిత్రం 168. (కో. 6).

గొండెం : (బ. గొండ్లేలు). చూ. రూ. గొళ్లెం (కో. 17, 19-21, 34; తె. 2).

గొండ్లెం : (బ.గొండ్లేలు). చూ.రూ. గొళ్లెం[1] (తె. 30, 36).

గొబెద : చూ. పర్యా. మడతబందు. రెక్కలు తెరుచు కోడానికే మూసుకోడానికే వీలుగా కమ్మలకు పట్టిఉంచే పరికరం (కో. 11).

గొళ్లెం : (బ.గొళ్లేలు). చూ.రూ.గొళ్లెం[1] (కో. 22,32).

గొత్తు[1] : చూ. పర్యా అడ్డుగర్ర. అటక లమర్చేందుకు గోడలో నాటిన కొయ్యముక్క (రా. 15).

గొత్తు[2] : చూ. పర్యా. కమ్ను[2] (2). బావి పరిధికి కేంద్రం (రా. 16).

గొద : చూ. పర్యా. జిల్ల. ఆకుపెంకు కప్పులున్న ఇళ్ల చూపు జారకుండా వాసాల చివరవేసిన బెజ్జంలో బిగించిన కొయ్యముక్క. చూ. చిత్రం 276.7 (కో. 15).

గొద్దెర : (బ. గొద్దెర్లు). గులకరాతి ఆకారంలో కనిపించే వంపు, వంకర (రా. 18).

గొనుదు : చూ. పర్యా. గొళ్లెం[1]. తలుపులను మూసిఉంచడానికి వాడే సాధనం. దర్వాజాకమ్మిలో ఇమిడ్చిన నాగవాసాన్ని పట్టిఉండే కొక్కేలవరస. చూ. చిత్రాలు 174. 4, 192 (కో. 11).

గొనె : (బ. గొనెలు) మూలవాసాల మధ్యనున్న వాసాలను కలిపే కర్ర (తె. 13).

గొంతు : చూ. పర్యా. కూను. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (రా. 4).

గొంతురాయి : బావి అడుగు భాగంలోని చట్టురాయి. ఇది అంత మెత్తగాగాని గట్టిగాగానిఉండదు (తె. 5).

గొంది : రూ. గొందు[2]. మధ్యలో ఆగిపొయ్యే బాట (కో. 37, 38, 41-44, 46-48, 50; తె. 7; 20, 22; రా. 8. 10, 13, 24).

గొందిరస్తా : చూ. పర్యా. కాలిరస్తా. కాలిబాట (రా.30).

గొందిల్లు : చూ. పర్యా. వంటగది. పంటచేనే గది (కో. 10).

గొందు[1] : చేపుడిబొమ్మపెట్టుకునే గూడు (కో. 7).

గొందు[2] : చూ. రూ. గొంది (తె. 1).

గొన్నాం : చూ. పర్యా. గోనె, గోగు, జనుప వారలతో అల్లిన పంచి (కో. 11).

గొప్ప : మూలవాసాల మధ్య వేసే కర్ర (కో. 18).

గొబ్బిగూడు : పర్యా. ముంతగూడు. పచ్చిగోడలో డబ్బు దాచుకోడానికి చివ్వముంత నమర్చిన గూడు (తె. 29).

గొబ్బెం : (బ. గొబ్బాలు). నేల తవ్వడానికి పనికివచ్చే ఒక రకం తొల్లిక (కో. 15).

గొబ్బిరి : చూ. రూ. కొబ్బిరి (కో. 16, 20, 22, 34).

గొయ్య[1] : (బ.గొయ్యలు గోతులు,). రూ. గొయ్యి, గోతి, గోయి. లోతైన గుంట (కో. 6, 9, 13, 17, 22, 25, 32, 38, 40-44, 48; తె. 16, 19, 23, 26, 27; రా. 2, 5).

గొయ్య[2] : చూ. పర్యా. గాడి[1]. గానుగరాతి చక్రం తిరిగే సవ్వటి గుండ్రటి కాలవ. చూ. చిత్రం 54.13 (తె. 19, 20, 23, 32).

గొయ్యి : చూ. రూ. గొయ్య[1] (కో. 1, 14, 21, 26, 29, 31, 34; తె. 28, 32, 34).

గొరకట్టె : మిద్దెలపై తడికలమీద బరువుకు పడవేసే కొయ్య (రా. 31).

గొరిగ : గుమ్మగు (కో. 43).

గొర్రె : పర్యా. తగురు. మేషము, మేషి (తె. 27, 29).

గొలుకు : పందెం వేసే గవ్వ (రా. 30).

గొలుగు : పర్యా. గోగు, పుండి. ఆకు కూరగాను, కాడలి నార తీయడానికి, పూరిళ్ళు కప్పడానికి పనికివచ్చే తృణవిశేషం. దీన్ని 'గులుగు, పుంటికూర, పుండికూర' అని

కూడా పిలుస్తారు. దీనిలో 'కొండగోగు' (*Cannabinus sativa*, Man.), 'సీమ గోగు' (The Roselle plant). అనే భేదాలున్నాయి. Dekanee hemp, Hemp-leaved Rose mallow, Hemp plant, *Hibiscus cannabinus*, Linn; Lush. (కో. 22).

గొలుసు[1] : ఉ. గొల్సు. గానుగకర్రను కాడికి కలిపి కట్టే ఇనప కొక్కేల వరస (కో. 35, 48; తె. 1, 3-5, 8-12, 14, 16, 22, 25, 26, 28, 31, 33, 36-38, 42; రా. 18).

గొలుసు[2] : చూ. పర్యా. గొళ్లెం[1]. తలుపులను మూసిఉంచడానికి వాడే సాధనం. దర్వాజా కమ్మిలో ఇమిడ్చిన నాగవాసాన్ని పట్టిఉండే కొక్కేల వరస. చూ. చిత్రాలు 174. 4, 192 (కో. 1-16, తె. 29; రా. 7, 18, 23).

గొలుసుచిలుకు : చూ. పర్యా. గొళ్లెం. తలుపులను మూసి ఉంచడానికి వాడే సాధనం. దర్వాజా కమ్మిలో ఇమిడ్చిన నాగవాసాన్ని పట్టిఉండే కొక్కేల వరస. చూ. చిత్రాలు 174.4, 192 (రా. 21).

గొలుసుముగు : లంకెలు లంకెలుగా గీతలు గీస్తూ వేసిన ముగ్గు (కో. 7).

గొళ్లకత్తి : ఉక్కు ముక్కతో చేసిన కత్తి (కో. 11).

గొళ్లెం[1] : ఉ. గెల్లెం గొల్లెం, గొల్లేం. (బ. గొళ్లేలు, గొల్లేలు). చూ. గొండెం, గొండ్లెం, గొణ్లెం. పర్యా. గొనుదు, గొలుసు, గొలుసుచిలుకు, చిలుకు[1](1). తలుపులను మూసిఉంచడానికి వాడే సాధనం. దర్వాజా కమ్మిలో ఇమిడ్చిన నాగవాసాన్ని పట్టిఉండే కొక్కేల వరస. చూ. చిత్రాలు 174. 4, 192 (కో. 18, 23-31, 33-35-39, 41; తె. 1, 3-28, 31-35; రా. 26).

గొళ్లెం[2] : (బ. గొళ్లేలు) చూ. పర్యా. చింతకాయ. గానుగ దూలానికి చివర తగిలించే 'S' ఆకారపు ఇనప కొక్కెం (కో. 31, 35).

గొసికాడు : ఒకే మంటలో ఉండేటట్లు చెక్కిచిడిన ఖండి ఆకు (రా. 21).

గో_ : చూ. రూ. గోగు (కో. 11).

గోకు : క్రి. పర్యా. తేచు, దోచు, మైకు, గీరు. గీకు (రా. 1, 5).

గోకురు : చూ. పర్యా. గవ్వ. కొన్ని జంతువులచుట్టూ ఉండే రక్షకకవచం (కో. 5).

గోకురుసున్నం : చూ. పర్యా. గవ్వసున్నం, గవ్వలను కాల్చి తయారుచేసిన సున్నం (కో. 5).

గోగు : ఉ. గోగి. రూ. గో_. చూ. పర్యా. గొలుగు. ఆకు కూరగాను, కాడలు నారతీయడానికి, పూరిళ్లు కప్పడానికి పనికివచ్చే తృణవిశేషం. దీన్ని 'గులుగు,—పుంటికూర, పుంటికూర' అనికూడా పిలుస్తారు. దీనిలో 'కొండ గోగు' (*Cannabinus sativa*, Man.), 'సీమ గోగు' (The Roselle Plant) అనే భేదాలున్నాయి. Dekanee hemp, Hemp-leaved Rose mallow, Hemp plant, *Hibiscus cannabinus*, Linn; Lush. (కో. 5, 28, 30, 32, 33-37, 41; తె. 4-7, 12).

గోగుముక్క : చూ. పర్యా. కంకర(రాయి). పునాదులను దిట్టపరచడం, శ్లాబులు పోతపోయ్యటం, రోళ్లుచేయడం మొదలైన పనులకు పనికివచ్చే రాతిముక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగాఉంటాయి (రా. 30).

గోటిరాయికట్టుబిడి : అలమరల వెనక అరరాయి మందంలో పల్చనిగోడ కట్టే పద్ధతి (రా. 4).

గోటు[1] : (బ. గోట్లు). చూ. రూ. గోడు[1](1). (కో. 1, 36-38, 41, 43, 47; రా. 4, 5, 13).

గోటు[2] : వట్టివేళ్ల చాపకు కుట్టే అంచు (తె. 5).

గోటు[3] : చూ. పర్యా. మోటు[2]. ఇటికపు అతుక్కున్న మట్టిపెళుసు (రా. 4).

గోటువరస : ఉ. గోటొర్సు. చదరపు రాళ్లను నిలువున ఆతికే తీరు (కో. 37, 41, 42, 45, 47).

గోడ : పర్యా. కట్టు[2](3), కట్టు[2](2). మట్టి, రాయి, మొదలైన వాటితో చాటుకోసం. రక్షణకోసం కట్టిన నిర్మాణం.

చూ. చిత్రం 247 (కో. 1-50; తె. 1-44; రా. 1-40).

గోడకమ్మి : గోడలోకి దూర్చిన కత్తెరకమ్మి (కో. 6).

గోడకాలడుగు : పర్యా. చట్టం[4]. పునాదిగా తవ్వినగుంట అడుగుభాగం (కో. 37, 47).

గోడకాలు : గోడకట్టిన స్థలం; కట్టుబడి పూర్తిఅయిన తర్వాత కినిపించనిది (కో. 37, 38, 41, 42, 46, 47).

గోడమెట్టు : గోడ పై అంచు (రా. 6).

గోడరాయి : చూ. పర్యా. ఉత్తరాతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (రా. 28).

గోడి : (1) ఉ. గోటి. చూ. రూ. గొడు[1](1). (కో. 9, 18; తె. 2, 12). (2) చూ. రూ. గేడి (కో. 24-31; తె. 7, 42).

గోడు[1] : (1) ఉ. గోడె. విణ. గోటి. రూ. గూడి, గేడి, గోటు[1], గొడి(1), గోళి. పర్యా. గొడిక, దోరెం(2), సూది[2]. ఇటుకను తారసను వెడల్పుమీద నిలబెట్టిన పేర్పు. చూ. చిత్రం 229.2 (కో. 15, 16, 19, 21, 32, 33, 42, 46, 48; తె. 7, 13, 16, 27; రా. 1, 17). (2) చూ. రూ. గేడి (కో. 22, 25, 26-28).

గోడు[2] : చూ. పర్యా. కచ్చు[2](3). అచ్చులోఉన్న పచ్చి ఇటికకు నేలమీది సన్నసన్న రాళ్లు, మట్టి అతికినందున ఏర్పడిన బుడిపె (కో. 35).

గోడు[3] : క్రి. చూ. పర్యా. వత్తు. (తారసరాతి) కప్పు వేయు (కో. 46).

గోడురాయి : (1) ఉ. గొట్రాయి, గోడిరాయి. చూ. పర్యా. గేడిరాయి. నిలువుగాఉంచిన పొడుగాటి రాయి (కో. 21, 24, 28, 31, 32, 47). (2) చూ. పర్యా. గేడిరాయి(2). గొడ్ల కొట్టాల్లో నిలువున పాతివ పొడుగాటి రాయి (కో. 15).

గోడెట్టు : క్రి. చూ. పర్యా. ఓరేయు. ఇటుకలను నిలువున పేర్చు (కో. 11).

గోతాం : ఉ. గోతం. (బ. గోతాలు). చూ పర్యా. గోనె. గోగునారతో అల్లిన సంచి (కో. 37, 41, 43, 45, 47, 48; రా. 8, 11, 28).

గోతి : చూ. రూ. గొయ్య[1] (తె. 14).

గోతింగార్చి : (గోతింగు < ఆం. Gothic) చూ. పర్యా. ముక్కోణమార్చి. త్రిభుజాకారంలోఉండే ఆర్చి. చూ. చిత్రం 234 (కో. 35).

గోతీ : మూతి పగిలిన కడవ (రా. 9).

గోద : చూ. పర్యా. గొడ్డు. జింతువు (తె. 28-30).

గోదలి : చూ. పర్యా. గాడిపాకు. గొడ్లనుకట్టివేసే చోటు (రా. 24)

గోదాం : ఉ. గోదాను (< ఆం. godown). పర్యా. గడంగు. సరకులను నిలవచేసే పెద్దకొట్టు (కో. 11; తె. 5, 7, 22, 29, 35, 40).

గోదు : చూ. రూ. గోందు (తె. 7).

గోదుమరాతు : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపు మస్తురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు తీవ్రతాపోష్ణపీడనాలవల్ల స్ఫటీకీకరింపబడి, దిట్టపడి, చక్కని ఆకారంపొంది ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, నున్నగాఉండి, బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడేరకం (Statuary marble) ఒకటి, పొడలుపొడలుగా మచ్చలుమచ్చలుగాఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర, లేక పట్టిక ఒక్కోరంగులోఉండి, అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈ రాళ్లలోఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి, కొన్నిచోట్ల ఇంటి

కప్పును కూడా ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవటం కద్దు. ఉదా: కడపబండ. ఇది గోధుమరంగు రాయి (తె. 22)..

గోని: చూ. రూ. గోనె (కో. 8, 9, 21, 28-30, 32; తె. 2, 30).

గోను: చూ. రూ. గోనె (రా. 23).

గోనె: ఉ. గోనె. రూ. గోని, గోను. పర్యా. అంకె, గొన్నాం, గోతాం, బస్తా, గోగు, జనప నారలతో అల్లిన పంచి (కో. 6, 38, 43; తె. 25, 26; రా. 4, 9, 31).

గోందు: రూ. గోదు. చూ. పర్యా. జిగురు[1] (2). కొన్ని చెట్లనుంచి దొరికే చిక్కని ద్రవం. ఆరినప్పుడు గట్టి పడుతుంది. నీళ్ళలో కలుస్తుంది. వస్తువులను అతకడానికి పనికివస్తుంది. ఈ లక్షణాలున్న పదార్థం (తె. 29, 32, 33).

గోపాదం: రూ. గోవుపాదం. చూ. పర్యా. జిట్టు. నాలుగు అంగుళాలు (కో. 7).

గోపీచందనం: ఉ. గోపీచంద్. చూ. పర్యా. పసుపుపచ్చ-వర్ణపట్టికలోని అయిదో వన్నె (కో. 18, 21, 25, 28).

గోపీరంగు: చూ. పర్యా. పసుపుపచ్చ. వర్ణపట్టికలోని అయిదో వన్నె (కో. 26, 29, 31, 32; రా. 28, 32).

గోపురంగూడు: చూ. పర్యా. కమానుగూడు. త్రిభుజాకారంలోఉండే గూడు. చూ. చిత్రాలు 210, 212, 213 (కో. 39).

గోపురపార్శ్వ: చూ. పర్యా. తమలపాకార్శ్వ. మధ్యభాగం గుమ్మటంలాగాఉండి, పైచివర మొనదేలి ఉండే ఆర్శ్వ. చూ. చిత్రం 232. (కో. 37, 39).

గోపురం: ఉ. గోపురం, గుండ్రటి మొనదేలిన కప్పు (కో. 37; తె. 6).

గోబి: చూ. రూ. గోవి (కో. 13; తె. 9, 11).

గోముక్కురాయి: (1) చూ. పర్యా. అబ్బురుల్లి. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలి పొరల్లో ఉన్న సుద్దనీరు ఉపరితలానికి వచ్చి, ఆ తర్వాత చెట్టుగా ఉండే దీర్ఘకాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టి పడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా, గుల్లగుల్లగాఉండి. ఇనుముతో సుద్దతో కలిసిఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సైట్, కంకర్' (*Calcite Kankar*), అంటారు.దీన్ని కాల్చి సున్నం తయారు చేస్తారు. తీవ్రతా పోషణపీడనాలవల్ల కాలక్రమాన ఇదే 'సున్నపురాయి' (Lime stone)గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (కో. 30). (2) చూ. పర్యా. కండె రాయి. ఇది 'మేగ్నటైట్' (Magnetite, Magnetic iron ore=Fe_3O_4) అని సాంకేతికంగా పిలవబడే నల్లని ఇనపఖనిజంతో కలిసిన క్వార్ట్జ్‌రాయి భేదం (*Quartz-magnetite*). చూ. ఇనికరాయి (రా. 14).

గోయి: చూ. రూ గొయ్య[1] (కో. 23).

గోరుకట్టు: పర్యా. తడిక కప్పు. తడికలు వేసి కప్పిన కప్పు (రా. 10).

గోరుమీటు: గద్దగోరును తగిలించే కొండి (కో. 26).

గోరె: పొడుగాటి కామకు చివర దీర్ఘ చతురస్రాకారపు ఇవపరేకు బిగించి తయారుచేసిన ఒకరకం పార. మట్టి మొదలైన వాటిని కప్పుగా చేర్చడానికి వాడే పరికరం (రా. 4).

గోరెత్తు: చూ. పర్యా. పరుపు[1] (1). ఇటుక తారస రాళ్ళను వాటి మందంమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (తె. 21).

గోర్చెక్క: చూ. పర్యా. చూరుచెక్క[1]. పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క. చూ. చిత్రాలు 16.5, 276.11 (రా. 11).

గోర్జా: చూ. పర్యా. సందు[1] (1). రాళ్ల వరసలకు మధ్య నున్న స్థలం (కో. 12).

గోర్జి : రోడ్డు పక్క-నున్న గుంట (కో. 4)

గోల[1] : చూ. రూ. కోల (తె. 13, 28).

గోల : కుమ్మరింట్లో మట్టికలిసే స్థలం (తె. 8).

గోలం : ఉ. గోలాం. (బ. గోలాలు). చూ. రూ. గోకెం[1] (1). (తె. 34; రా. 5, 9, 12_15, 20, 21, 30, 32).

గోలి : (1) ఇంటి వెనకున్న పంచవంటి తావు (కో. 7). (2) గోడ పక్క-నుంచి దించే సన్నచూరు (కో. 8)

గోలిగోడ : చూ. పర్యా. కడగోడ. ఇంటిపక్క- గోడ. దీని తర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (కో.1).

గోలిచెక్క- : మిద్దెటిల్లు గెలవాసాల మధ్యవేసే మూల చెక్క- (కో. 9).

గోలిమట్టు : గోలిచెక్క-ల జత (కో. 9).

గోలిల్లు : ఒక వైపున దడిగోడఉన్న ఇల్లు. చూ. చిత్రం. 11 (కో. 2).

గోలీ : చూ. రూ. గోలు (2). (కో. 8).

గోలు : (1) (బ. గోల్లు). పర్యా. కచ్చు[1] (4), చెక్కి,నక్కు-, బొద్దు[1](1). చెక్క-డప్పనిలో ఉబ్బెత్తుగాఉండే భాగం. చూ. చిత్రం 274.5 (తె. 21,29_31,40; రా. 16,18,21). (2) ఉ. గ్రేలి. రూ. గోలీ. చూ. పర్యా. గుండ్రం. వట్టులం, వలయాకారం (తె. 28_30,40). (3) చూ. పర్యా. గలతా. స్తంభానికి వైన, దూలానికి కింద నగిషీగా చేసిన కట్టుబడి పనిలో, కొన గుండ్రంగా ఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం (తె. 30,44).

గోలుకమాను : (గోలు < హిం. గోల్) చూ పర్యా.రౌనార్చి. గుండ్రంగాఉండే ఆర్చి. చూ. చిత్రం 237 (తె. 26,27).

గోలుకాలవ : సున్నబ్బట్టీలో పొయ్యి దగ్గర తీసిన గాడి (తె. 30).

గోలుగోడ : చూ. పర్యా. కడగోడ. ఇంటి పక్క-గోడ. దీని తర్వాత గదు లుండవు. చూ. చిత్రం 248 (కో. 4).

గోలుతాపి : చూ. పర్యా. ఎదురాకుతాపి. సన్నగా, పొడుగ్గా, కోలగాఉండే రేకుగల చిన్న తాపి. సన్న పనులకు వాడేది. చూ. చిత్రం 85 (రా. 21).

గోలుపొయ్యి : గుండ్రటి పొయ్యి (తె. 30).

గోలుబావి : పర్యా. కైవారంబావి. గుంపుబావి, రాముబావి. గుండ్రటి చుట్టుగోడ గల బావి. చూ. చిత్రం 292 (తె 29,42; రా. 26).

గోలురాయి : (గోలు < హిం. గోల్, గోలా). చూ. పర్యా. గుండు[3]. గుండ్రంగాఉండే రాయి (తె. 36).

గోలుసిడీ : చూ. పర్యా. రౌనుపెట్టు. గుండ్రంగాఉండే పెట్టు (తె. 12).

గోలెం[1] : (1) ఉ. గోల్తేం.(బ. గోలేలు). రూ. గోలం. పర్యా. అవుజు[1], గాబు[1], గూన[2] (1), చనిక, తస్తు, తొట్టి[1] (1), దొనె, బాన, బోసు. మట్టితో చేసిన లోతైన పాత్ర. చూ. చిత్రం 309 (కో. 1, 2,4,5,8,11,13,16; రా. 8,9,11). (2)(బ. గోల్తేలు). చూ. పర్యా. ఓడ. ధాన్యం నిల్వచేసే పెద్ద మట్టిపాత్ర. చూ. చిత్రం 306.1 (తె.10).

గోలెం[2] : గుడిసె కప్పుమీద పోర్లించే మట్టికుండ. దీని కింద మట్టుపైన ముళ్లకంప పెట్టారు. ముళ్లకంప గద్దలు వాలకుండా రక్షణకు (కో. 7).

గోలెం[3] : బావి వర (తె. 44).

గోలెంబావి : వరల బావి (తె. 44).

గోల్‌కర్ణి : చూ. పర్యా. గంపెకర్ణె. గరిటలాగా దొప్పగా ఉండే కరిజీ. చూ. చిత్రం 89 (రా. 17).

గోల్‌గలతా : చూ. పర్యా. గలతా. స్తంభానికి పైన దూలానికి కింద నగిషీగా చేసిన కట్టుబడి పనిలో, కొన గుండ్రంగాఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం (తె. 4).

గోల్‌గుండు : చూ. పర్యా. గుండు[1](2). తాపీ పనివాళ్లు గోడల మట్టం సరిచూడటానికి వాడే పరికరం. తూకం బిల్ల (చూ.) కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానోఉండే లోహపు ముద్దను చదరంగా

ఉండే రేకు మధ్యనున్న బెజ్జంలో నుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారుచేస్తారు. చూ. చిత్రం 100 (తె. 21).

గోళీ : ఉ. గోలీ. చూ. రూ. గోపు[1] (1). (కో. 3-6).

గోవ[1] : ఉ. గోవు. రూ. కోవ, గోబ. పర్యా. పరంజా, మచ్చు[2], మంచె (2), మేరవ, సారవ[1]. ఎత్తుగాఉండే గోడలను కట్టడానికి వాటి పక్కనే కట్టిన తాత్కాలిక నిర్మాణం. ఒకవైపున నేలలోకి పాతిన కర్రలను, రెండో వైపున కట్టుతున్న గోడలో పెట్టిన కన్నాలను కలుపుతూ అడ్డకర్రలువేసి దీన్ని నిర్మిస్తారు. దీనిపై పనివాడు విలవడానికి, సామగ్రిని పేర్చుకోడానికి, వీలుగా వెదురుగడలను పరుస్తారు. లేదా చెక్కలు పెట్టారు; లేక తడికలు వేస్తారు. పని పూర్తికాగానే దీన్ని విప్పి వేసి గోడలోని రంధ్రాలను పూడుస్తారు. చూ. చిత్రం 76 (తె. 10,15,16,21,28,36,41).

గోవ[2] : రూ. గోలు. పర్యా. ఈసు, నల్లి, నేకు. పేనని నార (కో. 8,9,11,14-17,20).

గోవకట్టు : పర్యా. తడపచుట్టు, తూండు, నారకట్టు. తాటితో కట్టిన కట్టు (కో. 18).

గోవుకచ్చె : చూ. పర్యా. నిలువు(కర్ర) (1). పరంజాను నిలిపే పొడుగాటి కర్ర. చూ. చిత్రం 76.4 (తె. 30).

గోవుపాదం : చూ. రూ. గోపాదం (కో. 3).

గొండా : ఉ. గవండా. రూ. గమండా. చూ. పర్యా. బేలు దారి. ఇల్లా కట్టే వడివాడు (రా. 25, 29).

గొవి : చూ. పర్యా. గేటు. వీధి వాకిలి; దావికున్న తలుపు (తె. 39).

గొరమ్మచెట్టు : ప్రహరీ కంపగా వాడే ఒక రకం చెట్టు (రా. 2).

గ్రావైటురాయి : (గ్రావైటు < ఆం. Granite). చూ. పర్యా. ఎరకంచురాయి. భూమి ఉపరితలంమీద పర్వ

సాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోతాదైన అణువులతో పొరలు ఏర్పడని ఈజాతి నేలుపురాయి (Igneous rock) ఫెల్స్పార్ (చూ. గుండురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్‌బ్లెండ్ (చూ. నల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతరఖనిజాలు కూడా కొద్ది పాళ్లలో కలిసిఉంటాయి. ఈజాతిరాళ్లు పర్వత శ్రేణుల మధ్యభాగాల్లో పొడుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో, అనేక విధాలుగాఉండే ఈకఠినశిలలు సర్వోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాతి రంగు నలుపు (కో. 6,30).

గ్రావెల్ : (< ఆం. Gravel) చూ. పర్యా. కంకర (రాయి). పునాదులను దిట్టపరచడం, ళ్లాబులు పోత పోయ్యటం, రోడ్లు వెయ్యటం మొదలైన పనులకు పనికి వచ్చే రాతిముక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగా ఉంటాయి (కో. 19).

ఘ

ఘనం : ఉ. ఘనుం. పర్యా. ఘాతం. పొడుగు, వెడల్పు, ఎత్తు. లేక లోతు గల పరిమాణం (కో. 42-47, 50).

ఘాతం : చూ. పర్యా. ఘనం. పొడుగు, వెడల్పు ఎత్తు లేక లోతు గల పరిమాణం (రా. 5).

చ

చక్కన : ఉ. సక్కన. పర్యా. చాయ, చూపు, సరితావు. ఎదురు (కో. 35).

ఉ = ఉచ్చారణాదేశం (-తరువాత); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (-మరుపు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

చక్కం : చూ. పర్యా. పల్లనం. కాగు, నవ్యం (రా. 19).

చక్కరాయి : (1) చూ. పర్యా. ఎర్రరాయి2. ఇది సున్నపు మట్టురాయి (Calerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు లేవ్రతాపోష్టపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టబడి, చక్కని ఆకారం పొంది ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, సున్నగాఉంది బాగా పాలీష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒక్కటి, పొడలుపొడలుగా మచ్చలుమచ్చలుగా ఉండేరకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర, లేక పట్టిక ఒక్కొరంగులోఉంది అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధానభేదాలు ఈ రాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి. అలంకరణకు, ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి, కొన్ని చోట్ల ఇంటికప్పుకుకూడా ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో వీన్ని పిలవటం కద్దు: ఉదా: కడప ఱాండ (రా. 9). (2) చూ. పర్యా. కందిపొడరాయి. కట్టుబడికి గాని నేలపై పరవడానికి గాని స్తంభాలుగా నిలపడానికి గాని వాడే చెక్కిన, లేక మలిచిన రాయి. చూ. చిత్రాలు 44,165.4 (రా. 22).

చక్రం : (1) ఉ. చెక్రం. పర్యా. ఉండ2(1), కప్పి1, గానుl(1), గారె(1), గాలీ, గాలు, గిర1(1), గిరికి(1), గిర్ర1, గిల్ల1 (1), గీర, గేర, జోడు3, పయ్యా, రొజ, రొద. బండికుండలో బిగించిన ఆకులను పటి ఉండే గుండ్రటి కొయ్యచట్రం. చూ. చిత్రం 74.1 (కో. 4, 22, 25, 29_31, 33, 38, 39, 41, 43_49; తె. 5, 7_10. 16, 19, 29, 35; రా. 2, 8, 9, 13, 21, 25, 27, 29_32). (2) చూ. పర్యా. ఆరె, సారెచక్రం (కో. 38).

చక్రంసూల : చూ. పర్యా. రౌనుబట్టీ. గుండ్రంగాఉండే సున్నపుబట్టీ. చూ. చిత్రం 64 (కో. 49).

చంక1 : ఉ. సంక. పర్యా. కడాకట్టు, కమానొర్పు, దరి2. ఆర్చీకి పక్కనున్న రాతిపేర్పు (తె. 18, 22).

చంక2 : ఉ. సంక. పక్కగది ముందున్న అరుగు (తె. 29, 30).

చంకగోడ : (1) చూ. పర్యా. కతగోడి. ఇంటి పక్కగోడ. వీని తర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (తె. 28) (2) బట్టీకి నాలుగువైపులా కట్టేగోడ (తె. 28).

చంకపట్టె : (1)ఉ. సం_. చూ. పర్యా. తొట్టికర్ర. రొట్టి అల్లికానికి ఆధారంగా చట్రంనుంచి తొట్టిపీటవరకు రెండువైపులా నిలిపిన పొడుగాటి కర్ర (కో. 46,48). (2) చూ. పర్యా. పర2. బండిపరంనుండి నొగమాను మీదికి బిగించిన పట్టె (కో. 48).

చచ్చదరం : చూ. పర్యా. చచ్చౌకం. నాలుగు భుజాలూ సమాన పరిమాణంలోఉన్న చతురస్రం (తె. 23).

చచ్చు : (1) ఉ. సచ్చు. చూ. పర్యా. చిటు2, జజ్జు(2). రాతిలోని మెత్తగా తెగే భాగం (కో. 43; రా. 8, 11). (2) చూ. రూ. జజ్జు (1). (రా. 14, 30, 31).

చచ్చుదిండు : చూ. పర్యా. జర్జు2. కట్టుబడికి పనికివచ్చే రాళ్లు సమృద్ధిగాదొరికే మందపాటి రాతిపొరల సమూహం (రా. 28).

చచ్చౌకం : రూ. చత్తోకం పర్యా. చచ్చదరం, చౌకుండి, సచ్చౌకం. నల్చదరం, నాలుగు భుజాలూ సమాన పరిమాణంలోఉన్న చతురస్రం (తె. 7; రా. 8, 10, 11).

చట్టంమూలం : ఇంటి చట్రాన్ని మోసే పెద్దమూలం (తె. 30).

చట్టపుకొయ్య : పర్యా. చట్టపుబద్ద, చట్రంపట్టె, కొడ్డిబద్ద. దూలాలకు అడ్డంగా ఇంటి చట్రంలో భాగంగా వేసే వాసం (కో. 33).

చట్టపుదబ్బ : ఉ. చట్టప్పర్ద. చూ. పర్యా. మట్టప్పలక. ఆకుకప్పుమీది మిట్టపల్లాలు సరిచూసే చెక్కసాధనం. చూ. చిత్రం 95 (కో. 41).

చట్టపుబద్ద : ఉ. చట్టబ్బర్ద. చూ. పర్యా. చట్టపుకొయ్య. దూలాలకు అడ్డంగా ఇంటి చట్రంలో భాగంగా వేసే వాసం (కో. 46).

చట్టుపువాసం : ఉ. చట్టపాసం. కొమ్మల్లమీది నిలిపిన చట్టం, పిల్లదూలం, మొదలైనవాటిని మోనే వాసం (తె. 23).

చట్టుబ్బిద్ద : చూ. పర్యా. రీపసు(పట్టె). ఇంటి కప్పు వేయ డంలో వాడే పలచనిచెక్క-- దంతులమధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 46)

చట్టం[1] : ఉ. చట్టాం, చెట్టం, సట్టం. రూ. చట్రం[1]. పర్యా. చిక్క-ం[1](1). దొడ్డి[2](1), బుట్ట[2]. పోతపోయవలసిన సిమెంటు మొదలైన వాటికి ఆకారమిచ్చే విడిభాగాల కలయిక (కో. 33, 37, 43, 46, 47; తె. 22, 23, 25, 30, 43; రా. 28).

చట్టం[2] : ఉ. సట్టం. రూ. చట్రం[3]. పర్యా. పరం, పలగడ, మంచం. పాట్య. బండి ఇరుమీసుద నిలిచే నిలువు అడ్డ పట్టెలు (కో. 30; తె. 3-5, 7-9, 12, 15, 38; రా. 16-18).

చట్టం[3] : ఉ. సట్టం. సట్టా. రూ. చట్రం[2]. కిటికీల తలుపుల రెక్క-లను బిగించడానికి వీలుగా తయారుచేసిన కొయ్యల కూర్పు (కో. 39; తె. 7, 40, 43; రా. 14, 21).

చట్టం[4] : ఉ. సట్టం. చూ. పర్యా. గోడకాలతుగు. పునాదిగా తవ్వివ గుంట అతుగుభాగం (కో. 41; రా. 29).

చేట్టం[5] : చూ. పర్యా. పరుపు[1] (1). ఇటుక తారసరాళ్లను వాటి మందంమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3. (రా. 9. 10).

చేట్టంపట్టె : చూ. పర్యా. అంటుబిల్ల. బండి చట్రానికి బిగించిన చెక్క-పట్టె (తె. 7).

చట్టి : రూ. అట్టి, చట్టు. పర్యా. అటిక, అటికెబుడ్డి, ఎళల, చిడ్డిపిరత, చివ్వ[2](2), దుత్త, బోలె(2), ముంత[1], వొవ్వ(1), చివ్వ మట్టిపాత్ర (కో. 3, 10, 13, 30; తె. 3, 5, 14; రా. 14, 21).

చట్టిపిరత : చూ. పర్యా. చట్టి. చివ్వ మట్టిపాత్ర (కో. 12, 16).

చేట్టు[1] : (1) ఉ. చట్టు, సట్టు. పర్యా. గట్టిదరి, గట్టినేల, గట్టు[2], రాతికొట్టుకు, రాతినేల. గట్టిగాఉండే నేల. పునాది ఇక్క-డ నుంచి కట్టుకరావడం మేలు (కో. 28, 31, 38, 42; రా. 13, 15-18, 20, 21, 29, 30, 32). (2). ఉ. సట్టు. కఠినంగా భూమి లోపలఉన్న రాతినేల (కో. 29; రా. 5-28).

చేట్టు[2] : చూ. రూ. చేట్టి (రా. 1, 2, 4, 6, 28).

చేట్టుబావి : పైన కనిపించే చట్టునుండే చుట్టుగోడలు కట్టిన బావి. లోందరగా కుంగదు (రా. 13).

చేట్రంతలుపు : చూ. పర్యా. పొట్టింపుతలుపు. మధ్య భాగం ఉబ్బెత్తుగా చేసి చట్రంలో బిగించిన చెక్క-ల తలుపు. చూ. చిత్రం 194.6. (కో. 18, 20, 26).

చట్రపుపేడు : చూ. పర్యా. పరదాచెక్క-. (2). అలమరను అరలుగా విభజించే చెక్క-. చూ. చిత్రం 218 (కో. 11)

చేట్రం[1] : రూ. చట్టం[1] (కో. 3, 7, 11, 17-19, 21, 22, 25, 26, 31, 42; తె. 15).

చెట్రం[2] : ఉ. సట్రం. చూ. రూ. చట్టం[3] (కో. 23, 26, 29-32; తె. 1, 6, 31).

చట్రం[3] : చూ. రూ. చట్టం (కో. 25, 29; తె. 13).

చట్రంపట్టె : చూ. పర్యా. చట్రపుకొయ్య. దూలాలకు అడ్డంగా ఇంటిచట్రంలో భాగంగా వేసే వాసం (కో. 16).

చేట్లరుగు : చూ. పర్యా. కుదురు[1] (1). పొయ్యికి పక్క-న ఎత్తు తక్కు-వగా కట్టిన చిన్నఅరుగు (రా. 4).

చేంద్ర : ఉ. చంద్ర, సంద్ర, రూ. సంద్ర. ముళ్లు గల ఒకానొక ఎడారిచెట్టు. దీని కలపతో దూలాలు, మొగ రాలు, శంకుకర్రలు, చేస్తారు. కంచెగా నాటుతారు. కర్రతో ముఖ్యంగా రోళ్లను చేస్తారు. ఎండు కట్టెగాని, కట్టెకాల్చి చేసిన బొగ్గుగాని, వంటచెరకుగా ప్రశస్తం. దీన్నే 'ఖదిరం' అని కూడా పిలుస్తారు. Acacia tree, *Acacia sundra*, D. C, W. I., *Mimosa*

sundra, Roxb. దీనిలో 'తెల్ల చండ్ర' (*Acacia-suma*) వంటి రకాలుగూడా ఉన్నాయి (కో. 13, 14, 18, 24, 28–33, 47; తె. 3, 6, 7, 14, 15, 24–28; రా. 14, 31).

చతురంగొయ్యి : శంకుకర్రను పాతడానికి తవ్విన నల్చదరపు గుంట (కో. 26).

చతురం : చూ. రూ. చదర•2 (కో. 23,26,29,31,32).

చతుర్భవంతి : చూ. పర్యా. లోగిలి(ల్లు). మధ్యనున్న ఖాళీ స్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు. చూ. చిత్రం 19 (కో. 14).

చతుశ్శాల : ఉ. చతుర్శాల. రూ. చత్రశాల. చూ. పర్యా. లోగిలి(ల్లు). మధ్యనున్న ఖాళీ స్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు. చూ. చిత్రం 19 (తె. 12, 15).

చత్తోకం : ఉ. సత్తోకం : చూ. రూ. చచ్చౌకం (రా. 6).

చత్రశాల : ఉ. చత్రుశాల. చూ. రూ. చతుశ్శాల (తె. 8, 10, 11, 16, 17, 21, 22, 23, 32).

చదనం : చూ. రూ. చదరం² (రా. 3).

చదరపడు : క్రి. పర్యా. ఇగ్గు (4). ఎత్తుపల్లాలు లేకుండా చదునుగానుండు (తె. 42).

చదరపిటిక : చూ. పర్యా. తారస. చిన్నవైజు ఇటిక. పలచగా చదరంగాఉంటుంది. ఇంటికప్పు తయారీలో వాడ్తారు. చూ. చిత్రం 33 (కో. 2).

చదరపిల్లు : చూ. పర్యా. చౌకపిల్లు. పొడుగు వెడల్పులు సమానంగాఉన్న నిట్రాడిల్లు. చూ. చిత్రం 9 (కో. 41; రా. 12).

చదరపుగూడు : చూ. పర్యా. చౌకంగూడు. నలు పలకలుగా ఉండే గూడు (కో. 44).

చదరపుబట్టీ : చూ. పర్యా. దొడ్డికడ్డీ. గుజ్జులమీద బిగించే అడ్డకర్ర చూ. చిత్రం 248.4 (కో. 26).

చదరపుపెంకు : ఉ. చదర–, చదరం–, చదుపు– చదర పెంకు చూ: పర్యా. పాలాస్త్రి. వల్చదరంగా పలచగా ఉండే పెంకు. ఇంటికప్పు తయారీలో వాడేది. చూ. చిత్రం 35 (కో. 1, 2, 45–50; రా. 2, 7, 10, 11, 13, 15, 16, 22, 32).

చదరపుపెండి : ఉ. చదరపెంకి. వెదురుబద్దలతో చదరంగా కట్టిన పూతపెండె (రా. 10).

చదరపుబావి : ఉ. చదరబ్బావి. చూ. పర్యా. చౌకెంబాయి. వల్చదరంగాఉండే చుట్టుగోడఉన్న బావి. చూ. చిత్రం 293 (కో. 48).

చదరపురాయి : చూ. పర్యా. చౌకంబంచ, చౌకంరాయి¹(1) చౌపురాయి, పలకరాయి (2), పాపురాయి¹(1), మపు ర్రాయి. చదరంగా, నాలుగు పలకలుగాఉన్న రాయి. చూ. చిత్రాలు 45,169 (కో. 31, 37).

చదరపురాయి : చూ. పర్యా. తారస. చిన్నవైజు ఇటిక. పలచగా, చదరంగా ఉంటుంది. ఇంటికప్పు తయారీలో వాడ్తారు. చూ. చిత్రం 33 (రా. 2).

చదరం¹ : ఉ. సదరం, సద్రం. రూ. చదును, చదుపు. పర్యా. అసును, ఒంపు², చదాటు, నునుపు¹, నున్న. రాపు, సవర, సాపు, సాపుమానం. మెత్తన, నున్నన, ఎగుపుదిగుళ్ళు లేకుండటం (కో. 20, 33, 35, 39; తె. 11, 30; రా. 5, 14, 19, 21, 29, 32).

చదరం²: ఉ. చదరం, సదరం. రూ. చతురం, చదవం. చూ. పర్యా. చౌకం¹. నాలుగు భుజాలుగలది, చతు రస్రం (కో. 23, 37, 38, 41–43, 47; తె. 5, 9, 38, 42; రా. 2, 11, 18).

చదరం³: (1) ఉ. సదరం. చూ. పర్యా. పట్టె¹ (1). కొయ్యవాసం (కో. 18–20). (2) చూ. వర్యా. అడ్డబెలుగు. అడ్డంగా పరిచే వాసం (కో. 23).

చదరంపట్టి : చూ. పర్యా. దొడ్డికడ్డీ. గుజ్జులమీద బిగించే అడ్డకర్ర. చూ. చిత్రం 248.4 (కో. 26).

చదరంపెల్ల : ఉ. సదరం-. చూ. పర్యా. పాలాశ్రి. వక్కచదరంగా పలచగాఉండే పెంకు. ఇంటికప్పు తయారీలో వాడేది. చూ. చిత్రం 35 (తె. 42).

చదరంమెట్టు : చూ. పర్యా. అచ్చుమెట్టు. నలుపలకలుగా వంపు, వాలు లేకుండా కట్టిన మెట్టు (కో. 44).

చదాటు : ఉ. చదటు. సదాటు. చూ. పర్యా. చదరం1. మెత్తన, సున్నన, ఎగుడు దిగుళ్లు లేకుండటం (తె. 20, 22, 23, 32).

చదిరించు : క్రి చూ. పర్యా. నెరుపు. ఎత్తు పల్లాలు పరిచేయు, చదునుచేయు (కో. 48).

చదుము : ఉ. చదూని. చూ. రూ. చదరం1 (కో. 9, 11, 33, 37, 47).

చదుము : ఉ. సదుము. చూ. పర్యా. ఒంకు1(2). పలచగా మెత్తగాఉన్న అడుసు (ర. 13).

చదురు : ఉ. సదురు. చూ. రూ. చదరం1 (కో. 3; ర. 15-22, 26).

చద్దలించు : చూ. రూ. అద్దలించు (1). (తె. 21).

చవిక : చూ. పర్యా. గోలెం1(1). మట్టితో చేసిన లోతైన పాత్ర. చూ. చిత్రం 309 (ర. 4).

చందవం : (చందవపు-). రూ. చందలం. వసుప్పచ్చ రంగు గల గట్టి కొయ్యనిచ్చే చెట్టు. స్తంభాలుగా కొయ్య వర్ష్యోత్తమం. శంకుకర్రమ కొందరు ఈ కొయ్యతోవే చేస్తారు. Sandal, Sandal wood, *Santalum album*, Man; *Sirium myrtifolium*, Br. (కో. 46).

చందమామచెక్క : చూ. పర్యా. (నాలిక)బిల్ల. బండి తోలే మనిషి ఊర్చోడానికి వాగమీద అమర్చిన చెక్క (తె. 33).

చందలం : చూ. రూ. చందవం (ర. 7).

చందవ : ఉ. సందవ. పాలవెల్లి (కో. 4).

చంద్రపారవ : ఉత్తర దక్షిణాల్లో ఇంటి కొలతల్లో వచ్చిన హెచ్చు తక్కువలనే దోషం (ర. 3).

చన్ను : ఉ. సన్ను. చూ. పర్యా. ఓడసం. సారెపలక మధ్యభాగంలోని కుండకట్టు (కో. 36).

చపట : ఉ. సపట. చూ. రూ. చప్పటం (ర. 14).

చపరం : ఉ. సపర, సపరం, సప్రం. చూ. రూ. చపారం (కో. 34; తె. 30, 35, 37, 41, ర. 24).

చపారం : ఉ. చపరు, చపార, సపర, సపార, సపారం, సొపారం. రూ. చపరం, చప్పర. తడిక కప్పు గల మంచె (కో. 39, 41, 43, 45, 46, 49; తె 11,39, 40, 42, 44; ర. 2, 31, 32).

చప్టా : ఉ. సప్టా. చూ. రూ. చప్పటం (కో. 18, 19).

చప్టాగోలు : ఉ. సప్టా-. పట్టెల మూలల్లో చదునుగా తీసే గాడి. చూ. చిత్రం 328.2 (ర. 18).

చప్ప : ఉ. సప్ప. రూ. చప్పం. రాళ్లు తవ్వడానికి వాడే పలుగువంటి ఉక్కుమేకు. 8 అంగుళాల పొడుగు ఉంటుంది (తె. 3).

చప్పట1 : ఉ. సప్పట. చూ. పర్యా. బండపరుపు. వాసాల మీద రాళ్లుపరచి సున్నంతో అతికివేసిన కప్పు. చూ. చిత్రం 267 (కో. 44, 46: ర. 14).

చప్పట2 : చూ. పర్యా. చౌకం1. నాలుగు భుజాలు గలది, చతురస్రం (ర. 12, 13).

చప్పట3 : చూ. రూ. చప్పటం (ర. 12, 13).

చప్పట4 : వర్యా. పదకన, చదునుగాఉన్నస్థితి (కో. 48).

చప్పటం : ఉ. సప్పటం. రూ. చపట, చప్టా, చప్పట3, చూ. పర్యా. పరుపు1(1). ఇటుక తారసరాళ్లను

వాటి మందుమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 223.9 (కో. 3, 5).

చేప్పట్రాయి : (చేప్పట + రాయి). చూ. రూ. పప్పట రాయి (కో. 33)

చప్పం : చూ. రూ. చప్పు (కో. 30).

చేప్పర : ఉ. చప్పరం, పప్పరం. చూ. రూ చేపారం (తె. 21, 26; రా. 17, 18).

చప్పిడి : చూ. పర్యా. ఆసరకట్టె. మొగరంమీది మూలం పొరలకుండా బోదెమీద వేసిన చెక్క (రా. 17).

చప్పిడిరాయి : ఉ. పప్పిడి-. చేదుతుబావి కట్టగా వేసిన రాయి (రా. 17).

చేప్పడుజేయు : క్రి. పర్యా. జిజ్జావకొట్టు, మట్టుబెట్టు. మెత్తగా చితగ్గొట్టు (రా. 11).

చబుత్తర : (<హిం. చబూతర్). చూ. పర్యా. అరుగు (1). ఇంటిముందు ఎత్తుగా ఐల్లపరుపుగాకట్టిన నిర్మాణం. పైన కప్పుఉన్నా లేకున్నా పక్కలు మూయబడని ఎత్తయిన ప్రదేశం. చూ. చిత్రాలు 6.1, 245 (తె. 7, 36).

చబూత్రా : (< హిం. చబూతర్). చూ. పర్యా. పల్లెం. బావికి చుట్టూ కట్టిన అరుగు. చూ. చిత్రం 291.1 (తె. 7).

చంపించు : క్రి. చూ. పర్యా. మలుచు. (రాతిని) చెక్కు (కో. 42).

చరుచురాయి : చూ. పర్యా. సలప. మట్టిని మెత్తగా నలగొట్టడానికి, మట్టిపాత్రలను దట్టించడానికి, కుమ్మర్లు వాడే సాధనం. రాతిది (తె. 37).

చరుపుడుచెక్క : చూ. పర్యా. సలప[1](1). మట్టిని మెత్తగా నలగ్గొట్టడానికి, మట్టిపాత్రలను దట్టించడానికి, కుమ్మర్లు వాడే సాధనం. కొయ్యదిగాని, రాతిదిగాని కావచ్చు. చూ. చిత్రం 73.10 (కో. 38).

చరుపుడుపలక : చూ. పర్యా. మట్టప్పరక. ఆటుకప్పు మీది మిట్ట ఇల్లాలు సరిచేసే చెక్కసాధనం. చూ. చిత్రం 95 (కో. 33).

చరుపుడురాయి : ఉ. పరుపుడు-నిలువుగా మొలుము కొట్టే పప్పుదు ఆధారంగాఉండే రాయి (కో. 44).

చేరుము : ఉ. పరుము. క్రి. గడ్డకట్టినమీద కర్రతో కొట్టు (కో. 44).

చర్పర్ : చూ. పర్యా. దాకి. తొమ్మిదేసి, పదకొండేసి, లేదా పన్నెండేసి పాపులతో ఇద్దరాడే ఆట. దీన్లో చదు రస్రంవంటి గీతలలో మరి చిన్నగీతలు గీసి గళ్ల తయారుచేస్తారు (రా. 26, 29, 30).

చల్లకాలం : ఉ. పల్ల-. చలికాలం (తె. 4).

చల్లగుంజ : గృహప్రవేశ సమయంలో వాస్తుపూజ కోసం పాతే కర్ర (కో. 28, 31).

చవ : గుజ్జు (కో. 11).

చవిక : (1) పెంకు కప్పిన సాల (కో. 46-48). (2) కప్పు గల రచ్చబండ (కో.48).

చాకు : చిన్నకత్తి (కో. 8, 30, 44).

చాటాకుల్లారి : చూ. పర్యా. త్రికాల. మూడువైపులా గదులుండి 'ㄩ' ఆకారంలోఉన్న ఇల్లు. చూ. చిత్రం 18 (తె. 16).

చాటుగోడ : చూ. పర్యా. దొడ్డిగోడ. దొడ్డి వైపునగాని పొలాల్లోగాని ఒకేవైపున (హద్దుగా) కట్టిన చిన్నగోడ (తె. 11, 27).

చేటుబండ : చూ. పర్యా. అడ్డబండ. సన్నాహంగా వేసిన బండ (కో. 46).

చాటుబిల్ల : చూ. పర్యా. దిమ్మిస. కొయ్యతో (సాధారణంగా)ను, ఇనుముతోను, చేసింది. నేలను గట్టిపరచడానికి వాడే పరికరం. పొడుగాటి కర్రకు అడుగున చదరంగాఉండే కొయ్యదిమ్మనో ఇవప పలకనో బిగించి దీన్ని తయారు చేస్తారు (కో. 12, 16).

చాదు

చాదు : క్రి. చూ. పర్యా. చుద్దు. నీళ్ళ చల్లి నున్నబరుచు, గట్టిగా అలుకు (తె. 38).

చాదుడుకర్ర : గచ్చునేలను నునుపుచేయడానికి వాడే కరిణి (తె. 10, 28).

చాందిని : చూ. పర్యా. పళ్లెం. బావికి చుట్టూ కట్టిన అరుగు. చూ. చిత్రం 291.1 (కో. 2).

చాపు[1] : (1)ఉ. సాపు. చూ. పర్యా. దంతె[1]. దూలంమీద అడ్డంగా గాని, దూలానికి బదులుగాగాని, గోడలమీద కప్పుకు ఆధారంగా వేసే చెక్కిన వాసం. చూ. చిత్రం 266.1 (తె. 11, 36). (2) చూ. పర్యా. వాటు[1] (1). మిద్దె గోడలమీద వేసే అడ్డు కడ్డీ (తె.29). (3) ఉ. పాపు. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోవేకర్ర. చూ. చిత్రం 15.7 (రా. 29).

చాపు[2] : ఉ. సాపు. చూ. పర్యా. జమిటు. రెండేసి (కో. 13, 14, 19).

చాపు[3] : హారింటి చుట్టూ గోడకు బదులుగా పాతే చిన్న కొయ్య స్తంభం (రా. 32).

చాబీరౌతు : (చాబీ < హిం.). చూ. పర్యా. కుయ్యం రాయి. రాతితో కట్టిన ఆర్చి మధ్యభాగంలో బలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227. 2 (తె. 25).

చాయ : ఉ. పాయ. చూ. పర్యా. చక్కన. ఎదురు (రా. 4).

చాయకొమర : ఉ. పాయ-. పాకలో మరో కొమరతో ఒకే చాయవఉండి వెన్ను మోసే కొమర (తె. 17).

చాయకర్ర : వాసం, శ్రేణి (కో. 25).

చారు : రాతిమీద రాతితో గీసివగీత (కో. 36).

చారుబండి : ఉ. పార్లబండి. అయిదారు గుండ్రటి వరస లూ పెంకులాను ఒకవరుసపై మరొకటినాపేర్చి కాల్చే బట్టీ (రా. 19).

చాలు[1] : (1) పర్యా. తని[1], తరం[1], పట్టా[4]. పెంకు పేట్పులోని వరస. చూ. చిత్రం 276.16 (కో. 27, 30; తె. 4. 8-10, 12, 31, 38, 44). (2) పర్యా. తొడుగు[3]. మూతిపెంకులను ఒకదానిలో ఒకటి దూర్చిఉంచే వరస (తె. 27).

చాలు[2] : ఉ. సాలు. చూ. పర్యా. గాడి[2](1). చెక్కల మీద ఉలితో తీసిన కాలవ (రా. 30, 32).

చాలు[3] : ఉ.సాలు (బ.సాల్లు). చూ. పర్యా.పాదు[2]. గుంజలు మొదలైనవి పాతడానికి గడ్డపలుగుతో తవ్విన లోతైన గుంట. చూ. చిత్రం 156. 5 (రా. ?2).

చాలుపట్టె : ఉ. సాలు-. ఒకేమూలంమీది గుజ్జులను కలిపే వాసం (రా.9).

చాలుపెంకు : ఉ. సాలు. రూ. జాలుపెంకు. చూ. పర్యా. కప్పుపెంకు. ఇల్లు కప్పడానిక వాడే మామూలు పెంకు. చూ. చిత్రాలు 37, 42 (తె 21).

చావడి[1] : ఉ. చావిడి. సావిడి. చూ.పర్యా. మల్లెసాల. బయటి పంచ (కో. 14, 20; రా. 23).

చావడి[2] : ఉ. సావడి, రూ. చావిడి. పర్యా. కచేరి. సర్కారు కార్యాలయం (తె. 8, 11).

చావిడి : ఉ. చావడి, సావిడి. రూ. సావడా. చూ. పర్యా పాక[1]. మూడు వైపులా మూసిన దూలాలు లేని పొడు గాటి ఇల్లు (కో. 18, 19, 22, 24, 26-28, 32, 33, 41; తె. 3, 6).

చావిడీ : చూ. రూ. చావడి (తె. 29).

చికిలికుండ : ఉ. సికిలి-. పర్యా. చీకిలితొట్టి. సారె పక్క నున్న తొట్టి (తె. 28, 30).

చిక్క : రూ. చిక్కం[2](2). పర్యా. జుర్రుకు. సాంద్రత (రా. 5, 10).

చిక్కట్టు : చూ. పర్యా. పోటీ[1] (1) కట్టుబడి సమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి రెండు

కర్రలను పై వైపున బిగించి కట్టి కింద పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172. ఏ (కో. 49).

చిక్కం[1]: (1) చూ. పర్యా. చేబ్దం[1]. పోత పోయ్యవలసిన సిమెంటు మొదలైన వాటికి ఆకారమిచ్చే విడిభాగాల కలయిక (కో. 23, 29). (2) మూస, మూసకట్టు (కో. 13).

చిక్కం[2]: (1) చిక్కదనం (కో. 35, 48). (2) చూ. రూ. చిక్క (రా. 1).

చిక్కం[3]: పశువుల మూతికి తగిలించే వల (కో. 28: తె. 24).

చిక్కం[4]: పూజలు చెక్కడానికి వాడే ఇనపతీగె (కో. 6).

చిక్కాంతలుపు: చూ. పర్యా. జజ్జువతలుపు. వెదుకు బద్దల్తో అల్లిన తలుపు. చూ. చిత్రం 178 (కో.4).

చిక్కార్చి: (చిక్క + ఆర్చి). గుండ్రటి ఆర్చి (తె. 7).

చిక్కిరిగాసం: పడిగ వాసాలపగాని మూలవాసాలకుగాని మధ్యలో వేసే వాసం (తె. 20).

చిక్కు[1]: రూ. చెక్కు. పర్యా. తిక్కటి (1), ఒకదాని మధ్యవరకు మరొకటిదూర్చి పేర్చిన ఇటికరాళ్ల వరస. చూ. చిత్రం 59. 7 (కో. 37, 41, 45, 47; తె.41).

చిక్కు[2]: పర్యా. బిడ[3], బర్రె[2] (1). సన్నటి తీగగల అల్లికగల మండె (కో. 37).

చిక్కుతాళం: ఒకరకం బీగం. భాగాలు ఒకదానిలో ఒకటి చిక్కుకునేటట్లు నిర్మించినది (తె. 43).

చిక్కువరస: ఉ. చిక్కొరస. పర్యా. సాణ, సారవ[2]. పడుగుపేకలుగా పేర్చిన ఇటిక పేర్పు (రా. 8,9,11).

చిగురు[1]: చూ. పర్యా. చిలుకు[2]. గోడ అడుగు భాగాన పెట్టే చుక్కలు, బొట్లు. వేళ్లతో సున్నం తీసి ఈతాకు ల్లాగా కన్పించేటట్లు వేసిన ముగ్గు (కో. 2, 3, 28).

చిగురు[2]: పర్యా. మోటు[1](2). చివర (కో. 8).

చిగురు[3]: చూ.పర్యా. మోటు[2]. ఇటికకు అతుక్కుపోన్న మట్టి పెపసు (తె. 14).

చింకకాయ: చూ. పర్యా. చింతకాయ. గానుగ మూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం (కో. 8).

చిచ్చు: చూ. పర్యా. అగ్ని. మంట (రా. 28).

చించు: అంచు, ఒరం (రా. 28).

చిట్టి: జేబందు పేటి (తె. 28).

చిట్టికొట్టు: క్రి. చూ.పర్యా. చెక్కు. చేల్చు, చేలినట్లు చేయు (తె. 8).

చిట్టుటుకు: ఉ. చిట్టటుక. పెద్దటుకకు కింద వేసిన చిన్న అటుపు (కో. 1, 4-7, 9, 12, 23).

చిట్టడుగుదూలం: తల్లిదూలం, ఇంటి చట్రాన్ని మోసే పెద్దదూలం (కో. 11).

చిట్టెం: ఉ. చిట్టాం, చిట్టిం, చిట్టిమ, చిట్టెం. చూ. రూ. చిట్నెం (కో. 3, 6, 9, 34, 42, 44; తె. 17, 26, 28, 30, 37, 42; రా. 2, 4, 5, 9, 13).

చిట్టికల్మ: రాతిగనిలోని పదకొండో పొర. దీన్నే నున్నపొరలు దిండు అనికూడా అంటారు (రా. 28).

చిట్టు: క్రి. పర్యా. చీకిరించు, నెర్రెకొట్టు, నొసలిప్పిచ్చు, పగ్రలచుచు, పగ్రిపు, ఓటవాచు. పగులుచూపు (రా.25)

చిట్టె[1]: ఉ.చిట్టె. చూ. పర్యా. చెంపు (1). వడంబంగుం పును మోసే దారాన్ని పట్టుకొనిఉండే రేకుబిళ్ల. దీని మధ్యలో రంధ్రంఉంటుంది. చూ. చిత్రం 100.2 (తె. 10, 27, 29).

చిట్టె[2]: పర్యా. నివ. వెదుకవాసం (రా. 13).

చిట్టెంకంకర: వల్లగా గట్టిగాఉండే రాతిముక్క (తె.12).

చిట్టెంగాల్పు: ఉ. చిట్టింగాల్పు. రూ. చిట్నింగాల్పు, చిత్రింగాల్పు, చిట్లింగాల్పు. పర్యా. కమురుగాల్పు. మురగాల్పు. ఇటుక మొదలైనవి ఎక్కువగా కాలడం (కో. 41, 43, 47; తె. 16, 18, 19).

చిట్టెంగి : జిట్లంచిన సున్నిప్పాచి (రా. 30).

చిట్టె : (1) చూ. పర్యా. ఆపు[2]. తలుపులు గాలికి పడ పెంటా వర్షాజా పైకమ్మికి ఎగించిన కొయ్యాముక్క (తె. 8,9,11). (2) చూ. పర్యా. చిలకగొడ్డె. కిటికి రెక్కలను బంధిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడే చిన్న గడియ. చూ. చిత్రం 194.4 (తె. 7, 38).

చిట్టెంరాయి : చూ. గబ్బురాయి. విపరీతంగా కాలిన సున్నపురాయి (రా.22).

చిట్టేప : చూ. రూ. చిట్లెం (కో. 32).

చిట్టేపపేర్పు : ఉ. చిట్టేప్పేడ్పు. నిలువువరసన రాతిపై రాతిని పొయ్యిమీద పేర్చడం (రా.5).

చిట్నింగాల్పు : ఉ. చిట్నెంగాల్పు. చూ. రూ. చెట్టెం గాల్పు (తె. 20,25,34).

చిట్నిం : చూ. రూ. చిట్లెం (తె. 32).

చిట్రింగాల్పు : ఉ. చిట్టిరంగాల్పు, చిట్రంగాల్పు. చూ. రూ. చిట్టెంగాల్పు (తె. 22,23,26).

చిట్లి : (ఉ. చిట్లు,చిళ్ళు).చూ. పర్యా. చెండు(1).వడంబింగుండు మోవేదారాన్ని పట్టుకొనిఉండే రేకుబిళ్ళ. దీనిమధ్యలో రంధ్రంఉంటుంది. చూ. చిత్రం 100.2 (తె. 21, 27).

చిట్లింగాల్పు : చూ. రూ. చిట్టెంగాల్పు (కో. 45,49).

చిట్లెం : ఉ. చిట్లం, చిట్లాం, చిట్లిం, చిళ్లెం, సిట్లెం. రూ. చిట్టం, చిట్నిం, చిట్టేప. పర్యా. అరకాయిటికె, కంకిటికి, కర్రిరాయి, వల్లముట్టు, పొగకాల్పు, పొగచూరిటిక, రాగోలు. ముదరగాలి వల్లబడివఇటిక (కో. 14,18, 19, 26, 28, 29, 37, 46, 48, 49; తె. 6, 7, 12, 29, 43 ;రా. 1, 6, 10, 31).

చిడత : (–వట్టు. క్రి.). మోటబావి వక్కవ పాతివ విలువు గుంటతు అడ్డుకర్ర విరింది, దానికి ఒక చివర బొక్కెన గట్టి, రెండోచివర మనుషులు పీళ్ళ తోడటం (తె. 15).

చిడత[1] : చూ. పర్యా. అడ్డకర్ర[2]. నిచ్చెన నిలువు కర్రలను కలుపుతూ మెట్లులాగా ఉపకరించే చిన్నకొయ్య. చూ. చిత్రం 148 2 (కో. 4).

చిడత[2] : చూ. పర్యా. చెండు(1) వడంబింగుండను మోసే దారాన్ని పట్టుకొనిఉండే రేకుబిళ్ళ. దీని మధ్యలో రంధ్రం ఉంటుంది. చూ. చిత్రం 100.2 (తె. 38).

చిడతకట్టె : రూ. చిరతకట్టె. చూ. పర్యా. బెలుగు(1). పంచ దించడానికి గుర్రపుకొయ్యలమీద వేసిన అడ్డవాసం (తె 37).

చిడతకర్ర : చూ. పర్యా. బెలుగు (1). పంచ దించడానికి గుర్రపుకొయ్యలమీద వేసిన అడ్డవాసం (తె. 36).

చిడి : చూ పర్యా. నిచ్చెన. ఎత్తుగాఉన్న వస్తువులను, తావులను అందుకోడానికి పనికివచ్చే పరికరం. రెండు పొడుగాటి గడలకు చిన్నచిన్న అడ్డకర్రలను సమాన రంలో నిగించిగాని, పొడుగాటి తాళ్లకు అడ్డకర్రలు కట్టిగాని, తయారు చేస్తారు. ఇందులో కాళ్లనిచ్చెన, డబ్బ నిచ్చెన, తోటనిచ్చెన, మడతనిచ్చెన(చూ.) అనేక రకాలున్నాయి (తె. 27).

చిడిగోలు : రూ. చెడీగోలు. గడ్డలుండేటట్లు తీసిన గోలు (తె. 31).

చిడీ : చూ. పర్యా. అడ్డకర్ర[2]. నిచ్చెన నిలువుకర్రలను కలుపుతూ మెట్టులాగా ఉపకరించే చిన్నకొయ్య. చూ. చిత్రం 148.2 (తె. 31).

చిడీరాయి : (చిడీ < హిం. సీడీ). చూ. పర్యా. తంతెబండ, మెట్టుబండ. మెట్లు కట్టడానికి వాడిన రాయి (తె. 30).

చిండరాబొగ్గు : (చిండరా- < ఆం. Cinder). ఒకసారి కాలినబొగ్గు (తె. 43).

చిత్తడినెల : ఉ. చిత్తడ్నెల. వానాకాలం (రా.2).

చిత్తారి : రెండు కిటికీల జింట. దీన్నే 'కవల కిటికి' అని కూడా పిలుస్తారు. చూ. చిత్రం 27.6 (తె. 30).

చిత్తి : చూ. రూ. తిత్తి (కో. 40).

చిదర : పలచన (రా. 9).

చిదుగు : ఉ. చిదిగి. రూ. చిదుం. ఎండిన చిన్నపుల్లి (కో. 37, 46; రా. 11).

చిదుం : చూ. రూ. చిదుగు (రా. 2).

చింత : ఉ. సింత. చాలా ఉపయోగకరమైన పెద్దచెట్టు. చిన్నచిన్న చిలవలు కూడా చాలా బిలంగాఉంటాయి. చెట్టు రమారమి 80 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. కొయ్య కలపగా పనిముట్లకు వాడబడుతున్నది. కొమ్మలు కంచెగాను, ఆకులు పచ్చిఎరువుగాను, చిగురుకాయలు, పండ్లు వంటదినుసులుగాను, ఎండుకట్టె వంటచెరుకు గాను, పనికివస్తాయి. 'చింత' అనే పేరు దుఃఖాన్ని సూచిస్తుందని కొందరు దీనికలప ఎంత ప్రశస్తమైన దైనా నిర్మాణద్రవ్యంగా వాడరు. చింతచెట్టు ఇంటికి ముందుంటే దురదృష్టమన్న నమ్మకంఉన్నది. Tamarind tree, *Tamarindus indica*, Linn: (కో. 30,33,34,37,41,42,44,49; తె. 3,13,19, 22,23,25,26,29,39; రా. 4,8,9,13,16,18,20).

చింతకాయ : ఉ. సింతకాయ. పర్యా. కడెం[1](1), కుయ్య[3], కొక్కెం[1](3), కొండీ[1], గొళ్ళెం[2], చింకకాయ, వంకసీల, వంకె[3], వంపుసీల, సీలకొండి. గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం (కో. 20,25,27,28,30,32).

చింతపూర్రాతు : (చింతపూరు + రాతు). చింతపూరు గ్రామప్రాంతంనుంచి వచ్చే 'చలవరాయి' (చూ. ఎర్ర రాయి = Marble). (తె. 25,26).

చింతెలుగు : (< కోయ): దీన్నే తెలుగులో 'బండి చిందుగ' అంటారు. నిర్మాణద్రవ్యంగా పనికివచ్చే కలపనిచ్చే అడవిచెట్టు. Fragrant sirisha, *Albizzia odoratissima*, Lush. (తె. 14).

చిన్నకలమంద : కలబంద (చూ.)లో ఒకరకం. దీన్నే 'ఎర్రకలమంద' అనిగూడా పిలుస్తారు. లేతఎరుపురంగు పూలు, లేతాకుపచ్చరంగు మట్టలు, వాటి అంచుల్లో వాడి ముళ్ళు ఉంటాయి. సొననుంచి సీరా చేస్తారు. బీదలు సొన తింటారు. నారతో చాపలు, కంబిళ్ళు అల్లుతారు. అమెరికానుంచి తెచ్చిందట. అందుచేత 'సీమకలబంద' అని కూడా పిలుస్తారు. *Aloe litoralins*, Sank. (తె. 43).

చిన్నకొమిరె : ఉ. కొమ్రె. పర్యా. పిల్లకొమర. వెదురుగాడి కాక తక్కిన వాసాలకు చేసే కొమర (తె. 27, 30).

చిన్నగుజ్జు : పర్యా. పిల్లగుజ్జ. వెదురుగాడి కాక తక్కిన వాసాలకు కావే గుజ్జు (కో. 28,37,49; తె. 6,18).

చిన్నతాపి : చూ. పర్యా. ఎదురాకుతాపి. సన్నగా పొడుగ్గా కోలగాఉండే రేకుగల చిన్న తాపి. సన్నపనులకు వాడేది. చూ. చిత్రం 85 (కో. 4,43).

చిన్ననీమ : మూలల మధ్య దిక్కు (తె. 22).

చిన్నపచ్చ : తక్కువ కొలతలుగల వస్తువు (తె. 28).

చిన్నమిటిపొద్దు : పర్యా. పొద్దుగాల. తెల్లవారుజాము (రా. 18).

చిన్నమూతి : చూ. పర్యా. మూతి. గూన చివరి సన్నటి భాగం. చూ. చిత్రం 36.2 (కో. 21).

చిన్నరాయి : చూ. పర్యా. కల్తొత్తు. చిన్నదైవ రాయి (కో. 48).

చిన్నసుత్తి : చూ. రూ. చిన్నసుత్తె (రా. 24).

చిన్నసుత్తె : రూ. చిన్నసుత్తి. పర్యా. చేయిసుత్తి. బంపర సుత్తి. చిన్నసైజు సుత్తె (తె. 12,40).

చిన్నాము : చూ. పర్యా. పెంకుబిట్టి. పెంకును కాల్చే బట్టి. చూ. చిత్రం 62,63 (కో. 26).

చిన్నిమ్మ : (చిన్న + నిమ్మ). నిమ్మ జాతికిచెందిన చిన్న మొక్క. దీని కాయలు ఓరుగాయగాను, రసం చింత పండుకు బదులుగాను పనికివస్తాయి. Lemon. (కో. 48).

చిప్ప[1] : పర్యా. పెంకి. కొబ్బరిపెంకు (కో. 20; తె. 44).

చిప్ప[2] : (1) పూరికప్పు మూలల్లో దోర్లించే మట్టిపాత్ర. (తె. 18,27). (2) చూ. పర్యా. చట్టి. చిన్న మట్టిపాత్ర (తె. 27).

చిప్పకట్టె : ఉ. సిప్ప—.కొయ్యతో చేసిన చిప్ప (రా. 4).

చిప్పతట్టు : చూ. పర్యా. కడగోడ. ఇంటిపక్క గోడ. దీనితర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (కో. 17).

చిప్పపెనక : ఉ. చిప్పెనక, చిప్పపెనక, సిప్ప—. చూ. పర్యా.(కురు)మాడు(1) పక్కవాకిలి ముందున్న పంచ (కో. 7,16,18,26).

చిప్పపెనక : పక్క పంచ (తె. 2).

చిప్స్‌రాయి : (< ఆం. Chips). ఉ. చిప్స్, సిప్స్, సిప్, స్లిప్పులు, చూ. పర్యా. కంకర(రాయి) పునాదులను దిట్టపరచడం, క్లాబులు పోతపొయ్యటం, రోడ్లు వేయటం మొదలైన పనులకు పనికివచ్చే రాతిముక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగాఉంటాయి. (కో. 1,17,21, 25,26,29-32; తె. 3,4,13,42).

చిబోరు : గోడ పొట్టలో నిలిపే స్తంభం (తె. 18).

చిమటా : చెమ్మట (తె. 11).

చిముడు : క్రి. పర్యా. మెదుగు. మెత్తపడు, చితికిపోవు (కో. 49).

చిమ్నీ : (< ఆం. Chimney). రూ. చిమ్మి. చూ. పర్యా. పొగగూడు. పొగ బయటికి పొయ్యే దారి. చూ. చిత్రాలు 25.8,279,280 (కో. 32,46; తె. 21,22, 28.29).

చిమ్మి : చూ. రూ. చిమ్నీ (రా. 17).

చిమ్నీగూడు : (చిమ్మి< ఆం. Chimney). చూ. పర్యా. దీగూడు. దీపంపెట్టుకొనే గూడు. చూ. చిత్రం 23.9 (రా. 20).

చిమ్మి[1] : ఉ. చిమ్మి, పిమ్మి. చూ. పర్యా. చెవు(కటు)[3] గోడలో మిగిలే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1 (కో. 8,8,18,22,23,26,29-33; తె. 1,3-6).

చిమ్మి[2] : ఉ. సిమ్మి. చూ. పర్యా చెవి[1]. గిలకకు. రెండువైపులా ఆధారంగా నిలపబడిన చిన్న కొయ్య ముక్క. చూ. చిత్రం 294.4 (తె. 7,15,30,35,41).

చిమ్మి[3] : చూ. పర్యా. కొమ్మి[2]. పెంకాము గోడ చివరి అంచు. చూ. చిత్రం 63.4 (కో. 28).

చిమ్మిరాయి : సున్నపు బట్టీ మెట్లను కట్టడానికి వాడిన రాయి (కో. 30).

చిర : ఉ. సిర. చూ. రూ. చిర్ర (తె. 4,5).

చిరత[1] : ఉ. చిడత. పర్యా. అడ్డ[3], అడ్డతీర్సు. గోడ కంతలో నిలిచే పరంజా అడ్డుకట్టె. చూ. చిత్రం 76.3 (తె, 7,10,29).

చిరత[2] : ఉ. చిడత. చూ. రూ. చిర్ర (కో. 19,34).

చిరతకట్టె : చూ. రూ. చిడతకట్టె(తె. 28).

చిరసల : 'ఎర్రచిరతల, ఎర్రసరుగుడు, పూతికి, సురబి' అని కూడా పిలవబడే ఒకరకం తీగ. కట్టె, కంప, బట్టీ కాల్పుకు చాలామంచివి. *Ventilago calyculata*, Tul., *V. madraspanata*, Gaertn. (రా. 3).

చిరుపోటి : కట్టుబడిలోఉన్న ఆర్చి కింద ఆధారంగా స్తంభాల మీద అడ్డంగా, పరిచిన లావాటి రాయి (తె. 10).

చిర్మాని : ఉ. చిల్మాన్. రూ. తిరుమన్, సిరమని, సిరిమని, సిరిమను, సిరిమాను. పర్యా. వెలమ. నిర్మాణ ద్రవ్యంగా ఉత్తమజాతికిచెందిన కలప ఈ చెట్టునుండి దొరుకుతుంది. కొయ్య చెదలు పట్టదు. నౌకానిర్మాణానికి కూడా ఈచెట్టు కలపను వాడ్తారు. కలపనిచ్చే మహా వృక్షాల్లో ఇదొకటి. జనవరి ఫిబ్రవరి నెలల్లో చెట్టు పుష్పిస్తుంది. రమారమి 30-35 అడుగుల ఎత్తుకు పెరుగుతుంది. చేవగాఉన్న భాగం ముదురు గోధుమ వన్నెలోఉండే దీని మొదలు నిటారుగా వంకర లేకుండా పెరుగుతుంది. Axle wood, *Anageissus latifolia*, W. I., *Conocsapus latifolia*, Roxb. (తె. 40,42).

చిర్ర : ఉ. సిర్ర. రూ. చిర, చిరత[2]. పర్యా. ఒత్తుకట్టె, కాపుకట్టె, గాత(కొయ్య)(1), నోగాలికట్టె, లోగాన పుల్ల, లోదిడికట్టె. కాడికున్న రంధ్రంలో పెట్టే కొయ్య ముక్క. దీనికి కాడి పలుపును తగిలిస్తారు. చూ. చిత్రం 54.12 (కో. 29; తె 7,8).

చిర్రగ్గి : కొద్దిపాటి ఎండ (కో. 48).

చిల : చూ. రూ. జిల్ల (రా. 1).

చిలక[1] : చూ. పర్యా అంకె గానుగకర్రను కాడికి కలిపి కట్టేచోటు, లేక తీగ. చూ. చిత్రాలు 257. 3, 258 (కో. 15).

చిలక[2] : చూ. రూ. చెలక[1] (తె. 19).

చిలకకట్టు : ఉ. చిలక్కట్టు. పర్యా. లోపికుంటి, మగులు కొయ్య. మదుపు వెయ్యడానికి గోడలో పాతిన కొయ్య ముక్క (తె. 22).

చిలకరించు : క్రి. చూ. పర్యా. జల్లు. చల్లు (రా. 28).

చిలకకొయ్య : (1) ఉ. చిలక్కొయ్య. రూ. చిలు కొయ్య. పర్యా. గూటం[3](2), చిలకాడి, చిల్లకొయ్య (2), చీరం[2], వంకె[1]. గోడలో బిగించిన కొయ్య ముక్క (కో. 6, 32, 34). (2) చూ. పర్యా. అడ్డుగర్ర. అటక లమర్చేందుకు గోడలో నాటిన కొయ్య ముక్క (కో. 34).

చిలకగడి : చూ. రూ. చిలకగడె (తె. 1).

చిలకగడె : ఉ. సిలకగడె. రూ. చిలకగొడి. పర్యా. కట్క, కుయ్యాంకట్ట, గిబుక్కట్ట, చిట్టె 2), తిరుగడి, తిరుగుడు(గడి), పిల్లగడె. కిటికీ రెక్కలను బిందిస్తూ గుండ్రంగా తిరగడానికి వీలుగా అమర్చబడే చిన్న గడియ. చూ. చిత్రం 194.4 (కో. 11, 14, 20, 31, 32).

చిలకపార : చూ. రూ. చెలకపార (తె. 19).

చిలకపీట : చూ. పర్యా. దండెం. పైనుండి వేలాడదీసిన పొడుగాటి కర్ర (తె. 23).

చిలకలతోరణం : ఒంటి ఆవులను మేపి పట్టి కట్టే తోరణం (తె. 29).

చిలకలార్చి : చూ. పర్యా పళ్లార్చి. పక్కఛాగాలు వంపు లొంపులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (కో. 39).

చిలకాడి : చూ. పర్యా. చిలకకొయ్య (1). గోడలో బిగిం చిన కొయ్యముక్క (కో. 12).

చిలక్కొయ్య : చూ. పర్యా. రీపరు(పెట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. దంతులను మధ్య దిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 32).

చిలిపి : (? <సం. శిల్పి-). నేర్పు. క్రమం, అలంకారం (తె. 1).

చిలుక : చూ. పర్యా. అడ్డుగర్ర. అటకలమర్చేందుకు గోడలో నాటిన కొయ్యముక్క (తె. 39).

చిలుకు[1] : (1) ఉ. చిలక, సిలుకు, సిల్క-. చూ. పర్యా. గొళ్ళెం. తలుపులను మూసిఉంచడానికి వాడే సాధనం. దర్వాజా కమ్మిలో ఇమిడ్చిన నాగవాసాన్ని పట్టిఉంచే కొక్కేల వరస. చూ. చిత్రాలు 174.4, 192 (కో. 40, 42–50; తె. 37-43; రా. 1–6, 8-17, 22, 24, 28–30). (2) పర్యా. పుతకం, పాట్లాకు. తాళం వేయడానికి వీలుగా అమర్చిన పరికరం. ఒకరెక్కకు నాగవాసంవంటి కొంకి బిగిస్తారు. దానికి తగులుకొన దానికి వీలుగా రెండో రెక్కకు బిగించిన ఇనప బద్ద. చూ. చిత్రం 193 (కో. 35, 39; రా. 15, 18, 21, 25, 26, 29).

చిలుకు[2] : పర్యా. ఓపు. ఓప్పు, చిగురు[1]. గోడ అతుగు భాగాన పెట్టే చుక్కలు, బొట్లు. వేళ్లతో సున్నం తీసి ఈతాకుల్లాగా కన్పించేటట్లు వేసిన ముగ్గు (కో. 7, 15, 34; తె. 44).

చిలుకు[3] : నిట్టాడిపీట మీదినుంచి పైకి పొడుచుకొని వచ్చిన మేకు (రా. 6).

చిలుకు(చెక్క) : ఉ. చిలక-, చిల్క-, సిల్క--. చూ. పర్యా. రీపరు(పెట్టె). ఇంటి కప్పు వేయడంలో వాడే

పల్చని చెక్క. దంతులమధ్య దిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 29, 35, 36, 38–40, 43, 44).

చిలుకువాటం : ఉ. చిలుకోటం. పర్యా. మోచు, లప్ప[2] (2), నెజ్జికట్టె. అటక నిర్మించడానికి గోడలో పాతిన కొయ్య (తె. 25).

చిలుకొయ్య : చూ. రూ. చిలకకొయ్య(1) (తె. 30, 35).

చిల్క–గుల్ల : పొలాల్లో దొరికే గవ్వ (కో. 1).

చిల్క–చెక్క : అచ్చుకు పనికివచ్చే పలచనిచెక్క (తె 34).

చిల్క–మోట : ఉ. సిల్క–. చూ. పర్యా. కీపరు(పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. దంతులకు మధ్య దిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 27).

చిల్మి : కూజానుంచి నీరు బైటికి పొయ్యే భాగం (కో.44)

చిల్లి[1] : చూ. రూ. చీల[1] (కో. 31; రా. 2, 13).

చిల్లి[2] : చూ. రూ. చీల[2] (రా. 23, 26).

చిల్లి[3] : ఉ. సిల్ల. ముళ్ల మొక్క, కొమ్మ (కో. 40; రా. 28, 31).

చిల్లి[4] : చూ. పర్యా. పెంగ[1]. కొయ్యకు సహజంగాఉన్న పాయ. చూ. చిత్రం 156.4 (కో. 31).

చిల్లి(కంప) : రూ. తిల్ల. చూ. పర్యా. అందుగు. వేస విలో పూసే సువాసనగల పసుపుపచ్చ పూలు, మెరిసే నల్లటి పళ్లు గల ఒక కంచె మొక్క. దీని గింజలు వైద్యానికి, ఆకులు పచ్చి ఎరువుకు పనికివస్తాయి. దీని కలపను నిర్మాణ ద్రవ్యంగా వాడుతారు. కొండనేలల్లో మూడు కట్టి 40 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. సాధారణంగా పక్కలకు పొదలాగా పెరుగుతుంది. పదునైన ముళ్లు అభేద్యంగాఉంటాయి. స్తంభాలకు కలప ప్రశస్తం. Clearing nut plant, ? *Commiphora berryi*, Jacq., *Strychnos potatorum*, Linn., Lush. (కో. 40).

చిల్లికొయ్య : (1) చూ. పర్యా. అడ్డుగర్ర. అటకలమ ధ్యంనుంచి గోడలో నాటిన కొయ్యమొక్క (రా. 32). (2) చూ. పర్యా. చిలకకొయ్య(1) గోడలో బిగించిన కొయ్యముక్క (రా. 32).

చిల్లరరాయి : చూ. పర్యా. కంది[2]. గోడల కట్టుబడిలో వాడే రాతిముక్క. చూ. చిత్రం 159.7 (తె. 9).

చిల్లరవాసం : మామూలు జాతి కొయ్యల వాసం (తె. 15).

చిల్లి[1] : చూ. పర్యా. అందుగు (రా. 20). వేసవిలో పూసే సువాసనగల పసుపుపచ్చ పూలు, మెరిసే నల్లటి పళ్లు గల ఒకకంచె మొక్క. దీని గింజలు వైద్యానికి, ఆకులు పచ్చి ఎరువుకు పనికి వస్తాయి. దీని కలపను నిర్మాణ ద్రవ్యంగా వాడుతారు. కొండనేలల్లో మూడుకట్టి 40 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. సాధారణంగా పక్కలకు పొదలాగా పెరుగుతుంది. పదునైన ముళ్లు అభేద్యంగాఉంటాయి. స్తంభాలకు కలప ప్రశస్తం. Clearing nut plant, ? *Commiphora berryi*, Jacq., *Strychnos potatorum*, Linn; Lush. (రా. 20).

చిల్లి[2] : చూ. పర్యా. బొక్క. సహజంగా పడిన పంద్రం (కో. 49; తె. 17).

చివ్వు : క్రి.రూ. జివ్వు. పర్యా. ఒడ్డు[1], చెలుపు, జిగుడు[2], జిబిరేయు, మొర్రేయు(2). చెక్క (రా. 16).

చిసోరు : (ల. చిసోర్లు). పిట్టగోడమీది పత్రింపుగోడ (తె. 18).

చీకిరించు : క్రి. చూ. పర్యా. చిట్టు పగులుచూపు (తె. 25).

చీకిరేణి : దీన్నే 'చిగర, చీకిరేని, చీగర, నల్లరేగు' అని కూడా పిలుస్తారు. వైద్యానికి ఈ మొక్క చాలా ఉప యోగకరం. ఆకులను పొడి చేసి శీకాయలాగా ఉప యోగిస్తారు. ఇదికూడా 'రేగి' (చూ.) జాతికి చెందినదే. Single-headed sirisha, *Albizzia amara*, Lush. (కో. 40).

చీకిలితొట్టి : చూ. పర్యా. చికిలిపండ. సారె పక్కనున్న తొట్టి (తె. 36).

చీకు[1] : ఉ. సీకు. ఇనపచువ్వ (తె. 3, 4, 7, 10, 12, 13, 16, 18, 24, 29, 35-38, 43).

చీకు[2] : చూ. పర్యా. చచ్చు(1). రాతిలోని మెత్తగా తెగే భాగం (కో. 15).

తరం[3] : చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి దిగడానికి వీలుగా కట్టిన నిర్మాణం (తె. 29).

తరం[4] : (బ. తరాలు). చూ.పర్యా. సపోటు[2]. బట్టీ గోడలు పక్కలకు వాలిపోకుండా పోటీగా కట్టిన చిన్న గోడ. దీన్ని 'మేరువు' అనిగూడా పిలుస్తారు. చూ. చిత్రం 59.6 (తె 41).

తరం[5] : (బ. తరాలు). చూ. పర్యా. కమాన్. బట్టీ పొయ్యి మీద అడ్డంగాఉంచిన రాయి. చూ. చిత్రాలు 59.5, 60.6 (తె. 41).

తరాకు : వసతి, వీలు, వాటం (తె. 18).

తరాయి : చూ. పర్యా. దంతె[1]. దూలం మీద అడ్డంగా గాని, దూలానికి ఐదులుగా గాని, గోడలమీద కప్పుకు ఆధారంగా వేసే చెక్కవ వాసం. చూ. చిత్రం 266.1 (రా. 4).

తరిగ : తగ్గింపు, పత్రింపు (తె. 17).

తరిజీ : చూ. పర్యా. జాలు[2]. చెక్కడప్పని. చూ. చిత్రం 276.20 (కో. 9).

తరిజిగుజ్జు : పర్యా. చామగుజ్జు. వగిషీపని చేసిన గుజ్జు. చూ. చిత్రం 254.2 (కో. 3).

తరిజె : చెక్కమీద తీసిన పన్నటి గాడి (రా.15, 21).

తరిజె స్తంభం : పర్యా. తురాయి స్తంభం. వగిషీపని చేసిన స్తంభం. చూ. చిత్రాలు 50, 51 (రా. 15, 25).

తరుం : చూ. పర్యా. చుప్ప(1). గుట్ట, తిన్నె, తిప్ప (కో. 9).

తరుము : క్రి. రూ. తురుము. పర్యా.కోచు, జిబురుకొను. కోయు (కో. 6).

తల[1] : (1) పర్యా. తలకాయ[1], తుంపు[3], దాంచ, మీది, మీరి, మొటిక(1), మొటిమ[1](1). గడ్డపలుగులోని మొద్దువైపు (కో. 33, 43; రా. 13). (2) మేకు మీది, మొద్దుగా వెడల్పుగాఉండే భాగం (తె. 5).

తల[2] : చూ. పర్యా. గుద్ద. గూన చివరి వెడల్పాటి భాగం. చూ. చిత్రం 36.1 (కో. 37).

తలకాయ[1] : చూ. పర్యా. తల(1). గడ్డపలుగులోని మొద్దు వైపు (తె. 6).

తలకాయ[2] : సిమెంటు గొట్టానికి మధ్యమధ్య బిగించే కట్టు (కో. 30).

తలకాయి : తూగుగుంపు పైభాగం (తె 22).

తలగబెట్టు : క్రి పర్యా. తగలేయు, తాపు, తికవేయు, పొంచిచ్చు, మోటిచ్చు, తగులుకొనేటట్లు చేయు (తె. 28, 34).

తలగిరి : సున్నబ్బట్టీపైభాగానఉన్న గుండ్రటి గోడ భాగం. చూ. చిత్రం 64.4 (తె. 16).

తలగుమ్మం : చూ. పర్యా. సింహద్వారం. ఇంటిలోని మొట్ట మొదటి ద్వారం. పెద్దది, ముఖ్యమైనది (తె 5).

తలగోడ : చూ. పర్యా. చెన్న(గోడ).చుట్టు గోడల మీద ముక్కోణం ఆకారంలో కప్పు వరకు కట్టిన పక్కగోడ. చూ. చిత్రం 17.5, 247.3 (కో. 33).

తలపట్టి : చూ. పర్యా. చెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసే కర్ర.చూ. చిత్రం 15.1 (కో. 10).

తలపెండి : చూ. పర్యా. తల్లిపెండి. వాసాలకు పైన కిందా బద్దలువేసి బిగించిన పేండె. చూ. చిత్రం 257.5 (రా. 11).

తలబిరువు : కింది భాగంకన్నా పైభాగం పెద్దదికావడమనే దోషం (తె. 18).

తలబుట్ట : తలకు సరిపడే బోపీ రూపంలో అల్లిన బుట్ట (కో. 48).

తలం : చూ. రూ. స్థలం (కో. 21).

తలరాయి : చూ. పర్యా. తొక్కుడు1. గోడ కట్టేటప్పుడే మునుముందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు పేర్చిన రాయి. చూ. చిత్రం159.5 (రా. 3).

తలవాకిలి : చూ. పర్యా. సింహద్వారం. ఇంటిలోని మొట్ట మొదటి ద్వారం. పెద్దది, ముఖ్యమైనది (కో. 49; తె. 41; రా. 14, 16_18, 21, 25, 27, 29, 30, 32).

తలవాలు : తలంబ్రాలుగాపోసే జొన్నగింజలు (తె. 30).

తలహోరా : తలంటి, అభ్యంగనం (కో. 18).

తలుగు1 : క్రి. చూ. రూ. తగులు1 (తె. 1, 5, 7_9, 11, 29, 39, 44).

తలుగు2 : చూ. పర్యా. మోకు(1). నారతో పేనిన లావుపాటి తాడు (తె 30, 37, 41; రా. 7, 31).

తలుపు : ఉ. ఒల్పు. పర్యా. ద్వారం. కొయ్య మొదలైన వాటితో తయారయి ద్వారబంధానికి బిగించబడి వాకిలిని తెరుస్తూ, మూస్తూఉండే దీర్ఘ చతురస్రాకారపు రెక్క(లు). చూ. చిత్రం 174 (కో.1_4, 6_11, 14_16, 18_24, 26, 27, 29_32, 34_36, 38_41, 46_49; తె. 1_16, 18, 19, 21, 26, 29_31, 34, 36_43; రా. 2, 3, 9_11, 14_23, 25_27, 29, 30, 32).

తలుపుతడక : చూ. పర్యా. మేదరితడక. వెదురుబద్దలతో అల్లిన తడక (కో. 16).

తలేత : మొట్టమొదటిసారి, తొలుత (రా. 7).

తల్పుగూడి : కిటికీ మట్టాన ఉండే పొడుగాటి అలమర (తె. 33).

తల్పుగూడ్లు : చూ. పర్యా. పంచగూడు. దర్వాజా పక్కన ఉన్న గూడు (తె. 32).

తల్లరాయి : (తల+రాయి). చూ. పర్యా. కప్పుదింద. ఇంటి కప్పుకు వాడబడే రాయి (రా. 13).

తల్లికొట్టు : పాడుగాటి మూసుమక్క (కో. 16).

తల్లిదూలం : చూ. పర్యా. వెన్నుదూలం. ముఖ్యమైన దూలం (తె. 29).

తల్లిపొయ్యి : బట్టీ పొయ్యిల్లో కట్టెలుంచే పెద్దపొయ్యి (కో. 46).

తల్లిబెండి : ఉ. పెండి, బెండ్రె. (బ.బెండ్లు). పర్యా. అల్లిక పెండె, అల్లుబెండి, తలపెండి, పూజపెండె, పూతపెండి, పూబెండి, పూపుపెండి. వాసాలకు పైనా కిందా బద్దలు వేసి బిగించిన పెండె. చూ. చిత్రం 257.5 (కో. 9, 16, 18, 19, 21, 23, 25, 29, 30, 34, 44, 49; తె. 1, 3, 6, 13, 16, 20, 38_40).

తల్లివోడ : బావికి మొదట నేలమీద నిలిపిన పెద్ద వర (తె. 37).

తవిరి : నెమ్మది, పెల్లవ (రా. 1).

తవ్వ : వంటచెరుకుగా పనికివచ్చే పంపనిచ్చే ఒకరకం చెట్టు (తె. 39).

తవ్వు : క్రి. ఉ. తొవ్వు. రూ. దొవ్వు. చూ. పర్యా. రోగు. గుంటచేయు, నేలను తొలుచు (కో. 1, 34, 39, తె. 8, 9, 13_15, 24, 44; రా. 24, 27).

తవ్వుడు : పర్యా. తోడకం. తవ్వకం (తె. 31).

తస్కర్ణి : పర్యా. దస్తకర్ణి. ఒకటిన్నర అంగుళం పొడవు ఉండే చిన్నకరిజి (తె. 12).

తస్తు : చూ. పర్యా. గోడెం1(1). మట్టితో తీసిన లోతైన పాత్ర.చూ. చిత్రం 309 (రా. 23).

తప్పు[1] : (<ఆం.Truss). ఉ. త్రప్పు. చూ. పర్యా. కత్తెర1(1).ముక్కోణం ఆకారంలో కొయ్యతోనో ఇనప బద్దీలతోనో నిర్మించిన చట్రం.చూ. చిత్రం 255 (కో.6, 8,9, 19, 21_26, 29).

తప్పు2: ఉ. తపు. ఒకటిన్నర అంగుళం (తె. 7, 10, 12, 15, 30, 36, 37).

తప్పు3: తట్టు, వైపు, పక్క (తె. 33).

తాకుడు: బలం, శక్తి (తె. 18).

తాగాచీ: (1) చూ. పర్యా. అడ్డచెక్క. బావిమీద అడ్డంగా వేసే దుంగ చూ. చిత్రం 289.2 (కో.27). (2) చూ. పర్యా. తనాచీ. కొయ్యదూలం (కో. 34).

తాగాడినయ్య: చూ.పర్యా.తాగాడిబావి. నేలమట్టానఉండే బావి. బావిమీద అడ్డంగావేసిన బొందుమీద నిలిచి నీరు తోడుకుంటారు. చూ. చిత్రం 289 (కో. 27).

తాగాడిబావి: ఉ.—బాయి. విణ. తాగాటి. రూ. తాగాడు బావి. పర్యా. తాగాడినుయ్య, బోడబాయి. నేలమట్టాన ఉండేబావి. బావిమీద అడ్డంగా వేసిన బొందుమీదనిలిచి నీరు తోడుకుంటారు.చూ. చిత్రం 289 (కో. 31, 33, 37, 38).

తాగాడుబావి: చూ. రూ. తాగాడిబావి (కో. 29).

తాటకి: చాలా పెద్దపైజు ఉలి. పొట్టిగాఉండే గడ్డపార లాటి సాధనం. రాతికి బెజ్జాలు కొట్టడానికి పనికివస్తుంది. చూ. చిత్రం 57.4 (తె. 16).

తాటి: (బి. తాల్లు, తాళ్లు. రూ. తాడి1. నిర్మాణద్రవ్యంగా పర్వసాధారణంగా వాడుకలోఉన్న పొడుగాటి చెట్టు. కలపను స్తంభాలకు, దూలాలకు, వాసాలకు వాడుతారు. ఆకు కప్పుకు పర్వత్రా వాడుకలోఉంది. పండ్లు తినడానికి, చిదుగుడు వంటచెరకుగాను, పనికివస్తాయి. 60 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. Brab tree, Fan palm tree, Palmyra palm, *Borassus flabellifarmis*, Watts. (కో. 2, 4, 7—11, 16, 18, 19, 22—39, 41—45, 49; తె. 1, 2, 4—11, 13, 14, 17—19, 21, 23, 25, 28—30, 33, 34, 36, 39—42; రా. 2, 4, 12, 16, 18, 21, 22, 25, 26).

తాటించు: క్రి పర్యా. తాపించు. తాపడంచేయు, స్థాపించు (కో. 3).

తాడి1: (బి. తాల్లు). చూ. రూ. తాటి (కో. 24,34; తె.2; రా. 31).

తాడి2: గుండ్రంగాఉండే చెక్కమీటు (కో. 34).

తాడు: (1). ఉ. తాటు. రూ. తాండు. పర్యా. దోరీ, పడుగు. నారలో మేనిగాని నారకు పురిబెట్టిగాని తయారు చేసిన లావుపాటి సులక (కో. 1, 2, 7—9,13,16,18, 22, 24, 25, 29—32, 34, 37—39, 41, 42, 46; తె. 1, 3—9, 11—16, 19, 22, 26, 28—30, 35, 36, 39, 40, 42—44; రా. 3, 13, 15, 19, 21, 24, 27, 28, 31). (2) చూ. పర్యా. మోకు(2). గానుగ దూలాన్ని కాడితో కలిపి కట్టే లావాటి మోకు (కో. 35; తె. 16).

తాండు: చూ. రూ. తాడు(1). (తె. 18).

తాడురాయి: తాండూరు ప్రాంతంనుంచి వచ్చే చలవ రాయి (చూ. ఎర్రరాయి: Marble). (కో. 25).

తాండ్ర: సర్కారుజిల్లాల్లోని పర్వతప్రాంతాల్లో పెరిగే చాల పెద్దచెట్టు. బోదె నిటారుగాను, పైభాగం మహా విశాలంగాను, ఉంటుంది. ఎండాకాలంనుంచి పుష్పిస్తుంది. పండ్లలోని గుజ్జు తింటారు. అది చాలా ఉద్రేక పరుస్తుంది. కొద్దిమొత్తగా తెల్లగాఉండే కొయ్యనిస్తుంది. కొయ్య మన్నికగాఉండేదైనప్పటికీ కలి ఆవేశించి ఉంటాడని (నల దమయంతుల కథ) గృహనిర్మాణానికి పనికి రాదని నిషేధింపబడినది. కొయ్యను వంటచెర కుగా. కాల్చి బొగ్గుగా కొందరు వాడ్తారు—కొందరు అందుకూ వాడరు. బెరడునుంచి జిగురు లభిస్తుంది. Bahera *Belleric myrabolan*, Lush., *Terminalia, bellerica*, Roxb.

తానంపట్టె: చూ. పర్యా. అడ్డకట్టె(2). గిలకను బిగించడానికి వీలుగా బావిమీద వేసిన అడ్డుకొయ్య.చూ. చిత్రం 294.3 (రా. 17).

తాప: (1). చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి, దిగడానికి వీలుగా కట్టిన నిర్మాణం (2). పర్యా. పాగుడు(2). బట్టీపైకి ఎక్కడానికి మెట్లకు బదులుగా కట్టిన వాలుగోడ (రా. 21).

తాపడం : మేకులు దిగగొట్టడం (కో. 30).

తాపపొట్టింపుతలుపు : మూలలనుంచి మధ్యభాగానికిమెల్లు మెల్లుగా చెక్క పొటమరించినట్లు చెక్కి చట్రంలోబిగించిన చెక్కల తలుపు (రా. 26).

తాపలగూడు : పర్యా. పడిగుంది, మెట్లగూడు. మెట్లకు ఎండా వానా తగలకుండా కప్పులుగా పెట్టిన గూడు (రా. 13).

తాపించు : క్రి. చూ. పర్యా. తాటించు. తాపడం చేయు, స్థాపించు (కో. 18).

తాపీ : ఉ. తాపి, తాపు. పర్యా. గరిట. బేల్దారులు కట్టుబడి చేయటంలో వాడే ప్రధానసాధనం. ఆకారాన్నిబట్టి, ప్రయోజనాన్నిబట్టి, చాలరకాలుగాఉంటుంది (కో.2, 4, 6, 8, 9, 13_20, 22_30, 33-35, 37_39, 41-50; తె. 3-13, 15-21, 25-27, 29, 31_34, 36, 38_44; రా. 5-8, 10_14, 16, 19, 21, 22; 25_30, 32).

తాపీదిమ్మ : చూ. పర్యా. చెక్కతాపి. కొయ్యతో చేసిన తాపి. గరుపుగాఉన్న చోట్లను చదరంచేయడానికి వాడేది.చూ. చిత్రం 92 (తె. 16).

తాపీబల్ల : చూ.పర్యా. చెక్కతాపి. కొయ్యతో చేసిన తాపి. గరుపుగాఉన్న చోట్లను చదరం చేయడానికి వాడేది. చూ. చిత్రం 92 (కో. 4).

తాపు : క్రి. చూ. పర్యా. తలగబెట్టు. తగులుకొనేటట్లు చేయు (కో. 1).

తాపుదాను1 : ఉ తాప్దాను, తాబ్దావం. రూ. దాపుదాను. చిన్న కిటికీ (తె. 12, 13, 37).

తాపుదాను2 : జాలి కిటికీ బదులుగా బిగించే రంధ్రాలున్న సిమెంటు పలక (తె. 21).

తాపెన : చూ. రూ. చేపను (తె. 15).

తామర్లపట్టె : నిట్రాడింటి కొప్పున అమర్చే నాలుగు పలకల చట్రపు చెక్క (రా. 5).

తాము : చూ. పర్యా. సదాటు2. బిట్టీ గోడలు పక్కలకు వాలిపోకుండా పోటీగా కట్టిన చిన్న గోడ. చూ. చిత్రం 59.6 (కో. 7).

తాయితకిస్తీ : పర్యా. పల్లంకిస్తీ. చక్రం కన్నా తక్కువ మట్టంలోఉండే కిస్తీ (తె. 36).

తాయు : (1) క్రి. చూ. పర్యా. ఓగించు. తాపు మొదలైన వాటితో గట్టిగా కట్టు (కో. 3) (2) చూ. పర్యా. కుచ్చు1. ప్రవేశపెట్టు. పాతు (కో. 9).

తారస : ఉ. తారస్, తారాసు, తార్చు, తార్పు. రూ. టార్చి. తారసు, తార్సి. పర్యా. గిల్లిటికి. చదరపిటిక, చదరపు రాయి2, చౌకంరాయి2, నాదుబెడ్డ, నాదుముక్క, లాదు బిళ్ళ, లాదురాయి. చిప్పనైజు ఇటిక. పలచగా చదరంగాఉంటుంది. ఇంటి కప్పు తయారీలో వాడతారు. చూ. చిత్రం 33 (కో. 5, 21-25, 28-32, 34, 35, 43; తె. 7-11, 16-23, 27, 32_34, 42; రా. 16-18, 20-22, 31).

తారసచ్చు : చూ. పర్యా. తారసుసాంచె. తారసు చేసే అచ్చు (తె. 3).

తారసు : చూ. రూ. తారస (కో. 19; తె. 1, 4, 5, 12, 24, 28-30, 36; రా. 19).

తారసుపని : పర్యా. తొక్కుడు3, నాదుడు. తారసురాతి కప్పు వేయడం.చూ. చిత్రం 266 (తె.30).

తారసుసాంచె : పర్యా. కండెరాయచ్చు. తారసచ్చు. తారపిటికచ్చు; తారసరాయి చేసే అచ్చు (తె. 5, 30).

తారసుసున్నం : ఉ. తారస్సున్నం. రూ. తార్చసున్నం. పర్యా. దాబాసున్నం, లాదుసున్నం.ఇంటికప్పు లాదడానికి వాడే, బాగా జిగురున్న, మెత్తటి సున్నం. ఒకటి రెండు పాళ్ల గానుగాకివచి (కో. 9; తె. 5_7, 28_30).

తారు1 : పర్యా. కీలు1, దాంబిడు. కొయ్యను చెదలు పట్టకుండాను, దాబా కప్పు ఉరవకుండాను పూసే నల్లటి చిక్కని ద్రవ్యం (కో. 9, 13, 15, 17, 33, 38, 39, 41_46, 50; రా. 4, 16, 21, 28).

తారు2 : (<హిం. తార్). ఉ. తారా. చూ. పర్యా. తీగ(1). సన్నటి చువ్వ (తె. 7, 12, 24, 28, 29 35; రా. 14).

తారు మేకు : చూ. పర్యా. తీగమేకు. సన్నటి మేకు (తె.7).

తారు మొల : చూ. పర్యా. తీగమేకు. సన్నటి మేకు. (తె. 28).

తార్‌బిల్ : చూ. పర్యా. జంపఖానా. తివాచీలాగా పనికివచ్చే మందపాటి గుడ్డ (రా. 18).

తార్సకడ్డీ : పర్యా. తార్సకమ్మి. శ్రేవిఱకమ్మి. డాబా దూలంమీద పరిచే దంతె (కో. 21, 23).

తార్సకమ్మి : చూ. పర్యా. తార్సకడ్డీ. డాబా దూలంమీద పరిచే దంతె (కో. 19).

తార్సపెంకి : చూ. పర్యా. పాలాఫ్రి. నల్చదరంగా పలచగా ఉండే పెంకు. ఇంటికప్పు తయారీలో వాడేది. చూ. చిత్రం 35 (కో. 18).

తార్పి : చూ. రూ. తారప. (కో. 4, 9, 14, 15, 16, 18, 20, 26).

తార్పిటికచ్చు : చూ. పర్యా. తారసుపాంచె. తారసురాయి చేసే అచ్చు (కో. 18).

తాల్చు : క్రి. ఉ. తాల్పు. చూ. పర్యా. జల్లించు. జల్లెడపట్టు (రా. 11).

తాళం : ఉ. తాలం. పర్యా. బిగం. వస్తువులను పెట్టెలు మొదలైన వాటిలో భద్రపర్చడానికి వాడే సాధనం. (కో. 2,3,7,12,13,25,31; తె. 1,5,6,40,41,43; రా. 31).

తాళవారం : చూ. పర్యా. పాక1. మూడు వైపుల మూసివ దూలాలు లేని పొడుగాటి ఇల్లు (రా. 2).

తావారం : చూ. పర్యా. కయిరశాల. వరండా (రా. 3).

తావు : చూ. పర్యా. స్థలం. ప్రదేశం (తె. 32, 36).

తాసు : చూ. పర్యా. పార. పొరలు పొరలుగాఉన్న బండ రాళ్లలోని విడివిడి పొరలను, గుర్తించడానికి అనువుగా ఉన్న గీత (రా. 15).

తికబెట్టు : క్రి. దిగవేయు, బిగించు (కో. 16).

తికవేయు : క్రి. చూ. పర్యా. తలగబెట్టు. తగులుకొనేటట్లు చేయు (కో. 16).

తికీటి : (బ.తికిటీలు). చూ. రు. టికిటి (తె. 24,28,32).

తిక్కటి : (1) చూ. పర్యా. చిక్కు1. ఒకదాని మధ్యవరకు మరొకటి దూర్చి పేర్చిన ఇటిక రాళ్ల వరస. చూ. చిత్రం 59.7 (తె. 4). (2). చూ. రూ. తిక్కిడి (తె. 4).

తిక్కడ : చూ. రూ. తిక్కది2 (కో. 30).

తిక్కబెట్టు : క్రి. చూ. పర్యా. తింపు. తిరిగేటట్లు చేయు (కో. 16).

తిక్కిడి1 : (<హిం.తిఖూఁట్ = త్రికోణం) ఉ. తిక్కటి. (బ. తిక్కిడ్లు).చూ. పర్యా. టీటి. ఆంగ్లంలోని "A" అవే అక్షరం ఆకారంలోఉండే కొయ్య పరికరం. నేల మట్టం సరిచూడడానికి బేలుదార్లు వాడేది. వాలుగాఉన్న కొయ్యలు కలిసేచోట మధ్యలో బెజ్జం కొట్టి దారం కట్టారు. దారానికి చివర బరువు కట్టారు. అడ్డుకొయ్య మధ్యలో పెట్టిన గాటు దగ్గరకు దారం వస్తే మట్టం సరి పోయినట్లు లెక్క.చూ. చిత్రం 101 (తె.3,4,13).

తిక్కిడి2 : రూ. తిక్కటి(2). తిక్కడ. పర్యా. పోపు. ఇటిక మొదలైనవి అడ్డంగా పేర్చిన పేర్పు (తె. 3).

తిక్కిడింటు : గడ్డి వేసిన తాపు (కో.28).

తిక్కిడితడికె : పర్యా. తట్టె. తండ తెప్ప2. వెదురు బద్దలతో అల్లిన తడికె. మిద్దె కప్పుకింద వేసేది (కో.40; రా. 31).

తిక్కిడిదబ్బ : మిద్దె కప్పు కింది బద్దలతో అల్లిన తడికె (కో. 40).

తిక్కు : (1) క్రి. పర్యా. పీకు, రాకు. రూడతో చదును చేయు (రా. 16. 19). (2). పర్యా. మెసులు. తిరుగు (తె. 41).

తిక్కెడ : తాపుకు పురిబెట్టే సాధనం .(కో. 40).

తిక్కెడి : చూ. పర్యా. పోటీ1(1). కట్టుబడి సమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి రెండు కర్రలను పైవైపున బిగించి కట్టి,కింద పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172.5 (తె. 12).

తిక్కెడికర్ర : చూ. పర్యా. కత్తిరగర్ర. పోటీగా పెట్టిన కర్ర (తె. 12).

తిగ్గి : రూ. చిత్తి. పంకాబట్టి దగ్గరి కొలిమిని పంకాకు కలిపే తోలుతో కుట్టిన సంచి (తె.3,7).

తిన్నం : విణ. సూటియైన (కో. 23).

తిన్నిరేకు : చూ. రూ. తీనురేకు (తె. 25,26).

తిన్నె : ఉ. తిన్ని, తీనె. ఎత్తు తక్కువగా ఉండే అరుగు. చూ. చిత్రం 278.1 (కో. 4, 50; తె. 14; రా. 1, 2, 8).

తిప్ప : చూ. పర్యా. కాంకీటు. కట్టుబడికి కావలసిన రాళ్లు దొరికే గుట్ట (కో. 44,45; రా. 11).

తిప్పణి : బాయేగొడ్డలి (చూ.)కి ఒకవైపున తగిలించిన పదునైన పల్చని ఇనప రేకు (రా.24).

తిప్పతీగ : 'తివ్వతీగ, సిలగడం' అనికూడా పిలవబడే తీగ. ఇంటి కప్పు మీదకు అల్లిక పెట్టారు. *Dioscorea esculenta*, W. I., *Tinospora cordifolia*, Sank. (కో. 37).

తిప్పరాయి : చూ. పర్యా. ఉత్తరౌతు. గోడలు కట్టుబడికి పనికివచ్చే రాయి (కో. 45; రా. 11).

తిప్పలూర్రాయి : (తిప్పలూరు+రాయి). తిప్పలూరు ప్రాంతంనుంచి వచ్చే చలవరాయి(చూ. ఎర్రరాయి : Marble). (రా. 13).

తిప్పు[1] : క్రి. చూ. రూ. ఒంపు. (తె. 41).

తిప్పు[2] : సారె ఒక్కసారి తిరగటం (కో. 38).

తిమిటి : చూ.పర్యా.టీటి. ఆంగ్లంలోని "A" అనే అక్షరం ఆకారంలోఉంటే కొయ్య పరికరం. నేలమట్టం సరి చూడడానికి దేలువాల్లు వాడేది. వాలుగాఉన్న కొయ్యలు కలిసే చోట మధ్యలో దెబ్బంకొట్టి దారం కట్టారు. దారానికి చివర బరువు కట్టారు. అడ్డుకొయ్య మధ్యలోపెట్టిన గాటు దగ్గరకు దారం వస్తే మట్టం సరిపోయినట్లు లెక్క. చూ. చిత్రం 101 (తె. 10).

తిమిడి : ఉ. తివిటి. చూ. రూ. తిమ్మిటి (కో. 39; తె. 11. 24).

తింపు : క్రి. రూ. తిప్పు[1]. పర్యా. ఇసుక, తిక్కదెట్టు, నూలాచు, నెత్తేయు. వడదిప్పు, తిరిగేటట్లు చేయు (తె. 12, 17,28,30,31,34,36).

తిమ్మిడి : ఉ. తిమ్మి, తిమ్మిటి. రూ. తిమిటి. పర్యా. పిడస[1]. ఆతపందు తిరగడానికి వీలుగా కమ్మలను బిగించిన ఇనప దిమ్మె, పైవైపుకు గొడుసుంటుంది. చూ. చిత్రాలు 183, 184 (కో. 27, 30, 31; తె. 5-7, 12).

తియ్యి : క్రి. రూ. తివ్వు. చూ. పర్యా. ఇగ్గు(2). తీయు (కో. 34).

తిరకోసు : లాచటంలో మిగిలిన మూల (తె. 26).

తిరగలి : పర్యా. విసుర్రాయి. పిండి తయారు చేయడానికి వాడే సాధనం (కో. 12).

తిరగలిదిమ్మ : ఉ. తిరగలిదిమ్మె. చూ. పర్యా. తిరగర్రాయి. తిరగలిగా దిమ్మెన అరుగు భాగంగాపలిచి వాడే రాయి (కో. 11. 17).

తిరగర్రాయి : (తిరగలి+రాయి). చూ. పర్యా. తిరగలి దిమ్మ. తిరగలిగా దిమ్మెన అరుగు భాగంగా మలిచి వాడే రాయి (కో. 43).

తిరగింపు : తిరగదిప్పి వేయటం (కో. 42).

తిరికోన్‌వంతె : మూడు వంపులు లిప్పి కట్టిన మెట్టు (తె. 26).

తిరుగుడుపుల్ల : చుట్టుగుచెనె రొను గీయడానికి వాడే సాధనం. గూటానికి కట్టిన దారానికి ముడివేయబడిన పుల్ల (కో. 49).

తిరిగేతలుపు : ఇరుసుమీద గుండ్రంగా తిరిగే ఏర్పాటున్న చిన్న తలుపు (కో. 32).

తిరుగడి : (తిరుగు+గడి). చూ. పర్యా. చిలకగడె. కిటికీ రెక్కలను బంధిస్తూ గుండ్రంగా తిరగడానికివీలుగా అమర్చబడే చిన్న గడియ. చూ. చిత్రం 194.4 (కో. 2).

తిరుగలి : చసి తిరగడానికి వీలుగా దాని కింద అమర్చిన గుంటగల కొయ్యదిమ్మ. చూ. చిత్రం 178.3 (కో. 6).

తిరుగుడు(గడి) : చూ. పర్యా. చిలకగడె. కిటికీ రెక్కలను బంధిస్తూ గుండ్రంగా తిరగడానికివీలుగా అమర్చిన చిన్నగడియ. చూ. చిత్రం 194.4 (కో. 3,27).

తిరుగుడుపల్లచెక్క : చూ. పర్యా. ముసుగుచెక్క. కుసి తగిలించడానికి రంధ్రంఉంచి దర్వాజా పైకమ్మి మీద పరిచిన చెక్క. చూ. చిత్రం 178.6 (తె. 11).

తిరుగుడుపుల్ల : పొడుగాటి తాడు కట్టిన కొయ్యముక్క. చుట్టింటి కైవారాన్ని గుర్తించడానికి వాడేది (కో. 49).

తిరుగుడుబిల్ల : చూ.పర్యా. ముసుగుచెక్క. కుసి తగిలించడానికి రంధ్రంఉంచి దర్వాజా పైకమ్మి మీద పరిచిన చెక్క. చూ. చిత్రం 178.6 (తె. 30).

తిరుగుడురెక్క : పర్యా. తొలుకురెక్క. తిరిగేరెక్క. (తె. 7).

తిరుగుడువాకిలి : ఉ. తిపగుదోకిలి. పిడతల మీద తిరిగే తలుపు (రా. 8).

తిరుగోల : గుండ్రని, చుట్టు (తె. 29).

తిరుమన్ : చూ. రూ. చిర్మాని (తె. 14).

తిర్రమర్ర : తలకిందులు (తె. 31).

తిర్రమర్రపెట్టు : క్రి. చూ. పర్యా. హూను. తిరగవేయు, తిరగపెట్టు (తె. 31).

తిల్ల : చూ. రూ. చిల్ల(కంప). (తె. 24).

తిల్లైవల్ : కప్పు మట్టం (తె. 24).

తివ్వ[1] : చూ. రూ. తీగ(1). (కో. 2,6,8).

తివ్వ[2] : తాడు పేనడానికి వాడే నార (కో. 4).

తివ్వు : క్రి. చూ. రూ. తియ్యు (తె. 29).

తీకటి : ఉ. టీకటి. (బ. తీకటీలు). చూ. పర్యా. టీటి. ఆంగ్లంలోని "A" అనే అక్షరం ఆకారంలోఉండే కొయ్య పరికరం. నేలమట్టం సరిచూడడానికి బేలుదార్లు వాడేది. వాలుగాఉన్న కొయ్యలు కలిసే చోట మధ్యలో బెజ్జం కొట్టి దారం కట్టారు. దారానికి చివర బరువు కట్టారు. అడ్డుకొయ్య మధ్యలో పెట్టి గాటు దగ్గరకు దారం వస్తే మట్టం సరిపోయినట్లులెక్క. చూ. చిత్రం 101 (తె.25).

తీగ : (1) ఉ. తీగి. రూ. తివ్వ[1], తీగె(2). పర్యా.తంతి[2], తాడు[2]. సన్నటి చువ్వ (కో. 9. 13, 19-21, 23,25,26,29-32,34,43,46; తె. 1,2,4,6,13, 23; రా. 25,28). (2). ఉ. తీగె. చూ. పర్యా. తంతి[1] ఉండేలుకు కట్టిన తీగ.చూ. చిత్రం 31.4 (కో. 1, 25; తె. 17, 34). (3). రూ. తీగె (1). లత (కో. 37; తె. 4,5,7,21,22,25,26,32).

తీగమేకు : ఉ. తీగి-. పర్యా. తారుమొల, తారుమేకు. సన్నటి మేకు (కో. 31,32,34; తె. 1).

తీగె : (1). ఉ. తీగి, తీగె. చూ. రూ. తీగ (తె. 1,3,4, 14,29; రా. 2,4). (2) ఉ. తీగె. చూ. రూ. తీగ 1) (కో. 50; తె. 5; రా. 31).

తీచటం : తియ్యడం, తీత (తె. 33).

తీటి : (బ. తీటీలు). చూ. రూ. టీటి. ఆంగ్లంలోని "A" అనే అక్షరం ఆకారంలోఉండే కొయ్య పరికరం. నేల మట్టం సరిచూడడానికి బేలుదార్లు వాడేది. వాలుగాఉన్న కొయ్యలు కలిసే చోట మధ్యలో బెజ్జం కొట్టి దారం కట్టారు. దారానికి చివర బరువు కట్టారు. అడ్డుకొయ్య మధ్యలో పెట్టిన గాటు దగ్గరకు దారం వస్తే మట్టం సరి పోయినట్లు లెక్క (తె. 12,14).

తీటిలెవలు : చూ. రూ. టీటిలెవలు (తె. 3).

తీడు : క్రి.పర్యా. తెప్పకొట్టు. పిసికి ముద్దచేయు (తె. 28).

తీత : దెబ్బ. ప్రభావం (కో. 49).

తీతగుండ్లరాయి : పారదర్శకంగానో తక్కు ల్యంగానోఉండే ఈరాయి సాంకేతికంగా 'ఆలివిన్, పెరిడాట్, క్రైసోలైట్' (*Olivine, Peridot, Chrysolite* : Magnesium iron orthosilicate). అనే పేర్లతో పిలవబడుతున్నది. ఈఖనిజం 'సర్పెంటీన్' (Serpentine : చూ. వల్లరాతిన రాయి)గా మారుతున్న దశలో, 'మేగ్నటైట్' (చూ.కంకెరాయి) ఖనిజానికి చెందిన నల్లటికణాలను వలయాకారంలో ఐహ్లతం చేస్తూ గుండ్రటి కృత్రిమ స్ఫటికాకారంలో సర్పెంటీన్ ఏర్పరిస్తుంది. ఈపరిస్థితిని తీతువుపిట్ట గుడ్లతో పోల్చి ఈ పేరు పెట్టేరు. అలంకరణకు ఈరాయి ప్రశస్తం (రా. 15).

తీతబిల్ల : వడ్ల కొట్టునుంచి ధాన్యం తీసే చోట తలుపుకు ఖిదులుగా పెట్టిన చెక్క (కో. 25).

తీతవాడు : (బ్రాహ్మ్ల).చూ. పర్యా. సాంచెకాడు. ఇటిక అచ్చుతీసే పనివాడు (కో. 22).

తీనురేకు : (తీను < ఆం. Tin) ఉ. తిన్రేకు, తీన్రేకు.రూ టిన్నురేకు, టీనురేకు, టిన్నీరేకు, తగరపురేకు (తె. 17, 29; రా. 8,13).

తీనె[1] : చూ. పర్యా. కుర్చిరాయి. రాతి కూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకించ ఉంచబడిన గుంట గల బండిరాయి. ఈరాతి గుంటలోనే కూచం, లేక స్తంభం నిలిచిఉంటుంది. చూ. చిత్రం 221.7 (తె. 27).

తీనె[2] : నేలనుంచి గజం, గజన్నర ఎత్తున ముదురు రంగు వేసిన గోడభాగం (తె. 27).

తీనెగూడు : మట్టి గోడల్లో పెట్టె కోడిగుడ్డు రూపంలో ఉండే చిన్న గూడు (తె. 32).

తీమంచంరాట : సొమ్మసాల నిట్రాళ్లరు పక్కనున్న పొట్టి గుండ (కో. 8).

తీమంచాపట్టె : చూ. రూ. తేవంచంపట్టి (కో. 8).

తీరు[1] : ఉ.తీర, తీరి. (బ. తీట్లు). దంతులుగా వాడే వంగిన మానుకర్రలు (తె.43; రా. 6-8,10,15-18,20-22, 24, 28).

తీరు[2] : చూ. పర్యా. ఆచారం. కట్టుబాటు, మర్యాద (కో. 13,40).

తీరు[3] : చూ. పర్యా. ప్లేసు. విధానం, రూపం, ఆంచన (తె. 10).

తీరుపుగోడ : డాబా పైభాగంలోని గోడ (కో. 8).

తీర్పు : (1) (నిర్మాణం)పూర్తి కావటం (కో. 6). (2) అమరిక, కుదిరిక (కో. 27).

తీర్లమిద్దె : రాతి దూలాలు వేసిన మిద్దె. చూ. చిత్రం 24 (రా. 6).

తీవంచంపట్టి : రూ. తీమంచాపట్టె. సొమ్మసాలకు మూడుపైపుల వేసే పట్టె(కో. 7).

తుకడా : చూ. పర్యా. తుంపు(1). కొయ్యముక్క (తె. 14).

తుకడారౌతు : (తుకడా < హిం. టుక్డా). చూ. పర్యా. గడగరౌతు. పగిలి, పనికిరాని రాయి (తె. 33).

తుక్కు : చూ. పర్యా. కసువు. చిమ్మివేసిన గట్టిగారం మొదలైనవి (కో. 44; తె 1).

తుక్కూడూగర : పర్యా. గడ్డిదొడ్డి. పనికిరాని చెత్తా చెదారం (కో. 41).

తుంగ : చూ. పర్యా. ఇడవలు. ఇంటి కప్పుకు వాడబడే తృణవిశేషం. దీనిలో చాలారకాలున్నాయి. 'కర్రతుంగ' లేక 'కుర్రతుంగ': పొడుగ్గా బలంగా మొలకగాఉండే తుంగ జాతికి చెందిన తృణవిశేషం. నీటి మడుగుల్లోను, ప్రవాహ తీరాల్లోను, పెరిగే ఈ గడ్డిని పశువులు తినవు. (*Cyperus spinoluses* R.). 'కూసితుంగ': చెమ్మనేలల్లో గుబురైన పొదలుగా పెరిగే తుంగ(*Scirpus bispicatus*, **Kon**).'కొండ

తుంగ : సర్కాపు జిల్లాల్లో, కొండప్రాంతాల్లోని బురద నేల్లో పెరిగే తుంగ (*Rynchospora enum*, Vähl, *Schoenus articulatus*, R) 'గెల్లితుంగ': నిలవ జిక్కిన తియ్యని వీటిలో పెరిగే తుంగ (*Cyperus tenuiflorus*, Linn; Rottb., Roxb., Vähl; Willd). 'తగడతుంగ' : 6-12 అంగుళాల ఎత్తున పెరిగే తుంగ-పశుగ్రాసానికి ప్రశస్త ం.(*Cyperus dubius*, Roxb.,*C. Kyllingaeodes*, Vähl., *C. Longus*, Amb; Rumph). 'పుల్లతుంగ' :(రా.21) 'బూదతుంగ' బాగాలోతుగా ఉన్న తియ్యనీటి గుంటల్లో మాత్రమే పెరిగే తుంగ. (*Scirpus grossus* Linn., Retz.). 'శాకతుంగ' చెమ్మగల ఇసుక వేల్లో పెరిగే తుంగ. పశుగ్రాసం. వేళ్లు పందులకు ముఖ్యం. ఈగడ్డిని ఎండబెట్టి పొడిచేసి వివాహా దుల్లో సుగంధద్రవ్యంగా వాడ్తారు. (*Cyperus rotundus*, Linn., Vähl., Willd). 'సాతితుంగ': చెమ్మనేలల్లో 6-10 అంగుళాల ఎత్తున పెరిగే తుంగ. ఇలాగే మరికొన్ని రకాలున్నాయి (కో. 32, 33,38,41,49; తె. 10,27,29,30,36,38,39, 41; రా. 16).

తుచిమి : చెలకపార తూము (కో. 46).

తుడుపుకంకర : కాంక్రీటులో వాడే ఎర్రటి రాతి ముక్క (కో. 8).

తుంట[1] : చూ.పర్యా.సలప[1](1). మట్టిని మెత్తగా నలగ్గొట్టడానికి, మట్టి పాత్రలను దట్టించడానికి కుమ్మర్లు వాడే పాధవం. కొయ్యదిగాని రాతిదిగాని కావచ్చు. చూ. చిత్రం 73.10 (తె. 30).

తుంట[2] : (1). చూ. పర్యా. ముక్క[1](2). ఇటిక తుంప (తె. 42; రా. 30,32). (2) చూ.పర్యా. తుంతు[1](1). కొయ్యాముక్క (తె. 23). (3) చూ. పర్యా. ఉంట[1]. కట్టుబిడిలో పటికిరాయి చిన్న రాతిముక్క (రా. 13).

తుంటదూలం : చూ. పర్యా. కుంటదూలం. గోడమీది మంచి దూలంమీదికి వేసే మరో చిన్న దూలం. దీనిమీద గుజ్జాయి బిగిస్తారు. చూ.చిత్రం 249 1 (రా. 31, 32).

తుంటరి : పేలాడు మందును మూటగట్టే గుడ్డ (కో. 8).

తుంపె : చూ.పర్యా. పంచపట్టె. పంచ దించడానికి వీలుగా గోడలోకి దన్నుబెట్టిన కొయ్యవాసం.చూ. చిత్రం275.8 (కో. 2).

తుండ : చూ. పర్యా. కుప్ప(1). గుట్ట,తిన్నె,తిప్ప(రా. 6).

తుండి : రాతి స్తంభంలోని ఒంటి కూచం. బరిజె దగ్గర ఇమిడే భాగం. చూ. చిత్రం 224.10 (కో. 11).

తుండిపట్టి : తుండిబల్ల మీదుగా కప్పుమీదవేసే పట్టి(కో.2).

తుండిబల్ల : పర్యా. పానిబల్ల, లాదాంబల్ల. పెంకుకింది చూరుకు దిగించే చెక్క. చూ. చిత్రం 276.18 (కో.2).

తుండు[1] : (1). (బ.తుంట్లు). పర్యా.కొట్టు, కొర్రు, డూక్, తుకడా, తుంట[2](2), మొక్క[1]. కొయ్యముక్క (రా. 14,23,29). (2) చూ. పర్యా. మోటి. చూరుకు ఆధారంగా గోడమీద నిలిపిన కర్ర.చూ చిత్రం 276.13 (తె. 12)

తుండు[2] : చూ. పర్యా. బోది[2]. బావి చుట్టూ కట్టిన పొటి గోడ (కో. 32).

తుండు[3] : చూ. పర్యా. తల[1](1). గునపంలోని పదును లేని కొన (రా. 13).

తుండుపట్టె : పంచపట్టిని, పైనున్న పంచ వాసాన్ని, కలిపి కట్టడానికి వాడే కొయ్యముక్క (కో.1).

తుండుబల్ల : స్తంభాల మీద వేసే చెక్క (కో.1).

తుండేటిపట్టి : చూరుపట్టి. చూ. చిత్రం 16.4 (కో.3).

తుండేటిబల్ల : చూ. పర్యా. చూరుచెక్క[1]. పెంకుటింటి చూరు కింద వేసిన వెడల్పాటి పట్టి.చూ. చిత్రాలు 16.5, 276 11 (కో. 3).

తుత్తురు : ఒక కలుపుమొక్క ఆకును కప్పుగా వాడుదురు. దీన్నే 'తుత్తరబెండ, తుత్తి, తుత్తిరి, తుత్తెర, నూగుబెండ, పెద్దబండ' అనికూడా పిలుస్తారు. 'అడవి తుత్తి'(*Sida kirta*, Rottler) వంటి వీజాతికిచెందిన మొక్కలే (Country mallow, Marsh mal-

low, *Abutilon asiaticum*, G.Don., Lush, *Sida populifolis*, Br. (కో. 30; తె. 7).

తుని : వెలుతురు కోసం గోడలో వదలిన గుండ్రటి రంధ్రం. దానిలో '+' ఆకారంలో కొయ్యాముక్కలు నాటుతారు. చూ. చిత్రం 17.6 (తె. 27).

తునికి : ఉ. తునిగి, తొనిక. చూ. రూ. టూకి (తె. 1,4, 6,7,18 20,22).

తుమ్మ : చూ.పర్యా.జాల(కాయ). దీనిలో చాలా రకాలు ఉన్నవి చూ.అడవితుమ్మ, కట్టతుమ్మ, కర్రతుమ్మ, గబ్బు తుమ్మ,చీమచుమ్మ,నల్లదుమ్మ. ఇవిగాక'కంపుతుమ్మ లేక నాగతుమ్మ లేక మురికితుమ్మ' అనే ఎక్కువ ముళ్లుండే రకంకూడాఉన్నది (The thorny babul, Cassia flower tree, *Acacia farnesiana*, W. I). ఇన్నిరకాల తుమ్మలకు ఉపయోగం సాధారణంగా ఒకటే (కో. 32,37 38,40_42,49; తె.7_9,11,29,38_40, 42; రా. 20,21,24).

తుమ్మి : రూ. తుమ్మి. బంజర్లలో ఏటా పెరిగే తెల్లపూల కలుపు మొక్క. ఆకును పచ్చి రొట్టగాను, ఇంటి కప్పుకు కూడా (కొద్ది ప్రాంతాల్లో) వాడుతున్నారు. దీన్ని 'తుంబ' అనికూడా పిలుస్తారు. దీనిలో రకాలున్నాయి. 'తుమ్మి కూర లేక మంచితుమ్మి' అనేది(*Phlomis esculenta*, Roxb.,) వంటదినుసుగా పనికివస్తుంది. 'పుల్లతుమ్మి' (*Phlomis zeylanica*, Roxb., Willd.) మరోరకం. *Leucas aspera*, Spreng., *L. cephalotes*, Sank., *Phlomis indica*, Roxb. (రా. 18).

తుమ్మి : చూ. రూ. తుమ్మి. (కో.4).

తురక వేప : ఉ.-యేప. వేపజాతికి చెందిన ఒకానొక చెట్టు. ఆకులు పెద్దవి. వర్షియానుంచి వచ్చినా, ఇప్పుడు అన్ని చోట్లా సాధారణంగాఉంది. సంవత్సరంలో చాలాకాలం పుష్పిస్తుంది. పచ్చగాఉంటుంది. పెద్దచెట్టు మంచి కలపనిస్తుంది. భద్ర మృగం కొమ్మల రూపంలో బలంగా ఉండే ముళ్లు ముదిరిన భాగాల్లో కనిపిస్తాయి. దీన్నే 'వెర్రి వేప' అనికూడా పిలుస్తారు. Bastard bead tree, Bastard cedar, Bipinnate neem, Brahmin poison nut, Gowry's neem, Hook tree, Indian lilac, Pride of India, etc; *Cipadessa fructicosa*, Blume., *Fissila psiita corum*, Willd., *Melia azaderach*, Linn., *Olax scandens*, Roxb., *Roxburghia buccata*, König., (రా. 16).

తురాయిస్తంభం : చూ. పర్యా. తరిజెస్తంభం. వగిషపని చేసిస స్తంభం. చూ. చిత్రాలు 50,51 (కో. 21).

తురుము : క్రి. చూ. రూ. తడుము (కో. 43).

తులసి : ఉ. తుల్సి. రూ. తులిసి. పూజార్హం ఇంటి ఆవరణంలో పెంచే పవిత్ర వృక్షం. వీర శైవులు మాత్రం దీనికి బదులుగా 'రుద్రజడ'ను పెంచుతారు. దీనిలో చాలారకాలున్నాయి: 'కృష్ణతులసి' (Holy basil, *Ocimum sanctum*, Sank.), 'పక్క-తులసి. తెల్లతులసి' (*Ocimnm album*, Sank.) 'విమ్మ తులసి. రామతులసి' (*Ocimum gratissimum*, Sank.) 'నేలతులసి' (చూ. భూతులసి). Sacred Basil. *Ocimum sanctum*, Sank. (కో. 1. 4 8,17_19,26,28,31_35,37,43,45,47_49; తె. 7_10,12,16,19_23,25,26,28_31,38,41,42; రా. 7,9,18_22,32).

తులసికట్ట : ఉ. తుల్సి. చూ. పర్యా. తులసిగద్దె, తులసి. చెట్టు మధ్యనున్న అరుగు. చూ. చిత్రం 299 (రా. 22.25).

(తులసి)కోట : ఉ. తులిచి, తులిశ, తులిసి, తుల్సి. పర్యా. (తులసి)బృందావనం, (తులసి)కోవిల. తులసి చెట్టును నాటిన కోట. చూ. చిత్రం 298 (కో.1,4_6,8,17_19, 21_23,26,28,29,31_35,37,43,45,47_49; తె. 4_7,16,19,23,25,26; రా. 9,32).

తులసిగద్దె : ఉ. తుల్సి. తులిసి, తులివె;_గద్దె. పర్యా. తులసికట్ట, తులసిపీవి. తులసి చెట్టు మధ్యనున్న అరుగు. చూ. చిత్రం 299 (తె. 8,11,12,14,15, 29, 31).

తులసితొట్టి : ఉ. తొలసి .తులసిచెట్టు నాటిన తొట్టి. చూ. చిత్రం 300 (తె. 10, 28).

తులసిపీని : ఉ. పీను. పీనె. చూ. పర్యా. తులసిగద్దె. తులసిచెట్టు మధ్యనున్న ఆవుగు.చూ. చిత్రం 299 (కో. 1,6,7,12,16; తె. 2).

(తులసి)బ్రుందావనం : ఉ. బిందానం, - బ్రుందానం, -రిందావం,-రిందావవనం). చూ. పర్యా. (తులసి)కోట. తులసి చెట్టును నాటిన కోట.చూ.చిత్రం 298(తె.37-39, 41, 42; రా. 7,18-21).

తులార్జులు : ఐ. పొడుగువెదల్పులు. (కో. 28,32,41, 42; తె. 4,30,37.)

తులి : చూ. రూ. కొలి(1). (కో. 49).

తులిగ : చూ. పర్యా. అడుగుకూరు. కుని తిరగడానికి వీలుగా నేలలో తొలిచిన గుంట (కో. 49).

తులిసి : ఉ. తులచి, తులినె, తులిశ. చూ. తులసి. (కో. 21-25,29; తె. 4-6, 11,14,15,37,39; రా. 25).

(తులిసి)కోవిలి : చూ. పర్యా. (తులసి)కోట. తులసిచెట్టు నాటిన కోట. చూ. చిత్రం 298 (కో. 7).

తువ్వ : ఉ. తవ్వు. తూ, తొవ్వు. తో. పర్యా. ఉడుగు, దుబ్బ. ఎరుపు నలుపు కలిగిన జిగటమట్టి. పెంకు తయారీకి మేలైనది. (కో.?0,36,38; తె. 5,6,44; రా.8,9. 10,12,13,21,28,30 31).

తువ్వబావి : లోపల బావి మునక సరిగాఉండటానికి చుట్టు గోడ సరిగా కుంచి కట్టిన ఊటబావి (రా. 13).

తూకంకాయ : చూ. పర్యా. గుంపు[1](2). తాపీపనివాళ్లు గోడల మట్టం పరిచూడడానికి వాడే పరికరం. తూకం బిల్ల (చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానోఉండే లోహపు ముద్దను చదరంగాఉండే రేకు మధ్యమున్న బెజ్జంలోనుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారు చేస్తారు. చూ.చిత్రం 100 (కో.27).

తూకంగుండు : చూ. పర్యా. గుంపు[1](2). తాపీపనివాళ్లు గోడల మట్టం పరిచూడడానికి వాడే పరికరం. తూకం బిల్ల(చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానోఉండే లోహపు ముద్దమ చదరంగా

ఉండేరేకు మధ్యనున్న బెజ్జంలోమంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారుచేస్తారు. చూ. చిత్రం 100 (కో. 6,8,9,36; తె. 20; రా. 19,24,28).

తూకం[1] : చూ. పర్యా. గుండు[1](2). తాపీపనివాళ్లు గోడల మట్టం సరిచూడటానికి వాడే పరికరం. తూకం బిల్ల(చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువుగానోఉండే లోహపు ముద్దను చదరంగా ఉండే రేకు మధ్యనున్న బెజ్జంలోనుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారు చేస్తారు. చూ.చిత్రం 100 (కో. 24, 27, 29-31; తె. 1,4, 6, 12, 44; రా. 31,32).

తూకం[2] : పర్యా. బరువు, బారం, మోపు[3], వజను(1). ఎత్తు, తూకు, భారము (కో. 5,18,23; తె. 23).

తూకంబిల్ల : పర్యా. తూకంబిళ్ల. తూగుచెక్క, తూగు పలక, తూగుబిళ్ల గోడల మట్టం సరిచూడడానికి తాపీ పనివాళ్లు వడంబానికి(చూ.)బదులుగా వాడే పరికరం. దీర్ఘచతురస్రాకారంలోఉన్న కొయ్య లేక రేకుపల కను సరిగా మధ్యలో గాడికొట్టి, ఆ గాడిలోనుంచి సన్నటి నూలుతాడు వేలాడదీస్తారు. తాడు ఒకవైపున తూకంబిల్ల కొక్కేనికి తగిలించిఉంటుంది. రెండో వైపున బరువు వేలాడ దీస్తారు. చూ. చిత్రం 104 (కో. 19).

తూకంబిళ్ల : చూ.పర్యా. తూకంబిల్ల. గోడల మట్టం సరి చూడడానికి తాపీ పనివాళ్లు వడంబానికి(చూ.) బదులుగా వాడే పరికరం. దీర్ఘచతురస్రాకారంలోఉన్న కొయ్య లేక రేకుపలకను సరిగా మధ్యలో గాడికొట్టి ఆ గాడిలో నుంచి సన్నటి నూలు వేలాడదీస్తారు ; తాడు ఒకవైపు తూకంబిల్ల కొక్కేనికి తగిలించిఉంటుంది. రెండో వైపున బరువు వేలాడదీస్తారు. చూ. చిత్రం 104 (కో. 16).

తూకు[1] : చూ. రూ. తూగు[1](కో. 42, 45).

తూకు[2] : చూ. పర్యా. తొక్కుడు. గోడ కట్టేటప్పుడే మునుముందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు వేర్చిన పెచ్చురాయి.చూ. చిత్రం 159. 5 (కో. 49).

తూకుకాయ : ఉ. తుక్కాయ. చూ. రూ. తూగుకాయ (కో. 42).

తూగు[1] : రూ. తూకు[1]. పర్యా. గుండు[1](2). తాపీపనివాళ్లు గోడల మట్టం సరిచూడడానికి వాడే పరికరం. తూకంబిల్ల(చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానోఉండే లోహపు ముద్దను చదరంగాఉండే రేకు మధ్యనున్న బెజ్జంలోనుంచి వేలాడ దీసిన దారానికి కట్టి దీన్ని తయారు చేస్తారు. చూ. చిత్రం 100 (కో. 33, 35, 37, 43, 46; తె. 19; రా. 6).

తూగు[2] : క్రి. నిలువుగా ఉంచు (రా. 15).

తూగుకాయ : ఉ. తూగ్గాయ. రూ. తూకుకాయ. చూ. పర్యా. గుండు[1](2). తాపీపనివాళ్లు గోడల మట్టం సరిచూడడానికి వాడే పరికరం. తూకంబిల్ల(చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానోఉండే రేకు మధ్యనున్న బెజ్జంలోనుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారుచేస్తారు. చూ. చిత్రం 100 (కో. 47. రా; 9).

తూగుగుండు : ఉ. తూగ్గుండు. రూ. టూగు గుండు. చూ. పర్యా. గుండు[1] (2).తాపీపనివాళ్లు గోడల మట్టం సరిచూడడానికి వాడే పరికరం. తూకంబిల్ల(చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానో ఉండే లోహపు ముద్దను చదరంగాఉండే రేకు మధ్యనున్న బెజ్జంలోనుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారు చేస్తారు. చూ. చిత్రం 100 (కో. 41, 43, 48-50; రా. 2, 4, 8, 10-13, 15_18, 20_22, 25, 27, 29, 30).

తూగువెక్క : చూ. పర్యా. తూకంబిల్ల. గోడల మట్టం సరిచూడడానికి తాపీపనివాళ్లు వడంబానికి(చూ.) బదులుగా వాడే పరికరం. దీర్ఘచతురస్రాకారంలోఉన్న కొయ్య లేక రేకుపలకకు సరిగా మధ్యలో గాడికొట్టి, ఆగాడిలోనుంచి సన్నటి నూలుతాడు వేలాడదీస్తారు. తాడు ఒకవైపున తూకంబిల్ల కొక్కేనికి తగిలించిఉంటుంది. రెండోవైపున బిరుపు వేలాడదీస్తారు. చూ. చిత్రం 104 (కో. 43, 44).

తూగుపలక : చూ. పర్యా. తూకంబిల్ల. గోడల మట్టం సరిచూచుటానికి తాపీపనివాళ్లు వడంబానికి(చూ.) బదులుగా వాడే పరికరం. దీర్ఘచతురస్రాకారంలోఉన్న కొయ్య లేక రేకుపలకకు సరిగా మధ్యలో గాడికొట్టి, ఆగాడిలోనుంచి సన్నటి నూలుతాడు వేలాడదీస్తాడు.తాడు ఒకవైపున తూకంబిల్ల కొక్కేనికి తగిలించిఉంటుంది. రెండోవైపున బిరుపు వేలాడదీస్తారు. చూ. చిత్రం 104 (కో. 46, 49).

తూగుబిళ్ళ : చూ. పర్యా. తూకంబిల్ల గోడల మట్టి సరిచూడడానికి తాపీపనివాళ్లు వడంబానికి(చూ.) బదులుగా వాడే పరికరం. దీర్ఘచతురస్రాకారంలోఉన్న కొయ్య లేక రేకుపలకకు సరిగా మధ్యలో గాడికొట్టి ఆగాడిలో నుంచి సన్నటి నూలుతాడు వేలాడదీస్తారు. తాడు ఒకవైపున తూకంబిల్ల కొక్కేనికి తగిలించిఉంటుంది. రెండోవైపున బిరుపు వేలాడదీస్తారు. చూ. చిత్రం 104 (కో. 33, 37, 41, 42).

తూటా : చూ. పర్యా. మందు[1]. రాళ్లు పగులగొట్టడానికి వాడే పేలుడు ద్రవ్యం (కో. 44, 45, 48; తె. 25).

తూటా(మందు) : చూ. పర్యా. మందు[1]. రాళ్లను పగలగొట్టడానికి వాడే పేలుడు ద్రవ్యం (కో. 16, 33, 37, 48; రా. 8).

తూటి : చూ. పర్యా. కన్ను[1](3). గుచ్చిగడ్డలోని బెజ్జం చూ. చిత్రం 73. 9. (తె. 10).

తూటు : చూ. పర్యా. బొంద. వేసిన రంధ్రం (కో. 43, 49; తె. 4, 13, 28; రా. 11, 15, 18).

తూండు : (బ. తూండ్లు). చూ. పర్యా. గోవకట్టు. తాటికో కట్టిన కిట్టు (రా. 7).

తూండురాయి : చూ. పర్యా. అడుగురాయి. ఇంటి నేల మీద పరిచే పల్చనిరాయి. ఇది తెల్లగాఉంటుంది. ఖరీదైనది. (కో. 25).

తూపరం : తూములు కలిసే కప్పులోని భాగం.చూ.చిత్రం 20. 3 (తె. 21).

తూపురాసి: ఉ. తూపరాసి. చూ. పర్యా. తూము[2] నీళ్ల పొయ్యే దారి. చూ. చిత్రం 168 (కో 29; తె. 1, 5, 7, 8).

తూము[1]: పర్యా. కొండి[6], ఱుర్ర[2]. పార మొదలైన సాధనాలకు కామను దూర్చడానికి వీలుగా తొలిచిన కన్నం (కో. 8, 16, 21, 23, 25, 29, 33, 37, 41-43, 47, 49; తె. 2, 5, 7, 13, 15, 16, 18, 19, 21-23, 26 27, 29, 34, 36, 42; రా. 8, 11-13, 25).

తూము[2]: పర్యా. కాల్వ[1], గండి[4], గవాచి[2], గూన[3](1), గొంది, జాలారి[1](2), డొప్ప[1], తూపురాసి, పర్నా, పరమపొక్క, బచ్చు, బొండి(1), బొంద[2], సులుపు. వీళ్ల పొయ్యే దారి చూ. చిత్రం 168 (కో. 23, 30, 32-35, 39, 41-46, 49, 50; తె. 16, 28, 41: రా. 2, 6, 8, 9, 12, 13, 15, 18).

తూము[3]: ఉ. తూమ. చూ. పర్యా. గొట్టం[1]. కప్పు మీది వీపు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పొడుగాటి క్రోవి. చూ. చిత్రం 281 (కో. 48; రా. 6,14,17).

తూము[4]: పిడినుంచి వంపు వరకుగల కొడవలి భాగం (రా. 2,10).

తూము[5]: చూ. పర్యా. గొట్టాం[3]. గూనను కొయ్యక ముందున్న రూపం (కో.34).

తూముపార: చూ. పర్యా. చెలకపార. మట్టిపని చెయ్యడానికి వడ్డెవారు, రైతులు వాడే పార. చూ. చిత్రాలు 129-132 (కో. 49).

తూర: చూ. పర్యా. గొట్టం[1]. కప్పు మీది నీరు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పొడుగాటి క్రోవి. చూ. చిత్రం 281 (కో. 14).

తూలు: పర్యా. పోల్పు. గోడ మొదలైన వాటి బరువు (తె. 4,30,37).

తెట్టిగోడ: లోతిట్టులో మళలపైగాడువున్న పిట్టగోడ (తె. 7).

తెట్టుగోడ: చూ. పర్యా. దొడ్డిగోడ. దొడ్డివైపునగాని, పొలాల్లోగాని ఒకే వైపున (హద్దుగా) కట్టిన చిన్నగోడ (రా. 8).

తూరుపు: ఉ. తూర్పు. సూర్యుడు ఉదయించే దిక్కు (కో. 24, 27; తె. 24).

తెగుటు: కొయ్యలోని నడుకు (రా. 16).

తెట్టు: మట్టి, వెంట్రుకలు, కలిపి సారెకి పెట్టిన ముద్ద (తె. 3).

తెట్టెగోడ: చూ. పర్యా. దొడ్డిగోడ. దొడ్డివైపునగాని పొలాల్లోగాని ఒకేవైపున (హద్దుగా) కట్టిన చిన్నగోడ (రా. 11).

తెడ్డు[1]: పర్యా. (తెడ్డు)కట్టె, బేలుదగిడి. గానుగ దూలానికి తగిలించిన పారవంటి సాధనం. ఇది గానుగ గాడిలో తిరుగుతూ సున్నాన్ని తిరగవేస్తుంది. చూ. చిత్రం 54.6 (కో. 13,27,30; తె. 1,3-5,8-10,12,14, 16,21,25,28,31,33,36,37,42-44).

తెడ్డు[2]: చూ. పర్యా. డంగుపార. చెవాల(చూ.) వంటి పొడుగాటి కామగల ఇనప పార. గానుగ సున్నం తోడడానికి వాడేది (తె. 22).

(తెడ్డు)కట్టె: చూ. పర్యా. తెడ్డు[1]. గానుగ దూలానికి తగిలించిన పారవంటి సాధనం. ఇది గానుగ గాడిలో తిరుగుతూ సున్నాన్ని తిరగవేస్తుంది. చూ. చిత్రం 54.6 (కో. 35,39; రా. 16,18,22,25).

తెడ్డుపుల్ల: చూ. పర్యా. చువ్వ[3]. సన్నగా పొడుగ్గాడుండే కొయ్యబద్ద. రాతితో బింపరుతో తొలిచిన కన్నంనుంచి మట్టి తోడటానికి వాడేది (కో.8).

తెడ్డపాల: 'తెల్లపాల, పాలబరికి' అనికూడా పిలవబడే చెట్టు. చిన్న పనిముట్లు చేయడానికి పనికివచ్చే కొయ్య నిస్తుంది. *Wrightia tomentosa*, Man.(కో.24).

తెండు: బయట నిలవ ఉంచిన నీరు (కో. 5).

తెప్ప[1]: చూ. పర్యా. పత్రింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు, పెంచే పెంపు. చూ చిత్రం 157. 5 (కో. 9).

తెప్ప[2]: చూ. పర్యా. తిక్కుడితడికె. వెదురు బద్దలతో అల్లిన తడిక. మిద్దె కప్పుకింద వేసేది (తె. 1).

తెప్పకొట్టు : క్రి. చూ. పర్యా. తీసు. పిసికి ముద్దచేయు (తె. 10).

తెంపు[1] : క్రి. చూ. పర్యా. పత్రించు. క్రమంగా తగ్గించు (తె. 3,29,36).

తెంపు[2] : చూ. పర్యా. పత్రింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు, పెంచే పెంపు. చూ. చిత్రం 157.5 (తె. 28).

తెంపుకొను : క్రి. (పెక్కును)పూర్తిచేయు (తె. 36).

తెంపుతెంపులు : మెట్లుమెట్లు. ఇటుకపేర్పులోని స్థితి. (రా. 21).

తెర : చూ. పర్యా. బాట[2]. పేర్పులోని వరస (రా.2,20).

తెరగుడ్డ : చూ. పర్యా. పరదా(1). తెరగా వాడే రంగు గుడ్డ (రా. 30).

తెవపని : ముగరాలు వేసి పంచదించటం, బారంగి తయారీ. (తె. 29).

తెవమల : చూ. పర్యా. దొరాయిమేకు. కాడిని పోలుపు బిగిస్తూ నాటిన చీల (తె. 8).

తెలుపు[1] : పర్యా. కడిరంగు, తెల్లరంగు, సఫేద్రంగు. వర్ణపట్టికలోని మూలవర్ణాల మొత్తపు రంగు (కో. 28,32; తె. 14,15).

తెలుపు[2] : దేవపూజ కూడా ఉన్న రచ్చబండ (రా. 27).

తెలుపురాయి : చూ. రూ. తెల్లరాయి (తె. 16).

తెల్రాయి[1] : (తెల్ల+రాయి). చూ. పర్యా. మెరుగిసక రాయి. భూగర్భంలోని అత్యుష్ణపు నీటిఆవిరికి కొద్ది పాటి 'ఫ్లూరిన్' (Flourine), 'బోరాన్'(Boron)లు తోడ్పడి గ్రేనైట్ రాళ్ళలోని ఫెల్స్పారును తాకినప్పుడు 'కెయొలినైట్'(Kaolinite)అనేఖనిజంఏర్పడుతుంది. ఇట్టి మార్పుపొందిన రాతిని 'కెయొలినైజ్డ్ గ్రేనైట్' *(Kaolinised granite)* అని సాంకేతికంగా పిలుస్తారు. ఈరాయి ఈజాతిది. గ్రేనెట్, ఫెల్స్పార్, కెయొలిన్ల గురించి వివరాలు ఎర్రకంచురాయి, గుంటు రాయి, మగ్గుడించి అనే పదాలవద్దఉన్నాయి. ఈరాతిని బరంపులు దింపడానికి, ఫునాదులు తవ్వే దిమ్మెస చేయడానికి వాడుతున్నారు. (తె. 29).

తెల్రాయి[2] : రాతినార రాని రాయి (రా. 8).

తెల్రాతు : తెల్లరాతు చూ. పర్యా. తెల్లరాయి. తెల్లరంగు గలరాయి (తె. 26,27,33).

తెల్లకంచురాయి : చూ. పర్యా అబ్బుగుల్లి. ఉష్ణదేశాల్లో వానాకాలం తరువాత భూమి లోపలి పొరలోవున్న నీరు ఉపరితలానికి వచ్చి, ఆతర్వాత పెద్దగాఉండే వేసవి కాలంలో ఎండి,భూమి పైపొరకుదిగువనే పొరగట్టి గట్టి పడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా, గుల్లగుల్లగాఉండి ఇసుముతో సున్నతో కలిసిఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'క్రైక్రెట్సు, కంకర్' *(Calcite, Kankar)*అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారు చేస్తారు. తీవ్ర తాపోష్ణపీడనాల వల్ల కాలక్రమమున ఇదే సున్నపురాయి (Lime stone)గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (రా.13).

తెల్లకాల్వ : చూ. పర్యా. ఆరకాల్వ. కాలీ కాలని ఇటుక (తె. 6).

తెల్లగరుసు : తెల్లరాతి గులకనేల (రా. 21,22).

తెల్లగాత : గాత (చూ.) జాతికి చెందిన ముళ్ళ చెట్టు (కో. 4).

తెల్లచీకి : పొదగా పెరిగే ఒక ముళ్ళమొక్క. దీని కొమ్మలు కంచెకట్టుకు వల్లెపళ్ళు తివడానికి పనికి వస్తాయి. దీన్నే 'ఇంద్రావి, ఉంద్ర, చీకి, పరికి, పరిగె, పరిమ, పరివ, మొదలైన పేర్లతో పిలుస్తారు. *Pterolobium indicum*, Man., *Zizyphus oenoplia*, M. H., Mill.

తెల్లనాపరాయి : చూ.పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone : $CaCO_3$) అవనిదే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో, భిన్నలక్షణాలతో విస్తృతంగా దొరకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన

తెల్లబంకమట్టి : చూ. పర్యా. జేగుబంకమట్టి. బాగా శీర్ణమైన పేలుడురాళ్లనుంచి (Igneous rocks) ఏర్పడిన మస్తురాళ్లు (Sedimentary rocks) శిథిలమై సహజ మృత్తికగా పరిణమించినప్పుడు ఏర్పడిన దీన్ని సాంకేతికంగా 'జిగుపమట్టి' (*Clay*) అంటారు. చెమ్మ గిల్లటం, సాగటం దీని సహజలక్షణాలు. కాలక్రమాన ఇదే 'షేల్'గాను(చూ. నాపరాయి), 'పలక'గాను (చూ. నల్లబండ), 'మైకాషిస్ట్'గాను (చూ. సుద్దరాయి) మారుతుంది. ముఖ్యంగా అల్యూమినం సిలికేట్సు అనే రసాయనిక ద్రవ్యాలవల్ల ఈమట్టి ఏర్పడుతుంది. ఇటికలు, కుండలు చేయడానికి ఈమట్టి బాగా సుంచిది (తె. 4).

తెల్లబొంతు : తెల్లరాతి పొర కలిసిన మట్టి (తె. 3).

తెల్లముక్కింపురాయి : చూ. పర్యా. ఉత్తరాకు. గోడల కట్టుబడికి పనికి వచ్చేరాయి. ఇది తెల్లటిది (కో. 11)

తెల్లమొరం[1] : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠిన శిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*).అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈజాతి పేలుడురాయి (Igneous rock) ఫెల్స్పార్(చూ. గుంటురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్ళలోఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్న్ బ్లెండ్ (చూ. నల్లపాలిష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్(Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా కొన పాళ్ళలో కలిసిఉంటాయి. ఈజాతి రాళ్లు పర్వతశ్రేణి మధ్య భాగాల్లో పొడుచుకొని వచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగాఉండే ఈ కఠినశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (రా. 2,6,7).

తెల్లమొరం[2] : రూ. తెల్లమొర్స. తెల్లరంగు మొరసనేల (తె. 5,10).

చీవరాకుల నలిపి ఫిగాల్లోని 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈరకం రాయిగా మారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి చలవరాయి (Marble: చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రక రకాలుగాఉండే ఈరాయి శుద్ధతను స్వభావ లక్షణాలను బట్టి భిన్నప్రయోజనాలకు, ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే(= 6) దీనికున్నది. జిగటగాఉండే ఈరాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈరాతిరకాలు గాజు, పబ్బు, కాగితం, రంగులు, ట్లీచింగ్ పొడరు మొదలైన వాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగాఉన్న ప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయిక వల్ల ఎరుపు గోదుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొద లైనరంగుల్లోను దొరకుతుంది. ఈశిలాజాతికి చెందిన చాలారకాలు ఇల్లుకట్టడంలోను, రోడ్లువేయడంలోను అలంకరణ సామాగ్రిగాను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం, ఈరాతి జాతికి చెందినవే. ఈ రాయి లేత బూడిదరంగుది (కో. 30).

తెల్లపూత : చూ. పర్యా. వెల్ల. సున్నపు నీటితో గోడమీద పూసిన పూత (రా. 6).

తెల్లపూలి : "పూలి" . (*Arinum pratense*, Br.) జాతికి చెందిన చెట్టు. దీని కంప వంటచెరకుగా పనికి వస్తుంది. *Flueggia microcarpa*, Lush. (రా. 7).

తెల్లపొచ్చె : చూ. పర్యా. అబ్బుగుల్ల.ఉష్ణదేశాల్లో వాన కాలం తర్వాత భూమి లోపలి పొరల్లోఉన్న సుద్దనీరు ఉపరితలానికి వచ్చి, అతర్వాత బెట్టగాఉండే దీర్ఘ కాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా,గుల్లగుల్లగాఉండి ఇనుముతో సుద్దతో కలిసి ఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సైట్, కంకర్' (*Calcite, Kankar*) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారు చేస్తారు. తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల కాలక్ర మాన ఇదే సున్నపురాయి (Lime stone)గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (రా. 28).

తెల్లమొరసరాయి : ఉ. తెల్ల మొర్సరాయి. చూ. పర్యా. ఎర్రమొరం. సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime; Lime stone = $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్న రూపాల్లో, భిన్నలక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీర భాగాల్లో ఉన్న 'కైల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈరకంరాయిగా మారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble) : చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగాఉండే ఈ రాయి శుద్ధత, స్వభావలక్షణాలను బట్టి భిన్నప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగంమాత్రమే (= 3) దీనికున్నది. జిగటగాఉండే ఈ రాతిరకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైన వాటి తయారీలో పనికి వస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయిక వల్ల ఎరుపు, గోదుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లోను, దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలారకాలు ఇళ్ళుకట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణసామాగ్రిగాను, ఎక్కువగా వాడుకలోఉన్నాయి. సుద్ద, సున్నం, ఈరాతి జాతికి చెందినవే (రా. 28.81).

తెల్లమొర్వ : చూ. తెల్లమొరం[2] (తె. 7).

తెల్లరంగు : చూ. పర్యా. తెలుపు[1]. వర్ణపట్టికలోని మూల వర్ణాల మొత్తపు రంగు (తె. 7).

తెల్లరాగడి : తెల్లమట్టి కలిసిన రేగడి నేల (తె. 4).

తెల్లరాయి[1] : ఉ. తెల్రాయి. చూ. పర్యా. ఎర్ర కంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొర లేర్పడని ఈజాతి పేలుశురాయి (Igneous rock). ఫెల్స్పార్ (చూ. గుండురాయి). క్వార్ట్జ్ (చూ. కవికరాయి). మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి భాగం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హార్న్బ్లెండ్ (చూ. వల్లపాలీష్) కనిపిస్తుంది. అపటైట్ (Apatite). జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర భాగాలుకూడా కొద్ది పాళ్లలో ఉంటాయి. ఈ జాతిరాళ్ల పుట్టుకకు శైత్యకాలంలో పాటుబడి వచ్చి గుంపులుగా కలిపిస్తాయి. వీటిలో నిర్మాణక్రమంలో అనేక విధాలుగాఉంటే ఈ రకంశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలోఉన్నాయి. (తె. 4,7,28.42,43; రా. 2,4, 5,10,15–18, 20).

తెల్లరాయి[2] : ఉ. తెల్రాయి. చూ. తెలుపురాయి. చూ. పర్యా. తెల్రాతి. తెల్లరంగు గల రాయి (కో. 38,12, 44,46,48; తె. 31).

తెల్లరాయి[3] : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపు మట్టిరాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి'కణాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, చిట్టిబడి, చక్కని ఆకారం పొంది ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, సున్నగాఉంటే బాగా పాలిష్ తేబడుతుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి పనికివచ్చేరకం (Statuary marble) ఒకటి, పొడలు పొడలుగా, మచ్చలు మచ్చలుగాటండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొక్క రంగులోఉండి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి కొన్ని చోట్ల ఇంటికప్పుకు కూడా ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో వీన్ని పిలవడం కద్దు. ఉదా. కడప బండ (కో. 25; తె. 3, 5).

తెల్లరాయి[4] : చూ. పర్యా. పిండిరాయి, పిండిరాతు, పొడరాయి, ముగ్గురాయి[2], మెట్టరాయి, సుద్దరాయి[1]. ముగ్గు వేసుకోడానికి పనికివచ్చే తెల్లని మెత్తరాయి (Chalk). భూగర్భంలో చిక్కుకొని పోయిన గుల్లల సంఘటనవల్ల

మృత్తికగా పరిణమించి నప్పుడు ఏర్పడిన దీన్ని సాంకేతికంగా 'బిగుసుమట్టి' (*Clay*) అంటారు. చెమ్మగిల్లటం, సాగటం దీని సహజలక్షణాలు. కాలక్రమాన ఇదే 'షేల్' గానూ (చూ. నాపరాయి), 'పలక' గాను (చూ. నల్లబండ), 'మైకాషిస్ట్' గాను (చూ. సుద్దరాయి) మారుతుంది. ముఖ్యంగా అల్యూమినం 'సిలికేట్స్' అనే రసాయినిక ద్రవ్యాలవల్ల ఈ మట్టి ఏర్పడుతుంది. ఇటికలు, కుండలు చేయడానికి ఈ మట్టి చాలా మంచిది (కో. 18).

తెల్లసున్నం : ఉ.-సున్నం. పర్యా. పాలసున్నం. తెల్లగాఉండే సున్నం (కో. 13, 21, 22, 24-26, 28, 29, 32, 37, 46, 48, 50; తె. 1, 6, 41).

తెవ్వు : క్రి. చూ. పర్యా. చెచ్చు, తెచ్చు. తీసుకొనివచ్చు (తె. 44).

తేకు : చూ. రూ. తేకు (తె. 29).

తేటు : తెల్లని, శుభ్రమయిన (కో. 5).

తేడు : క్రి. చూ. పర్యా. గోకు. గీచు, గీకు (ర. 18).

తేనెబల్ల : చూ. పర్యా. గొబ్బిగుచెక్క. ద్వారంమీద బొమ్మలు పెట్టుకోవానికి వీలుగా అమర్చిన చెక్క (కో. 16).

తేనెరాయి[1] : చూ. పర్యా. ఎర్రమొరం (రాయి) సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar Carbonate, of lime, Lime stone: $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో, భిన్నలక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీర భాగాల్లో ఉన్న 'కైల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగామారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble : చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగాఉండే ఈరాయి శుద్ధత, స్వభావ లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో పగం మాత్రమే (= 3) దీనికున్నది. జిగటగాఉండే ఈరాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి

ఏర్పడే సున్నపు రాళ్లనుంచి ఏర్పడిన మెత్తని రాయి. ఈజాతి రాతిని "ఊజ్" (*Ooze*) అని సాంకేతికంగా పిలుస్తారు (ర. 28,31).

తెల్లరాయి[5] : ఇది మృత్తికీకరణం (Kaolinasation) పొందిన 'ఖోండలైట్' (*Khondalite*) అని సాంకేతికంగా పిలవబడే రాయి. వివరాలు కట్టుదిట్టాయి, ముగ్గు ఓంపే(రాయి) అనే పదాలవద్ద ఉంటాయి (కో. 10).

తెల్లరాయి[6] : చూ. పర్యా. ఎర్రమొరం. సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, carbonate of lime, Lime stone: $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్నరూపాలో, భిన్నలక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీర భాగాలలోఉన్న 'కైల్సైట్' అనేద్రవ్యం తీవ్రతాపపీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగా మారి తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి'(Marble: చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగాఉండే ఈరాయి శుద్ధత, స్వభావ లక్షణాలను బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగంమాత్రమే (= 3) దీనికున్నది. జిగుసుగాఉండే ఈరాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, వీలం, మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలారకాలు ఇళ్లు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, ఆలంకరణ సామాగ్రిగాను, వాడుకలోఉన్నాయి. సుద్దమన్నం, ఈరాతిజాతికిచెందినవే. (ర. 28).

తెల్లసుద్ద[1] : తెల్లరంగు సుద్దనేల (కో. 13; తె. 24; ర. 28).

తెల్లసుద్ద[2] : చూ. వర్గా. జేగుసుద్ద. బాగా శీర్ణమైన పేలుడురాళ్లనుంచి (Igneous rocks) ఏర్పడిన మట్టి రాళ్ళు (Sedimentary rocks) శిథిలమై సహజ

సున్నాన్ని, తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతి రకాలు గాజు, సబ్బు, రంగులు, కాగితం, బ్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలారకాలు ఇళ్లు కట్టడంలోను, రోళ్లు వేయడంలోను, అలంకరణ సామాగ్రిగాను, ఎక్కువ వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం ఈరాతి జాతికిచెందినవే. ఈ రాయి తేనెలాగా ఏసుప్పచ్చ చాయలోఉన్నది (తె. 42; రా. 8).

తేనెరాయి[2] : (–రాళ్లు). చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈ జాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (Granite) అంటారు. మోటైన అణువులతో పొర లేర్పడని ఈ జాతి పేలుడురాయి (Igneous rock) ఫెల్‌స్పార్ (చూ. గుంటురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి), మైకా కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్ళలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica) బదులు హారన్‌బ్లెండ్ (చూ. వల్లపాలీష్ రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడ కొద్దిపాళ్ళలో కలిసి ఉంటాయి. ఈ జాతి రాళ్లు పర్వతశ్రేణులు మధ్యభాగాల్లో పొరుసు కొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, విర్మాణ క్రమంలో, అనేక విధాలుగా ఉండే ఈ కఠినశిలలు ప్రపంచమంతటా సర్వోత్తమ విర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నాయి. తేనెరంగు వంటి రంగు కలది కాబట్టి ఈ రాతికి ఈ పేరు వచ్చింది. (రా. 13).

తేము : క్రి. చూ. పర్యా. కలపచెట్టు. కలిసేటట్లు తిప్పు (తె. 18).

తెరుగూడు : రథంలాగా ఉండేటట్లు నగిషీపని చేసిన గూడు (రా. 14).

తేలపు : తొందర, త్వర (రా. 14).

తేలురాయి : చూ. పర్యా. అబ్బురుల్లి. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలి పొరల్లో ఉన్న సుద్ద నీరు ఉపరితలానికి వచ్చి, ఆ తర్వాత వెచ్చగాఉంటే వేసవికాలంలో ఎండి, భూమి పై పొరను దిగువనే పొర గట్టి, గట్టిపడుతుంది. ఈ పొర సాధారణంగా సుద్ద మిద్దగా, మడీ మడిగా, గుల్ల గుల్లగా ఉండి ఇనుముతో సుద్దతో కలిసి ఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సైట్, కంకర్' (*Calcite, Kankar*) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారుచేస్తారు. తీవ్ర తాపోష్ణ పీడనాల వల్ల కాలక్రమాన ఇదే 'సున్నపురాయి' (Lime stone) గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది. (కో. 5).

తేవ : చూ. పర్యా. సాళ్[2]. మారు (తె. 11).

తొక్కుడబిండ : ఉ. తొక్కుడుబిండ. చూ. పర్యా. ఎలకసంచు. చూలానికి ఆధారంగా గోడమీద అడ్డంగా వేసే రాయి (రా. 15, 20, 25).

తొక్కుడ : చూలమొక్కువంత వరకున్న గోడ భాగం (రా. 15).

తొక్కుడి : పర్యా. వత్తుడి. ఒత్తిడి, సమ్మర్దం (కో. 37).

తొక్కు[1] : బట్టీమీద చెత్తకో వేసిన కప్పు (కో 1; రా. 10).

తొక్కు[2] : చూ. రూ. తొక్కుడు[1] (తె. 21).

తొక్కుడ : చూ. పర్యా. చెవు(కట్టు)[3]. గోడలో బిగించే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1. (తె. 43).

తొక్కుడపట్టె : చూ. పర్యా. పర[2]. బండి పరంనుండి నాగమానుమీదికి బిగించిన పట్టె(కో. 44).

తొక్కుడు[1] : ఉ. తొక్కుడి.(బ. తొక్కుడ్లు, తొక్కుళ్లు). రూ. తొక్కు[2], పర్యా. కోతిముక్కురాయి, కేపన్, తంతి[3], తలరాయి, తూకు[2], నాటు[3], పెరకవ, మోటు (రాయి)[2], మోడి, లట్కా, వాలుపెళ్లు, వెలి(పెళ్లు), వెల్లుడు. గోడ కట్టేటప్పుడు ముమ్ముందు వెంబుకోడానికి ఆవవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు

పేర్చిన పెచ్చురాయి. చూ. చిత్రం 159.5 (కో. 22, 48; తె. 3, 7, 16, 22, 24, 29, 34, 38, 42; రా. 9, 17).

తొక్కుడు2 : ఉ. తొక్కుడ. చూ. పర్యా. వత్రింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు. పెంచే పెంపు. చూ. చిత్రం 157.5 (కో. 38; తె. 7, 29, 32_34).

తొక్కుడు3 : చూ. పర్యా. తారసు పని. తారసిరాతి కప్పు వేయడం. చూ. చిత్రం 266 (తె. 13).

తొక్కుడు4 : (బ. తొక్కుళ్లు). చూ. పర్యా. కుంటదూలం. గోడమీదినుంచి దూలంమీదికి వేసే మరో చిన్నదూలం. దీనిమీద గుజ్జులు పిగిస్తారు. చూ. చిత్రం 249.1 (రా. 4).

తొక్కుడుదంటు : గొట్లు తొక్కిన దంటు (తె. 5).

తొక్కుడుపట్టె1 : ఉ. _పట్టి. చూ. పర్యా. కడప1(1) దర్వాజా చట్రపు కింది కమ్మి. తక్కినవాటికన్నా లావుగా ఉండేది. చూ. చిత్రం 172.2 (కో. 33, 42_45; రా. 32)

తొక్కుడుపట్టె2 : చూ. పర్యా. కదొత్తు. గుంటదూలానికి ఆధారంగా గోడలమీద వేసే చిట్టచివరి వాసం. చూ. చిత్రం 248.2 (తె. 18, 19, 22).

తొక్కుడుపీట : చూ. పర్యా. కడప1(1). దర్వాజా చట్రపు కింది కమ్మి. తక్కినవాటికన్నా లావుగా ఉండేది. చూ. చిత్రం 172.2 (తె. 23).

తొగర : ఉ. తొగరి. పర్యా. మద్ది1. దూలాలు, వాసాలు, తలుపులు మొదలైన నిర్మాణభాగాలకు పనికివచ్చే కలపనిచ్చే పెద్దచెట్టు. కొమ్మలు కంచెకంపగాను, ఆకు పచ్చి ఎరువుగాను పనికివస్తాయి. Indian Fig tree, Banyan tree, *Ailanthus malabarica*, Watts., *Ficus indica* or *Mentaptera arjuna*, Br. *Morinda bracteata* or *Citrifolia*, Man, *M. tonctoria*, Roxb., *M. tomentosa*, Heyne., *Terminalia alata*, Ainsl, Kon., *T. glabra*, Sank. (తె.1_3).

తొగిలము : క్రి. చూ. పర్యా. తోగు. గుంటచేయు, నేలను తొలుచు (రా. 18).

తొగేయు : క్రి. చూ. పర్యా. తోగు. గుంటచేయు, నేలను తొలుచు (రా. 7).

తొగ్గు : క్రి. (1) చూ. పర్యా. కుమ్ము. కాలితో తొక్కు (రా. 3). (2). చూ. రూ. తోగు (ధా. 4).

తొంగడబెట్టు : క్రి. పర్యా. పడకేయు. పడుకోబెట్టు (కో. 4).

తొంగొను : క్రి. పడుకొను (కో. 17).

తొట్టి1 : (1). ఉ తొట్టె. చూ. పర్యా. గోలం1(1). మట్టితో చేసిన లోతైనపాత్ర. చూ. చిత్రం 309 (కో. 7, 14, 19, 37, 40, 42, 49; తె. 10, 13, 40, 41; రా. 1, 2, 28). (2) చూ. పర్యా. కుండీ1(2). పూలమొక్కలను పెంచే మట్టిపాత్ర (తె. 4, 13, 14, 38).

తొట్టి2 : ఉ. తొట్టు. బండి దోలే మనిషి కూర్చునే అలకం పరంనుంచి కాడివరకు ఉంటుంది. మంచం (కో. 9, 13, 19, 25, 29, 30, 38; తె. 3_5, 7, 32, 38).

తొట్టి3 : పర్యా. గది3, పెట్టె(1), మూలపెట్టె. కొయ్యతో చేసిన పెట్టె (కో. 18, 29, 46; తె. 1, 14, 33, 36).

తొట్టికట్టె : చూ. పర్యా. తొట్టికర్ర. తొట్టి అల్లకానికి ఆధారంగా చట్రంనుంచి తొట్టి పీటవరకు రెండువైపులా నిలిపిన పొడుగాటి కర్ర (తె. 38).

తొట్టికర్ర : ఉ. తొట్టిగర్ర. పర్యా. చంకపట్టె(1), జవాయికర్రలు, తొట్టికట్టె, తొట్టిగడ, తొట్టిగర్రకట్టు. తొట్టి అల్లకానికి ఆధారంగా చట్రంనుంచి తొట్టిపీటవరకు రెండువైపులా నిలిపిన పొడుగాటి కర్ర (కో. 13, 19, 25, 29; తె. 7).

తొట్టిగడ : ఉ. _ గెడ. చూ. పర్యా. తొట్టికర్ర. తొట్టి అల్లకానికి ఆధారంగా చట్రంనుంచి తొట్టిపీటవరకు రెండువైపులా నిలిపిన పొడుగాటి కర్ర. (కో. 30; తె. 3_5).

తొట్టిగర్రకట్టె : చూ. పర్యా. తొట్టికర్ర. తొట్టి అల్లికానికి ఆధారంగా చట్రంనుంచి తొట్టిపీటవరకు రెండు వైపులా నిలిపిన పొడుగాటి కర్ర (తె. 32).

తొట్టిబల్ల : చూ. పర్యా. (నాలిక)బల్ల. బండి తోలే మనిషి కూర్చోడానికి నొగమీద అమర్చిన చెక్క (కో. 19).

తొట్టు[1] : చూ. రూ. తట్టి[1](కో. 9).

తొట్టు[2] : చూ. పర్యా. అనుసు[1]. తాపీ పిడిమీది రేకు చుట్ట. చూ. చిత్రం 83.3 (కో. 16).

తొట్టుబల్ల : చూ. పర్యా. ఓలి. చెక్కకు రెండు వైపులా బొంగులు బిగించి మోతకు పనికివచ్చేటట్లు చేసిన సాధనం (తె. 21).

తొట్టబద్ద : చూ. పర్యా. అంటుబల్ల. చట్రానికి బిగించిన చెక్కపట్టె (తె. 29).

తొడగోలు : చేతులతో ఒక్కసారిగా పారె మీది గూప లేపే పట్టు (తె. 28).

తొడప : చూ. పర్యా. కుయ్య[1]. చక్రానికి ఇరుసును దూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు (కో. 4, 6).

తొడం : కొద్ది. కొంచెం (తె. 29).

తొడి : (బ తొళ్లు) చూ. పర్యా. అనుసు[1]. తాపీ పిడిమీది రేకుచుట్ట (కో. 6; తె. 2).

తొడిమిపార : దీన్నే 'గూటంపార' అనికూడా అంటారు. పారను కామను కలిపే ఇనపకాడ చివర మొవదేలి ఉంటుంది. కామగా వంపుకర్ర ఉండే ఒక రకం పార. చూ. చిత్రం 128 (కో. 49).

తొడుగు[1] : పర్యా. రేకు[4]. రసమట్టం మీది కవచం. చూ. చిత్రం 103.1 (కో. 42, 43).

తొడుగు[2] : ముళ్లకంప కట్ట (కో. 32).

తొడుగు[3] : చూ. పర్యా. చాలు[1](1). మూతి పెంకులను ఒకదానిలో ఒకటి దూర్చిఉంచే వరస (తె. 33).

తొణుకురెక్క : చూ. పర్యా. తిరుగురెక్క. లిరిగే రెక్క (రా. 30).

తొంటికట్ట : సన్నటి గడ్డిమోపు (కో. 46).

తొందపుతాడు : పర్యా. దండెడ. మోటతాడు. మోట కట్టడానికి వాడే మోకు (తె. 15).

తొండం[1] : చూ. పర్యా. గిలక. నీటిని సులభంగా తోడటానికి వాడే చక్రం. చూ. చిత్రాలు 287, 288 (కో.2).

తొండం[2] : పంకాను, కొలిమితిత్తిని, కలిపే గుడ్డసంచి (తె. 29).

తొండాకర్ర : తోటి నిచ్చెన (చూ.) పడిపోకుండా మోపుగా నిలిచిఉండే సుమారు 6 అడుగుల పొడుగున్న గట్టి కొయ్య (కో. 11).

తొర్ర : (1). చూ. పర్యా. కంత[1]. చిన్నబొక్క (కో.46; తె. 15; రా. 15, 24). (2). చూ. పర్యా. సందు[1](1). రాళ్ల వరసలకు మధ్యనున్న స్థలం (తె. 33).

తొల : (1)చూ. రూ. తొలి(1). (కో. 17,18). (2). చూ. రూ. తొల్ల (రా. 5).

తొలి : (1). (ఐ. తొలుది, తొల్లి, తొల్ల). రూ. డొల, తొల్ల[1], తులి, తొల(1), తొల్ల(1), తొల్లి, తొల్లిదుల, తొల(2), తొలి. రాతిలోగాని కొయ్యలోగాని తొలిచిన రంధ్రం. చూ. చిత్రం 55.2 (కో. 28, 30, 31; తె. 3, 4, 6, 12-15, 24, 29, 31, 35-38, 40, 42-44; రా. 1, 14, 17, 21, 25). (2). పర్యా. పొక్క[4], బొడ్డు[3]. గానుగ చక్రానికి మధ్యపెట్టిన రంధ్రం (తె. 21). (3) సుత్తె పిడిని దూర్చేరంధ్రం (రా. 28).

తొలిక : చూ. పర్యా. టాకే. రాతిని చెక్కడానికి గుంటలు కొట్టడానికి పనికివచ్చే శంక్వాకారపు ఉక్కు పరికరం (కో. 11).

తొలిపక్క : చూ. పర్యా. గుడ్డ. గూన చివరి వెడల్పాటి భాగం. చూ. చిత్రం. 36.1 (రా. 19).

తొలుగు1 : చూ. పర్యా. చండెం పైనుండి వేలాడదీసిన పొడుగాటి కర్ర (కో. 1).

తొలుగు2 : పలుపు, మోకు (రా. 24).

తొల్ల : (1) చూ. రూ. తొలి(1). (కో. 37, 38, 42, 43, 45, 47, 50; తె 26; రా. 4, 5, 8, 12, 13). (2) చూ. పర్యా. కనిం. కాడిమానులోని చంద్రం (కో. 48, 49). (3) రూ. తొల(2). చూరుకుట్టుబద్ద మొనదగ్గరి చిల్లి (రా. 1, 6).

తొల్లి : చూ. రూ. తొలి(1) (తె. 18).

తొల్లు : చూ. రూ. తొలి(1). (కో. 46; రా. 18, 22).

తొవ్వ : చూ. రూ. తోవ(1). (తె. 30).

తోక1 : (1) ఒకవైపు కోసుగాఉండేటట్లు మలచబడిన రాతి మొవదేరిన భాగం (తె. 21, 23, 27, 41; రా. 24). (2). గడ్డపార మొన (తె. 33).

తోక2 : పర్యా. మడమ. చెలకపార తూముపైపున్న కర్ర మొదలు (తె. 17).

తోక3 : చూ. పర్యా. వడవా(1). సింహద్వారానికి ముందు ఆరుగుల మధ్యగాఉన్న వడిచేదారి. చూ చిత్రం 26.5 (తె. 27).

తోకకీలు : చూ. వర్యా. చిందు1(1). తలుపు రెక్కలు పీడనల మీద తిరిగేటట్లు చేసే ఇనప బద్దీ. ఒకవైపు చుట్టుగా వంచిఉంటుంది. రెండోవైపు తలుపురెక్కకు బిగించిఉంటుంది. చూ. చిత్రం 174.5 (రా. 2).

తోకతాపీ : కొయ్యతో చేసిన తాపీ. పొడుగాటి పిడిగల దీర్ఘ చతురస్రాకారపు కొయ్యదిమ్మ (కో. 8).

తోకదూలం : గుడ్డి కొమ్మె మీది చివ్వదూలం (తె. 12, 36).

తోక(పక్క) : చూ. పర్యా. మూతి. గూన చివరి పన్నటి భాగం. చూ. చిత్రం 36.2 (కో. 37, 50; తె. 22; రా. 10).

తోకపిడస : కొంచ పొడుగాటి కాడగల పిడస. చూ. చిత్రం 181, 182 (కో. 27).

తోకపెంకు : పొడుగాటి పెంకు. చూ. చిత్రం 38 (కో. 4, 8, 20).

తోకబట్టీ : చుట్టూపొయ్యులుండే ఇటిక బట్టీ (తె. 30).

తోకరాయి : చూ. పర్యా. కోపురాయి. ఒకవైపున కోసుగాఉండేటట్లు మలచబడిన మొనదేరిన రాయి (తె. 41; రా. 24).

తోకరాతు : చూ. కోపురాయి. ఒకవెపు కోసుగాఉండేటట్లు మలచబడిన మొనదేరిన రాయి (తె. 23).

తోకుగుండు : చూ. పర్యా. గుండు1(2). తాపీ పనివాళ్లు గోడలమట్టం సరిచూడడానికి వాడే పరికరం. తూకంబల్ల (చూ.)కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానోఉండే లోహపుముద్దను చదరంగా ఉండే రేకు మధ్యనున్న బెజ్జంలోనుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారుచేస్తారు. చూ. చిత్రం 100 (కో. 2).

తోగు : క్రి. రూ. తొగ్గు(2). తోము(1), తోవు, త్రోవు, దోగు. పర్యా. తవ్వు, తొగించు, తోగేయు, దబ్బు. గుంటచేయు, నేలను తొలిచు (తె. 39-41, 44; రా. 8, 15-22, 25, 26, 29, 30).

తోజు : పర్యా. లగవు. తేలిక, సులభం (రా. 1).

తోటనిచ్చెన : ఉ. తోటిచ్చెన. చెరకుతోటల్లో గడలపై ఆకులను ముడివేయడానికి ప్రత్యేకించివాడే ఒక రకం నిచ్చెన. 6 అ. ల పొడుగున్న నిలువుకర్ర పైభాగాన మేకుబంది వేసి ఏటవాలుగా నిచ్చెనను బిగిస్తారు. నిలువుగా ఉన్న కర్రను 'తొండాంకర్ర 'అంటారు. ఇది నిచ్చెన పడిపోకుండా మోపుగాఉంటుంది. ఈ నిచ్చెనకింద వెడల్పుగాను తొండాంకర్ర పైకిపోయ్యేకొద్ది సన్నగాను ఉంటుంది. అడ్డు చెక్కల మధ్యభాగాన్ని 'గడి' అంటారు (కో. 11).

తోడకం : చూ. పర్యా. తవ్వుడు. తవ్వకం (తె. 30).

తొడింగబట్టి : సువాసన అయిదారువేల ఇటుకలను ఒక్కసారి కాల్చే బట్టి (కో. 34).

తొడుపు : పర్యా. చోపుచెక్క (2). వక్కబోరెం దర్వాజాకు బిగించిన చెక్క (కో. 20).

తోపు : తోపడాతో చెక్కను సున్న బరచటం (కో. 33).

తోపుతలుపు : ముందు వెనకలకు తెరచుకొనే తలుపు (కో. 20).

తోపుదాన్ : చూ. పర్యా. జాలు1. పిట్టగోడలోని డిజైను కంత. చూ. చిత్రం 276. 22 (తె. 8).

తోము : క్రి. (1). చూ. రూ. తోగు (తె. 1, 5, 13). (2). (మానసను) కట్టు, తయారుచేయు (కో. 14).

తోరణం : రూ. దోరణా, చోర్ణం ఆకులతోగాని పూలతో గాని కట్టిన దర్వాజాకు వేలాడదీసే బండి (కో. 14, 26, 28, 32; తె. 5, 7, 9, 21).

తోర్పు : క్రి. కలుపు (రా. 4).

తోలకం : బండిలో వేసి చేర్చే వస్తువు. బండి తిరిగిన పర్యాయం (రా. 31).

తోలుంకర్ర : బట్టలు ఆరవేయడానికి వేసిన దండెంకర్ర (కో. 2).

తోవ : (1) రూ. తొవ్వ. చూ. పర్యా. వీధి. ముఖ్యమైన మార్గం, విశాలమైన బాట (కో. 13). (2). (ఉప్పర) బుడిమి ద్వారం (కో. 13).

తోవు : క్రి. చూ. రూ. తోగు (కో. 36; తె. 38, 40).

తోసినపార : చూ. పర్యా. దేకిసపార. గడ్డి మొదలైనవి చెక్కడానికి వాడే ఒకరకం పార. చూ. చిత్రం 134 (కో. 1).

త్రావు : (1). రూ. రావు. చూ. పర్యా. దండె1. దూలం మీద అడ్డంగాగాని, దూలానికి బదులుగాగాని, గోడలమీద కప్పుకు ఆధారంగా వేసే చెక్కవ వాసం. చూ. చిత్రం 266 1 (కో. 50; తె. 43). (2). కింది పైన బిమ్మరంలో గుండ్రంగానో పలుచదిగానోఉండే సిమెంటు స్తంభం (రా. 2).

త్రిపీటం : మూడు బిగుపుమీద నిలిపే మూడు మొదాలపీట (కో. 32).

త్రిశాల : పర్యా. చావుల్లారి. మూడుపైపుల గుమలాంటి 'ᒪ' ఆకారంలోఉన్న యిల్లు (కో. 14; తె. 11-21. 22).

త్రోవు : క్రి. చూ. రూ. తోగు (తె. 42).

థ

థామ : చూ. పర్యా. స్తంబం. ఇటుకతో, రాళ్లతో కట్టిగాని, కొయ్యతోచేసిగాని, నిలువుగా నిలిపి పైనున్న వస్తువులకు ఆధారంగా వాడబడే గుండ్రటి పొడుగాటి నిర్మాణం (కో. 36).

ద

దక్క : కాపుపల (రా 20).

దక్షిణం : ఉ. దక్షిణాం. చూ. దచ్చినం. ఉత్తరానికి ఎదురుగా ఉన్న దిక్కు.

దగడ : చూ. రూ. అగడు (తె. 18).

దగాయించు : క్రి. చూ. రూ. దగాయించు (తె. 3, 19).

దంగిపోవు : క్రి. (1). పర్యా. జిగడాను, దుసికిపోవు, దాటిగిపోవు, జారిపోవు, దిగడాను (తె. 26). (2). వలిగిపోవు (తె 31).

దంగు : చూ. రూ. దంస (తె. 28_30, 33).

దంగుబిళ్ళ : ఉ._బిల్ల. చూ. రూ. (దంగు)బిళ్ళ (తె.29).

దచ్చినం : ఉ. దచ్చవం, దిచ్చిన. చూ. రూ. దక్షిణం (కో. 3, 5, 6, 18. 24; తె. 35).

దచ్చెన : (<దక్షిణ). పర్యా. దని. పనిచాళ్ళకుచేసే బహుమానం; సిద్ధాంతికిచ్చే దక్షిణ (తె. 42).

ఉ. = ఉచ్చారణభేదం(—భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (-పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

వంచె : చూ. రూ. వంతె[1] (తె. 13).

వట్టన : కూడ్చు. వట్టించటం (కో. 31, 32).

వట్టనగజం : చూ. పర్యా. సలాక. బండల్లో కొలిచిన బెజ్జాల్లో తుపాకిమందు కూరడానికి వాడే ఇనుపకడ్డీ. చూ. చిత్రం 57.5 (కో. 8).

వట్టన(చెక్క) : చూ. పర్యా. సలాక[2]. బండల్లో కొలిచిన బెజ్జాల్లో తుపాకిమందు కూరడానికి వాడే ఇనుపకడ్డీ. చూ. చిత్రం 57.5 (కో. 20).

వట్టంపడు : క్రి. పర్యా. పిడచగట్టు. గట్టిపడు. ముద్దగట్టు (కో. 10).

వట్టా : చూ. పర్యా. రాతిరి రాతిని చదునుచేసే పనిముట్టు. ఒకవైపు పళ్లున్న ఉక్కుదిమ్మ (కో. 36).

వట్టించు : క్రి. పర్యా. జమాయించు(3). బిడాయించు. దిమ్మిసతో కొట్టు (కో. 7).

వడ[1] : చూ. పర్యా. మూలదిమ్మ. గోడ కట్టుబడి గుర్తించడానికి మూల్లో కట్టిన దిమ్మ (తె. 30). (2). చూ. పర్యా. కడి(2). పశువులవల్లగాని బండ్లవల్లగాని మూల గోడలకు దెబ్బ తగలకుండా రక్షణ నిమిత్తం. గోడ మూల్లో వీడివైపున పాతిన పొడుగాటి రాయి (తె. 42).

వడపవడిచ్చె : ఒకరకం సమ్మెట. రాతిని చీల్చడానికి పనికివస్తుంది (తె. 21).

వడి : ఉ. దరి. (బ. వట్లు, వట్ల). చాటుకోసం నిలిపిన తడిక లేదా వుల్లతో కట్టిన అడ్డు (కో. 2, 15_18, 20_23, 25, 29, 30, 32, 34, 37, 40_42, 46, 50; తె. 1, 2, 4, 6, 26, 29, 32; రా. 2, 26).

వడికొయ్య : అంకి కొట్టమీద జల్ల కదలకుండా నాటిన కొయ్య (కో. 18).

వడిగోడ : ఇంటికి ఒకవైపున వుల్లతో కట్టిన గోడ. చూ. చిత్రం 11.1 (కో. 32; తె. 41).

వంటు : తొన్న మొదళ్ళవాటి లోయి కాడ (కో. 33, 37, 38, 41, 43, 48; రా. 2).

వండ[1] : ఊకబట్టీలోని ఊక పక్కలకు కారకుండా మట్టితో గాని ఇటికతోగాని నాలుగువైపులా కట్టే పొట్టి గోడ (కో. 26).

వండ[2] : రెండు మూరలు, ఒక గజం (తె. 15).

వండ[3] : (బ. వండ్లేలు). చూ. రూ. వందెం (తె. 18).

వండ[4] : చూ. పర్యా. మట్టు[2](1). పారను పట్టుకొనే పిడి (తె. 27).

వండ[5] : చూ. పర్యా. పట్టెడ. గొడ్ల మెడలకు అందానికి గాని, వాటిని కాడికి పూన్చడానికిగాని, కట్టేతాడు, లేక లోహం. చూ. చిత్రం 74.9 (తె. 27).

వండమోటి : (1). (బ.—మోటీలు). పర్యా. మూలమోటి. రెండు గోడలు కలిసే మూలమీద చూరుకు ఆధారంగా నిలిపిన కర్ర (తె. 18). (2). చూ. పర్యా. ఒంకిరాయి. పంచలు దించడానికి వీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటి గోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు బిగించిన రాయి. ఈ రాతిముందు భాగంలో చెక్కబడిన గాడిలో అడ్డవాసాలు వేస్తారు (తె. 18).

వండి[1] : (బ. వండిలు, వండ్లు) (1)చూ. పర్యా. కాలు (1). నిచ్చెనకు రెండువైపులా ఉండే పొడుగాటికర్ర. చూ. చిత్రం 148.1 (కో. 4, 8, 13). (2) చూ. పర్యా. ఆపుకర్ర. ఇసకజల్లెడను పడకుండా నిలిపి ఉంచే పోటీ కర్ర. (కో. 2).

వండి[2] : (బ. దండ్లు.) (1) బంగళా గోడలోని మోటీ మీదపరచిన వాసం. దీని మీదుగా పంచదించుతారు. (తె. 19,27). (2) చూ. పర్యా. ఎల్లవ (కడ్డీ)(1). వెనుగర్రనుంచి దూలాలచివర్ల మీదుగా వరచిన కడ్డీ (తె. 31).

వండి[3] : చూ. పర్యా. ఎచ్చు. అధికం (రా. 16).

వండికట్టు : కుప్పాసు చుట్టు ఇటుకలను పేర్చే పద్ధతి (కో. 18).

వండిగోడ : ఉ. దండెగోడ. చూ. పర్యా. సపోటు[2]. బట్టీ గోడలు పక్కకు వాలిపోకుండా పోటీగా కట్టిన చిన్న గోడ. చూ. చిత్రం 59.6 (కో. 18,21; తె. 1).

దండిమ : చూ. రూ. దండెం (రా. 24).

దంచె : ఉ. దంది, దంచై. (బ. దండెలు, దంట్లు). చూ. రూ. దండెం (కో. 12; తె. 16,19,20,27,41).

దండెడ : చూ. పర్యా. తొండిపుతాము. మోటకట్టడానికి వాడే మోపు (తె. 15).

దండెంచాలు : ఉ.-సాలు. (బ.-సాట్లు.) రెండేసి పెంపులను పేర్చే వరస (తె. 28).

దండెం : ఉ. దండ్రెం. (బ. దండేలు). రూ. దండ[3], దండిమ, దండె. దణ్ణెం. పర్యా. చిలకపీట, తొలుగు[1], బాలకట్టై. పైనుండి వేలాడదీసిన పొడుగాటి కర్ర. (కో. 14,30,32,39; తె. 6-8,15,17,33,37,44; రా. 11,15, 18-21,27).

దణ్ణెం : చూ. రూ. దండెం (రా. 32).

దద్దలం : పైన మట్టి మేగిన చెక్కకప్పు (కో. 16,17).

దద్దగు : చూ. పర్యా. కంబ. సాగర తీరారణ్యాల్లో చాలా పెద్ద చెట్టుగా పెరుగుతుంది. సాధారణంగా విటారుగా ఉండే బోదె దళసరి బూడిదరంగు బెరడు, పసుపచ్చ పూలు ఉంటాయి. కొయ్య మామిడికొయ్యలాగా గట్టిగా, పసుపచ్చగా ఉంటుంది. **తలుపులు, దర్వాజాలు, గృహోపకరణ** సామాగ్రి తయారు చెయ్యడానికి దీని కలప ప్రశస్తం. నీరు తగలకపోతే చక్కగా మన్నికగా ఉంటుంది. పచ్చికర్ర గూడ నిప్పుతగిలితే మండుతుంది. చెదలు పట్టవు. తేలికగా ఉంటుంది. కాబట్టి కుర్చీలు, బల్లలు చేయడానికి ప్రశస్తం. వాన కాలంలో పుష్పిస్తుంది. ఏప్రిలు ప్రాంతాల్లో విత్తనాలు పంటకొస్తాయి. ఆకు త్వరగా చీకుతుంది. కాబట్టి పచ్చి ఎరువుగా ప్రశస్తం. దీన్నే 'దద్దుగ, దొరగ, బిందార, రుద్రగనప' మొదలైన పేర్లతో పిలుస్తారు. కంచె మొక్కగా కూడా పెంచుతారు. The Karum timber tree, *Adina cordifolia*, E. P., Hkf., *Anthocephalus cadamba*, Miq., *Cinchona excelsa*, Ainsl, *Hymenodictyon excelsum*, Br., *Dodonea viscosa*, Lush; *Nauclea cordifolia*, Willd, Jamaica switch sorrel, *Stephegyne Panifolia* Korth. (కో. 12).

దని : చూ. పర్యా. దచ్చెట. వడివాట్లకు చేసే బహుమానం; సిద్ధాంటికిచ్చే చిట్టి (రా. 17).

దంతె[1] : ఉ. ఉంచతి, దంచె, దంతె. రూ. జంతె, తంతె, వంచె. పర్యా. కడ్డీ[1](1). చాపు[1](1). తరాయి, త్రాపు(1). శ్రేణి. మూలంమీద అడ్డంగాగాని, మూలానికి బదులుగా గాని గోడలమీద కప్పుకు ఆధారంగా వేసే చెక్కవాసం. చూ. చిత్రం 266.1 (కో. 24, 34, 35, 37-50; రా. 3, 10-16,20-23,26-30,32).

దంతె[2] : ఉ. చంతె. పర్యా. కడియ, పంజా, పండ్లపార గులకరాప్ప మొదలైనవి లాగి కుప్పచేయడానికి పనికివచ్చే సాధనం. పళ్ళు ఓగించిన అడ్డకర్ర. పట్టు కోడానికి పొడుగాటి కర్ర. ఉప్ప పనిముట్టు (కో. 31; తె. 3,5-7,9,13,16,28,29).

దంతెకర్ర : దంతెపన్ను పొడుగాటి కామ (తె. 13).

దన్ను : (1) చూ. రూ. తన్ను (కో. 7,9). (2) చేపు బల్ల (చూ.) కాలు (కో.8).

దన్నుగర్ర : పంచ వగ్గరి కప్పు జారకుండా గోడకుగాని అడుగుపుగాని పోటీగా పెట్టిన కర్ర (కో.7).

దప్ప : చూ. పర్యా. మంచం. లావు, చిక్కదనం (రా.17).

దఫా : చూ. పర్యా. పాఠ[2]. పర్యాయం, మాపు, తడవ (కో. 32).

దబాయించు : క్రి. ఎదుట తన్ను (రా. 32).

దబ్బ[1] : చూ. రూ. బద్ద[1](1). (కో. 21,27,44,46,47; తె. 25,42-44; రా. 1,7,13,14,17,31).

దబ్బ[2] : చూ. రూ. దబ్బ (కో. 10,12; తె. 14).

దబ్బ[3] : చూ. రూ. జబ్బ (తె. 21).

దబ్బ[4] : మెరుగు పెట్టవలసిన రాతిని యంత్రంలో బిగించే టప్పుడు దానిపక్కన పెట్టే కొయ్యముక్క (రా.4).

ఆకులు, ఆకులు అంచుల్లో ముళ్లు ఉండే ఎడారిమొక్క. కంచెమొక్కగా నాటుతారు. ఆకులనుంచి నార తీస్తారు. పురిటిళ్లలో రక్షణగా ఈ మట్టలను ఉంచుతారు. దీన్ని 'కత్తాళి,కలబంద, తట్టాయి, నాగరమట్ట,రాక్షసిమట్ట' అనే పేర్లతో గూడ పిలుస్తారు. Aloeplant, The Barbadoes aloe,Indian aloe, *Agave americana*, *Aloe americana*, *A. barbadensis*, *A. indica* or *Vulgaris*, Sank. (తె. 37).

దరి[1] : చూ. పర్యా. ఒడ్డు[3]. బావిగట్టు (తె. 11).

దరి[2] : చూ. పర్యా. చంక[1]. ఆర్చికి పక్కనున్న రాతిపేర్పు (తె. 16).

దరివాసం : ఉ. దరోసం. వెసుగర్రనుంచి అడ్డసర మీదికి వేసే వాసం (కో. 42).

దరివేద : దగ్గరి పాలం (తె. 32).

దరుజుబల్ల : చూ. పర్యా. రివరు(పట్టె). ఇంటి కప్పు వేయడంలో వాడే పలచని చెక్క. దంతులమధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 3).

దర్జు : ఉ. దరుజు. రూ. దర్జు. పర్యా. ఎసలు(1), కన్ను. (4), కీలం, గొంచి, చిచ్చు[1], బెందడి[1], మందడి[1] (1). మాసువాటం, సందు[1](2). గోడ కట్టేటప్పుడు రాళ్లమధ్య వచ్చే సందు. చూ. చిత్రం 160.5 (కో. 21, 26, 30; తె. 5, 7, 10, 16_21, 24, 27, 28,32, 34, 35, 44).

దర్జుకొను : క్రి. రాళ్ల మధ్యనున్న సందులను అతుపు, కలుపు (తె. 21).

దర్జుతొక్కుడు : చూ. పర్యా. నాట్వాటు. గోడరాళ్లు ఒక వరసలోఉండి తూకం సరిపోయేటట్లు కట్టటం (తె. 34).

దర్జుబిద్ద : చూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటి కప్పు వేయడంలో వాడే పలచని చెక్క. దంతులమధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 19).

దర్డు : చూ. రూ. దర్జు (తె. 26).

దర్వాజా : (<హిం.) ఉ. దరవాజా, దర్వాజీ, దర్వాజు. చూ. పర్యా. ద్వారబంధం. తలుపును తగిలించే చట్రం.

దబ్బకట్టై : చూ. పర్యా. దిమ్మిసదుక్కా. దిమ్మిస అడుగున ఉండే కొయ్యదుంప. మా.చిత్రం 144.1 (రా.17).

దబ్బికమాను : చూ. పర్యా. చేటూర్చి. కిటికీల మీద, గుమ్మాలమీద, వేసే అర్ధచంద్రాకారపు ఆర్చి (రా. 26,29).

దబ్బిగూడు : చూ. పర్యా. బాదంగూడు. అంతాకారంగా ఉన్న గూడు (రా. 26).

దబ్బినం : రూ. దబ్బిలం. లావుగా పొడుగ్గాఉండే సూది (తె. 33).

దబ్బిలం : ఉ. దబ్లం. చూ. రూ. దబ్బినం (కో. 8; తె. 36).

దబ్బిలతుప్ప : చూ. పర్యా. బిజ్జవతలుపు. పెదుపు బద్దల్లో అల్లిన చలుపు. చూ. చిత్రం 178 (రా.10,32).

దబ్బూర్చి : చూ. పర్యా. _టూర్చి. కిటికీలమీద, గుమ్మాల మీద, వేసే అర్ధచంద్రాకారపు ఆర్చి (రా. 30).

దబ్బు : క్రి. చూ. పర్యా. తోగు, గుంటచేయు, నేలను తొలుచు (తె. 29).

దమాయించు : (<హిం. ధమానా) క్రి. ఉ. ధమాయించు. రూ. దగాయించు, దవాయించు. పర్యా. అద్దించు(1). కొయ్యసాధనాలతో మెల్లగా కొట్టు, బాదు (కో. 33; తె. 17,22).

దంపుడు : (ది. చంపుట్లు). భవంతిముందు రోలుఉంచే ప్రదేశం (తె. 37).

దమ్మము : ఉ. దొమ్ముసు, ధమ్మస. చూ. రూ. దిమ్మస (తె. 29,42; రా. 15_22,26_29).

దమ్మ : పర్యా. పూటీ[2](2), వజను(2). బలం, ఆధారం (తె. 17).

దమ్మకొను : క్రి. పర్యా. వెట్టగు. బిగియు, గట్టిపడు (తె. 33).

దయ్యంమట్ట : చూ. పర్యా. కలబంద. 4-5 అడుగుల పొడుగు, అంతే వెడల్పుగల దళపరి మట్టలవంటి

గోడలో బిగించబడేది (కో. 22-24, 28-32, 34; తె. 1-15, 21-31, 34-41).

దర్శింపు : చూ. పర్యా. పర్శింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు, పెంచే పెంపు (రా. 28).

దలం : చూ. పర్యా. మందం. లావు, చిక్కదనం (కో. 1. రా. 2)

దలసరి : ఉ. దలసరు, దళసరి.(బ. దలసర్లు). చూ. పర్యా. మందం. లావు, చిక్కదనం (కో. 5, 6, 9, 13, 15, 17-19, 21, 23-26).

ఎల్లు : క్రి. చూ. రూ. బిల్లు (రా. 3).

దవడ[1] : (బ. దవళ్లు).[1]చూ.పర్యా. చెవ్వు[1]. మూసకర్రలకు పక్క బిగించిన చెక్కముక్క (కో. 14). (2) చూ. పర్యా. చెవి. స్తంభం పైఅంచున రెండు వైపులా మేకుబందీ చేసిన చెక్కలు (కో. 21). (3) కర్రకు చివర రెండువైపులా కొయ్యముక్కలను బిగించి తయారుచేసిన పంగ (కో. 32).

దవాయించు : క్రి. చూ. రూ. దమాయించు (తె. 31).

దస్కపోవు : క్రి. చూ. పర్యా. ఇసలు. పగిలి మెత్తటి పొడిగా మారు (తె. 30).

దస్తకర్ర : చూ. పర్యా. తన్‌కర్ర. ఒకటిన్నర అంగుళం పొడవుండే చిన్న కరిణి (తె 10).

దస్తం : పుస్తకాల మూట. గృహప్రవేశ సమయంలో కొత్తయింట్లోకి చేర్చవలసిన వస్తువుల్లో ఒకటి (తె. 7).

దాక : చూ. పర్యా. చట్టి. చిన్న మట్టిపాత్ర (కో. 6, 13, 25).

దాగిలి : (బ. దాగిల్లు). చూ. పర్యా. ఒడ్డేపు. ఇవపబద్దీలను సాగగొట్టడానికి కింద ఆపుగా పెట్టిన రాతిదిమ్మె (కో. 3).

దాంచ : చూ. పర్యా. తల[1](1). గునపంలోని పదునులేని కొన (తె. 27).

దాడి : పర్యా. చర్‌పర్. తొమ్మిదేసి, పదకొండేసి, లేదా పన్నెండేసి పాచికలతో ఇద్దరాడే ఆట. దీర్ఘచతురస్రం వంటి గీతలలో మరి చిన్నగీతలు గీసి గట్లు తయారు చేస్తారు (కో. 6, 32; తె. 5).

దాంటురాయి : చూ. పర్యా. ఉత్తరాపు. గోడకు కట్టుకిటికి పనికివచ్చే రాయి (తె. 24).

దాతరి : (బ. దాతెర్లు) ఉ. దాతర్, దాత్ర. రూ. దాస్తిరి. పర్యా. పిట్టా, పాలమాన్, మొంత్రశ్రేవణం. రాళ్ళు చదునుచేసే పనిముట్టు. ఒకవైపు పట్టన్నుఉక్కుచిమ్మె. చూ. చిత్రాలు 107-109 (తె. 1, 7, 22, 28, 30, 38).

దాదాపు : చూ. పర్యా. సుమారు. దగ్గర, చరిదాపు (తె. 9).

దాపు[1] : చూ. పర్యా. సపోటు[2]. బట్టీ గోడలు పక్కలకు వాలిపోకుండా పోటీగా కట్టిన చిన్నగోడ. చూ. చిత్రం 59.6 (తె. 15).

దాపు[2] : పర్యా. సుంట[1]. ఆములో పెండు కాల్చడానికి ఏర్పరచిన సందు (తె 30).

దాపుకర్ర : ఉ. దాపకర్ర. చూ. పర్యా. నిచ్చెన. ఎత్తుగా ఉన్న వస్తువులను తాపుకను అందుకొనడానికి పనికివచ్చే పరికరం. రెండు పొడుగాటి గడలకు చిన్నచిన్న అడ్డు కర్రలను సమానదూరంలో బిగించిగాని, పొడుగాటి కాళ్ళకు అడ్డుకర్రలను కట్టిగాని తయారుచేస్తారు. ఇందులో కాళ్ళనిచ్చెన, దబ్బనిచ్చెన, తోటనిచ్చెన, మడత నిచ్చెన(చూ.) అనే రకాలున్నాయి (కో. 3, 7, 9).

దాపుకుండ : పెంకాము లోపలి గూవలు కాకకు బయటికి రాకుండా అడ్డుపెట్టడానికి చుట్టూ పదురు గోడలో పెట్టిన కుండ (తె. 15).

దాపుదాను : చూ. రూ. తాపుదాను[1] (రా. 26).

దాపెట్టు : క్రి. చోటీపెట్టు (కో. 9).

దాబా : ఉ. దాబి. చూ. రూ. డాబా (తె. 14, 28, 30, 31).

దామంచెర్లబండ : (బ.-బండలు). దామంచెర్ల ప్రాంతం మంచివచ్చే 'చలవరాయి' (Marble: చూ. ఎర్ర రాయి) (తె. 7).

దామెర : చ్వాటబంధమ్మొదు చెక్కిన తామరపుష్పం. చూ. చిత్రం 174.3 (తె. 17).

దామెరాకు : (<తామరాకు). చూ. పర్యా. టకోరా. తులసికోట పైఅంచున అందానికి కట్టబడిన ఆకువంటి నిర్మాణం. చూ. చిత్రం 298.1 (తె. 29).

దాంబిరు : చూ. పర్యా. తాటి1. కొయ్యకు చెదలు పట్ట. పుంతాను, చాటా కప్పు ఉరవకుండాను పూనే నల్లటి చిక్కని ద్రవ్యం (తె. 29).

దాంబిరు(కట్టె) : చూ. పర్యా. ఎదురు. నిర్మాణద్రవ్యంగా పర్వసాధారణంగా వాడుకలో ఉన్న తృణవిశేషం. స్థల బలాన్నిబట్టి రమారమి 60-70 అడుగుల ఎత్తువరకు పొదగా పెరుగుతుంది. కణుపుల దగ్గర కొన్ని రకాలకు ముళ్లు ఉంటాయి. జాతి భేదాన్నిబట్టి బోలుగా ఉండే భాగం ఎక్కువ తక్కువలతో ఉంటుంది. కణుపుల దగ్గర దొరికే గింజలను పేదలు తింటారు. ఈ జాతిలో "సాదనం(చూ. కంక, ముల్లెం) (చూ. ముల్లం పిచుం), కణాచి బొంగు, జాదివెదురు (*Dendrocalamus hamiltonii, Man*)" మొదలైన రకాలున్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు. (తె. 36, 42).

దాయు : క్రి. చూ. పర్యా. ఈను. ఉంచు, ఉంచునట్లు చేయు (కో. 63).

దార : చూ. పర్యా. కచ్చుగీటు. మట్టిగోడ నిర్మాణంలోని దళలను గుర్తించే గీత (తె. 30).

దారంగట్టు : క్రి. చూ. పర్యా. ఆసువేయు. కొలత ప్రకారం వమూనాలు గీయు (రా. 5).

దారబిందంపట్టె : చూ. పర్యా. ఉత్తరాసి. దర్వాజా చట్రపు పైకమ్మి చూ. చిత్రం 173.6 (రా. 25).

దారం : (1) పర్యా. మాలతాడు(2), కైనుదోరి, కైను దారం. గోడలు తిన్నగా ఉన్నవో లేవో సరిచూడడానికి బేల్దారులు వాడేతాడు (కో. 37, 38, 41, 49; రా. 12, 15, 18, 20). (2) సన్నటితాడు : (కో. 34, 35, 39, 44; తె. 3, 5-8, 14, 15, 18, 27, 29,30, 34, 36, 39, 40, 42, 44; రా. 15, 18, 21, 22, 30).

దారమందిరం : ఉ దారబందరం, దారబంధిరం, దారబంద్రం, దారమంద్రాం, దాలబందలం, దాలబందిరం, దాలబంద్రం, దాలమందిరం, దాలమంద్రాం, దాలిబందరం, దోరబందరం, ద్వారబందరం). చూ. రూ. ద్వారబంధం (కో. 1, 8, 11, 16, 27, 33, 37, 38, 40-50; తె. 32; రా. 1, 2, 4-15, 23, 28).

దారమేయు : క్రి. చూ. పర్యా. ఆసువేయు. కొలత ప్రకారం నమూనాలు గీయు (రా. 7).

దారంపట్టు : క్రి. చూ. పర్యా. ఎమ్మెత్తు. కొలుచు. కొలత పట్టు (కో. 47; తె. 38).

దారి1 : చూ. పర్యా. వీధి. ముఖ్యమైన మార్గం. విశాలమైన బాట (తె. 1).

దారి2 : చూ. పర్యా. గొట్టాం1. కప్పు మీది నీరు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పొడుగాటి క్రోవి. చూ. చిత్రం 281 (రా. 8).

దారు : పర్యా. వాదరి, వాయి1. కత్తి మొదలైన వాటికున్న పదును (కో. 6, 11).

దారుతుంక : చూ. పర్యా. బెలుగు(1). పంప దించడానికి గుర్రపుకొయ్యలమీద వేసిన అడ్డవాసం (తె. 33).

దారుస్థాపన : చూ. పర్యా. శంకుస్థాపన. గృహనిర్మాణానికి ముస్మొందు కట్టిన వేదికలో శంకుకర్రను మంత్రపూర్వకంగా పాతటం (కో. 28).

దాలం : రూ. డాలం, డాలియా. మిద్దె పటపు కట్టెమీదవేసే మట్టి (తె. 29-31).

దాలంపెండె : చూ. పర్యా. అడ్డపెండె. వాసాలమీద అడ్డంగా పరచిన పలచటిబద్ద (తె. 31).

దావ : (బ. దావాలు). చూ. రూ. డాబా (తె. 29).

దాళ : చూ. పర్యా. టీం. సిమెంటుదూలం (తె. 35).

దాస1 : దూలానికీ మొగరానికీ మధ్యనున్న కొయ్యవాసం (తె. 27).

దాస2 : దర్వాజామీది చెక్కగూడు (తె. 36).

దాసచెక్క : చూ. పర్యా. గొబ్బిగుబ్బిల్ల. ఉత్తరాసిమీద పరిచిన చెక్క (తె. 12).

దాసబండ : పర్యా. అటువబండ, ఊనెట్టిరాయి, చౌకట్టుబండ, కించుబండ, కప్పుబండ, కప్పురాయి1(2). దాస(రాయి), దాసా, మునుగుబండ, మూతబండ(1), మూతరాయి, వాకిలిబండ. చర్యాజా ఉత్తరాసిమీద పరిచే బండ (తె 8-11).

దాసబిల్ల : దాస కింది కొయ్యపట్టి (తె. 36).

దాస(రాయి) : (దాస<హిం.దాసా). (బి. దాసాలు).చూ. పర్యా. దాపబండ దర్వాజా ఉత్తరాసిమీద పరిచే బండ (తె. 7, 36).

దాసా : (1) చూ. పర్యా. దాసబండ. దర్వాజా ఉత్తరాసి మీద పరిచే బండ(తె. 35). (2) చూ. పర్యా. పడ్‌షేడు. ఎండ, జల్లు తగలకుండా రక్షణగా కిటికీలమీదకు దించిన పలక. చూ. చిత్రాలు 25. 11, 241 (తె. 35).

దాస్తిరి : చూ. రూ. దాతిరి (తె. 16).

దిగబడు (1) : క్రి. చూ. పర్యా. పునుకు కుంగు, కుంగిపోవు (కో. 35). (2) మిగులు. మిగిలిపోవు (కో. 38).

దిగిరికొను : క్రి. చూ. పర్యా. పునుకు. కుంగు, కుంగిపోవు (రా. 20).

దిగుడు : చూ. పర్యా. తగ్గుడు. పల్లం (కో. 25, 46).

దిగుడుకరుకు : ఆకులతో చూపునుంచి కప్పే వరస (రా. 7).

దిగుడుబావి : ఉ-బాయి. పర్యా. చుక్కబావి, వర్వా, మెట్లబావి, లింగంబావి. నీళ్లకోసం దిగడానికి మెట్లుపెట్టిన బావి చూ. చిత్రం 297 (కో. 38, 39, 46; రా. 16, 20, 24, 25, 27, 28, 30.)

దిగుడుమెట్టు : కిందివైపుకు బాగా వాలిఉండే మెట్టు (తె. 5).

దిగుమాల : పొందుపుంతేవేళ (రా. 15).

దిగువగోడ : చూ. పర్యా. దాల్కవీ(2). గోతమీదినుంచి ముందుకు పొడుచుకొనివచ్చిన కప్పు (కో. 42).

దిగువుదబ్బి : చూ. పర్యా. దిగుపు1. పెంకుటింటివాసాలను కలిపుతూ వాటిమీద దిగంపుచేసిన పెదుపుదబ్బ: ఆకప్పు బారుపుంచా మీద దిగించే దబ్బ (కో. 48).

దిగ్గం : దిబ్బం, బలం (కో. 11).

దిటికుంబం : (< సం. దృష్టికుంభ-).చూ.పర్యా. దిష్టికుంద. దిష్టి తగలకుండా గడ్డివాముల, ఇండ్ల మీద వెట్టే కుంద. పుంపము, నువ్వులపొట్లు పెట్తారు. చూ. చిత్రం 10.5 (తె. 29).

దిడ్డి : కిటికీ(కో. 1).

దిడ్డిక్రంత : చూ. పర్యా. దొడ్డివాకిలి. ఇంటివెనుకనున్న ద్వారం. చిన్నది (రా. 26, 27).

దిడ్డిగూడు : చూ. పర్యా. పొగగూడు. పొగ బయ్యటకు పొయ్యే దారి. చూ. చిత్రాలు 25.9, 279, 280 (కో.30).

దిడ్డిదర్వాజా : ఉ. దిడ్డెదర్వాజా. చూ. పర్యా. దొడ్డివాకిలి ఇంటి వెనుకనున్న ద్వారం. చిన్నది.(తె. 16, 29, 30, 43).

దిడ్డివాకిలి : చూ. పర్యా. దొడ్డివాకిలి. ఇంటి వెనుకనున్న ద్వారం, చిన్నది (తె. 9).

దిండు1 : (1) చూ. పర్యా. కీటు. మట్టిగోడ కట్టడంలో తడవకు మూరెడెత్తువ విర్మించే గోడభాగం. చూ. చిత్రం 163.2 (రా. 1, 6, 11, 14, 28). (2) దీగూడు నుంచి కిందికి అలంకారంకోసం అమర్చిన పొడుగాటి మట్టి కట్ట (కో. 48). (3) గోడ దిమ్మలమీద కట్టిన చిన్నదిమ్మ (రా. 14).

దిండు2 : నీటి బట్టీలోని ఇటిక వరస (కో. 27).

దిండు3 : చూ. పర్యా. దొలుపు1. బండిచక్రంలోని అడ్డ పట్టె. చూ. చిత్రం 74.11 (కో. 50).

దిండు[4] : చూ. పర్యా. మొద్దు[2]. గానిగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (తె. 21, 23)

దిండు[5] : చూ. పర్యా. బొద్దు[3](1). కప్పు ఎగరకుండా దానిమీద వేసే కట్ట. చూ. చిత్రం 25.4 (తె. 26).

దిండు[6] : పట్టబిగించిన అడ్డ కర్ర. దంతెలోని భాగం (తె. 38).

దిండు[7] : (బ. దిండ్లు). పొరలు పొరలుగా ఉన్న బండరాళ్ల లోని కొన్ని పొరల సముహం(Band of layers). (ర. 28).

దిద్ది : చూ. పర్యా. కుయ్య[1]. చక్రానికి ఇరుసు దూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనుపకట్టు (తె.44).

దిద్దికంత : చూ. పర్యా. గవాచి[1](1). గోడలో పెట్టిన రంధ్రం. చువ్వలులేని కిటికీ. చూ. చిత్రాలు 27.7,196_198 (తె. 5).

దిద్దుడురాయి : చూ. పర్యా. కందిపొడరాయి. కట్టుబడికిగాని, నేలపై పరవడానికిగాని, స్తంభాలు నిలపడానికిగాని వాడే చెక్కిన. లేక మలిచినరాయి (ర. 18, 20).

దినుసు : చూ. పర్యా.గింజ (తె. 37).

దిన్ను : చూ. రూ. తన్ను (కో. 47).

దిన్నె : చూ. పర్యా. బొద్దె[2]. బావి చుట్టూ కట్టిన పొట్టిగోడ (ర. 8).

దిబ్బ[1] : (1). చూ. పర్యా. కుప్ప(1). గుట్ట, తిన్నె, లిప్ప (కో. 4, 34). (2) చూ. పర్యా. కాంకీటు. కట్టుబడికి కావలసిన రాళ్ల దొరికే గుట్ట (కో. 30; ర. 28).

దిబ్బ[2] : గొడ్ల గాడిగా వాడే రాతి కట్టుబడి. మూడువైపుల మూసిగాని, ఒకవైపున సగానికి పైగాను, గోడ గలది. గోడలు ఒకవైపుకు వాలి ఉంటాయి. చూ. చిత్రం 304 (ర. 24).

దిబ్బ[3] : గాదెలాగా ఉండే పొడుగాటి బుట్ట. చూ. చిత్రం 307 (కో. 2).

దిబ్బటంపారు : పక్క పక్కలనున్న వరండాలు ఒక మూలన కలియటం (తె. 86).

దిమిళ : ఉ. దిమిశా, దిమిస, దిమిసు. చూ. రూ. దిమ్మిస (కో. 5, 9, 17, 21, 22, 24-26, 28, 31: తె. 6, 35; ర. 30).

దిమిసీ : ఉ. చిమ్ని. చూ. రూ. దిమ్మిస (కో. 4. తె. 26).

దింపుడచ్చు : చూ. పర్యా. ఇటికచ్చు. ఇటికను చేసే దిమ్మ లేక పెట్టె.చూ. చిత్రం 80 (కో. 8, 9).

దింపుడు : దించడానికి వీలయినంత పరిమాణం (కో.42).

దింపుడుచెక్క : అచ్చుకింది కొయ్యపలక (కో. 9).

దిమ్మ[1] : (1). ఉ. దిమ్మె. చూ. పర్యా. మొద్దు[2]. గానిగ కట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్య దుంప. చూ. చిత్రం 54.4 (కో. 36, 41; ర. 8, 29). (2) చూ. పర్యా. కొయ్యదుంప. అచ్చుగా వాడే కొయ్య దుంప (ర. 11). (3) మూలమట్టం అడుగున ఉన్న మందపాటి చెక్క (కో. 42).

దిమ్మ[2] : (1) చూ. పర్యా. దిమ్మిస. కొయ్యతో (సాధారణంగా)ను, ఇనుపముతోను చేసింది. నేలను గట్టి పరచడానికి వాడే పరికరం. పొడుగాటి కర్రకు అడుగున చపరంగా ఉండే కొయ్యదిమ్మనో ఇనప పలకనో బిగించి దీన్ని తయారుచేస్తారు. (కో. 14, 15). (2) చూ. పర్యా. దిమ్మిసదుక్క. దిమ్మిస అడుగున ఉండే కొయ్యదూలం. చూ. చిత్రం 144.1 (తె. 16).

దిమ్మ[3] : ఉ. దిమ్మి. రూ. దిమ్మె. పర్యా. కట్ట[2](2). గుద్దు[2]. రాతితోకట్టిన స్తంభం. చూ. చిత్రం 25.6 (కో. 2, 9, 10, 13, 15, 16, 18_20, 22, 23, 25, 26, 28_32, 34, 35, 39; తె. 1, 2, 10, 32, 37; ర. 15_19, 21, 22).

దిమ్మతాపీ : దిమ్మెసలాగా కొట్టడానికి పనికివచ్చే ఒకరకం తాపీ. రేకు బదులుగా ఇనపదిమ్మె ఉంటుంది (కో. 8).

దిమ్మగుంచు : క్రి. చూ. పర్యా. ఇక్కు. నొక్కు (ర.2)

దిమ్మిస : ఉ. దిమ్మస, దిమ్మిశ, దిమ్మిచా, దిమ్మిశి, దిమ్మిసై, దిమ్మీసు. (బ. దిమ్మిస్లు, దిమ్మీసులు.) రూ. దమ్మసు, దిమిశ, దిమిసీ, దిమ్మెటు, దిమ్మెస. పర్యా. చాటుబిల్ల, దిమ్మ²(1). కొయ్యతో (సాధారణంగా)సు, ఇనముతోసు చేసింది. నేలను గట్టిపరచడానికి వాడే పరికరం. పొడుగాటి కర్రకు అడుగున కొయ్యదిమ్మనో, ఇనప పలకనో బిగించి దీన్ని తయారు చేస్తాడు. (కో.3, 5. 18, 23, 27, 29, 30, 32, 34, 35, 39; తె. 1_5, 7, 9-11, 13, 16, 21, 22, 25, 28, 30, 32, 33, 38, 40, 43, 44; రా. 31).

దిమ్మిసదుక్క : ఉ. దిమ్మెసదుక్క, పర్యా. కర్రెతాపు, చెక్క మొద్దు, దబ్బకర్ర, దిమ్మ²(2). దిమ్మిసపీట, ధమ్మసపలక. దిమ్మిస అడుగునఉండే కొయ్యదుంప. చూ. చిత్రం 144.1 (కో. 8. 9, 17).

దిమ్మిసపీట : చూ. పర్యా. దిమ్మిసదుక్క. దిమ్మిస అడుగున ఉండే కొయ్యదుంప. చూ. చిత్రం 144.1 (తె 4).

దిమ్మె¹ : ఉ. దిమ్మె. చూ. రూ. దిమ్మ¹(1). (కో. 1, 11, 27, 33, 37, 40_50; తె.4-9, 1 2, 16, 18. 19, 21_23, 26, 28, 30, 31, 34, 40-44; రా.4, 6_8, 25-32).

దిమ్మె² : చూ. పర్యా. కాలు²(2). ఇటికబట్టీ పొయ్యిల మధ్య వచ్చే దిమ్మ. చూ. చిత్రం 60.7 (తె. 41).

దిమ్మెట : చూ. రూ. దిమ్మిస (తె. 37).

దిమ్మెస : ఉ. దిమ్మెచ, దిమ్మెశ. చూ. రూ. దిమ్మిస (కో. 1, 2, 8, 37, 38, 41_50; తె. 17, 19, 27, 34; కా. 1-3, 5, 7, 9_13).

దిమ్మెసకర్ర : ఉ. దిమ్మసకర్ర. పర్యా. (కంకి)కర్ర, కర్ర¹(2), దిమ్మెసగర్ర, దిమ్మెసపుల్ల. దిమ్మిస దుక్కను పట్టి ఉండే పొడుగాటి కొయ్య (కో. 37, 42, 44; తె. 22; రా. 8, 9).

దిమ్మెసగర్ర : చూ. పర్యా. దిమ్మసకర్ర. దిమ్మిస దుక్కను పట్టిఉండే పొడుగాటి కొయ్య (కో. 27, 50; రా. 3).

దిమ్మెసపరుపు : రెండిటికలను గోడున, వాటి కడ్డంగా ఒకటి, వేర్చటం (రా. 5).

దిమ్మెసపుల్ల : చూ. పర్యా. దిమ్మెసకర్ర. దిమ్మిస దుక్కను పట్టిఉండే పొడుగాటి కొయ్య (కో. 48).

దిమ్మె : చూ. పర్యా. నపోటు². బట్టీగోడలు పక్కలకు వాలిపోకుండా పోటీగా కట్టిన చివ్వగోడ. చూ. చిత్రం 59.6 (తె. 10).

దిమ్మెరాయి : చూ. పర్యా. ఇసురాయి. రాతిదిమ్మం కట్టి బడిలో పనికివచ్చే (లేక వాడబడిన) రాయి (కో. 43; రా. 1).

దియ్యగూడు : చూ. రూ. దీగూడు (కో. 47; రా. 5, 11).

దియ్యారాధన : (<దివియ+ఆరాధన) చూ. పర్యా. దీపారాజ్యం. దీపారాధన (కో. 48).

దిర్వెన : ఉ. దెర్వెన. పొట్టిగా లొద్దుగాఉండే బోదెలో బూడిద పంగులోఉండే దెరకులో. సువాసనగల పూలతో రమారమి 30_40 అడుగుల ఎత్తు పెరుగుతుంది. ఆకు పచ్చని ఎరుపుగా పనికివస్తుంది. కొయ్య కొంతతంగేడు(చూ). కొయ్యలాగా అనేక పిఠాలు పనికివస్తుంది. దీన్నే 'దిరస, దిర్సినం, దిర్వెన' అనికూడా పిలుస్తారు. దీని పూలు తెల్లగా పట్టులాగా ఉంటాయి. Kokko, Siris, East Indian walnut, The Frain tree, *Mimosa, Sirisha*, R., Roxb. (తె. 7)

దిష్టి : (<సం. దృష్టి). రూ. జిష్టి. చెడుచూపు (కో. 18, 32; తె. 5; రా. 25, 28).

దిష్టికుండ : రూ. జిష్టికుండి. పర్యా. మరుచకుండ, దిట్టి కుంబం. దిష్టి తగలకుండా గడ్డివాములు, ఇండ్ల మీదపెట్టే కుండ. కుండకు నువ్వుపుబొట్లు పెడతారు. చూ. చిత్రం 10.5 (రా. 28).

దిష్టిబొమ్మ : నిర్మాణసమయంలో దృష్టిదోషం నివారించ డానికి పెట్టేగడ్డి, లేక గుడ్డబొమ్మ. వికారంగా తయారు చేసింది. (కో. 32; రా. 25).

దిసితలుపు : చూ. పర్యా. పాదాతలుపు. చెక్కడంలేని చేయని తలుపు (కో. 38).

దీగూడు : ఉ. దిగుడు, దిగూడు, దీగోడు. రూ. దియ్యగూడు. పర్యా. చిమ్మిగూడు, దీపంగూడు, ప్రమిద గూడు. దీపం పెట్టుకొనే గూడు. చూ. చిత్రం 23.9 (కో. 16, 37, 40, 44-46, 48; తె. 3, 4, 6, 7, 12-14, 17, 21, 28, 29, 36; రా. 2-4, 7, 8, 10, 13)

దీపంగూడు : ఉ. దీపం_. చూ. పర్యా. దీగూడు. దీపం పెట్టుకొనే గూడు. చూ. చిత్రం 23.9 (కో. 7, 27, 30; తె. 37, 41, 44; రా. 15).

దీపంత : చూ. పర్యా. ప్రమిద. దీపం వెలిగించే మట్టి పళ్ళెం (తె. 15).

దీపంపంతె : దీపం పెట్టే గూడు (తె. 41).

దీపారాజన : (<దీపారాధన). దీపారజన. చూ. రూ. దీపారాజ్యం (కో. 35; తె. 9).

దీపారాజ్యం : ఉ. దీపారాజ్జం. రూ. దీపారాజన. పర్యా. దియ్యారాధవ. దీపారాధవ (కో. 7, 29; తె. 2).

దుకాణం : ఉ. దుకణం. చూ. రూ. దుకానం (తె. 3; రా. 16).

దుకానం : (హి.<దుకాన్). ఉ. దుకనం రూ. దుకాణం. చూ. పర్యా. మళిగ. సరుకులమ్మేకొట్టు (తె. 7, 24, 35, 37).

దుక్క : చూ. పర్యా. మాను(1). లావాటి చెట్టు మొదలు (కో. 13, 17).

దుగ్గు : ఎండివ, కుళ్ళిన. గడ్డి (కో. 37, 38, 41, 43, 48)

దుంగ : చూ. పర్యా. మొద్దు2. గానిగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (కో. 31).

దుడ్డు : చూ. రూ. దొడ్డు1(2). (తె. 1).

దుడ్డు2 : బిట్టీపాయ్యిలోని బల్లెడ (తె. 16).

దుడ్డు3 : దబ్బు (రా. 6).

దుడ్డె : చూ. రూ. దూడ (తె. 30).

దుతాడుకర్ణి : చూ. పర్యా. కాడకర్ణి. డిజైన్ పనికి వాడే చిన్నకరిజీ (తె. 10, 28).

దుత్త : చూ. పర్యా. చేట్టి. చిన్న మట్టిపాత్ర (తె. 42. రా. 9, 14, 30).

దుత్తిక : చూ. రూ. జుత్తిగ (రా. 25).

దుద్దగు : ఉత్తర సర్కారుజిల్లాలోని పర్వత ప్రాంతాలలో పెరిగేచెట్టు. దీని కొయ్య వంటచెరకుగా పనికివస్తుంది, ఎండాకాలంలో పుష్పిస్తుంది. జులైలో విత్తనాలు పంటకు వస్తాయి. ఈ జాతికి చెందినవే 'నల్లదుద్దుగు' (*Miliusa velutina*, Man.) 'చాకదుద్దుగు లేక గుత్తి దుద్దుగు' (*Polyalthia*, Man). 'బుడ్డదుద్దగు లేక గాడిదలొత్త' (*Saccopetalum tomentosum*, Man). 'చిల్క_లదుద్దుగు' (చూ. బుడకాలి). మొదలైన చెట్లు. Corky-barked (or common) Cherry Nutmeg, *Uvaria cerasoides*, Roxb., Willd. (తె. 14).

దున్న_పోతు : పర్యా. ఎనుబోతు. మహిషం. దున్న, పోతు, శబ్దాలలో ఏ ఒక్కటయినా మొత్తానికి బదులు వాడ్తారు. (కో. 30; తె. 3_7, 20, 28, 31, 33, 37_38, 41_43; రా. 18).

దున్నై : చూ. చూ. పర్యా. మొద్దు2. గానిగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (రా. 30).

దుబార : చూ. పర్యా. పట్టు2(1). చెక్కడప్పనిలో లోతుగాఉండే భాగం (రా. 21).

దుబారు : లావుపాటి ఇసుకగుండ్లు. కాంక్రీటులోకి వాడేవి (రా. 11).

దుబ్బ : ఉ. దుబ్బి. చూ. పర్యా. తుప్ప. ఎరువు నలుష కలిగిన జిగట మట్టి. పెంకు తయారీకి మేలైనది. (తె. 10_12, 19, 20, 24, 28, 35, 36, 39).

దుబ్బగచ్చు : మెరుగు తక్కువగా ఉన్న గచ్చు (తె. 8).

దుబ్బచేయు : క్రి. చెక్క పట్టకుండా మట్టిహాయు (తె. 24).

దుబ్బిగడ్డ : చూ. పర్యా. గుబ్బిగడ్డి. భూమిలో పాతిన రాతిదిమ్మ. పారెను సులువుగా తిప్పడానికి ఉపయోగపడేది. చూ. చిత్రం 73.8 (తె. 13).

దుబ్బుగడ్డి : చూ. పర్యా. గరికి. లోతుగా పాతుకొన్న వేళ్ళగల కలుపు మొక్క. పశువుల మేతకు ప్రశస్తం. ఇంటి కప్పుమీద చల్లడానికి పనస్తారు. దీన్నే 'గద్దగోరు, దూర్వా' అని పిలుస్తారు. *'Agrostis linearis,'* Ainsl., *Cynodon dectylon*, Pers; *Panicum dactylon*, Linn. *Scutia indica*, Brongn, Lush. (కో. 19).

దుముకుడుకర్ర : చూ. పర్యా. సిపాయి(కర్ర). ఆసుగర్ర, నొగకింద ఆపుగాపెట్టిన కర్ర (కో. 13).

దుమ్మ : రూ. దుమ్ముర. పర్యా. కొంటు, దువ్వ, దూళి, టూడరి. పొల్లు (కో. 21, 42, 43; రా. 4, 14).

దుమ్ముర : చూ. రూ. దుమ్మ (తె. 1).

దుమ్మాదొడసరం : ఎగిరిపోయిన పొల్లూ, పొట్టూ (కో. 43).

దుయ్యేరుగుజ్జు : చూ. పర్యా. జమిటిజంగ. రెండు కొయ్యలతో నిలిపిన గుజ్జు (తె. 29).

దుర్భిణి : ఉ. దుర్బిని. (బ.దుర్బిణులు) చూ. పర్యా. లెవల్ పాటిలు. నేలమట్టం సరిచూడడానికి 'టీటి'లాగా ఉపయోగపడే తాపీపనివాళ్ల పరికరం. అడుగు చదునుగా ఉన్న చిన్న రేకుపెట్టెలో ఏదైనా ద్రవంపోసి గాలిబుడగ లోపలికి వదుల్తారు. పెట్టెపైభాగాన అద్దం ఉంటుంది. పైవైపు సరిగా మధ్యలో గీత ఉంటుంది. గాలిబుడగ సరిగా గీత దగ్గరఉంటే మట్టం సరిపోయినట్లు (తె. 16, 19, 20).

దుల : చూ. రూ. తొలి(1). (కో. 7).

దులగొట్టు : క్రి. దులుపు. రాల్చు (కో. 15).

దువాడ : చూ. పర్యా. టాపీరేకు. తాపీలోని పలచటి తోహా భాగం (తె. 10).

దువేరి : చూ. పర్యా. ద్విశాల. రెండుపైపుల గదుండి "L" ఆకారంలో ఉండే ఇల్లు (తె. 29, 30).

దువ్వ : చూ. పర్యా. దుమ్ము. పొల్లు (రా. 2, 9).

దుశాక : తడుపు చుసి ఆరిగిపోకుండా నేలలో దిగుంపన ఇసపదిడ్డి (తె. 30).

దుసి : రూ. దూసి. చూ.పర్యా. దూసిన. వస్తువులు కాలగా మిగిలిన పొడి (రా. 2).

దుసికిపోవు : క్రి. చూ. పర్యా. పంగిపోవు(1). జారిపోవు. దిగజారు (తె. 27).

దూకి : చూ. రూ. తూకి (కో. 20).

దూడ : రూ. దుడ్డె. చిన్నగొడ్డు (కో. 17, 18, 22, 23; తె. 37, 38).

దూత[1] : పెంకాసు మధ్యలోని పొయ్యి (కో. 25,26).

దూత[2] : (1) నేల బిట్టలో పొట్టు నింపడానికి కర్రె గోడ (కో. 13).(2) ఇటికబట్టీ పొయ్యిలను కప్పుతూ కలుప కవబడకుండా పేర్చిన ఇటిక (కో. 20).

దూత[3] : కొక్కరాకు నేత (కో. 19).

దూతయిట్టిక : ఉ. దూతిటిక, దూతిటుక. కాలీకాని తెల పరి ఇటిక (కో. 25, 28, 30).

దూపిడి : రూ. దోపిడి. 'దూపడ' అనికూడా పిలవబడే ఒక మొక్క. *Vaterica indica*, Roxb. (తె.14).

దూపుడుబల్ల : పీచును ఈనెలుగా తీసి శుభ్రపరచడానికి వాడే సాధనం. ఒక బల్లకు చివర మేకులు నాటి పీచును వాటి మధ్యనుంచి లాగి చిక్కుతీస్తారు (కో. 11).

దూమ్మడి : వదులుగా వేసే ముడి (రా. 27).

దూల : చూ. పర్యా. దూసిన. వస్తువులు కాలగా మిగిలిన పొడి (రా. 9).

దూలపిల్లు : చూ. రూ. దూలాపిల్లు (కో. 30; తె. 2, 6).

దూలపుచీల : చూ. పర్యా. పుక్కిటచీల. ఇంటనొగలను కాదిమింప కలపడానికి దిగించిన ఇనపమేకు. చూ. చిత్రం 75.11 తె. 17).

మూలపురాయి[1]: మూలం పైభాగాన కప్పుకు దిగువన ఉరిచే రాయి (కో. 40).

మూలపురాయి[2]: ధాన్యం దాచుకొనే గరిసెకింద ఎత్తుకోసం పెట్టే రాయి (రా. 9).

మూలం: (1). (బ. మూలలు, మూలాలు). రూ. మూలాం. ఇంటికప్పును మోసే ముఖ్యమైన ఆధారం (కో. 1, 2, 4, 6–10, 13–16, 18–23, 25–31, 34, 35, 39, 40, 42, 49; తె. 1–12, 14, 15, 21, 26, 27, 29 32, 34, 36–44; రా. 1–7, 9, 16–23, 26, 27, 29–22). (2) చూ. పర్యా. కమాన్. బట్టీపొయ్యిమీద అడ్డంగా ఉంచిన రాయి. చూ. చిత్రాలు 59.5, 60.6 (తె. 21). (3) చూ. పర్యా. అడ్డకిట్టె(1). గిలకను బిగించడానికి వీలుగా బావిమీద వేసిన అడ్డుకొయ్య. చూ. చిత్రం 294.3 (రా. 24).

మూలంరాయి: గోడి కట్టుబడిలో అంచులపై పుడించిన పెద్ద ఇటిక (కో. 49).

మూలాంగూడు: మూలం పెట్టేందుకు గోడలో తొలిచిన రంధ్రం (రా. 16).

మూలాపిల్లు: రూ. దూలపిల్ల. పర్యా. దూలాలిల్లు. దూలాలు చంక్లులు వేసికట్టిన ఇల్లు (కో. 37, 38, 41, 45; తె. 15).

దూలాపురాయి: మూలంగా వాడే పెద్ద బొటుగాటి రాయి (కో. 37).

మూలాం: చూ. రూ. దూలం(1). (కో. 3, 11, 32, 33, 37, 38, 41, 44–48, 50; తె. 16–20, 22, 23, 25, 30; రా. 15, 25).

దూలాలిల్లు: చూ. పర్యా. మూలాపిల్లు. మూలాలు చంక్లులు వేసికట్టిన ఇల్లు (కో. 15, 28, 29; తె. 4).

మూళి: చూ. పర్యా. దుమ్మ: బొల్లు (రా. 6).

మూలిద్ద: కొయ్యకప్పుకు వాడే పలచని చెక్క (కో. 1–3).

మూసి: చూ. రూ. దుపి (రా. 4).

మేకిపపార: రూ. మేకిపపార, దేగీసపార. పర్యా. రోసిన పార, రోకుడుపార, బొరిగె. గడ్డి మొదలైనవి చెక్క చానికి వాడే ఒకరకం పార. చూ. చిత్రం 134 (తె. 4, 14–16, 21).

మేగీసపార: చూ. రూ. మేకిసపార (తె. 17)

మేవడీ: రూ. దేవిడీ. పెంపుకప్పుగల సర్కారు కార్యాలయం. ఊరిమధ్య కట్టినది. (తె. 11).

మేవదారు: ఉ. దేవదార, దేవదారి. పర్యా. పెద్దపెద్దచెక్క. కొండనేలల్లోపెరిగే పెద్దచెట్టు. ఆకూ, బెరడూ మందుకు పనికివస్తాయి. ఆకులను కూరదినుసుగా, పచ్చిఎరువుగా, కప్పుగా వాడ్తారు. కంప దట్టుకట్టడానికి, ఎర్రటి చిన్న పండ్లు తినటానికి, కొయ్య తేలికరకం చిన్నపెట్టెలను తయారుచేయడానికి పనికివస్తాయి. Bastard sandal, The Deodar pine, *Cedrus deodora*, Watts., *Breynia patens*, Man., *Erythroxylon monogynum* or *Ubaria longifolia*, Roxb., *E. aroelatum*, Linn., *Pinus longifolia*, Sank., *Polyathia longifolia*, Bth. (కో. 23–25; తె. 3, 40, 42; రా 22).

మేవమూల: చూ. పర్యా. ఈశాన్యం. తూర్పు ఉత్తరాల మధ్య మూల (కో. 35; రా. 16–18, 20, 30–32).

మేవళం: ఉ. దేవలం, దేవాళం. చూ. పర్యా. గుడి. దేవతల మించే కట్టడం (కో. 48; రా. 4, 11, 28).

మేవారు: గణాచారి (తె. 1).

మేవిడీ: చూ. రూ. దేవిడీ (కో. 38).

మేపు: క్రి. పర్యా. లొడేయు. మట్టిని గుంటనుంచి పైకి తోడు (కో. 16).

మేవుడిగది: ఉ. దేవుడు–, దేముడు–. పర్యా. దేవునర్ర. దేవునికొటీడు, దేవునికొట్టిడి, దేవునిల్లు, పడమటిల్లు, పడమరగది, సామికొట్టిడి. దేవుడి బొమ్మ పెట్టి పూజ చేసుకొనేగది (కో. 1, 29–32, 18; తె. 27).

మేవునర్ర: ఉ. దేవునిఅర. చూ. పర్యా. దేవుడిగది. దేవుడి బొమ్మ పెట్టి పూజచేసుకొనే గది (తె. 4, 30).

మేవునికొటీడు: చూ. పర్యా. దేవుడిగది. దేవుడి బొమ్మ పెట్టి పూజచేసుకొనే గది (తె. 37).

దేవునికొట్టిడి : చూ. పర్యా. దేవుడిగది. దేవుడి బొమ్మ పెట్టి పూజచేసుకొనే గది (తె. 36).

దేవునిల్లు : చూ. పర్యా. దేవుడిగది. దేవుడి బొమ్మ పెట్టి పూజచేసుకొనే గది (రా. 24).

దేశవాళీపెంకు : చూ. పర్యా. నాటుపెంకు. మామూలుగా ఇళ్లకు కప్పడానికివాడే చిన్న పెంకు (కో. 21).

దేశిపెంకు : చూ. పర్యా. నాటుపెంకు. మామూలుగా ఇళ్లకు కప్పడానికివాడే చిన్న పెంకు (కో. 2).

దేహాతిపెంక : చూ. పర్యా. నాటుపెంకు. మామూలుగా ఇళ్లకు కప్పడానికివాడే చిన్న పెంకు (తె. 31).

దొంక : చూ. పర్యా. గవాచి[1](1). గోడలోపెట్టినరంధ్రం. చువ్వలులేని కిటికీ. చూ. చిత్రాలు 27.7, 196–198 (రా. 2).

దొంగగూడు : చెక్కతోపహా గోడలోబిగించిన పెట్టెవంటి గూడు (రా. 27).

దొడ్డకప్పు : రెండురెండు పెంకులను వెల్లకిలపెట్టి వేసే పెంకుకప్పు. పెంకుకప్పుదంలోని మొదటిదళ (తె. 19).

దొడ్డి[1] : పర్యా. పరాజి, పెరడు(1). ఇంటి వెనకస్థలం. (కో. 18, 23, 26, 30, 32, 34, 35, 39, 40; తె. 1, 4, 13, 15, 29; రా. 1, 6, 8, 21, 25, 26).

దొడ్డి[2] : (1) చూ. పర్యా. చట్టం[1]. పోతపోయవలసివ సిమెంటు మొదలైన వాటికి ఆకారమిచ్చే విడిభాగాల కలయిక (కో. 27, 32; తె. 1). (2) చూ. పర్యా. చౌకట్టు[1](1). నాలుగుకొయ్యలకో బిగింపబడివ దర్వాజా (కో. 29).

దొడ్డి[3] : (1) పూరింటి నట్టిల్లు, మధ్యభాగం (కో. 34). (2) నిట్టాడిలేని ఇంటి మధ్య గది (కో. 39).

దొడ్డికట్టుపట్టి : ఇంటిచట్రానికి ఆధారంగా గుండలమీద వేసే పట్టె తాటిపట్టె (కో. 18).

దొడ్డికడ్డీ : పర్యా. కుడిముక్క, గుజ్జులకడ్డీ, చదరపుపట్టి, చదరంపట్టి, జాడిమ్మి, జింక(1), దొడ్డిపట్టి, లైను కడ్డీ. గుజ్జులమీద బిగించే అడ్డికర్ర. చూ. చిత్రం 248.4 (కో. 28; తె. 6).

దొడ్డిగుమ్మం : చూ. పర్యా. దొడ్డివాకిలి. ఇంటి వెనుక వున్న ద్వారం చిన్నది (కో. 8, 16, 19, 22).

దొడ్డిగోడ : పర్యా. అడ్డుగోడ, చాటుగోడ, తెట్టుగోడ, తెక్కెగోడ, పడిగోడ, పరదాగోడ. దొడ్డివైపుగాని పాలాల్లోగాని ఒకేవైపున (హద్దుగా) కట్టిన చిన్నగోడ (తె. 31; రా. 15, 16, 18).

దొడ్డిదర్వాజా : చూ. పర్యా. దొడ్డివాకిలి. ఇంటివెనుకనున్న ద్వారం. చిన్నది (తె. 2).

దొడ్డిదోషం : ఎదురెదురుగా దొడ్లు ఉండటమనే తప్పు. ఎదురుగా లేకపోవటమే నివారణ (కో. 32).

దొడ్డిపట్టి : చూ. పర్యా. దొడ్డికడ్డీ. గుజ్జులమీద బిగించే అడ్డికర్ర. చూ. చిత్రం 248.4 (తె. 3).

దొడ్డిబిద్ద : చూ. పర్యా. చట్టపుకొయ్య. మూలాలకు అడ్డంగా ఇంటి చట్రంలో భాగంగా వేసే వాసం (కో. 27).

దొడ్డిమెల్లవ : వెనుగ్రవసుండి ఇంటి చట్రం మీదికి పరిచిన కడ్డీ (కో. 32).

దొడ్డివాకిలి : ఉ. దొడ్డోకిలి. పర్యా. దిడ్డికంత, దిడ్డిదర్వాజా, దిడ్డివాకిలి, దొడ్డిగుమ్మం, దొడ్డిదర్వాజా, పెరటిగుమ్మం, సందువాకిలి. ఇంటి వెనుకనున్నద్వారం, చిన్నది. (కో. 37; రా. 16–18, 20, 21, 25, 30).

దొడ్డు[1] : (1). చూ. పర్యా. మందం. లావు. చిక్కదనం. (తె. 22, 30). (2) రూ. దుడ్డు[1]. లావు (తె. 12).

దొడ్డు[2] : పర్యా. బచ్చలదొడ్డి(1), స్నానందొడ్డి, స్నానాల దొడ్డి. స్నానంచేసేదొడ్డి (కో. 7).

దొడ్డు[3] : కూనలో మూతివచ్చే చోటనున్న వంపు (తె. 27).

దొడ్డుకంకర : ఉ. దుడ్డు-, దొడ్డి-. పెద్దరాతిముక్క (తె. 10, 26, 30, 36).

దొడ్డుకడి : పర్యా. ముద్దకర్ని. పెద్దవైజు కరిణి. చూ. చిత్రం 87 (తె. 16).

దొడ్డుజల్లెడ : చూ. ముతకజల్లెడ (తె. 12).

దొంతలరుగు : చూ. పర్యా. కుదురు[1](1). పొయ్యికి పక్కన ఎత్తు తక్కువగా కట్టిన చిన్న అరుగు (రా.7).

దొంతసరం : చదరపెంకును వరసగా అంటించి పైన పూత పూయడం (రా. 3).

దొంతి[1] : (1). రూ. దొంతర[1]. పెంకుల పేర్పువరస (కో. 8, 21, 29, 30, 45; తె. 4; రా. 10). (2) చూ. పర్యా. మండి[2](2). పెంకులకుప్ప (కో. 20).

దొంతి[2] : చూ. పర్యా. కుదురు[1](1).పొయ్యికి పక్కన ఎత్తు తక్కువగా కట్టిన చిన్న అరుగు (కో. 6; రా. 9).

దొంతి[3] : రూ. దొన్ని. చూ. పర్యా. పాదు[1](1). మధ్యలో పీఱ్ఱపోసి గచ్చును గట్టిపరచడానికి వీలుగా మట్టితో కట్టిన కట్ట (తె. 19).

దొంతిపెంకు : చూ. పర్యా. కప్పుపెంకు. ఇల్లు కప్పడానికి వాడే మామూలు పెంకు. చూ. చిత్రాలు 37, 42 (కో. 44).

దొంతులర్ర : చూ. పర్యా. కొట్టడి. సరుకులు పెట్టుకొనే గది (తె. 30).

దొన్ని : చూ. రూ. దొంతి[3]. (కో. 32).

దొప్ప : పర్యా. దోనై. కూనలోపలి వంపుగాడిన్న భాగం (కో. 6, 8; తె. 34).

దొప్పకారు : మధ్య దొల్లగలిగి వంపు వస్తువులను పట్టుకోనిచ్చే పట్టుకారు (కో. 36).

దొప్పకొయ్య : చూ. పర్యా. దోనె(కొయ్య). అచ్చు పోసిన పచ్చిపెంకును వంచే సాధనం. చూ. చిత్రం 81.5 (తె. 34).

దొప్పడ్డి : పెద్దనైజు అడ్డీ (చూ.) (రా. 13).

దొప్పపెంకు : చూ. పర్యా. దోనెపెంకు. ఇంటి వెన్నుగాడి మీద పరిచే పెంకు. చూ. చిత్రాలు 19.3, 36, 73.14 (కో. 26).

దొబ్బుడుచెక్క : లక్ష్మిపట్టిమీద దూర్చేచెక్క (కో.44).

దొడ్డుతాపి : చూ. పర్యా. ఎడతాపి. కట్టుబడిలోవాడే మంచ పాటి రేకుగల కొంచెం పెద్దనైజు తాపి. చూ. చిత్రం 40 (తె. 4).

దొడ్డుపరుపు : చూలంపరుపు (కో. 11).

దొడ్డురాయి : చూ. పర్యా. పెద్దరాయి, పెద్దరౌతు, బండ (రాయి), బరిగుండు, దొంతరాయి, మిగ్గరాయి. పెద్ద నైజు రాయి (తె. 36).

దొడ్డువాసం : ఉ. దొడ్డోసం. లావుపాటి వాసం (తె. 30).

దొడ్డుశ్క : (దొడ్డు+ఉశ్క) చూ., పర్యా. గండిసక. పెద్ద కణాలు ఉండే ఇసక. కాంక్రీటు కలపడానికి మంచిది (తె. 32).

దొడ్డుసున్నం : ఒకపాలు సున్నానికి, 3 పాళ్ల ఇసుక కలిపి గాసుగాచిన సున్నం (తె. 17, 33).

దొబ్బిగిపోవు : క్రి. చూ. పర్యా. దంగిపోవు(1). జారిపోవు. దిగజారు (కో. 12).

దొంబురాయి : (బ.–ళ్లు). చూ. పర్యా. పొడిరాయి (2). ముడిరాయి, మూగరాయి, మోటురాయి[1](1), రప్ప రాయి, రప్పరౌతు, రబ్బిష్, రబ్లింగ్, సాదారాయి(1). సాధారణంగా పునాదులు వింవడానికి (కొన్ని సమయా లలో గోడల కట్టుబడికికూడా) వాడబడే చెక్కని రాయి చూ. చిత్రం 164.2 (తె. 35).

దొండి : చూ. పర్యా. బొంద[1]. వేసినరంధ్రం (రా. 2).

దొత్తె : చూ. పర్యా. పక్కెడ. గొర్ల మెడలకు అందానికి గావి, వాటివి కాడికి పూవ్వడావికిగాని, కట్టేతాడు లేక తోలు. చూ. చిత్రం 74.9 (తె. 19, 21, 26).

దొనె : రూ. దోనె[3]. చూ. పర్యా. గోలెం[1](1). మట్టితో చేసిన లోతైనపాత్ర. చూ. చిత్రం 309 (రా. 26).

దొంతర[1] : ఉ. దొంతరి. (బ. దొంతరలు, దొంతర్లు) చూ. రూ. దొంతి[1](1). (కో. 25, 26).

దొంతర[2] : (బ. దొంతర్లు). ముక్కోణం ఆకారంలోఉండే పొగగూటుల వరస (రా. 8).

దొర్వ్వ : ఊటనీళ్లగల చిన్నచెరువు (కో. 43).

దొల : (1) పర్యా. ఆకుబెజ్జం, చెక్కఱాలు. బండికుంచకు ఆకులు దూర్చడానికి వీలుగా అమర్చబడిన రంధ్రం (కో. 4, 6). (2) చూ. రూ. తొలి (1). (కో. 12).

దొలసెక్క : చూ. పర్యా. ఆడవాసం. మరవాసంలో తగిలించే రంధ్రంగల వాసం (కో. 7).

దొలాలు : ఐ. ప్రహరిగా నాటికి ముళ్లకంచెలోని కూచాలు (కో. 4).

దొలి : చూ. రూ. తొలి(1). (కో. 8).

దొలిబద్ద : చుండేటిబల్లకు ఎలకనూరుకు కాయవాసాల నాటి వాటిపై బిగించే బద్ద (కో. 3).

దొలుచు : క్రి. తొలుచు, రంధ్రంచేయు (కో. 2).

దొలుపు1 : చూ. రూ. దొలుపు (కో. 12, 19; తె. 7, 43)

దొలుపు2 : రూ. దొలుము. ఉలితో పెట్టిన రంధ్రం (కో. 7)

దొలుము : చూ. రూ. దొలుపు2 (కో. 12).

దొల్ల : చూ. రూ. జొల్ల (రా. 7).

దొవ్వు : క్రి. చూ. రూ. తవ్వు (తె. 22).

దోకుడుపార : ఉ. దోకుడుబార, దోకుడిపార. రూ. దోకుపార. చూ. పర్యా. దేకిసపార. గడ్డి మొదలైవవిచెక్కడానికి వాడే ఒకరకం పరికరం. చూ. చిత్రం 134 (కో. 31, 37, 41).

దోకుపార : చూ. రూ. దోకుడుపార (రా. 11).

దోగు : క్రి. చూ. రూ. తోగు (తె. 42; రా. 23).

దోచు : క్రి. (1). చూ. పర్యా. అలుకు. పద్దు, పూయు (తె. 33.) (2) చూ. పర్యా. గోకు, గీడు, గీకు (రా. 4).

దోటీ : గాదెకాలు (రా. 11).

దోండిగ : (1) చూ. పర్యా. కొట్టుచెక్క. గాడివర్వాడాలో అమర్చే చెక్కతలుపు. వరుస క్రమంలో ఒకదాని తర్వాత ఒకటిగా పక్కపక్కన పేర్చవలసినది. చూ. చిత్రం 179.3 (తె. 41). (2) చెక్కలు పేర్చిన తలుపులాన్న కొట్టు, మళిగకొట్టు. చూ. చిత్రం 179.1 (తె. 42)

దోనచ్చు : పర్యా. దోనపెంకచ్చు. దోనపెంకు చేసే కొయ్యచిమ్మ (కో. 46,50).

దోవి1 : చూ. పర్యా. గాడి4. స్నానంచేసిన వీళ్లు పొయ్యేదారి (కో. 5,12,15,18).

దోవి2 : (ఐ. దోన్లు). రూ. దోజి, దోనె1. చూ. పర్యా. గొట్టం1. కప్పుమీది నీరు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పొడుగాటి క్రోవి. చూ. చిత్రం 281 (తె. 36,37,41).

దోవికమ్మి : పెంటబింటి వెనుగాడి (కో. 6).

దోవిపాక : పొడుగాటి గొల్లపాక.చూ. చిత్రం 14(కో.18).

దోవిపెంకచ్చు : చూ. పర్యా. దోవచ్చు. దోనెపెంకు చేసే కొయ్యకిమ్మ (కో. 6).

దోవిమొద్దు : పర్యా. బుదరదోవి, మోటపార్వ. మోట నీరు పోయే దోనిమాను (తె. 31).

దోవిరేకు : చూ. పర్యా. దొనె(కొయ్య). అచ్చుపోసిన పచ్చి పెంకును వంచే పాదరం. చూ. చిత్రం 81.5 (తె. 2).

దోను 1 : చూ. రూ. దోనె (తె. 32).

దోను2: చూ. పర్యా. ఎల్తాను. గొల్లపాకలోని అటక (రా.4)

దోనుగ : ఉ. దొమగ. చూ. పర్యా. దొంతపు . బండి చట్రంలోని అడ్డపట్టి. చూ. చిత్రం 74.11 (తె. 11,37,38).

దోనె1 : ఉ. దోని, దోను. (ఐ. దోంట్లు, దోన్లు) రూ. దోని. పర్యా. మోరీ(1). ఇంటి కప్పుమీది తూము (కో. 21, 29, 30, 38; తె. 5, 11, 12, 27, 38;

15, 21, 29, 32). (2) చూ.రూ. దోని2. చూ. చిత్రం 22 6 (తె. 21: రా. 8, 23).

దోనె 2 : పర్యా. దోనెగర్ర మొద్దు. దొలుపు మీదున్న పరానికి గట్టితనంకోసం పైన అమర్చిన వంపు మొద్దు (కో. 45).

దోనె 3 : చూ. రూ. దొనె (రా. 29).

దోనె(కొయ్య) : ఉ. దోని-. పర్యా. అచ్చువంపు కర్ర. కొయ్యదిండు. కొరచా(కర్ర). గుంటెగర్ర. గూటం2(2). గూనపలక1. దొప్పకొయ్య. దోనిరేకు. దోనెపలక. దోనెమొద్దు. మిద్రకొయ్య. అచ్చుపోసిన పెంకును వంచే సాధనం. చూ. చిత్రం 81.5 (కో. 6, 9, 21, 27, 29; రా. 1, 11).

దోనెగర్రమొద్దు : చూ. పర్యా. దోనె2. దొలుపు మీదున్న పరానికి గట్టితనంకోసం పైన అమర్చిన వంపుమొద్దు (తె. 33).

దోనెపలక : చూ. పర్యా. దోనె(కొయ్య). అచ్చుపోసిన పచ్చి పెంకును వంచే సాధనం. చూ. చిత్రం 81.5 (రా. 10).

దోనెపాయ : పర్యా. వాటంపటపు. నీళ్లు తూము పైపుకు త్వరగా పారడానికి వీలుగా ఏర్పాటు చేసిన ఎక్కువ వాటం (కో. 35).

దోనెపెంకు : ఉ. దోనె, దోని-, దోసు-. పర్యా. కవేలి(పెంక). గూనపెంకు, దొప్పపెంకు, బొద్దుపెంకు, వంపుపెంకు. వెన్నుపెంక. ఇంటి వెన్నుగాడిమీద పరిచే పెంకు. చూ. చిత్రాలు 19.3, 36, 73.14 (కో. 3, 5, 6, 8, 9, 13, 18, 21, 24, 28, 29, 38, 42-44, 46-50; తె. 1, 2, 21, 43; రా. 9, 21).

దోనెమొద్దు : చూ. పర్యా. దోనె(కొయ్య). అచ్చుపోసిన పెంకు వంచే పాధవం. చూ. చిత్రం 81.5 (కో. 37, 34).

దోపె : రూ. దోసు1. చూ. పర్యా. దొప్ప. కూన లోపలి వంపుగాడ్ను దాగు (కో. 36).

దోపిడి : చూ. రూ. దూపిడి (తె. 1).

దోపిడిగడి : చూ. రూ. దోపుడు గడి (తె. 1).

దోపుడుగడి : రూ. దోపిడిగడి. చూ. పర్యా. గడిమాను. తలుపు చెక్కలను మూస్తూ గోడల్లోని కంతల్లోకి దూర్చబడే దోకలివంటి పెద్ద గడియ. చూ. చిత్రాలు 189-191 (కో. 27)

దోపుడుచెక్క : (1) చూ. పర్యా. కొట్టుచెక్క. గాడి దర్వాజాలో అమర్చే చెక్కతలుపు. పరంపరక్రమంలో ఒకదాని తర్వాత ఒకటిగా పక్కపక్కన పేర్చవలసినవి. చూ. చిత్రం 179.3 (కో. 29). (2) చూ. పర్యా. దోపుపు, వడ్లబోరెం దర్వాజాకు బిగించిన చెక్క (కో. 29).

దోయించు : క్రి. మోగించు (కో. 7.)

దోయింత్రం : చిక్కూచి (తె. 5).

దోర : చూ. పర్యా. జోడు. నీళ్లు మట్టి కలిసీ కలియకుండా ఉన్న స్థితి (కో. 39).

దోరణం : దోర్ణం. దోర్నం. చూ. రూ. తోరణం (తె. 4, 8, 11, 14, 29, 30, 37, 38, 44; రా. 14, 20, 25).

దోరంపట్టె : చూ. పర్యా నిలువు1(1). ద్వారబంధపు నిలువు కమ్మి. చూ. చిత్రం 172.4 (రా. 5).

దోరంపోటు : ద్వారాలు ఒకదానికొకటి ఎదురెదురుగా ఉండక పోవడమనే తప్పు. ఎదురుగా ఉండటమే లోపానికి నివారణ (కో. 3).

దోరి : రూ. దోరీ. చూ. పర్యా. తాడు(1). నారకు వురి బెట్టిగాని, పేనిగాని తయారుచేసిన లావుపాటి నులక (తె. 27, 29, 42).

దోరె : సిమెంటు పెంకులోని దోనెవంటి భాగం (తె. 11).

దోరెం : (1) చూ. పర్యా. గాలిబుట్ట. పచ్చిటుకల కుప్ప (కో. 29). (2) చూ. పర్యా. గోడు1 1) ఇటుకను, తారసను, వెదల్పుమీద నిలబెట్టిన పేర్పు. చూ. చిత్రం 229.2 (కో. 29).

ద్వారం : చూ. రూ. తోరణం. (రా. 16, 18).

ద్వారబంధం : ఉ. దాబిందం, దారబందు, దారమందం, ద్వారబందం, ద్వారబందం. రూ. దారమందిరం. పర్యా. చౌకోట్, దర్వాజా. తలుపును తగిలించే చట్రం. గోడలో బిగించబడేది. (కో-2, 3, 9, 10, 12, 14, 15, 20, 25, 26, 35, 39; రా. 29–32).

ద్వారం : ఉ. దవారం, దువారం, దువ్వారం, దోరం, ద్వోరం. చూ. పర్యా. తలుపు. కొయ్య, మొదలైన వాటితో తయారయి ద్వారబంధానికి బిగించబడి వాకిలిని తెరుస్తూ, మూస్తూ ఉండే దీర్ఘ చతురస్రాకారపు రెక్క-(లు) చూ. చిత్రం 174 (కో. 2–10, 14, 15, 20, 24, 32, 34; రా. 19).

ద్విశాల : ఉ. దిసాల, ద్విసాల. పర్యా. దువేరి. రెండు వైపులా గదులుండి "L" ఆకారంలో ఉండేఇల్లు (కో. 14, 17; తె. 14, 21).

ధ

ధమ్మసపలక : చూ. పర్యా. దిమ్మిసదుక్కు. దిమ్మిస అడుగున ఉండే కొయ్యదుంప. చూ. చిత్రం 144.1 (రా. 28).

ధాన్యం : ఎండిగింజలు. (కో. 1, 14, 18, 21, 22, 24, 38, 39, 41: తె. 1, 3, 4, 7 – 11, 15, 36, 39, 42; రా. 3, 18).

ధాన్యంకొట్టు : పర్యా. వడ్లకొట్టు. ధాన్యం దాచుకునే గది (కో. 26; తె. 14).

ధ్వజాయం : సంపాదుల ఇంటి కొలత. ఉత్తర దక్షిణాలు పడ్డెనిమిది అంగుళాలు కొమ్మది అంగుళాలు, తూర్పు పడమరలు పన్నెండు అడుగులు ఉన్నది (కో. 49).

న

నకాముకా : మునుంచి వెనక్కి (కో. 26).

నకాముకాల : చూ. పర్యా. చుట్టు[1]. అన్నివైపుల (కో. 18).

నక్కనరం : రోల్లిపక్కప, బంజర్లలో, పెరిగే మొక్క. కాడలు దొర్దుగా బోలుగా ఉంటాయి. ఒమారమి శిఖరం గుల ఎత్తున గుబురుగా పెరుగుతుంది. లేత పసుపు రంగు పూలుంటాయి. కాడలు ఇంటి కప్పుమీద పరచడానికి పనికివస్తాయి. దీన్నే 'వక్కయెర్రగడ్డ, వజ్రపు నీలి' అనికూడా పిలుస్తారు. Indian Squill, *Indigefera. trita*, Linn., *Scilla indica*, Br. (కో. 41).

నక్కు[1] : చూ. పర్యా. టాకే. రాతిని చెక్కడానికి, గుంటలు కొట్టడానికి పనికివచ్చే శంక్వాకారపు ఉక్కు పరికరం (తె. 38, 44).

నక్కు[2] : చూ. పర్యా. కపి[2](1). చెక్క బిగింపుకు వాడే చిన్నకొయ్యమేకు (రా. 15).

నక్కు[3] : చూ. పర్యా. కాటు[1](2). పెద్ద రాతిబండలనుంచి పొరపొరలుగా రాతిపలకలను వేరుచేయడానికి కొలత ప్రకారం పగల గొట్టడానికి, గుచ్చుగా గీచిన గీత (రా. 25).

ఉ. = ఉచ్చారణభేదం(–భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (–పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ.

పక్కురాయి : (బ.–రాలు). చూ. పర్యా. పయ్యంరాయి. రాతితో కట్టిన ఆర్చీ మధ్యలో బిలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (తె. 32).

పక్కురౌతు : చూ. పర్యా. పయ్యంరాయి. రాతితో కట్టిన ఆర్చీ మధ్యలో బిలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (తె. 26, 34).

పక్కేరు : చూ. పర్యా. ఇరికి. సర్కారుజిల్లాలోని చెమ్మగాలి తగిలే పర్వతప్రాంతాలలో పెరిగే చిన్నచెట్టు. అక్కడక్కడ దీన్ని తోటల్లో పెంచుతారు. ఏప్రిల్, మే, నెలల్లో పండ్లు తింటారు. 'చెట్టుబోదె మీద లక్క తయారవుతుంది. పెట్టిరుంచి నార తీస్తారు.కొయ్య ఓడల నిర్మాణానికి, చిన్నచిన్న మండలు వంటచెరకుగాను, వాడుక. దీన్నే 'పక్కేర, బొతుకు' అనికూడా పిలుస్తారు. 'చిన్న పక్కేరు' (*Cordia dichotoma*, W. I.) 'పెద్ద పక్కేరు' (*C. wallichii*; W. I.) అనే రకాలున్నాయి. Heart–leaved large sebestens. Scrabid-leaved sebesten, *Cordia monoica*, Roxb; *C. myna* or *myxa*, W. I. *Eriotaena quinquelocuaris*; Wall; *Sapium cordifolium*, Roxb. (తె. 39).

పక్కేు : ఉ. నగ్న. తట్టుబడి, చెక్కడం పనుల, ఆకారాన్ని సూచించే రేఖాచిత్రం (తె. 7, 13, 14, 17, 37, 42, 43).

పక్షగూడు : ఆలంకరణ సామాగ్రిని పెట్టుకొనే గూడు (తె. 8).

పక్షత్రమాట : పాచికలతో ఆడే ఒకరకం ఆట (తె. 4.)

పగ[1] : చూ. రూ. వొగ (కో. 43, 45, 46, 49, 50; తె. 42; రా. 14, 16, 19, 21, 23, 25–27, 29–31).

పగ[2] : చూ. పర్యా. పోటీ[1](1). తట్టుబడి సమయంలో చర్మాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి చెంపకర్రలను వైవైపునకట్టి, కింద పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172.5 (తె. 42).

పగ్గము : చూ. పర్యా. నొగ. బండి దొలుపులో అమర్చిన లావుపాటి పలకలకొయ్య. కాడిని బండికి కలిపేది. చూ. చిత్రం 74.6 (కో. 44).

పగిషీరాయి : (పగిషీ < హిం; అర. నక్కా). (బ.–రాల్లు). చీన్నే కేబుల్ స్టోన్ అనికూడా అంటారు. చూ. పర్యా. అరవైనెంబరు రాయి. కఠినశిలల ఉపరితలాని అరగదీసి మెరుగుపెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైన పేరు. ఈ జాతి శిలలను 'సానరాళ్ళు' లేక 'ఒరపిడిరాళ్లు' (Abrasives) అంటారు. వాటిలో ఒకరకమైన రాతిని 'ఎమెరీ' (Emery) అంటారు. చిన్నచిన్న అణువులు సంఘటితపడి ఏర్పడే ఈ ఖనిజంలో 'మ్యాగ్నటైట్' చూ. కండెరాయి), హేమటైట్ (చూ. ఇనుపరాయి) ఖనిజాలతో కలిసి 'కోరండం" (*Corundum*, Aluminum oxide, Al_2O_3) అనే ఖనిజం ప్రధాన భాగంగా ఉంటుంది. ఈ ఖనిజ శిలను పొడిచేసి మెరుగుపెట్టడానికి వాడతారు. దీని వన్నె సాధారణంగా బూడిదరంగు. కలిసివ నలుపుగాను, కాఠిన్యం వజ్రంకన్న కొంచెం తక్కువ (= 9). గాను ఉంటాయి. ఎరుపు, పసుపు మొదలైన చిత్రవర్ణాలతో కలిసి పారదర్శకంగా ఉండే ఈ ఖనిజభేదాలను ఆభరణాలలో వాడతారు. ఉదా. ఇంద్రనీలం(Sapphire), కెంపు (Ruby) మొ. (రా. 28).

పగ్గు : పర్యా. వీస. తక్కువదనం (రా. 20).

పగ్న : (1). చూ. పర్యా. పేను. విధానం, రూపం, పద్ధతి (తె. 17, 18, 21–23, 25–27, 33) (2) పర్యా. సీర్మం. చెక్కమీదచేసే సున్నితమైన అలంకారం (తె. 32).

పంకి : చూ. రూ. లంకె (కో. 21).

పచ్చౌకం : చూ. పర్యా. చచ్చౌకం. నాలుగు భుజాలూ సమాన పరిమాణంలో ఉన్న చతురస్రం (కో. 48; రా. 13).

పజరుకడీ : చూ. పర్యా. చూరుచెక్క[1]. పెంకుటింటి చూరు కింద వేసిన వెడల్పాటి చెక్క. చూ. చిత్రాలు 16.5, 276.11 (కో. 29).

నజ్జు : పర్యా. బొక్కు. మెతక. మెత్తన (రా. 39).

నటంగు : చూ. పర్యా. కొమరగుజ్జు. వెన్నుగాడిని మోసే పెద్దగుజ్జు. చూ. చిత్రం 248.5 (రా. 3).

నట్టిల్లు : (బ. నట్టింట్లు, నట్టిళ్ళు.)పర్యా.అయినిల్లు, ఆయిల్లు, ఎదురిల్లు, గర్భగది, గర్భం¹(2), గర్భనాటుగది, నడిగాలు, నడిమిల్లు, నడింపందిరి, పందిరిమాల, మధ్యగది, మధ్యరంగం, లోగిలి¹(2), లోయిల్లు, ఇంటి మధ్యగది: భాగం. (కో. 12, 15, 27, 32, 33, 37, 39, 40, 42-44, 48-50; తె. 19, 20, 23, 26; రా. 1, 2, 4, 6-8, 11).

నట్టు¹ : (<ఆం. Nut). పర్యా. కప్పు³, కవిలి¹. మర మేకులు బిగించడానికి పనికివచ్చే సాధనం (కో. 1, 23; తె. 1, 4, 5, 12, 13, 31, 41, 43; రా. 2).

నట్టు² : చూ. పర్యా. ఇడిగు. మట్టికుప్ప (రా. 2).

నడక : చూ. రూ. నడవా(1). (కో. 43).

నడమపట్టెరౌతు: (ఐ-రౌతులు). చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటికలను రాళ్లను మధ్యఉంచి సందులు తప్పించి పక్కల మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్ద రాయి. చూ. చిత్రాలు 47, 160.6 (తె. 30).

నడవడి : చూ. రూ. నడవా (1). (తె. 30).

నడవా : (1) ఉ. నడవ. రూ. నడక, నడవటి. పర్యా. అంగణం, గడప(2), గుమ్మం(2), తోక³, పావంచ(2), బాడ, వాని. సింహద్వారానికి ముందున్న అరుగుల మధ్యగా ఉన్న నడిచేదారి. చూ. చిత్రం 26.5 (కో. 46; రా. 2, 8). (2) సింహద్వారానికీ దానికి ఎదురుగా ఉన్న వాకిలికీ మధ్యనున్న నడిచేదారి (కో. 1, 8; రా. 3). (3) బట్టీ దగ్గర నడవడానికి బాగుచేసిన చోటు (కో. 48).

నది : (బ. నట్లు). చూ. పర్యా. తడప. పేనిన నార (కో. 15; తె. 6).

నడికచ్చు : చుట్టింటి లంకె వాసాలను తగిలించే పీట, తామ్రపీట (కో. 38).

నడికొప్పు : ఉ. చకికొప్పు. పర్యా. ఎదగ్గడికొప్పు. మున్నగాడికొప్పు. చూ. చిత్రం 7.5 (కో. 14, 15, 17-19, 21, 32, 38, 42, 44; తె. 1, 2, 14, 23, 24; రా. 1, 7).

నడిగాల : చూ. పర్యా. నడిమడ్డి. నట్టవడిమ (రా. 30).

నడిగాలు : చూ. పర్యా. నట్టిల్లు. ఇంటిమధ్య గది; భాగం (రా. 9).

నడిగోడ : చూ. పర్యా. అడ్డిగోడ. ఇంటిలోపల వెలుపల గదులమధ్య కట్టినగోడ (రా. 31).

నడిజాల : చూ. పర్యా. నడిమచ్చ. వట్టవడిమ (రా. 25).

నడితలం : పచ్చనుంచి ఆరంభించే పరస (తె. 14).

నడిదోల : చూ. పర్యా. వడిమచ్చ. నట్టవడిమ (కో. 48).

నడిపట్టె : చూ. పర్యా. గంధప్పట్టె. తలుపురెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యదిద్ద. చూ. చిత్రం 174.3 (రా. 11).

నడిపించు : క్రి. చూ. పర్యా. బిగించు. తాడు మొదలైన వాటికో గట్టిగాకట్టు (కో. 8).

నడిపోలు : చూ. పర్యా. వడిమచ్చ. వట్టవడిమ (తె. 7).

నడిమద్ది : చూ. రూ. వడిమచ్చ (కో. 43).

నడిమచ్చ : రూ. వడిమద్ది, వడిమిద్ది. పర్యా. నడిగాల, వడిజాల, వడికోల, వడిపోలు. నట్టవడిమ (రా. 21).

నడిమి : విణ. చూ. రూ. నడుమ (కో. 11; తె. 20, 22, 24, 26).

(నడిమి)కుల్ల : పర్యా. అంగణం, అకిలి, ఒరవ, ముంటివాలి, లోగిలి¹(1). చుట్టు భవంతికి మధ్య కప్పు నుంచి వీడుపడేందుకు వీలుగా వేర్పరచిన ఖాళీ. చూ. చిత్రం 19.1 (తె. 21-23, 25).

నడిమికొమిరి : పర్యా. పెద్దకొమ్మె. మేటి. పెనుగర్ర కొమ్మె. పెన్నుగాపినిమోసే కొమ్మ (తె. 18).

నడిమిగోడ : చూ. పర్యా. అడ్డగోడ. ఇంటిలోపల రెండు గదుల మధ్యన కట్టినగోడ (తె. 41).

నడిమిచెక్క : పర్యా. పెంపు3(3). తికిటీ నిలువులను కలిపే అడ్డుచర్ర (తె. 23).

నడిమిద్ది : చూ. రూ. నడిమువ్వ (కో. 37).

నడిమిరాయి : (1) చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నపైన ఇటికలను రాళ్లను మధ్య ఉంచి సందులు తప్పించి పక్కల మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47. 160.6 (తె. 41). (2) బావి గోడలమీద అడ్డంగా వేసిన పొడుగాటి బండరాయి. దీనిమీద కాలు విరిచి సీప్లు తోముతుంటారు (తె. 41).

నడిమిల్లు : చూ. పర్యా. నట్టిల్లు. ఇంటి మధ్యగది భాగం (కో. 2, 11; తె. 41; రా. 24).

నడిమివాసాం : ఉ. నడిమోసాం. పెండెకట్టులో కిందా పైన ఉన్న బద్దల మధ్యనున్న వాసం (తె. 25).

నడిపందిరి : చూ. పర్యా. నట్టిల్లు. ఇంటి మధ్యగది; భాగం (రా. 9).

నడుంగల : ఉ. వచెంగల. విణ. చూ. రూ. నడుమ (కో. 30, 35; తె. 9; రా. 31).

నడుంగాడి : కొట్టాం మధ్యలో ఉన్న గాడి (రా. 31).

నడుమ : ఉ. వతమ, నడుం. విణ. రూ. నడిమి, నడుంగల మధ్యనున్న (కో. 16; తె 1, 3, 15, 19; రా. 14).

నత[1] : లత, తీగ (కో. 6).

నత[2] : చూ. పర్యా. కొమ్మ. చెక్కమీద చెక్కిన తీగ (కో. 8).

వత్తగుల్ల(కైవారం)మెట్టు : పర్యా. ఇరవితంతె, గవ్వమెట్టు, వత్తగుల్ల, చిడీ, వత్తగుల్లసిగిడీ, వంకితి మెట్టు, శంఖంమెట్టు. కింద విశాలంగా పైకి పోనుపోను సన్నగా నుడితిరిగి ఉండే మెట్టు (కో. 19, 25, 29, 32).

నత్తగుల్లచిడీ : చూ. పర్యా. నత్తిగుల్ల(కైవారం)మెట్టు. కింద విశాలంగా పైకి పోనుపోను సన్నగా నుడి తిరిగి ఉండే మెట్టు (కో. 22).

నత్తగుల్లసిగిడీ : చూ. పర్యా. నత్తగుల్ల(కైవారం) మెట్టు. కింద విశాలంగా పైకి పోనుపోను సన్నగా నుడి తిరిగి ఉండే మెట్టు (కో. 18).

నదరివాకిలి : ఎదురువాకిలి (కో. 32).

నదరు[1] : చూ. పర్యా. ఎదురు[1]. అభిముఖం (కో. 14).

నదరు[2] : చూ. పర్యా. చెండు (1). వడంబంగుండును మోసే దారాన్ని పట్టుకొని ఉండే రేకుబిళ్ల. దీని మధ్యలో రంధ్రం ఉంటుంది. చూ. చిత్రం 100.2 (కో. 27).

నదరు[3] : ఇటిక బట్టీమీద పెట్టే దిష్టిబొమ్మ. చూ. చిత్రం 58.5 (తె. 16).

నదరుపట్టె : (1) చూ. పర్యా. చూరుచెక్క[1]. పెంకుటింటి చూరుకిందవేసిన వెడల్పాటి చెక్క. చూ. చిత్రాలు 16.5, 276.11 (తె. 27). (2) పర్యా. చూపుచెక్క, చూపు బద్ద, చేమడచెక్క. గొడుగు బిల్లమీదవేసే లతలు చెక్కిన చెక్క (తె. 29, 41).

నదరుముగరం : (నదరు<హిం. నజర్). చూ. పర్యా. చూపుముగరం. గోడిలో వర్వాజాకు పక్కన కొయ్య స్తంభం (తె. 15).

నంద : చూ. పర్యా. ఓడ[3]. ధాన్యం నిల్వచేసే పెద్ద మట్టి పాత్ర. చూ. చిత్రం 306.1 (కో. 6, 7).

నందగోడ : పునాది లేకుండా భూమట్టంనుంచి పైకి కట్టుక వచ్చిన గోడ. చూ. చిత్రం 306.2 (కో. 15).

నందనా మొదలు : మళ్లీ మొదటికి రావడం (రా. 5).

నప్పు : క్రి. చూ. పర్యా. పొల్చు(1). కుదుర్చు. సరి పోవునట్లు చేయు (కో. 8, 18; తె. 44).

నమిలి : నారనిచ్చే ఒక మొక్క (తె. 44).

నమూనా : చూ. పర్యా. ప్లేను. విధానం, రూపం, పద్ధతి (తె. 34; రా. 32).

నంబరిటికె : పర్యా. జేపిటిక. లెంబరిబెడ్డ. సర్కాపప్రమాణాల ప్రకారం సరైన కొలతల్లో ఉన్న పెద్ద ఇటిక. చూ. చిత్రం 32 (కో. 18, 32; తె. 4, 28).

నంబరుజల్లెడ : సిమెంటులో కలపదగిన ఇసకను రాళ్ల మొదలైన వాటినుంచి వేరుచేయడానికి వాడే ఇసకజల్లెడ. చదరపంగుళానికి ఎన్ని రంధ్రాలుంటాయో వాటి సంఖ్యను బట్టి ఈజల్లెడకు పేరు వస్తుంది. ఉదా. ఎనిమిదోనెంబరు జల్లెడ అంటే అంగుళానికి 8 రంధ్రాలున్నవని అర్థం (తె. 30).

నయగారంగుండు : సున్నం, సిమెంటు, పూతలకు నున్న బరచడానికి వాడే రాయి (రా. 1).

నయంచెక్క : చూ. పర్యా. చెక్కతాపి. కొయ్యలోచేసిన తాపి. గరుకుగా ఉన్నచోట్లను చదరంచేయడానికి వాడేది. చూ. చిత్రం 92 (రా. 17).

నయము : చూ పర్యా. మెరుగు¹(1). మెరిసేపూత (రా. 16, 19, 22, 30).

నయమురాయి : (బ. -రాళ్లు). చూ. పర్యా. అరవై నెంబరు రాయి. కఠినశిలల ఉపరితలాన్ని అరగదీసి మెరుగుపెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైన పేరు. ఈ జాతి శిలలను 'సానరాళ్లు' లేక 'ఒరవిడి రాళ్లు' *(Abrasives)* అంటారు. వాటిలో ఒక రకమైన వీన్ని 'ఏమెరీ' (Emery) అంటారు. చిన్నచిన్న అణువులు సంఘటితపడి ఏర్పడే ఈఖనిజంలో మేగ్నటైట్ (చూ.కండెరాయి) హేమటైట్ (చూ. ఇవపరాయి) ఖనిజాలతో కలసి 'కోరండం' *(Corundum, Aluminum oxide* Al_2O_3) అనే ఖనిజం ప్రధాన భాగంగా ఉంటుంది. ఈ ఖనిజశిలను పొడిచేసి మెరుగు పెట్టడానికి వాడుతారు. దీని ఛన్నె సాధారణంగా బూడిద రంగు కలిసిన నలుపుగాను, కాఠిన్యం వజ్రంకన్నా కొంచెం తక్కువ (= 9) గాను ఉంటాయి. ఎరుపు, పసుపు మొదలైన చిత్రవర్ణాలతో పారదర్శకంగా ఉండే ఈఖనిజభేదాలను ఆభరణాలలో వాడుతారు. ఉదా: ఇంద్రనీలం(Sapphire), కెంపు(Ruby) మొ. (రా. 15).

నయ్యి : పర్యా. పోగు¹(2). పెండుపుప్పి (తె. 11).

నరుకు : క్రి. కత్తిలాంటి వాడిమీద రాట్టు (కో. 8, 9).

నరుకుడురాయి : చూ. పర్యా. కంచెపాపిరాయి. కట్టుబడికిగాని, నేలపై పరవడానికిగాని, పూదోటలూ నిలపడానికిగాని, వాడే చెక్కిన లేక చదిచిన రాయి (కో. 31).

నర్మద : ఉ. వర్మాద. రూ. నర్వాద. చూ. పర్యా. మడతబండు. రెక్కలు తెరచుకోడానికి, మూసుకోడానికి వీలుగా కిటుకులను పట్టిఉంచే రెండురెక్కల పరికరం. చూ. చిత్రం 194.2 (తె. 11, 38, 43; రా. 25,29).

నర్వా : చూ. పర్యా. దిగుడుబావి. నీళ్లకోసం దిగడానికి మెట్లుపెట్టిన బావి. చూ. చిత్రం 297 (రా. 31).

నర్వాద : చూ. రూ. నర్మద (తె. 40).

నలికం¹ : (1) రాతిస్తంభాల మట్టను చెక్కేతీరు, చెక్కుపు. చూ. చిత్రం 224.3 (కో. 11). (2) పర్యా. వంపు¹. ఆర్చీకి పెక్కినవచ్చే పొడుపు వెలుపలిభాగం (కో.31). (3) స్తంభానికి పైన మూలానికి కింద వగిషీగాచేసిన చట్టు చివి పనిలో, కొన వాలుగాఉంటేట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం (తె. 16).

నలికం² : చూ. పర్యా. కాటు¹(2). పెద్దరాతిబండలనుంచి పొరలుపొరలుగా రాతి పలకలను వేరుచేయడానికి కొలత ప్రకారం పగలగొట్టడానికి,గుర్తుగా గీసిన గీత (కో.13).

నలితం : స్తంభానికి పైన మూలానికి కింద నగిషీగా చేసిన కట్టుబడి పనిలో, కొన చదునుగా ఉంటేట్లు, కట్టిన సన్నటి పొడుగాటి ఉబ్బెత్తు భాగం (తె. 41).

నలుపు : ఉ. నులుపు. పర్యా. కావు². పర్ణపట్టికలోని మూడోవన్నె (కో. 16, 28, 30; తె. 7, 14, 15; రా. 7).

నలుపుకాల్పు : చూ. పర్యా. పచ్చకాల్పు. ఇటిక పెంకు మొదలైనవి కాలీకాలనుండా ఉండటం (కో. 27).

నలుపురౌతు : చూ. పర్యా. కార్రాయి. నల్లరంగుగల రాయి (తె. 16).

నలుపులు : ప. నల్లగింజలు; మినుములు, పెసలు మొదలైనవి (కో. 18).

వల్చదరం : చూ. పర్యా. చచ్చౌకం. నాలుగు భుజాలు సమాన పరిమాణంలో ఉన్న చతురస్రం (కో. 37, 42, 44).

పల్లీగ : (నల్ల+తీగ). ఇది మెట్టనేలల్లో పెరిగే చిన్న ఆకుల కలుపు మొక్క. తీగెలాగా నేలపై పాకుతుంది. అంతా దట్టమైన నూగు ఉంటుంది. తీగె చాలా గట్టి కాబట్టి పెండెకట్టుకు ఉపయోగపడుతుంది. చువ్వ గుమ్మిల అల్లకానికి పనికివస్తుంది. దీన్నే 'కొరంపాల', 'పాలతీగ' అనికూడా పిలుస్తారు. *Derris scandens*, W. I., *Apocymum linnoeus* or *frutescens*, Kon., *Echites frutescens*, R., Roxb., *Ichnocarpus frutescens*, Man., *Ipomea, hispida*. R. & S., *Ceropegia bulbosa*, W. I., *Leptadenia reticulata*, Br., *Nerium reticulatum*, R., Roxb. (రా. 1).

వల్రాయి : (1) చూ. పర్యా. ఎర్రరాయి3. వన్నెలో నిర్మాణంలో భిన్నలక్షణాలుగల ఖనిజపట్టికలతో ఏర్పడ్డ మిశ్రశిల యిది. దీనివి 'నీస్' (*Gneiss*) అని సాంకేతికంగా పిలుస్తారు. దీని పట్టికలు Bands) కొన్నింటిలో పెల్‌స్పార్ (చూ. గుంటురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి) ఎక్కువగాను, కొన్నింటిలో హారన్‌బ్లెండు (చూ. వల్లపాలిమ్‌రాయి), మైకాలు ఎక్కువగాను ఉంటాయి. వీన్ని నిర్మాణద్రవ్యంగా వాడుతున్నారు (రా. 8). (2) (న.—రాళ్లు). రాతిచారరావి రాయి (రా. 8).

వల్రౌతు : (ప.—రౌటు). ఉ. వల్లరౌటు. చూ. పర్యా. కార్రాయి. వల్లరంగుగల రాయి (తె. 22, 26, 27, 33, 34).

వల్లగంచురాయి : చూ. పర్యా. గంచురాయి2. ఇది దక్షిణాపథకదేశంలో లభ్యమయ్యే 'పేలుడురాయి' (Igneous rocks) జాతికి చెందిన వల్లరాయి. అధికంగా లోహమ్మజనితం (Iron oxide) తో కలిసిన మెగ్నీషియా, సున్నం (Calcium) వంటి ద్రవ్యాలతో ఏర్పడిన కఠినశిల ఇది. దెబ్బతగిలినప్పుడు మోగుతుంది. పెరాగ్జినైట్లవంటి మూలశిలాభేదాలు (Ultra-basic rock types)గల ఈజాతి రాతిని 'చార్నకైట్' (*Charnockite*) అని సాంకేతికంగా పిలుస్తారు. బరంతులు నింపడానికి, పునాదులు గట్టిపరచడానికి, రోడ్లు వేయడానికి ఈ రాళ్లను ముఖ్యంగా వాడ్తారు (రా. 30).

నల్లకాల్వ : చూ. పర్యా. పచ్చికాల్వ. ఇటీక మొదలైనవి కాలీకాలకుండా ఉండటం (కో. 9).

నల్లగిరి : ఒకరకం గడ్డి. పూరిళ్లకప్పుకు పనికివస్తుంది (కో. 25).

నల్లగుట్టరాయి : చూ. పర్యా. నల్లరాయి4, నల్లరౌతు. సాంకేతికంగా 'గ్రేబ్రో' (*Gabbro*) అని పిలవబడే ఈ ఖనిజశిల బరకగా ఉండే కణాలుగల ఒక రకం పేలుడురాయి (Igneous rock). 'ఇది లేబ్రడొరైట్' (Labrodorite : నీలం, ఆకుపచ్చ రంగుల్లో ప్రకాశవంతంగా మెరిసే ఒక ఖనిజం, 'అగైట్' (Augite : ముదురాకుపచ్చ, నలుపు రంగులలో ఉండే ఒక సిలికేట్ ఖనిజం)లతో కలిసి, పెల్‌స్పార్ (చూ. గుంటురాయి) ఎక్కువ పాళ్లల్లో ఉన్న ఒక శిలాభేదం. నిర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నది (రా. 23).

నల్లగుండు : (ప.—గుండ్లు). చూ. పర్యా. ఎర్రమొరం (రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium Spar, Carbonate of lime, Lime stone : $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్న రూపాల్లో, భిన్న లక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలోని క్షీణమైన జీవరాశుల శిథిల శరీర భాగాల్లోఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాప పీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగామారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble : చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత స్వభావ లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. 'పెల్‌స్పార్' కాఠిన్యంలో సగం మాత్రమే (=3) వీనికుంది. జిగటగా ఉండే

ఈరాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైన తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎఱుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను, దొరుకుతుంది. ఈశిలా జాతికి చెందిన చాలారకాలు ఇట్ల కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం, ఈ రాతి జాతికి చెందినవే (రా. 21).

నల్లచవుడు : ఉ. -సవుడు. ఆక్కడిక్కడ నల్లరంగుగల చవిటినేల (రా. 30).

నల్లజలపరాయి : ఉ. నల్లజనపరాయి, నల్లజిలపరాయి, నల్లసనపురాయి. చూ. పర్యా. ఎఱ్ఱకంచురాయి. భూమి ఉపరితలంమీద, సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*) అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈజాతి పేలుడురాయి (Igneous rock) ఫెల్‌స్పార్ (చూ. గుండురాయి), క్వార్జ్ (చూ. కవికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా(Mica) బదులు హారన్‌బ్లెండ్ (చూ. నల్లపాలిష్‌రాయి)కనిపిస్తుంది. 'అపటైట్' (Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్ (Rutile) వంటి ఇతర ఖనిజాలుగూడా కొద్దిపాళ్లలో కలిసి ఉంటాయి. ఈజాతిరాళ్లు పర్వతశ్రేణుల మధ్య భాగాల్లో పొదుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగా ఉండే ఈ కఠిన శిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాతిరంగు నలుపు (కో. 4, 8, 9; తె. 4).

నల్లజీడి : జీడి(చూ.)జాతికిచెందిన ఒకచెట్టు. దృష్టిదోషం పోగొట్టడానికి దీన్ని ద్వారానికి కట్టారు (తె. 7).

నల్లతుమ్మ : తుమ్మలో ఒకరకం చెట్టు. తెల్లగా పొడుగ్గా ఉండే ముళ్లు, నీటిలావారిన వల్లటి బెరడు, పసుపుపచ్చ పూరేకుల ముళ్లచెట్టు. The Babul, *Acacia arabica*, Willd., *Mimosa arabica*, Lamarcku, Roxb. (కో. 49).

నల్లపాలిష్‌రాయి : చూ. పర్యా. ఎఱ్ఱరాయి2. అణువుటి తంగాగాని, బండలుగాగాని, కిత్తుల్లాగా పొడుగ్గా ఉండే చీలికలుగాగాని, దొరికే ఈరాయి గ్రేనైట్(Granite చూ. ఎఱ్ఱకంచురాయి) 'డయొరైట్' (Diorite : చూ. నల్లరాయి), మొదలైన పేలుడురాళ్ల (Igneous rocks) ప్రాథమిక ద్రవ్యంగాకూడా లభిస్తుంది. పాంకేతికంగా 'హారన్‌బ్లెండ్' (Hornblende) అవడంచేత ఈరాయి సోడియంతో కలిసి అల్యూమినం, కాల్షియం, మెగ్నీషియం, ఇనుముల సిలికేటు. 'డోలిరైట్' (Dolerite : చూ. కొండరాయి) భూజఠిల తీవ్ర తాపపీడనాదులవల్ల ఈ మిశ్రశిలగా పరిణమిస్తుంది. గచ్చును, పసుపుపురాళ్లను, సునుపు చేయడానికి ఈ రాళ్ళని వాడుతున్నాడు. ఇది వల్లగాను, ఆకుపచ్చ కలిసిన పలుపురంగులోను దొరుకుతుంది (రా. 8).

నల్లబండ1 : చూ. పర్యా. ఎఱ్ఱరాయి2. ఇది సున్నపు మట్టురాయి.(Calcerous sedimentary rock) 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టపడి, చక్కని ఆకారంపొంది ఈ 'చలవరాయి' (Marble) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, నున్నగాఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడేరకం (Statuary marble) ఒకటి పొడలు పొడిపొడిగా, మచ్చలు మచ్చలుగా ఉండేరకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కోరంగులో ఉండి అలంకరణ సామాగ్రిగా వాడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈ రాళ్లలో ఉన్నాయి. గృహ నిర్మాణానికి, అలంకరణకు, ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరచడానికి, కొన్ని చోట్ల ఇంటిగోడలకుకూడా, ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో పిలవడంకూడా కద్దు. ఉదా. కడప బండ (తె. 3, 5; రా. 25).

నల్లబండ²: చూ. ఏలకరాయి(1), పాదరాయి(2). బిగుసుమట్టి (Clay). 'షేల్' (Shale: చూ. నాపరాయి). తీవ్రమైన ఒత్తిడికి లోనుకాగా ఏర్పడివ ఈ మట్టిరాయి (Sedimentary rock) సహజాంతరంగాఉండే పీటల వెంటనే పగులిస్తుంది. సాంకేతికంగా 'స్లేట్' (Slate) అనబడే ఈరాతి పల్చని పొరలను పలకలుగాను ఇంటికప్పుపురాయిగాను వాడుతున్నారు. ఇది సాధారణంగా బూడిదరంగు, నలుపురంగుల్లోను అప్పుడప్పుడు గోధుమరంగుల్లోను దొరుకుతుంది. ఇది మెత్తగా నున్నగా ఉండే పాలిష్ తీసుకుంటుంది. ఇది పల్లపిరాయి (రా. 29).

నల్లబల్ల : చూ. పర్యా. కలంపుతూపు. కాలుతున్న బిట్టీ పొయ్యిలోవి ఊడసు లాగడానికి వాడే కడ్డీ (కో. 8).

నల్లబేరురాయి : (బి.-రాల్లు). చూ. పర్యా. ఎర్రమొరం (రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone : $CaCO_3$) అనబడేఈశిలాజాతి భిన్నరూపాల్లో భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కాల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈరకం రాయిగామారి, తర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'పలవరాయి' (Marble: చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధతను, స్ఫటిక లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్‌స్పార్ కాఠిన్యంలో వర్ణం (= శి) మాత్రమే దీనిదున్నది. జిగటగా ఉండే ఈరాతి రకాలను కాల్చి పిమెంటును, గుల్లగా ఉండే రకాలనుకాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతిరకాలు, గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికి వస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాలతో కలిసి ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లో దొరుకుతుంది. ఈశిలాజాతికి చెందిన అనేకరకాలు ఇళ్లు కట్టడం లోను, రోడ్లు వేయడంలోను, అలంకరణ సామాగ్రి

గాను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం ఈరాతి జాతికి చెందినవే (రా. 15).

నల్లమట్టి : పర్యా. నల్లమన్ను, నల్లరేగడి. బాగా నల్లగా ఉండే రేగడి (కో. 4, 5, 15, 28, 30, 32, 44, 46, 47, 50; తె. 7, 8, 11, 13, 17, 23, 24, 35; రా. 16, 21-23).

నల్లమద్ది : చూ. పర్యా. ఇనమద్ది. మద్దిజాతికిచెందిన ఒక చెట్టు. దీని కలప నిర్మాణద్రవ్యంగా మంచివాడుకలో ఉన్నది. Iron wood, Laurel, *Terminalia coriacea*, *T tomentosa*, *T typica*, Man. (కో. 13, 24; తె. 3, 4, 6, 8, 9, 11, 13-15, 38-41, 43).

నల్లమందు : చూ. పర్యా. మందు¹. రాళ్లను పగల గొట్టడానికి వాడే పేలుడుద్రవ్యం(కో.38,43: రా 8,9).

నల్లమన్ను : చూ. పర్యా. నల్లమట్టి. బాగా నల్లగా ఉండే రేగడి (కో. 25; తె. 10, 19, 26-28, 36, 40,44; రా. 15).

నల్లమాను : చూ. పర్యా. ఇబ్బిళి. అడవుల్లో పెరిగే మహావృక్షాల్లో ఇదొకటి. దీనిబోదె సాధారణంగా వంకరగా పెరుగుతుంది. నిటారుగాను, చాలాలావుగాను ఉండేబోదె చాలాఎత్తు పెరుగుతుంది. బోదెమధ్యభాగంలో ఉండే కొయ్య గృహసామాగ్రిని తయారుచేయడానికి సర్వత్రా ఉపయోగపడుతుంది. దీని రంగు ఆకుపచ్చగానో, ఆకుపచ్చదాలుగా ఉండే నలుపుగానో ఉండి భిన్నదిశలకు వ్యాపించే లేతరంగు గీతలలో నిండి ఉంటుంది. కలప చాలా బరువుగా ఉండి నీటిలో మునుగుతుంది. మెత్తగా ఉండే మంచి మెరుగు తీసుకుంటుంది. తలుపులు, పర్వాజాలు చేయడానికి, బల్లలు కుర్చీలవంటి ఉపకరణాలు చేయడానికి, ఈచెట్టు కలప ఉత్తమం. వీన్నే ఇబ్బెడ, ఇరుగుడు, చిట్టేగి, చేవ, జిట్టగి, జిట్టగిసి, జిట్టిగి, జిట్టేగి మొదలైన పేర్లతో భిన్నప్రాంతాల్లో పిలుస్తారు. Black wood. (Indian) Rose wood, *Dalbergia latifolia*, Lush., Roxb. (తె. 41).

నల్లమామిడి : మామిడి(చూ.) జాతికిచెందిన ఒకానొక చెట్టు. దళ్లు కట్టడానికి, తెంపకట్టుటకు, పనికివచ్చే చెట్టు (కో. 25).

నల్లముట్టు : చూ. పర్యా. చిల్లెం. ముదరగాలి నల్లబడిన ఇటిక (కో. 18).

నల్లమెటల్(రాయి) : (మెటల్ < ఆం. Metal). ఇది పొరలుపొరలుగా ఉండే ఒక రకం వేలుపురాయి (Igneous rock). ట్రైప్' (Trap, Trap rock or stone) అని సాంకేతికంగా పిలవబడే ఈ రాయి (అగ్నివర్వతాల్లోనుంచి ప్రవహించిన లావాద్రవమో, పొడుచుకొని వచ్చిన శిలాఖండమో అయిన) 'బసాల్ట్' (Basalt) రాతికి రూపాంతరం. కఠినమైన ఈరాతిని ఇళ్ల కట్టడానికి, రోళ్ల వేయడానికి వాడుతున్నారు (కో. 18).

నల్లరాగిడి : చూ. రూ. నల్లరేగడి (కో. 26).

నల్లరాతినార్రాయి : (నల్ల-రాతినార + రాయి) చూ. పర్యా. పచ్చరాతినారరాయి, పచ్చరాయి, మొటువురాయి. నారగా అఘటితంగా బండలుగా చాలాచోట్ల దొరికే ఈ ఖనిజ శిలను సాంకేతికంగా 'సర్పెంటీన్' (Serpentine) అని పిలుస్తారు. ఇది లేతచిలకపచ్చరంగునుంచి దాదాపు వల్లగాఉండే చాలా చాయల్లో సాధారణంగాను, ఎరుపు పసుపుపచ్చ గోదుమరంగుల్లో కొన్ని సమయాల్లోను లభిస్తుంది. బండలుగా దొరికే ఈరాయి రకాల్లో తరచుగా ఎరుపు, తెలుపు, నలుపు మచ్చలుగాని చారలుగాని ఉంటాయి. తెల్లగానో, ఆరుపచ్చ గోదుమరంగు నీడల్లోనో ఉండే 'రాతినార' (Asbestos) ఈరాతిపొరల మధ్య కొరుకుపోతుంది. ఇళ్ళ కట్టుబడికి, లోపలిభాగాలను అలంకరించడానికేగాక పాత్రలు, చిమ్నీలు తయారు చెయ్యడానికి కూడా కత్తితో తెగే ఈమెత్తని రాతివి ఉపయోగిస్తారు. కేవలం వర్ణభేదాలనుబట్టి మాత్రమే ఈ జాతికి భిన్న నామధేయాలు ఒకే ప్రాంతంలో వచ్చాయి (రా. 8).

నల్లరాయి[1] : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠినశిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (Granite) అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి వేలుపు రాయి (Igneous rock) ఫెల్స్పార్ (చూ. గుండు రాయి), కార్క్(చూ. కటికరాయి), మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. దీనిలో మొదటి భాగం ఎక్కువపాళ్ళలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా(Mica)కు బదులు హార్నబ్లెండ్ (చూ. నల్లపాలిష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్ (apatite), జిర్కాన్ (Zircon) రూటైల్(Rutile)వంటి ఇతర ఖనిజాలుకూడా కొద్ది పాళ్లలో కలిసి ఉంటాయి. ఈ జాడరాళ్లు పర్వతశ్రేణుల మధ్యభాగాల్లో పాకుచుకొనివచ్చి గండశిలలాగా కనిపిస్తాయి. వస్త్రాల నిర్మాణక్రమంలో అనేక విధాలుగా ఉండే ఈకఠినశిలలు సరోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (కో. 2, 11; రా. 28, 31).

నల్లరాయి[2] : ఉ. నల్రాయి. చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపుమట్టిరాయి (Calcerous Sedimentary rock) 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణ పీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, కిట్టపిట్ట, చక్కనివిలాకారం పొంది, ఈ 'చలవరాయి' (Marble) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా సున్నగాఉంటి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే పరికరం (Statuary marb.) ఒకటి, పొడలు పొడలు, మచ్చలుమచ్చలుగా ఉండే రకం(Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉంటి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈ రాను కున్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు, ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి కొప్పిచోట్ల ఇంటికప్పుకు గూడా, ఈ రాతివి వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో పిలవటం కద్దు. ఉదా. కడపటింత. ఇది బూడిద మురుపు రంగు, నల్లరంగుల్లో ఉన్న రాయి. (రా. 8, 13, 16-18, 28).

నల్లరాయి[3] : ఇది చాలా లోతున ఉండే ఒకరకం వేలుపు రాయి(Igneous rock). ఫెల్స్పార్ (చూ. కండె రాయి), హార్నబ్లెండ్ (చూ. నల్లపాలిష్‌రాయి) లు ప్రధానంగా కలిసి ఏర్పడిన ఈ రాతిని 'డయొరైట్'

(*Diorite*) అని సాంకేతికంగా పిలుస్తారు. నిర్మాణ ద్రవ్యంగా ఈ రాయి చాలాకాలం మన్నుతుంది (రా.27).

నల్లరాయి4 : ఉ.నల్రాయి.చూ పర్యా నల్లగుట్టరాయి. సాంకేతికంగా 'గేబ్రో' (*Gabbro*) అని పిలవబడే కణాలుగల ఒకరకం పేలుడురాయి (Igneous rock) ఇది 'లేబ్రొడొరైట్' (Labrodorite: నీలం ఆకుపచ్చ రంగుల్లో ప్రకాశవంతంగా మెరిసే ఖనిజం), 'అగైట్' (Augite: మదురాకుపచ్చ, నలుపురంగుల్లో ఉండే ఒక సిలికేట్ ఖనిజం) లతో కలిసి, ఫెల్‌స్పార్ (చూ. గుండురాయి) ఎక్కువపాళ్ళల్లో ఉన్న ఒక శిలాభేదం. నిర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నది (కో. 36; తె 28, 36, 43; రా 1, 2, 4).

నల్లరాయి5 : చూ. పర్యా. కంచురాయి2. ఇది దక్షిణ భారత దేశంలో లభ్యమయే 'పేలుడురాళ్ల' (Igneous rock) జాతికి చెందిన నల్లనిరాయి. అధిక లోహామ్లజనితం (Iron oxide)లో కలిసిన మెగ్నీషియా, సున్నం (Calcium) వంటి ద్రవ్యాలతో ఏర్పడిన కఠినశిల ఇది. దెబ్బ తగిలినప్పుడు మోగుతుంది. పెరాగ్నైట్ల వంటి మూలశిలాభేదాలు (Ultrabasic rock types) కల ఈజాతిరాయిని 'చార్నకైట్' (*Charnockite*) అని సాంకేతికంగా పిలుస్తారు. బిరంతులు నింపడానికి పునాదులను గట్టిపరచడానికి, రోడ్లు వేయడానికి ఈ రాళ్ళను ముఖ్యంగా వాడ్తారు. (తె. 7).

నల్లరాయి6 : ఉ. నల్రాయి.చూ.పర్యా.ఎర్ర మొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite* Calcium spar, Carbonate of lime, Lime stone $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాంతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంతో వికృతమైన జీవరాశుల శిథిలశరీరభాగాల్లోఉన్న 'కాల్సైట్' అనబడే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈ రకం రాయిగా మారి, తర్వాత దీనికణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble: చూ. ఎర్రరాయి) గా పరిణమిస్తుంది. రకరకాలగా ఉండే ఈరాయి శుద్ధతను, స్వాభావ లక్షణాంనుబట్టి భిన్న ప్రయోజనాలపు ఉపయోగపడుతుంది. ఫెల్‌స్పార్ కాఠిన్యంలో వజ్రం మాత్రమే

(= 3) దీనికున్నది. బిగటుగా ఉండే ఈరాతి రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగు పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎఱుపు, గోదుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన రకాలు ఇళ్ల కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణ సామాగ్రిగాను, ఎక్కువ వాడుకలో ఉన్నాయి. సుద్ద,సున్నం ఈరాలిజాతికి చెందినవే. ఈరాతిరంగు కాఫీనలుపు. విగ్రహాలు చెక్కడానికి ఆలయద్వారాదులకు ఈరాతిని వాడుతున్నారు. (కో. 1; రా. 7, 10, 12, 15, 19, 20).

నల్లరాయి7 : (1) ఉ. నల్రాయి. చూ. పర్యా. కండెరాయి. ఇది మేగ్నటైట్ (Magnetite, Magnetic iron ore : Fe_3O_4) అని సాంకేతికకగా పిలవబడే నల్లని ఇనుపఖనిజంతో కలిసిన క్వార్జ్‌రాయి భేదం (*Quartz Magnetite*) చూ. కనికరాయి (కో. 31, 32; తె. 1, 5; రా. 7). (2) ఉ. నల్రాయి. చూ. పర్యా. కొల్రాయి. నల్లరంగు గల రాయి (కో. 37, 38, 48, 49; తె. 3, 7, 30).

నల్లరేగడి : ఉ.-రేగడి,-రేవడి. రూ. నల్లరాగిడి. చూ. పర్యా. నల్లమట్టి. బాగా నల్లగా ఉండే రేగడి (కో. 3, 19, 23; తె. 1, 39).

నల్లరౌతు1 : చూ. పర్యా. నల్లగుట్టరాయి. సాంకేతికంగా 'గేబ్రో' (*Gabbro*) అని పిలవబడే ఈఖనిజ శిలవరకగా ఉండే కణాలుగల ఒకరకం పేలుడురాయి (Igneous rock). ఇది 'లేబ్రొడొరైట్' (Labrodorite: నీలం ఆకుపచ్చ రంగులో ప్రకాశవంతంగా మెరిసే ఒకఖనిజం), 'అగైట్' (Augite: మదురాకుపచ్చ, నలుపురంగుల్లో ఉండే ఒక సిలికేట్ ఖనిజం)లతో కలిసి, ఫెల్‌స్పార్ (చూ. గుండురాయి) ఎక్కువపాళ్ళల్లో ఉన్న ఒక శిలాభేదం. నిర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నది. (తె. 15).

నల్లరాతు[2]: చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద, సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠిన శిలను సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*)అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈజాతి పేలుడు రాయి (Igneous rock). ఫెల్‌స్పార్(చూ. గుండు రాయి), క్వార్జ్(చూ. కనికరాయి), మైకాల కలయిక వల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా(Mica)కు బదులుగా హారన్‌బ్లండ్ (చూ. వల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. అపటైట్(Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్(Rutile) వంటి ఇతర ఖనిజాలు కూడా కొద్దిపాళ్లలో కలిసి ఉంటాయి. ఈజాతి రాళ్లు పర్వతశ్రేణుల మధ్యభాగాల్లో పొదుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణక్రమంలో అనేక విధాలుగా ఉండే ఈకఠినశిలలు సరోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (తె. 24).

నల్లరాతు[3]: చూ. పర్యా. కండెరాయి. ఇది 'మేగ్నటైట్' (Magnetite, Magnetic iron ore : Fe_3O_4) సాంకేతికంగా పిలవబడే నల్లని ఇనప ఖనిజంలో కలిసిన క్వార్జురాయిభేదం (*Quartz magnetite*) చూ. కనికరాయి (తె. 31).

నల్లసరంగుండు: గుండ్రటి గ్రేనైట్‌రాయి. చిల్చవలసిన బండలమీద దీన్ని ఎత్తిపడవేస్తారు (తె. 16).

నల్లి: చూ. పర్యా. గోవ[2]. పేనునినార (తె. 13).

నల్లికంగూడు: చూ. పర్యా. కాక్నీసుగూడు. వగిషీపని చేసినగూడు. చూ. చిత్రం 216 (కో. 39).

నల్లు: చూ. పర్యా. మెల్లి(1). చూరు కుట్టుకు వాడే మెలిబెట్టిన ఆకు, ఆకుచువ్వ (కో. 4, 5).

నల్లె: చూ. పర్యా. మడతబందు. రెక్కలు తెరుచుకోడానికి మూసుకోడానికి వీలుగా కమ్మీలను పట్టిఉంచే రెండు రెక్కల పరికరం. చూ. చిత్రం 194.2 (కో.26, 29; తె. 5, 7, 9 29).

నళితం: పర్యా. బెండ్‌కాక్నీసు. స్తంభానికి మైవ, దూలానికి కింద నగిషీగా చేసిన కట్టుబడివనిలో, కొన 'C' ఆకారం ఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తు భాగం (తె. 36).

నవదినుసులు: చూ. పర్యా. నవధాన్యాలు. పూజకు వాడే రకరకాల గింజలు; అనుములు, ఉలవలు, గోధుమలు, నువ్వులు, పెసలు, మినుములు, వట్లు, వెవగలు (కో. 13).

నవధాన్యాలు: ది. ఉ. నవధాన్యాలు, నవదానేలు, నవదాన్యాలు. పర్యా. నవదినుసులు. పూజకు వాడే రకరకాల గింజలు. అనుములు, ఉలవలు, కందులు, గోధుమలు, నువ్వులు, పెసలు, మినుములు, వట్లు, వెవగలు (కో. 1, 14, 18, 21, 22, 24; తె. 1, 3, 7, 36; రా. 3).

నసక్కం: చూ. పర్యా. కిస్తీ. పక్కలు పల్లంగా మధ్య ఎత్తుగా ఉండే కిటికీ తలుపు రెక్కలమీది రెక్కపెప్పని గల భాగం (కో. 21).

నసక్కంతలుపు: చూ. పర్యా. కిస్తీతలుపు. అంచులు వాలుగా వరికి, మధ్యభాగం చదునుగా ఉంచి, తయారు చేసిన రెక్కలను చట్రంలో బిగించిన తలుపు (కో. 21).

నస్కు: ఇంకా చీకటిగా ఉన్న తెల్లవారుజాము (తె. 44).

నాకిచ్చు: క్రి. చూ. పర్యా. అలుకు. చిద్దు, పూయు (తె. 41).

నాగప్పలపండగ: పర్యా. నాగలమాస, నాగులచవితి. నాగచతుర్థి (రా. 18).

నాగలమాస: చూ. పర్యా. నాగప్పలపండగ. నాగచతుర్థి (రా. 23).

నాగలికుయ్యా: చూ. పర్యా. విడ్డాకిపీట. నిట్రాపు చివర నాటిన నాగలిదుంప రూపంలో చెక్కివపీట (తె. 17).

నాగలిపాపి: చూ. పర్యా. విడ్డాకిపీట. నిట్రాపు చివర నాటిన నాగలిదుంప రూపంలో చెక్కిన పీట (తె. 27).

నాగవాసం[1]: ఉ. నాగోసం. (ది. నాగోపాలి). పర్యా. కొక్కిం[1](2), కొంకె[1], కొండె[1], నాగపరం, విగ్గి[2]. గొళ్లెం తగిలించడానికి వీలుగా దర్వాజా కమ్మీలో

బిగించిన ఇనుపకొక్కెం.చూ.చిత్రం 192.4 (కో. 2,21; 22, 24, 26, 29, 32, 35, 38, 39, 46, 48, 49; తె. 1, 4–9, 11, 13, 15, 25, 27, 29, 30,-34–38, 40, 41, 43; రా. 15–17, 21, 22, 28–30).

నాగవాసం² : (1). ఉ. నాగోసం. పక్కబిగువు మీదుగా మూలలకు పోతూ తట్టుబిగువులకు బిగింపబడిన వాసం (కో. 38) (2) చూ. పర్యా. ఉత్తరాని. దర్వాజా పట్రపు పైకమ్మి. చూ. చిత్రం 173.6 (రా. 23).

నాగసరం : చూ. పర్యా. నాగవాసం¹. గొళ్ళెం తగిలించడానికి వీలుగా దర్వాజా కమ్మిలో బిగించిన ఇనపకొక్కెం. చూ. చిత్రం 192.4 (కో. 1).

నాగు : క్రి. చూ. పర్యా. పెరుకు పైకిలాగు (కో. 16).

నాగుతుండు : సున్నపురాయి కాల్చిన లేక కొట్టిచూడ బూడికి వాడే పొడుగాటి కొయ్యముక్క (తె. 44).

నాగురు : చలికాలంలో పుష్పించే సువాసన గల ఆకులున్న చెట్టు. బెరడు లేతబూడిదరంగులో పగుళ్లువారి ఉంటుంది. కొయ్యను దప్ప కట్టడానికి, కంపను ఇంటి కప్పుమీద పరవడానికి ఉపయోగిస్తారు. ఉత్తరకోస్తా కొండనేలల్లో బాగా పెరుగుతుంది. 'నాగురు, నాగిని, నావుసు, నాపువ, గొల్లజిడ్డు' మొదలైన పేర్లతో కూడా దీన్ని పిలుస్తారు. *Premna integrifolia*, Man; *P. tomentosa*, Roxb., Willd. (తె. 13).

నాగులచవితి : చూ. పర్యా. నాగప్పలపండగ. నాగచతుర్థి (రా. 16).

నాగులజిడ్డ : పుడిగాప్పులతో వచ్చే గాలివాన (రా. 20).

నాచు : ఉ. నాసు. పర్యా. పాకుర. నీటిలో పెరిగే పొడుగాటి ఆకులు గల కలుపుమొక్క. దీనికి కాడలుండవు. ఇంబీకప్పుకు వాడుతారు. Water weeds, *Blyxa octandra*, Pl; *Vallisneria octandra*, Roxb. (కో. 4; తె. 13–15, 30, 34, 43).

నాజూకు : చూ. పర్యా. సోకు. చక్కదనం (కో. 13).

నాటు¹ : క్రి.(1). చూ. పర్యా ఒత్తు.(తారసరాతి)కప్పు వేయు (తె. 8). (2) చూ. పర్యా. కుచ్చు¹ ప్రవేశ పెట్టు. పాతు (తె. 13).

నాటు² : (1) చూ.పర్యా. తనాబీ. కొయ్యడూలం (తె.27). (2) చూ. పర్యా. గానిగకట్టె. గానుగరాతిని తగిలించే కొయ్యడూలం. చూ. చిత్రం 54.2 (రా. 13).

నాటు³ : చూ. పర్యా. తొక్కుడు¹. గోడకట్టేటప్పుడే ముమ్మందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు పేర్చిన పెచ్చురాయి. చూ.చిత్రం 159.5 (తె. 18, 20).

నాటు⁴ : చూ. పర్యా. కంత¹. చిన్నబొక్క (కో. 41).

నాటు⁵ : గుర్తు (తె. 1).

నాటు⁶ : చూ. పర్యా. గూడ³. పచ్చి ఇటుకలను బట్టీలో నిలువుగా పేర్చిన పేర్పు (రా. 15).

నాటు(కర్ర) : పర్యా. ఒని, గడకొయ్య, గవగాలు, గడిగొయ్య, గాతకొయ్య(2). గుజ్జు², గుడికర్ర¹, గూటం⁴. బండిమీది బిల్ల కదలకుండా చట్టంలో గుచ్చిన కొయ్యముక్క. చూ. చిత్రం 75.7 (కో. 35, 37,38, 41; తె. 11; రా. 12, 21, 25, 26, 29, 30, 32).

నాటుకొయ్య¹ : దడికి పాతే పొడుగాటి కొయ్య (కో.37).

నాటుకొయ్య² : దంగుమొద్దు, గానిగకొయ్య తిరగడానికి ఆధారంగా ఉండే దిమ్మ (కో. 38).

నాటుగోడ : చూ. పర్యా. కడగోడ. ఇంటి పక్కగోడ. దీని తర్వాత గదులుండవు. చూ.చిత్రం248(కో.25,26)

నాటుదూలం : కొమ్మల్ని నాటడానికి సరంమీద వేసే దూలం (తె. 30).

నాటుపెంకు : పర్యా. ఊరపెంకు, కుమ్మరిపెంకు, చేతిపెంకు, దేశవాళీపెంకు, దేశిపెంకు, దేహాతిపెంక, మట్టిపెంకు, సారిపెంకు, మామూలుగా ఇళ్లు కప్పడానికి వాడే చిన్న పెంకు (కో. 2, 28, 46, 49, 50; తె. 5).

నాటుపోటు : చూ. పర్యా. నాట్వాటు. గోడరాళ్లు ఒక వరసలో ఉండి తూకం సరిపోయేటట్లు కట్టటం (తె 20;రా. 4).

నాటుబండి : కొయ్యతో చేసిన చక్రాలుగల బండి. ఇరుసు చక్రాలు లేనిది (కో. 37; తె. 5).

నాటువరస : చూ. పర్యా. నాప్నాటు. గోడరాళ్లు ఒక వరసలో ఉండి తూకం సరిపోయేటట్లు కట్టటం (రా.5).

నాటురాయి : చూ. పర్యా. ఉత్తరాతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (కో. 31).

నాట్నాటు : (నాటు+పాటు). పర్యా. ఎసల్దొక్కుడు, దిడ్డతొక్కుడు, నాటుపోటు, నాటువరస, సరిమందడి(1), సరిసందు(1). గోడరాళ్లు ఒక వరసలో ఉంచి తూకం సరిపోయేటట్లు కట్టడం (తె. 18, 22, 26, 27, 33).

నాడం : చూ. పర్యా. ఫ్లోరింగు. నేలను నున్నబరిచే పని (కో. 15).

నాడురాయి : చూ. పర్యా. కోపురాయి. ఒకవైపు కోసుగా ఉండేటట్లు మలచబడిన మొనదేరిన రాయి (రా. 24).

నాదు[1] : క్రి. కూడా. చూ. రూ. లాదు (కో. 1_3, 5-7, 9, 13).

నాదు[2] : శబ్దం, చప్పుడు (తె. 6).

నాదుడు : చూ.పర్యా. తారసుపని. తారసరాతికప్పువేయడం. చూ. చిత్రం 266 (కో. 5).

నాదుపెంకు : చూ.పర్యా. పాలాత్రి. నల్లదరంగా పలచగా ఉండే పెంకు. ఇంటికప్పు తయారీలో వాడేది. చూ.చిత్రం 35 (కో. 2, 8).

నాదుబెడ్డ : చూ.పర్యా. తారస. చిన్నపైజు ఇటిక. పలచగా చదరంగా ఉంటుంది. ఇంటికప్పు తయారీలో వాడుతారు. చూ. చిత్రం 33 (కో. 6).

నాదుముక్క : చూ. పర్యా. తారస. చిన్నపైజు ఇటిక. పలచగా చదరంగా ఉంటుంది. ఇంటికప్పు తయారీలో వాడుతారు. చూ. చిత్రం 33 (కో. 3).

నానించు : క్రి. నాన్చు. నానబెట్టు (రా. 8).

నాన్పు : క్రి. ఉ. నాంపు. పర్యా. ఉక్కబోయు, పులబెట్టు, మక్కు. నానబెట్టు (తె. 29, 32).

నాపబిండ : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపు మస్టు రాయి (Calcerous sedimentary rock).

'సున్నపురాయి' కడాలి తీవ్రతాపోష్ణపీడనాల వల్ల స్ఫటికీకరింపబడి, దిట్టబడి, చక్కని ఆకారం పొంది ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలీష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి, పొదలాపొదలుగా మచ్చలుమచ్చలుగా ఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణద్రవ్యంగా వాడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి కొన్ని చోట్ల ఇంటికప్పుకుగూడా ఈరాతిని వాడుకున్నాడు. స్థానికమైన పేర్లతో వీన్ని పిలవడం కద్దు : ఉదా : కడపబండ (కో. 39; తె. 7; రా. 25).

నాపరాయి[1] : ఉ. నేపరాయి. చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపుమస్టురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కడాలి తీవ్రతాపోష్ణ పీడనాలవల్ల, స్ఫటికీకరింపబడి, దిట్టబడి, చక్కని ఆకారం పొంది ఈ 'చలవరాయి' (Marble) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి, పొదలాపొదలుగా, మచ్చలు మచ్చలుగా (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణ ద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈ రాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. నేలమీద పరవడానికి కొన్నిచోట్ల ఇంటికప్పుకు గూడా ఈరాతిని వాడుకున్నాడు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవడం కద్దు. ఉదా : కడపబండ (కో. 15, 22, 25, 28_34, 36, 37, 41, 45_48; తె. 1, 2, 6, 28; రా. 1,12,28,32).

నాపరాయి[2] : చూ. పర్యా. సుద్దరాయి[3]. ఇది జిగుసుమట్టి (Clay) మవీభవం పొంది సాగేశక్తివి కోల్పోయివ

పళ్లలో ఉన్న మట్టిరాయి (Sedimentary rock). దీన్ని సాంకేతికంగా 'షేల్' (Shale) అంటారు. పొరల వెంట చీలిపోటం ఈ రాతి స్వభావం. ఇదే క్రమపరిణామంలో 'పలకరాయి' (Slate : చూ. నల్లబండ) గా మారుతుంది. పరుపురాయిగా కొద్దిప్రాంతాల్లో వాడుతున్నారు (కో. 37).

నాపరాయి(సుద్ద) : చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone : $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో, విస్తృతంగా దొరకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిధిల శరీరభాగాల్లో ఉన్న 'కైల్సైట్' అనబడే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల, మొదట ఈ రకంరాయిగా మారి, తర్వాత దీని కణాలు పృష్టికీకరింపబడి 'పలవరాయి' (Marble : చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత స్వభావలక్షణాలను బట్టి భిన్నప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే దీని పున్నది. జిగటగా ఉండే ఈ రాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈ రాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాలకలయికవల్ల ఎఱుపు, గోదుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లో దొరకుతుంది. ఈశిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్లు కట్టడంలోను, రోడ్లువేయడంలోను, అలంకరణ సామాగ్రిగాను, ఎక్కువ వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం ఈజాతిజాతికి చెందినవే. ఈ రాయి లేతబూడిద రంగుది (కో. 30).

నాపలాయిబట్టీ : నాపరాళ్లో కట్టిన బట్టీ (కో. 37).

నాభితాడు : చూ. పర్యా. ఆను(తాడు). ఆర్చేటి మొదలైనవి కొలవడానికి భేల్దారులు వాడే తాడు (తె. 12).

నాభి(రోతు) : చూ. పర్యా. కుయ్యంరాయి. రాతితో కట్టిన ఆర్చికి మధ్యభాగంలో బలంకోసం నిర్మించిన వెడల్పాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (తె. 16-18, 21).

నామం : చూ. పర్యా. సుద్ద(1). ముఖ్యంగా గవ్వ ముక్కలనుంచి ఏర్పడ్డ సున్నపురాతి జాతికి చెందిన మట్టిముద్ద. 'చాక్' (*Chalk*) అని, 'ఊజ్' (*Ooze*) అనీ, సాంకేతికంగా పిలవబడుతుంది. ముగ్గులు పెట్టడానికి వాడుక (కో. 40).

నామంకమాను : చూ. పర్యా. బాదమార్చి. బాదంకాయ రూపంలో ఉండే ఆర్చి.

నాముపేడు : ద్వారబంధంపైన గుర్రాలమీద నిలిచేట్లు అమర్చిన పట్టె, బొద్దుపీట (కో. 11).

నార : మొక్కలనుంచి దొరికే ఈనెలుగా ఉండే పదార్థం (కో 1, 2, 4, 5, 7, 8, 10, 11, 13, 15, 16, 21, 23-29, 32, 34, 35, 38, 40, 42, 47-49; తె. 2, 5, 6, 11, 13-15, 24, 37, 38, 41, 42, 44; రా. 2-4, 12, 13, 22).

నారకట్టు : చూ. పర్యా. గోవకట్టు. తాటితోకట్టిన కట్టు (కో. 7).

నారపొట్టె : నారతాడు (తె. 4).

నారబండ : చూ. పర్యా. ఎలకచుంచు. గోడమీది చూరుబండ (రా. 28).

నారేపి : ఉ. నారేపు. చూ. పర్యా. ఏపి. ఒక పెద్దచెట్టు మురుకు బూడిదరంగు బెరడు ఎర్రగా, నారజాగుగా గట్టిగా ఉండే కొయ్య, పసుపుపచ్చపూలు దీని లక్షణాలు. కలప తలుపులు, దర్వాజాలు, చూలాలు, తయారు చెయ్యడానికి, కొమ్మలు కంచె కట్టుకు, ఆకులు పచ్చి ఎఱువుగాను, పనికివస్తాయి. ఎండు కట్టెలను వంట చెరకుగా వాడతారు. 'సాలవృక్షం' అనికూడా దీన్ని పిలుస్తారు. The Anjan, Sal tree. *Hardwickia binata*, Roxb., *Shorea robusta*, Man. (రా. 16, 20).

నార్దపాయింటు: (<ఆం. North-point). చూ. పర్యా. పతాకం. దిక్సూచి. దిక్కులను నిర్దేశించే అయస్కాంతపు ముక్కలుగల యంత్రం (కో. 24, 28, 29; తె. 6).

నార్న : (<ఆం. North). ఉత్తరదిక్కు (కో. 17).

నాలిక[1]: స్తంభానికీ పైదూలానికీ కింద నగిషీగాచేసిన కట్టుబడిపనిలో, కొన 'S' ఆకారంలో ఉండేటట్టుకట్టిన ఉబ్బెత్తు భాగం (తె. 21).

నాలిక[2]: బట్టీలో ప్రతి అయిదో వరసలోని ఇటికరాశిని ముందుకు వచ్చేటట్లు పేపుస్తాము. దాన్ని ఈ పేరుతో పిలుస్తాము (తె. 31).

నాలికపెళ్ళ: చూ. పర్యా. కమాన్. బట్టీపొయ్యిమీద అడ్డంగా ఉంచిన రాయి. చూ. చిత్రాలు 59.5, 60.6 (రా. 11).

(నాలిక)బల్ల: పర్యా.అంటిబల్ల, ఆకుపలక,ఆకుపీట, చెంద మామచెక్క, లొట్టిబల్ల, నొగపీట, పాత్రబల్ల, బాకిపీట. ఐండిత్రోలే మనిషి కూర్చోడానికి నొగమీద అమర్చిన చెక్క (తె. 13, 16).

నాలుగిళ్ళభవంతి: చూ. పర్యా. లోగిలి(ల్లు). మధ్యనున్న ఖాళీస్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు (కో.26).

నాలుగుపారలభవంతి: చూ. పర్యా. లోగిలి(ల్లు). మధ్యనున్న ఖాళీస్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు. చూ. చిత్రం 19 (తె. 30, 36).

నాల్గుకమ్మిలసాంచె: తారసరాయి చేసే నాలుగరల అచ్చు (తె. 17).

నాల్గుమూలరాతు: [నాల్గుమూల(ల) + రాతు] చూ. పర్యా. చౌకంరాయి[1](2). నాలుగువైపులా మలచబడి కట్టుబడిలో వాడబడేరాయి. చూ. చిత్రం 49 (తె. 17).

నావు: లావు. ఎక్కువ (కో. 11).

నాసిఆంబరు: చుక్కుపొడుం రంగు (తె. 42).

నికంటువు: చూ. పర్యా. ఆచారం. కట్టుబాటు, మర్యాద (కో. 40).

నికత్తు: చూ. రూ. నికర్తు (తె. 20).

నికర్తు: ఉ. నికత్తు. చూ. పర్యా. ఆచారం. కట్టుబాటు, మర్యాద (రా. 1).

విగ్గు: క్రి. చుట్టు (తె. 14).

నిచ్చెన: (బ. ఏచ్చెన్లు). ఉ. ఏచ్చువ, ఏచ్చెఏ, నుచ్చెన, నుచ్చెన. రూ. ఇచ్చెన, ఏర్చెన, మిచ్చెన, లిచ్చెన. పర్యా. చిడి, దాపుకర్ర, పడుము. ఎక్కుగా ఉన్న వస్తువులను, తావులను, అందుకోవానికి పనికివచ్చే పరికరం. రెండు పొడుగాటి గడలకు చివ్వచిన్ని, అడ్డుకర్రలను సమాన మూరంలో బిగించిగాని, పొడుగాటి తాళ్లకు అడ్డుకర్రలను కట్టిగాని తయారుచేస్తాము. ఇందులో కాళ్లచెన, డబ్బనిచ్చెన, తోటనిచ్చెన, మడతనిచ్చెన (చూ.) అనే రకాలున్నాయి (కో. 2, 4, 6, 22, 29, 31,32, 37, 38, 41; తె. 3-7, 13, 15, 28, 29., 31-34, 36-38, 40-42, 44; రా. 2, 7, 9, 19 30, 31).

నిచ్చెనమెట్టు: చూ. పర్యా. సాదామెట్టు. చలుపలకలంగా ఉండే ఆకృతితో వంకలు, వంపులు లేకుండా నిటారుగా కట్టినమెట్టు (కో. 46, 49).

నిజబాయి: కట్టుబడిచేసిన బావి (తె. 15).

నిటయెదురు: చూ. పర్యా. ఎంపుడెదురు. పొడుగాటి వెదురుబొంగు (కో. 15).

నిట్ట(రాట): చూ. పర్యా. విట్టాకి. ఇంటిమధ్య పాతే పొడుగాటి కొయ్యస్తంభం. చూ.చిత్రం 5.1 (కో.2-4, 6, 8).

నిట్టాడి: ఉ. విట్టాకు,నిట్టారు,విట్టెము, విట్టేము (బ. నిట్టాల్లు, నిట్టాళ్ల).రూ.విట్రాటి.పర్యా.నిట్ట(రాట),నిక్టేల,విట్రాయి, విలరాట, సూరటి. ఇంటిమధ్యపాతే పొడుగాటి కొయ్యస్తంభం. చూ. చిత్రం 5.1 (కో. 28, 33, 35-39, 41-50; తె. 3-6, 14-18, 20, 21, 29-31, 33, 36, 37, 39, 44; రా. 2, 3, 7, 8, 10-12, 22, 25-30, 32).

నిట్టాడిపీట: రూ. విట్టేముపీట. పర్యా. నాగలికుయ్య. నాగలిపాని. విట్రాము చివర వాటిచ నాగలిదుంప రూపంలో చెక్కివపీట (కో. 33).

నిట్టాడివాసం: గుడిపెమధ్య చేసిన నిట్టాడి (కో. 43).

నిట్టాయి : చూ. రూ. నిట్రాయి (రా. 5, 11).

నిట్టెడుపీట : చూ. రూ. నిట్టాడపీట (తె. 21)

నిట్టేల : (ఐ. విట్టేల్లా). చూ. పర్యా. నిట్టాడి. ఇంటిమధ్య పాతే పొడుగాటి కొయ్యస్తంభం. చూ. చిత్రం 5.1 (తె. 26).

నిట్రాడి : ఉ. నిట్రాడు, నిట్రేడు. విణ. నిట్రాటు. (ఐ. నిట్రాడ్లు,నిట్రాల్లా). చూ. రూ. నిట్టాడి (కో. 10_12, 17_24, 31, 32, 34; తె. 1, 2, 12, 22,24, 35, 40).

నిట్రాయి : రూ. నిట్టాయి. చూ. పర్యా. నిట్టాడి. ఇంటి మధ్య పాతే పొడుగాటి కొయ్యస్తంభం. చూ. చిత్రం 5.1 (రా. 2, 15_17).

నిడపకమ్మి : చూ. పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుపట్టె. చూ. చిత్రం 172.4 (కో. 17).

నిండార్చి : చూ. పర్యా. దొనార్చి. గుండ్రంగా ఉండే ఆర్చి. చూ. చిత్రం 237 (కో. 42, 42)

నిండుగార : చూ. పర్యా. గిలాబా. గోడమీది సున్నం మొదలైనవాటి పూత (రా. 20).

నిండుజొన్నం : చూ. పర్యా. గానుగసున్నం. గానుగ తిప్పి తిగుడు, మెత్తదనం కలిగించిన సున్నం. ఎట్టుబటికి వాడేది (తె. 40).

నిదానం : చూ. పర్యా. మట్టం[1]. అంతటా ఒకే ఎత్తులో ఉండటం (తె. 28, 30).

నిద్ది : చూ. రూ. మిద్దె (కో. 7).

నిప్పు : ఉ. నిప్పి. రూ. మప్పు. చూ. పర్యా. అగ్గిమంట (కో. 22, 25, 30; తె. 8, 9, 12, 14; రా. 30, 32).

నిప్పుగాడు : (ఐ. -గాళ్లు). సీమ పెంకుకప్పే పనివాడు (రా. 1).

నింబు : చూ. రూ. వెమ్ము[1] (తె. 5).

నిమ్ము : చూ. రూ. వెమ్ము[1](తె. 13).

నిర్చెన : చూ. రూ. నిచ్చెన (తె. 17, 26).

నిర్జీరాయి : నిర్జీపాంతంనుంచి వచ్చే చలవరాయి (చూ. ఎర్రరాయి) = Marble). (రా. 12, 14-16).

నిర్జీరేకు : నిర్జీప్రాంతంనుంచి వచ్చే చలవరాతి (చూ. ఎర్రరాయి : Marble) పలక (రా. 31).

నిర్వందం : నిర్బంధం, బలవంతం (తె. 16).

నిలపకమ్మి : చూ. పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుపట్టె. చూ. చిత్రం 172.4 (కో. 19, 21, 23, 25, 26, 32; తె. 2).

నిలపపట్టె : ఉ. విలప్పట్టె. చూ. పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుకమ్మి. చూ. చిత్రం 172.4 (కో. 18).

నిలపరాయి : చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చివ్వవైన ఇటికలను రాళ్లను మధ్యఉంచి సందులు తప్పించి పక్కల మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (కో. 32).

నిలరాట : చూ. పర్యా. నిట్టాడి. ఇంటిమధ్య పాతే పొడుగాటి కొయ్యస్తంభం. చూ. చిత్రం 5.1 (కో. 13).

నిలువుపెంకు : చూ. పర్యా. కప్పుపెంకు. ఇల్లు కప్పడానికి వాడే మామూలు పెంకు (కో. 34).

నిలుబేడం : తలుపులకు నిలువు గడియ (తె. 36).

నిలుంపాత : చూ. పర్యా. బాదు[1]. మూసకట్టులోని నిలువు కర్ర (కో. 14).

నిలువు[1] : (1) పర్యా. చేరంపట్టె, చేరె, చౌకట్టు[1](2), చౌకోటు, జవ్వ[3], దోరంపట్టె, నిడపకమ్మి, నిలపకమ్మి, నిలపపట్టె, నిలువుకమ్మి, నిలువుపట్టె, నిలువుపెంకు, పట్టె[1](2), బాజు[1], బాజుపట్టె. ద్వారబంధపు నిలువుకమ్మి చూ. చిత్రం 172.4 (కో. 33, 38, 43, 49; తె. 1, 3, 7, 9, 12, 23; రా. 2, 15-18, 20_23, 25, 30, 32). (2) చూ. పర్యా. కాంచి[1](1).

తికిటీలో వాలుగా ఉన్న భాగం. చూ. చిత్రం 101.1 (తె. 29). (3) చూ. పర్యా. కాలు[1](1). నిచ్చెనకు రెండువైపులా ఉండే పొడుగాటి కర్ర.చూ. చిత్రం148.1 (తె. 34).

నిలువు[2] : పర్యా. మని షెత్తు. రెండు గజాలు (కో. 8, 9, 14, 16, 22, 23, 29, 31, 37, 38; తె. 6, 7, 43).

నిలువు[3] : చూ. పర్యా. పొడవు. నిడివి, నిముపు, దాని కొలత (తె. 9; రా. 3).

నిలువుకమ్మి : చూ పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుపట్టె. చూ. చిత్రం 172.4 (కో. 1, 2, 16, 22, 29, 31; తె. 3, 5, 6, 43).

నిలువుకర్ర : (1). పర్యా. గోపుకట్టె, పోటీకర్ర. పరంకాను నిలిపే పొడుగాటి కర్ర. చూ. చిత్రం 76.4 (కో. 49; తె. 7, 29). (2) చూ. పర్యా. కాలు[1](1). నిచ్చెనకు రెండువైపులా ఉండే పొడుగాటి కర్ర. చూ. చిత్రం 148.1 (తె. 6).

నిలువుగుజ్జు : చూ. పర్యా. సిపాయిగుజ్జు. దూలానికి మేల్దూలానికి మధ్య నిలిపిన పొడుగాటి ఒంటిగుజ్జు (రా. 2).

నిలువునగ : చూ. పర్యా. (నిలువు)పోస్టు[1]. నిలబెట్టిన కొయ్యవాసం (తె. 42).

నిలువుపట్టె : (1) నిలువుపట్టీ. చూ. పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుకమ్మి. చూ. చిత్రం 172.4 (కో. 35, 39, 45, 47; తె. 19, 22, 41, 43; రా. 14). (2) పర్యా. మయగమ్మి. కిటికీ చట్రం మధ్యలో నిలువుగా ఉన్న కమ్మి. చూ. చిత్రం 195.3 (కో. 41, 43; రా. 32). (3) చూ. పర్యా. పరంకొమ్మ. బండి చట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (రా. 26).

నిలువుపార : చూ. పర్యా. పరంకొమ్మ. బండిచట్రంలోని నిలువుపట్టె. చూ చిత్రం 74.5 (కో. 50).

నిలువుపార్లు : చూ. పర్యా. పరంకొమ్మ. బండిచట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (కో. 11).

నిలువు(పోస్టు)[1] : (-పోస్టు < ఆం. Post). పర్యా. నిలువునగ, నిలుపుబాడు, నిలువుబెలుగు, పాడువుబెలుగు. నిలబెట్టిన కొయ్యవాసం (కో. 25, 32).

నిలువుపోస్టు[2] : చూ. పర్యా. బాడు[1]. మూసకట్టులోని నిలువుకర్ర (కో. 30).

నిలువుబండ[1] : చూ. పర్యా. అఖండం(రాయి). గోడకట్టే టప్పుడు చిన్నవైన ఇటికలను, రాళ్లను మధ్య ఉంచి సందులు తప్పించి, ప్రక్కల మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (తె. 41).

నిలువుబండ[2] : చూ. పర్యా. గోడిబండ (1). ద్వారబంధపు నిలువు కమ్మికి గోడకు మధ్యలో ఓగించిన రాయి (రా. 26).

నిలువుబారు : చూ. పర్యా. (నిలువు)పోస్టు[1]. నిలబెట్టిన కొయ్యవాసం (తె. 7).

నిలువుబెండు : చూ. పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుకమ్మి. చూ. చిత్రం 172.4 (తె. 7, 29, 31).

నిలువుబెలుగు : చూ. పర్యా. (నిలువు)పోస్టు[1]. నిలబెట్టిన కొయ్యవాసం (తె. 6).

నిలువుబోట : చూ. పర్యా. తమ్ము(3). మూసబోటికి నిలిపిన కర్ర. చూ. చిత్రం 77.2 (కో. 26).

నిలువురాయి[1] : చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటికలను రాళ్లను మధ్య ఉంచి సందులు తప్పించి ప్రక్కల మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (కో. 41; తె. 6,.

నిలువురాయి[2] : వాకిలికి అడ్డంగా నిలబెట్టిన విశాలమైన రాయి (కో. 40; రా. 13).

నిల్రోలు : (నిలు+రోలు). ఎత్తుగా ఉండే పెద్దరోలు (కో. 7).

నిల్వాడ : బట్టీ ఎత్తు సూచించే ప్రమాణం. ఆరడుగుల ఎత్తు. ఏకవచనంలోనే ప్రయోగం (తె. 23).

నిశానిగుండు : పునాదిని గుర్తిస్తూ పాతిన గుండు (తె. 14).

నీటిగూన : తూముగా గొట్టంగా వాడే గూన (తె. 44).

నీటిదిట్టి : ఊకతో కాల్చే ఇటికబట్టీ. 9 అడుగుల పొడవు. 8 అడుగుల వెడల్పు ఉండి ముప్పైవేల ఇటికను ఒకే పారి కాల్చేది (కో. 27).

నీటిమట్టం : (బ.–మట్టాలు). రూ. నీరుమట్టం. పర్యా. నిటిసీసా. సారాయికి, పాదరసానికి బదులు నీటిబొట్టు వేసి తయారుచేసిన 'లెవల్‌దాటిలు'(చూ.) మట్టం సరి చూచటానికి తాపీపనివాళ్లు వాడే పరికరం (కో. 16, 18, 21, 26, 30, 32, 35; తె. 23; రా. 13, 25).

నీటిసీసా : చూ. పర్యా. నీటిమట్టం. సారాయి, పాదరసానికి బదులు నీటిబొట్టు వేసి తయారుచేసిన 'లెవల్‌బాటిలు' (చూ.)మట్టం సరిచూడటానికి తాపీపనివాళ్లు వాడే పరికరం (రా. 12).

నీడ[1] : చావవంటి వానికో తాత్కాలికంగా వేసిన కప్పు (కో. 17).

నీడ[2] : జాడ, చాలు (తె. 17).

నీడగోడ : చూ. పర్యా. ఆకిరి[1]. దూలాం మట్టం వరకు లేచిన గోడ. చూ. చిత్రం 168.5 (కో. 15).

నీరసపెంకు : ఉ. నీర్స–. చూ. పర్యా. అవేలిపెంకు, కాలీకాలని పెంకు (కో. 6).

నీరా : ముగ్గపు తేట (తె. 27).

నీరుమట్టం : ఉ. నీలుమట్టం. చూ. రూ. నీటిమట్టం (కో. 23, 34, 39, 49; తె. 5, 7–10, 19, 42; రా. 4, 8, 15, 16, 18–22, 26–30).

నీరుమట్టు : చూ. పర్యా. పార. రసమట్టంలోని కదిలే బిందువు. చూ. చిత్రం 103 4 (తె. 19).

నీలంచిప్పరాయి : (బ.–రాళ్లు). (చిప్ప < ఆం. Chip.) చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). పాంకేతికంగా 'ముగ్గపు రాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone, $CaCO^3$)

అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈరకంరాయిగా మారి తర్వాత దనికణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble: చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రక రకాలుగా ఉండే ఈరాయి శుద్ధత, స్వభావ లక్షణాలను బట్టి భిన్నప్రయోజనాలకు ఉపయోగిస్తుంది. పెల్‌స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (= 3) దీని కున్నది. జిగటగా ఉండే ఈరాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారు చేస్తారు. పరిశుద్ధమైన రాతిరకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు, తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎఱుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లో దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన అనేక రకాలు ఇళ్లు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణ సామాగ్రిగాను ఎక్కువ వాడుకలో ఉన్నాయి. ఈరాతి పేరులో 'నీలం' అని ఉన్నా ఇది ఊదా రంగు కలిసిన ఎఱుపురంగులో ఉన్నది (రా. 28).

నీలంపు : దడితో కట్టిన స్నానాలు చేసే దొడ్డి (తె. 16).

నీలంబెడ్డ : చూ. పర్యా. ఎఱుపురంగు(రాయి). ఇనుము నిచ్చే ఖనిజ శిలకు మృద్రూపమైన ఈరకం జిగురు మట్టిని సాంకేతికంగా 'ఓకర్'(*Ocher, Ochere*) అంటారు. ముదురుగోధుమ పచ్చరంగుల్లో ఉండే మట్టి 'లిమొనైట్'(Limonite) అనే ఇనప ఖనిజానికి, ఎర్రరంగులో ఉండేది 'హేమటైట్' (చూ. ఇనపరాయి)కు మృద్రూపాలు. ఈమృత్తికలను రుబ్బి, కడిగి రంగులు తయారుచేస్తారు. నీటిలో కలిపి గోడలకు, నూనెల్లో కలిపి కొయ్యవస్తువులకు, ఈరంగులు పూస్తారు. కృత్రిమంగా తయారైన రంగులు వీటికన్నా చౌకగా, సమృద్ధిగా దొరికినా ఈసహజ మృత్తికల కన్నా అవి నాసిరకానివే. ఇది లేత ఊదా రంగులోఉన్న మెత్తని మటిరాయి (కో. 18).

నీలిరంగు : చూ. పర్యా. బులుగు. వర్ణపట్టికలో ఆకుపచ్చ, ఊదారంగులకు మధ్యలో ఉండే వర్ణం (కో. 6; తె. 14, 28).

నీళం : చూ. పర్యా. బులుగు. వర్ణపట్టికలో ఆకుపచ్చ, ఉదారంగులకు మధ్యఉండే వర్ణం (కో. 14).

నీళ్ళచెక్క : గచ్చుకు మెరుగుపెట్టడానికి నీళ్లతో తడిపి వాడే కొయ్యతాపి (కో. 14).

నుగ్గు : చూ. రూ. ముగ్గు (రా. 11, 30, 32).

నుగ్గురాయి[1] : చూ. రూ. ముగ్గురాయి[1] (రా. 30).

నుగ్గురాయి[2] : (బ.-ర్లా) చూ. రూ. ముగ్గురాయి[2] రా. 11).

నుగ్గు-లు : బి.చూ.పర్యా.పిడకలు వేడి పొట్టు కలిపి పలచని ముద్దలుచేసి ఎండిన తర్వాత వంపుచెరకుగావాడే ఉండలు (తె, 41, 42; రా. 12, 15, 24).

నుచ్చు : ఇట్టీలోని మూసివేసిన పొయ్యి. చూ. చిత్రం 59.2 (కో. 49).

నునుపు[1] : రూ. నులుపు[2]. చూ. పర్యా. చదరం[1]. మెత్తన, సున్నన. ఎగుడుదిగుళ్లు లేకుండటం (కో. 38, 45; తె. 29; రా. 21).

నునుపు[2] : చూ. పర్యా. గిలాబా. గోడమీది సున్నం మొదటిపూత (రా. 1).

నున్న : ఉ.సున్న. చూ. పర్యా. చదరం[1]. మెత్తన, సున్నన, ఎగుడుదిగుళ్లు లేకుండటం (తె. 10; రా. 18, 20).

నున్నపూత : చూ. పర్యా. గిలాబా. గోడమీది సున్నం మొదటిపూత (రా. 13).

నున్నపొరలదిండు : (బ.-దిండ్లు). రాతి గనిలోని 11వ పొర. దీన్ని చిట్టికల్ల అనికూడా అంటారు (రా. 28).

నుప్పు : చూ. రూ. నిప్పు (కో. 27–29, 37, 38, 41, 42, 44–49; తె. 7, 32; రా. 2, 13).

నుయ్యి : ఉ. నుయ్యి. సూయ, సూయి. (బ.సూళ్లు) చూ.పర్యా. బావి. నీటికోసం భూమిలోకి తవ్వివ లోతైవ గుంట (కో. 3–5, 9, 15, 17, 19, 23, 25, 26).

నురువు : క్రి. పర్యా. నెరుపు. ఎత్తుపల్లాలు సరిచేయు, చదునుచేయు (కో. 35).

నులక : నారను వేసి తయారుచేసిన సన్నటి తాడు. (కో.9, 13, 15, 31, 35, 36; తె. 3, 4, 14, 29, 36,41; రా. 14).

నులతల స్తంభం : పైకి నుని తిరుగుతూపోయే మెలికలు వెక్కివ స్తంభం. చూ. చిత్రం 222 (తె. 6).

నులి : (బ. నుల్లు). చూ. పర్యా. ముడి[1](1). రాతిలో ఆక్కడిక్కడ ముడిలాగా కనిపించే కఠినమైన భాగం (రా. 15).

నులిపచ్చి : కొద్దిపచ్చి (కో. 20).

నులిపదుము : చూ.పర్యా. ఎచ్చిపచ్చి. నులిపచ్చి. కొద్దిపచ్చి. (కో. 18).

నులుపు[1] : పర్యా. మెలి. మెలిక (కో. 9).

నులుపు[2] : చూ. రూ. నునుపు[1] (తె. 17).

నువురు : పర్యా. పెసంబొత్తి. సున్నన, చదును (రా. 9, 11).

నువులు : చూ. రూ. నూలు[2] (కో. 23).

నుసి : రూ. నుసిమి. చూ. పర్యా. -బూడిద. వస్తువులు కాలగా మిగిలివ పొడి (తె. 1; రా. 11, 19, 20).

నుసిగగు : క్రి. చూ. పర్యా. కుదురు. పాటువప్పు (రా. 9).

నుసిమి : చూ. రూ. నుసి (కో. 32; రా. 1).

నుసిలేబొంగు : నుప్పుతకుప్ప మధ్య పాతివ కొలతగర్ర (తె. 16).

మా : (బ. మాల్లు) 'నువ్వు' అని పిలవబడే నూనెగింజలచెట్టు. వేటినేలల్లో మనకరేగడిలో బాగా పైరుకువస్తుంది.

4–5 నెలల పంట. తెల్లగానో, నల్లగానో ఉండే గింజ. గింజలనూనె వంటలో, సబ్బు మొదలైనవాటి తయారీలో వాడుక. Gingily (seeds), *Sesamum indicum*, DC. (కో. 4).

నూటు : చూ. పర్యా. పాదు[2]. గుంజలు మొదలైనవి పాతడానికి గడ్డపలుగుతో తవ్విన లోతైన గుంట. చూ. చిత్రం 156.5 (కో. 30, 33, 37, 41, 44, 48; తె. 32).

నూతిటిక : బావి కట్టుబడిలో వాడె ఇటిక. ఒకవైపు తక్కువ వెడల్పు, మరోవైపు ఎక్కువ వెడల్పు ఉన్న ఇటిక (కో. 22).

నూనెపొరదిండు : (ది. దిండ్లు) గనిలోని మొదటి రాతి పొర. పల్చనిది (రా. 28).

నూనెమెరుగుడు : నూనెతో పెట్టే మెరుగు (కో. 31).

నూలు[1] : ఉ. నూఱు. దూదిపేని తయారుచేసిన దారం (కో. 8, 10, 14, 21, 23, 28, 30, 31; తె. 8, 22).

నూలు[2] : రూ. సువ్వలు. అంగుళంలో పదోవంతు లేదా పదహారోవంతు (కో. 25).

నూలుకట్టె : ఏలచట్టి రీపరుచెక్క (రా. 14).

మాలుచు : క్రి. చూ. పర్యా. తింపు. తిరిగేటట్లుచేయు (కో. 5).

మాలుతాడు : (1) మాలుతో పేనినతాడు (కో. 9, 13, 18, 32; తె. 2). (2). చూ. పర్యా. దారం. గోడలు తిన్నగా ఉన్నవో లేవో చూడటానికి బేల్దారులు వాడే దారం (కో. 6, 8).

నెక్క : చూ. రూ. నెక్క (కో. 9).

నెత్తి : (ది. నెత్తురు). రాతి పైభాగం (కో. 41).

వెతిగోడ[1] : చూ. పర్యా. చెన్న(గోర). చుట్టు గోడల మీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్కగోడ. చూ. చిత్రాలు 17.5, 247.3 (కో. 49, 50).

నెంబరుపాయి : (నెంబరు < ఆం. Number) చూ. పర్యా. గుమ్మంరాయి. గ్రామాల చివర, పొలాలకు స్థలాలకు వీధులకుమధ్య, హద్దులను సూచిస్తూ పాతిపెట్టిన రాయి (కో. 45).

నెంబు : చూ. రూ. నెమ్ము[1] (కో. 26).

నెమ్ము[1] : రూ. నింబు, నిమ్ము, నెంబు. పర్యా. నెమ్ము చీల, ఐందు[2], బిన్నీ, బుడంమేకు. తలుపు చెక్కలను కరిపించడానికి వాడే రెండువైపులా పదునున్న తీగమేకు (కో. 3, 37, 38, 41, 48; తె. 1, 12, 27, 41, 43, 44; రా. 13).

నెమ్ము[2] : (1) చూ. పర్యా. రుయ్య[2]. పరానికి అడ్డంగా వేసే ఇనపబద్దీ లేక కొయ్యపట్టె (కో. 50). (2) చూ. పర్యా. ముక్కురచీల. జంబు నొగలను కాడిముందు కలపడానికి చిగించిన ఇనపమేకు (రా. 32).

నెమ్ముకొను : క్రి. చూ. పర్యా. లష్చు, తడియు, చర్లబడు (కో. 32).

నెమ్ముచీల : చూ. పర్యా. నెమ్ము[1]. తలుపు చెక్కలను కరిపించడానికి వాడే రెండువైపులా పదునున్న తీగమేకు (రా. 2).

నెర : చూ. పర్యా. సందు[1](1). రాళ్ల వరసలకు, మధ్యనున్న స్థలం (కో. 14).

నెరిమిడి : పర్యా. నెపము[2], నేర. రెండు గుర్తుల మధ్య దూరం (తె. 16, 17).

నెరుపు : క్రి. ఉ. నేరువు, నేర్పు. రూ. నెపము[1]. పర్యా. ఊన్పు(1), ఒరువు, చదిరించు, చదురిడుచు, సురువు, సదిరిచేయు, సదురు. ఎత్తుపల్లాలు సరిచేయు, చదును చేయు (కో. 43; తె. 3–5, 8, 12, 18, 26, 29, 30, 38; రా. 17, 21).

నెరుము[1] : క్రి. చూ. రూ. నెరుపు (కో. 37, 38, 41, 42; తె. 10).

నెరుము[2] : రూ. నెరువు. చూ. పర్యా. నెరిమిడి. రెండు గుర్తుల మధ్య దూరం (తె. 18).

నెరువు : చూ. రూ. నెఱుపు (తె. 29).

నెర్ర : రూ. నెర్రి, నెర్రె(1). చూ. పర్యా. పగులు1. చీల్పు (కో. 14, 28).

నెర్రి : చూ. పర్యా. పలుగుచు. బీట, పగులు (కో. 48).

నెర్రె : (1) చూ. రూ. నెర్ర (కో. 30). (2) చూ.పర్యా. పాదు3. చీలికలుగా ఉండే రంధ్రం (రా. 14).

నెర్రెకొట్టు : క్రి. చూ.పర్యా.చిట్టు. పగులుచూపు(కో.30).

నెర్రె్ : చూ. పర్యా. పర్రె్. చెక్కలో బీటవారిన భాగం (తె. 8; రా. 22).

నెలవంకార్చి : చూ. పర్యా. చేటార్చి. కిటికీలమీద, గుమ్మాలమీద వేసే అర్ధచంద్రాకారపు ఆర్చి. చూ.చిత్రం 239 (కో. 9).

నెలింకట్టు : చూ. పర్యా. గాలికట్టు. మూడేసి వరసల ఆకులను కలిపి కుట్టే విధానం (కో. 7).

నెలిమి : చూ. పర్యా. గాలికట్టు. మూడేసివరసల ఆకులను కలిపి కుట్టే విధానం (కో. 5).

నెలిమిబద్ద : ఉ. నెలంబద్ద, నెలింబద్ద. చూ. పర్యా. చూపుకుట్టుబద్ద. పూరింటి ఆకు కప్పును కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదురుబద్దకు ఒకవైపు మొన చెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రంవేస్తారు. ఇనప బద్ద అయితే ఒకవైపు వంపుతిరిగిన మొన రెంటోవైపు కట్టువేసిన పిడి ఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (కో. 2, 3, 6–9).

నెలింపోటు : చూ. పర్యా. గాలికట్టు. మూడేసి వరసల ఆకులను కలిపి కుట్టే విధానం (కో. 3)

నెలుము : పర్యా. నెల్లి, పూటు3. చూపుకుట్టుబద్దతో ఆకుల్లో పొడిచిన రంధ్రం (కో. 9).

నెల్లి : చూ. పర్యా. నెలుము. చూపుకుట్టుబద్దతో ఆకుల్లో పొడిచిన రంధ్రం (కో. 12).

నెల్లుబద్ద : చూ. పర్యా. చూపుకుట్టుబద్ద. పూరింటి ఆకు కప్పును కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదురుబద్దకు ఒకవైపున మొన చెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రం వేస్తారు. ఇనపబద్ద అయితే ఒకవైపు వంపు తిరిగిన మొన రెంటోవైపు కట్టువేసిన పిడి ఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (కో. 12).

నెల్లేయు : క్రి. చూ. పర్యా. తింపు. తికగేటట్లుచేయు (రా. 8).

నేటు : చూ. పర్యా. పోటీ(1). కట్టుబడి సమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపడానికి రెండు కర్రలను పైవైపున కట్టి కింద పంగబించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172.5 (తె. 8).

నేత : పర్యా. ఆకుపేప్పు, కమ్మనేత. ఆకులో కప్పటం (కో. 3, 7, 12, 15, 19, 25).

నేతపలక : చూ. పర్యా. మట్టిప్పలక. ఆకుకప్పు మీది మిట్టపల్లాలు సరిచేసే చెక్కసాధనం. చూ. చిత్రం 95 (కో. 46).

నేతపెంకు : ఉ. నేత. చూ. పర్యా. కప్పుపెంకు. ఇటి కప్పడానికి వాడే మామూలు పెంకు. చూ. చిత్రం 97 (కో. 15, 19, 21).

నేతబద్ద : చూ. పర్యా. చూపుకుట్టుబద్ద. పూరింటి ఆకుకప్పును కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదురుబద్దకు ఒకవైపున మొన చెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రం వేస్తారు. ఇనపబద్ద అయితే ఒకవైపు వంపు తిరిగిన మొన రెంటోవైపు కట్టువేసిన పిడి ఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (కో. 4, 12).

నేము : క్రి. చూ. పర్యా. ఆలుకు. చుట్టు, పూయు(కో.3; తె. 26, రా 4).

నేయు : క్రి. చూ. పర్యా. అల్లు. కూర్చు (కో. 1, 5, 10).

నేర : చూ. పర్యా. నెరిమిడి. రెండు గుట్టల మధ్యభాగం (తె. 27).

నేరడి : వేరడు. చూ. రూ. వేరేడి (కో. 7, 12).

నేరళ్లమూల : దక్షిణదిక్కు (కో. 8).

నేరు : చూ. పర్యా. ఎదురు1. అభిముఖం (రా. 15).

నేరేడి : ఉ. నేరెడు, నేరేఁడు. రూ. నేరడి, నేరోడి. చూ. పర్యా. గిన్నె1. దూలాలు, దర్వాజాలు, తలుపులు మొదలైన వాటి తయారీకిపనికివచ్చే, కలపనిచ్చే పెద్దచెట్టు. కొమ్మలు కంచెకు, చెట్టుపట్ట లోళ్లను వదునుచేయటానికి రంగుల తయారీకి, పనికివస్తాయి. పండ్లను తింటారు. దీన్నే 'గిన్ని, నేరడ' అని కూడా పిలుస్తారు. 'అల్లానేరేడు లేక అల్లగిన్ని' (చూ. అల్లనేరేడు), 'నేలనేరేడు' (*Premna herbacea*, Sank.) మొదలైనవి ఈ జాతికి చెందినవే. **Black plum, Indian cherry, or Rose apple tree,** *Eugenia jambolana*, Lamk., Linn., *Myrtus cyminum*, Br., *Syzygium jambolanum*, Man. (కో. 3, 26, 49; తె. 11, 40; రా. 4, 15, 17-19).

నేరోడి : చూ. రూ. నేరేడి (కో. 16).

నేల : చూ. పర్యా. గడ్డ2. మన్ను, మట్టి (కో. 2, 33, 34, 37, 43, 46; తె. 5).

నేలచట్టం : మిద్దెలోని గాడుపాటులో గలీజు కాకుండా వారబండలు పరచిన స్థలం (రా. 28).

నేలపని : పునాదిగుంట లోపలి కట్టడప్పని (కో. 3).

నేలపాక : నేకపు తగిలే కప్పుగల గొడ్లకొట్టం. చూ. చిత్రం 12 (కో. 7).

నేలబిట్టి : చూ. పర్యా. జాతిబిట్టి. సున్నం కాల్చే గుండ్రటి బిట్టి. రమారమి 14 అడుగుల ఎత్తుంటుంది. మధ్య ఉండే గుంటలో బొగ్గువేసి కాలుస్తారు. చూ. చిత్రం 65 (కో. 25; తె. 3,4; రా. 30).

నేలబిట్టీఆము : చూ. పర్యా. జాతిబిట్టి. సున్నం కాల్చే గుండ్రటి బిట్టి. రమారమి 14 అడుగుల ఎత్తుంటుంది. మధ్య ఉండే గుంటలో బొగ్గువేసి కాలుస్తారు. చూ. చిత్రం 65 (కో. 13).

నేలబిల్ల : చూ. పర్యా. మట్టుప్పలక. ఆకు కప్పుమీది మిట్టుపల్లాలు సరిచేసే చెక్కపాధనం. చూ. చిత్రం 95 (కో. 32).

నేలబొయారం : పర్యా. భూగృహం. నేలకింది గది (తె. 13).

నేలమట్టం : ఉ. నేల. చూ. పర్యా. భూమట్టం. నేలతో సమానమైన ఎత్తు (కో. 5, 36, 50; తె. 30, 40; రా. 23, 24).

నేలమాలిగ : రూ. నేలమాళిగ. నేల అడుగున నిర్మించిన ధాన్యాగారం. చూ. చిత్రం 30 (రా. 29).

నేలమాళిగ : చూ. రూ. నేలమాలిగ (రా. 26).

నేలరోలు : నేలమీద గుంటచేసి తయారుచేసిన రోలు (కో. 16).

నేలసెనగ : ఉ. నేలసెనిగ. పర్యా. బుడ్డ1, వేటుసెనగ. దీన్నే 'ఇలాతికాయ, నేలపెసర, పల్లీ(కాయ), భూసెనగ, సీమసెనగ' అని కూడా పిలుస్తారు. దక్షిణ అమెరికానుంచి 19వ శతాబ్దిలో ఇచ్చటికి తేబడ్డది. ఒక వాణిజ్యపు పంట. కాయలు తిండికి, ఆపు కప్పుకు, మానె వంటదినుసులుగాను పనికివస్తాయి. **Ground-nut, Pea-nut,** *Arachis hypogaea*, **Linn., Watts., Willd.** (రా. 28).

నేలాము : (నేల + ఆము). చూ. పర్యా. జాతిబిట్టి. సున్నం కాల్చే గుండ్రటి బట్టి. రమారమి 14 అడుగుల ఎత్తు ఉంటుంది. మధ్య ఉండే గుంటలో బొగ్గు కాలుస్తారు. చూ. చిత్రం 65 (కో. 18).

నేతకాడు : ఉ. నేతగాడు. బూరిల్లు కప్పే పనివాడు (కో. 4, 47).

నొక్కు : పర్యా. కరకు, గంటు(2), మక్కింపు. రాతిలోని గుంట (కో. 12, 33, 37).

నొగ రూ. నగ1. పర్యా. ఏరుకోలు, నగమాను, నొగ కొయ్య, నొగమాను, బోలు(గర్ర), మోకుమాను. బండి ధొలుపులో అమర్చిన లావుపాటి పలకలకొయ్య. కాడిని బండికి కలిపేది చూ. చిత్రం 74.6 (కో. 33, 37, 48; తె. 10, 13, 15–23, 25–27, 29, 32–34, 37–39, 44; రా. 8, 12, 13).

నొగకొయ్య : చూ. పర్యా. నొగ. బండిధొలుపులో అమర్చిన లావుపాటి పలకలకొయ్య. కాడిని బండికి కలిపేది చూ. చిత్రం 74.6 (కో. 42).

నొగపీట : చూ. పర్యా. (నాలిక)బల్ల. బండితోలే మనిషి కూర్చోడానికి నొగమీద అమర్చిన చెక్క (తె. 27).

నొగమాను : చూ. పర్యా. నొగ. బండి దొలుపులో అమర్చిన లావుపాటి పలకకొయ్య. కాడిని బండికి కలిపేది. చూ. చిత్రం 74.6 (కో. 47).

నొల్లు : క్రి. పర్యా. బెరికేయు. ఏరు (కో. 17).

నొస : చూ. పర్యా సందు[1](1). రాళ్లవరసలకు చుట్టు నున్న స్థలం (రా. 12, 13).

నొసలిప్పిచ్చు : క్రి. చూ. పర్యా. చిట్టు. పగులుచూపు (రా. 12).

నోగాలికట్టె : చూ. పర్యా. చిర్ర. కాడిపున్న రంధ్రంలో పెట్టే కొయ్యమక్క. దీనికి కాడి పలుపును తగిలిస్తారు. చూ. చిత్రం 54.12 (రా. 15).

నోపు : మోపు, ఆధారం, హానిక (కో. 40).

నోలాట : చూ. పర్యా. గుండ్రం. వస్తులం. వలయాకారం (రా. 9).

నౌటాకు : మూడు తాళ్ళులు, గజంలో ఎనిమిదో వంతు (తె. 30).

ప

పకాడి : (1). ఉ. పగాడి (బ. పకాడీలు.) రూ. పకాయి. పర్యా. పలకడి. వెనుగాడికి సమాంతరంగా వేసిన వాసం (తె. 3, 4, 7–15, 17, 18, 26, 27, 29–34, 36, 38, 40). (2) పిల్లమూలాలమీద అడ్డంగాపరిచిన వాసం (తె. 21).

పకాయి : (బ. పకాయీలు). చూ. రూ. పకాడి[1](1). (తె. 16).

పకీర్‌ంగేడి : తంగేడి (చూ.) జాతికిచెందిన మొక్క. దీని కంప నల్లగా చేవగల్గి ఉంటుంది. కాల్చుకు చింతనిప్పు లాగా మంచిది. *Cassia, Sp.* (రా. 5).

పక్కకట్టురౌతు : చూ. పర్యా. చేరౌతు. కట్టుబిడి చేసేటప్పుడు సమయానికి అందుబాటులో ఉన్న రాయి (తె. 21).

పక్కకూన : పర్యా. కోతపెంకు, పచ్చకూన. కూవనుంచి పగలగొట్టి తీసిన సగభాగం. చూ. చిత్రాలు 38.1,39.1 (తె. 27).

పక్కగుంజ : చూ. పర్యా. కాలిగుంజ. విత్రాటికి చుట్టూగాని, పంచిగుంజకు పక్కవగాని, పాతిన పొట్టిగుంజ. చూ. చిత్రాలు 13.2, 317.2 (కో. 19; తె. 15).

పక్కగోడ : ఇంటికి ఒకవైపున ఉన్న గోడ (కో. 19, 33, 34, 37, 38, 41; తె. 20, 21, 23, 31, 41, 42).

పక్కచెక్క : పర్యా. ఒడుపుబల్ల. ఓరబల్ల, వత్తిచెక్క. - ద్వారబంధపు నిలువుకమ్మి పక్కన గోడకు అతికే చెక్క (కో. 32, 34).

పక్కపట్టె : చూ పర్యా. పక్కవాసం. వెనుగ్రహంనుంచి అడ్డసరం మీదికి వేసే వాసం (తె. 21).

పక్కపంటివాసం : ఉ. పక్కపంటాసం. చూ. పర్యా. పక్కవాసం. వెనుగ్రహంనుంచి అడ్డసరం మీదికి వేసే వాసం (తె. 17, 34).

పక్కబిద్ద : చూ. పర్యా. పక్కవాసం. వెనుగ్రహంనుంచి అడ్డసరంమీదికివేసే వాసం (తె. 30, 49).

పక్కబిగువు : గాలిదెబ్బకు ఇంటి చట్రం వెబ్బతినకుండా ఉంచేందుకు గుజ్జుపీటలమీది నందులగుండా బిగించిన సన్నవాసం (కో. 38).

పక్కబొంగు : చూ. పర్యా. కాలు[1](1). విచ్చెవకు వెంపు వైపులా ఉండే పొడుగాటికర్ర. చూ. చిత్రం 148.1 (తె. 7).

పక్కరాటి : చూ. పర్యా. కాలిగుంజ. విత్రాటికి చుట్టూగాని, పంచిరి గుంజలకు పక్కవగాని, పాతిన పొటి గుంజ. చూ. చిత్రాలు 13.2, 317.2 (కో. 15).

పక్కరౌతు : చూ. పర్యా. చేరౌతు. కట్టుబిడి చేసేటప్పుడు సమయానికి అందుబాటులో ఉన్న రాయి (తె. 27).

పక్కవాసం : ఉ. పక్కాసం, పక్కోసాం. పర్యా. దరివాసం, పక్కపట్టె, పక్కపంటివాసం, పక్కబిద్ద, వాలువాసాం. వెనుగ్రహంనుంచి అడ్డసరం మీదికి వేసే

ఉ. = ఉచ్చారణభేదం(–భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణ; పర్యా. = పర్యాయపదం (–పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ

వాసం (కో. 33, 38; తె. 16, 18, 19, 22-25, 27).

పక్కా : మంచి, గట్టి (కో. 13).

పక్కా-రాతు : (పక్కా-<హిం. పక్కా.) చూ. పర్యా. గట్టి రాయి, గట్టిగాఉండే రాయి (తె. 15).

పక్కి : చూ. పర్యా. పంచిటిక; బాగా కాలిన ఇటిక (తె. 30).

పక్కి-రికాల్పు : చూ. పర్యా. పచ్చికాల్పు, ఇటుక మొదలైనవి కాలీకాలకుండా ఉండటం (తె. 23).

పక్కిరిబిక్కిరి : చూ. పర్యా. గుడ్డీ బొడ్డీ. పనికిరానిచెత్తా చెదారం (కో. 47).

పక్కిరౌతుగిక్కిరౌతు : మంచి రెండు రాళ్ళను పేర్కొంటూ వాడే ఊతపదం (తె. 20).

పక్కిరాయి : (పక్కిరి+రాయి; పక్కిరి < హిం. పక్కీ.). చూ. పర్యా. గడగరౌతు. పగిలి పనికిరాని రాయి (కో. 38).

పక్కిరౌతు : (1) ఉ. పక్కిరౌతు. చూ. పర్యా. గడగరౌతు. పగిలి పనికిరాని రాయి (తె. 18, 20, 23). (2) చూ. పర్యా. గట్టిరాయి. గట్టిగాఉండే రాయి (తె. 32).

పక్క : ఉ. పొక్క. గట్టి, గట్టిదనం (తె. 7, 17, 22).

పక్షిలబిట్టీ : పర్యా. పలకలపట్టీ. నల్చదరంగా ఉండే ఇటికబిట్టీ (తె. 3).

పగడ : పడగ, ఫణం (తె. 2).

పగడం : ఉ. వగుడం. కొన్ని జలచరాల శరీరంమీది కవచం. సాధారణంగా ఎఱుపు, పసుపు రంగులు కలిసిన వన్నెలో ఉండి చెట్టులాగా ఎర్పడే పదార్థం(Coral). వానిరకం వగలలో తావళాలలో వాడేది (కో. 14, 18, 21, 24; తె. 15, 37).

వగడంరంగు : చూ. పర్యా. జూజు. కావిరంగు (కో 19).

వగిడిపట్టె : చూ. రూ. వడగపట్టె (తె. 23).

పగులు[1] : రూ. పలుగుపు. పర్యా. కాటు[2], కిరాకు, గంటు చీలిక, తమర, నెర్ర, పరసాల, పర్రె, బీట[1]. చీల్పు (కో. 32; తె. 1, 46).

పగులు[2] : క్రి. రూ. పలుగు[1]. పర్యా. పెదిలిపోవు, పొటికె పెట్టు, బెడియు. బద్దలగు, చీలిపోవు (కో. 34, తె. 22, 43).

పగ్గం : (1) చూ. పర్యా. వలుపు (1). గొడ్లను కట్టివేసే లావాటితాడు (కో. 40, 45). (2) చూ. పర్యా. మోకు(1). వారతో పేనిన లావుపాటి తాడు (రా. 17). (3) చూ. పర్యా. మోకు(2). గానుగ దూలాన్ని వాడితో కలిపి కట్టే లావాటితాడు (రా. 30).

పంకగోడ : చూ. పర్యా. చెన్న(గోడ). చుట్టుగోడమీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్క గోడ. చూ. చిత్రాలు 17.5, 247.3 (తె. 25).

పంకంమన్ను : చూ. పర్యా. బురదమట్టి. చిక్కటిపాకంలో ఉన్న అడుసు (కో. 3).

పంకా పర్యా. ఇనుపపంకా, గాలిపంకా, గాలిపంపు, పంకా బట్టీలోకి గాలిని పంపే యంత్రం. చూ. చిత్రం 72.6 (తె. 18, 35).

పంకాబట్టీ : ఉ. పనకాబట్టి. పర్యా. గాలిబట్టి, పొడుగు బట్టి. పంకారో గాలి విసురుతూ సున్నపురాళ్లను కాల్చే బట్టి. చూ. చిత్రం 72 (కో. 31; తె. 3, 5, 12, 16, 28, 35, 38).

పంకిల్లు : చెన్నగోడల ఇల్లు (తె. 25).

పంగ[1] : రూ. పంగలం. పర్యా. కవట, కవరు[1](1), కొండె[2], చిల్ల[4], తంబుడు, పలవ, పాళీ[1], రిక్కు. కొయ్యకు సహజంగా ఉన్న పాయ. చూ. చిత్రం 156.4 (కో. 21, 25, 30, 33, 40, 41; 43, 45, 49; తె. 3, 13, 15, 16, 26, 37, 40, 41; రా. 2, 7, 16-18, 20, 21, 23, 24, 29).

పంగ[2] : చూ. పర్యా. గజం[1]. మూడుపుగులు (కో. 27).

పంగలం : చూ. రూ. పంగ[1] (కో. 42, 44).

పంగలంబొంగు : చూ. పర్యా. సిపాయి(కర్ర). ఆనుగర్ర. నొగకింద ఆపుగా పెట్టిన కర్ర (కో. 38).

పంగి : కాల్పు (తె. 30).

పచ్చ : ఆకుపచ్చని రంగుగల జాతిరాయి (Emerald) సాంకేతికంగా 'బెరిలియం_అల్యూమినం సిలికేట్' అని దీన్నుంటారు (తె. 43).

పచ్చగాత : గాత(చూ.) జాతికి చెందిన మళ్ళచెట్టు(కో.4).

పచ్చంగూడు : ఉ.పచ్చెంగూడు. చూ.పర్యా. చౌకంగూడు. నలుపలకలుగా ఉండే గూడు. చూ. చిత్రం 209 (కో. 45; రా. 2, 31).

పచ్చదినుసులు : ఐ. పట్టు, ఉలవలు మొదలైనవి(కో.19).

పచ్చబాయి : చూ. పర్యా. చౌకంబాయి. వల్చదరంగా ఉండే చుట్టు గోడగల బావి. చూ. చిత్రం 293 (రా. 25).

పచ్చం : ఉ. పచ్చెం. చూ. పర్యా. పలక1. చదరంవంటి వాటిలోని ఒక భుజం, పక్షం (రా. 2, 21, 30).

పచ్చమట్టి : చూ. పర్యా. పీలమట్టి. పచ్చరంగులోను, గోదుమవన్నెలోను దొరికే ఈమట్టి లోహామ్లజనితం (Iron oxide). సాంకేతికంగా దీన్ని 'ఓకర్' (*Ochre*). 'లిమొనైట్' (*Limonite*) అంటారు. 'గోపీ(చందనం)' అనే పేరిట విరివిగా దొరుకుతుంది. రంగుగా మేలైనది (కో. 5, 13, 25, 46-48; తె. 20, 25).

పచ్చరంగురాయి : చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone : $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈరకం రాయిగా మారి తర్వాత దీని కణాలు స్ఫటీకరింపబడి 'చలవరాయి' (Marble :చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత స్వభావ లక్షణాలను బట్టి భిన్నప్రయోజనాలకు

ఉపయోగపడుతుంది. ప్లెట్‌ప్పార్ కాఠిన్యంలో పదం మాత్రమే దీనికి (= 3) ఉన్నది. జిగటగా ఉండే ఈ రాతిరకాలను కాల్చి పిసొంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, ప్లీచింగ్ పౌడరు, మొదలైన వాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ముదురు, గోదుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను కొనకుతుంది. ఈశిలా జాతికి చెందిన చాలా రకాలు ఇళ్ల కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణసామాగ్రిగాను ఎక్కువ వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం, ఈరాతి జాతికి చెందినవే. ఈ రాయి పాచిరంగుది (రా. 28).

పచ్చరాతినారరాయి : చూ. పర్యా. పల్లరాతినార్రాయి. నారగా అణుఘటితంగా బండలుగా చాలారకాల్లో దొరికే ఈ ఖనిజ శిలను సాంకేతికంగా 'సర్పెంటీన్' (Serpentine) అని పిలుస్తారు. ఇది లేతచిలకపచ్చ రంగునుంచి దాదాపు వల్లగా ఉండే చాలా చాయల్లో సాధారణంగాను, ఎరుపు, పసుపుపచ్చ గోదుమరంగుల్లో కొన్ని సమయాల్లోను, లభిస్తుంది. బండలుగా దొరికే ఈరాతి రకాల్లో తరచుగా తెలుపు, ఎరుపు, పలుపు మచ్చలుగాని, చారలుగాని ఉంటాయి. తెల్లగానో, ఆకుపచ్చ గోదుమరంగు వీడల్లోనో, ఉండే 'రాతినార' (Asbestos) ఈరాతి పొరలమధ్య దొరుకుతుంది. ఇళ్ళ కట్టుబడికి, లోపలి భాగాలను అలంకరించడానికేగాక పాత్రలు చిమ్నీలు తయారుచెయ్యడానికిగూడా కత్తితో తెగే ఈ మెత్తని రాతిని ఉపయోగిస్తారు. కేవలం వర్ణ భేదాలమట్టి మాత్రమే ఈరాతికి భిన్ననామధేయాలు ఒకే ప్రాంతంలో వచ్చాయి. (రా. 8).

పచ్చరాయి : చూ. పర్యా. పల్లరాతినార్రాయి. నారగా అణుఘటితంగా, బండలుగా చాలారకాల్లో దొరికే ఈ ఖనిజశిలనుపాంకేతికంగా'సర్పెంటీన్'(Serpentine) అని పిలుస్తారు. ఇది లేత చిలకపచ్చరంగునుండి దాదాపు వల్లగాఉండే చాలా చాయల్లో సాధారణంగాను ఎరుపు, పసుపుపచ్చ గోదుమరంగుల్లో కొన్ని సమయాల్లోను లభిస్తుంది. బండలుగా దొరికే ఈరాతి రకాల్లో

తరచుగా తెలుపు, ఎఱుపు నలుపు మచ్చలుగాని, చారలుగాని ఉంటాయి. తెల్లగానో ఆకుపచ్చ, గోదుమరంగు నీడల్లోనో ఉండే 'రాతినార'(Asbestos) ఈరాతి పొరలమధ్య దొరుకుతుంది. ఇళ్ళకట్టుబడికి లోపలి భాగాలను అలంకరించడానికేగాక, పాత్రలు, చిమ్నీలు తయారుచెయ్యడానికికూడా కత్తితో తెగే ఈ మెత్తని రాతిని ఉపయోగిస్తారు. కేవలం వర్ణభేదాలనుబట్టి మాత్రమే ఈ రాతికి భిన్ననామధేయాలు ఒకే ప్రాంతంలో వచ్చాయి (రా. 8).

పచ్చరాయి[2] : రాతినార లాగా పొరికే ఆకుపచ్చరంగుగల రాయి (రా. 8).

పచ్చలక్క : చూ. పసుపుపచ్చ. వర్ణపట్టికలోని అయిదవ వన్నె (కో. 28).

పచ్చలబాయి : చూ. పర్యా. చౌకంబాయి. నల్లచదరంగా ఉన్న చుట్టుగోడ ఉన్న బావి. చూ. చిత్రం 293 (రా. 25).

పచ్చసుద్ద[1] : చూ. పర్యా. ఎఱుపు రంగురాయి. ఇనుము నిచ్చే ఖనిజశిలకు మృద్రూపమైన ఈ రకం జగుపు మట్టిని సాంకేతికంగా 'ఓకర్'(*Ocher, Ochere*) అంటారు. ముదురు గోదుమ,పసుపుపచ్చ రంగుల్లో ఉండే మట్టి 'లిమొనైట్' (Limonite) అనే ఇనుప ఖనిజానికి, ఎఱ్ఱరంగులో ఉండేది 'హేమటైట్' (చూ. ఇనప రాయి)కు, మృద్రూపాలు. ఈ మృత్తికలను దంచి, కడిగి రంగులు తయారుచేస్తారు. నీటిలో కలిపి గోడలకు మానెల్లో కలిపి కొయ్య వస్తువులకు ఈ రంగులు పూస్తారు కృత్రిమంగా తయారైన రంగులు వీటికన్నా చౌకగా, సమృద్ధిగా దొరికినా, ఈ సహజ మృత్తికలకన్నా అవి నానిశకానివే. ఇది లేత పసుపుపచ్చరంగునుంచి నారింజరంగువరకు, చాలా చాయల్లో దొరికే మెత్తని మట్టిరాయి. 'గోపీరంగు' అనేది దీని వ్యాపారనామం (కో. 18; రా. 28).

పచ్చసుద్ద[2] : చూ. పర్యా. సుద్దరాయి[7]. గతంలో భూమికి గొప్ప కదలికలు వచ్చిన చోట్లనుంచి లభించే కొన్ని మిశ్రశిలల్లో ద్రవ్యభాగాలుగాఉన్న భిన్నఖనిజాలు పుడతలుపడి, ఒకదానికొకటి పెనవేసుకుంటాయి. అట్టి పీడ్నాక్రమంగల రాళ్ళను,సాంకేతికంగా షిస్ట్(Schist) అంటారు. ఆయా మిశ్రశిలల్లోని ప్రధాన ద్రవ్యాల పేర్లతో జోడించి ఈ షిస్టులను పేర్కొంటారు. అల్యూమినా మెగ్నీషియా సిలికేట్ల జాతికి చెంది 'క్లోరైట్‌షిస్ట్' (Chlorite-schist) అని పిలవబడే ఈరాయి పసుపురంగు కలిసిన ఆకుపచ్చరంగు (Olive green) ముదురు చాయల్లో పలకలుగా దొరుకుతుంది. పచ్చపుసురాయిగా దీన్ని వాడుతున్నారు (రా. 1).

పచ్చిక : చీపురువంటి కంపగా పెరిగే ఒకరకం గ (కో. 16).

పచ్చికంకర : జిగటగా ఉండే రాతిపుక్క (రా. 9).

పచ్చికాల్పు : (1) పర్యా. నలుపుకాల్పు, నల్లకాల్పు, పక్కరికాల్పు, బగ్గడి కాల్పు, మద్దెరకం కాల్పు, నగం కాల్పు. ఇటుక పెంకు మొదటైనవి కాలీకాలకుండా ఉండటం (కో.16; తె. 20, 22, 32, 34). (2) చూ. పర్యా. అరకాల్పు. కాలీకాలని ఇటుక (రా. 8).

పచ్చికాల్పురాయి : చూ. పర్యా. గడగరాతు. పగిలి పనికిరానిరాయి (రా. 1, 9).

వచ్చికూన : రూ. పచ్చిగూన. పర్యా. పచ్చిరొట్ట. కాల్చని కూన (తె. 26, 27).

పచ్చిగూన : చూ. రూ. పచ్చికూన (తె. 20).

పచ్చిటిక : ఉ. పచ్చిటికి, పచ్చిటికె, పచ్చిటుక, పచ్చి విటుక. పర్యా. ఎచ్చిరాయి, పచ్చిపెల్ల, పచ్చిరాయి[2], పచ్చిరొతు. కల్లంమీద కాల్చడానికి సిద్ధంగా ఉంచిన ఇటుక (కో. 5, 7, 19, 20, 22, 24, 31, 34; తె. 7, 8, 17, 18, 29, 33, 43; రా. 3, 10, 21, 31).

పచ్చిపెంకు : కాల్చనిపెంకు (కో. 8, 37; రా. 1).

పచ్చిపెల్ల : చూ. పర్యా. పచ్చిటుక. కల్లంమీద కాల్చడానికి సిద్ధంగా ఉంచిన ఇటుక (తె. 42).

పచ్చిబొగ్గు : కాలీకాలని బొగ్గు (కో. 49; తె. 28; రా. 31).

పచ్చిమట్టి : తడిగాఉండే మట్టి (తె. 7, 11, 18, 22, 43).

పచ్చిమన్ను : చూ. పర్యా. బురదమట్టి. చిక్కటిపాకంలో ఉన్న అమ్ము (రా. 1).

పచ్చిరట్ట : చూ. పర్యా. పచ్చికూన. కాల్చనికూన (తె. 31).

పచ్చిరాగిడి : మెత్తటి రేగడినేల (కో. 26).

పచ్చిరాయి[1] : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరితలంమీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠిన శిలను సాంకేతికంగా 'గ్రేనైట్'(Granite) అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈ జాతి పేలుచురాయి (Igneous rock) ఫెల్‌స్పార్ (చూ. గుంపురాయి), క్వార్జ్ (చూ. కనికరాయి) మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటి ఖనిజం ఎక్కువ పాళ్లల్లో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు మైకా (Mica)పు బిందులు హారన్‌బ్లెండ్(చూ. నల్లపాలీష్ రాయి) కనిపిస్తుంది. 'అపటైట్'(Apatite), జిర్కాన్ (Zircon), రూటైల్(Rutile) వంటి ఇతర ఖనిజాలుకూడా కొద్దిపాళ్లలో కలిసి ఉంటాయి. ఈజాతి పర్వతశ్రేణుల మధ్యభాగాల్లో పొడుచుకొనివచ్చి గుండ శిలలుగా కనిపిస్తాయి. వన్నెలో నిర్మాణక్రమంలోఅనేక విధాలుగాఉండే ఈ కఠినశిలలు సర్వోత్తమ నిర్మాణ ద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి. ఈ రాయి పాచిలంగుకో ఉన్నది (తె. 12; రా. 4, 5, 7, 11, 24).

పచ్చిరాయి[2] : చూ.పర్యా. పచ్చిటిక. కల్లంమీద కాల్చడానికి సిద్ధంగా ఉంచిన ఇటుక (కో. 37, 42, 43, 45, 46; రా. 11, 13, 24).

పచ్చిరి : (ఐ. పచ్చిల్లు). చూ. పర్యా. సీల. గానుగచెక్రం బెసగకుండా బిగించే కొయ్యమక్క (కో. 32).

పచ్చిరొత్తు : చూ. పర్యా. పచ్చిటిక. కల్లంమీద కాల్చడానికి సిద్ధంగాఉన్న ఇటుక (తె. 19, 23, 25).

పచ్చిసున్నపురొత్తు : చూ. పర్యా. గరికిరాయి. సరిగా కాలక సున్నం బాగా ఇవ్వనిరాయి (తె. 23).

పచ్చెన : చూ. పర్యా. కాల. కప్పేటప్పుడు వెల్లకిలపెట్టిన పెంకు (తె. 30).

పచ్చకూన : చూ. పర్యా. పక్కకూన. కూనమంచి పగలగొట్టి తీసిన పగడాగం (తె. 30).

పంచ : ఉ. పంచ, పంచా. పర్యా. పంచడా, పడసాల, పరాచ, పావంచా, మొగసాల, వరండా[1], వసారా[1], సాయిబాన్[1]. బోపా(2). ఇంటిముందున్న కప్పుచేసిన అమరిక. చూ. చిత్రం 17.3 (కో. 2, 6–8, 12, 13, 33, 36–39, 46, 48; తె. 19, 30; రా. 10, 13).

పంచకమ్మి : చూ. పర్యా. సరం[1](1). పంచస్తంభాల మీదవేసే అడ్డవాసం. చూ. చిత్రాలు 4.5, 275.5 (కో. 2).

పంచగూడు : పర్యా. తల్పిగూడు, మొత్తగూడు. దడ్వాజా పక్కనవున్న గూడు (తె. 42; రా. 10, 14).

పంచదూలం : చూ. పర్యా. సరం[1] (1). పంచస్తంభాల మీదవేసే అడ్డవాసం. చూ. చిత్రం 275.5 (కో. 3).

పంచపట్టి : చూ. రూ. పంచపెట్టి (కో. 3).

పంచెపట్టి : రూ. పంచపట్టి. పర్యా. తుంబె. పంచ దించ దానికి వీలుగా గోడలోకి దన్నుపెట్టిన కొయ్యవాసం. చూ. చిత్రం 275.8 (కో. 4; రా. 9).

పంచపాగ : పంచవైపు (కో. 49).

పంచం : పంచాంగం (కో. 2).

పంచమిద్ది : పంచలుదించిన మట్టికప్పుగల ఇల్లు. చూ. చిత్రం 262.1 (కో. 1).

పంచరా : చూ. పర్యా. పంచె ఇంటిముందున్న కప్పుచేసిన అమరిక. చూ. చిత్రం 4.5 (కో. 1).

పంచరాలు : పంచదించడానికి వాడిన గుండ్లు. చూ. చిత్రం 7.1 (కో. 5, 13, 15, 16).

పంచాది : ఉ. పంచూది, పంచోది, పంచోరు. చూ. పర్యా. వంటగది. వంటచేసేగది (కో. 7, 11, 13, 14, 16, 17).

పంచోతుకం : వి‌ణ. పంచోచుకపు-. రూ. పంచోడి. నిర్మాణ ద్రవ్యంగా పనికివచ్చే కలపనిచ్చే అడవిచెట్టు. దీన్ని 'పంచ్వోడి, పాంచువోని' అనికూడా అంటారు. *Bridelia montana*, Blume, Lush (తె. 14).

పంచోది : చూ. రూ. పంచోచుకం (తె. 3).

పంజర : (1) చూ. పర్యా. పంచిరి. నీడకోసం స్తంభాల మీదరడిలో ఆకులో పరిచి ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణం. చూ. చిత్రం 317 (తె. 16). (2) చూ. పర్యా. వాసపోత. ఇంటికి వాసాలు ఎక్కటం (తె. 20). (3) రూ. పందర. ఇంటికప్పు నేత మొదలుకాక ముందు, కూచాలపై అడ్డకమ్మలు వేసి వాటిమీద ఆకులు పరిచి ఉంచిన చట్రం (తె. 21).

పంజరపునేత : పర్యా. బంతికట్టు. చుట్టింటికి చుట్టూ కట్టిన మండల కట్టు (కో. 3).

పంజరం : చూ. పర్యా. ఓల. చెక్కకు రెండువైపులా బొంగులు బిగించి మోతకు పనివచ్చేటట్లు చేసిన సాధనం (తె. 22).

పంజా : చూ. పర్యా. దంతె[2]. గులకరాళ్లు మొదలైనవి లాగి కుప్ప చేయడానికి పనికివచ్చే సాధనం. పళ్లు బిగించిన అడ్డుకర్ర. పట్టుకోడానికి పొడుగాటి కర్ర ఉన్న పనిముట్టు (తె. 22).

పటాస్‌కమ్మి : రాతి స్తంభపు గద్దె అడుగుభాగం. చూ. చిత్రం 224.1 (కో. 11).

పటుతరం : ఇంటి దర్వాజాముందు కట్టిన కట్టడం (తె 44).

పట్ట[1] : ఉ. పట్టా. పర్యా. పరదా. గోగునారగుడ్డ (కో. 29, 30, 37, 38, 43; తె. 25, 26, 30; రా 4, 8, 10, 11, 13, 31).

పట్ట[2] : పర్యా. లుక్కా, వలపోస. దర్వాజా కిటికీ చట్రాలు గోడలో పడిలకుండా నిలవడానికి కమ్మీలకు బిగించిన ఇనపబద్దీ. వంపుగా ఉంటుంది (కో. 48).

పట్టా[1] : పర్యా. కట్టు[1](1). కమ్మి[1]. బంతిచక్రం అరిగి పోకుండా అడుగున బిగించిన ఇనపబద్దీ. చూ. చిత్రం 74.3 (కో. 25, 29_31, 33_35, 37, 38, 42, 43, 45_50; తె. 4, 5, 7_12, 32_34, 37_39, 44; రా. 2, 26, 31, 32).

పట్టా[2] : చూ. పర్యా. ఎన్నికమ్మి. కత్తెరమూలల్లో అతికిన రేకుపలక (కో. 50; తె. 13).

పట్టా[3] : చూ. పర్యా. బందు[1](1). లలుపు రెక్కలు పిడసల మీద తిరిగేటట్లుచేసే ఇనపబద్దీ. ఒకవైపు చుట్టగావంచి ఉంటుంది. రెండోవైపు తలుపురెక్కకు బిగించిఉంటుంది. చూ. చిత్రం 171.5 (కో. 24, 29; తె. 41).

పట్టా[4] : చూ. పర్యా. చాలు[1](1). పెంపు పేప్పులోని వరస. చూ. చిత్రం 276.16 (రా. 4).

పట్టా[5] : చూ. పర్యా. బేలుకట్టు. సున్నబ్బట్టీ పగలకుండా చుట్టూవేసిన ఇనప కట్టు. చూ. చిత్రం 64.3 (రా. 17).

పట్టాపిడస : ఇనప బద్దీని వంచి చేసిన పిడస (కో. 29).

పట్టాబందు : చూ. పర్యా. బందు[1](1). తలుపు రెక్కలు పిడసలమీద తిరిగేటట్లుచేసే ఇనపబద్దీ ఒకవైపు చుట్టగా వంచిఉంటుంది. రెండోవైపు తలుపురెక్కకు బిగించి ఉంటుంది. చూ. చిత్రం 174.5 (కో. 21).

పట్టి[1] : చూ. రూ. పట్టె[1](1). (కో. 2, 5, 19, 26; తె. 3, 21, 42).

పట్టి[2] : చూ. రూ. గంబట్టిపై. తలుపురెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యబద్ద. చూ. చిత్రం 174.3 (కో. 7,36).

పట్టి[3] : పాయ్యాలు, పేర్వాటు చేయడానికి బట్టీ అడుగు భాగంలో పేర్చిన ఇటికల వరస (తె. 7).

పట్టికర్ర : పర్యా. పాతుకర్ర[1]. బట్టీ గొట్టం పడకుండా తీగలను కట్టిన కొయ్య (కో. 19).

పట్టిడ : (బ. పట్టిమ్లు.) చూ. రూ. పట్టెడ (కో. 31).

పట్టింపు : పంతం, పట్టుదల (కో. 37, 47; తె. 22: రా. 5, 7, 9).

పట్టీ[1] : రూ. పట్టె. చూ. పర్యా. బొద్దు[3](1). కప్పు ఎగరకుండా దానిమీద వేసే కట్ట. చూ. చిత్రం 25.4

(కో. 2, 13, 19, 21, 25-27, 29-32, 37, 43, 45, 46, 49; తె. 1, 7, 14, 22, 23, 36, 38, 40, 41; రా. 28, 31).

పట్టె[2]: చూ. రూ. పట్టె (కో. 25, 42, 44, 46; తె. 34; రా. 7).

పట్టె[3]: (1) పర్యా. కమ్మి[2]. లావాటి చువ్వ (కో. 19, 20; తె. 29; రా. 28). (2) చూ. పర్యా. కమ్మి[1]. కిటికీలో అడ్డంగాగాని నిలువుగాగాని విగించిన ఇనపచువ్వ. చూ. చిత్రం 194.5 (తె. 18).

పట్టీచూరు: కాతచూరుకన్నా పెదల్పుగా బొద్దుచూరుకన్నా సన్నగాఉండే చూరు. చూ. చిత్రం 274.1 (కో. 30).

పట్టు[1]: చూ. పర్యా పాకరం. తిగుళ్ళదేలి వాడకానికి పనికి వచ్చే స్థితి (కో. 17, 37).

పట్టు[2]: చూ. పర్యా. విస్త్ర. గట్టితనం (కో. 48).

పట్టు[3]: చూ. రూ. పట్టె (రా 16).

పట్టుడు: (1) చెక్కుడు, చెక్కటం (తె. 5). (2) రుద్దటం (తె 7).

పట్టుదనం: పట్టుగా ఉండే స్వభావం (తె. 42).

పట్టునల: చూ. పర్యా. కొలత. పరిమాణం (రా. 8).

పట్టె[1]: (1) రూ. పట్టి. పర్యా. కడ్డీ[1](2), కమ్మి[3], చదరం[3](1), బాజు[1](2), వాటు[1](2), వాసకొయ్య, శ్రేణి. కొయ్యవాసం (కో. 3, 10, 15, 16, 44.48, 50; తె. 1, 12, 14, 36, 41). (2) చూ. పర్యా. నిలువు[1](1). ద్వారబంధపు నిలువుకమ్మి. చూ. చిత్రం 172.4 (కో. 34). (3) చూ పర్యా. జాపీకమ్మి. కత్తెర పక్కల వాలుగాఉన్న కమ్మి (కో. 49).

పట్టె[2]: (1) పర్యా. మట్రం[2]. స్తంభానికిపైన, దూలానికి క్రిందా నగిషీగాచేసిన కట్టుబడిపనిలో, కొన చదునుగా ఉండేటట్లుకట్టిన వెదల్పుగా, పొడుగ్గాఉండే ఉబ్బెత్తు భాగం (తె. 41). (2) రాతిస్తంభపు గద్దెలోని దీర్ఘ చతరస్రాకారంగా నున్నగా మలచబడిన భాగం. చూ. చిత్రం 50.1 (రా. 17).

పట్టె[3]: (1). చూ. పర్యా. వలుపు(1). పసుపులను కట్టివేసే లావాటి తాడు (కో. 3; 10, 15). (2) చూ. రూ. పట్టెడ (రా. 14).

పట్టె[4]: చూ. పర్యా. అర్ధకట్టె. గిలకను దిగించడానికి పీటగా చావిమీద వేసిన అడ్డుకొయ్య (రా. 8).

పట్టెచెక్క: చూ. పర్యా. కత్తిక్కత్తి. లాదుమీద మోకి చదును చెయ్యడానికి వాడే కొయ్యకత్తి. చూ. చిత్రం 146 (కో. 11).

పట్టెడు: చూ. పర్యా. చేతిడి. పిడికెడు (తె. 28).

పట్టెరమట్టి: జేబిందుపిడి (తె. 25).

పట్టె(పీకు): చూ. పర్యా. బిందు[1](1). తలుపురెక్కలు పిడసలమీద తిరిగేటట్లు చేసే ఇనపచిట్టి. ఒకవైపు చుట్టుగా వంచి ఉంటుంది. రెండోవైపు తలుపురెక్కలకు దిగించిఉంటుంది. చూ. చిత్రం 174.5 (తె. కో: రా. 15, 21).

పట్టె: రూ. పట్టి[2], పట్టు[3]. పర్యా. గీటు[4], గీత, బిడ్డ, వాత. ముగ్గుతో గీసిన గీత (కో. 39; తె. 5, 8, 11, 38, 41; రా. 28).

పట్టెడ: ఉ. పెట్టెడి, పట్టెడు-(బ. పట్టెండ్లు, పట్టెన్ను, పట్టెళ్ళు). రూ. పట్టెడ, పట్టె[3](2), పట్టెవ. పర్యా. జతిక్కె, జుత్తిగ, జోడు[2], జోత, జోలి, దండ[5], దొత్తె, బాదుజోడు, బీరటాకు, బేర[1], బేరటాకుజోడు, బేరడాకు, బేరడు, బేరడుజోడు. గొడ్ల మెడలకు అందానికిగాని, వాటివి కాడికి పూన్చడానికి గాని, కట్టే తాడు లేక తోలి. చూ. చిత్రం 74.9 (కో. 33-35, 37, 38, 41, 42, 44, 46; రా. 8, 9, 11, 12, 15, 16, 30).

పట్టెడతులి: చూ. పర్యా. కవిం. కాడిమానులోవి రంధ్రం (రా. 31).

పట్టెన: (బ. బట్టెను). చూ. రూ. పట్టెడ (రా. 31).

పట్టెరొత్తు: గోడలు కట్టేటప్పుడు ముందు మొక పక్కల్లో వచ్చేటట్లు పెట్టేవి రాయి (తె. 10).

పడ : ఇటుకరాళ్ల పేర్పులోని వరస (తె. 21).

పడక[1] : రూ. పడగ. చూ. పర్యా. పరుపు[1](1). ఇటుక తానసరాళ్లను వాటి మందంమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (కో. 11).

పడక[2] : చూ. పర్యా. కాంక్రీటు. కట్టుబడికి కావలసిన రాళ్లు పోరికే గుట్ట (తె. 22)

పడకకప్పు : వెడల్పూ, వాలూ తక్కువైన పెంకుకప్పు. చూ. చిత్రం 273 (రా. 31).

పడక(టి)గది : పర్యా. పడకటిల్లు. పడుకొనే గది (కో. 8, 9, 15, 18, 21, 27-32; తె. 4, 5; రా. 16).

పడకటిల్లు : చూ. పర్యా. పడక(టి)గది. పడుకొనేగది (రా. 28).

పడకీ : చూ. పర్యా. పదరం, పడపు[2], పలక[2], పేటు[1], పొర, లేయర్. రాళ్లలో ముఖ్యంగా మట్టురాళ్లలో (Sedimentary rocks) రేకులు రేకులుగా కనిపించే సన్నని పల్చని రాతిపలక (కో. 11).

పడకేయు : క్రి. చూ. పర్యా. కొంగడబెట్టు. పడుకోబెట్టు (తె. 20).

పడగ : చూ. రూ. పడక[1] (కో. 40, 49).

పడగపట్టె : ఉ. పడిగి-, పడిగై-. రూ. వగిడిపట్టె. చూ. పర్యా. పెడిగవాసం. వెనుగాడి చాలిన మూల వాసాలకు మధ్యగా పరిచిన వాసం (తె. 21, 22, 25).

పడతరం : (1)ఉ. పడ్తరం. చూ.పర్యా. కడపబంద. (1)దర్వాజాచట్రం కింద బేసుమెంటు పైన గడపగా వేసే రాయి (తె. 10, 30). (2) చూ. పర్యా. క్లాజు. సిమెంటు పోతపోసి తయారుచేసిన కప్పు. చూ. చిత్రం 77.1 (తె. 24, 27).

పడమట్టిల్లు : ఉ. పవమట్టిల్లు, పరమట్టిల్లు. (బ.-ఇండ్లు). చూ. పర్యా. దేవుడిగది. దేవుడి బొమ్మ పెట్టి పూజచేసు కొనే గది (కో. 49; తె. 7, 15, 42, 44).

పడమర : రూ. పవమర, పరమర. సూర్యుడు అస్తమించే చిక్కు (కో. 5, 24, 27; తె. 24).

పడమరగది : చూ. పర్యా. దేవుడిగది. దేవుడిబొమ్మపెట్టి పూజ చేసుకొనే గది (కో. 30).

పడసాల : ఉ. పడశాల. చూ. పర్యా. పంచె. ఇంటి ముందున్న కప్పువేసిన అరుగు. చూ. చిత్రం 17.3 (తె. 35, 37, 41, 42; రా. 14-18, 20, 23, 24, 27, 28, 30).

పడసాలకొటీడు : చూ. పర్యా. జగిలి[1]. హాలు పక్కగది (తె. 37).

పడారి : రేపరుచెక్క (తె. 24).

పడి : వెడల్పు తక్కువగా ఉండే అరుగు (కో. 9, 20).

పడికట్టు : చూ. పర్యా. సపోటు[2]. బట్టీ గోడలు పక్కకు వాలిపోకుండా పోటీగా కట్టిన చిన్న గోడ (రా. 9).

పడిగవాసం : పర్యా. పడిగపట్టె, పడిగిబద్ద. వెనుగాడి చాలిన మూలవాసాలకు మధ్యగా పరిచిన వాసం (తె. 14, 15, 17, 18, 25-27, 32, 34; రా. 10, 13).

పడిగిబద్ద : చూ. పర్యా. పడిగవాసం. వెనుగాడిచాలిన మూలవాసాలకు మధ్యగా పరిచిన వాసం (కో. 47).

పడిగుండి : చూ. పర్యా. తాపలగూడు. మెట్లకు ఎండా, వానా తగలకుండా కప్పులాగా పెట్టిన గూడు (రా. 3).

పడిమెట్టు : అరుగుముందున్న మెట్టు (కో. 19).

పడుగు[1] : (1) తిన్నని అతుకు (కో. 26, 28; తె. 1). (2) లాదులో నిలువుగా పేర్చిన తారసరాయి (కో. 9, 17). (3) చూ. పర్యా. అపురాయి[1](1). ఆర్చి గట్టిపడే వరకు మూసమీద ఆధారంగా పేర్చిన రాయి. చూ.చిత్రం 230.2 (తె. 16).

పడుగు[2] : (1) ఆము పైభాగం, పరుపు (కో. 36). (2) చూ. రూ. పదుకు (రా. 2).

పడుగు[3] : పర్యా. గుట్ట[1](3), మండి[2](3), మదిర, రాశి(2). సున్నపుకుప్ప (కో. 21, 25, 27, 30; తె. 8, 12, 16, 37).

పడుగు[4] : చూ. పర్యా. మట్టం[1]. అంతటా ఒకే ఎత్తులో ఉండటం (కో. 25, 26).

పడుగు[5] : చూ. పర్యా. తాడు (1). సారకు పురిబెట్టిగాని, వేసి గాని తయారుచేసిన లావుపాటి నులక (కో. 4).

పడుగు[6] : పర్యా. ఐన్యాదిపాయ. వునాదిగుంట (కో. 18).

పంటి : రూ. పంచె. చూ. పర్యా. బింగ. ఇసుకరేణుతో చేసిన పెద్దపాత్ర (తె. 24).

పంటించు : క్రి. చూ. పర్యా. బల్లించు. బల్లెదపట్టు (తె. 17).

పంచె : చూ. రూ. పంటి (కో. 47).

పంచిటిక : ఉ. పండిటికె, పండిటుక. పర్యా. ఎఱుపుబెడ్డ, ఎఱ్ఱగాల్పురౌతు, కాల్పురాయి[4], పక్కి, పంటుగాల్పురాయి, మంచిటికె, మస్తుగాల్పురౌతు. బాగాకాలిన ఇటిక (కో. 19, 22, 24, 29, 31, 32: తె. 7, 12, 30).

పండుగాల్పు : చూ. పర్యా. ఎఱ్ఱగాల్పు. ఇటుక మొద లైనవి సరిగా కాలడం (రా. 2).

పండుగాల్పురాయి : రూ. పర్యా. పండిటిక. బాగా కాలిన ఇటిక (కో. 45).

పంగ్ర : (<ఉర్దూ. పెంగ్ర). తెలుగులో 'వల్లకుక' అని పిలవబడే పొదగాపెరిగే చెట్టు. నల్లరేగడిలో, అడవుల్లో, చెమ్మనేలల్లో 3000 అడుగుల ఎత్తయిన కొండలమీద పెరుగుతుంది. ఎఱుపుదాలుగా ఉండే గోదుమవన్నె బెరడు, బూడిదరంగులోగాని, తెల్లగాగాని ఉండే కొయ్య, తెల్లని సువాసన పూలు, దీని లక్షణాలు. కలప వంటచెరకుగా పనికివస్తుంది. *Randia uliginosa*, DC. (తె. 39).

పండ్లపార : చూ. పర్యా. దంతె[2]. గులకరాళ్ల మొదలైనవి లాగి దుప్ప చేయడానికి పనికివచ్చే సాధనం. పళ్ల బిగించిన అడ్డుకర్ర. పట్టుకోడానికి పొడుగాటి కర్ర ఉన్న పనిముట్టు (తె. 17).

పండ్లసుత్తె : రూ. పన్లసుత్తె, పళ్లసుత్తి. చూ. పర్యా. పల్లసుత్తె. రాతిని చీల్చడానికి పనికివచ్చే ఉక్కువళ్లగల సుత్తె (తె. 15).

పతకబిగువు : పెండె చేల్చి మూలాంపీద పరిచి వాటిని బిగించే బిగింపు (కో. 47).

పతకం[1] : చూ. పర్యా. చిలుకు. తాళం వేయడానికి వీలుగా అమర్చిన పరికరం. ఒక రెక్కపై నాగవాసం వంటి కొండి బిగిస్తారు. దానికి తగులుకొవడానికి వీలుగా రెండో రెక్కపై బిగించిన ఇనపబద్ది (తె. 9, 24).

పతకం[2] : (1) ఇల్లు కట్టడానికి నామ లగ్న రాశి ఫలితాలు చూపే పట్టిక (తె. 10). (2). వసూలు, కట్టవలసిన ఇంటి రేఖారూపం (తె. 15).

పతలా : చూ. పర్యా. జోడు. వీళ్లు మట్టి కలిసి కలియకుండా ఉన్న స్థితి (రా. 32).

పతాకం : పర్యా. నార్దపాయింటు. దిక్సూచి. దిక్కులను నిర్దేశించే ఆయస్కాంతపు ముక్కలాగల యంత్రం (తె. 13).

పత్తి : రేగడినేలల్లో పండించే వాణిజ్యపు పంట. జూన్-జులైలో వండుతుంది. గింజలు మూనెకు పళ్లుగాపానికి పనికి వస్తాయి. కంపను కప్పుకు వాడతారు. దీన్నే 'అడవిబూరగ, కొండబూరగ' అంటారు. Cotton., *Cochlospermum gossypium*, D C; Lush., *Gossypium herbaceum*, Roxb; Willd. (కో. 23, 35, 39. 41; తె. 7, 42; రా 24, 30).

పత్తు : చూ. పర్యా. చౌకంరాయి[1](2). నాలుగువైపుల మలచబడి కట్టుబడిలో వాడబడే రాయి. చూ. చిత్రం 49 (రా. 15).

పత్తుకొట్టు : క్రి. (రాతివి)నాలుగు పక్కలా సమంగా చెక్కు (రా. 15).

పత్రి : పూజకు వాడే ఆకు (తె. 31).

పత్రించు : క్రి. పర్యా. తెంపు[1], మట్టగించు. క్రమంగా తగ్గించు (కో. 42, 44, 45, 47; తె. 32).

పత్రింపు : రూ. బత్రింపు. పర్యా. ఆపుపెట్టు, కత్తరింపు, తెప్పు[1], తెంపు[2], తొక్కుడు[2], దర్శింపు. కట్టుబడిలో క్రమంగా తగ్గించే తగ్గింపు. పెంచే పెంపు చూ. చిత్రం 157.5 (కో. 13, 14, 16, 17, 19, 25, 26, 33, 46, 47).

పత్రింపుగోడ : పై అంచువైపుకు క్రమంగా చిన్నదైన గోడ. చూ. చిత్రం 157.6 (కో. 45).

పత్రింపుపునాది : పర్యా. పైపొంతిషను, బేసుమెంటు. గోడ. నేలమట్టానికి దెడిల్ని తగ్గించి పునాదిగోడమీద పట్టిన గోడి. చూ. చిత్రాలు 17.4, 158.6 (కో. 6).

పదనిక : చూ. పర్యా. అడుగురాయి. ఇంటి నేలమీద పరిచే పల్చని రాయి (కో. 50).

పదం : (1) చూ. పర్యా. లెక్క, సంఖ్య, గణన. పద్దు (కో. 23). (2) పేరు ఫలాన్ని నిర్ణయించి ఇంటికి నిర్ణయించిన ఆయువు (రా. 30).

పదరం : చూ. పర్యా. పడకి. రాళ్లల్లో, ముఖ్యంగా మట్టిరాళ్లలో (Sedimentary rock-) రేకులురేకులుగా కనిపించే సన్నని పల్చని రాతిపలక (రా. 24).

పదుకు : రూ. పడుగు[2](2), పదుగు. చూ. పర్యా. పడుపు[1](1). ఇటుక తారసరాళ్లను వాటి మంచంమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (రా. 15)

పదుగు : చూ. రూ. పదుకు (కో. 1).

పదును : చూ. పర్యా. పాకం. జిగుడుదేలి వాడటానికి పనికివచ్చే స్థితి (కో. 44).

పన : (ఉ. పనాది). చిన్న గడ్డికట్ట (తె. 21).

పనక : చూ. రూ. పొనక[1] (రా. 21).

పనకం : చూ. పర్యా. జవాయితాడు. కాడినుంచి పోలుగర్ర కిందుగా దొలుపువరకు కట్టిన తాడు (రా. 30).

పనక మోకు : చూ. పర్యా. జవాయితాడు. కాడినుంచి పోలుగర్ర కిందుగా దొలుపువరకు కట్టిన తాడు (రా. 16).

పనకుచ్చు : పళువు ముఖంమీదకు వేలాడే కుచ్చు (తె. 38).

పనగడి : ఉ. పనగడ. చూ. రూ. పలగడి (తె. 13, 15, 21, 31).

పనగుంజ : చూ. రూ. వరగుంజ (తె. 36).

పనపనబోవు : క్రి. (గడ్డపార) మొత్తగాదిగు (తె. 23).

పనమర : చూ. రూ. పడమర (కో. 22; తె. 5, 12, 15, 29).

పనస : ఉ. పడస. వరమారమి 60 పాళ్ల బరువుదాకా తూగే పెద్దకాయలను కాసే పెద్దచెట్టు. కాయలు 1–2½ అడుగుల పైజులో ఉంటాయి. దీని పనుపచ్చ కొయ్య కలపగా ప్రశస్తం. దర్వాజాలు, తలుపులు చేయడానికి మంచిది. Jack (-fruit) tree, *Artocarpus integra*, W. I., *A. integrifolia*, Linn., Watts (కో. 12, 19; రా. 17, 18).

పనాల్ : చూ. రూ. పర్నా (తె. 42).

పనిగాడు : బంగారప్పని కులవృత్తిగా చేసేవాడు, కంసాలి (రా. 2).

పనిముట్టు : చూ. పర్యా. కొరమట్టు పనులు చేయడానికి వాడే పరికరం (కో. 11, 29, 31, 33, 41–43, 45, 46; తె. 2–7, 9, 16–19, 22, 23, 30, 34, 38).

పనివరసరాయి : చూ. పర్యా. ఉన్కెరాయి. కొద్దిపాటి సిలికాకణాలు, లోహామ్లజనితం (Iron oxide), సున్నం జిగురుమట్టి (Clay) మొదలైన వాటిచేత గట్టిపరచబడి చిన్నచిన్న 'క్వార్జ్' (చూ. కనికరాయి) కణాలతో తయారైన ఈరాయి సాంకేతికంగా 'శాండ్‌స్టోన్' (*Sand stone*) అనబడుతుంది. స్వచ్ఛమైన ఈరాతి రకాల్లో క్వార్జ్ సిలికాలు మాత్రమే ఉండగా, మలిన జాతుల్లో ఫెల్‌స్పార్ (చూ గుండురాయి) మొదలైన ఇతర ఖనిజాలు కూడా ఉంటాయి. ఇసకనుంచి ఈరకం రాయిగా పరిణమించి తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల ఇదే 'క్వార్జ్' (చూ. ఎర్రరాయి)గా మారుతుంది. ఇళ్లకట్టు బడికి, రోడ్లు వేయడానికి, నేలమీద పరవడానికి, ఈ రాయి వాడబడుతున్నది (కో. 25)

పనివాడు : ఉ. పనోడు, పనిచేసేవాడు (కో. 17, 23, 28; తె. 1, 5, 10, 43)

పంతెకొక్కు : రూ. పందికొక్కు. చూ. పర్యా. చెవి. గిలకకు రెండు వైపులా ఆధారంగా నిలపబడిన చిన్న కొయ్యముక్క. చూ. చిత్రం 294.4 (తె. 29, 31).

పంద : చూ. పర్యా. మోపు[1]. గడ్డికట్ట (తె. 21).

పందర : చూ. రూ. పంజర(3). (తె. 26).

పందికొక్కు : చూ. రూ. పంతెకొక్కు (తె. 13).

పందిగుండ్రెరాయి : చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone : $CaCO_3$). అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల నిక్షిప్త శకలాభాగాల్లోని 'కేర్బొనేట్' అనే ద్రవ్యం తీవ్రతాప పీడనాలవల్ల మొదట ఊరాయిగా మారి,తర్వాత దీనికణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble : చూ. ఎర్రరాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఊరాయి శుద్ధత స్వాభావలక్షణాలను బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం (=3) మాత్రమే దీని మున్నది. బిగటుగా ఉండే ఊరాతి రకాలను కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సిమెంటును తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఊరాతిరకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్పౌడరు మొదలైన వాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగులోను దొరుకుతుంది. ఊరాతిరకాలు ఇళ్ల కట్టడంలోను, రోడ్ల వేయడంలోను, అలంకరణసామాగ్రిగాను ఎక్కువ వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం ఊరాతిజాతికి చెందినవే. ఊరాయి ముదురు గోధుమరంగుది లేక చాకొలెట్రంగుది. ఈచాయ సిలికాన్ కలిసినందున ఎచ్చిందంటారు (రా. 9, 32).

పందిరి : ఉ. పందిర. ఎఱ. పంచిటి_. (బ. పందిళ్ల, పందిర్లు, పందిళ్లు, పందుర్లు). రూ పందిలి. పర్యా పంజర(1), మంచె(1). నీడకోసం స్తంభాలమీద తడికలో, ఆకులో పరిచి కట్టిన తాత్కాలిక నిర్మాణం. చూ. చిత్రం 317 (కో. 4, 8, 9, 13, 15–18, 21, 22, 28–33, 37, 38, 43, 44; తె. 1, 3, 4, 6, 13–15, 24, 29–31, 38, 41, 42, 44: రా. 12, 25, 27, 32).

పందిరిమాల : రూ. పందిరివాటి. చూ. పర్యా. చట్టాల. ఇంటి మధ్యగది; భాగం (తె. 42, 44).

పందిరిమొగటం : పిల్లమూలాన్ని మూలం మీద నిలిపే వీలుపుకర్ర (తె. 21).

పందిరివాటి : చూ. రూ. పందిరిమూల (తె. 39).

పందిలి : ఉ. పందిళి. చూ. రూ. పందిరి (కో. 49; రా. 2, 14).

పన్నకం : చూ. పర్యా. పడపు[1](2). ఇటిక మొదలైనవి ఒక క్రమంలో ఒకచోట చేర్చటం (తె. 35)

పన్నా : చూ. పర్యా. మట్టు[1]. ఎత్తుగాని లోతుగాని చెప్పే పరిమాణం. రెండు గజాల లోతు గలది (రా. 29, 32).

పన్ను[1] : క్రి. చూ. పర్యా. అల్లు. కూర్చు (తె. 35).

పన్ను[2] : (1) (బ. పంట్లు, పన్నులు, పన్లు). చూ. పర్యా. అనుసు[1]. తాపీ పిడిమీది రేకుచుట్టు. చూ. చిత్రం 83.3 (కో. 24, 29, 32, 36–38, 41, 42, 46, 49). (2) తూముకు పిడిని బిగించిపట్టే లోహావలయం (రా. 2, 10).

పన్ను[3] : (1)(బ. పర్లు). ఇనపముర్లాలాంటి బిద్ద(తె.13). (2). (బ. పంట్లు, పన్లు). దంతె అడ్డుకర్రకు బిగించిన ఇనపముల్లు (తె. 13, 29).

పన్ను[4] : ఆక్సీకి లోపలివైపున ఉండే వంపుల అనుసు (కో. 29, 31).

పన్ను[5] : చూ.పర్యా. కడియం[1](1). స్తంభం చుట్టూకట్టుగా వేసిన పలచని రేకుచుట్టు (కో. 36).

పన్లమత్తె : చూ. రూ. పండ్లమత్తె (తె. 13)

పబ్బ : పాలకో అల్లిన పైపెంచె (తె. 27,29–31 36).

పబ్బుపరుపు : చూ. పర్యా. కమ్మపరుపు. మట్టి కట్టుమీద ఆకులు పేర్చడం (తె. 27).

పమ్మిక : చూ. పర్యా. ప్రమిద. దీపం వెలిగించే మట్టి పళ్లెం (కో. 7).

పయిట్రేల : పర్యా. పొద్దట్రేల,పొద్దుట్రేల.ఉదయం(రా.18).

పయ్యా : (<హిం. పహియా) చూ. పర్యా. చక్రం(1). బండికుండలో బిగించిన ఆకులను పట్టి ఉండే గుండ్రటి కొయ్యచట్రం. చూ. చిత్రం 74.1 (తె. 32, 37_39).

పర[1] : రూ. పర్ర. పర్యా. కుండబుట్ట, (కొలత)కుండ, కొలతబ్టి, కొలతకొట్టి, కొలబుట్ట,కొల్తపెట్టె, పరపెట్టె, పరమా, పూటు పెట్టె, పెట్టె(2). సున్నం, గులక మొద లైనవాటి కొలతకు వాడే సాధనం (కో. 31; రా. 24).

పర[2] : (బ. పరలు, పరాలు). పర్యా. కోడిపట్టె(2), చేంతపట్టె(2), రొక్కుడిపట్టె. బండి పరంనుంచి నొగ మానుమీదికి ఎగించిన పట్టె (కో. 45, 46).

పర[3] : చూ. రూ. పర్ర[1] (కో. 5).

పర[4] : ఇసక, సిమెంటు, నీళ్లలో కలిపిన ద్రవ్యం (రా.20).

పరక[1] : చూ. రూ. పొరక (కో. 24; రా. 4, 5, 7, 8, 10, 17).

పరక[2] : బట్టీనుంచి చెడిపోయిన సున్నాన్ని తొలగించడానికి వాడే పెట్టెలాటి ఇనపసాధనం (కో. 33).

పరక[3] : ఎనిమికో వంపు (తె. 13).

పరక[4] : పర్యా. పొరాపు, సువార. పలచన (తె. 17).

పరకమిట్టి : చూ. పర్యా. ఎర్రమట్టి. అంతర్గత శిలల శైథిల్యంవల్ల ఉష్ణదేశాల్లో ఏర్పడే ఎరుపుడాలు మట్టి. నిర్మాణరీతిలో కొద్దిపాటి మార్పులున్నప్పటికీ, సామాన్యంగా ఇనుము, సత్తు (Alluminum), ఆమ్లజని (Oxygen), మొదలైన మూలద్రవ్యాలతో కూడి ఉంటుంది. చాలా ప్రాంతాల్లో లభిస్తుంది. సున్నం, సిమెంటు, పెంకు, మొదలైన నిర్మాణద్రవ్యాల తయారీలో ఎక్కువగా వాడబడుతుంది. సాంకేతికంగా దీన్ని 'లేటరైట్' (*Laterite*) అంటారు (రా. 3).

పరగుంజ : ఉ. పరిగుంజి. రూ. పనగుంజ. పర్యా. సారుగుంజ. గోడలో నాటిన గుంజ. చూ. చిత్రం 166.3 (తె. 31, 35).

పరంకట్టిల్లు : పెండెకట్లుగల ఇల్లు (రా. 10).

పరంకట్టు : పూరింటి చట్రంమీది పెండెకట్టు (రా. 10).

పరంకి : ? పరంగి, *Boswellia serrata* or *typica*, Roxb., Lush. (తె. 20).

పరంకొమ్మ : చూ. పర్యా. ఆడిగ, నిలువుపట్టె(3), నిలువుపార, నిలువుపాల్రు, పరపుకొమ్మ, పరవ, పలగడిదబ్బ, పారపట్టె, పారు[2], పారుపట్టె. బండి చట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (కో. 34, 35, 39; రా. 27, 29, 30, 32).

పరజా : చూ. రూ. పరదా(2). (కో. 6).

పరజా(గోడ) : చూ. పర్యా బాల్కనీ. గోడమీదినుంచి ముందుకు పొడుచుకొని వచ్చిన కప్పు (తె. 20, 25).

పరంచ : చూ. రూ. పరంజా (తె. 29, 30).

పరంచకట్టె : పచ్చిబంగళాపెంకును అరబెట్టేగడిచెక్కిన కొయ్య (తె. 29).

పరంజా : ఉ. పరంజి. రూ. పరంచ, పరంజి, పరింద. చూ. పర్యా. గోవ[1]. ఎత్తుగా ఉండే గోడలను కట్టడానికి వాటి పక్కనే కట్టిన తాత్కాలికపు నిర్మాణం. ఒకవైపున నేలలోకి పాతిన కర్రలను, రెండోవైపున కట్టుతున్న గోడలో పెట్టిన కన్నాలను, కలుపుతూ అడ్డకర్రలు వేసి దీన్ని నిర్మిస్తారు. దీనిపై పనివాడు నిలవడానికి, సామగ్రిని పేర్చుకోడానికి, వీలుగా వెదురుగడలను పరుస్తారు. లేదా చెక్కలు పెట్టారు. లేదా తడికలు వేస్తారు. పని పూర్తికాగానే దీన్ని విప్పిచేసి గోడలోని రంధ్రాలు పూడుస్తారు. చూ చిత్రం 76 (కో. 2, 4, 17–19,21, 22, 24, 27, 29, 31, 32; తె. 5, 6).

పరంజి : ఉ. పరంటే. చూ. రూ. పరంజా (కో. 3, 6, 9, 20, 35; తె. 7).

పరతబొంగు : ఒకరకం వెదురుబొంగు (తె. 36).

పరద : (1) పర్యా. తెరగుడ్డ. తెరగావాడే దంగుగుడ్డ (తె. 8, 11, 29; రా. 16, 18, 20). (2) రూ. పరజా. చూ. పర్యా. పట్ట. గోగునారగుడ్డ (కో. 32).

పరద(గట్టు) ఉ. పర్దా-. చూ. పర్యా. బాల్కనీ. గోడమీది నుంచి ముందుకు పొడుచుకొని వచ్చిన కప్పు (తె. 17, 19).

పరదాగోడ : (1) ఉ పర్దా-. చూ. పర్యా. ప్రహరిగోడ. ఇంటి ఆవరణ చుట్టూ కట్టిన గోడ. చూ. చిత్రం 283 (తె. 4, 5, 7, 12, 16, 29, 40; రా. 22). (2) సింహద్వారానికి ఎదురుగా ఇంటి ముందున్న ప్రహరిగోడ (రా. 30).

పరదాచెక్క : (1) ఉ. పర్దా-. పర్యా. రీపరు(పట్టె), ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. దంతులకు మధ్య వాడేది. చూ. చిత్రం 268.1 (కో. 18; తె. 27, 36). (2) పర్యా. అడ్డుచెక్క-(2). కానాచెక్క, చుట్రపుపేడు, చెలుపుచెక్క, తంతెచెక్క, పరుపుచెక్క. అలమరను అరలుగా విభజించే చెక్క. చూ. చిత్రం 218 (కో. 26, 31, 32).

పరపుకొమ్మ : చూ. పర్యా. పరంకొమ్మ. బండిచట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (రా. 31).

పరప్పెట్టె : చూ. పర్యా. పర[1]. సున్నం, గులక మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (తె 24).

పరం : ఉ. పర. రూ. పారం. చూ. పర్యా. చట్టం[2]. బండి ఇరుసుమీద నిలిచే నిలువు అడ్డ పట్టెలు (కో. 34, 35, 37, 39, 41, 43, 44, 45, 46, 48, 49; రా. 2, 19, 21, 26, 27, 29).

పరమపొక్క : చూ. పర్యా. తూము. నీళ్లుపొయ్యే దారి. చూ. చిత్రం 168 (తె. 29).

పరమర : చూ. రూ. పడమర (తె. 6, 36, 41; రా. 14).

పరమా : చూ. పర్యా. పర[1]. సున్నం, గులక మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (తె. 31).

పరంపట్టె : చూ. పర్యా. దొలుపు[1]. బండిచట్రంలోవి అడ్డపట్టె. చూ. చిత్రం 74.11 (కో. 34, 35, 39; రా. 16, 19, 27, 29, 30, 32).

పరవ : చూ. పర్యా. పరంకొమ్మ. బండిచట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (కో. 13).

పరస : తిరుడాలు (రా. 18).

పరపాలి : చూ. పర్యా. పగులు[1]. చీల్పు (కో. 36).

పరాజి : చూ. పర్యా. దొడ్డి[1]. ఇంటి వెలుపలి స్థలం (తె. 21).

పరాట్ : చూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటికప్పువేయడంలో వాడే పలచని చెక్క. బండల మధ్య దిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 20).

పరాట : చూ. పర్యా. పంచ. ఇంటి ముందున్న కప్పువేసిన అరుగు. చూ. చిత్రం 17.3 (తె. 18, 21).

పరాట(చెక్క) : ఉ. పరటా-, పరాటా-, పరాటు-. చూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటికప్పు వేయటంలో వాడే పల్చని చెక్క. దంతులకు బిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 4, 13, 15, 17-21, 28).

పరాటబిడ్డ : చూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పలచని చెక్క. దంతుల మధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (తె. 4).

పరాటవాసం : ఉ. పరాటాసం. కొయ్యకప్పుకు ఆధారంగా ఉండే వాసం (తె. 18, 33).

పరారిగోడ : ఉ. పరాడి-, పరారీ-, పలారి-. చూ. రూ. ప్రారిగోడ (కో. 14; తె. 3, 6, 10-12, 15, 21, 39).

పరిగి : పర్యా. సీకి. పొదగా పెరిగే ఒక ముండ్లమొక్క. వల్లటిపళ్లు తినడానికి, కొమ్మలు కంచెకు పనికివస్తాయి. కలప వంటచెరుకుగా పనికివస్తుంది. క్రిస్నే 'పరిగియ, పరిగె, పరిమ, పరివ' అనికూడా పిలుస్తారు. *Pterolobium indicum*, Man., *Zyzyphus oenoplia*, Mill. (తె. 14).

పరింద : చూ. రూ. పరంజా (కో. 34).

పరిమాణం : చూ. పర్యా. ప్రమాణం. పరిమితి (తె. 12).

పరిమితం : చూ. పర్యా. లెక్క. సంఖ్య, గణన, పద్ధ (కో. 20).

పరుగుగుండు : ఉ. పరుగ్గుండు. పరుగులున్న గుండు (తె. 29, 31).

పరుగోడ : చూ. పర్యా. దొడ్డిగోడ. దొడ్డిపైపునగాని, పాలాల్లోగాని ఒకేపైపు (హద్దుగా) కట్టిన చిన్నగోడ (తె 31).

పరుచుడు : చూ. పర్యా. పరుపు1(3). కూర్పు (తె. 29).

పరుజు : ఉ. పొర్జు. చెక్కపొట్టు (తె. 37, 41).

పరుడు : చూ. పర్యా. నిచ్చెన. ఎక్కుగా ఉన్న వస్తువులను, చావులను అందుకోవానికి పనికివచ్చే పరికరం. రెండు పొడుగాటి గడలకు చిన్నచిన్న అడ్డుకర్రలను సమాన దూరంలో దిగించిగాని, పొడుగాటి తాళ్లకు అడ్డుకర్రలను కట్టిగాని, తయారుచేస్తారు. ఇందులో కాళ్లనిచ్చెన, దబ్బునిచ్చెన తోటనిచ్చెన, మడతనిచ్చెన (చూ.) అనే రకాలున్నాయి (కో. 1, 3).

పరుపచ్చు : పర్యా. పాలత్రిసాంచె, పాలాత్రి అచ్చు. పదర పెంపును తయారుచేసే దిమ్మ. చూ. చిత్రం 82 (కో. 6).

పరుపాము : పెంకులను అడ్డంగా పరిచి కాల్చేబట్టి (కో.6).

పరుపు[1] : (1). ఉ. పర్పు. పర్యా. గోరెత్తు, చట్టం, చప్పటం, జంపు, పడక, పదుటు, పలక[4], పాటు[2](1), పాలి[1], పాళం[1], పేర్పు[1](2). ఇటుక తారపరాళ్లను వాటి మందంమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (కో. 29; తె. 3, 9, 12, 14; రా. 7, 12, 16). (2) ఉ. పర్పు. రూ. పరుపుడు. పర్యా. పన్నకం, పేర్పు[1](1). ఇటుక మొదలైవవి ఒక క్రమంలో ఒక్కచోట చేర్చటం (కో. 5_7, 9, 13, 17, 23, 47, 48, 50; తె. 17, 18, 21, 33; రా.7,12,18). (3). పర్యా. పరుచుడు. కూర్పు (కో. 2, 32; తె. 7, 27, 33).

పరుపు[2] : చూ. పర్యా. పడకి. రాళ్లల్లో, ముఖ్యంగా మస్దురాళ్లల్లో (Sedimentary rocks) రేకులు, రేకులుగా కనిపించే పప్పని. పల్చని రాతిపలక (కో. 43, 44; తె. 3).

పరుపు[3] : (1) వాసం (కో. 47). (2) చూ. పర్యా. పరదాచెక్క. కప్పుకు వాడే పలచని చెక్క (కో. 26).

పరుపు[4] : చూ. పర్యా. వాటం. వాలు (కో. 10).

పరుపుకొయ్య : (1) చూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటి కప్పు వేయడంలో వాడే పలచని చెక్క. దంతుల మధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 26: తె. 36,37, 44). (2) పెండెబద్ద (తె. 29).

పరుపుకమ్మి : సున్నబ్బట్టీలోని చిక్కు రాళ్లు దొర్లకుండా ఉంచే అడ్డకొయ్య. చూ. చిత్రం 67.3 (కో. 49).

పరుపుకర్ర : వడ్ల గుమ్మికింద వేర్చిన కట్టె (కో. 25).

పరుపుచెక్క : చూ. పర్యా. పరదాచెక్క(2). అలమరను అరలుగా విభజించే చెక్క. చూ. చిత్రం 218(కో. 44).

పరుపుబండ : ఉ. పరుబ్బండ. చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇదిసున్నపుమస్టరాయి(Calcerous sedimentayr rock). 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణపీడనాల వల్ల స్ఫటికీకరింపబడి, దిట్టపడి, చక్కని ఆకారంపొంది ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణసామాగ్రిగాను, (Onyx marble) పొదలుపొడలుగా మచ్చలుమచ్చలుగా ఉండే రకం (Serpentinous marble), మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్లలో ఉన్నాయి. గృహ నిర్మాణానికి, అలంకరణకు, ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి, కొన్నిచోట్ల ఇంటికప్పుకు కూడా, ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లలో పిలవటం కద్దు. ఉదా: కడపబండ (కో. 38, 43,45; తె. 17, 21, 40; రా. 14).

పరుపురాయి : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపు మస్టురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టబడి, చక్కని ఆకారంపొంది ఈ

'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉంటి బాగా పాలిష్ తీసుపంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి, పొడలుపొడలుగా, మచ్చలుమచ్చలుగా ఉండే రకం (Serpentinous marble) ఒకటి. ఒక్కొక్కపొర లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి. మొత్తం మూడు ప్రధానభేదాలు ఈరాళ్ళలో ఉన్నాయి. గృహనిర్మాణానికి అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి, కొన్నిచోట్ల ఇంటి కప్పుకుకూడా ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవటం కద్దు. ఉదా: కడపబండ (కో. 43).

పరుపురాతు : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపు మట్టిరాయి (Calcerous sedimentary rock) 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, చిట్టపడి, చక్కని ఆకారం పొంది ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలీష్ తీసుపంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble), పొడలుపొడలుగా, మచ్చలుమచ్చలుగా ఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్కపొర లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణ ద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి. మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్ళలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు, ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి కొన్నిచోట్ల ఇంటి కప్పుపగూడా ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లలో దీన్ని పిలవటం కద్దు. ఉదా: కడపబండ (తె. 25).

పరుపువాసం : ఉ. పటుపాసం, పర్వాసం. వెనుగ్రాసుంచి పరాల పకాడీల మీదుగా దించే వాసం (తె. 17, 27, 32, 34).

పరుపవక్సరాయి : ఉ. పటుపాక్స-. చూ. పర్యా. అటుగురాయి. ఇంటి నేలమీది పరిచే పల్చటి రాయి (కో. 37).

పరుప్పక్టె : పటుపువాసం (తె. 33).

పరుబ్బిండ : (ఉ. పటుపు+బండ). చూ. పర్యా. అటుగురాయి. ఇంటి నేలమీద పరిచే పల్చటి రాయి (తె. 11; రా. 7, 24)

పరువు : చూ. పర్యా. వాటం. పటుపు, జాగుడు (కో. 10).

పరుసుడు : చూ. రూ. పటుపు[1](2). (తె. 30).

పరోటిబిల్ల : చూ. పర్యా. కిటుకు(పెట్టె). ఇంటి కప్పు వేయడంలో వాడే పటచని చెక్క. వంకుల మధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 19).

పర్నా : రూ. పనాల్, పర్నాల, పన్మ. చూ. పర్యా. తూము[2]. పీట్లపొయ్యి దారి. చూ. చిత్రం 168 (తె. 17, 26, 30, 32, 34).

పర్నాల : చూ. రూ. పర్నా (తె. 13).

పర్మ : చూ. రూ. పర్నా. (తె. 29, 33).

పర్ర[1] : రూ. పర[3]. చూ. పర్యా. ఇసకనేల. పొరలు పొరలుగా ఇసక ఇతర విధాల మట్టితో కలిసిఉండే నేల (కో. 32, 34; రా. 31).

పర్ర[2] : ఉ పర్రా. రూ. బర్ర. చూ. పర్యా. సందు[1] (1). రాళ్ల వరసల మధ్యనున్న స్థలం (కో. 49; తె. 18).

పర్ర[3] : చూ. రూ. పర[1] (కో. 27, 30).

పర్రలిడుచు : క్రి. చూ. పర్యా. చిట్టు. పగులుచూపు (తె. 40).

పర్రిడు : క్రి. చూ. పర్యా. చిట్టు. పగులుచూపు (తె. 33).

పర్రిసక : (పర్ర+ఇసక). చూ. పర్యా. గంటిసక. పెద్ద కణాలుగాఉంటే ఇసక. కాంక్రీటులో మంచిది (రా. 31).

పర్రు : చూ. రూ. పర్రె. (చూ. 18).

పర్రె : రూ. పర్రు. చూ. పర్యా. పగులు[1]. చీల్పు (తె. 17, 39; రా. 16, 21).

పల్లావట్టం : వెనుగాచినుంచి మొగరాల మీదకు వాసాలు ఏంచి పెంకీకట్టు కట్టి పెంకుటింటి చట్రాన్ని తయారు చేపే పని (కో. 13).

పల్లించు : క్రి. చూ. పర్యా. వాసవుచ్చు. ఇంటికి వాసాలను వేయు (కో. 5).

పల్లింపుబద్ద : చూ. పర్యా. రేపరు(పడ్డె). ఇంటి కప్పు వేయడంలో వాడే పలచని చెక్క. వంతులమధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 2)

పల్సీ : (<హిం. అర. ఫర్ష్). చూ. పర్యా. అడుగు రాయి. ఇంటి నేలమీద పరిచే పల్చని రాయి (తె. 37).

పలక[1] : పర్యా. పచ్చం. చపరంవంటి వాటిలోని ఒక భుజం, పక్షం (కో. 18, 26, 28, 32, 34; తె. 5-7, 9, 13).

పలక[2] : చూ. పర్యా. పడకి. రాళ్లల్లో, ముఖ్యంగా మట్టి రాళ్లల్లో (Sedimentary rocks) రేకులు రేకులుగా కనిపించే సన్నని పల్చని రాతిపలక (కో. 46; రా. 8).

పలక[3] : (1) చూ. పర్యా. రెక్క[1]. తలుపు రెండు చెక్కలకో ఒకటి. చూ. చిత్రం 174.1 (కో. 43). (2) అటుకు చెక్క (రా. 4).

పలక[4] : చూ. పర్యా. పటపు[1](1). ఇటుక తారసరాళ్లను వాటివుంచంమీద పటుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (కో. 32).

పలక[5] : చూ. పర్యా. ఓల. చెక్కకు రెండుపైపులా బొంగులు బిగించి మోతకు పనికివచ్చేటట్లు చేసిన పాధవం (రా. 4).

పలక[6] : ఒకేసారి అయిదు ఇటికలు చేసే అచ్చు (రా. 24).

పలకడి : చూ. పర్యా. పకాడి(1). వెనుగాడికి సమాంతరంగా వేసిన వాసం. (రా. 22).

పలకతీర్పు : క్రి. తివ్వెనవ కట్టు (కో. 4).

పలకమెట్టు : చూ. పర్యా. అచ్చుమెట్టు. నలుపలకలగా వంపు వాలు లేకుండా కట్టిన మెట్టు (కో. 28).

పలకంబద్ద : బండి పోలుగర్రకు రెండువైపులాఉండే బద్ద (తె. 51).

పలకరాయి : (1) చూ. నల్లబండి[2]. జిగుటమట్టి (Clay) 'షేల్' (Shale : చూ. నాపరాయి). తీవ్రమైన ఒత్తిడికి లోనుకాగా ఏర్పడిన ఈమస్తర్రాయి (Sedimentary rock) సమానాంతరంగా ఉండే పీటల వెంటనే పగులిస్తుంటుంది. సాంకేతికంగా 'స్లేట్' (*Slate*) అనబడే ఈరాతి పల్చని పొరలను పలకలుగాను, ఇంటికప్పుడురాయిగాను, వాడుతున్నారు. ఇది సాధారణంగా బూడిదరంగు, నలుపురంగుల్లోను, అప్పుడప్పుడు గోదుమరంగుల్లోను దొరుకుతుంది. ఇది మెత్తగా నున్నగా ఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. ఇది నల్లరాయి (కో. 8; రా. 4. 31). (2). చూ. పర్యా. చదరపురాయి[1]. చదరంగా నాలుగుపలకలగా ఉన్న రాయి. చూ. చిత్రాలు 45, 169 (కో. 44) (3) చూ. పర్యా. అడుగురాయి. ఇంటి నేలమీద పరిచే పల్చనిరాయి (కో. 45).

పలకలగూడు : చూ. వర్యా. చౌకంగూడు. నలుపలకలగా ఉండే గూడు. చూ. చిత్రం 209 (కో. 34, 39).

పలకలబట్టీ : చూ. పర్యా. పళ్ళెలబట్టీ. నల్చదరంగా ఉండే ఇటిక బట్టీ (తె. 31).

పలకార్చి : చూ. పర్యా. మట్టమార్చి. పైభాగం బల్లపరుపుగా ఉండే ఆర్చి. చూ. చిత్రాలు 238, 240 (కో. 6).

పలగడ : రూ. పల్లచి. చూ. పర్యా. చట్టం[2]. బండి ఇరుసు మీద నిలిచే నిలువు అడ్డపట్టెలు (రా. 23).

పలగడకొమ్ము : పర్యా. బిల్ల[1](3). సాటవాకొయ్య. సొనుగొయ్య. వపికొయ్య (రా. 23).

పలగడి : ఉ.పెలగద, పల్లడ. (బ. పలగట్లు). రూ.పనగడి. పర్యా. పల్లగడ. తడికలతోగాని, చువ్వలతోగాని అల్లి రెండు రాళ్ల మధ్య దొడ్డివాకిలికి పెట్టిన తలుపు. చూ. చిత్రం 321.2 (తె. 38, 41, 43; రా. 16).

పలగడిదబ్బ : చూ. పర్యా. పరంకొమ్ము. బండిచట్రం లోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (తె. 44).

పలవ : చూ. పర్యా. పంగ[1], కొయ్యకు సహజంగా ఉన్న పాయ. చూ. చిత్రం 156.4 (కో. 2,10,12,14_16, 22; రా. 14).

పలవగురుజు : చూ. పర్యా. జిమిటిజంగ. రెండు కొయ్యలలో నిలిపిన గుజ్జు (కో 26).

పలవలకొట్టు : పంగలున్న కొయ్య. చూ. చిత్రం 156.1 (కో. 16).

పలాష్ట్రి : ఉ. పలస్తి, పలస్తిరి, పలష్ట్రి, పలాక్షిరి. చూ. రూ. పాలాష్ట్రి (కో. 15, 19; తె. 3, 5, 10, 12, 17, 18, 21_23, 25_30, 32_34, 36, 38, 42).

పలిక : మట్టిపెళ్ల (కో. 41).

పలిగిడి : ఎండి పరాన్ని కాడితో కలిపే దుక్కి (రా. 24).

పలుకు[1] : చూ. పర్యా. ముక్క[1](2). ఇటిక తుంప (కో. 47).

పలుకు[2] : చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (తె. 21).

పలుకురాయి[1] : గుబ్బిగడ్డ కింద్లో సారె సులువుగా తిరగడానికి తోడ్పడేటట్లు (బాల్‌బేరింగ్స్‌లాగా ఉపయోగపడటానికి) వాడిన చిన్న రాతిముక్క (తె. 3).

పలుకురాయి[2] : చూ. పర్యా. గడగడరాతు. పగిలి పనికిరాని రాయి (తె. 5).

పలుగు[1] : క్రి. చూ. రూ. పగులు[2] (తె. 3, 5_7, 8, 10, 11, 13, 15, 28_30, 36, 39, 41, 42, 44).

పలుగు[2] : చూ. పర్యా. ఇంపరు. సుమారు మూరెడు పొడుగుండే ఇనప చువ్వ. ఒకవైపు మొనదేలి ఉంటుంది. మధ్యలో కణుపుంటుంది. రాతి కన్నాలు వెయ్యడానికి, కన్నాల్లో మందు కూరడానికి, పనికివచ్చే పరికరం. మొనగల భాగం గుండ్రంగాను, కణుపుమీది భాగం పలకలుగాను ఉంటుంది (తె. 25).

పలుగు[3] : చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (రా. 6).

పలుగుడు : చూ. రూ. పగులు[1] (తె. 7, 13, 14).

పలుగురాయి : (1) ఉ. పలుసరాయి. చూ. పర్యా. కవికరాయి. స్ఫటికాలుగా ఐనట్లుగా కొరికే ఈమిశ్రశిల (Metamorphic rock) ఇసకలో (Sand).. గ్నైస్ (చూ. ఎర్రకంచురాయి)వంటి అనేక శిల్లో ప్రధానద్రవ్యంగా ఉంటుంది. 'క్వార్జ్' (Quartz. Silicon dioxide: SiO_2) అనే సాంకేతికనామంగల ఈరాయి గొప్ప కాఠిన్యం (= 7) గలది. గాజులాగా మెరిసే ఈరాయి సాధారణంగా తెలుపు, బుడుప్పచ్చ, గోధుమ, ఊదారంగుల్లో దొరకుతుంది. 'ఏమెథిస్ట్' (Amethyst)వంటి దీని స్ఫటికరూపాలు ఆభరణ సామాగ్రిగాను, రేడియో పరికరాల తయారీలోను, వాడబడుతున్నవి. 'జాస్పర్' (Jasper)వంటి దీని శిలా రూపాలు అలంకరణ వస్తువులుగాను, 'స్ఫటికశిల' (Rock crystal) వంటి 'రంగులేని' రకాలు కంటి అద్దాల తయారీలోను, ఉపయోగపడుతున్నవి. ఈరాతి పొడి గాజు, సిలికా_ఇటిక, బుడ్డగువాటి తయారీకి, నబ్బు, టూత్‌పేస్టు మొదలైనవాటిని శుభ్రపరచడానికి పనికి వస్తున్నది. ఎరుపు, పలుపు, ఊదిదరంగుల్లోను దొరకుబడ్డ ఈరాయి నిర్మాణద్రవ్యంగా మంచివాడుకలో ఉన్నది. ఇది మామూలుగా తెల్లగాఉంటే, అప్పుడప్పుడు ఎరుపుడాలుగాఉన్న రాయి (తె. 24; రా. 14,30,31). (2) చూ. పర్యా. గడిగరాతు. పగిలి పనికిరాని రాయి (తె. 7, 36).

పలుపు : (1) ఉ ఎరుపు. పొలుపు. పర్యా. కన్ని. పగ్గం(1). పెళ్ల[1](1). పాకువులను కట్టివేసే లావాటితాడు (కో. 25, 29, 46, 38, 49; తె 4, 5; రా. 2, 17, 18, 24). (2) చూ. పర్యా. మోకు(1). నారతోపేనిన లావుపాటి తాడు (కో. 9, 13, 30, 37). (3) చూ. పర్యా. మోకు(2). గానుగ చూలాన్ని కాడితో కలిపి కట్టే లావాటి తాడు (తె. 42, 45).

పల్లడి : చూ. రూ. పలగడ (తె. 44).

పల్లరాతు : చూ. పర్యా. ఎర్రాయి[2]. ఇది 'క్వార్జ్' (చూ. కవికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic rock). తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల ఇసక. (Sand). ఇసకరాయి (Sand stone : చూ. ఉప్పెర్రాయి)గా మారి, కర్వాతి పరిణామ దశలో ఉండి

పాంకేతికంగా 'క్వార్ట్జైట్' (*Quartzite*) అనబడే ఈ రాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నది. ఇది చాలా పల్నాల్లో దొరుకుతుంది (తె. 32, 34).

పలగడ : చూ. పర్యా. పలగని రవకలతోగాని, చుప్పలతోగాని అల్లి రెండురాళ్ల మధ్య దొడ్డివాకిలికి పెట్టిన తలుపు. చూ. చిత్రం 321 2 (రా. 8).

పల్లసం : చూ. పర్యా. చక్కం. చాగు, పప్పం (రా. 26).

పల్ల : నూటపేర్ల తూకం (తె. 29)

పల్లం : రూ. పల్లు, పళ్లం. గుంట, లోతు తక్కువచోటు (కో. 9, 13, 14, 22, 39; తె. 1; రా. 22)..

పల్లంకిస్తీ : చూ. పర్యా. తాయితకిస్తీ చట్రంకన్నా తక్కువ మట్టంలోడుంచే కిస్తీ (తె. 6).

పల్లి : ఉ. పిల్లి. చూ. రూ. పల్లె (కో. 37, 43, రా. 21).

పల్లిక : ఉ పల్లకి. రూ. పళ్లెక. చూ. పర్యా. గంప. పెద్ద తట్ట (కో. 30, 31, 40; తె. 28).

పల్లు : చూ. రూ. పల్లం (తె. 24).

పల్లుగన్ను : రాళ్లను చీల్చడానికి వీలుగా ఉక్కు పట్ట బిగించి తయారుచేసిన మధ్యరకం సుత్తి (తె. 15).

పల్లుసంపెట : చూ. పర్యా. గట్టుసమ్మెట. రాతిని చీల్చడానికి పనికివచ్చే ఉక్కుపట్టగల పెద్దసుత్తి. చూ. చిత్రం 106 (రా. 28).

వల్లుసలికె : సున్నపురాళ్లను పొగు చెయ్యడానికి వాడేపార. చెలక పారకేసు ఇనుపపట్టు బిగించినది (రా. 28).

పల్లుసుత్తి : చూ. రూ. పల్లుసుత్తె (తె. 22).

పల్లుసుత్తె : రూ పల్లుసుత్తి. పర్యా. చీలుసుత్తి, పండ్ల సుత్తె. రాతిని చీల్చడానికి పనికివచ్చే ఉక్కుపట్టగల పెద్దసుత్తె (తె. 29, 35).

పల్లె : రూ. ఒల్ల. పర్యా. పేట[2]. చిన్నగ్రామం; పెద్దగ్రామం (కో. 38, 41, 42, 45–47, 50; తె. 22; రా. 11, 13).

పల్లం : (బ.ప.పల్లేలు.) కప్పుమూలల్లో దొర్లించే మట్టిదొప్ప (తె. 36).

పల్లవాటం : మధ్య వంపువచ్చేటట్లు ఇటుకకోసే తీపు (కో. 8).

పళ్లం : చూ. రూ. పల్లం (రా. 2).

పళ్లసుత్తి : చూ. రూ. పండ్లసుత్తె (తె. 21).

పళ్లార్చి : ఉ. పన్లార్చి, పల్లార్చి. పర్యా. కొండ్లకమాను, కోతిగూడుకమాను, గాజుకమాను, చిలకలార్చి, దొక్కకమాను, మెరాబా, రవ్వాకు(ఆర్చి), వంకార్చి, వంకులార్చి, వంపులార్చి. పక్కభాగాలు వంపు లొంపులుగా ఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (కో. 21, 28–32, 34; తె. 4, 6, 20; రా. 30, 31).

పళ్లెక : ఉ. పల్లెకి. చూ. రూ. పల్లిక (కో. 41, 46).

పళ్లెం : ఉ. పల్లెం. పర్యా. ఓడ, కట్ట[1](4), గట్టు[1](2), గిన్నె[2], చటూత్రా, చాంచని, జగతి, జాలారు, జైలు, మైదానం[2]. చావికి చుట్టూకట్టిన అరుగు. చూ. చిత్రం 291.1 (కో. 9, 14, 16, 17, 19, 20, 23, 27–29, 32–34, 45; తె. 1, 4, 25; రా. 31).

పసినికుండ : గోపురంమీద కచ్చే గుండ్రటి ఆకారం (తె. 7).

పసుపు : 8 నెలల దొక్కపుపైరు. కొమ్ములబొడి రంగుల తయారీలో పంటలో వాడ్తారు. అలంకరణ సాధనంగా వాడుక. (Turmeric; *Cucurma longa*, Roxb). (కో; తె; రా).

పసుపుపచ్చ : ఉ. పసుప్పచ్చ. పర్యా. ఆరరంగు. గోపీచందనం, గోపీరంగు. పచ్చలక్క. పసుపురంగు. వర్ణపట్టికలోని అయిదవ వన్నె (కో. 1, 37; తె. 7; రా. 8).

వసుపుపట్టె : దర్వాజామీద పసుపుతో రాసిన అష్టగీత (కో. 49).

పసుపుబియ్యం : చూ. పర్యా. అక్షింతలు. శుభకార్యాల్లో వాడే పసుపు కలిపిన బియ్యం (కో. 1).

పసుప్పచ్చరాయి : రాతినార కొద్దిగావచ్చే రాయి. పసుప్పచ్చరంగుగల రాతినార్రాయి (రా. 8).

పసువు : ఉ. పసువ (బ. పసువులు, పసులు). చూ. పర్యా. గొడ్డు. బంతువు (కో. 12, 14, 21, 25, 28, 30, 42; తె. 1, 14, 36; రా. 8).

పహరీరాయి : ప్రహరీగోడ కట్టుబడికి వాడేరాయి (కో. 43).

పాక[1] : ఉ. పాకా. వర్యా. చేవిడి, తాళవారం, పోపా(1). మూడువైపుల మూసిన దూలాలులేని పొడుగాటి ఇల్లు (కో. 1–3, 5, 7, 8, 10–13, 15, 16, 21, 25, 29–31, 40, 42, 44, 46; తె. 1, 2, 4, 7, 12–14, 16–18, 27; రా. 1).

పాక[2] : దిబ్బకు కింద మంచెకు బిగించే అడ్డపట్టి (కో. 2).

పాకబద్ద : పర్యా. పాటవ, పాట్ర, బడె, సలాక[3]. జల్లను పట్టిడించే గడగొయ్యలమీద అడ్డంగా పరిచిన కర్ర (తె. 11, 13).

పాకం : పర్యా. జినికి, పట్టు[1], పదును. జిగురుదేలి వాడకానికి పనికివచ్చే స్థితి (కో. 33, 34, 38, 42, 43, 45, 46, 48, 49; తె. 8, 9, 23, 26, 39; రా. 21, 30).

పాకంమట్టి : చూ. పర్యా. బురదమట్టి. చిక్కటి పాకంలో ఉన్న అడుగు (కో. 50).

పాకీదొడ్డి : చూ. పర్యా. మరుగుదొడ్డి. మలవిసర్జనచేసే తావు (తె. 38).

పాకుడు : రూ. పాకురు. పర్యా. పాదిష్టి. చెమ్మవల్ల బూజులాగా పట్టిన మకిల (తె. 5).

పాకుర : ఉ. పాకురు. చూ. పర్యా. నాచు. నీటిలో పెరిగే పొడుగాటి ఆకులుగల కలుపుమొక్క. దీనికి కాడలుండవు ఇంటికప్పుకు వాడుతారు. (Water weeds, *Blyxa octandra*, Pl., *Vallisneria, ocrandra*, Roxb. (తె. 5, 36).

పాకురు : చూ. రూ. పాకుడు (తె. 10).

పాచి : ఉ. పాసి, పాశి (1). నున్నటి ఆకుగల ఆకువచ్చని జిగుటతీగె. ఇంటి కప్పుమీద పరుస్తారు. దీన్నే 'పాచి మాను' (కో. 6) అవికూడా పిలిస్తారు. **Yon,** *Anogeissus acuminata*, Watts. (కో. 6; తె. 1, 3–5, 7, 13, 21, 22, 25–27, 29, 32, 24). (2) రూ. పాపెలు. తరుపువల్ల వచ్చే ఆకు పచ్చటి మయిల (తె. 5).

పాంజి : చూ. పర్యా. డిడ్డీ. రెండు పొడుగాటి దొంగలను కలుపుతూ మధ్యలో రేపు నిలిపి మోతను ఎగిశివచ్చే బట్లు చేసిన పాధపం (తె. 11).

పాటక : దర్వాజా తగిలించే రాతిదిమ్మ (తె. 21).

పాటకి : ఇదపటువ్వ (తె. 8).

పాటకు : (< హిం. పాటక్). ఉ. పాటక్, పాటక, పాటకి, పాఁకి. చూ. పర్యా. గేటు (తె. 10–13, 15, 16, 28, 35–41, 43).

పాటవ : చూ. పర్యా. పాటబద్ద. జల్లను పట్టిడించే గడి కొయ్యలమీద అడ్డంగా పరిచిన కర్ర (తె. 34).

పాటిసన్‌గోడ : (పాటిషన్ < ఆం. Partition) ఉ. పాటీషన్–. చూ. పర్యా. అడ్డిగోడ. ఇంటిలోపల రెండు గదుల మధ్యన కట్టిన గోడ (కో. 9,28; తె.3).

పాటు[1] : పర్యా. పోటు[2], పిలమర, వెలివాడు. గోడకట్టేటప్పుడే కొన్ని రాళ్ల లోపలకు, కొన్ని బయటకు, ఉంచేటట్లు పేర్చి చివరలు వదలివేస్తారు. వాటిలో లోపల కున్న రాయి నీపేరులో పిలుస్తారు (తె 18, 22, 27; రా. 15, 17, 18).

పాటు[2] : (1) చూ. పర్యా. పడుపు[1] (1). ఇటుక తాపన రాళ్లను వాటి మందంమేర పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (తె. 37; రా. 17). (2) బట్టీలో వచ్చి ఇటుకలను అడ్డంగా పేర్చిన పేర్పు (రా. 15).

పాటు[3] : చూ. పర్యా. మట్టం[1]. అంతటా ఒకే ఎత్తులో ఉండటం (కో. 37).

పాటుగోడ : (1) మంట పైకిపోకుండా ఇటుక బట్టీ పాయ్యల చుట్టూ పచ్చిటుకతో కట్టిన చిన్నగోడ (తె. 25).

(2) చూ. పర్యా. అడ్డగోడ. ఇంటిలోపలి రెండుగదుల మధ్యన కట్టిన గోడ (రా. 17).

పాటురాయి[1] : (1) ఉ. పాట్రాయి. చూ. పర్యా. చదరపు రాయి[1]. చపరంగా వాలుగుపలకలుగాఉన్న రాయి. చూ. చిత్రాలు 45, 169 (కో. 37, 49). (2). చూ. పర్యా. అడుగురాయి. ఇంటి నేలమీద పరిచే పల్చనిరాయి (కో. 19).

పాటురాయి[2] : ఇటికదిట్టీలో వాటంగా పేర్చినరాయి (కో. 49).

పాటువరస : ఉ. పాటొర్స. చదరపు రాళ్లను మట్టంగా అటుకుతూ ఒకవైపునుంచి కట్టే తీరు (కో. 37, 42; తె. 10).

పాత్ర : చూ. పర్యా. పాకబద్ద. బిల్లను పట్టిఉంచే గడి కొయ్యలమీద అడ్డంగా పరిచిన కర్ర (తె. 20).

పాత్రబల్ల : చూ. పర్యా. (నాలిక)బల్ల. బండితోలే మనిషి కూర్చోడానికి నొగమీద అమర్చిన చెక్క (తె. 21).

పాట్లాకు : (< ఆం. Pad-lock). ఉ. పాటులాగు, బాట్లాకు. చూ. పర్యా. చిలుకు[1] (2). తాళం వేయడానికి వీలుగా అమర్చిన పరికరం. ఒక చెక్కకు నాగవాసం వంటి కొంకి బిగిస్తారు. దానికి తగులుకోడానికి వీలుగా రెండో చెక్కకు బిగించిన ఇనపబద్ద (కో. 16; రా 13, 16, 27).

పాడి[1] : (1) చూ. రూ. పాము[1] (1) (కో. 1, 8). (2). చూ. రూ. పాము[1] (2).(కో. 7, 9).

పాత్తి[2] : చూ. పర్యా. మయ్యారంరాయి. రాతితో కట్టిన ఆర్చికి మధ్యభాగంలో ఇలంకోసం బిగించిన పెద్దరాయి. చూ. చిత్రాలు 226.2, 227.2 (రా. 25).

పాడికట్టు : చూ. పర్యా. కట్టురాయికట్టుబడి. రాతిని చెక్కి కట్టే పద్ధతి. చూ. చిత్రం 165 (తె. 27).

పాడిపంట : పచ్చిమువంటి ఒక ఆట (కో. 24).

పాడిరౌతు : చూ. పర్యా. ఒంటిమొఖంరాయి. ఒక వైపున చదునుగా, మన్నగా చెక్కిదిన రాయి. చూ. చిత్రం 160.8 (తె. 27).

పాడు : ఉ. పాడ. విణ. పాటి. రూ. పాండ్రి. జిగురు, ఇసక, సమపాళ్లగాఉన్న మట్టి. గోడల కట్టుబడికి మంచిది (కో. 1, 5, 8, 13, 14, 20, 22, 23, 25, 26, 28-31, 33, 37, 38, 40 42, 44, 47-50; తె. 4, 5, 9, 11, 41, 42; రా. 12, 20, 28).

పాడురౌతు : చూ. పర్యా. గడగరౌతు. పగిలి పనికిరాని రాయి (తె. 25).

పాణిద్వారం : ఉ. పాళిద్వారం. సింహద్వారానికి ఎదురుగా ఇంట్లో ఉండే దర్వాజా (కో. 17-19, 22, 23, 26).

పాణిబల్ల : చూ. పర్యా. చూరుచెక్క-1. పెంకుటింటి చూరు కింద వేసిన వేడల్పాటి చెక్క. చూ. చిత్రాలు 16.5, 276.11 (కో. 2).

పాంటిక : చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి, దిగడానికి, వీలుగా కట్టిన నిర్మాణం (రా. 24).

పాండ్యంరాయి : రాయలసీమ, కర్నూలుజిల్లాలోని పాణ్యం ప్రాంతంనుంచివచ్చే చలవరాయి (చూ. ఎర్ర రాయి : Marble) (కో. 30).

పాండ్రి : చూ. రూ. పాడు (తె. 27-29).

పాతమట్టు[1] : జాలికి అడుగువైపున ఉండే పట్టి (కో. 7).

పాతమట్టు[2] : చూ. పర్యా. తడక. చెక్కడపు పని చేసిన రంధ్రాలున్న పిట్టగోడ (కో. 8).

పాతర : (బ. పాతర్లు, పాతళ్లు). ధాన్యం నిలవచేయడానికి భూమిలో తవ్విన గుంట. నేలమీద కట్టిన కట్టడం (కో. 1, 29, 30, 32, 34, 39; తె. 8-11, 38, 39; రా. 21, 22, 26, 30).

పాతాళగరిగి : గాలం (తె. 5).

పాతిక : ఉ. పాతికి. (వందలో)నాలుగవవంతు (కో. 16. 24, 30; తె. 5, 6; రా. 22, 25).

పాతు[1] : చూ. రూ. పాదు[1](1) (రా. 1).

పాతు[2] : చూ. రూ. పాదు[2] (కో. 24).

పాతు[3] : చూ. రూ. పాదు[1] (కో. 31).

పాతుకర్ర[1]: చూ.పర్యా. పట్టికర్ర. బట్టీ గొట్టం పడకుండా తీగలను కట్టిన కొయ్య (కో. 11).

పాతుకర్ర[2]: చూ. పర్యా. కంబీ[2]. గానిగమొద్దు మధ్య నాటివ మేకు. చూ. చిత్రం 54.3 (కో. 27).

పాతుకొయ్య: చూ. పర్యా. మొద్దు[2]. గానిగకర్ర తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (కో. 25).

పాదం[1]: చూ. పర్యా. కుర్చీరాయి. రాతికూచాలకు, స్తంభాలకు అడుగుభాగంలో మోపుకింద ఉంచబడివ గుంటగల బండరాయి. ఈరాతి గుంటలోనే కూచం లేక స్తంభం నిలిచి ఉంటుంది. చూ. చిత్రం 221.7 (తె. 32).

పాదం[2]: పిట్టగోడలోని నీళ్లు పోయే తూము (రా. 1).

పాదంగోలు: పట్టెలకు మూలల్లో నెలవంకలాగా తీసే గాడి. చూ. చిత్రం 328.3 (రా. 18).

పాదరసం: ఉ. పాతరసం. చూ. పర్యా. రసం[1]. తెల్లగా బరువుగా ద్రవరూపంలో ఉండే మూలద్రవ్యం. ఖనిజంగా లభిస్తుంది. సాంకేతికంగా 'హైడ్రార్గిరం' (*Hydrargyrum*; Hg, Mercury) అని పిలవబడుతుంది. రసమట్టంలో దీన్ని వాడుతారు (కో. 4, 18, 22, 23, రా. 1,6).

పాదరసంమట్టం: పర్యా. రసం[2], రసమట్టం. వీటికి, సారాయికి బదులు పాదరసపుబొట్టును వేసి తయారుచేసిన 'లెవలుబాటిలు' (చూ). మట్టం సరిచూడటానికి తాపీ పనివాళ్లు వాడే పరికరం. చూ. చిత్రం 103 (కో. 22, 23; రా. 1,6).

పాది[1]: చూ. రూ. పాదు[1](1). (కో. 30, 49; తె. 1; రా. 30).

పాది[2]: చూ. రూ. పాదు[2] (కో. 7).

పాది[3]: రూ. ఆది. పర్యా. కొలత. పరిమాణం (కో. 16).

పాది[4]: చూ. రూ. పాదు[3] (తె 14).

పాదిష్టి: చూ. పర్యా. పాకుడు. చెమ్మవల్ల బూజులాగా పట్టిన మకిల (తె. 11).

పాదు[1]: (1) రూ. పాది[1](1). పాతు[1], పాది[1]. పర్యా. కట్ట[4](1), కయ్య, కుండీ[2](1), గురిగి[1], దొంతి[3], పొల్లా[2], మడి(1), వాయి[2]. మధ్యలో పీళ్లబోవి, గచ్చును గట్టిపరచడానికి వీలుగా మట్టితో కట్టివ కట్ట (కో. 38, 43; తె. 13-15, 21, 25, 39; రా. 15, 16, 22, 26, 30). (2) ఉ. పాది. రూ. పాది[1](2). పర్యా. దుంప[5]. నీరు నిల్వచేసి చుట్టూ కట్టిన గుండ్రటి మట్టికట్ట (రా. 1, 4, 7, 8).

పాదు[2]: రూ. పాతు[2], పాది[2]. పర్యా. ఒది, కూటిమట్టి, గలక(1), గుండి, గుమ్మ[1], చాలు[3], మూటు, వెలవ[1]. గుండ్రాయి మొరక్రైవవి పాతడానికి గడ్డపలుగుతో తవ్వివ లోతైన గుంట. చూ. చిత్రం 156.5 (తె. 2, 4, 7, 13-15, 29; రా. 26, 28, 29).

పాదు[3]: ఉ. ఆదు. రూ. పాది[4]. పర్యా. కవిలు, గుది[2], గుద్దు[1], నెర్రె(2), బొంగు[2], రప్పు[2]. చీలికలాగా ఉండే బండ్రం (తె. 29).

పాదు[4]: క్రి. పాతు (తె. 7).

పానాది[1]: ఇంటి ముందున్న బాట (తె. 30).

పానిబల్ల: చూ. పర్యా. తుండిబల్ల. పెంకుకింది చూరుకు బిగించే చెక్క. చూ. చిత్రం 276.18 (కో. 1).

పానుగొట్టంరాయి: చూ. పర్యా. పానువాటం(రాయి). శివలింగాన్ని అమర్చడానికి పీఠంగా వాడిన రాయి (రా. 32).

పానుపురాయి: కపిలబావి గుర్రపుర్రాళ్లమీద అద్దంగా పరిచివ మంచపు టి బండ (రా. 27).

పానువాటం(రాయి): చూ. పర్యా. పానుగొట్టంరాయి. శివలింగాన్ని అమర్చడానికి పీఠంగా వాడిన రాయి (రా. 25).

పాందీ: చంతెల మధ్యనున్న సందు (రా. 19).

పాప: చూ. పర్యా. పార[2]. రసమట్టంలోని కడిలే బిందువు. చూ. చిత్రం 103.4 (రా. 32).

పాముముగు: ఉ. పామ్ముగ్గు. మెలికలు తిరిగిన ముగ్గు (రా. 2).

పాయ1 : ఒక్కసారి ప్రవహించే ప్రదేశం (కో. 32; తె. 5, 6, 36, 41, 42).

పాయ2 : నీళ్లు తూములపైపు పారడానికి వీలుగా ఏర్పాటు చేసిన వాటం (కో. 35; తె. 41).

పాయ3 : చూ. పర్యా. బొద్దు3(1). కప్పు ఎగరకుండా దానిమెడ వేసే కట్ట. చూ. చిత్రం 25.4 (కో. 17).

పాయ4 : కాలవ చీలిక (తె. 9).

పాయ5 : చూ. పర్యా. గాతం(1). వునాదికై తవ్వినే పొడుగాటి గుంట (తె. 33).

పాయఖానా : ఉ. పాయకానా, పాయకాం. చూ. పర్యా. మరుగుదొడ్డి. మలవిసర్జన చేసే తావు (కో. 18, 26; తె. 7, 9, 26, 29, 31, 36, 42, 43; రా. 27).

పార1 : (1) ఉ. పారం. పర్యా. పావుడా. తవ్వకానికి పనికివచ్చే సాధనం. సాధారణంగా వెడల్పాటి ఇనప రేకును కొయ్యకామకు తగిలించి తయారుచేస్తారు (కో. 1, 3-6, 8, 9, 11, 13, 16, 18_21, 24-28, 31_35, 37_50; తె. 1-3, 5-12, 14_34, 36, 38_40, 44; రా. 1, 4_16, 19, 22, 24, 26,27, 30, 32). (2) శెవాలరేకు (కో. 48).

పార2 : పర్యా. నీటిమట్టు, పాప,బుడగ, బుద్ద3. రసమట్టం లోని కదిలే బిందువు. చూ. చిత్రం 103.4 (తె. 27; రా. 25).

పార3 : చూ. పర్యా. పాలు1. భాగం (తె. 36).

పారకాడు : (1) బురదపని చేసేవాడు (తె. 24, 29, 30, 35). (2) చూ. పర్యా. కూలివాడు. పనివాడు. దివభత్యం తీసుకొనేవాడు (తె. 31).

పారంగి : చూ. రూ. బారంగి (తె. 27).

పారపట్టె : చూ. పర్యా. పరంకొమ్మ. బండి చట్రంలోని ఎయిత్తుపట్టె. చూ. చిత్రం 74.5 (రా. 7).

పారబద్ద : రూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటి కప్పు వేయ తంలో వాడే పలచని చెక్క. దంతులమధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 12).

పారం : చూ. రూ. పరం (కో. 50).

పారి1 : చూ. పర్యా. ఏరుగలి. ఏరుకోలబండి చట్రంమీది నిలువు పలక. చూ. చిత్రం 75.9 (రా. 5).

పారి2 : రూ. రూ. పాలి.చూ. పర్యా.సారి2, మారు(రా.21).

పారీగోడ : ఉ. పాడి-, పారి-. చూ. రూ. ప్రాకీగోడ (కో. 26, 30, 37-41, 49; తె. 1, 8, 13, 17,18, 25, 32; రా. 14, 20, 30, 32).

పారు1 : వరస, చాలు. గృహనిర్మాణంలో గోడలు, గదులు, కిటికీలు, తలుపులు, గూళ్లు మొదలైనవి ఒకే వరసలో ఉండటం. ఈ చాలు తప్పితే పోటు, తప్పు (కో. 15, 18, 19, 21, 27-30, 34; తె. 6, 9; రా. 28).

పారు2 : చూ. పర్యా. పరంకొమ్మ. బండి చట్రంలోని నిలువు పట్టె. చూ. చిత్రం 74.5 (తె. 10, 32, 34; రా. 4).

పారు3 : (1) ఉ. పారి.(బ. పార్లు). రూ.పారుబడి. నిలువు కొలత (కో. 31, 36; తె. 12, 40, 42, 44; రా. 8, 12). (2) చూ. పర్యా. పేను. విధానం, రూపం, పద్ధతి (కో. 41).

పారుగుంజ : చూ. పర్యా. పరగుంజ. గోడలో నాటిన గుంజ. చూ. చిత్రం 166.3 (తె. 24).

పారుగోడ : పర్యా. వీపుగోడ. సింహద్వారానికి వెనకనున్న గోడ (రా. 30).

పారుడు : చూ. పర్యా. సపారం. వాలుగా ఉన్న ఆకుకప్పు. చూ. చిత్రం 319.4 (తె. 36).

పారుపట్టె : చూ. పర్యా. పరంకొమ్మ. బండి చట్రంలోని నిలువుపట్టె. చూ. చిత్రం 74.5 (రా. 15).

పారుబడి : చూ. రూ. పారు3 (తె. 1).

పార్పెట్టుగోడ : (పార్పెట్టు< ఆం. Parapat). ఉ. పారపీటు, పారపూట్, పారిపెట్టు, పారుపీటు, పాపపెట్టు, పారుపేటు, పారెపెట్టు, పార్పిట్టు, పార్పీటు, పేరాపెట్టు, పేరిపిట్ట, పేరుపీటు. చూ.

పర్యా. విట్టగోడ. మిద్దెపై అంచుల దగ్గర బట్టీ మళల ప్రక్కన, కట్టే పల్చని పొట్టిగోడ. చూ. చిత్రం 23. 2 (కో. 1, 25, 26, 49; తె. 3, 4, 9, 10, 12, 15_23, 25-30, 33, 34, 36, 40, 42, 43; రా. 8, 9, 11, 13, 27)

పాగ్గి : కింది అంతస్తు (రా. 25)

పాల : తినడానికి పనికివచ్చే పండ్లుగల చంచెముక్క. కొయ్య తెల్లగా గట్టిగా ఉంటుంది. దీన్ని 'క్షౌరికావృక్షం' అంటారు. శంఖు ఏర్పరచడం ముఖ్యంగా ఈచెట్టుతోనే చేస్తారు. సన్నని చువ్వలతో గుమ్మిలు కూడా అల్లుతారట.'ఆకు పాల లేక రేప్పాల (Iron wood, *Wrightia tinctoria*, Man.), 'ఏడాకులపాల' (Shaitan wood, *Alstonia scholaris*, Man.) మొదలైన చెట్లు ఈజాతికి చెందినవే. (Ceylon)Iron wood, Ivory wood, *Mimusops Kauki* or *hexandra*, Roxb., *M.indica*, Man., *Holarhhena antidysentrika*, Wall., ? *Wrightia tomentosa*, R. & S.(కో. 9, 16, 18, 24, 28-29, 31; తె. 1, 3, 7, 14, 15).

పాలగచ్చు : సున్నంతో సున్నగా చేసిన గచ్చు (తె 5, 10).

పాలగుంజ : చూ. పర్యా. శంకు. కాష్ఠపద్ధతిలో చెక్క గృహనిర్మాణానికి ఓంప్రథమంలో ఈశాన్యమూలలో పాతే కొయ్య.దీన్ని మంచిరోజున పూజించి పని మొదలు పెడతారు. చూ. చిత్రాలు 154.2, 155, 156 (కో. 31).

పాలగోపి : గోదుమవన్నె (రా. 32).

పాలమాన్ : (ఏ._మాన్లు). చూ. పర్యా. దాతిరి. రాతిని చదునుచేసే పనిముట్టు. ఒకవైపు పళ్లున్న ఉక్కుదిమ్మ. చూ. చిత్రాలు 107_109 (రా. 17).

పాలమెరుగు : తెల్లని మెరుగు (కో. 5, 9).

పాలరాయి[1] : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇది సున్నపు మట్టురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరించబడి, పిడబడి, చిక్కని ఆకారంపొందగా ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, సున్నగా ఉండి పాలిష్ బాగా తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. ఎగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి, మచ్చలు మచ్చలుగా, పాములు పాములుగా ఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్కచోట లేక పట్టిక ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి. మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈ రాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరచడానికి, కొన్నిచోట్ల ఇంటికి కప్పుకుడా ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవటంకద్దు. ఉదా: కడపబండ. ఇది తెల్లనిరాయి (కో. 27; తె. 4; రా. 23).

పాలరాయి[2] : చూ. పర్యా. గుంటురాయి(1). ఇది 'ఫెల్స్పార్'(Felspar, Feldspar, Feldspath) అనే సాంకేతికంగా పిలవబడేరాయి. విస్తృతంగా దొరికే ఈ రాయి గ్రేనైట్(చూ. ఎర్రరంచురాయి) వంటి అనేక శిలల్లో ప్రధానభాగంగా ఉంటుంది. నిర్మాణంలో సాధారణంగా మడతలు మడతలుగా కిప్పిస్తూ, సమకోణాల్లో పగుళ్లు (Cleavages) చూపుతుండే ఈరాయి పొటాష్, సోడా, సైం, లతో కలిసిన సిలికా అల్యూమినాలవల్ల ఏర్పడింది. మసకతెలుపు, లేతబూడిదరంగు, లేయెరుపు వీటిల్లో దొరికే ఈశిల ఏమెరీ (చూ. అరపై నెంబరురాయి) కన్నా తక్కువ కాఠిన్యం (= 6) కలది. ఈశిలాకుటుంబానికి చెందిన 'ఆర్థోక్లేజ్'(Orthoclase, Potassium alluminum silicate ను పింగాణీ తయారీలో వాడతారు. కృత్రిమ నిర్మాణ ద్రవ్యాలను, ఏనామిల్ చేసిన పరికరాలను, పింగాణీ వస్తువులు మొదలైన వాటిని మెరసిపోయేటట్లు చేయడానికి ప్రోత్సాహకంగాకూడా ఈరాతి పొడిని వాడతారు. కొన్నిచోట్ల గృహనిర్మాణానికిగూడా వాడుక చేస్తున్నారు (కో. 15).

పాలసున్నం : చూ. పర్యా. తెల్లసున్నం. తెల్లగా ఉండే సున్నం (కో. 5,9).

పాలస్త్రీసాంచె : చూ. పర్యా. పరుపుచ్చ. చదరపెంకును తయారుచేసే కొయ్యచిమ్మ. చూ. చిత్రం 82 (తె.11).

పాలాస్త్రీ : (< ఆం.ప్లేస్టర్, Plaster) ఉ. పాలస్తి, పాలస్త్రీ, పాశాస్త్రీ. రూ. పలాస్త్రీ. పర్యా. అచ్చుపెంకు. చదరపుపెంకు, చదరంపెల్ల, తార్పపెంకి, నాదుపెంకు, బిళ్ల(పెంకు). నల్లదరంగా పలచగా ఉండే పెంకు. ఇంటికప్పు తయారీలో వాడేది. చూ. చిత్రం 35 (కో. 21, 24, 25, 28_32, 34, 35, 39; తె. 1, 5_7, 9_12, 16, 19, 20, 28, 31, 33, 37, 38, 40, 41; రా. 2, 7, 10, 22, 31).

పాలాస్త్రీఅచ్చు : చూ. పర్యా. పరపచ్చు. చదరపెంకును తయారుచేసే కొయ్యదిమ్మ. చూ. చిత్రం 82 (కో. 30).

పాలి[1] : ఉ. పోలి. చూ. పర్యా. పదుపు[1](1). ఇటుక తారసరాళ్లను వాటి మందంమీద పడుకోబెట్టడం. చూ. చిత్రం 229.3 (కో. 6, 9, 16, 20).

పాలి[2] : (1) గుండలకు దీర్ఘచతురస్రాకారంలో తొలిచిన రంధ్రం (కో. 20). (2) (ఇ. పాలీటా). చెక్కిన రాతి కూచాల పైభాగంలో చదునుగా ఉన్న భాగం. వీని మధ్యనే కంటులుగాని, కోపులుగాని చెక్కబడతాయి (రా. 17).

పాలి[3] : చూ. రూ. పాశి[2] (తె. 5 ; రా. 14).

పాలి[4] : గట్టి పమ్మెటతో గట్టును దూర్చడానికి అనువుగా తొలిచిన గుంటి (రా. 17).

పాలిగాడు : (ఇ_గాండ్లు) మగకూలీ (తె. 16).

పాలిగోడ : రెండు వైపులకు తిప్పి కట్టిన గోడ. మూల గలది (కో. 16).

పాలిపీట : గుజ్జుపీట (కో. 26).

పాలిపు : (<ఆం. Polish) ఉ. పాలీసు. చూ. పర్యా. మెరుగు[1](1). మెరిసే పూత (కో. 26, 32, 48 ; తె. 3, 13, 38 ; రా. 4, 28, 32).

పాలీషురాయి[1] : ఉ. పాలిష్‌రాయి, పాలీసురాయి. చూ. పర్యా. ఎర్రరాయి[2].ఇవి సున్నపు మట్టురాయి Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టబడి, చక్కని ఆకారం పొందగా ఈ 'చలవరాయి' ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలీష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి, మచ్చలు మచ్చలుగా, పొడలు పొడలుగా ఉండేది (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్కపొర ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్లలో ఉన్నాయి. గృహ నిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి, కొన్ని చోట్ల ఇంటి కప్పుకు కూడా ఈ రాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవడం కద్దు. ఉదా: కడపబండ (కో. 25, 29, 30 ; తె. 3, 5, 13, 28, 36).

పాలీషురాయి[2] : (పాలీసు < ఆం. Polish). చూ. పర్యా. అరవై నెంబరురాయి. కఠినశిల ఉపరితలాన్ని అరగదీసి మెరుగుపెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైన పేరు. ఈజాతి శిలలను 'సానరాళ్లు' లేక 'ఒరిపిడి రాళ్లు' (Abrasives) అంటారు. వాటిలో ఒక రకమైన దీన్ని 'ఎమెరీ' (*Emery*) అంటాడు. చిన్న చిన్న ఆణువులు సంఘటిత పడి ఏర్పడే ఈఖనిజంలో మ్యాగ్నటైట్ (చూ. కండెరాయి), హేమటైట్ (చూ. ఇనపరాయి) ఖనిజాలతో కలిసివ 'కోరండం' (*Corundam*, Aluminum Oxide, Al_2O_3) అనే ఖనిజం ప్రధానభాగంగా ఉంటుంది. ఈఖనిజ శిలను పొడిచేసి మెరుగుపెట్టడానికి వాడుతారు. దీని వన్నె సాధారణంగా బూడిదరంగు కలిసిన నలుపుగాను, కాఠిన్యం వజ్రంకన్నా కొంచెం తక్కువ (= 9) గాను ఉంటాయి. ఎరుపు, పసుపు, మొదలైన చిత్రవర్ణాలతో పారదర్శకంగా ఉండే ఈ ఖనిజభేదాలను ఆభరణాలలో వాడుతారు. ఉదా :

ఇంద్రనీలం (Sapphire), కెంపు (Ruby) మొ. (తె. 28).

పాలీషురాతు : చూ. పర్యా ఎర్రరాయి2. ఇది సున్నపు మట్టురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' రజాలు తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టబడి, చక్కని ఆకారం పొందగా ఈ'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాల రంగుల్లో దొరుకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble) ఒకటి. మచ్చలు మచ్చలుగా పాచలు పాచలుగా ఉండేరకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర ఒక్కొక్క రంగులో ఉండి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది చాలా ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరవడానికి. కొన్నిచోట్ల, ఇంటి కప్పుకు కూడా ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవటం కద్దు. ఉదా : కడపబండ (తె. 31).

పాలీసుచెక్క : రాతి గనిలోని పజ్జెనిమిదో పొర. ఈచెక్కలో 2 పొరల రాళ్లు వస్తాయి (రా. 28).

పాలీసురాతు : (పాలీసు < ఆం Polish). చూ. పర్యా. ఆరవైనెంబసు రాయి. దీన్నే 'రాతిబాటు' అని కూడా అంటారు. కఠినశిలల ఉపరితలాన్ని అరగదీసి మెరుగు పెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైన పేరు. ఈజాతి కఠినశిలలను 'సానరాళ్లు' లేక 'ఒరపిడి రాళ్లు' (Abrasives) అంటారు. వాటిలో ఒక రకమైన దీన్ని 'ఎమెరీ' (*Emery*) అంటారు. చిన్న చిన్న అణువులు సంఘటితపడి ఏర్పడే ఈ ఖనిజంలో మైగ్నటైట్ (చూ. కంకెరాయి), హేమటైట్ (చూ. ఇనపరాయి) ఖనిజాలలో కలిసి 'కోరండం' (Corundum, Aluminum oxide, Al_2O_3) అనే ఖనిజం ప్రధాన భాగంగా ఉంటుంది. ఈఖనిజ శిలను పొడి చేసి మెరుగు పెట్టడానికి వాడ్తారు. దీనివన్నె సాధారణంగా మాడిదరంగు కలిసిన వలుపుగాను, కాకిమ్యం వజ్రం కన్నా కొంచెం తక్కువ (= 9) గాను ఉంటాయి. ఎరుపు, పచ్చపు మొదలైన చిత్రవర్ణాలలో పారదర్శకంగా ఉండే ఈ ఖనిజ భేదాలను ఆభరణాలలో వాడుతారు. ఉదా : ఇంద్రనీలం (Sapphire) కెంపు (Ruby) మొ. (తె. 30).

పాలు1 : (ద. పాల్గు). పర్యా.పాటి3, పాగం2, మజ్జు. భాగం (కో.5, 9, 17–19, 21, 23–25, 30, 32 ; తె. 12, 42 ; రా. 17, 32).

పాలు2 : చూ. పర్యా. ఒంపు1(2). పలచగామెత్తగా ఉన్న మట్టి (కో. 32, 37, 38, 44; తె. 3, 21, 26, 44 ; రా. 2, 7).

పాలుగట్టు : క్రి. భాగాలు చేయు (కో. 13).

పాలెం : (ద. పాళ్లేలు).రూ. పాకెం. చిన్న గ్రామం. గ్రామ భాగం (కో. 26, 32, 38, 46).

పాల్గుణమాస్య : చూ. పర్యా. మాఘమాస. కీపావళి అమావాస్య (కో. 4).

పాల్ర : ఉత్తర సర్కారు జిల్లాలోని కొండల్లో పెరిగే చిన్న చెట్టు దీన్ని 'పాలర' అని గూడా పిలుస్తారు.వానా కాలం మొదటి నుంచి పుష్పిస్తుంది. కొయ్య బండి చక్రాలను రయాడు చెయ్యడానికి పనికి వస్తుంది. *Antidesma Pubescens*, Willd. (తె. 31).

పాళం1 : చూ. పర్యా. పటుపు1(1). ఇటుక. కారను రాళ్లను వాటి మందం మీద పడుకోపెట్టడం. చూ. చిత్రం 229.3 (కో. 14, 15; తె. 2, 5).

పాళం2 : రూ. పాళా. చూ. పర్యా. పాలు1. భాగం (తె. 4–6).

పాళా : చూ. రూ. పాళం2 (కో 31; తె. 1).

పాళి1 : ఉ. పాలి. చూ. పంగ1. కొయ్యను సహజంగా ఉన్న పాయి (కో. 13, 20).

పాళి2 : ఇటుకను అచ్చుగా వేర్చిన పేర్పు (కో. 18).

పాళీఅతుకు : రెండు చెక్కలను నిలువుగా అతకటం (రా. 15, 19).

పాకెం : చూ. రూ. పాకెం (కో. 45; రా. 24).

పాళ్ళబిగింపు : ఉ. పాల్లా. రెండు కొయ్యలను సమంగా అతికిన తీరు (రా. 2).

పావంచ : (1) చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి, దిగడానికి వీలుగా కట్టిన నిర్మాణం (కో. 1, 2). (2) చూ. పర్యా. నడవా (1). సింహద్వారానికి ముందు అరుగుల మధ్యగా ఉన్న నడిచేదారి. చూ. చిత్రం 26.5 (కో. 1).

పావంచకర్ర : పంచకు నాలుగు వైపులా వేసే వాసం (కో. 12).

పావంచా : చూ. పర్యా. పంచ. ఇంటి ముందున్న కప్పు వేసిన అరుగు. చూ. చిత్రం 17.3 (కో. 1).

పావలా : రెండు బేడలు, ఆరు తస్సులు. తొమ్మిది అంగుళాలు. చూ. చిత్రం 125.3 (తె. 15).

పావసం : పాయసం (రా. 3).

పావు : రూ. బావు. పర్యా. చౌక[2], సవా. నాలుగోవంతు (తె. 31, 36, 42).

పావుగుజ్జు : ఇంటిముందు పంచ ఉన్నప్పుడు ఇంటి దూలంమీద వేసే పొట్టి గుజ్జు (తె. 29).

పావుడా : (<హి. పావడా). ఉ. పావడా, పౌడ. చూ. పర్యా. పార[1](1). తవ్వడానికి పనికివచ్చే సాధనం. సాధారణంగా మెత్తటి ఇసప రేకును, కొయ్యకామును తగిలించి తయారు చేస్తారు (తె. 28-31).

పావెలు : చూ. రూ. పావు(2). (తె. 6).

పికాసి(పార) : (<ఆం. పిక్‌ఏక్స్. Pickaxe). ఉ. పికాశి. పికాస. పికాసు. పీకాసి. రూ. పిక్కాసి, పిరకాపి. గట్టినేల తవ్వడానికి వాడే పరికరం. ఒక వైపున మొనదేలిన ఇనపపుక్క, రెండోవైపున చదునుగా పదునుగా ఉన్న ఇనుపబద్దీ ఉంటాయి. చూ. చిత్రం 137 (కో. 5, 30, 44, 46; తె. 4, 6, 12, 16, 19, 24, 35, 40, 44; రా. 4, 8, 10, 12, 13, 15-22, 25-30).

పిక్క : ఉ. పైక్క. చూ. పర్యా. ఉంటి. కట్టుబిడిలో పనికిరాని చిన్న రాతిముక్క (కో. 6, 7, 9, 13, 48; తె. 23; రా. 7, 10).

పిక్కాసి : ఉ. పిక్కాశి, పిక్కాస. చూ. రూ. పికాసి(పార) (కో. 9, 27, 36; తె. 5, 7, 36, 38.)

పింగాణీ : పెళుసుగా, తళుకుగా ఉండే ఒకరకం మట్టి. ఇంచుమించు పారదర్శకంగా ఉండేది. దీనితో చేసిన పాత్రలు ఊరగాయలు నిలవజేయడానికి, పలకలు గోడలకు అందానికై అతకడానికి, గుబ్బలు తలుపులు మొదలైన వాటిమీద పిళ్లగా వాడటానికి, ఉపయోగపడుతున్నాయి (కో. 6; తె. 24; రా. 28).

పింగాణీమస్తకం : తలుపు రెక్కకు గాడి తీసి పింగాణీ పలకను అందులో బిగించి ఉబ్బుగా ఉండేటట్లు చేసిన మస్తకం (కో. 22).

పిచ్చరు : పర్యా. గన్‌పిచ్చరు. నల్లరాతిని పగలగొట్టడానికి పనికివచ్చే పెద్ద సమ్మెట (కో. 36).

పిచ్చికలు : బి. డబ్బులు (కో. 32).

పిచ్చికారి : గోడలు తడపడానికి వాడే వెదురు సాధనం (కో. 18).

పిచ్చె : బట్టీలో పేర్చడానికై నరికిన మూరెడు కొయ్యముక్క (రా. 14).

పిచ్చెరు : ఉ. పచ్చర్, పిచ్చర్, పిచ్చెర. రూ. పిచ్చెల్. వెడల్పుగా పదునుగా ఉండే ఉక్కుముక్క. గట్టుసమ్మెట కున్న పాలి (చూ.)లో దూరుస్తారు. రాతిని చీల్చడానికి పనికివస్తుంది. చూ. చిత్రం 110 (తె. 4, 7, 16, 22, 24, 26, 28-31, 36, 41, 42).

పిచ్చెల్ : (బ. పిచ్చెలు). చూ. రూ. పిచ్చెరు (తె. 19).

పింజి : చూ. పర్యా. పైను. విధానం, రూపం, పద్ధతి (కో. 32).

పిట్టగాయమందు : చూ. పర్యా. మందు1. రాళ్లను పగలగొట్టడానికి వాడే పేలుడుద్రవ్యం (రా. 13).

పిట్టగోడ : రూ. పెట్టిగోడ, పెట్టెగోడ. పర్యా. తంబెగోడ(1), కైపిడిగోడ, చేతిగోడ(2), చేపట్టుగోడ(1), పార్శ్వట్టు గోడ, (మిద్దె)పరం, వరంకట్టు, వరంగోడ. మిద్దె పై అంచులదగ్గర, బిట్టీమళలపక్కన కట్టే వల్చని పొట్టిగోడ. చూ. చిత్రాలు 22.4, 23.2 (కో. 3_5, 8, 9, 11, 13, 18, 21_37, 43, 44; తె. 1, 4, 5, 20; రా. 7, 31).

పిట్టు : చూ. పర్యా. ఆపు[2]. రలుపులు గాలికి పెడుండా దర్వాజా పైకమ్మికి బిగించిన కొయ్యముక్క (కో. 39).

పిట్టేం : గట్టి ఉండ (కో. 39).

పిట్రొత్తు : చూ. పర్యా. ఎర్రకంచురాయి. భూమి ఉపరి తలం మీద సర్వసాధారణంగా దొరికే ఈజాతి కఠిన శిలలు సాంకేతికంగా 'గ్రేనైట్' (*Granite*)అంటారు. మోటైన అణువులతో పొరలేర్పడని ఈజాతి పేలుడు రాయి (Igneous rock). ఫెల్స్పార్ (చూ. గుంటురాయి). క్వార్ట్జ్ (చూ. కనికరాయి). మైకాల కలయికవల్ల ఏర్పడ్డది. వీటిలో మొదటిఖనిజం ఎక్కువ పాళ్లలో ఉంటుంది. ఒక్కొక్కప్పుడు (Mica)కు బదులు, హార్న్బ్లెండ్ (చూ. వల్లపాలీష్‌రాయి) దీంట్లో కనిపిస్తుంది. 'అపటైట్' (Apatite). 'జిర్కాన్' (Zircon). 'రూటైల్' (Rutile) వంటి ఇతర ఖనిజాలుగూడా కొద్దిపాళ్లలో కలిసి ఉంటాయి. ఈజాతి రాళ్లు పర్వతశ్రేణుల మధ్యభాగాల్లో పొడుచుకొనివచ్చి గండశిలలుగా కనిపిస్తాయి. వన్నెలో, నిర్మాణంలో అనేక విధాలుగా ఉండే ఈకఠినశిలలు సర్వోత్తమ నిర్మాణద్రవ్యంగా ప్రపంచమంతటా వాడుకలో ఉన్నాయి (తె. 32).

పిడక_లు : ఉ. పిడికలు, పిడికి-, పిడికై-లు. పర్యా. సుగ్గు-లు, వంట_లు. పేడ, పొట్టు కలిపి పలచని ముద్దలుచేసి ఎండినతర్వాత వంటచెరకుగా వాడే ఉండలు (కో. 2, 3, 21, 26, 32, 45, 49; తె. 5, 7, 10, 11, 15-17, 19, 28, 29; రా. 4).

పిడచ : ఉ. పిడస. చూ. పర్యా. గొడ్డ. మట్టిఉండ (రా. 5).

పిడచగట్టు : క్రి. చూ. పర్యా. దట్టంపడు. గట్టిపడు. ముద్దగట్టు (కో. 33).

పిడత : చూ. రూ. పిడప[1] (కో. 35).

పిడప : ఉ. పిడస. రూ. పిడత, పిడసల, పిడసలి. పర్యా. గలాతా, గూటం, లిమ్మిడి. ఆరబిందు తిరగడానికి వీలుగా కమ్మలకు బిగించిన ఇనప దిమ్మ. పైపైకి గొడుసు ఉంటుంది. చూ. చిత్రాలు 183, 184 (కో. 15, 21, 22, 24, 29, 32, 34; తె. 13, 15; రా. 32).

పిడపల : చూ. రూ. పిడప (తె. 8).

పిడపలదర్వాజా : చాలా పిడచలతో తలుపులు బిగించడానికి వీలుపడే దర్వాజా (తె. 7).

పిడపలి : చూ. రూ. పిడప (రా. 31).

పిడి : (1) (బ. పిడులు, పిడ్లు, పిల్లు). పర్యా. కాము(1). తాపీ మొదలైనవాటిని పట్టుకోడానికి వీలుగా అమర్చిన కొయ్యముక్క (కో. 6, 7, 9, 13, 16, 18, 19, 22_24, 28, 29, 31_33, 36_39, 41-43, 46-49, తె. 1_7, 12, 13, 15, 17-22, 26_27, 29, 31-34, 36, 38, 40_44; రా. 4, 8). (2) కొడవలివి పట్టుకొనే చోట గల కొయ్యముక్క (రా. 2, 10). (3) (బ. పిల్ల). చూ. పర్యా. గలీత. తలుపులు మొదలైనవాటిని లాగి తెరవడానికి ఉపయోగపడే పరికరం. చూ. చిత్రం 194.3 (కో. 48).

పిడికిటికర్ర : పర్యా. ఈనిముగ్గు, కర్రముగ్గు, గీతముగ్గు, పైనుముగ్గు. వేళ్ల సందులనుంచి ముగ్గుపిండి వదులుతూ గీసిన సమాంతరరేఖలు (కో. 2, 3).

పిడిసందు : చుట్టించి చట్రంలోని వాసాల మధ్యనున్న సందు (రా. 9).

పిడుచు : క్రి. పిసుకు, పిండు (కో. 10).

పిడేరుబద్ద : రెండు వొగరంచుల నొగలను పెవకపైకి బిగించిపట్టిన కర్ర, పిరాటి (తె. 24).

పిడేలుబెజ్జం : చూ. పర్యా. జాలు. పిట్టగోడలోని డిజైను కంత. చూ. చిత్రం 276.22 (కో. 6).

పిడేలుబొక్క : చూ. పర్యా. జాలు. పిట్టగోడలోని డిజైను కంత. చూ. చిత్రం 276.22 (కో. 6).

పిండిజల్లెడ : పిండి జల్లించడానికి పనికివచ్చే చాలా సన్న కళ్లున్న చిన్నజల్లెడ. లోహపు తీగతో అల్లి చేస్తారు (తె. 13).

పిండిరాయి : చూ. పర్యా. తెల్లరాయి[4]. ముగ్గువేసుకోడానికి పనికివచ్చే తెల్లని మెత్తని రాయి. (Chalk) భూగర్భంలో చిక్కుకొని పోయిన గుల్లల సంఘటనవల్ల ఏర్పడిన సున్నపురాళ్లనుంచి ఏర్పడిన మెత్తని రాయి. ఈజాతి రాతిని 'ఊజ్' (*Ooze*) అని సాంకేతికంగా పిలుస్తారు. (కో. 1, 2, 6, 8, 9).

పిండిరౌతు : చూ. పర్యా. తెల్లరాయి[4]. ముగ్గువేసుకోడానికి పనికివచ్చే తెల్లని మెత్తనిరాయి (Chalk). భూగర్భంలో చిక్కుకొని పోయిన గుల్లల సంఘటనవల్ల ఏర్పడిన సున్నపు రాళ్లనుంచి ఏర్పడిన మెత్తని రాయి. ఈజాతి రాతిని 'ఊజ్' (*Ooze*) అని సాంకేతికంగా పిలుస్తారు (తె. 15).

పిండ్రాయి : (పిండి+రాయి). చూ. పర్యా. పిండ్రౌతు. పొంతరాయి, మెతుకురాయి. మెత్తగా ఉండి ఇసక రాలుతూ ఉండేరాయి (రా. 7).

పిండ్రౌతు : (పిండి+రౌతు). చూ. పర్యా. పిండ్రాయి. మెత్తగాఉండి ఇసక రాలుతూఉండే రాయి (తె. 15).

పిత్తడి : ఇత్తడి (రా. 2).

పివి : చూ. పర్యా. పుర[1]. తాడు పేవడంలో తిప్పే మెలిక (కో. 17, 19).

పినెట్టు : క్రి. పేను, పెనయు (కో. 17).

పిప్పి : చూ. పర్యా. తరక. కాల్చిన సున్నాన్ని జల్లించగా వచ్చిన తుక్కు (కో. 32).

పిరాకాపి : ఉ. పిరకాసు. చూ. రూ. పికాసి(పార) (కో. 2, 31).

పిరాటుబద్ద : పర్యా. పిరాడి, పిర్రకట్టె. బండి చక్రానికి వెనకవైపు బిగించే బద్ద (తె. 13, 15).

పిరాడి : (ది. పిరాడ్లు). చూ. పర్యా. పిరాటుబద్ద. బండి చక్రానికి వెనకవైపు బిగించే బద్ద (తె. 14).

పిరారిబద్ద : చూ. పర్యా. రాకబద్ద. పంగగా ఉన్న జని కర్రల మీద పొడుగ్గా పరచిన కర్ర (తె. 16).

పిరికి[1] : (1) ఉ. పిడికి, పిర్కి, పిర్కి. చూ. పర్యా. చెంతు(1). వడంబం గుంతను మోసే దారాన్ని పట్టుకొనిఉండే రేకుబిళ్ల. దీని మధ్యలో రంధ్రం ఉంటుంది. చూ. చిత్రం 100.2 (తె. 37, 40, 41; రా. 19, 20, 22, 28). (2) చూ. పర్యా. అనుసు[1]. తాపీపిడిమీది రేకుచుట్ట. చూ. చిత్రం 83.3 (రా. 24).

పిరికి[2] : చూ. పర్యా. జిజ్జు. మెత్తనినేల. ఈ భాగాన్ని తీసివేసినిగాని కట్టడం మొదలు పెట్టరాదు. (కో. 17. 22, 23).

పిరికిరాయి[1] : అటక నిర్మించడానికి గోడలో పాతిన రాయి కో. 34).

పిరికిరాయి[2] : చూ. పర్యా. గరికిరాయి. సరిగా కాలక సున్నం బాగా ఇవ్వని రాయి (రా. 25).

పిర్రకట్టె : చూ. పర్యా. పిరాటుబద్ద. బండి చక్రానికి వెనకవైపు బిగించేబద్ద (తె. 37).

పిలక[1] : చూ. పర్యా. కొప్పు[1]. ఇంటి కప్పుపైనున్న మొనదేలిన భాగం (కో. 7).

పిలక[2] : చూ. పర్యా. కొప్పు[2]. ఆర్చిలో నాభిరాయిని బిగించే ప్రదేశం (తె. 23).

పిల్లకూచాం : ఉ.-కూసాం. చూ. పర్యా. కాలిగుంజ. నిట్రాటకు. చుట్టూగాని పందిరి గుంజలకు పక్కగాని, పాతిన పొట్టి గుంజ. చూ. చిత్రాలు 18.2, 317.2 (తె. 22).

పిల్లకొట్టు : పొట్టిగా ఉండే మూను ముక్క (కో. 16).

పిల్లకొమ్మర : చూ. పర్యా. చిన్నకొమిర. లెనుగాడిని గాక తక్కిన వాసాలమ మోసే కొమర (తె. 8, 11).

పిల్లగడ్డె : ఉ. -గెడె. చూ. పర్యా. చిలకగడ్డె. కిటికి రెక్కలను బందిస్తూ గుడ్రంగా తిరగడానికి వీలుగా అమర్చిన చిన్న గడియ. చూ. చిత్రం 184.4 (కో. 7).

పిల్లగుజ్జు : రూ. పిల్ల గురుజు. చూ. పర్యా. చిన్నగుజ్జు. వెనుగాడికాక తక్కిన వాసాలను కాపే గుజ్జు (కో. 24; తె. 8).

పిల్లగురుజు : చూ. రూ. పిల్లగుజ్జు (కో. 32).

పిల్లచీడీ : అరుగు కింది చిన్న ఆరుగు (కో. 19).

పిల్లదూలం[1] : ఉ. పిద్దాలాం, పిల్లదూలాం, బిల్లదూలం. పర్యా. కండదూలం కంపువామూలం, గుజ్జిదూలం, మేలుదూలం, విఘర్నదూలం. దూలానికి సమాంతరంగా గుజ్జలమీద వేసే చిన్నదూలం (కో. 6, 8, 19, 22, 23; తె. 2, 4, 8–11, 14, 15, 20–23, 29, 31, 36, 38, 39; రా. 2).

పిల్లదూలం[2] : ఉ. బిల్ల—. చూ. పర్యా. అడ్డకర్ర(1). గిలకను బిగించడానికి వీలుగా బావిమీద వేసిన అడ్డకొయ్య. చూ.చిత్రం 294.3 (తె. 3.30).

పిల్లపట్టె : చూ. పర్యా. డొలుపు[1]. బండి చట్రంలోని అడ్డపట్టె. చూ. చిత్రం 74.11 (రా. 15).

పిల్లపొక్కె : పిల్లదూలం, మేల్దూలం (కో. 3).

పిల్లపొది : మేకపిల్లను దాచే పెద్దగంప (తె. 8).

పిల్లరు : (<ఆం. Pillar) ఉ. పిలెక్, పిల్లాపు, పిల్లెపు. చూ. పర్యా. స్తంబం. ఇటుకతో రాళ్ళతో కట్టిగాని కొయ్యలతో చేసిగాని నిటారుగా నిలిపి, పైనున్న వస్తువులకు ఆధారంగా వాడబడే సన్నటి పొడుగాటి నిర్మాణం (కో. 17, 28, 29, 33, 44; తె. 1–5, 7, 12, 15–17, 22, 23, 25, 26, 29–31, 35, 36, 42, 43; రా. 4).

పిల్లలూబొల్లలూ: పర్యా.పిల్లాజెల్లా.పిల్లలావగైరా(కో.37).

పిల్లవాసం : చూ. పర్యా. కాకివాసం. సన్నటి వాసం (కో. 18).

పిల్లసంచు : చూ. పర్యా. ఒంకిరాయి. పంచలు దించడానికి వీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చేటట్లుగా బిగించిన రాయి. ఈరాతి ముందుభాగంలోచెక్కబడిన గాడిలో అడ్డువాసాలు వేస్తారు (రా. 26).

పిల్లసూరు : చూడకింద చిన్నచూరు (తె. 14).

పిల్లాజెల్లా ; చూ. పర్యా.పిల్లలాబొల్లలూ. పిల్లలావగైరా (కో. 41).

పిల్లి : గానుగ రాతికి తొలిచిన రంధ్రం (తె. 7).

పిస : చూ. పర్యా. కుపి[2](1). చెక్క బిగింపుకు వాడే చిన్న కొయ్యమేకు (కో. 45).

పిసరు : చూ. పర్యా. కచ్చు[2](3). అచ్చుల్లో ఉన్న పచ్చి ఇటుకకు నేలమీది సన్నపన్ను రాళ్లు, మట్టి అతికివుండున ఏర్పడిన బుడిపె (రా. 17.).

పిసాన : ఆర్చి నాభిదాయి (కో. 29).

పిసిగానిగ : గానుగదూలం, కుశమీద తిరిగేటట్లు అమర్చ బడిన గానుగ. చూ. చిత్రం 54 (రా. 11).

పీక : చూ. పర్యా. మూతి[3]. గూన చివరి సన్నటి భాగం చూ. చిత్రం 36.2 (తె. 12).

పీకు : క్రి. చూ. పర్యా. తిక్కు(1). రూపతో చెదుసు చేయు (రా. 21).

పీచు : ఉ. పీచి, పీసు, పర్యా. బొరుసు. మొక్కనుండి దొరికే చిక్కుగా ఉండే నార (కో. 9, 11, 13, 14, 18, 38, 12, 43; తె. 3, 12; రా. 9. 21).

పీజె : మోట మడి (తె. 15).

పీట[1] : (1) ఉ. పీటి. గుజ్జాలు, కొమ్మల స్తంభాలు మొద వీవాటిమీద అడ్డుకొయ్యలకు ఆధారంగా బిగించిన కొయ్య. చూ. చిత్రం 221.4 (కో. 8, 9, 13, 14, 18 24, 26, 29–34, 36–39, 41, 43, 44, 46, 48–50; తె. 1, 2, 4–6, 8, 12–17, 20–23, 25 30, 31, 34, 36, 38, 42, 44; రా. 1, 2, 5, 7, 8, 10, 12, 13, 30, 31) (2) చూ. పర్యా.బోడె[1]. కొయ్య స్తంభాలమీద నిలిపే చెక్కవకొయ్యదిమ్మ.చూ. చిత్రం 221.1 (కో. 34; తె. 7, 29, 30).

పీట[2] : చూ.వర్యా.డొలుపు[1]. బండి చట్రంలోవి అడ్డపట్టి. చూ. చిత్రం 74.11 (కో. 44. 46; రా. 4).

పీట3 : చూ. పర్యా. గంధపుపీట. తలుపు రెక్కమీద అడ్డంగా బిగించే కొయ్యబద్ద. చూ. చిత్రం 174.3 (తె. 16; రా. 4).

పీట4 : అయిదేసి పెంకులగుట్ట (కో. 19).

పీటి : చూ. పర్యా. ఒత్తుగు, గోడలకు చుట్టూ బలానికి కట్టిన ఎత్తు తక్కువగా ఉండే చిన్న అరుగు. చూ. చిత్రం 1.3 (కో. 7).

పీటు : (ఇ. పీట్లు). చూ. రూ. పూటు1 (తె. 5, 7, 17, 18, 22, 25, 26, 33, 34, 42-44).

పీట్రౌతు : (పీట్. < ఆం. Feet, for foot) ఒక్క అడుగు పొడుగైన రాయి (తె. 25).

పీవి : ఉ. పీను, పీనె. పర్యా. అచ్చు1 (2). అరుగు(2) కట్ట1(3), కుర్చి3, గద్దె1, తులసికోట దగ్గర కట్టిన తక్కువ ఎత్తుగల చిన్న అరుగు (కో. 1,6,7,12,16; తె. 2).

పీనె : మట్టిపాత్రకింద కుదురుగా పెట్టే మట్టికట్ట(కో.15).

పీపా : రూ. పీపి. చూ. పర్యా. డ్రమ్ము. పెద్ద రేకుపాత్ర (కో 6, 8; రా. 13).

పీపాటు : చూ. పర్యా (బేరీ)కట్టు1. పలచని రేకుతో వేసే కట్టు (కో. 23).

పీపాకట్టుసాప్ప : బేర్లరేకులమధ్య సిమెంటు పోతపోసి తయారుచేసిన కప్పు (కో. 23).

పీపారేకుచాకు : చూ. పర్యా. (ఇనప)రేకు. బెత్తెము వెడల్పున పల్చగా ఉండే రేకుముక్కను ఒకవైపున పిడిగా ఎనికివచ్చేటట్లు చుట్టచుట్టి తయారుచేసిన పనిముట్టు. గోడకున్న పెచ్చులను, ఇటుకదాలిమోర్లను చెక్కి సాపు చేయడానికి పనికివస్తుంది (కో. 32).

పీపి : చూ. రూ. పీపా (తె. 31).

పీలమట్టి : (పీల- <హిం. పీలా). ఉ. పీలి-. పీలు, పీల్మట్టి. పర్యా. పచ్చమట్టి. పంచవంగులోను, కొద్దిగా గోదుమవన్నెలోను దొరకే ఈమట్టి లోహాక్లజినితం (Iron oxide). పాంకేతికంగా 'లిమొనైట్' (*Limonite*) అని పిలువబడే ఈమట్టిరంగు మేలైనది. 'గోపీ(చందనం)' అనే పేరిట విరివిగా దొరుకుతుంది. జాజులాగానే ఇదికూడా 'ఓకర్' (Ocher) కృత్రిమ వర్ణాలకంటే మేలైనది (తె. 10,14,15, 28-30,35).

పీల్మట్టి (రాయి) : (పీల్ <హిం. పీలా). చూ. పర్యా. ఎరుపురంగు(రాయి). ఇనుమునిచ్చే ఖనిజశిలలకు మృదూపమైన ఈరకం జిగుపమట్టిని సాంకేతికంగా 'ఓకర్' (*Ocher, Ochre*) అంటారు. ముదురుగోధుమ పచ్చరంగుల్లో ఉండే మట్టి 'లిమొనైట్' (*Limonite*) అనే ఇనుపఖనిజానికి, ఎర్రరంగులో ఉండేది 'హేమటైట్' (చూ. ఇనపరాయి)కు, మృదూపాలు. ఈమృత్తికలను దుబ్బి, కడిగి రంగులు తయారుచేస్తారు. వీటిలో కలిపి గోడలకు పూస్తారు. కృత్రిమంగా తయారైన రంగులు వీటికన్నా చౌకగా, సమృద్ధిగా దొరికినా అవి ఈ సహజ మృత్తికలకున్న నాసిరకానివే. ఇది లేత పసుపుపచ్చ నుంచి నారింజరంగు వరకు చాలా చాయల్లో దొరికే మెత్తని మట్టిరాయి. 'గోపీరంగు' దీని వ్యాపారనామం (తె. 35).

పుగపెంకు : చూ. రూ. పొగపెంకు (కో. 14).

పుచ్చగోలు : తలుపు రెక్కలమీద గుండ్రంగా లోతుగా తీసిన గాడి (తె. 21, 29).

పుటిక : ఉ. పుటికె. రూ. పుట్టిక. చూ. రూ. తట్ట. వెదురు మొదలైన వాటితో అల్లిన పెద్దబుట్ట (రా. 2, 4, 8, 11, 13-15, 16, 20).

పుట్ట : చూ. రూ. గాతం. పువ్వాచికై తవ్విన పొడుగాటి గుంట (కో. 19).

పుట్టగడ1 : చూ. పర్యా. పుట్టమట్టి. పేడతో కలిపి నేల అలకడానికి మేలయిన మట్టి. పుట్టలు తవ్వి తెచ్చేది (తె. 12).

పుట్టగడ2 : చూ. పర్యా బొడ్డు1(1), ఇటికబట్టీ మధ్యలో పొయ్యిలమధ్య కట్టిన మూరడెత్తు దిమ్మ (రా. 31).

పుట్టగీటు : పునాది పైభాగాన్ని గుర్తిస్తూ ఎర్రమట్టితోగీసిన వెడల్పాటి గీత (కో. 27).

పుట్టమట్టి : పర్యా. చెదలుమన్ను, పుట్టగడ్డ[1], పుట్టమన్ను. పేడతో కలిపి నేలను అలకడానికి మేలైన మట్టి. పుట్టలు తవ్వితెచ్చేది (కో. 23, 30, 49; తె. 3, 4, 23, 38).

పుట్టమన్ను : చూ. పర్యా. పుట్టమట్టి. పేడతో కలిపి నేల అలకడానికిమేలైన మట్టి. పుట్టలుతవ్వి తెచ్చేది (కో. 10; తె. 5, 13; రా. 16).

పుట్టి : నలభై కుండలు, లేక కుంచాలు (కో. 30, 33, 46, 48; తె. 5, 7, 13, 31, 37, 44).

పుట్టిక : చూ. రూ పుటిక (రా. 30).

పుట్టుగది : పాపులను ఆటమొదటో ఉంచే గది (కో. 32).

పుట్టెడు : పుట్టి కొలత గలది (కో. 48).

పుట్టేపుతలపు : చూ. రూ. పొట్టింపు తలుపు (రా. 17, 18).

పుట్రోలు : కొలతకు వాడే రెండుపగుల పొడుగునున్న చెక్కపనిముట్టు (కో. 50; తె. 30).

పుడక : చూ. పర్యా. ముల్లు(2). పెంకు కోతకు వాడే మొనగల సాధనం (తె. 32).

పుడత : చూ. పర్యా. కుండ. ఇటుకను కాల్చే కట్టడం (కో. 40).

పుడ్సు : క్రి. చూ. పర్యా. కుక్కు[1](1). పేర్చు. ఒకదానిపై ఒకటి క్రమంలో నిలుపు (కో. 13).

పుండి : ఉ. వుంటి. చూ. పర్యా. గొలుగు (తె. 37, 40-42).

పుండ్రాయి : (పుండు + రాయి). చూ. పర్యా. గబ్బురాయి[1]. అసహ్యంగా వికృతంగా ఉండేరాయి (రా. 13).

పునక : చూ. రూ. పొనక[1] (తె. 16, 21, 23).

పునాది : (< హి. బునియాద్). ఉ. పునియాది, పున్యాది. రూ బునాచి. పర్యా. గునాదరం, గునాది, పౌండీషను. నిర్మాణపు పమూనా ప్రకారం గోడల బలంకోసం భూమిలో మొట్టమొదట తవ్వేగుంట (కో. 1-11, 13-15, 17-19, 21-29, 31-34, 38, 39, 41, 42; తె. 1, 2, 4, 6, 11, 13-16, 18, 20, 21, 23, 25, 43; రా. 8, 11, 12, 29, 32).

పునాదికట్టు : చూ. పర్యా. పునాదిగోడ. పునాదిలో కట్టిన గోడ (తె. 25).

పునాదిగాడి : చూ. పర్యా. గునాదిగుంత. పునాదికై తవ్విన గుంట. చూ. చిత్రం 154.1 (కో. 8).

పునాదిగాయ : చూ. పర్యా. గునాదిగుంత. పునాదికైతవ్విన గుంట. చూ. చిత్రం 154.1 (కో. 42).

పునాదిగొయ్య : ఉ. గొయ్యి. చూ. పర్యా. గునాదిగుంత. పునాదికై తవ్విన గుంట. చూ. చిత్రం 154.1 (కో. 6, 9).

పునాదిగోడ : రూ. బునాదిగోడ. పర్యా. గునాది గోడ, పునాదికట్టు. పునాదిలో కట్టిన గోడ చూ. చిత్రాలు 157, 158 (కో. 33; తె. 20).

పునాదిరాయి : చూ. పర్యా. కడగాల్రాయి. పునాదుల్లో వేసే రాయి (కో. 8).

పునుకు : క్రి. ఉ. పుక్కు. రూ. పునుగు. పర్యా. ఒగ్గు(2). దిగబడు(1). దిగిరికొను. కుంగు, కుంగిపోవు (తె. 19, 21, 26).

పునుగు : క్రి. చూ. రూ. పునుకు (రా. 13).

పునేదానం : (పునేది + ఈనాం). పునాది తీసినప్పుడు పని వాళ్లకు ఇచ్చే బహుమానం; ఆలాటి ఆచారం (రా. 4).

పున్కవిచ్చు : క్రి. చూ. పర్యా. గుంపెనేయు. కుంగునిచ్చు (తె. 25).

పున్కేయ : క్రి. చూ. పర్యా. గుంపెనేయు, కుంగవిచ్చు (రా. 8).

పురక : ఉ. పుర్కి. చూ. రూ. పొరక (తె. 24, 35).

పురమాయించు : (< హిం. ఫర్మానా). క్రి. పర్యా. పెత్తాయించు. ఆజ్ఞాపించు, చేయించు (తె. 2).

పురి1 : రూ. మురి. పర్యా. పిని. వడి(1). తాడు పేనడంలో తిప్పే మెలిక (కో. 2. 8, 25. 30. 32. 35. 40; తె. 1, 2, 5, 6, 26; రా. 9, 12, 22).

పురి2 : ధాన్యం నిలవచేయడానికి వెంటితో చుట్టలు చుట్టి తయారుచేసిన నిర్మాణం (కో. 19. 34).

(పురి)కొన : 'వడి' దిప్పిన పీచు (కో. 2, 8, 25, 27, 33, 35, 37, 40, 43, 44; తె. 1, 2, 5; రా. 3, 9. 12, 22).

పురినేత : చూ. పర్యా. అల్లిక. గడ్డితో కప్పే తీరు. చూ. చిత్రం 263.6 (కో. 1).

పురిబెట్టు : క్రి. (సారెను) తిప్పు (తె. 22. 23).

పుర్రు1 : పర్యా. రొచ్చు(1). వీళ్లు ఎక్కువైన బురద (తె. 10; రా. 5, 7, 11).

పుర్రు2 : క్రి కెట్టు. బిగించు (కో. 16).

పుర్రుమట్టి : రూ. బుర్రుమట్టి. చూ. పర్యా. బురదమట్టి. చిక్కటి పాకంతో ఉన్న అడుసు (రా. 11, 15).

పుగారాయి1 : చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కేల్సైట్' అనేద్రవ్యం తీవ్రతాప పీడనాలవల్ల మొదట ఈరకం రాయిగామారి, తర్వాత దీని కణాలు స్పటికీకరింపబడి 'చలపరాయి' (Marble; చూ. ఎర్ర రాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత స్వభావలక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగం (=3) దీసికున్నది. జిగటగాఉండే ఈరాతిని కాల్చి పిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు మొదలైన వాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగాఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్లు కట్టడంలోను, రోళ్లు వేయడంలోను, అలంకరణసామాగ్రిగాను, ఎక్కువవాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం ఈరాతిజాతికి చెందినవే. ఇది నారింజరంగు రాయి (రా. 8).

పులగంరాయి2 : చూ. పర్యా. ఎర్రరాయి2. ఇది 'క్వార్జ్' (చూ. కనికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic rock) తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల ఇసక (Sand). ఇసకరాయి (Sand stone) గా మారి (చూ. ఉన్కెరాయి) తర్వాతి పరిణామదశలో ఉండి సాంకేతికంగా 'క్వార్జైట్' (*Quartzite*) అనబడే ఈరాయి నిర్మాణద్రవ్యంగా వాడుకతో ఉన్నది. ఇది చాలా వన్నెల్లో దొరుకుతుంది. ఈరాయి నారింజరంగుది (రా. 8).

పులజెటు : క్రి. చూ. పర్యా. నాన్పు. నావబెట్టు (కో. 13).

పులబ్రేనిపట్టి : మేల్దూలంమీద పేసే అడ్డుకర్ర (కో. 3)

పులిగీతం : చూ. రూ. పులిజూదు (రా. 27, 28).

పులిజీతం : చూ. రూ. పులిజూదం (రా. 14, 26, 29, 30).

పులిజూదం : రూ. పులిగీతం, పులిజీతం. పర్యా. పులిపంజెం, పులిబోను, పులిమేక ఆట. ముక్కోణపు గీతలకు అడ్డంగా కొన్ని గీతలుగీసి ఆడే ఆట. ప్రాంతాని కొకరకంగా గీతల సంఖ్య, పావుల సంఖ్య మారుతాయి. చిన్నది 1 పులి, 2 మేకలతో ఆడుతారు. 3 పులులు, 15 మేకలతోగాని, 4 పులులు, 18 మేకలతోగాని పెద్దాటలాడుతారు (కో. 32; తె. 4, 5; రా. 7).

పులిపంజెం : (పంజెం < పంచెం). చూ. పర్యా. పులిజూదం. ముక్కోణపు గీతలకు అడ్డంగా కొన్నిగీతలు గీసి ఆడే ఆట. ప్రాంతానికొకరకంగా గీతలసంఖ్య, పావుల సంఖ్య మారుతాయి. చిన్నది 1 పులి, 2 మేకలతో ఆడుతారు. 3 పులులు, 15 మేకలతోగాని, 4 పులులు, 18 మేకలతోగాని, పెద్దాటలాడుతారు (తె. 9).

పులిబోను : చూ. పర్యా. పులిజూదం. ముక్కోణపు గీతలకు కొన్ని అడ్డంగా గీతలుగీసి ఆడేఆట. ప్రాంతానికి ఒకరకంగా గీతలసంఖ్య, పావులసంఖ్య మారుతాయి. చిన్నది 1 పులి 2 మేకలతో ఆడుతారు. 3 పులులు 15 మేకలతోగాని, 4 పులులు 18 మేకలతోగాని, పెద్దాట లాడుతారు. (కో. 6).

పులిమేకఆట : చూ. పర్యా. పులిజూదం. ముక్కోణపు గీతలకు అడ్డంగా కొన్ని గీతలు గీసి ఆడే ఆట. ప్రాంతానికి ఒకరకంగా గీతల సంఖ్య, పావుల సంఖ్య మారుతుంది. చిన్నది 1 పులి 2 మేకలతో ఆడుతారు. 3 పులులు 15 మేకలతోగాని, 4 పులులు 18 మేకలతో గాని పెద్దాటలాడుతారు (కో. 8).

పులిసేరు: ఉ.పులిశేరు,పులిసేరి,'పాప ర్తి.పులిసరి,పుల్లకాయి పుల్చెర, పొసుకు, బూసు' మొదలైనపేర్లతో పిలవబడే ఒక కలుపు మొక్క. వైద్యానికి బాగా పనికివస్తుంది. చువ్వల గంపల అల్లకానికి పనికివస్తుంది. 'జానుపులిపరు' (*Antidesma ghesaembilla*, W. I.) ఈజాతికి చెందినదే. *Phyllanthus reticulatus*, Poir., *Schleichera trijuga*, Willd. (తె.8,9,11,15).

పులుము : క్రి. రూ. బులుము. చూ. పర్యా. అలుకు. రుద్దు, పూయు (కో. 38, 42).

పులేఱు : పొదలాగా పెరిగే ఒకరకం మొక్క. కంప పంట చెరుకుగాను దబ్బ కట్టడానికి పనికివస్తుంది (తె. 38).

పులేవారుకమాను : చూ. పర్యా. కిలావరుకమాను కళావరు రూపంలో ఉండే ఆర్చి (తె. 18).

పుల్ల : చిన్న కర్రముక్క (కో. 5, 14, 17, 18, 21–23, 25, 26, 29, 30, 34, 35, 37, 38, 41, 45; తె. 6, 8, 11, 39; రా. 14–16, 22, 30, 32).

పుల్లతుంగ : తుంగజాతికి చెందిన గడ్డి (రా. 21).

పుల్లరింగ్ : చూ. రూ ట్రోరింగు (తె. 20).

పుల్లరేగి : ఒకరకం రేగిచెట్టు (చూ.) దీని చువ్వలను కుమ్మరిసారెకు చుట్టారు (కో. 34).

పుల్లాగిట్టా : పుల్లాపడకా (తె. 33).

పువ్వులతాడు : కొలతతాడు. మధ్యమధ్య ముళ్లు వేసింది. సూత్రం పట్టడానికి వాడుతారు (తె. 1).

పుసి : ఉరిసినచోట గోడరాతిని తవిపేవి మళ్ళీ రాయి వేసి బాగుచేయటం (తె. 37).

పుసిరాయి : (పుసి < హి. పర్షి పత్థ్). ఉప్పురిసిన గోడకు అతికి బాగుచేయడానికి వాడేరాయి (తె. 37).

పూజ : ఉ. పూజి. రూ. జూది. పర్యా. సేవ. దేవతలకు మంత్రాలతో పూలు మొ. వాటితో చేసే అర్చన (కో. 6, 8, 30, 34; తె. 1, 6, 29, 30, 40, 42; రా. 15, 17).

పూజకట్టు : నొగమానుకు కాడిమానును కట్టిన కట్టు. చూ. చిత్రం 75.12 (రా. 24).

పూజకడ్డి : చూ. పర్యా. ఊదుదిత్తి. పాంబ్రాణిలో (Benzoin) ఇతర ద్రవ్యాలను కలిపి పన్నటి పుల్లకు పూసి ఆరిన తర్వాత ఉపయోగించే కాడ 'వైరేక్సు' (Styrax) మొదలైన వృక్షజాతులనుంచి పాంబ్రాణి తీస్తారు (రా. 9).

పూజకొయ్య : చూ. పర్యా. శంకు. శాస్త్రపద్ధతిలో చెక్కి గృహ నిర్మాణానికి ఓంప్రథమంలో ఈశాన్యమూలను పాతే కొయ్య. దీన్ని మచిరోజున పూజించి పని మొదలుపెడ్తారు. చూ. చిత్రాలు 154.2, 155, 156 (కో. 48).

పూజపెండె : చూ. పర్యా. తల్లిబెండి. వాసాలకు పైనా కిందా బద్దలు వేసి బిగించిన పెండె. చూ. చిత్రం 257.5 (తె. 19).

పూజి : (1) చూ. పర్యా. చెక్నం. కొయ్యమీద చెక్కిన లతలు (కో. 34). (2) తలవాకిలి పక్కగా గోడలకు చేసిన అలంకారం (కో. 49).

పూజు : ఉ. పూజి. రూ. పూందు. చూ. పర్యా. కాడి1. ఎద్దుల మెడమీద మోపే కొయ్య. బండిపోలకు కట్టినది. చూ. చిత్రాలు 54.11, 74.7 (కో. 9, 13).

పూటకత్తి : పర్యా. వంకకత్తి. తాపేకపనుకొట్టి గోవ తీయడానికి వాడే వంపుకత్తి. చూ. చిత్రం 127 (కో. 16).

పూటీ[1] : రూ. పూటు పర్యా. ఆరిచుట్టు, కుయ్యి, కూటీ[1], గూటొంపు, చుట్టు[1], పేరం, వంకె[1], వంగు, వట్టి, వంపు[1](1). వంపుపట్టె[2]. బండి చక్రం తయారీలో వాడే వంపుకొయ్య (కో. 25, 29, 30, 34, 35, 39; తె. 3-5, 8-10, 12, 28, 37_39, 42_44; రా. 26, 30).

పూటీ[2] : (1) పూరిళ్ల పైనక దిగజారకుండా పోటీకి పెట్టిన కర్ర (కో. 7, 9, 19). (2) చూ. పర్యా. దమ్ము, జలం, ఆధారం (కో. 33).

పూటు[1] : (<ఆం. Foot). ఉ. ప్ఫూటు. (బ. పూట్లు, ప్ఫూకే). రూ. పీటు. చూ. పర్యా అడుగు[1]. పన్నెండు అంగుళాలు (కో. 26, 48; తె. 3, 4, 8-10, 12_15, 19_24, 28, 30_33, 35_37, 39-44; రా. 24).

పూటు[2] : (బ. పూట్లు). చూ. రూ. పూటీ[1] (కో. 16).

పూటు[3] : చూ. పర్యా. నెలుము చూపుపట్టుబద్దతో ఆకుల్లో పొడిచిన రంధ్రం (కో. 17).

పూటు[4] : చెక్కకూప్పలోని ఒక పొర (కో. 20).

పూటుపెట్టె : ఉ. పూట్పెట్టి. రూ. పీటుపెట్టె. చూ. వర్యా. పర[1]. సున్నం, గులక మొదలైనవాటి కొలతకు వాడే సాధనం (తె. 4, 12, 13).

పూటు(బద్ద) : చూ. పర్యా. అడుగుబద్ద. వడ్రంగులు వాడే అడుగు పొడుగున్న కొలబద్ద (తె. 16, 30).

పూడ : చూ. పర్యా. గాతం(1). పునాదికై తవ్విన పొడుగాటి గుంట (కో. 21).

పూడుకొను : క్రి. చూ. పర్యా. ఇంపుకొను. పూడిపోవు (తె. 13).

పూడ్పుగొట్టు : క్రి. చూ. పర్యా. పూచ్చు, నింపు, పూడునట్లు చేయు (తె. 20).

పూడ్చు : క్రి. రూ. పూఱ్ఱు, బూర్చు. పర్యా. పూడ్చుగొట్టు, పూరిపెట్టు, బొజ్జేయు, నింపు, పూడునట్లు చేయు (రా. 15).

పూడ్పకం : రూ. పూడ్పు, పూడ్చటం (తె. 17).

పూడ్పు : చూ. రూ. పూడ్పకం (కో. 47).

పూఱ్ఱు : క్రి. చూ. రూ. పూడ్చు (రా. 17).

పూత : పూసినది (కో. 15, 18, 28, 31, 32, 37, 41, 43, 45, 47; తె. 3, 7, 9, 14, 16_20, 22, 23, 27, 29, 30, 39; రా. 16).

పూతపెండి : చూ. పర్యా. తల్లిబెండి. వాసాలకు పైనా కింద బద్దలు వేసి బిగించిన పెండె. చూ. చిత్రం 257.5 (కో. 3, 27, 32, 37, 38, 41, 42, 46, 47; తె. 26; రా. 9, 10).

పూతమట్టి : చూ. పర్యా కొమ్ము. ఇటికబట్టీ బయటపూతకు వాడే ఎర్రమట్టి (కో. 47).

పూతిక : చూ. పర్యా. చీకురు. రాతినేలల్లో ఎక్కువగా దొరికే పొడుగాటి కాడలుగల తృణవిశేషం. పూరిళ్ల కప్పులమీద చలవకు ఈకాడలను పరుస్తారు కొన్ని ప్రాంతాల్లో వీటితో తడికలు అల్లుతారు. తడిసిన చీకురు తడికలవల్ల ఉష్ణోగ్రత ఏడి డిగ్రీల ఫారన్‌హీటుకన్నా ఎక్కువగానే తగ్గుతుంది. కాగితం తయారీలో కూడా ఈ చీకురుపుల్లలను వాడతారు. దీన్నే 'పూచి, పూచిక, సిరిజాన' అనికూడా కొన్నిప్రాంతాల్లో పిలుస్తారు. *Aristida setacea*, Linn., Retz., Watts., Willd., *Eragrostis tenella*, W. I., *Grewia excelsa*., Lush , Vahl., *G. salvifolia*, Roxb. (కో. 12, 14).

పూనికి : (1) ఉ. పూనికి, పూన్కి, ఆధారం, మోపు (కో. 42, 43, 45). (2) మండె చెడకుండా పక్కన మోపుగా నాటిన కొయ్య (కో. 33). (3) పట్టు, బిలం (తె. 34).

పూను : క్రి. పర్యా. ఒరేయు, ఓరబెట్టు, తిరమ్రలపెట్టు, మలిచ్చు, తిరగవేయు, తిరగబెట్టు (కో. 38, 42).

పూందు : చూ. రూ. పూజు (కో. 16).

పూటెండి : చూ. పర్యా. తల్లిటెండి. వాసాలకు పైనా కిందా బద్దలు వేసి బిగించిన పెండె. చూ. చిత్రం 257.5 (తె. 23).

పూరా : ఉ. పూరం. పూర్తి, నిండు (తె. 14, 15, 29, 30, 34, 36, 41, 44).

పూరాగాల్పు : చూ. పర్యా. ఎర్రగాల్పు. ఇటుక మొదలైనవి సరిగా కాలడం (తె. 17).

పూరి : చూ. పర్యా. గడ్డి. తృణం (కో. 26).

పూరికప్పు : ఆకుకోవేసిన కప్పు (కో. 32, 34, 37, 38, 41–45, 49; తె. 7–10, 26).

పూరిపెట్టు : క్రి. చూ. పర్యా. పూచ్చు. నింపు, పూడుపట్లు చేయు (కో. 26, 34).

పూరిల్లు : ఉ. పురిల్లు, పర్యా. అట్టార, గడ్డిల్లు, గడ్డికప్పు గల ఇల్లు. చూ. చిత్రం 6 (కో. 7, 8, 10, 12, 29, 31–39, 42–50; తె. 2, 4, 5, 8–11, 17, 19, 25, 26, 28, 30–32, 34–36, 39, 42; రా. 1–3, 5, 7, 9).

పూలమొకం : పూల ఆకారాలు వచ్చేటట్లు చెక్కిన చెక్కడం (తె. 44).

పూవుపెండి : చూ. పర్యా. తల్లిపెండి. వాసాలకు పైనా కిందా బద్దలువేసి బిగించిన పెండె. చూ. చిత్రం 257.5 (తె. 1).

పూస[1] : చూ పర్యా. పెంటు (1). వడంచం గుంటును మోసే దారాన్ని పట్టుకొని ఉండే రేకుబిళ్ల. దీని మధ్య రంధ్రం ఉంటుంది. చూ. చిత్రం 100.2 (తె. 18, 42; రా. రా. 12, 21).

పూస[2] : చూ. రూ. పోచ (కో. 2, 5, 7).

పూసటం : పుయ్యటం (తె. 13).

పెంకచ్చు : పర్యా. పెంకుకర్ర. పెంకుచేసే కొయ్యదిమ్మ (కో. 21, 25, 30, 32; తె. 3; రా. 2, 10).

పెంకిబిళ్ల : చూ. పర్యా. పెంకుటిల్లు, పెంపు కప్పున్న ఇల్లు. చూ. చిత్రం 16 (కో. 38, 41, 44, 47–50; తె. 16; రా. 8, 9).

పెంకుటిగాజు : చూ. పర్యా. కుంచవర. మట్టితో చేసిన బావి వర (తె. 17).

పెంకాము : చూ. పర్యా. పెంకుబట్టి. పెంపును కాల్చే బట్టి. చూ. చిత్రాలు 62, 63 (కో. 6, 25).

పెంకు : ఉ. పెంక, పెంకి. పెంకె. మట్టిని అచ్చులో పోసి కాల్చి తయారుచేసిన వంపుగా ఉండే నిర్మాణద్రవ్యం. ఇంటి కప్పును వాత్తాక (కో. 1–9, 12–15, 18–26, 28–32, 34, 36, 37, 41–50; తె. 1–16, 18, 19, 21–23, 25–32, 36–40, 44; రా. 1–4, 7–11, 13–16, 20, 30–32).

పెంకుకర్ర : చూ. పర్యా. పెంకచ్చు. పెంకు చేసే కొయ్యదిమ్మ (కో. 26).

పెంకుగోడ : నాలుపెంకులతో అడుసుతో కట్టిన గోడ (కో. 34).

పెంకుటిల్లు : ఉ. పెంకటిల్లు. పెంకిటిల్లు, పర్యా. కవేలిల్లు, పెంకిల్లు, పెంపుటిల్లు, బిళ్లిల్లు. పెంపు కప్పున్న ఇల్లు. చూ. చిత్రం 16 (కో. 1, 2, 4, 6, 8, 9, 15, 19, 21–23, 25–34, 36, 37, 41–46, 49; తె. 1, 2, 5, 6, 8, 9, 33, 36; రా. 1).

పెంకునేత : పర్యా. పెంకుపుట్టు. పెంకుపోత. పెంకు కప్పు తయారీ (కో. 1, 6, 19, 26, 29).

పెంకుపరుపు : చూ. పర్యా. పెంకునేత. పెంకు కప్పు తయారీ (కో. 46)

పెంకుపోత : చూ. పర్యా. పెంకునేత. పెంకు కప్పు తయారీ (కో. 23).

పెంకుబట్టి : పర్యా. కుందాము, కుమ్మరిబట్టి. చివ్వాము. పెంకాము. పెంకును కాల్చే బట్టి. చూ. చిత్రాలు 62, 63 (కో. 27, 29; తె. 3; రా. 2).

పెంకులిల్లు : చూ. పర్యా. పెంకుటిల్లు. పెంపు కప్పున్న ఇల్లు. చూ. చిత్రం 16 (రా. 2, 3).

పెంకులుబొంకులు : పెంకులు వగైరా (కో. 38, 41).

పెచ్చు[1] : చూ. పర్యా. కొపిర[2]. కట్టుబడిలో పొడుచుకొని వచ్చిన రాతిముక్క (కో. 17).

పెచ్చు[2] : చూ. పర్యా కొచ్చె. రాతిలోని మొనదేరిన భాగం (తె. 42).

పెచ్చె : (బ. పెచ్చెలు). ఉ. పెచ్చ. చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (తె. 16, 18, 19).

పెంచు : క్రి. పేను, పెనవేయు (రా. 13).

పెంజరాయి : చూ. పర్యా. చుంచుబండ(1). గోడకన్నా ఎక్కువ వెడల్పుగా ఉండి ఎండావానలనుంచి దాన్ని కాపాడుతూ ఆచ్ఛాదనంగా రెండువైపులా ముందుగా పొడుచుకొనివచ్చిన రాయి (రా. 27).

పెంజసుంచు : చూ. పర్యా. చుంచుబండ(1). గోడకన్నా ఎక్కువ వెడల్పుగాఉండి ఎండా వానలనుంచి దాన్ని కాపాడుతూ ఆచ్ఛాదనంగా రెండువైపులా ముందుకు పొడుచుకొనివచ్చిన రాయి (రా. 26).

పెట్టగోడ : చూ. రూ. పిట్టగోడ (తె. 38, 42).

పెట్టు : చూ. పర్యా. ఆరె(1). సారెచక్రం. చూ. చిత్రం 73.1 (కో. 36; తె. 10).

పెట్లె : (1) చూ. పర్యా. తొట్టి[3]. కొయ్యతో చేసిన తొట్టి (తె. 3, 22). (2) చూ. పర్యా. పర[1]. సున్నం, గులక మొదలైన వాటి కొలతకు వాడే సాధనం (తె. 3).

పెట్లెగాది : వల్చదరంగా కట్టిన రాతికట్టడం, ధాన్యం నిలవ చేసుకోడానికి వాడేది (కో. 20).

పెట్లెగోడ . జాతిబట్టి మళలపైనుండే గోడ (తె. 28).

పెట్లెచెక్క : చూ. పర్యా. దేవదారు. కొండసేలల్లో పెరిగే పెద్దచెట్టు. ఆకు, చెరకు, ముదుకు పనికివస్తాయి. ఆకులను కూరదినుసుగా, పచ్చిఎరువుగా, కప్పుగా వాడతారు. కింప దర్లు కట్టడానికి, ఎర్రటి చిన్న పిండ్లు తీయడానికి, కొయ్య తేలికరకం చిన్న పెట్టెలను తయారు చెయ్యడానికి, పనికి వస్తాయి. Bastard sandal, The deodar pine, *Cedrus deodara*, Watts., *Breynia patens*, Man, *Erythroxylon monogynum* or *Uvaria longifolia*, Roxb., *E. aroelatum*. Linn., *Pinus longifolia*, Sank, *Polyalthia longifolia*, Bth.(రా. 28).

పెన్లమందు : చూ. పర్యా. మందు[1]. రాళ్ళను పగలగొట్టడానికి వాడే పేలుడు ద్రవ్యం (రా. 11).

పెడక[1] : చూ. రూ. పెణక(1). (కో. 7, 12).

పెడక[2] : చూ. పర్యా. వాక[1]. పక్క, వైపు (కో. 2).

పెడచీల : ఉ. పెడశీల, పెడిశీల. చూ. పర్యా. కడిసీల. బండి చక్రం జారిపోకుండా కుండ సక్కన ఇరుసులోకి దించిన మేకు. చూ. చిత్రం 75.4 (రా. 9, 11, 13, 31).

పెడల : పొదగా పెరిగే ఒకమొక్క. తీగె గాదెలలడానికి, కంప కంచగా వాడటానికి, పనికివస్తాయి. దీన్నే 'పెడలి, పెడల్లి' అని పిలుస్తారు. 'Randia malabarica, Lamk. (కో. 22, 24, 25).

పెడిచి : చూ. రూ. పెకుసు (కో. 10).

పెడిజీల : బండిచక్రం ఊడిపోకుండా ఇరుసులోదించిన మేకు. చూ. చిత్రం 75.4 (రా. 8).

పెడిసి : కొబ్బరిపెచ్చు (కో. 10).

పెడ : (1) చూ. రూ. బెడ్డ[2] (1). (కో. 30). (2) చూ. రూ. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్నరాతిముక్క (తె. 41).

పెణక : (1)రూ. పెడక[1], పెనక[1](1), కప్పుగల పంచ; పంచ చివరి భాగం (కో. 3, 18, 26). (2) చూ. పర్యా. సన్‌షేడు. ఎండ, జల్లు, తగలకుండా రక్షణగా కిటికీల మీదకు దించిన పలక. చూ. చిత్రాలు 25.11, 241 (కో. 2).

పెంటి : (బ. పెంట్లు.) పర్యా. మొదం. ఆడగొడ్డు (కో. 21, 30; తె. 2, 3).

పెంటికచ్చ : చూ. పర్యా. ఆడవాసం. మరవాషంలో తగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (కో. 48).

పెంటినార : ఆతతాటినార. పెళుసుగా ఉంటుంది. కట్టుకు మంచిదిగాదు. (రా. 2).

పెంటిబిడి తె : చూ. పర్యా. ఆడవాసం. మరవాసంలో తగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (తె. 2).

పెంటివాసం : ఉ. పెంబోసం, పైంటువాసం, చూ. పర్యా. ఆడవాసం. మరవాసంలో తగిలించే రంధ్రంగల వాసం. చూ. చిత్రం 257.2 (కో. 24, 30; తె. 14).

పెంటు : ఆడవాసంలోని చిల్లి గల భాగం (కో. 20).

పెంటేకు : చూ. పర్యా. చెన్నంగి. టేకు జాతికి చెందిన చెట్టు. దీని కొయ్య గృహనిర్మాణ ద్రవ్యంగా బాగా పనికి వస్తుంది. దీన్నే 'వెంటూపు, వెంటేకు, వెన్తేకు' అనికూడా పిలుస్తారు. Benteak, Venteak, White teak, *Lagerstroemia lanceolata*, Wall., *L. parviflora*, Lendi. (రా. 16).

పెండ[1] : ఉ. పిండ, పెంట. రూ. పేండ, పేడ. పశువుల మలం. (కో. 21, 25, 30, 35; తె. 1, 3-8, 11, 12, 15-23; 25-28, 30, 33, 35, 37-44; రా. 28)

పెండ[2] : (బ. పెండాలు.) కొయ్యస్తంభపు పీటలకు వక్కన అతికిన నగిషీపని చెసిన కొయ్యముక్క. చూ. చిత్రం 275. 4 (కో. 3).

పెండ[3] : (బ. పెండ్లు.) చూ. పెండె (తె. 21)

పెండ(బల్ల) : పాణి బల్లను బిగించడానికి జింకమీదవేసే పట్టె చూ. చిత్రం 276.19 (కో. 1).

పెండి[1] : (బ. పెండ్లు). చూ.రూ. పెండె (కో. 2, 6-8, 13, 14, 17-19, 21-26, 28, 33, 37, 40-45, 47, 48, 50; తె. 16, 23, 25, 26, 33; రా. 26)

పెంకి[2] : చుట్టూ చెట్లు మొలిచినదడి (కో. 2).

బాపనపచ్చరాయి : చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium Spar, Carbonate of Lime, Lime stone : $CaCO_3$) అనబడే ఈ శిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాల్లో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాసుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'క్లోరోఫిల్' అనేద్రవ్యం తీవ్రతాప పీడనాలవల్ల మొదట ఈరకం రాయిగామారి, ఆతర్వాత దీని కణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (Marble: చూ. ఎర్ర రాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈ రాయి శుద్ధత, స్వభావలక్షణాలనుబట్టి భిన్నప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగంమాత్రమే (= 3)దీనికున్నది. బిగటగా ఉండే ఈరాతిరకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు మొదలైన వాటి తయారీలో ఉపకరిస్తాయి. ఇవిస్వచ్ఛంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, ఆకుపచ్చ, గోధుమరంగు, నీలం మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈ శిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్ల కట్టడంలోను, రోడ్లు వేయడంలోను, అలంకరణసామాగ్రిగాను, ఎక్కువగావాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం ఈరాతిజాతికి చెందినవే. ఈ రాయి బూడిద రంగుల్లోను, బూడిదరంగు కలిసిన ఎరుపు, పసుపుపచ్చ రంగుల్లోను, దొరుకుతున్నది. ఇన్ని ఛాయల్లోను ఈరాతి రంగు బాపనపచ్చ అనే వాడుకలో ఉన్నది. (రా.28).

బాపనపల్లిరాయి : చూ. పర్యా. ఎర్రాయి2. ఇది 'క్వార్జ్' (చూ. కనికరాయి) జాతికి చెందిన మిశ్రశిల (Metamorphic rock) తీవ్ర తాపోష్ణపీడనాదుల వల్ల ఇసక (Sand), ఇసకరాయి (Sand stone) (చూ. ఉన్కెరాయి) గా మారి తర్వాతి పరిణామదశలో ఉండి సాంకేతికంగా 'క్వార్జైట్' (*Quartzite*) అనబడే ఈరాయి నిర్మాణద్రవ్యంగా వాడుకలో ఉన్నది. ఇది చాలా వన్నెల్లో దొరుకుతుంది. ఈరాయి బాపనపల్లి గ్రామంనుంచి వస్తుండగనక ఈపేరువచ్చింది.(రా. 14).

బామగుజ్జు ; చూ. పర్యా. తరిజీగుజ్జు. వగిసీపని చేసిన గుజ్జు. చూ. చిత్రం 254.2 (కో. 1).

బాయిగూడు : బావిలోకి దిగటానికి వీలుగా బావి గోడలో అమర్చిన గూడు (కో. 29; తె. 37).

బాయిరాయి : రెండడుగుల పొడుగు, అరంగుళం మందం గల రాతిపలక. దీన్నే గుండురాయి అనికూడా అంటారు. (రా. 5).

బాయేగొడలి : నేలను దోకటానికి పనికివచ్చే గొర్రె. (చూ.) వంటి సాధనం. దీనికి ఒక వైపున 'తిప్పణి' అవలదే రేకు ముక్కను తగిలిస్తారు (రా. 24).

బార : (ఏ. బార్లు). రెండు గజాలు (కో. 47; తె. 15; రా. 5, 7, 10, 14).

బారకట్టి : ఉ. బారాకట్టు. ఆకు గవ్వలతో, ఆకు పాములతో అడే ఆట. పెద్దాటకు పొడుగువేదల్పులలో ఏడేసి గళ్ళు, చిన్నాటకు నాలుగేసి గళ్ళు ఉంటాయి (కో. 7; రా. 14-26, 29, 30).

బారంకిపట్టి : ఉ. పట్టె. చూ. పర్యా. కడొత్తు. గంట దూలానికి ఆధారంగా గోడలమీద వేసే చిట్టచివరి వాసం. చూ. చిత్రం 248.2 (తె 20. 26).

బారంగి : ఉ. బాలంగి. రూ. పారంగి, బారంజి. చూ. పర్యా. బాలంగిరి. కప్పువద్ద కొద్ది వెడల్పుతో ఉండి కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకుకప్పు. చూ. చిత్రం 269 (తె. 66, 29, 30, 32).

బారంజి : చూ. రూ. బారంగి (తె. 16).

బారం : చూ. పర్యా. తూకం2. ఎత్తు, తూకు, భారము (తె. 1, 4).

బారాకజు : (<ఆం. Barrocks). చూ. పర్యా. వాసిల్లా. పొడుగాటి ఇల్లు. చూ. చిత్రం 7 (కో. 16).

బార్డు1 : చూ. పర్యా. పొడపు, నిడివి, నిడుపు, దాని కొలత (కో. 1, 19, 22, 28, 30, 31, 32, 34; రా. 12, 31).

బారు2 : ఉ. బార. బారి. పర్యా. తెర, పేటు1, మొనక, వాసి. పేర్పులోని వరస (కో. 41; తె. 2, 10, 39).

బారు3 : చూ. పర్యా. మందు1. రాళ్లను పగలగొట్టడానికి వాడే పేలుడుద్రవ్యం (కో. 8).

బారు4 : లావుపాటి కడ్డీ (తె. 17).

బారుగడియ : చూ. పర్యా. గడిమాను. తలుపు చెక్కలను మూస్తూ గోడల్లోని కంతల్లోకి దూర్చబడే రోకలివంటి పెద్దగడియ. చూ. చిత్రాలు 181-191 (కో. 2).

బారుగాడి : పొడుగాటి గడి. చూ. చిత్రం 301 (కో. 36).

బారుదిండు : రాతి గనిలోని చచ్చుపొర (రా. 28).

బారుబండ : చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటికలను రాళ్లను మధ్యఉంచి సందులు తప్పించి పక్క మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (కో. 43).

బారుబొంగు : చూ. పర్యా. ఎంపుడెదురు, పొడుగాటి వెదురుబొంగు (కో. 46).

బారుమూస : పొడుగాటి మూస (కో. 25).

బారుమొద్దు : చూ. పర్యా. గానిగకట్టె. గానుగ రాతిని తగిలించే కొయ్య దూలం. చూ. చిత్రం 54.2 (తె. 1).

బారురౌతు : చూ. పర్యా. అఖండం(రాయి). గోడలు కట్టేటప్పుడు చిన్నవైన ఇటుకలను రాళ్లను మధ్యఉంచి సందులు తప్పించి పక్కమూలల్లో బలంకోసం ఉంచే పొడాగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47, 160.6 (తె. 20).

బారువాసం : పొడుగాటి వాసం (తె. 1).

బాలకట్టె : చూ. పర్యా. దండెం. పైనుండి వేలాడదీసిన పొడుగాటి కర్ర (తె. 30).

బాలగి : చూ. రూ. బాలాంగిరి (తె. 32).

బాలంగిరి : ఉ. బాలంకిరి, బాలాంగిరి. పర్యా. బాదాంగిరి, బారంగి. కొప్పువద్ద కొద్ది వెడల్పుతో ఉండి కిందికి రానురాను విశాలంగా ఉండే పెంకు కప్పు. చూ. చిత్రం 269 (తె. 3, 17-19, 21, 22).

బాలంచ : చూ. పర్యా. కుంచ. సన్నటి కర్రకు ఒకచివర నారనో గుడ్డనో కట్టి తయారు చేసిన సాధనం. సున్నం కొట్టడానికి వాడేది. సాధారణంగా గోగు, కొబ్బరి, జనప నారలు వాడుతుంటారు (తె. 3, 4).

బాలె : చూ. పర్యా. బుట్ట1. మూతగల చిన్నగంప (తె.42).

బాలెడు : బాలెలో ఎట్టినన్ని (తె. 42).

బాల్కన్‌దర్వాజా : పైనా పక్కనా వెలుతురు కిటికీ లున్న దర్వాజా (తె 29).

బాల్కనీ : (1) (<ఆం Balcony) ఉ. బాల్కనా, బాల్కనీ, బాల్గనె. (బ. బాల్కనాలు, బాల్కనీలు). పర్యా. దొక్క-2, తట్టు4, సజ్జా (1). ఇంటిముందు స్తంభాల మీద వేసిన కప్పు. దీనికి పక్క గోడలు ఉండవు (కో. 8, 14, 26, 31, 50; తె. 7, 36; రా. 1, 4, 7, 12-15, 18, 19). (2) ఉ. బాల్కనా. పర్యా. చూరుప్లేటు, దిగువగోడ, పరజా(గోడ), పరదా(గట్టు). సజ్జ2 (2) గోడమీది నుంచి ముందుకు పొడుచుకొని వచ్చిన కప్పు (కో. 37, 38, 41, 43-45, 49, 50; తె 16).

బాల్చీ : ఉ. బాల్చా, బాల్చె, బాల్మా. చూ. పర్యా. బొక్కెన. నీళ్లు తోడుకోడానికి వాడేపాత్ర (కో. 5, 13, 14, 17, 18, 21, 25, 27; తె. 2, 42).

బాల్టీ : చూ. పర్యా. బొక్కెన. నీళ్లు తోడుకోడానికి వాడే పాత్ర (కో. 4).

బావంచికర్ర : పెణకకు వేసే కర్ర (కో. 12).

బావి : ఉ. బాయ, బాయి, భావి. (బ. బాయ్లు, బావులు), పర్యా. నుయ్యి. నీటికోసం భూమిలోకి తవ్విన లోతైన గుంట (కో. 2, 22, 28-35, 37-39, 42, 43, 45, 46, 48; 1, 3-13, 15-17, 19, 20, 23-27, 29, 30, 35, 38, 39, 41-44; రా. 5, 7, 10, 12-18, 20, 22, 24-32).

బావిసూల : బావికి ఎదురుగా ఇల్లు కట్టడమనే తప్పు. ఎదురుగా కిటికీగాని, తలుపుగాని పెట్టితే ఈ తప్పు పోతుంది (కో. 32).

బావు : చూ. రూ. పావు (తె 37).

బికట్‌తాడు : పర్యా. బొత్తుమోకు, లంబుతాడు, సొప్పు, కాడిని పోలుగర్రకు కట్టే తాడు. చూ. చిత్రం 74.8 (రా. 25).

బిగవగటు : క్రి. చూ. పర్యా. బిగించు. తాడు మొదలైన వాటితో గట్టిగా కట్టు (కో. 41).

బిగిచ్చు : క్రి. చూ. రూ. బిగించు (కో. 35; తె. 1, 39; రా. 15, 17, 25).

బిగించు : క్రి రూ. బిగిచ్చు. పర్యా. అంటగట్టు, ఇర్రించు, కుమ్మేయు, గడాయించు. గడేయు, తాయు(1), నడిపించు బిచంజేయు, బిందించు బలించు, బిగవగట్టు, బోట్లిచ్చు, రూపుజేయు. తాడు మొదలైనవాటితో గట్టిగా కట్టు (కో. 34; తె. 2, 5, 9, 13, 42).

బిగిసీసు : గట్టిదనం, బిగుతు (కో. 12).

బిగిబద్ద[1] : చూ. రూ. బిగుబద్ద (కో. 21).

బిగిబద్ద[2] : చూ. పర్యా. బేడింబద్ద. రెక్కలను పట్టిఉంచ డానికి తలుపు వెనక బిగించిన కొయ్యబద్ద (కో. 24).

బిగింపు : చూ. పర్యా. బిరు. గట్టితనం (కో. 34, 39; రా. 25).

బిగుతరం : ఎక్కువ గట్టితనం (తె. 20).

బిగుదబ్బ : చూ. రూ. బిగుబద్ద (తె. 44).

బిగుపట్టి : చూ రూ. బిగుపట్టె (తె. 18).

బిగుపట్టె : రూ. బిగుపట్టి, బిగువుపట్టె. చూ. పర్యా. బిగువు. పెంకుటింటి వాసాలను కలుపుతూ వాటిమీద బిగింపు చేసిన వెదురుబద్ద; ఆకు కప్పు జారకుండా మీద బిగించే బద్ద (తె. 4, 14, 15, 20).

బిగుబిద్ద : రూ. బిగిబిద్ద[1], బిగుదబ్బ. చూ. పర్యా. బిగుపట్టె. చూరుచెక్క మీద బిగింపుకోసం వేసేబద్ద (కో. 20; తె. 12).

బిగుమానం : చూ. పర్యా. బిరు. గట్టికనం (కో.34,38).

బిగువు[1] : పర్యా. ఆడ్డబిగువు. బిగుపుబద్ద, బిగుపట్టె. బిగువుబిద్ద, సంగబీదబ్బ. పెంకుటింటి వాసాలను కలుపుతూ వాటిమీద బిగింపు చేసిన వెదురుబద్ద; ఆకు కప్పు జారకుండా మీద బిగించే బిద్ద (కో. 31,41-45, 47, 49, 50; తె. 19, 21, 23, 33; రా. 10).

బిగువు[2] : చూ. పర్యా. కీలు[2]. కిటికీరెక్కలు ఆడటానికి వీలుగా చుక్కలసూ చట్రాన్ని కలుపుతూ బిగించిన ఇనపబద్ది (కో. 42).

బిగువు[3] : చూ. పర్యా. గొడుగుబద్ద. ఉత్తరాపిమీద పరిచిన చెక్క (రా. 10).

బిగువు[4] : చూ. పర్యా. బిరు. గట్టితనం (కో. 33, 37; తె. 25).

బిగువుపట్టె : చూ. రూ. బిగుపట్టె (తె. 20).

బిగువుబద్ద : చూ. పర్యా. బిగువు1. పెంకుటింటి వాసాలను కలుపుతూ వాటిమీద బిగింపు చేసిన వెదురుబద్ద; ఆకు కప్పు జారకుండా మీద బిగించే బద్ద (కో. 38, 46; తె. 6).

బిగ్గడ్రౌతు : (బిగ్గడి+రౌతు), (బిగ్గడి<హిం. బిగడీ). చూ. పర్యా. కంసి[2]. గోడల కట్టుబడిలోవాడే రాతిముక్క. చూ. చిత్రం 159.7 (తె. 18).

బిగ్గి[1] : చూ. పర్యా. కపిపస. ఆక్సుర్డా, తొందన (రా.1,2).

బిగ్గి[2] : చూ. పర్యా. నాగవాసం1, గొళ్ళెం తగిలించడానికి వీలుగా చర్యాజాకమ్మిలో బిగించిన ఇనపకొక్కెం. చూ. చిత్రం 192.4 (కో. 6).

బింకం : చూ. పర్యా. బిరు. గట్టితనం (రా. 15, 18).

బింగ : చూ. పర్యా. కంసి[2]. గోడల కట్టుబడిలో వాడే రాతిముక్క. చూ. చిత్రం 159.7 (రా. 28).

బింగ(రాయి) : చూ. పర్యా. కోతరాయ. రాతి పలకల ముఖాలకు మెరుగుపెట్టడానికి వాడే కఠినమైన రాయి. (తె. 44).

బిచ్చ : చూ. రూ. బెచ్చె. (రా. 23).

బిచ్చు[1] : చూ. పర్యా. దర్జు, గోడ కట్టేటప్పుడు రాళ్ల మధ్య వచ్చే సందు. చూ. చిత్రం 160.5 (తె. 40).

బిచ్చు[2] : చూ. పర్యా. కండి[2]. గోడల కట్టుబడిలో వాడే రాతిముక్క. చూ. చిత్రం 159.7 (తె. 33).

బిజాసాల్ : చూ. పర్యా. ఏగి. తలుపులు తయారు చెయ్యడానికి, బండి భాగాల తయారీకి, శ్రేష్ఠమైన కలపనిచ్చే పెద్ద అడవిచెట్టు. దీన్నే 'గోమూత్రి, రక్తబీజ, వేగిస, సర్జకం, సాల' అని కూడా పిలుస్తారు. ఈజాతికి చెందినవే 'జిట్టవేగి, పెద్దవేగి (చూ. పెద్దేగి), ముల్లువేగి' మొదలైన చెట్లు. 'బిజాసాల్' అన్న మాట దీని వ్యాపార నామధేయం. Indian kino tree, Bijasal, *Petrocarpus bilobus*, *P. marsupium*, Br. (తె. 24).

బిడి[1] : గోడ కట్టుబడిలో మంచిరాతి పక్కన విడిగిన రాతిని పేర్చినప్పుడు వచ్చే సందు (రా. 25).

బిడి[2] : చూ. పర్యా. రోలు[1]. దంచడానికి పనికివచ్చే రాతి దిమ్మ (రా. 26).

బిడుగు[1] : రూ. బెడుగు. చూ. పర్యా. అరవడి. బావికి చుట్టు గోడ కట్టుబడి చేయవలసిన గుండ్రటి స్థలం (కో. 30; తె. 5; రా. 16).

బిడుగు[2] : చూ. పర్యా. వైశాల్యం. పొడుగు వెడల్పుల కొలత; విస్తీర్ణం (రా. 15, 20).

బిడుగు[3] : చూ. పర్యా సందు[1](1). రాళ్ల వరసల మధ్య నున్న స్థలం (రా. 3).

బిందె : ఉ. బిందై. రూ. బింది. బిందిగం. పర్యా. కొడపానం. నీళ్లు తెచ్చుకొనే లోహపాత్ర (కో. 6, 17, 22, 28, 42, 43, 49; తె. 1-3, 7, 9, 10, 13, 29, 38, 40; రా. 13, 14, 19, 22, 23, 26, 31).

బిన్నా : చూ. రూ. బియ్యన (రా. 1).

బిన్నెరెక్క : చూ. పర్యా. గండెవాటురెక్క - గండెవాట్ల తలుపు రెక్క (తె. 30).

బిన్నీ : చూ. పర్యా. నెమ్మ[1]. తలుపు రెక్కలను కరిపించడానికి వాడే రెండువైపులా పదునున్న తీగమేకు (తె. 27).

బియ్యన : రూ. బిన్నా. పర్యా. బిమ్మన, బిర్రిన, తొందరగా (రా. 3, 4, 9).

బిరడ : గోడ కట్టుబడిలో మధ్యవేసే చిన్న రాతిముక్క (తె. 21, 30).

బిరుసు : బిగుతు. గట్టితనం (రా. 2).

బిర్డు : చూ. పర్యా అరవడి. బావికి చుట్టు గోడ కట్టుబడి చేయవలసిన గుండ్రటి స్థలం (తె. 7).

బిర్రిన : చూ. పర్యా. బియ్యన. తొందరగా (రా. 12).

బిర్రు : ఉ. బిర్ర. పర్యా. పట్టు[2]. బిగింపు. బిగువు. బిగువు[4]. బింకం. బిసి[2]. మదువు. గట్టితనం (కో. 35, 38, 41; తె. 8; రా. 16, 17, 20-22).

బిర్రుకొయ్య : పర్యా. బెండు[3](1). మెలుగు[1]. నిచ్చెన నిలువు కర్రలు, మెట్లు, కదలకుండా గట్టిగా బిగించి కట్టిన తాళ్ళకు పురిబెట్టి, పురి వదులివ్వకుండా ఉండేందుకు తాడు మెలికలో ఇమిడ్చిన కర్రపుల్ల. చూ. చిత్రం 148 4 (తె. 41).

బిర్రేయు : క్రి. చూ. పర్యా. కుమ్మ. కాలితో తొక్కు (రా. 2).

బిలహారిఅద్దం : రూ. బిల్లోరద్దం. గాలి కిటికీకి బిగించిన అద్దం (తె. 1).

బిలుగు: రూ. బిల్ల, బిల్లా, బిల్లాడు, బిళ్ల[2]. చవితి నేలల్లో బాగా పెరిగే పెద్దచెట్టు. ఉష్ణకాలంలో కొండ ప్రాంతాల్లో పుష్పిస్తుంది. కలప అంత మంచిదికాదు గాని, నలుపుడాపుగా ఉండే కొయ్యలు దూలాలుగా, మొగరాలుగా, పనిముట్లను పిడులుగా, చేతి కర్రలుగా, వాడుతున్నారు. చెదలు పట్టవంటారు. దీన్నే 'బిల్లా, బిళ్ళ, బిళ్లాడు, బెల్ల' అనికూడా పిలుస్తారు. The (East) Indian satin wood tree, *Chloroxylon swietenia*, DC., Lush., *Swietenia chloroxylon*. Roxb., Watts. 'అడవిబిల్లాడి' *Sophora interrupta*, Man.) మొదలైన చెట్లు ఈజాతికి చెందినవే (తె. 15).

బిల్ల[1]: చూ. పర్యా. గిలక. నీటిని సులభంగా తోడటానికి వాడే చక్రం. చూ. చిత్రాలు 287, 288 (తె. 3, 11, 38, 39; రా. 8).

బిల్ల[2]: (1) ఉ. బిళ్ళ. చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతిముక్క (కో. 8; రా. 5, 8, 13). (2) చూ. పర్యా. పెల్ల. ఇటిక ముక్క (తె. 33).

బిల్ల[3]: చూ. రూ. బిలుగు. (కో. 16).

బిలకట్టె: (1) చూ. పర్యా. అడ్డకట్టె(2). గిలకను బిగించడానికి వీలుగా బావిమీద వేసిన అడ్డకొయ్య. చూ. చిత్రం 294.3 (తె. 38). (2) చూ. పర్యా. ఇరుసు (2). గిలక తిరగడానికి వీలుగా దానిమధ్యపుంచిన కర్ర (తె. 39).

బిలకర్ర: చూ. పర్యా. టక్కు. కొబ్బరిమట్టలాచితకొట్టడానికి సాధనం (కో. 10).

బిల్లరౌతు: చూ. పర్యా. కల్తోకు. చిన్నదైన రాయి (తె. 23).

బిల్లా: చూ. రూ. బిలుగు (రా. 10, 31).

బిల్లాగొడిపై: కలపనిచ్చే పెద్ద చెట్టు. కలప నిర్మాణ ద్రవ్యంగా పనికివస్తుంది (తె. 31).

బిల్లాడు: ఉ. బిల్లాడి. చూ. రూ. బిలుగు (కో. 30, 38; తె. 1–3, 6, 7, 14, 16, 20, 39, 44).

బిల్లోకర్ద్రం: చూ. రూ. ఓలహారిఆర్ద్రం (కో. 26).

బిళ్ళ[1]: రూ. బిల్ల. చూ. పర్యా. చెంపు (1). వడంచి గుండ్రను మోపే దారాన్ని పట్టుకొని ఉండే రేకుబిళ్ళ. దీని మధ్యలో రంధ్రం ఉంటుంది. చూ. చిత్రం 100.2 (కో. 16, 18, 21, 24, 29, 32, 33, 37, 41, 42; తె. 1, 2; రా. 8).

బిళ్ళ[2]: చూ. రూ. బిలుగు (కో. 4).

బిళ్ళకట్టార్చి: చూ. పర్యా. బిళ్ళార్చి. మట్టమార్చి మీద మరో ఆర్చి అదే విధంగా కట్టేవది (కో. 26).

బిళ్ళతాపి: ఉ. బిల్లతాపి, పర్యా. పైటెంగుతాపి, మెరుగు తాపి, రేకుతాపి. సాపుతాపి. గుచ్చును సున్నితరచ డానికి పనికివచ్చే చిన్నతాపి. చూ. చిత్రం 84 (తె. 3, 4, 12, 13, 19, 40; రా. 7).

బిళ్ళపిడి: పలకలుగాఉండే పిడి (తె. 19).

బిళ్ళ(పెంకు): ఉ. బిల్ల-. చూ. పర్యా. పాలాతి. వల్చరంగా పలచగాఉండే పెంకు ఇంటి కప్పు తయారీలో వాడేది. చూ. చిత్రం 95 (కో. 2–7, 9, 13, 14, 18, 19, 21–23, 26, 30, 37, 43, 46; తె. 1, 2, 5; రా. 10, 13–18, 20, 22, 30–32).

బిళ్ళబాయి: భూమ్మట్టం మీద చుట్టూ ఎల్లెం కట్టి తుంచిన బావి. చుట్టు కుంగదు (రా. 8, 13).

బిళ్ళార్చి: పర్యా. బిళ్ళకట్టార్చి. మట్టమార్చిమీద మరో ఆర్చి అదేవిధంగా కట్టేవది (కో. 18, 23).

బిళ్లిల్లి: ఉ. బిలిది. చూ. పర్యా. పెంకుబిల్లా. పెంకు కప్పుడ్డ ఇల్లా. చూ. చిత్రం 16(రా. 4, 8, 10, 18).

బిసి[1]: (1) చూ. పర్యా. ఐల్లెం[2]. బావిప్రక్కన గిలక వేయడానికి వీలుగా కట్టిన గోర. చూ. చిత్రం 294.2 (కో. 32). (2) మంచి దించేటప్పుడు కంబాడు కాడుకు కట్టిన వరలపు మోపే గద (కో. 32).

బిసి[2]: చూ. ర్యా. ఖిన్ను. గట్టితనం (రా. 32).

బిసికలాపు: చూ. పర్యా. జిజ్జవతలాపు. వెదురుబద్దల్తో అల్లిన తటాపు. చూ. చిత్రం 178 (కో. 39).

బీగం : చూ. పర్యా. తాళం. వస్తువులను పెట్టెలు మొదలైన వాటిలో భద్రపరచడానికి వాడే సాధనం (రా. 25, 28).

బీట[1] : చూ. బేబె. చూ. పర్యా. పగులు[1]. చీల్పు (కో. 8, 12).

బీట : చూ. పర్యా. ఇబ్బిళి. అడవుల్లో పెరిగే మహా వృక్షాల్లో ఇదొకటి. దీని బోదె సాధారణంగా వంకరగా ఉంటుంది. నిటారుగాను, చాలా లావుగాను ఉండే బోదె చాలా ఎత్తుకు పెరుగుతుంది. బోదె మధ్య భాగంలో ఉండే కొయ్య గృహసామగ్రిని తయారు చేయడానికి సర్వత్రా ఉపయోగపడుతున్నది. దీని రంగు ఆకుపచ్చగానో, ఆకుపచ్చదాలుగా ఉన్న నలుపు గానో ఉండి భిన్న దిశలకు వ్యాపించే లేతరంగు గీతలతో నిండి ఉంటుంది. కలప చాలా బరువుగా ఉండి నీటిలో మునుగుతుంది; మెత్తగా ఉంటే మంచి మెరుగు తీసుకుంటుంది. తలుపులు దర్వాజాలు చేయడానికి, బల్లలు కుర్చీలవంటి ఉపకరణాలు చేయడానికి, ఈ కలప ఉత్తమం—దీన్నే 'ఇబ్బెడ, ఇరుగుడు, చిట్టెగి, చేవ, జట్టగి, జిట్టగిమి, జిట్టిగి, జిట్టెగి' మొదలైన పేర్లతో భిన్న ప్రాంతాల్లో పిలుస్తారు. Black wood, (Indian) Rose wood, *Dalbergia latifolia*, Roxb. (రా. 18).

బీటవారు : క్రి. చూ. పర్యా. చిట్టు. పగులుచూపు (కో. 11).

బీటిబట్టి : చూ. పర్యా కాణ్గాము. సుమారు 80 పొయ్యిలుండి అయిదారు అంతస్తులుగా పేర్చబడిన లక్ష ఇటికలను కాల్చే పెద్ద బట్టి. చూ. చిత్రం 58 (కో. 30).

బీమ : (< ఆం. Beam). (బ. బీమ్ను). పర్యా. గనె[1]. దాళ. సిమెంటు దూలం (కో. 19, 25, 28-30, 32; తె. 5, 13, 14, 22, 40, 42; రా. 3, 17).

బీర : పావబెట్టి చీరిన కొయ్యబద్ద (తె. 24).

బీరగూడ్లు : టీపువా ఆకారంలో ఉండే గూడు (రా. 32).

బీరటాకు : చూ. పర్యా. పక్షిద గొడ్లు మెదలకు అందానికి గాని, వాటివి కొడికి పూవ్వడానికి గాని, తద్దే తాడు తేక తోలు చూ. చిత్రం 71 (తె. 13, 14).

బీరువా : (< ఆం. Bureau). ఉ. బీరువా. పొడుగెక్కువ, వెడల్పు తక్కువగా ఉండే చెక్క పెట్టె (కో. 22, 24, 29, 30, 32; తె. 4-7, 12; రా. 14).

బుకిని : ఉ. బుక్ని. బొగ్గుచూర (తె. 29, 36, 37).

బుక్కగులాం : ఎఱుపు, పసుపుచ్చ కలిసిన వన్నె (తె. 5, 13).

బుగ్గ : నీరు పైకి చిమ్మే జలాధారం (రా. 3).

బుగ్గి : చూ. పర్యా. బూడిద. వస్తువులు కాలగా మిగిలిన పొడి (కో. 6, 8, 13).

బుంగ : ఉ. బుంగి. పర్యా. పంటి, బుడ్డి[2](1). బూజా. ఇనప రేకుతో చేసిన పెద్ద పాత్ర (కో. 11, 29, 30, 34, 36-40, 42, 43, 49; తె. 1, 5-7, 12, 14, 15, 28, 39).

బుట్ట[1] : ఉ. పర్యా. గుట్ట[2], గుల్ల[2](2), జొల్ల[2]. బాతె. మాని. మూతిగల చిన్న గంప (కో. 12, 28, 38, 40, 42, 46, 48, 49; తె. 1, 3, 44; రా. 2, 28).

బుట్ట[2] : చూ. పర్యా. చట్టం[1]. పోత పోయవలసిన సిమెంటు మొదలైనవాటికి ఆకారమిచ్చే విడిభాగాల కలయిక (కో. 28; తె. 3, 5, 7).

బుట్టి : చూ. రూ. బుట్ట[1] (కో. 4; రా. 31).

బుడక : రూ. బొడికె. చూ. పర్యా. ఉబ్బు. రాతిలో ఎత్తుగా ఉన్నభాగం. చూ. చిత్రం 45 1 (రా. 15).

బుడకాలి : (< బెంగాలీ. బుడకాలీ). తెలుగులో 'చీలక దుద్దుగు' అని పిలవబడే పెద్ద చెట్టు. దీన్నే 'చిట్టిదుద్దుగ, దూదుగ[1], అని కూడా పిలుస్తారు. సంవత్సరకు పొడుగువాటి పూలతో, కాయలలో కనిపిస్తుంది. ఉత్తర పశ్చిమ జిల్లాలోని పర్వతప్రాంతాల్లోను, తూర్పు పాకిస్తాన్‌లోని చిట్టగాంగు పరిసరాల్లోను, చాలా పెద్ద చెట్టుగా పెరుగుతుంది. బోదె నిటారుగా ఉంటుంది. కొయ్య అనేక విధాలుగా నిర్మాణద్రవ్యంగా పనికివస్తుంది; వడగల తయారీకి మరీ ముఖ్యం. Fragrant cherry nut-

meg, *Polyalthia lognifolia* or *P. cerasoides*, Bth., *U. fragrans*, Lush., *Uvaria discolor*, Vahl., *U monifera*, Gaertn., *U. Suberosa*, Roxb., Willd. (రా. 14).

బుడగ : చూ. పర్యా. పార2. రసమట్టంలోని కదిలేబిందువు చూ. చిత్రం 103.4 (కో. 42; తె. 16).

బుడత : గుద్దలి తూము దగ్గర సన్నగాఉండే భాగం (కో. 4).

బుడంమేకు : చూ. పర్యా. నెమ్మ1. తలుపు చెక్కలను కరిపించడానికి వాడే రెండువైపులా పదునున్న తీగమేకు (కో. 45).

బుడిగి : పర్యా. నుడాయి. నీరు పోసే చిన్న పాత్ర (తె. 21).

బుడిపె : చూ. రూ. బుడుపు (తె. 16).

బుడిసి : చూ. పర్యా. చేట్టుగుడిసె. గుండ్రటిగుడిసె, చూ. చిత్రం 1 (కో. 13)

బుడుపు : రూ. బుడిపె. చూ. పర్యా ఉబ్బు. రాతిలోఎత్తుగా ఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (కో. 42, 46).

బుడ1 : చూ. పర్యా. నేలనెనగ. దీన్నే 'ఇలాతికాయ, నేల పెనర, పల్లీ(కాయ), భూనెనగ, సీమనెనగ' అనికూడా పిలుస్తారు. దక్షిణఅమెరికా నుంచి 19 వ శతాబ్దిలో ఇచ్చటికి తేబడ్డది. ఒక వాణిజ్యపు పంట. కాయలు తినికి, ఆకు పశువుకు, మానె వంటచినుగుగా పనికి వస్తాయి. Ground-nut, Pea-nut, *Arachis hypogaea*, Linn., Watts., Willd.(తె.44).

బుడ2 : చూ. పర్యా. ఉబ్బు. రాతిలోని గుండ్రంగాఉండే పెచ్చు (రా. 13).

బుడ3 : చూ.పర్యా. పార2.రసమట్టంలోని కదిలే బిందువు. చూ. చిత్రం 103.4 (కో. 41).

బుడ్డడు . తాత (కో. 12).

బుడ్డి1 : చూ. పర్యా. చుండ1. బండి ఇరుసుకు తగిలిఉండి ఆకులద్వారా చక్రాన్ని పట్టిఉంచే గుండ్రటి కొయ్యదిమ్మ చూ. చిత్రం 74.4 (తె. 4, 7–23, 25, 26, 29, 33).

బుడ్డి2 : (1) చూ.పర్యా. బుంగ. ఇరువ వేకువ చేసిన పెద్ద పాత్ర (కో. 26, 27); (2) బుంత (తె. 27, 28, 30, 31). (3) గాజు సీసా (రా. 28). (4) చూ. పర్యా. కలశం. బంగారు కట్టు మూల్లో పోర్లించే మట్టిపాత్ర. దీనిపైన మరో చిన్న గుమ్మటంలాటి భాగముంటుంది. చూ. చిత్రాలు 27.8, 40 (తె. 27).

బుడ్డికట్టు : చూ. పర్యా. బుంబకట్టు. బండి బుషుకు చుట్టూ కట్టిన ఇనుపరేకు (తె. 8–11).

బుడ్డిపటక : చూ. పర్యా పాదెపటక. పాదెలోపలి ఇరుసు పైనుంటి భాగం. చూ. చిత్రం 73.3 (తె. 26).

బుదరదోవి : (బుదర<బురద). (ఉ. దోష్టు). చూ.పర్యా. దోసెమొద్దు. మోట నీరు పోయే దోవ చూడు (తె.15).

బునాది : ఉ. బునాదం. బునేది, బున్యాది. చూ.రూ. పునాది (కో. 30, 36, 40; తె. 3, 5, 7, 9, 10, 12, 27–31, 33–42, 44; రా. 5, 17, 18, 20. 23, 24).

బునాదిగుగిళ్లు : ది. పునాదులు తవ్వినప్పుడు ఆచారంగా వండి, పంచిపెట్టే గుగ్గిళ్లు (కో. 30).

బునాదిగుంత : చూ. పర్యా. గునాదిగుంత. పునాదికై తవ్విన గుంట. చూ. చిత్రం 154.1 (తె. 37).

బునాదిగోడ : చూ. రూ. పునాదిగోడ (కో. 40; రా. 6).

బునాదిరాయి : శంకుస్థాపన సమయంలో పూర్వపుటి పూజ చేయబడే రాయి (రా. 18, 20).

బున్యాదిపాయ : చూ. పర్యా. పుటుగు6. పునాది గుంట (తె. 33).

బురగ1 : చూ. రూ. బురద (తె. 16 26, 34).

బురగ2 : రూ. బడగ (తె. 27).

బురగమట్టి : చూ. రూ. బురదమట్టి (తె. 26).

బురజ : చూ. రూ. బురద (తె. 37).

బురద : ఉ. బుదద, బుద్ద. రూ. బురగ, బుజ. పర్యా. అడుసు, ఆటలి, జేరు, బాడి. తిగట వచ్చేదాకా కాలితో తొక్కి తయారుచేసిన పాకంగల మట్టి. కట్టుబడికి వాడేది

(కో. 1–5, 8, 9; తె. 2, 4, 5, 7, 12–15, 17, 24, 27–32, 38, 40–42; రా. 4, 5, 16–18, 20–30, 32).

బురదకమ్మి : (1) ఉ. బుర్ద–. చూ. పర్యా. కడప[1](1). దవ్వాడా చట్రపు కింది కమ్మి. తక్కినవాటికన్నా లావుగా ఉండేది. చూ. చిత్రం 172.2 (కో. 16, 18, 21, 23, 26, తె. 1 2). (2) రెండు గోడలను కలుపుతూ వేసిన లావాటి కొయ్య (కో. 4).

బురదమట్టి : రూ. బురగమట్టి. పర్యా. అడుసుమట్టి, అసలుమన్ను, తండుమన్ను, పంకంమన్ను, పచ్చిమన్ను, పాకంమట్టి, పుర్రుమట్టి, బురదమన్ను, ముద్దమట్టి. చిక్కని పాకంలో ఉన్న అడుసు (కో. 42, 45, 46; తె. 13, 28).

బురదమన్ను : చూ పర్యా. బురదమట్టి. చిక్కటి పాకంలో ఉన్న అడుసు (తె. 29).

బురికి : ఉ. బొరికి. చూ. పర్యా. అడుసుకూడు. కుని తిరగడానికి వీలుగా నేలలో తొలిచిన గుంట (కో. 2, 16).

బురిగి : చూ. రూ. బొరిగె (కో. 1).

బురుగు : చూ. రూ. బుడుగు (తె. 14).

బురుసు : ఉ. బుడుసు (<ఆం. బ్రష్). చూ. పర్యా. కుంచె. సన్నటి కర్రకు ఒకచివర నారనో, గుడ్డనో కట్టి తయారు చేసిన సాధనం. బున్నం కొట్టడానికివాడేది. సాధారణంగా గోగు, కొబ్బరి, జనప, నారలు వాడుతారు (తె. 29, 41).

బురుసురంగు : అవిసెనూనెతో కలిపిన రంగు (తె. 29).

బుర్ర[1] : మగవాసపు గద్దం (కో. 13).

బుర్ర[2] : చూ. పర్యా. తూము[1]. పంట మొదలైన సాధనాలకు కావలసిన దూర్చడానికి వీలుగా తొలిచిన కర్ర (కో. 6).

బుర్రబాడితి : చూ. పర్యా. ఇటికసుత్తె. ఇటికను పగలగొట్టడానికి వాడే చిన్న సుత్తె (కో. 23, 26).

బుర్రమేకు : చూ. పర్యా. గుబ్బ[1](1). గంధపుపెట్టెల మీద బలానికి అలంకారానికి నాటిన గుండ్రటి మేకు. చూ. చిత్రం 176.7 (కో. 11).

బుర్రుమట్టి : చూ. రూ. పుర్రుమట్టి (కో. 47).

బులుగు : (<ఆం. Blue). రూ. బులుగు. పర్యా. నీలిరంగు, నీళం. వర్ణపట్టికలో ఆకుపచ్చ ఊదారంగులకు మధ్య ఉండే వర్ణం (కో. 29, 32, 37; తె. 7; రా. 14).

బులుము : క్రి. చూ. రూ. పులుము (కో. 47).

బుసక : చూ. పర్యా. బూడిద. వస్తువులు కాలగా మిగిలిన పొడి (కో. 32).

బుసినిడంగ్ : (<ఒరియా). చూ. పర్యా. చూపుపట్టుబద్ద. పూరింటి ఆపు కప్పుకు కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదుపుబద్దకు ఒకవైపు మొన చెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రం వేస్తారు. ఇనపబద్ద అయితే ఒకవైపు వంపు తిరిగిన మొన, రెండోవైపు కట్టువేసిన పిడి ఉంటాయి. చూ. చిత్రాలు 121, 122 (కో. 10).

బూచి : ఉ. బూసి. చూ. రూ. బూజు (రా. 15–17).

బూజ : చూ. రూ. పూజ (రా. 18).

బూజా : చూ పర్యా. బుంగ. ఇనపరేకుతో చేసిన పెద్ద పాత్ర (తె. 13).

బూజు : రూ. బూచి. బోచి. పర్యా. కర్జ, జీల, సాలెగూడు; చెమ్మవల్ల ఏర్పడిన మకిల (కో. 32; తె 1; రా. 26).

బూడిద : ఉ. బూడిది, బూద్ది, బూద్దె. పర్యా. గసి, దుసి, దూల, నుసి, బుగ్గి, బుసక, బూది, మసి, రొయ్య. వస్తువులు కాలగా మిగిలిన పొడి (కో. 18–21, 23, 25–27, 30, 34, 36–38, 46, 48; తె. 2, 6, 7, 10, 13, 17, 22, 26, 27, 31, 33, 36, 40, 41, 44; రా. 10, 12, 15, 17, 21, 25, 29, 30).

బూదిదగుమ్మడి : ఉ. బూడిదిగుమ్మది. పర్యా. బూది గుమ్మది. గుమ్మడి జాతికి చెందిన తీగ. *Cucurbita pepo*, Sank. (కో. 18, 22, 28, 30, 32; తె. 5, 7, 29, 42).

బూడుపు : చూ. పర్యా. కూరింగ్. పూచ్చటం (రా. 30).

బూతి : చూ. రూ. బూది (తె. 4.)

బూతు : చూ. పర్యా. మూస. ఆక్చీలు, క్లాబులు, మొద లైనవాటి నిర్మాణానికి పనికివచ్చే తాత్కాలికపు కట్టు. చూ. చిత్రం 77 (రా. 22).

బూచరి : చూ. పర్యా. దుమ్మా. పొల్లా (కో. 30).

బూచరోని : (బి–రోన్లు). మోటనీళ్లు పొయ్యే దారి (తె 15).

బూది : రూ. బూతి. చూ. పర్యా. బూడిద. వస్తువులు కాలగా మిగిలిన పొడి (కో. 50; తె. 12).

బూదిగుమ్మడి : చూ. పర్యా. బూడిదగుమ్మడి. గుమ్మడి జాతికి చెందిన తీగ. *Cucurbita pepo*, Sank. (కో. 8).

బూమి : ఉ. బూవి. చూ. పర్యా. గడ్డ[2]. మన్ను, మట్టి (కో. 1, 4, 5, 10, 18–26, 29; తె. 3, 6, 12, 14, 24, 40, 41, 44; రా. 31).

బూమిమట్టం : చూ. పర్యా. భూమట్టం. నేలతో సమానమైన ఎత్తు (కో. 8, 22, 24, 30, 34; తె. 1–3, 5, 6, 28; రా. 16, 29).

బూమిమట్టు : చూ. పర్యా. భూమట్టం. నేలతో సమానమైన ఎత్తు (తె. 29).

బూరగ : రూ బూరుగు. తలుపులు, దర్వాజాలు తయారు చెయ్యడానికి పనికివచ్చే కలపనిచ్చే ఒక పెద్దచెట్టు. దీన్ని 'బూరుగ' అనికూడా పిలుస్తారు. Silk-Cotton tree, *Bombax heptaphylla*, Rox., *Eriodendron anfractuosum*, Sank. (రా. 6, 15).

బూరుగు : చూ. రూ బూరగ (తె. 13).

బూర్పు : క్రి. చూ. రూ. పూర్పు (రా. 23).

బూసబిట్టి : చూ. పర్యా. కుప్పాము. ఊకతో, రాళ్లతో కాల్చే గుండ్రటి ఇటిక బట్టీ (తె. 28).

బూసిచెక్కుడు : పర్యా. పుత్తెమలపు. రాతిని పుత్తెలతో కొట్టి చెక్కడం (తె. 21).

బూసు : చూ. పర్యా. ఉబ్బు. రాతిలో ఎత్తుగా ఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (తె. 31).

బెంగాలిబొగ్గు : చూ. పర్యా. కైలిబొగ్గు. చూగర్భం నుంచి తవ్వి తీసిన బొగ్గు. నేలబొగ్గు (కో. 37; తె. 43).

బెంగుళూరుపెంకు : ఉ. బెంగలూరు, బెంగ్లూర్, బెంగ్లూరు. చూ. పర్యా. మంగుళూరిపెంకు. చిదుగా మంచంగా ఉంటుంది. చూ. చిత్రం 280.3 (కో. 2, 5, 30; తె. 3, 5, 7, 12, 15, 19, 29, 31, 38; రా. 4).

బెచుకు : చూ. పర్యా. ఉంపు. కట్టుబడిలో పడికిరాని చిన్న రాతిముక్క (రా. 16).

బెచ్చి : (బ. బెచ్చురి). చూ. రూ. బెచ్చె(1) (రా. 8).

బెచ్చె : (1) ఉ. బెచ్చె. రూ. బిచ్చు, బెచ్చి, బెత్తె[1]. పర్యా. గెల్లు, బెత్తెపు. బెకిక. రాతిముక్క (కో. 37, 38, 42, 43, 46, 48; తె. 11; రా. 8, 11, 13, 19). (2) చూ. పర్యా. ఉబ్బు. రాతిలో ఎత్తుగా ఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (తె. 3).

బెజ్జం : ఉ. బెజ్జం. రూ. బెజ్జాం. పెద్ద రంధ్రం (కో. 4, 6–8, 14, 15, 10, 20–26, 29–31, 34, 42; తె. 1, 2, 4–7, 12, 14, 15, 33; రా. 27).

బెజ్జాం : చూ. రూ. బెజ్జం (కో. 9, 13, 48; తె. 16, 17).

బెంచి : ఉ. బెంచి. చూ. పర్యా. బల్ల[2]. పొడుగాటి పీట (కో. 9, 19; తె. 43).

బెండీడు(రాయి) : (బ. బెండిమ్లు, బెండిమురాల్లు.) చూ. రూ. బెందడి(రాయి) (రా. 17, 18, 20).

బెట్టులి : (బ. బెట్టుల్లు). ఒక రకం ఉలి. రాతి పనివాళ్లు వాడేది (రా. 4).

బెడిబెడి : పొదగా పెరిగే మొక్క. ప్రహరీకంపగా వాడుతారు (రా. 2).

బెడియు .

బెడియు : క్రి. చూ. పర్యా. పగులు[2]. బద్దలగు. చీలిపోవు (కో. 47).

బెడుగు : చూ. రూ. బిడుగు[1] (కో. 31).

బెడ్డ[1] : తొట్టి చుట్టూ కట్టిన కట్ట (కో. 4).

బెడ్డ[2] : (1) రూ. బెడ్డ. చూ. పర్యా. బెల్లం(1). ఇటిక ముక్క (కో. 6, 8, 14, 17, 32; తె. 2, 17, 21.) రా. 30). (2) ఉ. బెడ్డ. చూ. పర్యా. గడ్డ[1](1) (4) పొడిగా ఉండే మట్టి బెత్తిక (కో. 13, 14, 26, 34, 50; తె. 23, 32, 33).

బెడ్రాయి : (బెడ్ < ఆం. Bed). (1) చూ. పర్యా. ఎలక నుంచు మూలానికి ఆధారంగా గోడమీద అడ్డంగా వేసే రాయి (తె. 7, 17). (2) చర్వాజా చట్రపు పైభాగాన గోడలో ఇమిడ్చిన చాసరాయికి కిందుగా ఉంచిన రాయి (తె. 36).

బెంటుకు : చూ. పర్యా. బిడ[1]. చుట్టుగుడిసె కొప్పుచుట్టూ వేసి వేసిన గడ్డిచుట్ట (కో. 12).

బెందనాము : చూ. పర్యా. క్రిదలింపు. చర్వాజా నిలువు పట్టెపు రంగులు వేయుటానికై తీసినగాడి. చూ. చిత్రాలు 172.3, 173.4 (కో. 24).

బెండాము : చూరుచెక్క. అంచునున్న వంపులుతీర్చిన భాగం (కో. 32).

బెండు[1] : చూ. పర్యా. బెండు(1). వడంబిం గుంపును మోపే దారాన్ని పట్టుకొని ఉంచే రేకుదిళ్ళ. దీనిమధ్యలో రంధ్రం ఉంటుంది. చూ. చిత్రం 100.2 (తె. 7, 16 26, 32).

బెండు[2] : చూ. పర్యా. జీలుగు. బొద్దుగా పెరిగే బెండుచెట్టు. తుప్పగా పెరుగుతుంది. తెల్లగా తేలికగా ఉండే కొయ్య నిస్తుంది. దీన్నే 'పేదారిగోదారి, జీనిగిరి, జీగు, జీంగ' మొదలైన పేర్లతో పిలుస్తారు. దీనిలో చాలారకాలున్నాయి. "ఎర్రజీలుగ, ముచ్చజీలుగ." (*Sesbaniae aculeata*, Pers. 6–10 అడుగుల ఎత్తున పెరుగుతుంది. పసుపుచ్చ పూలు పూస్తుంది. బెండునుంచి తీసే నారతో తాళ్ళు, చేపల వలలు పేనుతారు.). 'తెగజీలుగ' (*Aeschynomens india*, Br.), "నీరుజీలుగ" (*Aeschynomens aspera*, Br.) Cork, Pith, *Caryota urens*, Man. (తె. 19; రా. 8).

బెండు[3] : (1) చూ. పర్యా. బిర్రుకట్టె. నిచ్చెన నిలువు కర్రలు, మెట్లు కదలకుండా గట్టిగా బిగించి కట్టినతాడుకు పురిబెట్టి, పురి ఎదులివ్వకుండా ఉండేందుకు తాడు మెలికలో ఇమిడ్చిన కర్రపుల్ల చూ. చిత్రం 148.4 (తె. 7). (2) అచ్చు మధ్యలో పెట్టిన కొయ్యచెక్క (తె. 10). (3) చూ. పర్యా. నడిమిచెక్క. తికిటి నిలువులను కలిపే అడ్డుకర్ర. (తె. 29).

బెండు[4] : తలుపు రెక్కల చర్రం (తె. 21).

బెండు[5] : చూ. పర్యా. బల్ల[3]. మొగసం మీద దూలం కిందుగా పెట్టిన పీట (తె. 29).

బెండు[6] : చూ. పర్యా. కాలు[2](2). ఇటికల బట్టీ పొయ్యిల మధ్య వచ్చే దిమ్మ. చూ. చిత్రం 60.7 (తె. 37).

బెండుగూడు : చూ. పర్యా. రౌనుగూడు. గుడ్రంగాఉండే గూడు. చూ. చిత్రం 211 (రా. 9).

బెండురాయి : (బెండు < ఆం. Bend, for bent). వంగిన లేక వంపుగా ఉన్నరాయి (రా. 9).

బెండ్‌కార్నీసు : (< ఆం. Bent Cornice). చూ. పర్యా. నళితం. స్తంభానికి పైన దూలానికి కింద నగిషీగా చేసినకట్టుబడి పనిలో, కొన 'సి' ఆకారంలో ఉండేటట్లు కట్టిన ఉబ్బెత్తుభాగం (తె. 23)

బెతోనికట్టె : నేలమీద గచ్చునరిచేయడానికి వాడే పొడుగాటి బద్ద (రా. 27).

బెత్త : ఉ. బెత్తు, బెత్తె. జేనలో మూడోవంతు, మూడు అంగుళాలు (కో. 9, 28, 30; తె. 4, 5, 8, 13, 42, 44; రా. 5, 15).

బెత్తాయించు : క్రి. చూ. పర్యా. పురమాయించు. ఆజ్ఞాపించు. చేయించు (కో. 21).

బెత్తె[1] : (బ. బెత్తెలు). ఇద్ద. చిచ్చిన పుల్ల (కో. 38, 42, 43).

బెత్తె[2] : చూ. రూ. బెచ్చె(1). (రా. 12).

బెత్తెవు : చూ. పర్యా. బెచ్చె (1). రాతిముక్క (రా. 9).

బెనకలచవితి : పర్యా. పెంకాయలపండగ. వినాయిక చవితి (రా. 16, 18).

బెనకు : క్రి. దొరలు (తె. 7).

బెండ : దడి కట్టడానికి పనికివచ్చే ఒకరకం ముళ్ళ చెట్టు (కో. 20).

బెందడి[1] : చూ. పర్యా. దడ్డ. గోడ కట్టేటప్పుడు రాళ్ల మధ్య వచ్చేసందు. చూ. చిత్రం 160.5 (కో. 6; రా. 7).

బెందడి[2] : చూ. పర్యా. ఒంపు[1](2). పలచగా మెత్తగా ఉన్న అటుసు (కో. 14, 19).

బెందడికట్టు : భూమట్టం వరకు బెందడిరాయివేసి కాంక్రీటు చేయకుండా కట్టే పద్ధతి (తె. 21).

బెంద(రాయి) : (బ. బెందలు, బెందరాళ్లు). చూ రూ. బెందడి(రాయి). (తె. 4).

బెందడి(రాయి) : (బ.బెందట్లు, బెందడిరాళ్లు). ఉ. బెందుడు, బెందిడి, బెందిడు, బెండెము. రూ. బెండిడు, బెంద. చూ.పర్యా. కండి[2]. గోడల కట్టుబడిలో వాడేరాతిముక్క. చూ. చిత్రం 159.7 (కో. 21, 42, 44, 45; తె. 3, 7, 10, 13, 15_17, 19_22, 26, 28_31, 33_37, 40, 41, 44; రా. 15, 21, 22).

బెంది[1] : చూ. పర్యా. పందు[1] (1). రాళ్ళువరసల మధ్య నున్న స్థలం (కో. 44).

బెంది[2] : పునాది గాడిలోని పల్లపుభాగం (కో.44).

బెరికేయు : క్రి. చూ. పర్యా. నొల్లు. ఏడు (రా.5).

బెలుగు : (1) వర్యా. అడ్డకత్తె(1), అడ్డకర్ర[1] (1), అడ్డగుండ, అడ్డజాపు, అడ్డపట్టె[2](1), అడ్డదాజు, అడ్డదారు, అడ్డబెంటు[1](2), అడ్డపావ, అడ్డుకమ్మి, అడ్డుకొయ్య(1), ఐరం, చిరతకత్తె, చిరతకర్ర, చూచిపట్టి వాసం, చూచువాపం, దాటుకుంటె, బందబ్బట్టీ, సంగవద్ద, సంగడిపుల్ల. పంచ కింపడానికి గుర్రపు కొయ్యలమీద వేసిన అడ్డవాసం (కో. 21, 25, 29, 42, 44, 45; తె. 1, 3). (2) పెనుగాపినుంచి గోడల మీదికి వంచిన మూలకర్రె (రా. 9, 11, 13). (3) పర్యా. వాసూరచుట్టు. చుట్టుంటి గోపెలమీద వేసే పుల్లలచుట్టు. చూ. చిత్రం 256.5 (రా. 7, 9).

బెలుగుటి : ఒకరకం కంచె మొక్క. పంచిలా చక్కటానికి పనికి వస్తాయి (తె. 20).

బెలుగురాయి : చుట్టుంటి గోడలమీది బెలుగు కింద ఆధారంగా ఉంచిన రాయి (రా. 7).

బెలుపురాయి : ఉ. బెలుమురాయి. బెలుం పాత్రనుంచి వచ్చేపలపరాయి. (చూ. ఎర్రరాయి : *Marble*) (రా. 15_17, 21).

బెల్లపురాయి : చూ. పర్యా. బలపపురాయి. కితవాలలి ఉపరితలాన్ని అరగదీసి మెరుగు పెట్టడానికి వాడే 'సానరాయి' లేక 'ఒరపిడిరాయి' (చూ. అరటైనెబిస రాయి). ఇది మడుపు గోదుమరంగులో ఉంటుంది (తె. 36).

బెల్ల : చూ. పర్యా. చెవాల. పొలుగాటి కామగల ఒకరకం పార. మట్టి తవ్వకానికి, గుల్లగా ఉన్న నేలను ఎత్తిపోయడానికి, పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 135 (కో. 13).

బెళిక : చూ. పర్యా. బెచ్చె (1). రాతిముక్క (రా. 7).

బెళ్ల : చూ. రూ. పెళ్ల (1). (రా. 1).

బెట్ట : చూ. పర్యా. కంది. గోడల కట్టుబడిలో వాడే రాతి ముక్క (రా. 30).

బేదరు : వంపు. వాలు (కో. 3).

బేబె : చూ. రూ. టీబె[1]. పగులు (తె. 44).

బేర[1] : చూ. పర్యా. పెద్దిబె. గొల్ల మొలపు అందానికి గాని, వాటిని కాపాడి పూవ్వడానికిగాని, కట్టే తాడు లేక తోలు. చూ. చిత్రం 74.9 (తె. 9).

బేడ²: మూడు తప్పులు, నాలుగున్నర అంగుళాలు. చూ. చిత్రం 125.2 (తె. 15).

బేడింకమ్మి: చూ. పర్యా. బేడింబద్ద. రెక్కలను పట్టి ఉంచడానికి తలుపువెనక బిగించిన కొయ్యబద్ద. (తె. 1).

బేడింబద్ద: పర్యా. ఎనిక్కూపి, బిగిబద్ద, బేడింకమ్మి, బేడెంకట్టె, బేడెపుబద్ద. రెక్కలను పట్టిఉంచడానికి తలుపు వెనక బిగించిన కొయ్యబద్ద (కో. 29, 31).

బేడెంకట్టె: చూ. పర్యా. బేడింబద్ద. రెక్కలను పట్టిఉంచడానికి తలుపువెనక బిగించిన కొయ్యబద్ద (తె. 38).

బేడెపుబద్ద: చూ. పర్యా. బేడింబద్ద. రెక్కలను పట్టి ఉంచడానికి తలుపు వెనక బిగించిన కొయ్యబద్ద (తె. 29).

బేడెం: ఉ. బెడెం. (బ. బెడేలు). చూ. పర్యా. గడె. తలుపు రెక్కలను మూస్తూ కలిపి ఉంచడానికి వాడే కొయ్య లేక ఇనపముక్క (తె. 9, 11, 15, 30).

బేతంచెర్లబండ: ఉ. బేతంచర్ల. కర్నూలు జిల్లా బేతంచెర్ల గ్రామప్రాంతం నుంచి వచ్చే చలవరాయి (చూ. ఎర్రరాయి = *Marble*). దీని వన్నె సాధారణంగా పలుపు (కో. 30; రా. 14, 30, 32).

బేతాళం: కొయ్యమీద పూజలు చెక్కడానికి పనికివచ్చే ఇనప సాధనం (కో. 48).

బేరటాకుజోడు: చూ. పర్యా. పట్టెడ. గొడ్ల మెడలకు అందానికి గాని, వాటిని కాడికి పూన్చడానికిగాని, కట్టేతాడు లేక తోలు. చూ. చిత్రం 74.9 (తె. 15).

బేరడాకు: చూ. పర్యా. పట్టెడ. గొడ్ల మెడలకు అందానికి గాని, వాటిని కాడికి పూన్చడానికి గాని, కట్టేతాడు లేక తోలు. చూ. చిత్రం 74.9 (తె. 8).

బేరడు: ఉ. బేరడి, బేరాడు. చూ. బేరెడు. చూ. పర్యా. పట్టెడ. గొడ్ల మెడలకు అందానికి గాని, వాటిని కాడికి పూన్చడానికిగాని, కట్టేతాడు లేక తోలు. చూ. చిత్రం 74.9 (కో. 36; తె. 7, 10, 31, 36, 44).

బేరడుజోడు: చూ. పర్యా. పట్టెడ. గొడ్ల మెడలకు అందానికిగాని, వాటిని కాడికి పూన్చడానికిగాని కట్టేతాడు లేక తోలు. చూ. చిత్రం 74.9 (తె. 30, 32).

బేరుకు: క్రి. చూ. పర్యా. అద్దలించు(1). కొయ్య సాధనాలతో మెల్లగా కొట్టు, బాదు (కో. 48).

బేయు: (1) క్రి. వేయు (రా. 13). (2) చూ. పర్యా. కుత్తు¹(1). పేర్చు. ఒకదానిపై ఒకటి క్రమంలో నిలుపు (రా. 14).

బేరికట్టురేకు: చూ. పర్యా. బేలురేకు¹. కట్టు వేయడానికి పనికివచ్చే పలచగా సన్నగా ఉండే రేకుబద్ద (కో. 50).

(బేరీ) కట్టు¹: రూ. బేల్‌కట్టు. పర్యా. పీపాకట్టు. పలచని రేకుతో వేసే కట్టు (కో. 31, 38, 41–43, 45; తె. 13; రా. 6, 8).

బేరీకట్టు²: పచ్చిటిక మీది రాతి మోట్లను గీకివేయడానికి వాడే ఇనపరేకు (రా. 13).

బేరీకట్టుగోడ: మిద్దె మీద దిమ్మల మధ్య కట్టిన పలచని గోడ (రా. 6).

బేరెడు: చూ. రూ. బేరడు (తె. 11).

బేర్నిపార: (బేర్నీ < ఆం. Barn) చూ. పర్యా. చెవాల. పొడుగాటి కామగల ఒకరకం పార. మట్టి తవ్వడానికి గుల్లగా ఉన్న నేలను ఎత్తిపోయడానికి పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 135 (కో. 37).

బేలు: మేలు, మంచిది (రా. 37).

బేలుకట్టు: పర్యా. ఇనపకట్టు, పట్టా. నున్నబ్బట్టి పగలకుండా చుట్టూ వేసిన ఇనపకట్టు. చూ. చిత్రం 84.9 (తె. 9, 10; రా. 21).

బేలుకట్టె: చూ. పర్యా. (ఇనప)రేకు. బెత్తెడు వెడల్పున పల్చగాఉండే రేకుముక్కను ఒకవైపు పిడిగా పనికివచ్చేటట్టు చుట్టి చుట్టి తయారుచేసిన్న పనిముట్టు. గోడకున్న పెచ్చులను ఇటుకరాతి మోట్లను చెక్కి పాపు చెయ్యడానికి పనికివస్తుంది (రా. 20).

బేలుతగిడి : (బ.— తగిళ్ల). చూ. పర్యా. తెప్ప1. గానుగ దూలానికి తగిలించిన పారవంటి సాధనం. ఇది గానుగ గాతిలో తిరుగుతూ సున్నాన్ని తిరగవేస్తుంటుంది. చూ. చిత్రం 54.6 (రా. 1).

బేలుతాడు : మూడుపేటల తాడు (కో. 30).

బేల్దారి : (< హిం. పం. బేల్దార్). ఉ. బేల్దారు, బెల్దారి. పర్యా. గొండా, సుతారి: ఇల్లు కట్టే పనివాడు (కో. 33–35, 37–39, 43–46, 49: తె. 24–26, 29; రా. 4, 6, 8, 11–13, 15–18, 20, 22, 30–32).

బేలుపట్టె : చూ. పర్యా. బేలురేకు1. కట్టు వేయడానికి పనికి వచ్చే పలచగా సన్నగాఉండే రేకుబద్ది (తె. 11).

బేలురేకు1: ఉ బేల్‌రేకు పర్యా. బేలుకట్టురేకు, బేలుపట్టె రేకుబద్ది. కట్టు వేయడానికి పనికివచ్చే పలచగా సన్నగా ఉండే రేకుబద్ది (కో. 25,26; తె. 1,15; రా. 11,12).

బేలురేకు2 : ఉ. బేల్‌రేకు. చూ. పర్యా. (ఇనప) రేకు. బెత్తెడు వెడల్పున ఉండే రేకుముక్కను ఒకవైపున పిడిగా పనికివచ్చేటట్లు చుట్టచుట్టి తయారుచేసిన పనిముట్టు. గోడకున్న పెచ్చులను ఇటుకరాతి మొత్తాన్ని చెక్కి పాపు చెయ్యడానికి పనికివస్తుంది (రా. 17, 21).

బేల్‌కట్టు : చూ. రూ. (బేరి)కట్టు1 (తె. 5, 7, 12, 15).

బేల్కట్టురేకు : చూ. పర్యా. (ఇనప)రేకు. బెత్తెడు వెడల్పున పల్చగాఉండే రేకుముక్కను ఒకవైపున పిడిగా పనికివచ్చేటట్లు చుట్టచుట్టి తయారుచేసిన పనిముట్టు. గోడకున్న పెచ్చులను ఇటుకరాతి మొత్తమచెక్కి పాపు చెయ్యడానికి పనికివస్తుంది (కో. 49).

బేల్దార్రాతు : (బేల్దారి + రాతు). గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (తె. 19).

బేల్‌రేకు : పలచటి రేకు (కో. 19; రా. 14, 28).

బేసు : చూ పర్యా బేసుమెంటు. భూమట్టానికైన పునాదిగోడ మీదినుంచి కాల్తీల కింది భాగం వరకు కట్టబడిన గోడ. చూ. చిత్రం 159.1 (కో. 42, 48).

బేసుకొసు : క్రి. కట్టుకొను (రా. 14).

బేసుమట్టం : ఉ. బేసుమట్రం. చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టానికైన పునాది గోడమీదినుంచి కాల్తీల కింది భాగం వరకు కట్టబడిన గోడ. చూ. చిత్రం. 159.1 (కో. 7, 8, 25, 28, 29, 34–36, 46; తె. 5, 42; రా. 8, 22, 25, 26, 28, 30, 32).

బేసుమెంటు : (< ఆం. Basement). ఉ. బేస్మెట్టు, బేజిమెంటు, బేస్మెంటు, బేసుమింటు, బేసుమీటు, బేసుమెట్టు, బేసుమేటు, బేమ్మెంటు. పర్యా. కదగాలు(1), కుర్చి2, పుర్చిమట్టం, బుర్చీదారు, బేసు, బేసుమట్టం, బేసురాయి, బేస్టు. భూమట్టానికి పైన పునాదిగోడ మీదినుంచి కాల్తీల కింది భాగం వరకు కట్టబడిన గోడ. చూ. చిత్రం 159.1 (కో. 1, 9, 13, 14, 17–19, 23, 26, 27, 33, 37, 45, 46, 49, 50; తె. 1, 3, 4, 6, 7, 9, 10, 12, 14–16, 19, 21, 22, 25, 27–32, 36, 38–41, 44; రా. 9, 11–13, 20).

బేసుమెంటుగోడ : చూ. పర్యా. ఏర్పాటుపునాది నేలమట్టాన వెడల్పుది తగ్గించి పునాదిగోడమీది కట్టిన గోడ. చూ. చిత్రాలు 17.4, 158.6 (తె. 36).

బేసుమెంటురాయి : చూ. పర్యా. బేసుమేక్ రాయి, బేస్ మీటురాయి. బేసుమెంటు కట్టుబడికివాడే రాయి (తె. 13).

బేసుమేక్ రాయి : చూ. పర్యా. బేసుమెంటురాయి. బేసు మెంటు కట్టుబడికివాడే రాయి (తె. 7).

బేసులెవలు : చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టాని కైనపునాది గోడమీదినుంచి కాల్తీల అడుగుభాగంవరకు కట్టబడిన గోడ. చూ. చిత్రం 159.1 (కో. 6, 22).

బేస్తవారం : పర్యా. బచ్చివారం. గుడివారం (తె. 12).

బేస్టు : చూ. పర్యా. బేసుమెంటు. భూమట్టానికైన పునాది గోడ మీదినుంచి కాల్తీల అడుగుభాగం వరకు కట్టబడిన గోడ. చూ. చిత్రం 159.1 (తె. 48).

బేస్‌మీటురాయి : చూ.పర్యా.బేసుమెంటురాతు.బేసుమెంటు కట్టుబడికివాడే రాయి (తె. 12).

పేటిక్ తలుపు : ఉ. దేవుం.. కిస్తీలు చెక్కిన చెక్కలను అలంకరించి తయారుచేసిన తలుపు (తె. 41; రా. 29, 20, 31).

పైజేగూడు : చూ. పర్యా. పొంగగూడు. అండాకారంగా ఉన్న గూడు (తె. 10).

పొక్క : రూ పొక్క. పర్యా. చిల్లి, పొరక, పొర్ర. లోపల్ల. సహజంగా ఏర్పడిన రంధ్రం (కో. 8, 9, 15, 18, 31, 33, 34, 40, 42, 43, 48; తె. 1, 3, 5, 12, 16; రా. 11, 12, 14, 16, 18, 21, 22, 28, 30, 31).

పొక్కు : చూ.పర్యా. నజ్జు. మొక్క, మొత్తన (కో. 18).

పొక్కిన : ఉ. ముక్కిన, పొక్కిన. పర్యా. కోర, చేద, బకేటు, బక్కెట, బాల్చా, బాల్చీ, బాల్టీ. నీళ్లు తోడుకోవడానికి వాడే పాత్ర (కో. 31, 39; తె. 3, 11-13, 15, 30, 31; రా. 15, 16, 22, 26, 27).

పొగడకాలుపురాయి : చూ.పర్యా. అరకాల్పు. కాల్చకాలని ఇటిక (కో. 34).

పొగాము : చూ.పర్యా. పొగ్గుబట్టి. పొగ్గుతో కాల్చే ఇటికబట్టి (కో. 13).

పొగు : నల్లటి ఇంధనద్రవ్యం (కో. 2, 12, 17, 27-29, 31, 32, 37, 43-46; తె. 7, 9, 11, 12, 15, 17, 19, 28, 29, 31, 32, 36, 42, 43; రా. 18, 20, 25).

పొగుబట్టి : పర్యా. పొగ్గాము, పొగ్గుమూల. పొగ్గుతో కాల్చే ఇటికబట్టి. చూ. చిత్రం 60 (కో. 20, 28, 19; తె. 7, 28, 30).

పొగురాయి : చూ.పర్యా. పైలపొగ్గు. పూగచ్ఛంనుంచి తవ్వితీసిన పొగ్గు, నేలపొగ్గు (తె. 12).

పొగుసూలి : చూ. పర్యా. పొగ్గుబట్టి. పొగ్గుతో కాల్చే ఇటికబట్టి (కో. 49).

పొంగ : చూ. రూ. పొంగు[2] (కో. 35).

పొంగరం : చూ. పర్యా. పాలపెలక. పాలలోని ఇసుకు వంటి కాగితం. చూ. చిత్రం 73.3 (తె. 27).

పొంగు[1] : చూ. పర్యా. ఎదుకు. నిర్మాణద్రవ్యంగా సర్వ సాధారణంగా వాడుకలోవున్న తృణవిశేషం. స్థలకాల్ని బట్టి ఎదుగుదల 60-70 అంగుళాల ఎత్తువరకు పొడగా పెరుగుతుంది. కణుపుల దగ్గర కొన్ని రకాల మీసకట్టు ఉంటాయి. జాతి భేదాన్నిబట్టి బోలుగాఉండే భాగం ఎక్కువ తక్కువలలో ఉంటుంది. కణుపులదగ్గర దొరికే గింజలను మేపులు తింటారు. ఈజాతిలో 'సాదము' (చూ. కంక, మిల్లెం (చూ. మిల్లంపిచుం). తదాది పొంగు. జాదివెదురు *Dendrocalmus hamiltonii*, Man.)' మొదలైన రకాలున్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు (కో. 1, 27, 30, 37, 38, 41-43, 45; తె. 1, 2, 4, 5, 7, 19, 36, 40, 42-44; రా. 20-24).

పొంగు[2] : రూ. పొంగ. చూ. పర్యా. పాము[3]. చిలికలాగా ఉండే రంధ్రం (తె 30).

పొంగుపిన్ను : చూ. పర్యా. గూటం[1](2). నేలలో పాతిన పెద్ద కొయ్యమేకు చూ. చిత్రం 28.2 (తె. 42).

పొంగురాయి : చెక్కమీద నగిషీగా చెక్కిన గుండ్రటి రూపం (తె. 40, 44).

పొంగురేపటి : చూ. పర్యా. రేపటి(పట్టె). ఇంటి చప్పు వేయడంలో వాడే పలచని చెక్క. పంకుల మధ్య ఉంచేది. చూ. చిత్రం 268.1 (తె. 38).

పొచ్చి : చూ. రూ. పొచ్చె (కో. 28, 31, 33).

పొచ్చె : ఉ పొచ్చి. రూ. పొచ్చి. చూ. పర్యా. ఇనప గంప, ఇసుముతో చేసిన పెనిమిటి పాత్ర. లోతు తక్కువది. చూ. చిత్రం 139 (కో. 27, 29, 30, 34, 35, 39; తె. 1, 5, 6; రా. 1, 31).

పొచ్చెమన్ను : పెళ్లలు పెళ్లలుగా లేవచ్చే మన్ను (రా. 22).

పొజ్జ[1] : దీన్నే 'అత్త', 'పొడ్డ' అనికూడా పిలుస్తారు. ఒక మాదిరి చెట్టు. దీని బెరడు రంగుల తయారీకి పనికి వస్తుంది. పోదెపొడ లక్క పొయబడుతుంది. పిచ్చికాయ అను కూరకు, పండ్లను తినడానికి వాడతారు. The

(Glomerous) Fig tree, *Ficus glomerata*, Roxb. (తె. 3).

బొజ్జ² : చూ. పర్యా. ఉబ్బు. రాతిలో ఎత్తుగాఉన్న భాగం చూ. చిత్రం 45.1 (రా. 25).

బొజ్జేయు : క్రి. చూ. పర్యా. పూడ్చు. నింపు. పూడువట్లు చేయు (రా. 1).

బొంజు : చూ. పర్యా. గుద్ద. గూనచివరి వెదల్పాటి భాగం చూ. చిత్రం 36.1 (తె. 29).

బొట్ట¹ : పర్యా. ఆలవ¹(2), గూడు³, పొణక¹, బరిగ², మిడద. ధాన్యం నిలవచేసే పెద్ద బుట్ట. చూ. చిత్రం 311 (కో. 38, 41, 45, 46, 48; రా. 2, 11).

బొట్ట² : చూ. పర్యా. ఒర. మట్టితోగాని, సిమెంటుతోగాని పలచగా గుండ్రంగాచేసి ఒకదానిమీద ఒకటి పేర్చి బావి చుట్టూ గోడకు బదులుగా నిలిపిన వస్తువు. చూ. చిత్రం 290.1 (కో. 45).

బొట్టప్పచెప్పు : క్రి. పేరంటానికి పిలుచు (తె. 5).

బొట్టబావి : చూ. పర్యా. వరలబావి. వరలుపేసినబావి. చూ చిత్రం 290 (కో. 45).

బొట్టమెట్టు : చూ. పర్యా. రౌనుమెట్టు. గుండ్రంగాఉండే మెట్టు (కో. 46).

బొట్టాట : తుక్కుగా ఉండే పీచు (కో. 40).

బొట్టు¹ : పర్యా. చుక్క¹. ముగ్గుతోగాని, రంగుతోగాని పెట్టిన బిందువు (కో. 4, 5, 15, 20, 22, 24, 28; తె. 1, 5, 11, 14, 30, 37, 40, 44; రా. 28).

బొట్టు² : పైస, డబ్బు (రా. 7, 10).

బొట్టె : చూ. రూ. బొడ్డె² (తె. 7, 9).

బొడప : చూ.పర్యా. కుసి¹. నేలమీదఆనుతూ ఒంటిరెక్క తలుపు తిరగడానికి తోడ్పడే తలుపుపట్టెలోని చెక్క బడిన భాగం. చూ. చిత్రం 177.1 (రా.8).

బొడికె : చూ. రూ. బుడక (తె. 28).

బొడిగ : కుమ్మరి తయారుచేసిన మెత్తటి మట్టిలో ఇంకా మిగిలిపోయిన మట్టిఉండ (తె. 14).

బొడిచీల : ఉ. బొట్టీల. చూ. పర్యా. కడిసీల. బండిచక్రం జారిపోకుండా కుంటపక్కన ఇరుసులోకి దింపిన మేకు. చూ. చిత్రం 75.4 (తె. 22).

బొడ్డరుగు : ఊరి మధ్య కట్టిన అరుగు (కో. 45).

బొడ్డు¹ : రూ.బొడ్డె¹. పర్యా. పుట్టగడ్డ². ఇటికబట్టీ మధ్యలో పొయ్యిల మధ్య కట్టిన మూరెడెత్తు దిమ్మ (కో. 31; తె. 5, 10, 29, 30, 33, 43). (2) పర్యా. మొల³ (1). పారె పలకకు పరిగా మధ్యలోఉండే ఉబ్బెత్తు భాగం (తె. 8, 9, 23, 26, 33).

బొడ్డు² : ఊరి మధ్యభాగం (కో. 37, 45).

బొడ్డు³ : చూ. పర్యా. తొలి (2). గానుగ చక్రానికి మధ్య పెట్టిన రంధ్రం (కో. 25).

బొడ్డు⁴ : చూ. రూ. బొడ్డు²(1). (కో. 46).

బొడ్డుగుడిపై : చూ. పర్యా. చేట్టు గుడపై. గుండ్రటి గుడిపై. చూ. చిత్రం 1 (తె. 38, 39).

బొడ్డుగోడ : చూ. రూ. బొడ్డుగోడ (1) (కో. 39).

బొడ్డుమొల : బండి పరావికి, దొలాష్టకు బిగించిన సీల (తె. 10).

బొడ్డుమోకు : చూ. పర్యా. పికబోతు. కాపిని చోటి గద్దెరకు కలిపి కొట్టేతాడు. చూ. చిత్రం 74.8 (రా. 16).

బొడ్డురాయి : ఉ. బొడ్రాయి. గ్రామ మధ్యంలో రక్షణ నిమిత్తం తూర్పువైపున పాతిపెట్టిన రాయి (తె. 1, 8, 28, 35).

బొడ్డుపావిడి : గ్రామ మధ్యంలో సమావేశాలకై కట్టిన చావడి (కో. 48).

బొడ్డె¹ : చూ. రూ. బొడ్డు¹(1). (తె. 24).

బొడ్డె² : చూ. పర్యా.కుసి¹. నేలమీద ఆనుతూ ఒంటిరెక్క తలుపు తిరగడానికి తోడ్పడే తలుపు పట్టెలోని చెక్క బడిన భాగం. చూ. చిత్రం 177.1 (తె. 28).

బొడ్డెమొల : చూ. పర్యా. గుబ్బ[1](1). గంధప్పట్టెలమీద బిలానికి అందానికి నాటిన గుండ్రటి మేకు. చూ. చిత్రం 176.7 (తె. 8, 30, 36).

బొడ్డె[1] : చూ. పర్యా. కుప్ప(1). గుట్ట, తిప్ప. తిన్నె (తె. 6,37, 38, 41).

బొడ్డె[2] : ఉ. బొడ్డి. (బ. బొడ్డీలు, బొడ్డెలు). రూ. బొబ్బి. చూ. పర్యా. గుబ్బ[1](1). గంధప్పట్టెలమీద బలానికి, అలంకారానికి నాటిన గుండ్రటి మేకు. చూ. చిత్రం 176.7 (కో. 39; తె. 11, 17).

బొడ్డె[3] : బంగళా పెంకు అమిగున కీపడను పట్టిఉంచడానికి పేర్పరచిన గుబ్బ (తె. 29, 31).

బొడ్డెమేకు : చూ. పర్యా. గుబ్బ[1](1). గంధప్పట్టెలమీద బలానికి, అలంకారానికి నాటిన గుండ్రటి మేకు. చూ. చిత్రం 176.7 (తె.6).

బొడ్రాయి : (1) (బొడ్డు+రాయి). పెంకాములో పొయ్యి కట్టడానికి వాడబడే రాయి (తె. 7). (2) చూ. పర్యా. కంకర(రాయి). పునాదులు దిట్టపరచడం, గ్లాబులు పోతపోయ్యటం, రోట్లు వేయటం మొదలైన పనులకు పనికివచ్చే రాతిముక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగా ఉంటాయి (రా. 12).

బొంద : చూ. రూ. బొంద[1] (కో. 13).

బొందగెడ : చూ. పర్యా. అరదండ. తలుపు రెక్కల్లో ఒకదానికి బిగించిన పంగటిలిన కొయ్య. రెండోదానికి కదలడానికి వీలుగాఉన్న కొయ్యముక్కగల గడియ. చూ. చిత్రం 186 (కో. 26).

బొండి : (1) చూ. పర్యా. తూము. నీళ్ళు పొయ్యే దారి. చూ. చిత్రం 168 (కో. 1, 4). (2) రూ. బొంది. చూ. పర్యా. గొట్టం[1]. కప్పుమీది నీరు కిందికి కారడానికి వీలుగా ఆమర్చిన పొడుగాటి క్రోవి. చూ. చిత్రం 281 (కో. 2).

బొండి[1] : చూ. రూ. బొంద (కో. 6, 9, 18).

బొండి[2] : చూ. పర్యా. అరదండ. తలుపు రెక్కల్లో ఒకదానికి బిగించిన పంగటిలిన కొయ్య, రెండోదానికి కదలడానికి వీలుగాఉన్న కొయ్యముక్కగల గడియ. చూ. చిత్రం 186 (తె. 17).

బొండికమ్మి : చూ. పర్యా. సరం[1](2). పంచ స్తంభాల మీద వేసే అడ్డవాసం. చూ. చిత్రం 275.5 (కో. 5, 6).

బొండు[1] : (బ. బొండ్లు). చూ. పర్యా. మాను(1). లావాటి చెట్టు మొదలు (కో. 6; రా. 7).

బొండు[2] : తెల్లటి నార (కో. 11).

బొండు[3] : చూ. పర్యా. బోసి[2]. బావికి చుట్టూ కట్టిన పొట్టి గోడ (కో. 23).

బొండు[4] : చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్న రాతి ముక్క (తె. 17).

బొండుపీచు : తెల్లగా ఉండే పీచు (కో. 11).

బొండురాయి : చూ. పర్యా. కడపబండ(1). దర్వాజా చట్రం కింద బేసుమెంటుపైనా గడపగా వేసే రాయి (కో. 39).

బొత్తరిచ్చు : క్రి. ఊడిపోయి పైకి లేచు (రా.10).

బొత్తికిచ్చు : క్రి. చూ. పర్యా. ఇరబోయు. విరబుసినట్లు చేయు (తె. 19).

బొద్దు[1] : (1) చూ. పర్యా. గోలు(1). చెక్కడప్పనిలో ఉబ్బెత్తుగా ఉండే భాగం. చూ.చిత్రం 274.3 (కో. 11, 35; తె. 13,41). (2) రాతి స్తంభపు మట్టులోని నలికం కింది పట్టీవంటి భాగం. చూ. చిత్రం 224.6 (కో. 9, 13). (3) స్తంభానికి పైన దూలానికి కింద సగిషీగాచేసిన కట్టుబడిపనిలో, స్తంభంకన్నా వెడల్పుగా కట్టిన పత్రింపు (తె. 30, 41). (4) చూ.పర్యా. గద్దె[1]. రాతి స్తంభాల కింద ఆధారంగాను, అలంకారంగాను పెట్టే మలిచిన రాతి పీట. దీన్నే 'కుర్చిగద్దె' అనికూడా పిలుస్తారు.చూ. చిత్రం 221.3 (రా. 25).

బొద్దు[2] : (1) రూ. బొడ్డు. పర్యా. గుంపు[2](2). చుట్టు గుడిసె కొప్పు చుట్టూ పుల్లల్తో గుండ్రంగా కట్టిన కట్టు (కో. 17, 37, 38, 41, 44, 45; తె. 24, 35; రా. 31). (2) చూరుకు కట్టే లావుపాటి గడ్డి తాడు (కో. 32; తె. 3). (3) తాడుతో కట్టిన పెండె. చూ. చిత్రం 10.4 (కో. 8, 36).

బొద్దు[3] : (1) పర్యా. ఓటు, కట్ట[3], కార్నిసు[1](2), కుమ్మి. కోపిన్, టోపన్[2], టోపి[2], దింపు[5], పట్టీ[1], పాయ[3], బోడకుంచి, మట్టు[5](2). కప్పు ఎగరకుండా దానిమీద వేసే కట్ట. చూ. చిత్రం 25.4 (తె. 4, 5, 12–14, 42, 44). (2) చూ. పర్యా. మగుడి. ప్రహరీ గోడ మీద ఆసు, మట్టి, రాయి మొదలైనవాటితో రక్షణకోసం గోడకంటే వెడల్పుగా పెట్టిన కప్పు. చూ. చిత్రాలు 284.2, 285.3, 286.5 (తె. 4, 12–14, 42, 44).

బొద్దు[4] : చూ. పర్యా. మందం. లావు, చిక్కుదనం (కో. 34).

బొద్దు[5] : చచ్చటపగు పాదు చుట్టూఉన్న కట్ట (కో. 48).

బొద్దు[6] : చూ. పర్యా. కాంకీటు. కట్టుబడికి కావలసిన రాళ్ళు దొరికే గుట్ట (రా. 6).

బొద్దుగోడ : (1) రూ. బొడ్డుగోడ. చూ. పర్యా. కుంచి గోడ. బావికి కట్టిన గుండ్రటి గోడ. చూ. చిత్రం 292.1 (కో. 21; తె. 29; రా. 21). (2) చూ. పర్యా. చూపు గోడ. మరుపుచేసిన ప్రహరీగోడ. చూ. చిత్రాలు 284–286 (కో. 21).

బొద్దుచూరు : పర్యా. మట్టు[6](1). వెడల్పుగా, లావుగాఉన్న చూరు (కో. 30).

బొద్దుతాపీ : చాల్లగాఉండే రేకు తాపీ. దీన్నే 'గుల్లతాపీ' అని కూడా పిలుస్తారు (కో. 8).

బొద్దుపెంకు : ఉ.—పెంక. చూ. పర్యా. దోనెపెంకు. ఇంటి వెన్నుగాడిమీద పరిచే పెంకు. చూ. చిత్రాలు 19.3, 36, 73. 14 (తె. 4, 12).

బొనుగులు : బ. ఉ. బొరుగులు, మరమరాలు (తె. 42).

బొంత : చెమ్మనేలల్లో పెరిగే పుదుగడ్డి. కొత్తకుంచెంటి ఎన్ను ఈనుతుంది. మేతకు మంచిది. ఇంటి కప్పుమీద పరుస్తారు. 'బొంతూచ' అనికూడా పిలుస్తారు. *Echinochloa stagnina*, Beavv., *Panicum crusgalli*, Linn. (కో. 12).

బొంతకం : గాదెలాగా వాడే బియ్య (కో. 46).

బొంతరాయి[1] : చూ. పర్యా. ఎర్రమొరం(రాయి). సాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone = $CaCO_3$) అవడమే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న అక్షరాలతో, విస్తృతంగా దొరకుతుంది. భూగర్భంలోని విషిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లో ఉన్న 'కైటైట్' అనే ద్రవ్యం తీవ్రతాపపీడనాలవల్ల మొదట ఈరకం రాయిగా మారి తర్వాత దీని కణాదిస్ఫటికీకరింపబడి, 'చలవరాయి' (*Marble* = చూ. ఎర్ర రాయి)గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉంటే ఈరాయి శుద్ధత, స్వభావ లక్షణాలను బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. పైల్‌స్పార్ కాఠిన్యంలో సగం మాత్రమే (= 3) దీనికున్నది. జిగటగాఉంటే రకాలను కాల్చి సిమెంటును, గుల్లగాఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, ఎంగురు, క్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇవి శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం, మొదలైన రంగుల్లోను దొరకుతుంది. ఈశిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్ల కట్టుబడిలోను, రోడ్ల వేయడంలోను అలంకరణసామగ్రిగా వాడుకలోఉన్నాయి. సుద్ద, సున్నం, ఈరాతి జాతికి చెందినవే (కో. 38, 42, 43, 45, 46).

బొంతరాయి[2] : (1) చూ. పర్యా. ఇసకరాయి. సాంకేతికంగా 'గ్రిట్' (*Grit*) అని పిలవబడే ఈరాయి. సిలికా (Silica), లోహామ్లజనితం (Iron oxide), సున్నం (Calcium carbonate), జిగుటుమట్టి (Clay) కణాల వల్చని పట్టికలు ప్రధాన ద్రవ్యమైన క్వార్ట్జు(చూ. కవికరాయి) కణాలను బంధించగా, ముద్దకట్టి

ఏర్పడిన ఒకరకం 'మస్టురాయి' (Sedimentary-rock). సమకోణాల్లో బీటలివారటం ఈరాతికి స్వభావం. ఇది ఎరుపు, తెలుపువన్నెల్లో దొరుకుతున్నది. బరంతులు నింపడానికి, పునాదులు దిమ్మెసజేసి గట్టిపరచటంలోను దీన్ని వాడుతున్నారు (కో. 42, 43, 46, 49, 50). (2) చూ. పర్యా. దొడ్డురాయి. పెద్దనైజు రాయి (కో. 49). (3) చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (తె. 24).

బొంతరౌతు : చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి (తె. 31).

బొంతురాయి : ఉ. బొంతరాయి. చూ. పర్యా. పిండ్రేరాయి. మెత్తగాఉంటి ఇసక రాలుతూఉండే రాయి (రా. 15, 17–20).

బొంద[1] : రూ. బొండ, బొండీ. పర్యా. కంటు[1](2), గండి[1], గలక(2), తూటు, దొంకి, బోదు[3]. వేసినరంధ్రం (కో. 45, 48; తె. 5, 8, 20, 22, 26, 29, 36).

బొంద[2] : చూ. పర్యా తూము[2]. నీళ్లు పొయ్యే దారి. చూ. చిత్రం 168 (రా. 1).

బొంద[3] : చిన్నదైన తాటి లేక ఈతచెట్టు (రా. 15).

బొందజాగా : రచ్చ చెట్టుకోసం ఆవుగులో వదలిన స్థలం (కో. 48).

బొంది : చూ. రూ. బొండి(2) (కో. 3).

బొందిలాతలాపు : గదులు గదులుగా ఉండేటట్లు చెక్కబద్దలు బిగించిన తలాపు[3] (కో. 7).

బొందు : మన్నుబట్టీలోకి గాలి పొయ్యే గది (కో. 45).

బొందుకమాను : చూ. పర్యా. రొనార్చి. గుండ్రంగాఉండే ఆర్చి. చూ. చిత్రం 237 (రా. 26).

బొప్ప : చూ. పర్యా. అబ్బి. రాతిలోవి గుండ్రంగాఉండే పెచ్చు (తె. 21).

బొల్బిడు : చెట్టు వేళ్లమీది బెరడు, మూగు (రా. 15).

బొంబు : (< ఆం. Bamboo). చూ. పర్యా. వెదురు. ఈజాతిద్రవ్యంగా వర్ష పాదారణ్యంగా వాయుకలోఉన్న

తృణవిశేషం. స్థల బలాన్నిబట్టి రమారమి 60–70 అడుగుల ఎత్తువరకు పొదగా పెరుగుతుంది. కణుపుల దగ్గర కొన్నిరకాల ముళ్లు ఉంటాయి. జాతిభేదాన్నిబట్టి లోలుగాఉండే భాగం ఎక్కువతక్కువలతో ఉంటుంది. కణుపులదగ్గర దొరికే గింజలను పేదలు తింటారు. ఈజాతిలో 'సాదనం (చూ. కంక, ముల్లెం(చూ. ముల్లం పిచుం). కణాదిదొంగు, జాదివెదురు (*Dendrocalamus harmiltonii*, Man.)' మొదలైన రకాలున్నాయి. సాధారణంగాదొరికే వెదురును 'Bamboo' అంటారు (తె. 28).

బొమ్మ[1] : ఇటికల గుట్టలో అయిదోఇటిక. ఇది నిలువుగాను తక్కినవి అడ్డంగాను పేర్చబడతాయి. వీటి లెక్కను ఇటికల సంఖ్య లెక్కిస్తారు (కో. 20).

బొమ్మ[2] : గిలక తిరగడానికి వీలుగా ఇరుసుకు రెండు వైపులా నిలిపిన కొయ్యముక్క (రా. 5).

బొమ్మబెడ్డ : బట్టీలో నిలువునపేర్చిన ఇటుకాయి (కో. 9).

బొరక : ఉ. బురక. రూ. బొరగ. చూ. పర్యా. బొక్క. సహజంగా పడిన రంధ్రం (రా. 2, 8, 18).

బొరగ : చూ. రూ. బొరక (రా. 5, 9).

బొరిక : చూ. రూ. బొరిగె (కో. 11).

బొరిగె : ఉ. బొరిగ, బొరిగి. రూ. బురుగి, బొరిక. చూ. పర్యా. దేకిసపార. గడ్డి మొదలైనవి చెక్కడానికి వాడే ఒకరకం పార. చూ. చిత్రం 134 (కో. 2, 5–7).

బొరుగుబొరుగు : గుల్లగుల్ల, వదులు (రా. 20).

బొరుగుమన్ను : బావినుంచి తవ్వితీసిన మట్టి (కో. 34).

బొరుగురాయి : చూ. పర్యా. అబ్బురుల్ల. ఉష్ణ దేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలిపొరల్లోఉన్న సుద్ద వీరు ఉపరితలానికివచ్చి, ఆతర్వాత బెట్టగాఉండే దీర్ఘ కాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా, గుల్లగుల్లగాఉంటి ఇనుమ్ముతో, సుద్దతో కలిపిఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సైట్, కంకర్'

(*Calcite*, Karkar) అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారు చేస్తారు. తీవ్ర తాపోష్ణపీడనాదులవల్ల ఇది సున్నపురాయి (Lime stone)గా మారి నిర్మాణ ద్రవ్యంగా ఉపయోగపడుతుంది (రా. 31).

బొరుసు: చూ. పర్యా. పీచు. మొక్కలనుంచి దొరికే చిక్కుగా ఉండేనార (తె. 41).

బొరెట్: చూ. పర్యా. గాజువన్నెరాయి. ఇది అణు సంఘటితంగా, పొరలుపొరలుగా, కొయ్యలాగా పీచుపీచుగా ఉంటేరాయి. పెద్దచుండలు ఎగుడుదిగుడుగా, పెళుసుగా, బరువుగా ఉంటాయి. పక్కని పొరలా పారదర్శకంగా, కొన్ని సమయాల్లో ముత్యాలవలె మెరుస్తూ ఉంటాయి. సాధారణంగా ఈరాయి తెల్లగా ఉంటుంది. పసుపుపచ్చ, ఎరుపు, గోధుమ, నీలి రంగులు కలిసి ఉంటాయి. కేవ్ పొడిగ్లకు మెరుగు నివ్వడానికి, తెల్లరంగును రాబిసార సరుకును తయారుచెయ్యడంలోను, కాగితానికి, గుడ్డకు బరువు నివ్వడానికి, దీని పొడిని వాడతారు. చిన్న రాళ్ళను కాగితాలు ఎగిరిపోకుండా అలంకరణార్థం వాడతారు. దీని విలువ తెలియనిదోటుల్లో చెట్లచుట్టు బండలను గృహనిర్మాణానికి వాడుచున్నారు. సాంకేతికంగా ఈరాతిపేరు "బరైట్" (*Barite*, *Baryies*; Heavy spar; $BaSO_4$) (రా. 28).

బొర్రి: (ఉ. బొల్లు.) చూ. రూ. బొర్రై (కో. 19).

బొర్రై: ఉ. బొర్ర. రూ. బొర్రి. చూ. పర్యా. బొక్క. సహజంగా పడిన రంధ్రం (కో. 30; తె. 37, 38, 40–42; రా. 29).

బొలబొలగు: క్రి. కరిగిపోవు (తె. 29).

బొల్లిగుండు: చూ. పర్యా. ఎర్రమొరం (రాయి). పాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone = $CaCO_3$) అనబడే ఈశిలా జాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవజాతుల కళేబరాల్లో ఉన్న 'కేల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల మొదట ఈరకం రాయిగా మారి, పర్యవసానంలో దీనిలోని కేల్సైట్ స్ఫటికీకరించబడి 'చలవరాయి' (*Marble*: చూ. పైరాయి) గా పరిణమిస్తుంది. ఏకవర్ణంగా ఉండే ఈరాయి మిట్టిలో స్వభావ లక్షణాలనుబట్టి దీన్ని వివిధ ప్రయోజనాలకు వినియోగిస్తారు. ఫెల్స్పార్ కాల్సైట్‌లో సిలికా ఎక్కువగా ఉంటే (= 3) దీనిని వద్దని, చిన్నగా ఉండే పలకలు కాల్చి సిమెంటును, గుల్లగా ఉండే పలకలను కాల్చి సున్నాన్ని తయారు చేస్తారు. పరిశుద్ధమైన ఈరాతిపలకలు గాజు, కాగితం, సబ్బు, పంగడు, ప్లేటింగ్ పౌడరు మొదలైన వాటి తయారీలో వినియోగిస్తారు. ఇవి కుర్దంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇసుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, ఆకుపచ్చ, గోధుమరంగు, నీలం మొదలైన రంగులోను, చారలుగాను, మచ్చలుగాను ఉంటాయి. ఈ శిలాజాతికి చెందిన చాలా పలకలు ఉష్ణకటిబంధంలోను, దొమ్మలవేములోను, అలంకరణ పూర్వగాను, ముఖ్యంగా వాటిలో ఉన్నాయి. సుద్ద సున్నం, ఈరాతిజాతికి చెందినవే. ఈ రాయి తెల్లనిది (తె. 3).

బొల్లి: (1) గుచ్చు చేసిన నేల మీద అక్కడిక్కడ పడిపోయే మిన్ను (కో. 8). (2) చూ. పర్యా. పిచ్చు. ఆటిశం (కో. 8).

బొళి: గవాక్షంపై బొర్లించే వలయాకార మట్టిపాత్ర (తె. 41).

బోచి: ఉ. బోపి. చూ. రూ. బూజు (రా. 25).

ముద్ద[1] : (1) పర్యా. ఉడ్చు, ఉండ[1](1). గుండ్రటి గడ్డ (కో. 23, 24, 30, 32; తె. 1-3, 5, 13, 14, 20-27, 29, 30, 33, 34, 38, 40). (2) చూ. పర్యా. గొడ్డ. మట్టిఉండ (కో. 43; తె. 8-11, 39).

ముద్ద[2] : చూ. పర్యా. గుబ్బ[2](1). సుత్తెతల (కో. 48).

ముద్దకర్ని : చూ. పర్యా. దొడ్డుతర్ణి. పెద్దసైజు కరిణి. చూ. చిత్రం 87 (తె. 10).

ముద్దపాకం : పర్యా. కక్కసట, జేఱిపాకం. మ్రుంచి జిగురుగల పాకం (కో. 37, 38, 42).

ముద్దమట్టి : చూ. పర్యా. బురదమట్టి. చిక్కటి పాకంలో ఉన్న అడుసు (కో. 14; తె. 7).

ముద్దర : (బ. ముద్దర్లు). చూ. పర్యా. కొయ్యాతుంపు. అచ్చుగా వాడే కొయ్యాదుంప (తె. 12).

ముద్దసుత్తి : రూ. ముద్దసుత్తె. ఒకరకం సుత్తె. రాతి పనివాళ్ళ వాడేది (కో. 48).

ముద్దసుత్తె : చూ. రూ. ముద్దసుత్తి (కో. 47).

ముద్దించు : క్రి. (బట్టీలో కాల్చడానికి ఇటికలు) పేర్చు (కో. 2).

మునకేయు : క్రి. నించుగాఉంపు (తె. 33).

మునగ : ఎమారమి 30–35 అడుగుల ఎత్తుకు పెరిగే పెద్దచెట్టు. పొడుగాటి కొమ్మలు కంచెలడికి, బెరడు, పూలు, వేరు వైద్యానికి, కాయలు తినడానికి పనికివస్తాయి. చిన్నె మునగ, ములగ, అనికూడా పిలుస్తారు. కర్రలు చాలా పెళుసు. ఇంటికి ముందు మునగ వెనక వెలగ ఉండకూడదంటారు. *Hyperanthera moringa*, Br., *Moringa pterygosperma*, Geartn. (తె. 14).

మునాలు : బ. వెంటి కెదురుగా ఒకటిచొప్పున పచ్చటిక లను ఆరబెట్టే పద్ధతి (రా. 5, 11).

మునివాకిలి : ఉ. మునోకిలి. చూ. పర్యా. సింహద్వారం. ఇంటిలోని మొట్టమొదటి ద్వారం. పెద్దది; ముఖ్యమైనది (కో. 5, 9).

మునుం : చూ. పర్యా. కడుకు[1]. ఆకుకప్పుపేర్పులోని మొదటి పని (కో. 25, 29, 30; తె. 7, 11, 12, 17, 28, 29, 31, 38, 42; రా. 9, 10).

ముంత[1] : చూ. పర్యా. చట్టి. చిన్న మట్టి పాత్ర (కో. 4, 17; తె. 1, 29).

ముంత[2] : బుడ్డి పైనున్న గుమ్మటంలాంటి భాగం (తె. 27).

ముంతగూడు : చూ. పర్యా. గొబ్బిగూడు. పచ్చి గోడలో డబ్బు దాచుకోడానికి చిన్నముంత వమర్చిన గూడు (కో. 25).

ముంతతొట్టి : చూ. పర్యా. కలశం. బంగళా కప్పు మూలల్లో బోర్లించే మట్టి పాత్ర. దీనిపైన మరోచిన్న గుమ్మటం లాంటి భాగముంటుంది. చూ. చిత్రం 27. 8, 40 (తె. 30).

ముప్పాతిక : చూ. పర్యా. ముప్పావు. నాలుగింట మూడు వంతులు (కో. 26).

ముప్పావు : పర్యా. ముప్పాలు. నాలుగింట మూడువంతులు (తె. 15, 44).

మురి : చూ. రూ. పురి[1] (కో. 13).

మురిక్కాలవ : పర్యా. పైడుకాలవ. మడుగులోకి పొయ్యే దారి (తె. 8).

మురుకు : ముడుగు (తె. 5).

ములిపొచ్చి : చూ. పర్యా. పచ్చిపచ్చి. ములిపచ్చి. కొత్తి పచ్చి (కో. 14).

ములుకు : చూ. పర్యా. ముల్లు(2). పెంకు కోతకు వాడే మొన గల పాదవం (కో. 25).

ములుకోలకత్తె : గొడ్లను తోలడానికి వాడేపొడుగాటి కర్ర, చివర ముల్లు కలది (తె. 40).

ములుము : క్రి. చూ. పర్యా. ఇగ్గు(4). ఎత్తుపల్లాలు లేకుండా చదునుగా నుంచు (కో. 41).

ముల్లంపిడుం : (బ. — పిడుములు). పర్యా. బొంగు (పెదురు). ముళ్ళు ఎక్కువగా ఉండే ఒక రకం పెదురు. ఎమారమి 50 అడుగుల ఎత్తు వరకు పొడుగా పెరిగే కృతివిశేషం. పేదలు దీని కణుపుల దగ్గిన బొరికే గింజలను తింటారు. చీల్చిన గడలతో చాపలు, బుట్టలు, విసనకర్రలు, మొదలైనవి అల్లుతారు. గడలు వాసాలుగా గుండలుగా పర్వసాధారణంగా వాడుకలో ఉన్నాయి. దీన్ని 'బొంగు, బొంగుపు, బొంగుపెదుపు, ముల్లెం' అని కూడా పిలుస్తారు. Spring bamboo (of Central, South & West India), Thorny bamboo, *Bambusa arundinacea*, Watts., Roxb. (కో. 17).

ముల్లార్చి : ముళ్ళలో మొనదేలిన గుండ్రటి ఆర్చి (కో. 8).

ముల్లు : (1) తలలేని మేకు (కో. 32; తె. 2). (2) పర్యా. చక్రపుల్ల, పుడక, ములుకు, సూది. పెంకు కోతకు వాడే మొనగల సాధనం (తె. 29, (3) 30). పర్యా. సూది1(2). తూగ్గుండు చివరి మొనదేలిన భాగం (తె. 7). (4) కైవారంలోని మొనదేలిన రేకుముక్క (కో. 37).

ముల్లెకట్టు : చెప్పగులు నాలుగూ చేర్చి కట్టిన కట్టు(తె.13).

ములసాయిదబ్బ : చూ. పర్యా. రాతబిద్ద. పంగగా ఉన్న ఉసిక్రర్రలమీద పొడుగ్గా పరిచిన కర్ర (రా. 8).

ముసికిమొద్దు : తుమ్మ, చింత, వేప మొదలైన వృక్ష జాతులకు చెందిన దుంగ (కో. 27).

ముసిని : 'ముట్టి, ముసిడి, ముసిజి' అని పిలవబడే కంచెమొక్క. ఇసకనేలల్లో బాగా పెరుగుతుండి. వైద్యంలో పనికివస్తుంది. *Strychnos nux-vomica*, Linn. (కో. 22).

ముసుగుచెక్క : పర్యా. అచ్చుపట్టె, అడుసుపలక, గుదిచెక్క2, గునిచెక్క, గునిపట్టె, గునిబద్ద,చౌకట్టుబల్ల, తిరుగుడుపల్లచెక్క, తిరుగుడుబల్ల, ముసుగుపట్టి, మూతపలక(2). కుసి తగిలించడానికి రంధ్రం ఉంచి దర్వాజా పై కమ్మిమీద పరిచిన చెక్క. చూ. చిత్రం 178.6 (తె. 41; రా. 32).

ముసుగుపట్టి : చూ. పర్యా. ముసుగుచెక్క. కుసి తగిలించడానికి రంధ్రం ఉంచి దర్వాజా పై కమ్మి మీద పరిచివ చెక్క. చూ. చిత్రం 178.6 (రా. 24).

ముసుగుబండ : చూ.పర్యా. దాసబండ. దర్వాజా ఉత్తరాసి మీద పరిచే బండ (కో. 34; రా. 32).

ముసుగుబిద్ద : మడతరెక్కల తలుపులు కలిసే చోట దిగించివ జివబిద్ద (తె. 40).

మూకుడు : ఉ. మూకుటు. (బ. మూకుల్లు, మూకుల్లు). మూతగా వాడబడే మట్టిపాత్ర (కో. 4, 8, 36).

మూతకటు : చూ. పర్యా. కాశీరాయికట్టుబడి. చెక్కని [illegible] చూ. చిత్రం 184 (కో. 32).

మూగరాయి : ఉ. మోగరాయి. చూ. పర్యా. చొంటురాయి. సాధారణంగా పునాదులు నింపడానికి (కొన్ని సమయాల్లో గోడల కట్టుబడికి కూడా) వాడబడే చెక్కని రాయి. చూ. చిత్రాలు 43, 164.2 (కో. 21, 31, 32).

మూటబిగువు : త్రిపీటాన్ని మోసే గుజ్జు. మూడుకొయ్యలు గల గుజ్జు (కో. 32, 38).

మూడుచెక్కలదిండు : వీన్ని 'బంకదిండు' అని కూడా అంటారు. ఈపారలోని రాయి సరిగా తెగదు(రా.28).

మూత1 : పర్యా. మాసు1. ఇంటి కొప్పుకు, చూరుకుమధ్య భాగం (కో. 25, 30, 34, 36; తె. 7, 36, 44).

మూత2 : చూ. పర్యా. జల్లి1(2). బట్టీ పొయ్యిని మూస్తూ కట్టిన తాత్కాలికపు రాతి కట్టడం (రా. 11).

మూతకూటు : పైన చెక్కలు పరిచి మూత పెట్టిన కూటు (కో. 45).

మూతతలుపు : చూ. పర్యా. ఏకాండతలుపు. ఒకే చెక్కతో చేసిన తలుపు (కో. 35).

మూతపట్టె : చూ. పర్యా. అతుకుచెక్క. తలుపు రెక్క అంచున పెచ్చుగా బిగించిన పలచటి కీలుబద్ద. చెంతో రెక్క కీనికి తగులుకుంటుంది (రా. 27).

మూతపని : గోడలు, దర్వాజాలు మొదలైనవి కట్టడం (తె. 29).

మూతపలక : (1)చూ.పర్యా. గంపపట్టె. తలుపు రెక్క మీద అడ్డంగా బిగించే కొయ్యబద్ద. చూ. చిత్రం 174.3 (రా. 10). (2) చూ. పర్యా. ముసుగుచెక్క. కుసి తగిలించడానికి రంధ్రం ఉంచి దర్వాజా పై కమ్మిమీద పరిచిన చెక్క. చూ. చిత్రం 178.6 (రా. 30).

మూతబండ : (1) చూ. పర్యా. దాసబండ. దర్వాజా ఉత్తరాసిమీద పరిచే బండ (రా. 21,26). (2) నమూది మీద కప్పుగా పెట్టే విశాలమైన రాయి (రా. 25). (3) చూ. పర్యా. అడ్డబండ. సన్నాహంగా వేసిన బండ (రా. 26).

మూతరాయి : చూ. పర్యా. దాసబండ. దర్వాజా ఉత్తరాసి మీద పరిచే బండ (రా. 30).

మూతి[1] : (1) సున్నబ్బట్టీ పైభాగం). చూ. చిత్రం 64.5 (కో. 27; తె. 26). (2) పంకా బట్టీకున్న పొయ్యి. చూ. చిత్రం 72.5 (తె. 29).

మూతి[2] : (1) చూ. పర్యా. కొన. మూలం చివరి భాగం (తె. 15, 30). (2) చూ. పర్యా. ముక్టె[1](2). వాసం చివరి భాగం (తె. 15).

మూతి[3] : పర్యా. కింపటెచ్చె, చిన్నమూతి, తోక(పక్షి), పీక, సుత. గూన చివరి సన్నటి భాగం. చూ. చిత్రం 36.2 (తె. 3, 29, 30).

మూతి[4] : చూ. పర్యా. మొన[1](2). గువపంలోని పదునైన భాగం (తె. 22).

మూతికట్టు : చూ. పర్యా. కింపకట్టు. ఐండిపుండపు చుట్టూ కట్టిన ఇనపరేకు (తె. 14).

మూతికూన : రూ. మూతిగూన. సన్నగా ఉన్నపైపువ కడియంలాగా ఉంటే గూన. చూపు వగ్గర పేర్చేది. చూ. చిత్రం 39.1 (తె. 27, 29).

మూతిగూన : చూ. రూ. మూతికూన (తె. 17, 30).

మూతిపెంక : మూతిదగ్గరి అంచుమాత్రం గుండ్రంగాఉంచి, తక్కిన భాగాన్ని చీల్చిన మూతిగూన. తూముగా, చూపు వగ్గర వాడేది. చూ. చిత్రం 39 (తె. 29, 30).

మూన : చూ. పర్యా. తరక. కాల్చిన సున్నాన్ని జల్లించగా వచ్చిన లుప్కు (కో.48).

మూర : ఉ. మూళ. (ఏ.మూరలు, మూళ్లు, మూళ్లు). పర్యా. బోజె[2]. రెండు జేవలు, అరగజం (కో. 1,2,4, 5, 7, 10, 12, 14, 15, 20, 26, 27, 29,35,37, 38, 40-47, 49; తె, 1, 3, 4, 8, 9, 12, 14,15, 17, 19, 21, 22, 27, 29, 40_42, 44; రా. 2, 4, 7, 8, 27, 31).

మూళ్ళడు : విణ : రెండు జేనల కొలతగల (తె. 3, 29).

మూలంగుంజ : చూ. పర్యా. శంకు. కొత్తపద్ధతిలో చెక్కిన గృహనిర్మాణానికి ఓంప్రథమంలో ఈవాస్య మూలన పాతే కొయ్య. దీన్ని మంచిరోజున పూజించి ఏవి మొదలు పెట్టాలి. చూ. చిత్రాలు 154.2, 155, 156 (కో. 18).

మూలంగెడ : చూ. పర్యా. శంకు. కొత్తపద్ధతిలో చెక్కిన గృహనిర్మాణానికి ఓంప్రథమంలో ఈవాస్యమూలన పాతే కొయ్య. దీన్ని మంచిరోజున పూజించి ఏవి మొదలుపెట్టాలి. చూ. చిత్రాలు 154.2, 155, 156 (కో. 7).

మూల : రెండు బిమ్మిడి ఎలివే పైపు(కో. 14, 29, 34, 39; తె. 7, 8, 39; రా. 6, 9, 11, 15, 21, 28).

మూలకడి : పేడి మూలలో గోడిమిట్టగా ఎత్తిదీసిన్తం పాతిన పొడుగాటి రాయి. చూ. చిత్రం 27.9 (తె.36).

మూలకడి : చూ. పర్యా. మూలవాసం. మూలం పెడిమించి మూలలు వేసే వాసం (తె. 33).

మూలకమాను : చూ. పర్యా. ముక్కోణమార్చి. త్రిభుజాకారంలో ఉంటే ఆర్చి. చూ. చిత్రం 234 (రా 25).

మూలకూర్పుగడి : (ఐ. గట్లు).గచ్చునేల తడిగాఉండగానే మూలతాటితో కొట్టే గడి. మూలలనుంచి కొట్టేది (కో. 30).

మూలగుజ్జు : రూ. మూలగుజ్జు. మూల వాసాన్ని మోసే గుజ్జు (కో. 48; తె 6)

మూలగుజ్జు : చూ. రూ. మూలగుజ్జు (కో. 32)

మూలగూడు : చూ.పర్యా.కమానుగూడు. త్రిభుజాకారంలో ఉంటే గూడు. చూ. చిత్రం 210, 212, 213(రా.25).

మూలగూన : మూలపెంపుగా వాడటానికి పనికివచ్చే గూన. చూ. చిత్రం 41 (తె. 14).

మూలగొయ్య : చూ. పర్యా. టీటి. ఆంగ్లంలోని "A" అనే అక్షరం ఆకారంలోఉంటే పరికరం. నేల మట్టం సరిచూడటానికి దేలాడ్డాన్ని వాడేది. వాలుగాఉన్నకొయ్యలు కలిపేకోట మధ్యలో బెజ్జంకొట్టి దారం కట్టాడు. ఆడ్డు కొయ్య మధ్యలోపెట్టిన గాటుదగ్గరకు దారంవత్తే మట్టం సరిపోయినట్లు లెక్క. చూ. చిత్రం 301 (కో. 48).

మూలచెక్క : ఉ. మూలజెక్క, మూర్జెక్క. గోడలుకలిసే మూలల్లో నున్నటిరచడానికి బేల్దారులువాడేత్రిభుజాకారపు కొయ్యముక్క. మంచంగా ఉంటుంది. చూ. చిత్రం 99 (కో. 18, 25; తె. 13; రా. 8).

మూనజెక్క : ఉ. మూర్జెక్క. గేటిలింటి వాసం (రా. 8).

మూలతాపి : చూ.పర్యా. ఎదురాకుతాపి. సన్నగా పొడుగ్గా కోలగాఉండే రేకుగల చిన్న తాపి, సన్నపనులకువాడేది. చూ. చిత్రం 86 (రా. 21).

మూలజోడుచెక్కోటు : పర్యా. ఇంటరు గుమ్మం, ఇంటరు వర్వాజా, రోశందావదర్వాజా. పైన గాలికిటికేఉన్న ద్వారబంధం (తె. 31).

మూలదంతి : ఉ. మూర్దంతి. పర్యా. మూలదబ్బ, మూల పకాడీ, మూలమలుపువాసం, లొద్దివాసాం. దూలం మీదినుంచి మూలలకువేసే వాసం (కో. 38, 41_44; (తె. 16).

మూలదబ్బ : చూ.పర్యా. మూలదంతి. దూలం మీదినుంచి మూలలకువేసే వాసం (కో. 47).

మూలదాళి : ఐమూలలు గూడా గీతలున్న 'దాడి' ఆట (చూ. 32).

మూలదిమ్మ : ఉ. మూర్దిమ్మ.పర్యా. దడి[1](1).మూర్కొంగు దిమ్మ, మూర్కుదిమ్మె, పైనుదిమ్మ. గోడ కట్టుబడి గుర్తించడానికి మూలల్లో కట్టేదిమ్మ (కో. 10, 48; తె. 2).

మూలదిమ్మె : చూ.పర్యా. టకోరా. తులసికోట పైఅంచున అందానికి కట్టబడిన ఆపవంటి నిర్మాణం. చూ. చిత్రం 298. 1 (కో. 48).

మూలపకాడీ: చూ.పర్యా. మూలదంతి. దూలం మీదినుంచి మూలలకు వేసే వాసం (తె. 36).

మూలపట్టె : మూల వాసం (కో. 45; తె. 21, 22, 25, 33).

మూలపీట : చూ. పర్యా. లంకెపోదె. నాలుగు ముఖాలుగా [illegible] కొయ్య స్తంభం మీది పీట. చూ. చిత్రం 259 (కో. 47).

మూలపెంకు : ఉ._పెంక. ఇంటి మూలలమీద కప్పడానికి వాడే వెడల్పయిన పెంకు. చూ. చిత్రం 19.6 (కో.21, 34, 44; తె. 15, 36).

మూలపెట్టె : చూ. పర్యా. కొట్టి. కొయ్యతో చేసిన పెట్టె (తె. 15).

మూలపోటు : రెండేళ్ల మూలలు ఒకదానికొకటి ఎదురు రావటమనే తప్పు. అవి ఒక వరసలోఉంటే ఈతప్పు పోతుంది (కో. 3).

మూలబివంతి : చూ. పర్యా. మెట్టిల్లు. మూలలు తిప్పి కట్టిన ఇల్లు (తె. 22).

మూలబుడ్డివాసం : ఉ. మూలబుడ్డీవాసం. చూ. పర్యా. మూలవాసం. దూలంమీదినుంచి మూలలపవేసే వాసం (కో. 15, 16).

మూలబొంగు : చూ. పర్యా. మూలవాసం. దూలం మీదినుంచి మూలలకు వేసే వాసం (కో. 38).

మూలబొద్దు : పెంకుటింటి కప్పు మూల్లో వేసే సున్నపు పట్టి (తె. 5).

మూలభవంతి : ముందువెనకల వసారాలు, పెంకు కప్పు గల ఇల్లు (తె. 4).

మూలమట్టం : (1) ఉ. మూలమట్టాం. (ఇనప)మట్టం, మల్లబద్ద, మూలమెట్ను, మెట్ను. రేకుమట్టం. మూలలు కొలవడానికి తాపీపనివాళ్లు వాడే పరికరం. ఆంగ్లంలోని "L" ఆకారంలో చేయబడిన ఇనపబద్ది. దీని పెంపు భుజాలమీద నేక్కలు గీయబడిఉంటుంది. చూ. చిత్రం 105 (కో. 2. 3, 8, 11, 15, 16. 18, 19, 21_26, 28_35, 37_39, 42, 43, 45_50; తె. 1,2, 6, 42; రా. 2_4, 8, 10_22, 25_32). (2) చూ. పర్యా. టీటి. ఆంగ్లంలోని "A" అనే అక్షరం ఆకారంలో ఉండే కొయ్య పరికరం. నేలమట్టం సరిచూడటానికి బేల్దార్లు వాడేది. వాలుగాఉన్న కొయ్యలు కలిసేచోట మధ్యలో బెజ్జంకొట్టి దారంకట్టారు. దారానికి చివర బరువు కట్టారు. అడ్డుకొయ్యకు మధ్యలోపెట్టిన గాటుదగ్గరకు సరిగా దాటించినట్టే మట్టం సరిపోయినట్లు లెక్క. చూ. చిత్రం 101 (కో. 48).

మూలమట్టంతలుపు : ముందు చట్రంలోకి చెక్కలెక్కించి తర్వాత గందెవాట్లు నరికి బిగించిన తలుపు (తె. 40).

•మూలమట్టంబావి : చూ. పర్యా. చౌకంబాయి. నల్చదరంగా ఉన్న చుట్టుగోడలుగల బావి. చూ.చిత్రం 293 (తె.7).

మూలమట్టువాసం : ఉ. మలుపాసం. చూ. పర్యా. మూలధంటి. మూలం మీదినుంచి మూలలకు వేసే వాసం (తె. 34).

మూలమెట్టు : మేడమెట్లు వంపులరిగినచోట వేసిన మెట్టు (కో. 40).

మూలమెట్న : చూ. పర్యా. మూలమట్టం(1). మూలలు కొలవడానికి తాపీపనివాళ్లువాడే పరికరం. ఆంగ్లంలోని "L" ఆకారంలో చేయబడిన ఇనపదర్రీ. దీని రెండు భుజాలమీద నేక్కలు గీయబడిఉంటుంది. చూ. చిత్రం 105 (కో. 30; తె. 7).

మూలమోటి : చూ. పర్యా. దండమోటి. రెండు గోడలు కలిసే మూలమీద చూరుకు ఆధారంగా నిలిపిన కర్ర (తె. 27, 30).

మూలరాయి : (1) చూ. పర్యా. కడి(2). పశువులవల్లగాని, బండ్లవల్లగాని మూలగోడలకు డెబ్బి తగలకుండా రక్షణ నిమిత్తం గోడి మూలల్లో వీధివైపున పాతిన పొడుగాటి రాయి (తె. 7, 37, 38, 41, 44). (2) ఉ. మూల్రాయి. చూ. పర్యా మెట్నరాతు., మూల్రాతు. గోడలో భాగంగా మూలల్లోపెట్టి కట్టుబడిచేసే రాయి (కో. 27, 37, 45). (3) ఇంటి నేలమీద మూలల్లో పరిచే రాయి. చూ చిత్రం 169.2 (రా. 8).

మూలరాతు : చూ. పర్యా. కొలా. రెండు వైపుల చదునుగా సున్నగా చెక్కబడి దర్వాజా వక్కవగాని, కిటికీవ మూలల్లోగాని బట్టుబడికి వాడబడే రాయి. చూ. చిత్రం 48 (తె. 27, 30).

మూలలగూడు : చూ.పర్యా. చౌకంగూడు, వలుపలకలుగా ఉండే గూడు. చూ. చిత్రం 289 (తె. 11).

మూలలబాయ : చూ.పర్యా. చౌకంబాయి. వల్చదరంగాఉండే చుట్టు గోడఉన్న బావి: చూ. చిత్రం 293 (తె. 15).

మూలవట్రంగుడు : పెంకుటింటి చట్రాన్ని మామూలుగా మూలాడు, పాసాలు, గుజ్జలు, మూలపట్టెలు, వేసి తయారు చెయ్యడం (కో. 15).

మూలవంపుమూలం : ఉ. మూలొంపు-. మూలలేమిగా మూల్లోవేసే మూలం (కో. 45).

మూలవాసం : ఉ. మూలాసం, మూలాసాం, మూలోసం. పర్యా. కిట్టువాసం(2), పెట్న, మూలకిట్టి, మూలదిట్టి వాసం, మూలబొంగు, పెట్నవాసం. మూలంమీదినుంచి మూలలకు వేసే వాసం (కో. 9, 18-20, 22-24, 26, 28, 29, 31-34, 37, 40, 42, 46-48; తె. 2, 7, 11, 12, 14, 15, 17-24, 26, 27, 29-32, 34, 36, 40, 44; రా. 8, 11, 13, 17).

మూలసాలు : కూలకప్పును మూలలపైకు పేర్చేతాడు. చూ. చిత్రం 20.1 (తె. 21).

మూల సంబం : చూ. పర్యా. శంబు. కాష్ఠపద్ధతిలో చెక్కి గృహనిర్మాణానికి ఓంప్రథమంలో ఈశాన్యమూలన పాతే కొయ్య. దీన్ని మంచిరోజున పూజించి పని మొదలు పెడ్తారు. చూ. చిత్రాలు 154.2, 155, 156 (తె.30).

మూల స్తంభం : ముఖ్యమైన స్తంభం (కో. 20).

మూలేటు : (మూల+వేటు) లాడులో తారసరాతినిమూలలనుంచి ఆపకుతూపోవడం (కో. 35).

మూలొత్తుడు : మూలలుగా అతకడం (తె. 34).

మూలొంపరాయి : (మూల+వంపు). వంగిపోయిన రాతి గోడల మూల్లో ఎగువుకోసం పెట్టి అతికివ రాయి (కో. 33).

మూల్రాతు : (మూల+రాతు), చూ.పర్యా. మూలరాయి. గోడలో భాగంగా మూల్లోపెట్టి కట్టుబడిచేసేరాయి (తె. 17, 18, 21-23, 26, 27, 33).

మూస : ఉ. మోస. పర్యా. ఊబు, ఒరవ, కాలిరోత్తె, బూతు, సంట్రింగు, సొట్ట. ఆర్చిలు క్లాబులు, మొదలైన వాటి నిర్మాణానికి పనికివచ్చే తాత్కాలికపు కట్ట. చూ. చిత్రం 77 (కో. 3-5, 8, 9, 14, 18, 19, 21-28,

30_33, 35, 37, 39, 41-47; తె. 1-7, 13, 15, 30, 40; రా. 1, 2, 8, 10, 15, 28, 30, 32).

మూసకట్టు : ఉ. మూసగట్టు. పర్యా. సెంట్రింగు. పోత పోయవలసిన ద్రవ్యానికి ఆకారమిచ్చే తాత్కాలికపు నిర్మాణం. చూ. చిత్రం 228.1 (కో. 32, 37, 38, 45; తె. 21; రా. 2).

మూసకట్టుబడి : పర్యా. సజ్జకట్టుడు. మూసకట్టునహాయంతో బాల్కానీలు మొదలైనవి కట్టడం (కో. 45, 50).

మూసకర్ర : చూ. పర్యా. తస్సు(3). మూసపోటికి నిలిపిన కర్ర. చూ. చిత్రం 77.2 (కో. 25).

మూసతోముపద్ధతి : కావలసిన కొలతల్లో పెదుసుబద్దలు. దగ్గర దగ్గరగా పేర్చి పైనమట్టివేసి గడ్డికప్పాలి. చుట్టూ అముముగోడ ఎట్టాలి. ఈనిర్మాణానికి ఒకమూల నుండుంచి దాని గుండా కాంక్రీటుపోస్తూ ఇనపచువక్కలు కూరాలి. గట్టిపడిన తర్వాత పెదుసుబద్దల చట్రం ఊడదీసే దూలం తయారవుతుంది (కో. 14).

మూసబండ : చూ. పర్యా. మూసరాయి. మూసగావాడేరాయి. చూ. చిత్రం 228.2 (కో. 44).

మూసరాయి : చూ. పర్యా. మూసబండ. మూసగావాడేరాయి (రా. 1).

మెటల్ : (<ఆం. Metal, Mettle). ఉ. మెట్టలు, మెట్ల. చూ. పర్యా. కంకర(రాయి). పునాదులను దిట్ట పరచడం, క్లాబులు పోతపోయడం, రోడ్లువేయటం మొదలైన పనులకు పనికివచ్చే రాతిపుక్కలు. ఇవి గట్టిగా పిండాకారంగా ఉంటాయి (కో. 6, 8, 9, 13, 14, 18, 22, 23, 25, 30, 31, 46; తె. 3).

మెటిక[1] : ఉ. మిటిక. చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి దిగడానికి వీలుగా కట్టిన నిర్మాణం (రా. 7, 14_21).

మెటిక : చూ. పర్యా. ఉబ్బు. రాతిలోఎత్తుగాఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (తె. 18).

మెటికెలగోడ : చూ. పర్యా. మెట్లగోడ. మెట్లపక్కన కట్టిన పొట్టిగోడ (రా. 21).

మెట్టుపు : రాళ్ళను జాలీలు కలపకుండా పాటి చుట్టూకట్టిన [illegible]. చూ. చిత్రం 206.2 (కో. 7).

మెట్ట : (బ. మెట్టలు). చూ. పర్యా. కాంకేటు. కట్టుబడికి కావలసిన రాళ్ళు దొరికే గుట్ట (కో. 1).

మెట్టరాయి : చూ. పర్యా. తెల్లరాయి[4]. ముగ్గువేసుకోడానికి పనికివచ్చే మెత్తనితెల్లనిరాయి (Chalk). భూగర్భంలో చిక్కుకొనిపోయిన గుల్లల సంఘటనవల్ల ఏర్పడిన సున్నపు రాళ్ళనుంచి ఏర్పడిన మెత్తనిరాయి. ఈజాతి రాతిని 'ఊజ్' (*Ooze*) అని సాంకేతికంగా పిలుస్తారు (కో. 17).

మెట్టు : ఉ. మెట్టు. పర్యా. అంచె, చిడీ, దంతె[1], తరం[3], తాప(1), పాంటిక, పావంచు(1), మెటికె[1], మొటువు[1], వంతె, సోపానం. ఎక్కడానికి దిగడానికి వీలుగా కట్టిన నిర్మాణం (కో. 5-9, 11, 13, 16, 18_21, 23, 25, 26, 28, 29, 33_35, 37_39, 41-50; తె. 1_5, 7_11, 13, 15, 19, 37, 38, 40_44; రా. 1_6, 22, 23, 26_32).

మెట్టుబండ : చూ. పర్యా. చిడీరాయి. మెట్టుకట్టడానికి వాడిన రాయి (తె. 37, 41).

మెట్న : (బ. మెట్నాలు). ఉ. మెట్నా. రూ. మిట్న. చూ. పర్యా. మూలమట్టం(1). మూలలు కొలవడానికి తాపీ పనివాళ్ళు వాడే పరికరం. ఆంగ్లంలోని "L" ఆకారంలో చేయబడిన ఇనపబద్దీ. దీని రెండు భుజాలమీద వేళ్ళు గీయబడిఉంటుంది. చూ. చిత్రం 105 (తె. 3_5, 7_10, 12_14, 16_34, 36, 38, 40, 44).

మెట్నక్ చూచు : క్రి. సందుల్లేకుండా సరిచూచు (తె. 24).

మెట్నభవంతు : చూ. పర్యా. మెట్నిల్లు. మూలలు తిప్పికట్టిన ఇల్లు (తె. 25).

మెట్నరౌతు : ఉ. మెట్నారౌతు. చూ. పర్యా. మూలరాయి. గోడలో భాగంగా మూలల్లో పెట్టి కట్టుబడిచేసే రాయి. చూ. చిత్రం 160.4 (తె. 25, 26).

మెట్నవాసం : ఉ. మెట్నోసం. చూ. పర్యా. మూలవాసర. చూలం మీదినుంచి మూలలకువేసే వాసం (తె. 25).

మెట్నార్చి : చూ. పర్యా. ముక్కోణమార్చి. త్రిభుజాకారంలో ఉండే ఆర్చి. చూ. చిత్రం 234 (తె. 12).

మెట్నాపిల్లు : చూ. పర్యా. మెట్నిల్లు. మూలలు తిప్పికట్టిన ఇల్లు (తె. 16).

మెట్నామూల : రెండు రాళ్లు కలిసే మూల (తె. 10).

మెట్నిల్లు : పర్యా. మూలబవంతి, మెట్నబవంతు, మెట్నాపిల్లు. మూలలు తిప్పికట్టిన ఇల్లు (తె. 21, 28).

మెట్లగూడు : చూ. పర్యా. తాపలగూడు. మెట్లకు పంటా, వానా తగలకుండా కప్పులాగా పెట్టిన గూడు(రా. 1).

మెట్లగోడ : పర్యా. మెటికలగోడ. మెట్లపక్కన కట్టిన పొట్టిగోడ (కో. 39; తె. 9).

మెట్లంకి : చూ. పర్యా. కట్టుబురాయి[3]. ఇది సాంకేతికంగా 'గ్రేనైట్-నీస్' (*Granite-gneiss*) అని చెప్పబడే మిశ్రశిల. నిర్మాణద్రవ్యంగా ఇది కొద్దిచోట్ల వాడుకలో ఉన్నది. వివరాలు ఎర్రకంచురాయి, ఎర్రరాయి అనే పదాలవద్ద ఉన్నాయి (కో. 11).

మెట్లంగి[1] : (1) [? <ఆం. Metalling(stone)]. ఉ. మెట్లంకి; మెట్లంగి. చూ. పర్యా. కంకర(రాయి). పునాదులుదిట్టపరచడం, క్లాటులు పోతపోయ్యటం, రోళ్లుపెయ్యటం మొదలైన పనులకుపనికివచ్చే రాతిముక్కలు. ఇవిగట్టిగా పిండాకారంగాఉంటాయి (కో. 5, 8, 9, 11, 13, 19; రా. 8). (2) చూ. పర్యా. కాంకేటు. కట్టుబడికి కావలసిన రాళ్ళుపొరికే గుట్ట (కో. 6).

మెట్లంగి[2] : చూ. పర్యా. కొండ్రాయి[3]. ఇది ఫెల్స్పార్ (చూ. కండెరాయి) ప్రధానంగాఉండి, క్వార్ట్జ్ (చూ. కనికరాయి.) అసలులేకుండానో లేక అత్యల్పంగానోఉన్న ఒకరకం పేలుడురాయి (Igneous rock). ఇది 'మాన్జుల్' (చూ. నాపరాయి) జాతికిచెందినవ శిల. సాధారణంగా నలుపు, ముదురుబూడిదరంగుల్లో దొరుకుతుంది. సాంకేతికంగా దీన్ని 'డోలరైట్' (*Dolerite*) అని పిలుస్తారు. చాలాకఠినంగా, దృఢంగాఉండే ఈరాతిని గృహనిర్మాణానికి, రోళ్లువేయడానికి వాడతారు (కో. 18).

మెట్లచట్టం : ఉ. – సట్టం. మెట్లుకట్టే గోడ (రా. 27).

మెట్లబావి : ఉ. – బాయి. చూ. పర్యా. దిగుడుబావి. నీళ్ల కోసం దిగడానికి మెట్లుపెట్టిన బావి. చూ. చిత్రం 287 (కో. 35; రా. 33).

మెడమ : కప్పుకు చూలాది పడుగా మోపేమట్లు కదలకుండా ఉండటం (కో. 9).

మెత్తిమి : తాపీ పిడి (తె. 25).

మెదుగు[1] : రూ. మెరుగు. పర్యా. కమిమి. చుట్టుపాక గుండలమీద కంపతోగాని బద్దలతోగాని గుండ్రంగా కట్టిన కట్టు (కో. 10, 12).

మెదుగు[2] : క్రి. చూ. పర్యా. అల్లు. పూచు (కో. 15).

మెడాయించు : క్రి. చూ. పర్యా. కుళ్లగించు. పాధనాలతో నేలను తిరగవేయు (కో. 1).

మెడ్డ : పూరిళ్లకు చుట్టు గోడ బదులు కట్టిన పడి (తె. 20).

మెంకె : లంకె (రా. 31).

మెంతె : చూ. ఆపు[2]. తలుపు గాలికి పడకుండా దర్వాజా పై కమ్మికి బిగించిన కొయ్యముక్క (రా. 25).

మెందు[1] : (ది. మెంట్లు). చూ. పర్యా. చెయ్యి. పారెపలకను చుట్టుమ కలిపితూ బిగించే కొయ్యముక్క. చూ. చిత్రం 73.2 (తె. 13, 29, 30).

మెందు[2] : చూ. పర్యా. ఎచ్చు. అధికం (రా. 14).

మెతక : (1) రూ. మెదుపు. చూ. పర్యా. జిజ్జా. మెత్తని నేల. ఈ భాగాన్ని తీసివేసిగాని కట్టడం మొదలుపెట్టరాదు (కో. 33; తె. 20). (2) చూ. రూ. మెలుపు (కో. 39).

మెతకకంచురాయి : తెల్లటి క్వార్ట్జైట్ రాయి. చూ. కంచురాయి (రా. 30).

మెతకరాయి : చూ. పర్యా. ఉచ్చెరాయి. కొద్దిపాటి, సిలికాకణాలు, లోహామ్లజవితం (Iron oxide) మున్నం, బిగుసుమట్టి (Clay) మొదలైనవాటి చేత గట్టిపరచబడిన చిన్నచిన్న క్వార్ట్జ్ (చూ. కనికరాయి) కణాలతో తయారైన ఈరాయి పాంకేతికంగా 'శాండ్‌స్టోన్' (*Sand stone*) అనబడుతుంది. స్వచ్ఛమైన ఈరాతి రకాల్లో క్వార్ట్జ్ సిలికాయి మాత్రమే ఉండగా, మలిన జాతుల్లో ఫెల్స్పార్ (చూ. గుండురాయి) వంటి ఇతర ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవకమంచి ఈరకం

రాయిగా పరిణమించి, తీవ్ర తాపోష్ణపీడనాలవల్ల ఇదే 'క్వార్జైట్' (చూ. ఎర్రరాయి)గా మారుతుంది. ఇళ్ల కట్టు బడికి, రోడ్లు వేయడానికి, నేలమీద పరవడానికి ఈ రాయి వాడబడుతున్నది (కో. 29, 30).

మెతుకు : చూ. రూ. మెతువు(1). (రా. 15, 22).

మెతుకురాయి : దీన్ని 'బొంతురాయి' అనికూడా పిలుస్తారు. చూ. పర్యా. పిండెర్రాయి. మెత్తగాఉండి ఇసక రాలుతూ ఉండేరాయి (రా. 15).

మెతువు : (1) రూ. మెతక(1), మెతుకు, మెదుపు1. పర్యా. జజ్జు(3), మెనుగు, మొదుము, లజ్జు. మెత్తదనం (కో. 42, 45, 48). (2) రూ. మెంటువు2, మొతువు. మెతక, మెత్తని (రా. 8, 13).

మెత్త1 : చూ. పర్యా. సీల(1). గానుగచెక్కం బెనగకుండా బిగించే కొయ్యముక్క (తె. 17).

మెత్త2 : అపుగుకు ఒక అంచున కట్టే ఆనుడు (తె. 36).

మెత్తు : క్రి. చూ. పర్యా. అలుకు. రుద్దు, పూయు (కో. 24, 28; తె. 1, 3, 5, 10, 14, 36; రా. 1, 17–20).

మెత్తుమన్ను : చూ. పర్యా. గిలాపుమన్ను. పూతకు పనికి వచ్చే మట్టి (రా. 28).

మెద : అయిదు పెంకుల వరస (తె. 6).

మెదుగు : క్రి. చూ. పర్యా. చిముడు. మెత్తబడు, చితికి పోవు (తె. 25).

మెదుపు1 : చూ. రూ. మెతువు(1). (తె. 25).

మెదుపు2 : క్రి. చూ. పర్యా. కలుపు. కలిసేటట్లుచేయు (కో. 31).

మెదువు : చూ. రూ. మెతక(1). (తె. 35).

మెనాసకట్టె : చూ. రూ. మన్నేసకట్టె (రా. 3).

మెమగు : చూ. పర్యా. మెతువు(1). మెత్తదనం(తె. 21).

మెంతి : 'మెంటం, మెంతిపి' అవికూడా పిలవబడే చిన్న మొక్క. మెట్టపొలాల్లో ఏటా పాగుచేస్తారు. ఆకు కూర దినుసుగా, గింజలు తాలింపు దినుసుగా వైద్య వస్తువుగా పనికివస్తాయి. Fenugreek, *Trigonella foenum-graecum*, Linn. (తె. 26).

మెరకపాయ : తూముదగ్గర నీళ్లు పారడానికి వీలుగా పెట్టిన కొద్దిపాటి వాటం (కో. 35).

మెరాబా : ఉ. మెరాబీ. రూ.పర్యా. పళ్లార్చి. పక్కభాగాలు వంపులొంపులుగా ఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (కో. 5, 8, 9, 15, 18, 21, 23; తె. 2).

మెరాబారౌను : చూ. పర్యా. ట్రైటోలాదు. వంపు దిరిగిన రెండు అంచులమీద మరోవంపు కమ్మినట్లు కట్టిన ఆర్చి (కో. 8).

మెరుగిసకరాయి : చూ. పర్యా. తెల్రాయి1. భూగర్భం లోని అత్యుష్ణపు నీటిఆవిరికి కొద్దిపాటి ఫ్లూరిన్ (Flourine), 'బోరాన్' (Boron) లు తోడ్పడి గ్రేనైట్‌రాళ్లలోని ఫెల్‌స్పార్‌ను తాకినప్పుడు 'కెయొలినైట్' (Kaolinite) అనే ఖనిజం ఏర్పడుతుంది. ఇట్టి మార్పుపొందిన రాతిని 'కెయొలినైజ్డ్ గ్రేనైట్' (*Kaolinised granite*)అని సాంకేతికంగా పిలుస్తారు. ఈరాయి ఈజాతిది. తెల్లగా మెరిసే మచ్చలుగల మెత్తని బూడిచరంగురాయి ఇది. గ్రేనైట్, ఫెల్‌స్పార్, కెయొలిన్ల గురించిన వివరాలు ఎర్రకంచురాయి, గుండు రాయి, ముగ్గుబిండిరాయి అనే పదాలవద్ద ఉన్నాయి. ఈరాతిని బరంతులు నింపడానికి, పునాదులలోవేసి దిమ్మెస చేయడానికి వాడుతున్నారు (రా. 9).

మెరుక్కుడు : దూలంమీద ఒకదాని పక్కన మరొకటి వచ్చే ట్లు ఎదురెదురు కడియలను పేర్చే విధానం; వాటి కొనల మధ్య సందు (తె. 21).

మెరుగు1 : (1) రూ. మెరుగుపు. పర్యా. నయము, పాలిషు. మెరిసే పూత (కో. 3, 5, 9, 12, 14; తె. 1, 30, 34; రా. 14). (2) చూ. పర్యా. శివార. సున్నపుపూత మీది మెరుగు (కో. 26).

మెరుగు2 : క్రి. మెరయు, మెరిసిపోవు (కో. 8).

మెరుగుడు : చూ. రూ. మెరుగు1(1). (కో. 31).

మెరుగుతాపి : చూ. పర్యా. బిళ్లతాపి. గచ్చును నున్న బరచడానికి పనికివచ్చే చిన్నతాపి. చూ. చిత్రం 84 (కో. 2; రా. 31).

మెరుగుమట్టి : చూ. పర్యా. గిలాపుమన్ను. పూతకు పనికి వచ్చే మట్టి (కో. 15).

మెరుగురాయి : ఉ. మెర్గురాయి. బలపపురాయి. కఠిన శిలల ఉపరితలాన్ని అరగదీసి మెరుగు పెట్టడానికి వాడే 'సానరాయి' లేక 'ఒరపిడిరాయి' (చూ. అరవై నెందిరు రాయి). ఇది తెల్లరంగులో ఉంటుంది (కో. 5, 22, 24, 35; తె. 1).

మెరుగ్గుండు : (మెరుగు+గుండు). చూ. పర్యా. అరవై నెందిరు రాయి. కఠినశిలల ఉపరితలాన్ని అరగదీసి మెరుగుపెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైన పేరు. ఈజాతి శిలను 'సానరాళ్లు' లేక 'ఒరపిడిరాళ్లు' (*Abrasives*) అంటారు. వాటిలో ఒక రకమైన దీన్ని 'ఎమెరీ' (*Emery*) అంటారు. చిన్న చిన్న అణువులు సంఘటితపడి ఏర్పడే ఈ ఖనిజంలో 'మేగ్నటైట్' (చూ. కండెరాయి), 'హేమటైట్' (చూ. ఇనపరాయి) ఖనిజాలతో కలసి 'కోరండం'(*Corundum*, Aluminium oxide = Al_2O_3)అనే ఖనిజం ప్రధాన భాగంగా ఉంటుంది. ఈఖనిజశిలను పొడిచేసి మెరుగుపెట్టడానికి వాడుతారు. దీని వల్ల సాధారణంగా బూడిదరంగు కలిసిన నలుపుగాను, కాఠిన్యం వజ్రం కన్నా కొంచెం తక్కువగాను (= 9) ఉంటాయి. ఎరుపు, పసుపు మొదలైన చిత్రవర్ణాలలో పారదర్శకంగా ఉన్న ఈఖనిజభేదాలను ఆభరణాలలో వాడుతారు. ఉదా : ఇంద్రనీలం (Sapphire) కెంపు(Ruby) మొ. (రా. 1).

మెరుపురాయి : చూ. పర్యా. ఎర్రరాయి[2]. ఇదిసున్నపు మస్టురాయి (Calcerous sedimentary rock). 'సున్నపురాయి' కణాలు తీవ్ర తాపోష్ణ పీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, దిట్టపడి, చక్కని ఆకారంపొంది, ఈ 'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈ రాయి కఠినంగా, చల్లగా, నున్నగా ఉండి బాగా పాలీష్ తీసుకుంటుంది. విగ్రహాలు చెక్కడానికి వాడేరకం (Statuary marble) ఒకటి, పొడలుపొడలుగా మచ్చలుమచ్చలుగా ఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొరంగులో ఉంటి అలంకరణాద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి, మొత్తం మూడు ప్రధానభేదాలు ఈరాళ్లలో ఉన్నాయి. గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. పాదాలుగా నేలమీద పరవడానికి, కొన్ని చోట్ల ఇంటికప్పుకుకూడా ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతోకూడా దీన్ని పిలవటం కద్దు. ఉదా : కరపలండ (తె. 13).

మెలి : చూ. పర్యా. మలుపు[1]. మెలిక (కో. 34).

మెలికముగ్గు : వంపులువంపులుగా ఉండే గీతలతో వేసిన ముగ్గు. చూ. చిత్రం 156.6 (రా.7).

మెలికలకట్టు : పన్న కొయ్యలపై మెలికలువచ్చేట్లు చెక్కిన చెక్కడం (కో. 38).

మెలికి : కొయ్యకు చెక్కిన వంపు (రా. 2).

మెలుగు[1] : చూ. పర్యా. బిర్రుకట్టి. విచ్చిన విలాపు కర్రలు, మెట్లు. కదలకుండా గట్టిగా బిగించి కట్టిన తాడుకు పురిబెట్టి పురి వదులివ్వకుండా తాడు మెలికలో ఇమిడ్చిన కర్రపుల్ల. చూ. చిత్రం 148.4 (తె. 38).

మెలుగు[2] : చూ. రూ. మెసుగు[1] (కో. 16).

మెలుపు : క్రి.చూ. పర్యా. అంపుకొమ. వంచు, వంగువట్లు చేయు (తె. 19).

మెలుము : చూ. రూ. మెల్లి(1). (కో. 47).

మెల్కి : చూ. రూ. మెల్లి(1). తె. 26).

మెల్లా : వీధి వాకిలికి, పింహద్వారానికి మధ్యనున్న స్థలం (కో. 24, 25, 30).

మెల్లి : (1) రూ. మెలుము, మెల్కి, మెల్లె(1). పర్యా. చువ్వ[1] (2), చౌక[1], వల్లి, బరిగ[1]. చూరుకుట్టుకువాడే, మెలిబెట్టిన ఆకు, ఆకుచువ్వ (కో. 44, 48; తె. 17, 18, 21, 23, 25; రా. 8, 9, 13). (2) చూ. రూ. మెల్లె (2) (తె. 34; రా. 9).

మెలె : (1) చూ. రూ. మెల్లి(1). (కో. 29, 46; తె. 36). (2) రూ. మెల్లి(2). మట్టినుంచి చిల్చిన ముక్క– (కో. 40; తె. 41).

మెసులు : క్రి. చూ. పర్యా. తిక్కు–(2). తిప్పగు (కో. 10).

మేకు : (1) చూ. పర్యా. చీల1. మొనగల ఇనప లేక కొయ్యముక్క– (కో. 2, 3, 7–9, 12, 13, 18,21, 24–26, 32, 34, 37, 38, 41, 47; తె. 1, 2, 5, 28; రా. 4, 9, 21, 22, 30). (2) చూ. పర్యా. సీల(1). గానుగ చక్రం జెనిగకుండా బిగించే కొయ్య ముక్క– (తె. 8). (3) చూ. పర్యా. మొల1(1). తికిటీ కాలికింద నాటిన ఇనప ముక్క– (తె. 17).

మేగు : క్రి. చూ. పర్యా. అలుకు. రుద్దు, పూయు (కో. 15, 20, 23, 25; తె. 2, 8, 29).

మేగుడు : చూ. పర్యా. గిలాబా. గోడమీద సున్నం మొదలైనవాటి పూత (తె. 24).

మేటి : చూ. పర్యా. నడిమికొమిరి. వెన్నుగాడిని మోసే కొమర (తె. 11).

మేటిసాంచె : తొలిసారిగా కళ్ళంలో మట్టిపేర్చి సాంచెలోకి సర్దేవాడు, సాంచె మేటి (తె. 3).

మేటు : రాతి కింద పోటీ పెట్టిన కొయ్యముక్క– (తె.16).

మేడ : ఉ. మేడి, మైడ, పర్యా. బంగాళా (1), మాడి1 (1), మాలె. అంతస్తుగల ఇల్లు. చూ. చిత్రం 26 (కో. 1, 5, 6, 8, 9, 13, 14, 22, 23, 26, 28, 30, 41, 43, 45, 46, 50; తె. 2; రా. 1, 6, 28, 30).

మేడిమండలం : ఏనుగుముడి (రా. 27).

మేడిమలక : కర్రలు కట్టేప్పుడు వేసే మెలిక (తె. 29).

మేడియేట : ఇంటి పైఅంతస్తు కట్టేటప్పుడు ఇచ్చే ఐలి (రా. 30).

మేదరమమ్మ : చూ. పర్యా. ఎర్రదోరమమ్మ. ఇటిక తయారీకి మంకిపిండి చేసే మట్టి (తె. 30).

మేదరమిట్రాయి : (మేదరిమిట్ట+రాయి). గుంటూరు జిల్లా ఒంగోలు సమీపంలోని మేదరమిట్ట ప్రాంతంనుంచి వచ్చే చలవరాయి (చూ. ఎర్రరాయి: Marble). దీనివన్నె నలుపు (కో. 41).

మేదరికట్టె : చూ. పర్యా. ఎదుపు. నిర్మాణద్రవ్యంగా సర్వసాధారణంగా వాడుకలో ఉన్న తృణ విశేషం. స్థలబలాన్ని బట్టి రమారమి 60–70 అడుగుల ఎత్తు వరకూ పొదగా పెరుగుతుంది. కణుపుల వద్దగా కొన్ని రకాల ముళ్లుంటాయి. జాతి భేదాన్నిబట్టి బోలుగా ఉండే భాగం ఎక్కువతక్కువతో ఉంటుంది. కణుపుల దగ్గర దొరికే గింజలను పేదలు తింటారు. ఈజాతిలో 'సాదనం (చూ. కంక, ముల్లెం(చూ. ముల్లంపిముం), కణాదిబొంగు, జాదివెదురు (*Dendrocalamus hamiltonii*, Man) మొదలైన రకాలున్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు (తె. 29, 41).

మేదరిత్తట్ట : చూ. పర్యా. ఉప్పరిత్తట్ట. మట్టిమోతకు పనికి వచ్చే తట్ట (తె. 4).

మేదరితడక : ఉ. మేదర–. పర్యా. తలుపుతడక. ఎదుపు బద్దలతో అల్లిన తడికె (కో. 29, 30; తె. 29, 40).

మేదరిబద్ద : చూ. పర్యా. ఎదుపు. నిర్మాణద్రవ్యంగా సర్వసాధారణంగా వాడుకలో ఉన్న తృణశేషం. స్థలబలాన్ని బట్టి రమారమి 60–70 అడుగుల ఎత్తు వరకు పొదగా పెరుగుతుంది. కణుపుల దగ్గర కొన్ని రకాల ముళ్లు ఉంటాయి. జాతిభేదాన్నిబట్టి బోలుగా ఉండే భాగం ఎక్కువతక్కువలతో ఉంటుంది. కణుపుల దగ్గర దొరికే గింజలను పేదలు తింటారు. ఈజాతిలో సాదనం (చూ. కంక, ముల్లెం (చూ. ముల్లంపిముం), కణాది బొంగు, జాది వెదురు (*Dendrocalamus hamiltonii*, Man). మొదలైన రకాలున్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు (తె. 3).

మేనత : మెడ్డువు, పదును (తె. 27).

మేపు : మేత (రా. 14).

మేరవ : రూ. మేరువు2. చూ. పర్యా. గోవ1. ఎత్తుగా ఉండే గోడలను కట్టడానికి వాటి పక్కనే కట్టిన తాత్కాలిక నిర్మాణం. ఒకవైపున నేలలో పాతిన కర్రలను రెండోవైపున కట్టుతున్న గోడలో పెట్టిన కన్నాలను, కలుపుతూ అడ్డికర్రలు వేసి వీన్ని నిర్మిస్తారు. వీనిపై పనివాడు నిలవడానికి, సామగ్రిని పేర్చుకోడానికి వీలుగా పెదుపు గడెలను వేస్తారు. పని పూర్తికాగానే వీన్ని విప్పివేసి గోడలోని రంధ్రాలను పూడుస్తారు. చూ. చిత్రం 76 (రా. 8).

మేరువ : మిట్ట. మిద్రు (తె. 6).

మేరువు1 : చూ. పర్యా. బరంతి. పునాది గోడల మధ్య నున్న మట్టితో నింపవలసిన గుంట. చూ. చిత్రం168.2 (కో. 31).

మేరువు2 : చూ. రూ. మేరవ (రా. 15).

మేరువు3 : చూ. రూ. నపోటు2. బిట్టీ గోడలు పక్కకు వాలిపోకుండా పోటీకి కట్టిన చిన్నగోడ. వీన్ని 'తరం' అనికూడా పిలుస్తారు. చూ. చిత్రాలు 59.6, 69.5 (తె. 41).

మేల్ : చూ. పర్యా. అంతస్తు. ఇంటిపైన వేసిన ఇల్లు (కో. 26; తె. 44; రా. 24).

మేలాటం : (మేలు + వాటం). చూ. పర్యా. కోరాటం. ఎక్కువ వాలుగాఉన్న ఆపుకప్పు. చూ. చిత్రం 272 (రా. 17).

మేలుగాల్పు : చూ. పర్యా. ఎర్రగాల్పు. ఇటిక మొదలై నవి సరిగా కాలడం (తె. 20).

మేలుగుజ్జు : ఉ. మేల్గుజ్జు. చూ. పర్యా. కొమరగుజ్జు. వెనుగాడిని మోసే పెద్దగుజ్జు. చూ. చిత్రం 248.5 (కో. 42, 43, 48).

మేలుత్తరాసి : చూ. పర్యా. పైవుత్తరాసి. ఉత్తరాసి కమ్మి మీద వేసే మరో కమ్మి (తె. 37).

మేలుదూలం : ఉ. మేల్దూలం. చూ. పర్యా. పిల్లదూలాం1. దూలానికి సమాంతరంగా గుజ్జులమీద వేసే దూలం (కో. 27, 30, 31, 34, 37, 38, 41_50; తె. 6_12; రా. 1).

మేలుపట్టె : చూ. పర్యా. గడలపట్టె. కిటికీపై చూరుగా కుంచిపై పెక్కువపుటిగల కొయ్యపలక (రా. 21).

మేలుముద్ర : ఉ. మేల్_, మేలి_. పర్యా. చూపమరం, మేలువాటు1. పుట్టిలను వేయడానికి పీట కలిపి రాళ్ళపై పుట్టి ముద్ద (కో. 36; తె. 7_9, 21, 30, 36, 38, 40-43).

మేలువాటు1 : చూ. పర్యా. బోలుముద్ద. పుట్టిలను వేయడానికి పీట కలిపి రాళ్ళపై పుట్టిముద్ద (రా. 16,22).

మేలువాటు2 : చూ. పర్యా. కోరాటం ఎక్కువ వాలుగా ఉన్న ఆపుకప్పు. చూ. చిత్రం 272 (రా. 20).

మేల్మాడి : పర్యా. మేల్మాలె, మేల్మిద్దె. ఒకటికన్నా ఎక్కువ అంతస్తులున్న ఇల్లు (రా. 24).

మేల్మాలు : చూ. పర్యా. ఆరతస్తు. ఇంటి పైవేసిన ఇల్లు (తె. 41, 42).

మేల్మాలె : చూ. పర్యా. మేల్మాడి. ఒకటికన్నా ఎక్కువ అంతస్తులున్న ఇల్లు (తె. 41).

మేల్మిద్దె : చూ. పర్యా. మేల్మాడి. ఒకటికన్నా ఎక్కువ అంతస్తులున్న ఇల్లు (తె. 44).

మేస్త్రి : (<ఆం. Maestro). ఉ. మేస్త్రి. (బ.మేస్త్రీలు, మేస్త్రీలా). పనివాళ్ళలో పెద్ద, పెద్దపనివాడు (కో. 1, 4_6, 8_10, 13, 14, 17_23, 25, 26, 28-33, 37, 38, 41, 42, 48, 50; తె. 1_7, 10, 12,13, 15, 19, 24, 26, 28, 29, 34_36, 40, 42, 43; రా. 1, 3, 17, 31).

మైకట్టుమామ : దండి ఇటుకుమీద పక్కపాళ్ళ మధ్యగా అమర్చబడిన లావాటి దుంగ (రా. 4).

మైకారాయి : చూ. పర్యా. అభ్రకంరాయి2. కొన్ని రమ్యాల్లో పారదర్శకంగాను కొన్ని తక్కువ్యంగాను ఉండే ఈ పొరలరాయి తెలుపు, పచ్చపు, పసుపుపచ్చ, ఆకుపచ్చ, గోధుమ, రంగుల్లో దొరుకుతుంది. పొటాషియం, అల్యూమినియం సిలికాల కలయికవల్ల ఏర్పడిన ఈ మిశ్రశిలను (Metamorphic rock) పొంకేతికంగా మైకా, మస్కొవైట్ (*Mica, Muscovite*, Co-

mmon Mica, Potash mica, Muscovy glass) మొదలైన పేర్లతో పిలుస్తారు. ఇంటికప్పులకు వాడే సామగ్రిలో, కృత్రిమరత్న నిర్మాణంలో, రబ్బరు పైర్ల తయారీలో, విద్యుత్పరిశ్రమలో దీన్ని వాడుతుంటారు. అనేక పరిశ్రమల్లో గాజుకు బదులు దీన్ని ఉపయోగిస్తారు (కో. 48).

మైకు : క్రి. చూ. పర్యా. గోకు. గీడు. గీకు (రా. 17).

మైదానం[1] : చూ. పర్యా. కల్లం. బట్టీల దగ్గరున్న చదును చేసిన నేల (తె. 29).

మైదానం[2] : చూ. పర్యా. పళ్లెం. బావికి చుట్టూ కట్టిన అరుగు. చూ. చిత్రం 291.1 (రా. 8).

మైనంమెరుగు : మైనంలో పెట్టే మెరుగు (తె. 1).

మైపుల్ల : చూ. పర్యా. చువ్వ[3]. సన్నగా పొడుగ్గా ఉండే కొయ్యబద్ద. రాతిలో జంపరుతో తొలిచిన కన్నంనుంచి మట్టి తోడడానికి వాడేది (తె. 13)

మైపెల : (బ. మైనెల్లు). ఇంటి చుట్టూకట్టే దడి (కో.6).

మొకంకొట్టు : క్రి. పర్యా. మొకమాయిచేయు. రాతిని అన్నివైపులా సమంగా చెక్కి నున్నబరుచు(తె.8–11).

మొకంచేయు : క్రి. (రాతిని) నున్నగా చెక్కు (తె. 5).

మొకమాయిచేయు : క్రి. చూ. పర్యా. మొకంకొట్టు. రాతివి అన్నివైపులా సమంగా చెక్కి నున్నబరుచు (రా. 22).

మొకంరాయి : ఉ. మొకరాయి, మొకంరాయి. చూ.పర్యా. ఒంటిముఖంరాయి. ఒకవైపు చదునుగా నున్నగా చెక్కబడివ రాయి. చూ. చిత్రం 160.8 (తె. 10, 28, 30, 39; రా. 15–17, 20).

మొకరం[1] : ఉ. మకరం, ముకరం, ముఖరం. రూ. మొగరం[1]. కొయ్యతో చేసివ లావుపాటి స్తంభం. చూ. చిత్రాలు 17.1, 221 (కో. 22–24, 27, 28, 34, 38, 49; తె. 1, 2, 8–11, 35, 39; రా. 32).

మొకరంరాయి : చూ. పర్యా. గుమ్మరాయి. గ్రామాలకు

చివర, పొలాలకు, స్థలాలకు, వీధులకు మధ్య హద్దులను సూచిస్తూ పాతిపెట్టిన రాయి (తె. 24).

మొకరంరాయి : చూ. పర్యా. కుర్చీరాయి. రాలికూచాలపు స్తంభాలకు అడుగుభాగంలో మోపుకింద ఉంచబడిన గుంటగల బండరాయి. ఈరాలిగుంటలోనే కూచం లేక స్తంభం నిలిచి ఉంటుంది. చూ. చిత్రం 221.7 (తె.28)

మొకిరి : (బ. మొకిర్లు). చివర (కో. 41, 43).

మొకుజిల్ల : చూ. పర్యా. ముక్కరచీల. జింటనొగలను కొడిముందు కలపడానికి బిగించిన ఇనపరేకు. చూ.చిత్రం 75.11 (రా. 24).

మొక్కం : 'ముక్కుడి, మొక్కవేప' అనికూడా పిలవబడే ఒకరకం చెట్టు. కంప కంచెకు పనికివస్తుంది. *Schroebera swientenoides*, Lush. (తె. 4).

మొక్కు[1] : ఉ. మక్కు. చూ. పర్యా. తుంపు[1](1).కొయ్య ముక్క (కో. 18, 40).

మొక్కు[2] : మెరక, పెచ్చు (రా. 5).

మొక్కురాయి : చూ. పర్యా. అబ్బుగుల్ల. ఉష్ణ దేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలిపొరల్లోఉన్న సుద్ద నీరు ఉపరితలానికివచ్చి, ఆతర్వాత బెట్టగాఉండే దీర్ఘ కాలంలో ఎండి, భూమి పైపొరను దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా, గుల్లగుల్లగాఉండి ఇసుముతో, సుద్దతో కలిసిఉంటుంది. దీన్ని సాంకేతికంగా'కేల్సైట్, కంకర్' (*Calcite, Kankar*)అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారుచేస్తారు. తీవ్ర తాపోష్ణపీడనాదులవల్ల కాలక్రమాన ఇదే 'సున్నపురాయి' (Lime stone)గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (రా. 28).

మొక్కొర : చూ. పర్యా. గుర్రం. పోలుగర్రకు కాడికట్టే వైపు అడుగునవేసిన కొయ్యముక్క (తె. 21).

మొక్కొరకణి : చూ.పర్యా. ముక్కరచీల. జింటనొగలను కాడి ముందు కలవడానికి బిగించిన ఇనపమేకు. చూ. చిత్రం 75.11 (తె. 21).

మొఖం : ఆములో పేర్చిన ఇటికలోని కనపడే భాగం (కో. 20).

మొఖంరౌతు : ఉ.ముకంరౌతు, మొకమురౌతు. చూ.పర్యా. ఒంటిమొఖందాయి. ఒకవైపున చదునుగా, సున్నగా చెక్కబడిన రాయి. చూ. చిత్రం 160.8 (తె. 13,29, 30,32).

మొగరప్పీట : ఉ. మొగరాప్పీట. చూ. పర్యా. బోదె1. కొయ్య స్తంభాలమీద నిలిపే చెక్కిన కొయ్యదిమ్మ. చూ. చిత్రం 221.1 (కో.50; తె. 19, 20, 26,27).

మొగరం1 : ఉ. మగరం, ముగరం. చూ.రూ. మొకరం1 (కో. 29-31, 36; తె. 3-7, 12, 14-18,20-32, 44; రా. 31).

మొగరం2 : చూ.పర్యా. గానిగకట్టె. గానుగరాతిని తగిలించే కొయ్యదూలం. చూ. చిత్రం 54.2 (తె. 21).

మొగరాలపీట : చూ.పర్యా. బోదె1. కొయ్య స్తంభాలమీద నిలిపే చెక్కిన కొయ్యదిమ్మ. చూ. చిత్రం 221.1 (తె. 25).

మొగలి: రూ.మొగిలి. రమారమి 25 అడుగుల ఎత్తుదాకా గుబురుగా పొదగా పెరిగే కంచె మొక్క. పొడుగాటి ఆకుల అంచుల్లో ముళ్ళు, సువాసనగల పూలు. ఆకుల నుంచి తీసిన నార తడిసినప్పుడు మంచి దిలంగాఉంటుంది. వీటి కొమ్మలు నీటిలో నానవలసిన సాధనాల తయారీకి ప్రశస్తం. Caldera, The Screw pine or Mangrove, *Pandanus odoratissimus*, Man., Sank., *P. fascicularis or tectorius*, Man., *Mandanus odoratissimus* , Roxb. (కో. 7).

మొగిలిపొట్ట : 16 పిక్కలతో ఇద్దరాడే ఆట (కో. 7).

మొగసాల : ఉ.మగ-.చూ.పర్యా.పంచ. ఇంటిముందున్న కప్పువేసిన అరుగు. చూ. చిత్రం 17.3 (తె. 8; రా. 13).

మొగికమ్మ : మొవ్వాకు (తె. 29).

మొగిలి : చూ. రూ. మొగలి (కో. 1; రా. 2, 6).

మొగిలిపెంక : గూవలో కింద కొంతభాగం 'Λ' ఆకారంలో కోవివేసిన పెంకు (తె.31).

మొగిలిమొందం : పర్యా. మొగిలిపాటి. మొగలిచెట్టు వేరుతో తయారుచేసిన దుంచె (రా. 6).

మొగిలిరాడ : చూ. పర్యా. మొగిలిమొందం. మొగిలిచెట్టు వేరుతో తయారుచేసిన దుంచె (రా.2).

మొగ : చూ. పర్యా. టకోరా. తులసికోట వైఅంచున అందానికి కట్టబడిన ఆకువంటి నిర్మాణం. చూ. చిత్రం 298.1 (కో. 19).

మొగకమాను : చూ. పర్యా. తపలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగాఉంటే, వైచివర మొనదేలిఉంటే ఆర్చి. చూ. చిత్రం 232 (రా. 25).

మొగగూడు : చూ. పర్యా. రవ్వాపులగూడు. గుమ్మటం ఆకారంలోఉన్న గూడు. చూ. చిత్రం 214 (రా. 25).

మొగలపట్టె : చూ.పర్యా. గబరపెట్టె. కిటికీమీది చూపుగా వంచిన చెక్కడపు పనిగల కొయ్యపలక (రా. 25).

మొటిక : (1) రూ. మొటిం, మొటిమ (2). చూ. పర్యా. తల1(1). గువపంలోని పదుములేని కొన (రా. 10). (2) కావడిమట్ట జారిపోకుండా దిద్దుకు చివర్లఉంచిన బుడిపె (కో. 46).

మొటిం : (ది. మొక్కెలు). చూ. రూ. మొటిక(1). (కో. 37).

మొటిమ1 : (1) ఉ. మొటిం. చూ. పర్యా. తల1(1). గడ్డ పలుగులోని మొద్దుపైపు (కో. 37; రా. 8). (2) చూ. రూ. మొటిక. (2). (తె. 16).

మొటిమ2 : ఉ. మొటిం. రూ. మొటుం. చూ. పర్యా. మొవ1(1). గడ్డపలుగు పదునైన అంచు (తె. 16, 19).

మొటిమి : (ది. మొచ్చెలు) చూ.పర్యా. ఉబ్బు. రాతిలో ఎత్తుగాఉన్న భాగం. చూ. చిత్రం 45.1 (తె. 16,22).

మొటింపక్క : చూ.పర్యా. గుద్ద. గూవచివరి వెడల్పాటి భాగం. చూ. చిత్రం 86.1 (కో. 50).

మొటుం : చూ. రూ. మొటిమ2 (రా. 8, 12).

మొటువ1 : చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి, దిగడానికి వీలుగాకట్టిన నిర్మాణం (రా. 8, 13).

మొటువు2 : చూ. రూ. మెటువు(2) (రా. 7).

మొటువురాయి : చూ. పర్యా. నల్లరాతిరాయి. నారగా, అణుఘటితంగా,బండలుగా, చాలారకాల్లోనూరికే ఈఖనిజ శిలను సాంకేతికంగా 'సర్పెంటీన్' (*Serpentine*) అని పిలుస్తారు. ఇది లేతచిలకపచ్చ రంగునుంచి చాదాపు నల్లగాఉంటే చాలాచాయల్లో సాధారణంగా, ఎఱుపు, పసుపుపచ్చ, గోదుమరంగుల్లో కొన్ని సమయాల్లోను, లభిస్తుంది. బండలు బండలుగా దొరికే ఈరాతి రకాల్లో తఱచుగా తెలుపు, ఎఱుపు, నలుపు మచ్చలుగాని చారలు గాని ఉంటాయి. తెల్లగానో, ఆకుపచ్చ, గోదుమరంగు నీడల్లోనోఉండే 'రాతినార' (Asbestos) ఈరాతి పొరలమధ్య దొరుకుతుంది. ఇళ్ల కట్టుబడికి, లోపలి భాగాలను అలంకరించడానికేగాక పాత్రలు, చిమ్నీలు తయారుచేయడానికిగూడా కత్తితో తెగే ఈ మెత్తని రాతిని ఉపయోగిస్తున్నారు. కేవలం వర్ణభేదాలనుబట్టి మాత్రమే ఈరాతి భిన్న నామధేయాలు ఒకే ప్రాంతంలో వచ్చాయి (రా. 8).

మొట్టి : చూ. పర్యా. టక్కాసి, గేటుకు మధ్య రెక్కలు ఆనడానికి వీలుగా పాతిన కొయ్య లేక రాతి దిమ్మ (తె. 21).

మొట్టికాయలముగ్గు : పర్యా. గుద్దుముగ్గు. పిచికిట్లో ముగ్గు పోసుకొని పక్కింటి కొమ్ములూ వేసే ముగ్గు (కో.26).

మొట్టు : చూ. పర్యా. మగులు. ప్రహరీ గోడమీద ఆవు, మట్టి, రాయి మొదలైన వాటితో రక్షణకోసం గోడకంటె వెడల్పుగా పెట్టిన కప్పు. చూ.చిత్రాలు 284,2,285.3, 286.5 (రా. 6).

మొండు : పెండరి వాసాలమీది అడ్డకర్రలు కదలకుండా బిగించిన కొయ్యమేకు (తె. 41).

మొండేరు : చూ. పర్యా. చూరుపట్టి. చూరుపెంట కప్పు మీద వేసే సున్నపు పట్టి. చూ. చిత్రం 16.3 (తె. 18).

మొకువు : చూ.రూ. మెటువు(2) (రా. 10).

మొత్త1 : (1) దర్వాజా పెద్దని చోటునుంచి గోడ అంచు వరకుగల భాగం. చూ. చిత్రం 10.7 (కో. 25; తె.3, 14;రా.27). (2)ఒంగుని గుచ్చెపెకు పెట్టిన తలుపుల్లేని ద్వారబంధం (కో. 30). (3) పర్యా. పొదిగట్టు(2). దర్వాజా పక్కనున్న గోడ భాగం (కో. 34).

మొత్త2 : కొబ్బరిమట్ట మొదలు (కో. 20).

మొత్తగూడు : చూ.పర్యా. పంచగూడు. దర్వాజా పక్కన ఉన్న గూడు (రా. 15, 25).

మొత్తబండ : చూ. పర్యా. గేడిబండ(1). ద్వారబంధపు నిలువుకమ్మికి గోడకూ మధ్యలో బిగించిన రాయి (కో. 39).

మొత్తు : ఇటిక బట్టీ పై పక్కభాగం. చూ. చిత్రం 60.2 (తె. 21).

మొత్తుకరిణె : చూ. పర్యా. కొడకర్ణి. డిజైన్‌పనికి వాడే చిన్న కరిణి (రా. 2).

మొదం : (బ. మొదాలు). చూ. పర్యా. పెంటి. ఆడగొడ్డు (కో. 1).

మొదలు : గడ్డిని కోసినవైపు (రా. 1).

మొదిమై : 'బొద్ద, బొజ్జ, మొదవ' అనికూడా పిలవబడే ఒకరకం గడ్డి. కప్పుకు పనికివస్తుంది. *Imperata cylindrica* or *Saccharum cylindricum*, Sank. (తె. 41, 42).

మొదుము : (1) రూ. మదుము. చూ.పర్యా. బిజ్జు. మెత్తని నేల. ఈ భాగాన్ని తీసివేసిగాని కట్టడం మొదలుపెట్టరాదు (తె.10,39; రా.16,17). (2) చూ.పర్యా.మెతువు(1). మెత్తదనం (తె. 9, 39).

మొదెం : చీపురుపుల్ల (తె. 35).

మొద్దు1 : చూ. పర్యా. మాను(1). లావాటి చెట్టుమొదలు (కో. 9,27,30,31,33,37,38,46; తె. 9; రా. 10, 23).

మొద్దు2 : పర్యా. కుళమొద్దు, కూటిమొద్దు, గుంజ2, గూటం1(1), దింపు4, దిమ్మ1(1), దుంగ, దుస్సె, పాతుకొయ్య, మొలగుంజ, రోటిదుక్క. గానిగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ.చిత్రం 54.4 (కో. 28, 30, 35, 39; తె.3_5,

9, 14, 17, 19, 29, 32_34, 36, 42; రా. 25, 32).

మొద్దు3 : చూ. పర్యా. చెవు(కట్టు)3. గోడలో బిగించే దర్వాజా కమ్మి. చూ. చిత్రం 173.1 (తె. 41)

మొద్దు4 : చూ.పర్యా. కొయ్యతుంపు.అచ్చుగా వాడే కొయ్య దుంప (తె. 34).

మొద్దు5 : చూ. పర్యా. తనాబీ. కొయ్యదూలం (రా.22).

మొద్దుతాపి : ఉ. మొద్దాపి. చూ. పర్యా. ఎడతాపీ. కట్టుబడిలో వాడే మందపాటి రేకుగల కొంచెం పెద్దవైజా తాపీ. చూ. చిత్రం 90 (తె. 5, 16, 36).

మొద్దుమేకు : డంగు మొద్దుమీద నాటిన మేకు (తె. 7).

మొన1 : (1) పర్యా. మూతి4, మొటిమ2. గడ్డపలుగు పదునైన అంచు (కో. 33, 34, 37, 43, 48; తె. 27, 34; రా. 8). (2) పర్యా. సూది1(1). చూరుకట్టు బద్ద చివరి వదునైన అంచు. చూ. చిత్రం 122.2 (రా. 1, 5, 6). (3) కొడవలి చివరగల పదునైన అంచు (రా. 2, 10). (4) పర్యా. అయిదారు, ఇలాసం. మేకులోని పదునైన అంచు (కో. 23). (5) శెవాల రేకు కొన (కో. 48).

మొన2 : చూ. రూ. మొల2 (తె. 3, 5, 43).

మొనక : చూ. పర్యా. బాడు2. పేప్పులోని వరస (రా.1).

మొనరాయికట్టుబడి : చూ. పర్యా. కాశిరాయికట్టుబడి. చెక్కని రాళ్లతో కట్టే పద్ధతి. చూ. చిత్రం 164 (రా. 7)

మొనులి : (మొన+ఉలి). రాతిమీద నగ్షా ప్రకారం లైను కొట్టడానికి వాడే ఉలి (తె. 25).

మొరం : (1) ఉ. మరుం, మొఱుం. విణ. మొరప. రూ. మొరవు, మొరస. పర్యా. కంకర, గులక, గుల్ల1(2). సన్న గులకనేల. కట్టుబడిలో వాతకానికి పనికిరానిది (కో. 31, 35, 36, 39, 42-45, 47, 48; తె. 4_6, 8_12, 14-19, 21_26, 28_34, 36_37, 39, 41; రా. 3, 6_8, 11, 14, 16). (2) ఉ. మొఱం, మొర్సు, మొఱ్సు. చూ రూ. మొఱం(1) (కో. 30, 38; తె. 3, 7, 42; రా. 28)

మొరసరాయి1 : చూ. పర్యా. ఎ[illegible] పాంకేతికంగా 'సున్నపురాయి' (*Calcite*, C[illegible]m spar, Carbonate of lime, Limestone = $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో, విస్తృతంగా దొరుకుతుంది. భూగర్భంలో విక్షిప్తమైన జీవరాశుల శిథిల శరీరభాగాల్లోని 'కైల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల ఈరకం రాయిగా మొదట మారి తర్వాత దీని కణాయస్ఫటికీకరింపబడి,' చలవరాయి ' (Marble = చూ. ఎర్ర రాయి)గా మారుతుంది. రకరకాలుగా ఉండే ఈరాయి శుద్ధత, స్వభావ లక్షణాలను బట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాల్షియం సగం మాత్రమే (= 3) కేల్షియున్నది. జిగటగాడుంటే రకాలను కాల్చి సిమెంటును, గుల్లగాడుంటే రకాలను కాల్చి సున్నాన్ని తయారుచేస్తారు. పరిశుద్ధమైన ఈరాతి రకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు, మొదలైనవాటి తయారీలో పనికివస్తాయి. ఇది శుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇనుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోదుమరంగు, ఆకుపచ్చ, వీలును మొదలైన రంగుల్లోను దొరుకుతుంది. ఈశిలాజాతికి చెందిన చాలా రకాలు ఇళ్లు కట్టడంలోను, రోడ్లు వేయడంలోను అలంకరణ సామగ్రిగాను ఎక్కువగా వాడుకలోకొచ్చాయి. సుద్ద, సున్నం, ఈరాతి జాతికి చెందినవే (కో. 40; రా. 1).

మొరసరాయి2 : ఉ. మరసరాయి. చూ.పర్యా. అబ్బుగుల్ల. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలి పొరల్లో ఉన్న సుద్దనీరు ఉపరితలానికివచ్చి, ఆతర్వాత బెట్టగా ఉండే దీర్ఘకాలంలో ఎండి, భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దముద్దగా, ముడిముడిగా, గుల్లగుల్లగాఉండి ఇసుము, సుద్దతో కలిసి ఉంటుంది. దీన్ని సాంకేతికంగా 'కేల్సైట్ కంకర్' *(Calcite,Kankar)* అంటారు. దీన్ని కాల్చి సున్నం తయారు చేస్తారు. తీవ్ర తాపోష్ణపీడనాదులవల్ల కాలక్రమాన ఇదే 'సున్నపురాయి'(Lime stone)గా మారి నిర్మాణద్రవ్యంగా ఉపయోగపడుతుంది (కో. 40; రా. 14, 28).

మొరీసుపార : దీన్నే 'రంగంపార' అనికూడా పిలుస్తారు. చూ. పర్యా. చెవాల. పొడుగాటి కామగల ఒకరకం పార. మట్టి తవ్వకానికి, గుల్లగాఉన్న నేలను ఎత్తి పోయడానికి పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 135 (కో. 2).

మొర్రేయు : క్రి.(1) రూ.ఒర్రేయు.చూ.పర్యా.కుళ్లగింపు. సాధనాలతో నేలను తిరగవేయు (తె. 19). (2) చూ. పర్యా. చివ్వు. చెక్కు (తె. 34)

మొల1 : (1) చూ. పర్యా. చీల1. మొనగల ఇనప లేక కొయ్యాముక్క (తె. 4; 14, 28–31, 36–38, 40). (2) పర్యా. మేకు(3). తికిటీ కాలికింద నాటిన ఇనప ముక్క (తె. 18, 26, 27, 33). (3) సాలకు మధ్య నుంచే కర్రమేకు (తె. 3). (4) చూ. పర్యా. సీల(2). కొయ్యతో చేసిన మేకు (తె. 18). (5) చూ. పర్యా. గుబ్బ1(1). గందప్పచెలమీద బలానికి,అందానికి నాటిన గుండ్రటి మేకు. చూ. చిత్రం 176.7 (తె. 27).

మొల2 : ఉ. మల, ముల. రూ. మొన. రాతిని చీల్చడానికి, చెక్కడానికి పనివచ్చే పరికరం. చూ. చిత్రాలు 111, 112 (తె. 16, 19–22, 26, 32, 35; రా. 5–8, 13, 14, 24, 28).

మొల3 : (1) చూ. పర్యా. బొడ్డు1(2). సాలె పలకకు పరిగాకర్రమధ్యలో ఉండే ఉబ్బెత్తు భాగం (తె. 10, 29, 30; రా. 21). (2) చూ. పర్యా. సాలెపలక. సాలె లోని ఇరుసువంటి భాగం. చూ. చిత్రం 73.3(కో.44).

మొల4 : చూ. పర్యా. బర్మ. తొలిచిన సన్నటిరంధ్రం (కో. 7).

మొలక : పదునైన, మొనదేలిన (రా. 7).

మొలగుంజ : చూ. పర్యా. మొద్దు2. గానిగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ. చిత్రం 54.4 (తె. 18).

మొలతాడు కెవారం : చూ. పర్యా. చుట్టుకెవారం. పరిధి (కో. 32).

మొలతాడుపెండి : చూ. పర్యా. గుండుపెండి. గుండ్రంగా అల్లిన పెండె. చూ. చిత్రం 6.4 (కో.11; తె.44).

మొలికి : చూ. పర్యా. కంచీ2. గానుగమొద్దు మధ్యనాటిన మేకు. చూ. చిత్రం 54.3 (కో. 37).

మొలుచు : క్రి. ఉ. మొలుసు, మొల్చు. చూ. రూ.మలుచు (రా. 13, 22, 28, 29).

మొలుపు : క్రి. చూ. పర్యా. మలుచు, (రాతిని)చెక్కు (రా. 14).

మొలుము : చూ. పర్యా. అబ్బు. రాతిలోని గుండ్రంగా ఉండే పెచ్చు (కో. 37).

మొల్ల : చూ. పర్యా. తొక్కెం1(1). గద్దగోరును తగిలించే వలయం. చూ. చిత్రం 208.1 (కో. 7).

మొసలు : గోడలోకిపోయే దూలపు చివర (కో. 15).

మోకు : (1) పర్యా. కన్నె(1), చెరుగు1, తలుగు2, పగ్గం(2), పలుపు(2). నారతో పేనిన లావుపాటి తాడు (కో. 13, 16, 27, 28, 31, 32; తె. 16, 38, 39; రా. 7–9, 12, 24, 27). (2) పర్యా. తాడు(2). పగ్గం(3). పలుపు (3). గానుగదూలాన్ని కాడితో కలిపి కట్టే లావాటితాడు (కో. 33, 37–39, 43, 44, 46; తె. 18; రా.25, 29).

మోకుమాను : చూ. పర్యా. నొగ. బండి దూలపులో అమర్చిన లావుపాటి పలకల కొయ్య. కాడిని బండికి కలిపేది. చూ. చిత్రం 74.6 (రా. 17).

మోట : కపిచె; ఎద్దులచేత నీళ్ళ లాగించే పద్ధతి (కో. 21, 31; తె. 12, 15, 38).

మోటతాడు : చూ. పర్యా. తొండపుతాడు. మోట కట్టడానికి వాడే మోకు (తె. 42).

మోటతాపీ : దీన్నే 'ఎడతాపీ' అనికూడా అంటారు. కట్టు బడిలో వాడే మందపాటి రేకుగల పెద్దతాపీ. చూ. చిత్రం 83 (కో. 16).

మోటబావి : ఉ_బాయి. పర్యా. కపిలబావి. పొలాలకు పట్టడానికి నీళ్ళిచ్చే లోతైన పెద్దబావి (కో. 31, 32; తె. 12, 15, 30, 31; రా. 31).

మోటర్ : <ఆం. (Mortar)ఉ. మోర్టర్. చూ.పర్యా. గచ్చు. కట్టుబడికి పనికివచ్చే ఇసుక కలిపిన సున్నం (కో. 19, 30; తె. 22, 45).

మోటరాయి : ఉ. చూ. పర్యా. ఉత్తరాకు. గోడల కట్టు బడికి పనికివచ్చే రాయి (రా. 31).

మోటసుత్తె : చూ. పర్యా. పెద్దసుత్తి. పెద్దసైజు సుత్తె (రా. 14).

మోటసౌర్వ్య : చూ. పర్యా. దోనిమొద్దు. మోటనీరు పోయే దోనిమాను (తె. 38).

మోటి : (1) ఉ. మోటీ. (బ. మోట్లు). పర్యా. కొయ్య[3], తుంపు[1](2). చూపుకు ఆధారంగా గోడమీద విలిపిన కర్ర. చూ. చిత్రం 276.13 (తె. 8, 17, 18, 26, 27,29_31, 33,34,36).(2) ఉ. మోటు. చూ.పర్యా. చెవు(కట్టు)[3]. గోడలో బిగించే దర్వాజాకమ్మి. చూ. చిత్రం 173.1 (తె. 24, 27; రా. 11).

మోటికచ్చు : రాళ్ల పైకి కనిపించే సున్నపుపూతగల గోడ (తె. 36).

మోటిచ్చు : క్రి. రూ. మోటీయించు. చూ. పర్యా. తలగలెట్టు. తగులుకొనేటట్లు చేయు (కో. 27).

మోటిబండ : చూ. పర్యా. చుంచుబండ(1). గోడకన్నా ఎక్కువ వెడల్పుగా ఉంటే, ఎండవానలమంచి..దాన్ని కాపాడుతూ ఆచ్ఛాదనంగా రెండువైపులా ముందుకు పొడుచుకొని వచ్చిన రాయి (తె. 8).

మోటీ : చూ. రూ. బోటు[1] (తె. 34).

మోటీకప్పు : ముక్కోణపు ఆకారంలో ఉండే బంగారు కప్పు (తె. 29).

మోటీయించు : క్రి. చూ. రూ. మోటీచ్చు (తె. 18).

మోటీరాయి : చూ. పర్యా. పన్‌పెట్‌రాయి కిటికీల పై భాగంలో ఎండవానలు తగలకుండా గోడలనుండి ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు బిగించిన రాయి (తె. 5).

మోటు[1] : (1) చూ. పర్యా. కొన. మూలం చివరిభాగం (రా. 16, 20). (2) చూ. పర్యా. చిగుళ్ళు. చివర (రా. 8).

మోటు[2] : పర్యా. కచ్చు[2](2), గోటు[3], చిగురు[1], దేము. ఇటికలు ఆకుక్కున్న మట్టిపెళ్ళు (రా. 8, 10, 13).

మోటుగాడు : (బ._గాళ్లు). రాళ్లు మోసే మనిషి (రా.1).

మోటుతలుపు : చూ. పర్యా. పాదతలుపు. చెక్కడపనులు చేయని తలుపు (తె. 42).

మోటుదింపుడు : కొలతప్రకారం రాళ్ళు పగలగొట్టి తమ వాత శాణంతో సరిచేయడం (కో. 36).

మోటురాయి[1] : (1) ఉ. మోకురాయి. చూ. పర్యా. దొంతురాయి. సాధారణంగా పునాదులు వింపడానికి (కొన్నిసమయాల్లో గోడలకట్టుబడికి గూడా) వాడబడే చెక్కని రాయి. చూ. చిత్రం 164.2 (కో. 33, 49; తె. 7, 15, 36, 38, 40, 41, 43, 44). (2) చూ. పర్యా. కండి[2]. గోడల కట్టుబడిలో వాడే రాతిముక్క. చూ. చిత్రం 159.7 (తె. 39).

మోటు(రాయి)[2] : చూ. పర్యా. తొక్కుడు. గోడ కట్టే టప్పుడు ముమ్మందు పెంచుకోడానికి ఆవవాడుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు వేర్చిన పెద్దరాయి. చూ. చిత్రం 159.5 (రా. 14).

మోటువారి : చూ. పర్యా. కాశీరాయికట్టుబడి. చెక్కని రాళ్ల తో కట్టే పద్ధతి. చూ. చిత్రం 164 (రా. 8).

మోటుసావం : పోటీగా వచ్చే కుయుక్తులర్థాలు (రా.2).

మోడ : చూ. రూ. మాడ[1] (రా. 16).

మోడి : చూ. పర్యా. తొక్కుడు[1]. గోడ కట్టేటప్పుడు మునుముందు పెంచుకోడానికి ఆనవాలుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు వేర్చిన పెచ్చురాయి. చూ.చిత్రం 159.5 (రా. 15).

మోడిరాయి : చూ. పర్యా. ఉత్తరాపు. గోడలకట్టుబడికి పనికివచ్చేరాయి (రా. 5).

మోడిరాయికట్టుబడి : చూ. పర్యా. కాశిరాయికట్టుబడి. చెక్కని రాళ్లతో కట్టే పద్ధతి. చూ. చిత్రం 164(రా.4).

మోడు : (ఱ. మోళ్లు). చూ. పర్యా. చిలుకువాటం. అటక నిర్మించడానికి గోడలో పాతిన కొయ్య (రా. 4).

మోతుక : ఉ. మోతగ చూ.రూ. మోదుగ(తె.38,41).

మోదుగ : ఉ. మోదగ. రూ. మోతుక. నల్లరేగడి. నేలల్లోను, ఉప్పుపర్రల్లోను బాగా పెరిగే పెద్దచెట్టు. వెడల్పాటి ఆకులు, ఎర్రటి పెద్దపూలు, ఊడలుగల చెట్టు. ఆకు పచ్చిఎరుపుగాను, ఊడలు గంపలు అల్లకానికి, వేళ్ళు కుంచెల తయారీకి పనికివస్తాయి. దీన్నే 'బరిదం, బాడపు, బాడిత, బాడిస, మోదెగ' మొదలైన పేర్లలో పిలుస్తారు. Caral tree, Bastard teak, Flame of the forest, *Butea monosperma* or *superba*, *Erythrina orientalis* or *variegata*, W. I., *Erythrina indica*, Man., Sank. (కో. 46· తె. 8; రా. 2, 6).

మోదుపు(కాయ) : నార పరిశ్రమలో ఇండిపి, కరక, కాయలతోబాటు ఉపయోగపడే ఒకరకం కాయ(కో.11).

మోపు[1] : పర్యా. పంద. గడ్డికట్ట (కో. 38, 41, 44, 48; రా. 7).

మోపు[2] : చూ. పర్యా. ఎచ్చు. అధికం (రా. 16).

మోపు[3] : చూ. పర్యా. తూకం. ఎత్తు, తూకు, భారము (రా. 17).

మోపుదల : సరియైన కలయిక (కో. 21).

మోరె : ఉ. మోర్. ఉప్పుగా రుద్దడం (కో. 21, 22).

మోరపాక : ఉ. మారపాక. చూ. రూ. వారపాక (కో. 30; తె. 2, 11, 14).

మోరబెట్టు : క్రి. చూ.పర్యా. మాలుబెట్టు గోడకు సున్నపు ఒంపు పూయు (కో. 35).

మోరరాయి[1] : చూ. పర్యా. అరవైనెంబరురాయి. కఠిన శిలల ఉపరి తలాన్ని అరగదీసి మెరుగు పెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైనపేరు. ఈజాతి శిలలను 'సానరాళ్లు' లేక 'ఒరపిడిరాళ్లు' (*Abrasives*) అంటారు. వాటిలో ఒకరకమైనదిన్ని 'ఎమెరి' (*Emery*) అంటారు. చిన్నచిన్న అణువులు సంఘటిత పడి ఏర్పడే ఈ ఖనిజంలో 'మ్యాగ్నటైట్' (చూ. కండెరాయి) హేమటైట్ (చూ. ఇనపరాయి) ఖనిజాలతో కలసి 'కోరండం' (Corundum, Aluminium oxide, Al_2O_3) అనే ఖనిజం ప్రధాన భాగంగా ఉంటుంది. ఈఖనిజ శిలను పొడిజేసి మెరుగు పెట్టడానికి వాడుతారు. దీనివన్నె సాధారణంగా బూడిద రంగు నలుపుగాను, కాఠిన్యం వజ్రంకన్నా కొంచెం తక్కువగాను (= 9) ఉంటాయి. ఎడపు, పసుపు. మొదలైన చిత్ర వర్ణాలతో పారదర్శకంగా ఉండే ఈ ఖనిజ భేదాలను ఆభరణాలలో వాడుతారు. ఉదా: ఇంద్రనీలం (Sapphire) కెంపు (Ruby) మొ. (కో. 27).

మోర్రాయి[2] : చూ. పర్యా. సల్లపాలీష్‌రాయి. అణుఘటితంగాగాని, బండలుగాగాని, కత్తుల్లాగా పొడుగ్గాఉండే చీలికలుగాగాని, దొరికే ఈరాయి 'గ్రేనైట్' (Granite = చూ. ఎర్రకంపురాయి). 'డయొరైట్' (Diorite = చూ. నల్లరాయి). మొదలైన పేలుడురాళ్లలో (Igneous rocks) ప్రాథమిక ద్రవ్యంగాకూడా ఉంటుంది. సాంకేతికంగా 'హారన్‌బ్లెండ్' (*Hornblende*) అనబడే ఈరాయి సోడియంతో కలిసిన అల్యూమినం, కేల్షియం, మెగ్నీషియం, ఇనుములసిలికేటు. 'డోలిరైట్' (Dolerite = చూ. కొండ్రాయి) ఖనిజశిల తీవ్ర తాప పీడనాదులవల్ల ఈమిశ్రశిలగా పరిణమిస్తుంది. గచ్చుమ, పరుడురాళ్లను; సునుపు చేయడానికి ఈ రాతిని వాడుతున్నారు. ఇదినల్లగాను, ఆకుపచ్చ కలిసిన నలుపురంగులోను దొరుకుతుంది (కో. 29)

మోకరాయి[3]: చూ. పర్యా. కోతరాయ. రాతిపలకల ముఖాలకు మెరుగుపెట్టడానికి వాడే కఠినమైన రాయి (తె. 6).

మోరా: సాపుచేస్తూ తాపీలోపడ్డే పాడి (కో. 8).

మోరి[1]: చూ. పర్యా. గొట్టం[1]. కప్పుమీద నీరు కిందికి కారడానికి వీలుగా అమర్చిన పాడుగాటి క్రోవి. చూ. చిత్రం 281. (తె. 16, 33, 36, 41).

మోరి[2]: (బ. మోరీలు.) చూ. పర్యా. గని[2] సున్నపుబట్టీలోనిపొయ్యి చూ. చిత్రం 64.7 (తె. 41).

మోరీ: చూ. పర్యా. కోనె[1] (1). ఇంటికప్పుమీదితూము (తె. 3, 6–9, 13, 16, 29, 31–33, 40–42, 44; రా. 17, 19, 20, 22, 25, 34). (2) చూ. పర్యా. గాది[4]. స్నానంచేసిన నీళ్ల పొయ్యేదారి (తె. 7, 29, 38).

మోరీబండ: (మోరీ < హిం. మోరీ). నీళ్లపోవడానికి తూముగా మలిచి అమర్చినరాయి (తె. 41).

మోలియాచెక్క: చూ. పర్యా. చూపుచెక్క[1]. పెంకుటింటి చూరుకింద వేసిన వెడల్పాటి చెక్క. చూ. చిత్రాలు 16.5, 276.11 (తె. 21).

మోల్డు: (ఆం. Mold). మేడకు పిండిగోడగాను, కింది పొగానికి పెణకలాగాను. ఉన్న నిర్మాణం (రా. 3, 7).

మోల్డు: (ఆం. Mould). జాలు. రాయి, సిమెంటు పలక (రా. 3).

మోల్డింగుకప్పు: పోతపోసిన సిమెంటుకప్పు (రా. 18).

మోసరాయి: చూ. పర్యా. అబ్బురాళ్లు. ఉష్ణదేశాల్లో వానాకాలం తర్వాత భూమి లోపలిపొరల్లో ఉన్న సుద్ద నీరు భూమి ఉపరితలానికి వచ్చి, ఆతర్వాత బెట్టిగా ఉండే కీర్తకాలంలో ఎండి భూమి పైపొరకు దిగువనే పొరగట్టి, గట్టిపడుతుంది. ఈపొర సాధారణంగా ముద్దగా, ముడిముడిగా, గుల్లగుల్లగా ఉండి ఇసుముతో సుద్దతోకలిసి ఉంటుంది. వీన్ని సాంకేతికంగా 'కేల్కైట్. కంకర్' (*Calcite, Kankar*) అంటారు. వీన్నికాల్చి సున్నం తయారుచేస్తారు. తీవ్ర కాఠిన్య వీనివల్ల కాల్చడానికి ఇదే 'సున్నపురాయి' (Lime stone) గా మారి నిర్మాణాదిపయోగా కనబడుతుంది (రా. 32).

మోసు: మొరక (కో. 37).

య

యజమాని: ఉ. యిజమాను, పర్యా. ఆసామి, కామందు, స్వతహాస్థుడు, మూలకడాసు, సంసారి, పాపుకాడు, వేటు. ఇంటి సొంతదారు (కో. 10, 18, 22, 23, 25–29, 32, 34, 35; తె. 1, 2, 6, 10, 12, 13, 36, 38, 40, 43; రా. 28).

యవ: బట్టీపెట్టకముందు గుల్లలుగా పెట్టేపై ఇటుక (కో. 5).

యాదాకు: సుమారు (కో. 28).

యాక్లగుంటరాయి: యాక్లగుంట ప్రాంతంనుంచివచ్చే చలువరాయి (చూ. పేరిరాయి: (Marble) (కో. 30).

యాసమూలమట్టం: పర్యా. యాసమెట్ట్ల, నత్తమిడిమట్ట్ల. వంకరగా ఉన్న మూలలు కొలవడానికి తాపీమేస్త్రీలు వాడే త్రిభుజాకారపు చేయిపరికరం (రా. 21).

యాసమెట్ట్ల: చూ. పర్యా. యాసమూలమట్టం. వంకరగాఉన్న మూలలు కొలవడానికి తాపీమేస్త్రీలు వాడే త్రిభుజాకారపు రేకు పరికరం (తె. 43).

ర

రగడాయించు: క్రి. చూ. పర్యా. పిడ్డు. నీళ్ల పిల్లిమెత్తి బిరుసు, గట్టిగా అయిపు (తె. 28).

రగలబెట్టు: క్రి. చూ. పర్యా. ఆంటుబెట్టు. దిప్పపుట్టించు (రా. 1).

రంగంపార: (రంగం < రంగూన్, Rangoon). కిన్నే 'మొరీపుపార' అనికూడా పిలుస్తారు. చూ. పర్యా.

ఉ. = ఉచ్చారణభేదం(–భేదాలు); కో. = కోస్తాజిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణా; పర్యా. = పర్యాయపదం (–పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లం; హిం. = హిందూస్తానీ

చెవాల. పాడుగాటి కామగల ఒకరకంపార, మట్టితవ్వ కానికి గుల్లగా ఉన్న నేలను ఎత్తిపోయడానికి పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 135 (కో. 2).

రంగు : పర్యా. వర్ణం. వస్తువులకుండే ప్రధాన లక్షణాలలో ఒకటి. తెలుపు మొదలయినవి (కో. 22, 25, 26, 29_31, 37, 48; తె. 1, 3-5, 15, 19, 29, 31, 36, 37, 42; రా. 19, 22).

రచ్చ : పర్యా. గద్దె[1]. గ్రామంలో పెద్దలు సమావేశమయ్యే తావు (కో. 37, 46; రా. 10_12, 14, 30, 32).

రచ్చకంబండి : చూ. పర్యా. జంపఖానా. తివాచీలాగా పనికివచ్చే మందపాటిగుడ్డ (రా. 30).

రచ్చటరుగు : రూ. రచ్చరుగు. గ్రామంలో పెద్దలు సమావేశమయ్యే అరుగు. చూ. చిత్రం 322 (రా. 30).

రచ్చరుగు : చూ. రూ. రచ్చటరుగు (రా. 14, 32).

రచ్చబండ : పెద్దలు సమావేశమయ్యేచోట వేసిన బండ (కో. 37).

రడికర్ర : చూ. పర్యా. గానిగకట్టె. గానుగరాతిని తగిలించే కొయ్యదూలం చూ. చిత్రం 54.2 (కో.9).

రత్నావళి : లేత ఆకుపచ్చరంగు (కో. 26, 28, 29, 31, 32; తె, 5).

రద్దురాయి : (రద్దు < హిం, అర. రద్). చూ. పర్యా. గడగరౌతు. పగిలి పనికిరాని రాయి. (కో. 8).

రద్దురౌతు : ఉ. రద్దిరౌతు. చూ. పర్యా. గడగరౌతు. పగిలి పనికిరానిరాయి (తె. 18, 29).

రందచెక్క : చూ. పర్యా. చెక్కతాపి. కొయ్యతో చేసిన తాపి. గరుకుగాఉన్న చోట్లను చదరం చేయడానికి వాడేది. చూ. చిత్రం 92 (తె. 20, 22).

రంద్రం : ఉ. రంధ్రం. చూ. పర్యా. కంత[1]. చిన్నబొక్క (కో. 31, 32, 35; తె. 8, 9, 14, 30, 32, 40, 42; రా. 14, 20).

రప్ప : చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరావి చిన్న రాతిముక్క (కో. 31).

రప్ప[1] : చూ. పర్యా. ముక్క[1] (2). ఇటిక తుంప (కో. 9).

రప్ప[2] : చూ. పర్యా. పాదు[3]. చిలికలగా ఉండే రంధ్రం (కో. 15).

రప్పుడు : విణ. తుంచిన, విరచిన (కో. 9).

రప్పరా : పర్యా. రబ్బు. గుంటునింపి కట్టిన చెక్కని రాతికట్టుబడి (తె. 23).

రప్పికొట్టు : క్రి: రాతిని సున్నాగా చెక్కు (రా.28).

రఫ్‌రాయి : (రఫ్ < ఆం. Rough). ఉ. రప్పురాయి. చూ. పర్యా. దొంటురాయి. సాధారణంగా పునాదులు నింపడానికి (కొన్ని సమయాల్లో గోడలకట్టు బడికి కూడా) వాడబడే చెక్కనిరాయి. చూ. చిత్రం 164.2 (తె. 28, 36).

రఫ్‌రౌతు : ఉ. రబ్బురౌతు. చూ. పర్యా. దొంటురాయి. సాధారణంగా పునాదులు నింపడానికి (కొన్ని సమయాల్లో గోడలకట్టుబడికి కూడా వాడబడే చెక్కనిరాయి) చూ. చిత్రం 164.2 (తె. 28, 36).

రబ్బిష్ : (ఆం. Rubbish). చూ. పర్యా. దొంటురాయి, సాధారణంగా పునాదులు నింపడానికి (కొన్నిసమయాలలో గోడలకట్టుబడికికూడా)వాడబడే చెక్కనిరాయి చూ. చిత్రం 164. 2(కో. 31).

రబ్బు : చూ. పర్యా. రపరా. గుంటు నింపి కట్టిన చెక్కని రాతికట్టుబడి (తె. 26).

రబ్లింగ్ : చూ. పర్యా. దొంటురాయి. సాధారణంగా పునాదులు నింపడానికి (కొన్నిసమయాల్లో గోడలకట్టుబడికి కూడా) వాడబడే చెక్కనిరాయి. చూ. చిత్రం 164.2 (తె. 13, 15, 36).

రమారమి : చూ. పర్యా. సుమారు. దగ్గర, దరిదాపు (కో. 20).

రంపం : ఉ. రంపం.రూ. రంపి, రంపె. కొయ్యను కోయడానికి పనికివచ్చే పరికరం. ఇనుపరేకుతో చేసింది. ఒక వైపు పంట్లు ఉంటాయి. ఒకవైపునగాని, రెండువైపుల

గాని పిడి ఉంటుంది. (కో. 33, 37, 38, 42–45, 48, 49; తె. 16–18, 21, 22, 25, 27, 33).

రంపంరేకుపద్ధతి : మూస తోము పద్ధతిలోలాగా వెదురు బద్దలమూస కట్టాలి. సందుకుబదులు ఒకవైపంతా తెరిచి ఉంచాలి. మట్టమైన (ఒకే కొలత ప్రకారం సమంగా చెక్కిన) ఇటికలను నాలుగైదు వరసలగా కావలసిన ప్రమాణంలో పేర్చాలి. వరసలమధ్య వచ్చిన గాటిలో రంపంరేకు పెట్టి సిమెంటుగాని, సున్నంగాని పోత పొయ్యాలి. ఆరిన తర్వాత మూసు వైపులా ఉన్న వెదురు బద్దలమూసకట్టును తొలగిస్తే దూలం (ఇటికలది) తయారవుతుంది (కో. 14).

రంపి : చూ. రూ. రంపం. (తె. 19, 23).

రంపె : చూ. రూ. రంపం (తె. 20, 26)

రంబు : చూ. రూ. డ్రమ్ము (తె. 4: రా. 31).

రమ్ము : చూ. పరా. డ్రమ్ము (తె. 5; రా. 14, 17).

రలిగించు : క్రి. చూ. పర్యా. అంటుపెట్టు. నిప్పు ముట్టించు (తె. 18, 26).

రలుగు : ఉ. రల్లు. పర్యా. మసులుకొను, రాదు, రేగు. నిప్పు అంటుకొను, ముట్టుకొను (తె. 22, 32, 34).

రవకారం : చూ. రూ. లోకారం (కో. 31).

రవన : చూ. పర్యా. గుండ్రం. వర్తులం, వలయాకారం (తె. 39).

రవాకార్చి : చూ. రూ. రవ్వాకు(ఆర్చి) (తె. 28).

రవ్వ : (1) బూడిదనుంచి జల్లించివేసే బొగ్గుముక్క (కో. 8). (2) చూ. పర్యా. ఉంట[1]. కట్టుబడిలో పనికిరాని చిన్నరాతిముక్క (కో. 8). (3) విలువగల రాయి (తె. 36).

రవ్వాకు(ఆర్చి) : ఉ. రివ్వాకు. రూ. రవాకార్చి. చూ. పర్యా. పళ్ళార్చి. పక్కబాగాలు వంపుల్లొంపులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (కో. 8, 9; తె. 12).

రవ్వాకులగూడు : పర్యా. మొగ్గగూడు. గుమ్మటం ఆకారంలో ఉన్న గూడు. చూ. చిత్రం 214 (తె. 8, 10).

రసం[1] : పర్యా. పాదరసం. తెల్లగా, బరువుగా, ద్రవరూపంలో ఉండే మూలద్రవ్యం. భూమిలోనుంచి దొరుకుతుంది. సాంకేతికంగా 'హైడ్రార్జైరం' (*Hydrargyrum*. Hg., Mercury) అని పిలవబడుతుంది. రసపట్టంలో కెమ్మి వాడుతారు (కో. 33, 37, 42–44, 48; తె. 17, 22).

రసం[2] : చూ. పర్యా. పాదరసమట్టం. పిటికి పారాయికి బదులుగా పాదరసపు బొట్టువేసి తయారుచేసిన 'లెవల్ బాటిలు' (చూ.) మట్టం సరిచూడటానికి తాపీపనివాళ్లు వాడే పరికరం. చూ. చిత్రం 103 (కో. 33).

రసమట్టం : చూ. పర్యా. పాదరసమట్టం. పిటికి, పారాయికి బదులుగా పాదరసపు బొట్టువేసి తయారు చేసిన 'లెవల్ బాటిలు' (చూ). మట్టం సరిచూడటానికి తాపీపనివాళ్లు వాడే పరికరం. చూ. చిత్రం 103 (కో. 2, 11, 17, 27, 37, 38; 41–50; తె. 1; రా. 14, 17, 31 32).

రస్తా : (<హిం.) ఉ. రాస్తా. చూ. పర్యా. రోడ్డు-మంచిబాట (కో. 22; రా. 9, 27, 30).

రాక : చూ. పర్యా. రాకబద్ద. పొంగుగా ఉన్న ఒపికల్ల మీద పొడుగ్గాపరచిన కర్ర (తె 17).

రాకబద్ద : పర్యా. పిరారిబద్ద, పుసలాయిబద్ద, రాక, రేక[2], రేకబద్ద, వంపుపువాసం. పొంగుగాఉన్న ఒపికల్ల మీద పొడుగ్గాపరచిన కర్ర (తె. 18, 19).

రాకాపిబొగ్గు : చూ. పర్యా. రైలుబొగ్గు. భూగర్భంనుంచి తవ్వి తీసేబొగ్గు. సేలంబొగ్గు (కో. 31).

రాకు : క్రి. చూ. పర్యా. తిక్కు(1). రూపకం చదును చేయు (తె. 4, 38).

రాకొను : క్రి. రాకుంటు (కో. 28).

రాక్షసిబొగ్గు : ఉ. రాచ్చసిబొగ్గు, రాక్షబొగ్గు. చూ. పర్యా. రైలుబొగ్గు. భూగర్భంనుంచి తవ్వితీసిన బొగ్గు (కో. 1, 5, 28, 32, 36; రా. 28).

రాగడి : విణ. రాగటి. చూ. రూ. రేగడి (తె. 4, 15, 19, 32–34).

రాగాలచెట్టు : చూ. పర్యా. చౌక. ఇసుకనేలల్లో, ఉప్పు నీరుగానీ ఉప్పునీటిగాలిగాని బాగాతగిలే ప్రదేశాల్లోనిటారుగా 50 అడుగుల ఎత్తువరకు పెరిగే చెట్టు. ఎక్కువ సంవత్సరాలు కొట్టి వేయకుండా పెంచినచెట్టు లావుపాటి కొమ్మలను గూడా వేస్తుంది. కలప స్తంభాలకు, వాసాలకు, కంచెలకు మంచి వాడుకలో ఉన్నది, ఎండుకట్టె వంటచెరుకుగా, కట్టెనుకాల్చి తయారు చేసిన బొగ్గు ఇంధనంగా మంచివి. దీన్నే 'ఈలచెట్టు, చీమకు, చౌకు, సరవు' అనికూడా పిలుస్తారు. (The Beaf-wood tree, Beaf wood of Australia, Casuarina, The Tinian pine, *Casuarina equisetifolia*, Forst., watts.(కో. 20).

రాగి[1] : రూ. రాజి, రాయి[1], 'రావి' అనికూడా పిలువబడే మహావృక్షం. నారాయణస్వరూపమని పూజిస్తారు. కొయ్య దర్వాజాలు, తలుపులు, మొదలైనవాటి తయారీకి పనికివస్తుంది. ఆకును శంఖుస్థాపన సమయంలో తోరణంగా వాడుతారు. The poplar-leaved fig tree *Ficus religiosa*, Br. (కో. 15, 21, 30, 32, 37; తె. 11, 22, 23, 26; రా. 15, 20).

రాగి[2] : చూ. పర్యా. తయిర. 'చోళ్లు, తమిదలు, రావి' అని పిలవబడే ధాన్యవిశేషం. ఇంటి కప్పుమీద గడ్డి పరుస్తారు. *Cynosurus coracanus*, Br., *Eleusine corocana*, W.I. (కో. 43, 44; రా. 5).

రాగికమాను : చూ. పర్యా. తమలపాకార్చి. మధ్యభాగం గుమ్మటంలాగా ఉండి, పైచివర మొనదేలి ఉండే ఆర్చి. చూ. చిత్రం 232 (తె. 21).

రాగిడి : చూ. రూ. రేగడి (కో. 26, 32).

రాగోల : రాతిపొరలు లేవగొట్టడానికి పనికి వచ్చే పంగల కర్ర (తె. 18).

రాగోలు : చూ. పర్యా. చిల్లెం. మువరగాలి వల్లబడిన [illegible] (తె. 42).

[illegible] (రా. 5).

రాజు : క్రి. రూ. రాదు. చూ. పర్యా. రలుగు. నిప్పు అంటుకొను, మంటుకొను (కో. 6; తె. 17, 33).

రాట : (బ. రాటలు, రాటాలు). చూ. పర్యా. గుంజ[1]. సన్నగా పొడుగ్గా ఉండే కొయ్యస్తంభం. చూ. చిత్రం 220 (కో. 1–3, 5, 6, 8, 10–12, 14).

రాటకర్ర : చూ. పర్యా. గానిగకట్టె. గానుగ రాతివి తగిలించే కొయ్య దూలం. చూ. చిత్రం 54.2 (కో.8).

రాడు : విణ. రాట. చూ. పర్యా. గుంజ[1]. సన్నగా పొడుగ్గా ఉండే కొయ్యస్తంభం. చూ. చిత్రం 220 (కో. 4).

రాతికడీ : గోడ బలంకోసం కట్టేటప్పుడు మూలల్లో పక్కల నిలిపే బలమైన పెద్దరాయి (తె. 40).

రాతికప్పు : చూ. పర్యా. బండపటుపు. వాసాలమీద రాళ్లు పరిచి సున్నంతో అతికివేసిన కప్పు. చూ. చిత్రాలు 267 (కో. 33, 43; తె. 23).

రాతికొట్టుడు : చూ. పర్యా. చేట్టు[1](1). గట్టిగాడుండే నేల. పునాది ఇక్కడినుండి కట్టుకరావటం మేలు (కో. 30).

రాతినేల : చూ. పర్యా. చేట్టు[1] (1). గట్టిగాడుండే నేల. పునాది ఇక్కడినుండి కట్టుకరావటం మేలు (కో. 21, 43, 45; తె. 19; రా. 28).

రాతిపరుపు : చూ. పర్యా. బండపటుపు. వాసాలమీద రాళ్లు పరిచి సున్నంతో అతికివేసిన కప్పు. చూ. చిత్రం 267 (కో. 37).

రాతిపురి : రాతి కట్టడం పైభాగం (తె. 38).

రాతిబాటు : చూ. పర్యా అరపైనెంబటురాయి. (దీన్నే పాలీసుడాతు అనికూడా అంటారు). కఠినశిలల ఉపరి తలాన్ని అరిగదీసి మెరుగు పెట్టడానికి వాడే ఒకానొక శిలాభేదానికి ఇది సాధారణమైన పేరు. ఈజాతి శిలలను 'సానరాళ్లు' లేక 'ఒరిపిడి రాళ్లు' (*Abrasives*) అంటారు. వాటిలో ఒకిరకమైనదీన్ని 'ఎమెరీ' (Emery) అంటారు. చిన్న చిన్న అణువులు సంఘటితపడి ఏర్పడే ఈఖనిజంలో మేగ్నటైట్ (చూ. కంచెరాయి) హేమటైట్ (చూ. ఇవఫరాయి) ఖనిజాలతో కలిసి 'కోరండం' (*Corundam* Aluminum oxide, Al_2O_3)

అనే ఖనిజం ప్రధానభాగంగా ఉంటుంది. ఈఖనిజకిరసు పొడిచేసి మెరుగు పెట్టడానికి వాడుతారు. దీని వన్నె సాధారణంగా బూడిదరంగుకలిసిన వలుపుగాను, కాఠిన్యం వజ్రంకన్నా కొంచెం తక్కువ (= 9)గాను ఉంటాయి. ఎరుపు,పసుపు మొదలైన చిత్రవర్ణాలతో పారదర్శకంగా ఉండే ఈఖనిజ భేదాలను ఆభరణాలలో వాడుతారు. ఉదా : ఇంద్రనీలం (Sapphire), కెంపు (Ruby) మొ. (తె. 30).

రాతివడ్డు : చూ. పర్యా. కాకెపని. రాళ్లు మలిచేపని (తె. 13).

రాతిసున్నం : ఉ. రాయి_.పర్యా. కల్లిసున్నం, కోరా సున్నం, డబ్బాసున్నం, బట్టీసున్నం. సున్నపు రాతిని బట్టీలో కాల్చి డబ్బాకెత్తిన సున్నం (కో. 18, 30,31, 34, 36; తె. 37, 42; రా. 2, 10, 15, 17, 18, 20).

రాదు : క్రి. చూ. రూ. రాజు (కో. 5).

రాందాడి : కర్రీ, రాకపోకల ఎక్కువదనం (కో. 41).

రాపాడు : క్రి.పర్యా. వలిదిప్పు. (గానుగను)తిప్పు (రా.4).

రాపు : చూ. పర్యా. చదరం. మెత్తన, నున్నవ, ఎగుడు దిగుళ్లు లేకుండటం (కో. 8).

రాయబారం : పెంకాములోని పొయ్యి. మంట వేవేది (కో. 6, 8).

రాయాకుతాపీ : రావిచెట్టు ఆకు ఆకారంలోఉండే రేకుగల తాపీ (కో. 18).

రాయి[1] : చూ. రూ. రాగి[1]. (కో. 18, 24).

రాయి[2] : ఉ.రాయ. (బ. రాలు, రాల్లు, రాళ్లు). పర్యా.రౌతు. భిన్న ఖనిజాల కలయికవల్ల ప్రకృతిలో పహాడంగా ఏర్పడిన ఘనపదార్థం, శిల; భిన్నమృత్తికలను కలిపి కృత్రిమంగా కాల్చి తయారుచేసిన ఘనపదార్థం. ఉదా: ఇటికరాయి, మొదలగునవి (కో. 1_50; తె. 1, 2, 6_12, 14, 28, 36, 37, 39, 41_43; రా. 1_32).

రాయిగీయి : చూ. పర్యా. రాయిరప్పు, రౌతురప్పు. రాళ్లను పేర్కొంటూ వాడే ఊతపదం (కె. 14).

రాయితాయి : రాయిరప్పు, రౌతూచ్రా (కో. 41).

రాయివేత : చూ. పర్యా. కటీయపిప్పు. చందులమీది రాళ్లను పేర్చడం (కో. 37).

రాయిపరుప్పు : చూ. పర్యా. బండపరుపు. వాసాలమీది రాళ్ల పరిచి మన్నుంతో అతికివేసిన కప్పు. చూ. చిత్రం 207 (రా. 16).

రాయిబిండ : చూ. పర్యా. ఎర్రరాయి. ఇది సున్నపు మస్టురాయి (Calcerous sedimentary rock) 'సున్నపు రాయి', తరువాత తీవ్ర తాపోష్ణ పీడనాలవల్ల స్ఫటికీకరింపబడి, చిట్టపిట్టి చక్కని ఆకారంపొంది ఈ'చలవరాయి' (*Marble*) ఏర్పడుతుంది. ఈరాయి కఠినంగా, చల్లగా, నున్నగాఉంటి బాగా పాలిష్ తీసుకుంటుంది. రకరకాలరంగుల్లో దొరకుతుంది. విగ్రహాలు చెక్కడానికి వాడే రకం (Statuary marble)ఒకటి, మచ్చలుమచ్చలుగా, పొరలుపొరలుగాఉండే రకం (Serpentinous marble) ఒకటి, ఒక్కొక్క పొర లేక పట్టిక ఒక్కొక్కరంగులోఉంటి అలంకరణద్రవ్యంగా వాడబడేది (Onyx marble) ఒకటి. మొత్తం మూడు ప్రధాన భేదాలు ఈరాళ్లలో ఉన్నాయి.గృహనిర్మాణానికి, అలంకరణకు ఇది ప్రశస్తం. సాధారణంగా నేలమీద పరచడానికి, కొన్నిచోట్ల ఇంటి కప్పుకుగూడా ఈరాతిని వాడుతున్నారు. స్థానికమైన పేర్లతో దీన్ని పిలవటం కద్దు. ఉదా: కడపబిండ (కో. 23).

రాయిబిల్ల : చూ. పర్యా. గామగరాయి. గానుగకున్న రాతి చక్రం. చూ. చిత్రం 54.1 (తె. 42).

రాయిరప్ప : (బ. రాళ్లూ, రప్పలూ). చూ. పర్యా. రాయిగీయి. రాళ్లను పేర్కొంటూ వాడే ఊతపదం (తె. 5, 36, 38).

రాయుడు : రావిడి (కో. 37).

రావ : చూ: పర్యా. ఒండు[1](1). వరదల్లో కొట్టుకొనివచ్చిన మెత్తని మట్టి. పెంకు తయారీకి ప్రశస్తం (తె. 17).

రావతి : రాబడి, వసూలు (రా. 20).

రావు : చూ. రూ. క్రావు(1). (రా. 1, 6).

రాశి : (1) చూ. పర్యా. కుప్ప(1). గుట్ట, తిన్నె, తిప్ప (కో. 30, 31, 35; తె. 5, 9, 10, 32; రా. 9). (2) చూ. పర్యా. మడుగు3, సున్నపుకుప్ప (తె.3,23).

రాశిగోడ : రెండు మిద్దెలను కలుపుతూ కట్టిన గోడ (రా. 11)

రాస్తాబొగ్గు : చూ. పర్యా. కైలాబొగ్గు. భూగర్భంనుంచి తవ్వి తీసిన బొగ్గు. నేలబొగ్గు (కో. 8).

రికుక్క : చూ. పర్యా. పంగ1. కొయ్యకు సహజంగావున్న పాయ. చూ. చిత్రం 156.4 (తె. 1, 30).

రింగార్చి : (రింగు < ఆం. Ring). చూ.పర్యా. రౌనార్చి. గుండ్రంగావుండే ఆర్చి. చూ చిత్రం 237 (కో.20,30).

రింగు : పిడిగల వలయాకారపు ఇనుపబద్దీ, పగలగొట్టు కున్న రాతి పలుకులు ఎక్కువలకు ఎగిరిపోకుండా ఆపి ఉంచేది (కో. 8).

రింగురాయి : చూ. పర్యా. గుండు3. గుండ్రంగావుండే రాయి (కో. 3, 8).

రివాజు : చూ. పర్యా. ఆచారం. కట్టుబాటు, మర్యాద. (కో. 13).

రివ్వ : దూలాన్ని గోడలో కదలకుండావుంచే కొయ్యముక్క (కో. 4).

రీపరు(పట్టె) : ఉ. రిపరు-, రిపా, రిప్పరు, రీపా. పర్యా. కట్టెబద్ద, కప్పుకట్టె, కప్పుచెక్క-1, కప్పుపరాట, కోత చెక్క-2, గుంటుబద్ద, గుర్రంబద్ద, చట్టబద్ద, చిలక్కొయ్య, చిలుకు(చెక్క-, చిల్క-మోటి, దరుజుబిల్ల, దర్జబద్ద, వరదాచెక్క-(1), పరూట్, పరాటచెక్క, పరాటబద్ద, పరుపు3(2), పరుపుకట్టె, పరోటబిల్ల, పర్లింపుబద్ద, పారబద్ద, పొట్టె,పొట్టేం, బంటుబద్ద(2), బొంగురేపరు, వాపంబద్ద,వంపుపలక, సిరిబద్ద. ఇంటి కప్పు వేయడంలో వాడే,వల్చని చెక్క. దంతులమధ్య బిగించేది. చూ. చిత్రం [illegible] (కో. 21, 21, 26, 29, 30, 32, 33, 38, 42–44, 46; తె. 3, 5, 7, 20–23, 27, 29, 36, 38, 42; రా. 3, 18, 20, 30).

రుజ్జు : క్రి. చూ. రూ. చుద్దు (రా. 4).

రుద్దు : క్రి. రూ. రుజ్జు. పర్యా. గేరు, చేదు, జాజుచేయు, జువ్వు,తట్టు1(3), రగడాయించు. నీళ్లు చల్లిసున్నంచుచు, గట్టిగా అలుకు (తె 3, 4, 9, 36; రా. 16, 30).

రుద్దుచెక్క- : చూ. పర్యా. జేబందు(చెక్క-). పొడుగ్గా, సన్నగాఉండే కొయ్యతాపి. చెక్కసున్నం పట్టించిన తర్వాత ఎచ్చుపెచ్చులు లేకుండా సరిచేయడానికి తాపీ పనివాళ్లు వాడే పరికరం. చూ. చిత్రం 93 (కో. 23).

రుద్రవేణి : దర్వాజాలు, తలుపులు చేయడానికి పనికివచ్చే కలపనిచ్చే ఒక చెట్టు (రా. 16, 18, 20).

రుబ్బుడుగొయ్య : రుబ్బుడుపత్రపు పిడి (కో. 40).

రుబ్బుడుబత్రం : చూ. పర్యా. పాత్రం. రుబ్బడానికి వాడే గుండ్రటి రాయి (కో. 40).

రుబ్బురోలు : రుబ్బుకోడానికి వాడే చిన్నరోలు (కో. 7).

రువు : చుట్టు, ఒకసారి తిరిగిన తిప్పు (కో. 12).

రువ్వ : సన్నటి కాడ (కో. 3, 17).

రువ్వకట్టు : క్రి. చూ.పర్యా. పేలికతొక్కు. సన్నటిబద్దల్తో గాని పుల్లల్తోగాని కప్పు (కో. 1).

రువ్వు : క్రి. విసిరివేయు (తె. 15).

రూడ(చెక్క-) : చూ. రూ. రోడ(చెక్క-) (తె. 17, 18, 21, 22, 25–27, 33, 34).

రూపకం : చూ. పర్యా. పేను. విధానం, రూపం, పద్ధతి (కో. 16).

రూపాయి : ఒకరకం కొలబద్ద. దీనికి ఒకవైపున 36 అంగుళాలు, రెండోవైపున 24 తస్సులు, గుర్తించి ఉంటాయి. చూ. చిత్రం 125 (తె. 15).

రూపు : పైకప్పుకూ కిందినేలకూ మధ్యనున్న భాగం (కో. 8).

రూపుజేయు : క్రి. చూ. పర్యా. బిగించు. తాపు మొదలైన వాటితో గట్టిగా కట్టు (రా. 8).

రెక్క-1 : ఉ. రిక్క. పర్యా. చెక్క-2, పలక3(1). తలుపు రెండు చెక్కలలో ఒకటి. చూ.చిత్రం 174.1 (కో. 3, 9, 11, 14, 16, 19-21, 24, 26, 29-32, 38, 41; తె. 1, 2, 4, 5, 7, 15, 30, 31, 36, 38,40, 43; రా. 9, 25-27, 30, 32).

రెక్క-2 : (1) ఒంటిఆకు, ఆకులోని సగం చీలిక(కో.13, 18). (2) కొబ్బరిచాపలోని చివరిభాగం. దళ్లు కట్టడానికి వాడేది (కో. 20).

రెక్కలతలుపు : ఉ. రెక్కల్తలుపు. రెండు రెక్కలుగల తలుపు (కో. 3, 9, 11, 14, 16, 19, 21, 29,31, 32, 38, 41, 46; తె. 1, 2, 5, 38, 40, 43; రా. 26, 32).

రెట్ట : చూ. పర్యా. చెయ్యి1. సాచె పలకను చుట్టును కలుపుతూ బిగించే కొయ్యముక్క. చూ. చిత్రం 73.2 (రా. 21, 22).

రెడాక్సైడు : (< ఆం.Red oxide (of iron): Iron oxide, Fe_2O_3). చూ. పర్యా. ఎఱుపురంగురాయి. ఇనుము నిచ్చే ఖనిజశిలలకు మృద్రూపమైన ఈరకం జిగుటుమట్టిని సాంకేతికంగా 'ఓకర్'(*Ocher,Ochere*) అంటారు. ముదురుగోధుమ పసుపుపచ్చ రంగుల్లో ఉండే మట్టి 'లిమొనైట్' (Limonite) అనే ఇనప ఖనిజానికి, ఎర్రరంగులో ఉండేది 'హేమటైట్' (చూ. ఇనప రాయి)కు, మృద్రూపాలు. ఈమృత్తికలను రుబ్బి కడిగి రంగులు తయారుచేస్తారు. నీటిలో కలిపి గోడలకు, నూనెల్లో కలిపి కొయ్యవస్తువులకు, ఈరంగులు పూస్తారు. కృత్రిమంగా తయారైన రంగులు వీటికన్నా చౌకగా, సమృద్ధిగా దొరికినా ఈసహజమృత్తికలకన్నా నాసిరకానివే. ఇది జేగురురంగులోఉండే మెత్తని మట్టిరాయి. దీన్ని 'రెడిల్' (*Reddle*) అనికూడా పిలుస్తారు (రా. 28).

రెండుకళ్ళచ్చు : చూ. పర్యా. ఇటిక్కట్టు. ఒకేసారి రెండు ఇటికలు చేసే అచ్చు. చూ. చిత్రం 78(కో.48).

రెప్ప : ఆకు కిందిలో కప్పిన ఆకు కింది భాగం (కో.38).

రెప్పనామము : చూ. పర్యా. కప్పిపుచ్చు. పర్వాజా మీదుపై పచ్చికు రంగులు వేయడానికై తీసిన గీత. చూ. చిత్రం 172.3, 173.4 (కో. 27).

రెబ్బ : చూ. రెమ్మ. చిన్నరెమ్మ (కో. 6).

రెమ్మ : చూ. రూ. రెబ్బ (కో. 4, 5, 26).

రెలిపీయు : క్రి. చూపివేయు, తీపివేయు, రాళ్లవేయు (కో. 13).

రెల్లు : ఉ. రెల్ల, రెల్లి. పీటివారల్లోను, రెమ్మశేలల్లోపి, పెరిగే ట్యుణవిశేషం. పసుపుల మేతకు, ఇంటి కప్పుకు ప్రశస్తం. దీన్నే 'కాకివెదురు, వెర్రిచెరకు' అనికూడా పిలుస్తారు. *Saccharum spontaneum*, Linn., *S sara*, Roxb. (కో. 2, 6, 7, 19,28,30-32, 34; తె. 6).

రెళ్ళు : ఉ. విగ్రహానికి చెక్కిన రాతిపగలు (కో. 36).

రెవెల్ : ఉ. రేవలు. చూ. రూ. కెవలు (తె. 18, 35).

రే : చూ. రూ. రేగడి (తె. 17).

రేక1 : తాటిమట్టతో చేసిన చేట (కో. 8).

రేక2 : చూ. పర్యా. రాకబద్ద. పెంగగా ఉన్న ఒనికర్రల మీద పొడుగ్గా పరిచిన కర్ర (తె. 21).

రేకబద్ద : చూ. పర్యా. రాకబద్ద. పెంగగా ఉన్న ఒనికర్రల మీద పొడుగ్గా పరిచిన కర్ర (తె. 25).

రేకి : కొబ్బరికమ్మ (కో. 1).

రేకు1 : పలచని లోహపుపలక. చూ. చిత్రం 83.1 (కో. 1, 6, 11, 18, 19, 22-24, 26-30, 32, 35, 37, 39, 43-46; తె. 1, 4-7, 10, 11, 13-19, 21-23, 25-31, 34, 35, 38, 40, 42, 43; రా. 8, 9, 13, 14, 17, 22, 24, 28, 30).

రేకు2 : చూ. పర్యా. తగిరి. పల్చని కొయ్యముక్కలను చివ్వడానికి వాడే రేకు పనిముట్టు. ఒకవైపున వదునైన గాటి కలది (కో. 6; రా. 1, 5, 6).

రేకు[3] : చూ. పర్యా. ఆకు[2]. బండికుండను చక్రాన్ని కలిపే కర్ర. చూ. చిత్రం 74.2 (కో. 4, 6).

రేకు[4] : చూ. పర్యా. తొడుగు[1]. రసమట్టంమీది కవచం. చూ. చిత్రం 103.1 (తె. 22).

రేకుతాపి : చూ. పర్యా. బిళ్లతాపి. గచ్చును నున్నబరచ డానికి పనికివచ్చే చిన్నతాపి. చూ. చిత్రం 84 (తె. 16).

రేకుపార : రూ. పర్యా. చెలకపార. మట్టిపని చెయ్యడానికి వడ్డెవాడు, తైతులు వాడే పార. చూ. చిత్రాలు 129-132 (కో. 16).

రేకు(పెంక) : పల్చటిపెంకు (కో. 19; తె. 9).

రేకుబద్ది : చూ. పర్యా. బేలురేకు[1]. కట్టు వేయడానికి పనికి వచ్చే పలచగా సన్నగా ఉండే రేకుపట్టె (కో. 19).

రేకుబొంగు : రేకుగొట్టం. నీరు కప్పునుంచి కారడానికి వీలుగా అమర్చింది (తె. 13).

రేకుమట్టం : చూ. పర్యా. మూలమట్టం(1). మూలలు కొలవడానికి తాపీపనివాళ్లు వాడే పరికరం. ఆంగ్లంలోని 'L' ఆకారంలో చేయబడిన ఇనపబద్ది. దీని రెండు భుజాలమీదా పేళ్లు గీయబడి ఉంటుంది. చూ. చిత్రం 105 (కో. 25).

రేగడి : ఉ. రేగడ. విణ. రేగటి. రూ. రాగడి, రాగిడి, రే, రేవడి. జిగురుగల వల్లమట్టి. పెంకు, ఇటిక తయారీకి మంచిది (కో. 3, 14, 17, 19, 23, 31, 34, 42, 43, 47-49); తె. 3, 8, 10, 13, 14, 18, 20-25, 28-31; రా. 1, 10).

రేగాల్పు : పర్యా. అరకావిటిక, అర్ధకావుపెల్ల, కమురు గాల్పు(1). కారిటిక, కారుబెడ్డ. ముదరగాలిన ఇటిక (తె. 7, 10-12, 17, 19, 23-30, 33, 36-38).

రేగి : ఉ. రేగు. రష్మారమి 10-12 అడుగుల ఎత్తున పెరిగే ముళ్ళచెట్టు. పదునైన పన్నటి ముళ్లు, వంగల కొమ్మలు, బూడిదరంగు బెరడు, పసుపచ్చ పూత్తా టి లక్షణాలు. కొమ్మలు కంచెకు, పంట్లు తివ [illegible] తుంట్లు పైద్యానికి పనికివస్తాయి. దీన్నే 'బార, రేణి, రేను, రేనె, సీకి' అనికూడా పిలుస్తారు. *Zyzyphus jujuba*, Lamk.(కో.40; తె.3,5,14).

రేగు : క్రి. చూ. పర్యా. రలుగు. నిప్పు అంటుకొను, ముట్టుకొను (కో. 13).

రేడియోపింజాళ్ళి : పక్కాల నగిషీలు చేసిన డాకార్చి (కో. 32).

రేవడి : చూ. రూ. రేగడి (కో. 6, 26, 28; తె. 1).

రేవు : పర్యా. గొట్టం[2](1). ఆమునుంచి పొగ పోవడానికి ఉంచిన గొట్టం (కో. 36, 46; తె. 3, 4, 13).

రేవులు రేవులు : బ. ఉ. రేవుల్రేవులు. వెనుగాడిమీది కూన కప్పులో ఒకదానికింద మరొక కూన వచ్చినందున ఏర్పడిన మిద్రుపల్లాలు (తె. 25).

రేసు : చూ. పర్యా. మోటు[2]. ఇటికకు అతుక్కున్న మట్టి పెళుసు (తె. 2).

రైలుబొగ్గు : పర్యా. అందాసుబొగ్గు, కంట్రాక్టుబొగ్గు, కర్రి బొగ్గు, బండబొగ్గు, బెంగాలుబొగ్గు, బొగ్గురాయి, రాకాసి బొగ్గు, రాక్షసిబొగ్గు, రాస్తాబొగ్గు, సింద్రీబొగ్గు, సీమబొగ్గు, వ్వేసనుబొగ్గు, భూగర్భంనుంచి తవ్వితీసినబొగ్గు, నేలబొగ్గు. (కో. 18, 30, 38; తె. 4, 13, 36; రా. 1, 4, 6, 8, 22, 30, 32).

రైలు(వారి)పెంకు : ఉ. రెయిలు. చూ. పర్యా. మంగుళూరి పెంకు. యంత్రంతో తయారుచేసే పెద్ద పెంకు. బరువుగా మందంగాఉంటుంది. చూ. చిత్రం 280.3 (కో. 4, 6, 9).

రైల్వేపెంకు : (<ఆం. Railway). చూ. పర్యా. మంగుళూరిపెంకు. యంత్రంతో తయారుచేసే పెద్ద పెంకు, బరువుగా మందంగాఉంటుంది. చూ. చిత్రం 280.3 (కో. 29).

రొచ్చు : (1) చూ. పర్యా. పుర్రు[1]. నీళ్లు ఎక్కువైనబురద (కో. 33; తె. 15). (2) చూ. పర్యా. గంజు. పశువుల మూత్రం (కో. 10).

రొజ : చూ. పర్యా. చక్రం(1). బండికుండలో దిగించిన ఆకులనుపట్టిఉండే గుండ్రటి కొయ్య చట్రం.చూ. చిత్రం 74.1 (కో. 16).

రొట్ట : రూ. రొడ్డ, లొట్ట. పచ్చి ఆకులుగల చిన్నకొమ్మ. పొట్టిగా మందంగాఉన్న మొక్క మొదలు (కో. 14, 16, 23, 25).

రొట్టి : వంచని పచ్చి పెంకు (కో. 21).

రొడ్డ : ఉ. రొడ్డె. చూ. రూ. రొట్ట (కో. 2, 4, 7, 9).

రొంటబిగింపు : రెండు గుజ్జులను నాటడం (కో. 48).

రొంటబిగువు : చూ. పర్యా. జమిటికొమెర. రెండు కొయ్యలుగల కొమర (కో. 47).

రొమ్మ : చూ. పర్యా. లప్ప(మోటి). చూరుకు ఆధారంగా గోడలో నాటిన కర్ర (తె. 8).

రొయ్య : చూ. పర్యా. బూడిద. వస్తువులు కాలగామిగిలిన పొడి (కో. 4, 5).

రోకలి : (ఐ.రోకళ్లు). దంచడానికి వాడే పొడుగాటి కొయ్య (కో. 23, 29, 49; తె. 15).

రోకు : (1) ఉ. రూక. వైపు, దిక్కు (తె. 11, 26, 29, 33, 34). (2) చూ. పర్యా. బాజు2. పక్క, వంక, వెంట (తె. 13, 30).

రోకుటిల్లు : చూ. పర్యా. ఎకేరి(ల్లు). ఒక్కగది ఇల్లు (తె. 11).

రోటిదుక్క : చూ. పర్యా. మొద్దు2. గానిగకట్టె తిరగడానికి ఆధారంగా నాటబడిన లావాటి కొయ్యదుంప. చూ.చిత్రం 54.4 (కో. 8).

రోడ(చెక్క) : ఉ.రోడా, లోడ. రూ. రూడ (చెక్క). చూ. పర్యా. చెక్కతాపి. కొయ్యతోచేసిన తాపి.గరుకుగా ఉన్నచోట్లను చదరం చేయడానికి వాడేది. చూ.చిత్రం 92 (తె. 3, 4, 7, 12, 13, 15, 24, 29, 30, 35, 36, 38, 42).

రోడు : (<ఆం.Road). పర్యా. చప్తా. సడక్‌రోడ్డు, పడుగు, సాతే. మంచిబాట (కో. 28, 31; తె. 3, 5; రా. 13).

రోడుపార : చూ. పర్యా. కెవాల. పొడుగాటి కొమ్మల ఒకరకం పార. మట్టి తవ్వకానికిగుల్లగాఉన్న నేలను ఎత్తిపోయడానికి పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 135 (రా. 9).

రోద : చూ. పర్యా. చక్రం(1). బండిపుండలో దిగించిన ఆకులను పట్టిఉండే గుండ్రటి కొయ్యచట్రం. చూ చిత్రం 74.1 (తె. 4).

రోలరు : (<ఆం. Roller).చూ.పర్యా. కంకర(రాయి). పునాదులు చిట్టపరచటం, క్లాములు పోతపొయ్యటం, రోడ్లు వేయటం మొదలైన పనులకు పనికివచ్చే రాతిముక్కలు (కో. 8).

రోలు1 : పర్యా. బిడి2. దంచడానికి పనికివచ్చే రాతి చిమ్మ (కో. 7, 11, 16, 43; తె. 29; రా. 2, 28).

రోలు2 : చూ. పర్యా. గాడి1. గానుగరాతి చక్రం తిరిగే సన్నటి గుంత్రటి కాలవ. చూ. చిత్రం 54.13 (కో. 13; తె.37; రా. 4,13).

రోలురాయి : చూ. పర్యా. గానుగరాయి. గానుగకున్న రాతి చక్రం. చూ. చిత్రం 54.1 (కో. 35).

రోళ్ళందాన్ : (<హిం.). ఉ. రోకెందావె, రోపిందావె, రోవెందావ. (బ.రోళ్ళందాన్లు, రోళ్ళందాలు). చూ. పర్యా. గాలికిటికే. వెలుతురుకోసం గోడల్లో ఎత్తుప పెట్టే చిన్న కిటికే (తె. 7, 21, 29,31, 33, 40,43).

రోళ్ళందానదర్వాజా : చూ. పర్యా. మూలకోపుచాకోలు. పైప గాలికిటికేఉన్న ద్వారబంధం (తె. 29).

రౌండార్చి : (రౌండు+ఆర్చి). చూ. రూ. రౌనార్చి (కో. 38; రా. 31).

రౌండు : (<ఆం. Round). చూ. రూ. రౌమ (కో. 11,29; తె. 42; రా. 11).

రౌండుబిల్డీ : గుండ్రటి పెంకుబిల్డీ (రా. 10).

రౌండుమెట్టు : చూ. రూ. రౌనుమెట్టు (కో. 43, 47–49; తె. 42; రా. 31).

రౌండువంతె : ఉ. రౌడ్వంతె. చూ. వర్యా. రౌనుమెట్టు. గుండ్రంగాఉండే మెట్టు (తె. 26).

రౌతు : చూ. పర్యా. రాయి[2]. ఘన్న ఖనిజాల కలయిక వల్ల ప్రకృతిలో సహజంగా ఏర్పడిన ఘనపదార్థం. శిల; ఘన్నమృత్తికలను కలిపి కృత్రిమంగా కాల్చి తయారు చేసిన ఘనపదార్థం. ఉదా: ఇటికరౌతు. మొ. (తె. 3–5, 13, 15–17, 29–35, 38, 40, 44).

రౌతుకచ్చు : రాళ్ల పైకి కనిపించే సున్నపు పూత వేయని గోడ. చూ. చిత్రం 268.7 (తె 36).

రౌతుకప్పు : చూ. పర్యా. బండపరుపు. వాసాలమీద రాళ్ల పరిచి సున్నంతో అతికించేసిన కప్పు. చూ. చిత్రం 267 (తె. 21, 26, 27).

రౌతుకాడి : ఆవరణ చుట్టూ తిప్పిన ముళ్లతీగకు ఆధారంగా ఉంచే రాతి గుంజ (తె. 19).

రౌతుపూరిల్లు : రాతిగోడలు, గడ్డికప్పుగల ఇల్లు (తె.35).

రౌతుబిల్ల : చూ. పర్యా. గానుగరాయి. గానుగచుట్టే రాతి చక్రం. చూ. చిత్రం 54.1 (తె. 33).

రౌతురట్టు : చూ. పర్యా. రాయిగీయి. రాళ్లను పేర్కొంటూ వాడే కూతపదం (తె. 21, 23, 34).

రౌనార్చి : (రౌను <ఆం. Round). రూ. రౌండార్చి. వర్యా. గోలికమాను, దోసకాయకమాను, నిండార్చి, బొండుకమాను, రింగార్చి, రౌనుకమాను. గుండ్రంగా ఉండే ఆర్చి. చూ. చిత్రం 237 (కో. 2, 6, 8, 13, 15, 18, 21, 23, 28, 29, 31, 33–35, 37, 39, 41, 43, 44; తె. 2, 4, 6–8, 12, 16, 20, 22; రా. 30, 32).

రౌను : రూ. రౌండు. చూ. పర్యా. గుండ్రం. వర్తులం. వలయాకారం (కో. 3, 5, 10, 13, 14, 17, 24, 25, 30–32, 34, 37, 39, 42, 43, 46; తె. 2, 5, 7–10, 15, 21, 23–26, 33, 38, 39, 41; రా. 30).

రౌనుకమాను : చూ. పర్యా. రౌనార్చి. గుండ్రంగాఉండే ఆర్చి. చూ. చిత్రం 237 (తె. 9, 10, 18, 21, 28, 32, 37; రా. 16, 25, 29).

రౌనుగూడు : పర్యా. గుండుగూడు, చెంబుగూడు, బెండుగూడు. గుండ్రంగాఉండే గూడు. చూ. చిత్రం 211 (తె. 9, 10; రా. 15, 16, 30)

రౌనుచిడీ : చూ. పర్యా. రౌనుమెట్టు. గుండ్రంగాఉండే మెట్టు (తె. 19, 33, 34).

రౌనుతంతె : ఉ. రౌన్తంతె. చూ. పర్యా. రౌనుమెట్టు. గుండ్రంగాఉండే మెట్టు (తె. 17, 18, 25).

రౌనుబిట్టీ : పర్యా. గుండ్రంబిట్టీ, చక్రంసూల, చుట్టుబిట్టీ. గుండ్రంగాఉండే సున్నపుబిట్టీ. చూ. చిత్రం 64 (కో. 13, 50; తె. 11, 12, 29).

రౌనుబావి : చూ. పర్యా. గోలుబావి. గుండ్రటి చుట్టు గోడగల బావి. చూ. చిత్రం 292 (తె. 7, 16; రా. 25).

రౌనుమెట్టు : రూ. రౌండుమెట్టు. పర్యా. గుండ్రపుమెట్టు, గుండ్రూసుతంతె, గోలుసిడీ, చుట్టుతంతె, బొట్టమెట్టు, రౌండువంతె, రౌనుచిడీ, రౌనుతంతె. గుండ్రంగాఉండే మెట్టు (కో. 18, 19, 25, 30, 37, 38, 44; తె. 1, 3, 5, 16)).

రౌనురౌతు : చూ. పర్యా. గుండు[3]. గుండ్రంగాఉండే రాయి (తె. 19).

రౌలి : పూజారి, ముహూర్తనిర్ణయంచేసేవాడు (కో. 1).

ల

లకోటు : చిగింపు, బంధనం (కో. 47).

లక్కాకు : చూ.పర్యా. కుయ్యా[1].చక్రానికి ఇరుసుకు దూర్చే రంధ్రానికి లోపలా బయటా వేసిన ఇనపకట్టు (కో. 34).

లక్ష్మికమ్మి : ఉ.లక్ష్మీం-. రూ లచ్చిమికమ్మి. చూ. పర్యా. ఉత్తరాసి. దర్వాజా చట్రపు పైపెట్టి. చూ. చిత్రం 173.6 (కో. 16, 17, 19, 25, 26).

లక్ష్మిపట్టె : ఉ. లక్ష్మి - లక్ష్మీ-, రూ. లచ్చిమిపట్టి. చూ. పర్యా. ఉత్తరాసి. దర్వాజా చట్రపు పైకమ్మి. చూ. చిత్రం 173.6(కో. 33,40-45; రా. 4,13,29, 30, 32).

లగవు : చూ. పర్యా. తోజు. తేలిక, సులభం (రా. 13).

లగాయితు : మొదలుకొని (కో. 21).

లగాయించు : క్రి. చూ. పర్యా. కుట్టు[1](1), పేర్చు. ఒక దానిపై ఒకటి క్రమంలో నిలుపు (తె. 31).

లంక : ఏటి మధ్యనున్న భూమి (కో. 32).

లంకమట్టి : చూ. పర్యా. ఒండు[1](1). వరదల్లో కొట్టుకొని వచ్చిన మెత్తని మట్టి. పెంకు తయారీకి ప్రశస్తం. (తె. 2).

లంకి : ఎట్లనో, దున్నలనో కలిపి ఒకే కాకికించు చేర్చడం (కో. 30).

లంకించు : క్రి. ఉ. లంకిచ్చు. చూ. పర్యా. కలిపిచ్చు. అతుకు, కలుపు, అంటుకొనేటట్లుచేయు (తె. 16).

లంకిపేడు : చూ. పర్యా. గెలవాసం. ఒకదానికొకటి తగిలించిన వాసాల జంట. చూ. చిత్రాలు 8.1, 260 (కో. 17).

లంకీలి : చూ. రూ. లంకె (కో. 2).

లంకె : ఉ. లంకి, లంకై, లైంక. రూ. వంకి. చూ. పర్యా. కచ్చు[1](2). చుట్టు గుడినెల కప్పుకింది చట్రానికి పోతు, పెంటి వాసాలను తగిలించే పద్ధతి. చూ.చిత్రాలు 257.3, 258 (కో. 14, 16, 17, 20, 22, 32; తె. 2, 36, 39).

లంకెబద్ద : చూ. పర్యా. గెలవాసం. ఒకదానికొకటి తగిలించిన వాసాల జంట. చూ.చిత్రం 8.1,260 (కో.20).

లంకెబోదె : పర్యా. చూ లంకీలి. వాడుక ముఖ్యంగా చెక్కిన కొమ్మ స్తంభంమీది పీట. చూ. చిత్రం 259 (రా. 27, 30).

లంకెవాసం : చూ. పర్యా. గెలవాసం. ఒకదానికొకటి తగిలించిన వాసాల జంట. చూ. చిత్రం 8.1, 261 (కో. 16).

లంకె : ఉ. లంకి. రూ. లంకీలి. పర్యా. చీలిక, లంకెద. గానుగకర్రను కాడికిలిపి కట్టే తాడు లేక తీగ (కో. 12, 14, 16, 18).

లచ్చాము : (లచ్చి + ఆము). చూ. పర్యా. కొల్లాము. సుమారు 80 పాయ్యలుండే ఆయిదాడు అంతస్తులుగా పేర్చబడిన లక్ష ఇటుకలను కాల్చే పెద్దబట్టీ. చూ.చిత్రం 58 (కో. 14).

లచ్చిమికమ్మ : ఉ. లచ్చిం-, లచ్మ-. చూ. రూ. లక్ష్మికమ్మ. (కో. 21, 23; తె. 1, 2).

లచ్చిమిపట్టె : చూ. రూ. లక్ష్మిపట్టె (తె. 41).

లచ్చివారం : చూ. పర్యా. బేస్తవారం. గురువారం (కో. 16).

లజ్జు : చూ. పర్యా. మెకువ(1). మెత్తదనం (తె. 17).

లట్కా : చూ. పర్యా. తొక్కుడు[1]. గోడ కట్టేటప్పుడు మనుషులందు పెంచుకోడానికి అవసరాలకు ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు పేర్చిన రాయి. చూ. చిత్రం 159.5 (తె. 5, 16).

లట్టగువ్వ : ఉ. లట్టాగువ్వ. వత్తగుల్ల (తె. 13, 15).

లత : చూ. పర్యా. కాలు[2]. చెక్కడిపువ్వు. చూ. చిత్రం 276.20 (తె. 2).

లతారిచ్చు : క్రి. చూ. పర్యా. కలిపిచ్చు. అతుకు, కలుపు, అంటుకొనేటట్లుచేయు (రా. 10).

లదిపట్టు : చూ. పర్యా. గూత. చెక్కలోంచి వచ్చిన చచ్చు భాగం (రా. 17).

లద్దు : గామగ దూలానికి చింతకాయను తగిలించే తీగ (కో. 27).

ద్దిలపాపు : చూ. పర్యా. గూత. చెక్కలోని పుచ్చిన చప్పు వాసం (తా. 18).

లప్ప[1] : ఉ. లొప్ప. రూ. లాపు. చూ. పర్యా. సీల(1). గానుగ చక్రం బెవగకుండా బిగించే కొయ్యముక్క (తె. 31, 37).

లప్ప[2] : (1) చూ. పర్యా. ఒంకిరాయి. పంచలు మించడానికి పీలుగా అడ్డవాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చేటట్లుగా బిగించిన రాయి. ఈరాత ముందుభాగంలో చెక్కబడిన గాడిలో అడ్డవాసం వేస్తారు (తె. 19). (2) చూ. పర్యా. చీలుపువాటం, ఆదిక నిర్మించడానికి గోడలో పాలిన కొయ్య (తె.19).

లప్ప[3] : చూ. పర్యా. గడ్డి[1](1). పాడిగాఉంటే మట్టిదిత్తిక (తె. 29).

లప్ప(మోటి) : పర్యా. చీరాలా, పేంటు, రొమ్మా. చూరును ఆధారంగా గోడలో నాటిన కర్ర (తె. 17, 19, 27).

లబ్బ : చూ. పర్యా. పెదుపు. ఎక్కువదనం (రా. 20).

లబ్బీసు : (<ఆం.Rubbish). చూ. పర్యా. తంకర (రాయి). పునాదులు దిట్టపరచటం, క్లాబులు పోత పొయ్యటం, రోట్లువేయటం మొదలైన పనులకు పనికి వచ్చే రాతి ముక్కలు (కో. 33, 45).

లబ్బు : ఎక్కువ (తె. 37).

లంప : ఉ. లొంప. చూ. పర్యా. వాడ. ఒకే కులంవాళ్లుండే గ్రామభాగం (కో. 47).

లండి : ఒకరకం గడ్డి. చేపుటకర్రగా ఎకికివస్తుంది (తె. 38).

లండిపాడు : చూ. పర్యా. దికల్‌పాపు.కాడివి పోలుగర్రకు కలిపి కట్టే పాడు. చూ.చిత్రం 74.8 (తె. 11).

లాకు : చూ. పర్యా. ఆకు[2]. బండికుండను చక్రాన్ని కలిపే కర్ర. చూ. చిత్రం 74.2 (రా. 8, 9).

[illegible] : క్రి. చూ. పర్యా. నిర్దలించు(1). కొయ్య పాదపై [illegible] (తె. 18).

లాగు[2] : చూ. పర్యా. గానుగకట్టె. గానుగదాతిని తగిలించే కొయ్యమూలం. చూ. చిత్రం 54.2 (రా. 25).

లాజు : క్రి. కూడా. చూ. రూ. లాదు (కో. 20, 25, 29, 31; తె. 24; రా. 31).

లాటు : (ఉ. లాట్లు). కిట్టెల చుప్ప (కో. 25, 26, 28, 29, 31; తె. 2).

లాదాంబిల్ల : చూ.పర్యా. తుంటిబిల్ల. పెంకు కింది చూరును బిగించే చెక్క. చూ. చిత్రం 276.18 (కో. 1).

లాదు : క్రి. కూడా. రూ. నాదు[1], లాజు. తారసరాతిని అతకటం; తారసరాళ్లే కప్పువేయు. చూ. చిత్రం 266.3 (కో. 14_18, 21, 28, 32_34, 37_39, 41_50; తె. 1, 6, 15, 16, 43; రా. 1, 4, 6, 8_10, 13_15, 21, 30).

లాదుబిళ్ళ : చూ.పర్యా. తారస. చిన్నవైజు ఇటిక. పలచగా చదరంగా ఉంటుంది. ఇంటికప్పు తయారీలో వాడుతారు. చూ. చిత్రం 33 (కో. 39; రా. 15).

లాదురాయి : ఉ. లాద్రాయి, లాద్రాయ. చూ. పర్యా. తారస. చిన్నవైజు ఇటిక. పలచగా చదరంగా ఉంటుంది. ఇంటికప్పు తయారీలో వాడ్తారు. చూ. చిత్రం 33 (కో. 33, 37, 41, 44_50; రా. 8, 14).

లాదుసున్నం : చూ. పర్యా. తారసుసున్నం. ఇంటికప్పు లాదడానికి వాడే బాగా జిగుటన్న మెత్తటిసున్నం. ఒకటి రెండు సార్లు గానుగాడివది (కో. 32; తె. 43).

లాప[1] : చూ. రూ. లప్ప[1] (తె. 28).

లాప[2] : గానుగరాయి కదలకుండా గానుగ కర్రెకు అటూఇటూ బిగించిన చెక్క (తె. 36).

లాపట్టు : క్రి. నెత్తికెత్తుకొను (తె. 15).

లాలంబరు : (<హిం.) ఎరుపు కలిసిన లేతపసుప్పచ్చ రంగు (తె 42).

లాలిబండి : చూ. పర్యా. గడిమాను. తలుపు చెక్కలను మూస్తూ గోడల్లోని కంతల్లోకి దూర్చబడే రోకలివంటి పెద్ద గడియ. చూ. చిత్రాలు 189-191 (రా. 17).

లావు : (1) దట్టంగాఉండటం (కో. 1, 19, 24, 26,31, 34, 38, 43; తె. 6, 8, 42, 43; రా. 2,20-22). (2) చూ. పర్యా. ఉరువు. ఎక్కువ, పెద్ది (కో. 1).

లింగపట్టె: చూ. పర్యా. చూపుకమ్మి. సన్నటి చూపుచెక్క (తె. 24).

లింగంబావి : చూ. పర్యా. దిగుబావి. నీళ్ల కోసం దిగడానికి మెట్లు పెట్టిన బావి. చూ. చిత్రం 297 (తె. 42).

లింగరాయి1 : దీన్నే సుద్దరాయి అనికూడా అంటారు. మెగ్నీషియం సిలికేట్ అనేద్రవ్యానికి నియమితాకారంలేని ఖనిజాలరూపంలో ఉన్న ఈరాతిని సాంకేతికంగా 'సబ్బు రాయి, స్టియటైట్' (*Soap – stone, Steatite*) అంటారు. ఇది మెత్తగా జిడ్డుగాఉంటుంది. 'సర్పెంటీన్' (చూ. నల్లరాతినార్రాయి)తో కలిసి లభించే ఈరాయి ఎంత ఉష్ణోగ్రతకైనా తట్టుకోగలదు కాబట్టి బాయిలర్లు, గ్యాస్‌బర్నర్లు మొదలైనవాటిలో వాడబడుతున్నది. కాగితం, రంగులు, రబ్బరు మొదలైనవాటి తయారీలో నింపుద్రవ్యం (Filler) గాను, చర్మపరిశ్రమ, ఱుద్దిచేసే చమురు (Lubricant), క్రేయాను, ఫేస్ పౌడరు, వస్త్రపరిశ్రమలో జిడ్డుపోగొట్టే ద్రవ్యంగాను, ఈరాతిపొడి వాడుకలో ఉన్నది. కఠినంగాఉండే ఈరాతి ఏకాలను ప్రయోగశాలల్లో, యంత్రాగారాల్లో భిన్న ప్రయోజనాలకు వాడుతున్నారు. 'టాల్కం' రాతికి (Talcum : చూ.సుద్దరాయి) స్థూలరూపమైన ఈరాయి సాధారణంగా తెలుపు బూడిదరంగునీడల్లో దొరుకుతుంది. కొద్ది సమయాల్లో ఆకుపచ్చ,ఎరుపురంగుల లేతచాయల్లో కూడా దొరకటం కద్దు. పరుపుపొరాయిగా గూడా దీన్ని వాడుతున్నారు (కో. 40).

లింగరాయి2 : చూ. పర్యా. గుబ్బిగద్ద. భూమిలో పాతవ రాతిదిమ్మ. సారెను సులువుగా తిప్పడానికి ఉపయోగపడేది. చూ. చిత్రం 73.8 (తె. 41).

లిచ్చెన : చూ. రూ. నిచ్చెన (కో. 28).

లిమింటు : (< ఆం. Limit). ఆపుదల (రా. 1).

లుక్కు : చూ.పర్యా.పట్టు2. దర్వాజా కిటికీచట్రాలు గోడలో కదలకుండా నిలవడానికి కమ్మీలకు పక్కవ బిగించిన ఇనపబద్దీ. వంపుగా ఉంటుంది. (తె. 18).

లుంగు : చూ పర్యా. గొడుగు. పిడప మధ్యలోవి మేకు వంటి భాగం. చూ. చిత్రం 184.7 (తె. 44).

లుంబు : మూలం చివరి ఆర్చిగోరంగాచెక్కిన భాగం(తె.30).

లూకు : చూ. పర్యా. గొడుగు. పిడప మధ్యలోవి మేకు వంటి భాగం. చూ. చిత్రం 184.7 (తె. 29).

లెక్క : ఉ. లెక్కె. దూ. నెక్క. పర్యా. ఉపవ, గణితం, పదం(1), పరిమితం. సంఖ్య, గణన, పద్ధ (కో. 32: తె. 1, 5, 6, 12, 28, 36, 38, 44).

లెక్కవాడు : ఉ. లెక్కోడు. చూ. పర్యా. చీమువట్టిన వాడు. ధనవంతుడు (రా. 10).

లెక్కాచారం : లెక్కతీసు (రా. 21).

లెగుచు : క్రి. పర్యా. ఎగయు. పైకిలేచు (తె. 39, 41).

లెంకపీట : (లెంక<లంకె). చూ. పర్యా. గెడవాసం. ఒకదానికొకటి తగిలించిన వాసాలజంట. చూ. చిత్రాలు 8.1, 260 (తె. 39).

లెంటాల్ : (ఇ. లెంటాల్లు). చూ. పర్యా. గాలికిటికే. వెలుతురుకోసం గోడల్లో ఎత్తువపెట్టే చిన్నకిటికీ (తె. 21).

లెంబరిబెడ్డ : (లెంబరి. < ఆం.Number). చూ.పర్యా. వంబరిబీకె. సర్కారుప్రమాణాలప్రకారం సరైన కొలతల్లోఉన్న పెద్ద ఇటిక. చూ. చిత్రం 12 (కో. 6).

లెయ్యకుండు : క్రి. లేవనుండాఉండు (తె. 34).

లెవలార్చి : (లెవలు <ఆం. Level). చూ. పర్యా. మట్ట మార్చి. పైభాగం బిల్లపడపుగాఉండే ఆర్చి. చూ.చిత్రాలు 238, 240 (తె. 22).

లెవలు1 : ఉ. లెవిల్, లెవిలి, లెవెలు, లెవ్వలు, లేవల్, లేవెలు. రూ. లెవెల్. చూ. పర్యా. మట్టం1. అంతటా ఒకే ఎత్తులో ఉండడం (కో. 1, 5, 8, 13, 14, 22-24, 28-30, 35, 39; తె. 7-10, 12, 28, 30, 34, 38, 40, 42, 44; రా. 8, 11, 19-21, 27.)

లెవలు2 : ఉ. లేవెల్, లెవిలి, లెవెలి, లేవలి, లేవిల్. (బ. లెవల్లు, లెవళ్లు, లెవల్సు). చూ. పర్యా. లెవల్ బాటిలు. నేలమట్టం సరిచూడటానికి 'టీటి'లాగా ఉపయోగపడే తాపీపనివాళ్ల పరికరం. అడుగు చదునుగా ఉన్న చిన్న రేకుపెట్టెలో ఏదైనా ద్రవంపోసి గాలి బుడగను లోపలికి వదిలి బిగిస్తారు. పెట్టె పైభాగాన అద్దం ఉంటుంది. పైపైపున మధ్యలో గీత ఉంటుంది. గాలిబుడగ సరిగా గీతదగ్గర ఉంచే మట్టం సరిపోయినట్లు (కో. 12, 19, 21, 23, 29; తె. 11, 25, 29,33, 34; రా. 2, 31).

లెవలుబద్ద : చూ. పర్యా. జేబందు(చెక్క-). పొడుగ్గా సన్నగాఉండే కొయ్యతాపీ. చెక్క-సున్నం పట్టించిన తర్వాత ఎచ్చుపెచ్చులు లేకుండా తాపీపనివాళ్లు వాడే పరికరం. చూ. చిత్రం 93 (తె. 5).

లెవల్‌బాటిలు: (ఆం. Level bottle).ఉ. లెవల్‌బాటర్, లెవలుబాట్లి, లెవలుబాల్ట్, లెవలుబాల్టి. (బ. -బాటిల్లు, -బాటిల్సు, -బాట్లీలు,-బాట్లు). రూ. లెవల్‌బాటు. పర్యా. దుర్బిణి, మట్టం2, మీటరు, లెవలు, లెవెలుమట్టం. నేల మట్టం సరిచూడటానికి 'టీటి'లాగా ఉపయోగపడే తాపీ పనివాళ్ల పరికరం. అడుగు చదునుగాఉన్న చిన్న రేకు పెట్టెలో ఏదైనా ద్రవంపోసి గాలిబుడగను లోపలకు వదిలి బిగిస్తారు. పెట్టె పైభాగాన అద్దం ఉంటుంది. పైవైపు సరిగా మధ్యలో గీత ఉంటుంది. గాలిబుడగ సరిగా గీత దగ్గర ఉంచే మట్టం సరిపోయినట్లు (తె. 4, 6, 12, 13, 17, 22, 24, 26, 28, 30, 37, 38, 44).

లెవల్‌బాటు : ఉ. లెవెల్‌బాటు. (బ. బాట్లు). చూ. రూ. లెవల్ బాటిలు. (తె 18, 21, 27, 32, 36).

లెవెలుమట్టం : ఉ. లెవలుమట్టం, లెవెలిమట్టం. చూ. పర్యా. లెవల్‌బాటిలు. నేలమట్టం సరిచూడటానికి 'టీటి' లాగా ఉపయోగపడే తాపీపనివాళ్ల పరికరం. అడుగు చదుమగాఉన్న చిన్న రేకుపెట్టెలో ఏదైనా ద్రవంపోసి గాలిబుడగమ లోపలికివదిలి బిగిస్తారు. పెట్టె పైభాగాన అద్దం ఉంటుంది. పైవైపు మధ్యలో గీత ఉంటుంది. గాలిబుడగ సరిగా గీతదగ్గర ఉంచే మట్టం సరిపోయినట్లు (కో. 8, 9, 26; తె. 1, 2, 10, 39).

లేకొను : క్రి. లేకుంటు (కో. 32).

లేత : చూ. పర్యా. మసర. రంగు యొక్క మసకదనం (తె. 3).

లేబరి : (<ఆం. Labourer). ఉ. లేబరు.(బ.లేబర్లు). చూ. పర్యా. కూలివాడు, పనివాడు. దినభత్యం తీసుకొనే వాడు (కో. 8, 43; తె. 26).

లేబరువాడు : చూ. పర్యా. కూలివాడు. పనివాడు, దివ భత్యం తీసుకొనేవాడు (కో. 32).

లేయర్ : (<ఆం. Layer). ఉ. లేరు. (బ. లేయర్లు). చూ. పర్యా. పడకి. రాళ్లల్లో, ముఖ్యంగా మస్టురాళ్లలో (Sadimentary rocks), రేకులురేకులుగా కనిపించే సన్నని పల్చని రాతిపలక (కో. 9, 22, 30; తె.24).

లేసు : చూ. పర్యా. ఆతా. ఇల్లుకట్టే స్థలం; అందుకు తగిన చోటు (రా. 6).

లైనుకడ్డీ : చూ. పర్యా. దొడ్డికడ్డీ. గుజ్జులమీద బిగించే అడ్డకర్ర. చూ. చిత్రం 248.4 (కో. 29).

లైనుదోరి : (<-ఆం. Line ,- దోరి<హిం. డోరీ). చూ. పర్యా. దారం(1). గోడలు తిన్నగా ఉన్నవో లేవో సరిచూడటానికి బేల్దారులు వాడే తాడు (తె. 24).

లైనుదారం : చూ. పర్యా. దారం(1). గోడలు తిన్నగా ఉన్నవో లేవో సరిచూడటానికి బేల్దారులు వాడే తాడు (తె. 21, 36).

లైనుదిమ్మ : చూ. పర్యా. మూలదిమ్మ. గోడికట్టుబడి గుర్తించడానికి మూలల్లో కట్టిన దిమ్మ (కో. 26).

లైనుముగ్గు : చూ. పర్యా. పిడికిటి కర్ర.వేళ్లసందులనుంచి ముగ్గుపిండి వదలుతూ గీసిన సమాంతరరేఖలు (తె. 6).

లైనువంతె : ఉ. లైన్వంతె. చూ. పర్యా. సాదామెట్టు. నలుపలుకలుగాఉండే అరుగుతో వంకలు వంపులు లేకుండా నిటారుగా కట్టిన మెట్టు (తె. 26).

లైంస్టోన్ : (<ఆం. Lime stone). చూ. పర్యా. ఎర్ర మొరం (రాయి). సాంకేతికంగా

—సున్నపురాయి' (*Calcite*, Calcium spar, Carbonate of lime, Lime stone = $CaCO_3$) అనబడే ఈశిలాజాతి భిన్నరూపాల్లో, భిన్న లక్షణాలతో విస్తృతంగా దొరకుతుంది. భూగర్భంలో నిక్షిప్తమైన జీవరాశుల శిధిల శరీరభాగాల్లోను 'కాల్సైట్' అనే ద్రవ్యం తీవ్ర తాపపీడనాలవల్ల మొదట ఈరకం రాయిగా మారి, తర్వాత దీనికణాలు స్ఫటికీకరింపబడి 'చలవరాయి' (*Marble* : చూ. ఎర్రరాయి) గా పరిణమిస్తుంది. రకరకాలుగా ఉండే ఈరాయి శుద్ధత, స్వభావ లక్షణాలనుబట్టి భిన్న ప్రయోజనాలకు ఉపయోగపడుతుంది. ఫెల్స్పార్ కాఠిన్యంలో సగంమాత్రమే (= 3) దీనికున్నది. జిగటగా ఉండే ఈరాతి రకాలను కాల్చి పిమెంటును, గుల్లగా ఉండే రకాలను కాల్చి సున్నాన్ని తయారు చేస్తారు. పరిశుద్ధంగాఉండే ఈరాతిరకాలు గాజు, సబ్బు, కాగితం, రంగులు, బ్లీచింగ్ పౌడరు మొదలైన వాటి తయారీలో పనికివస్తాయి. ఇదిశుద్ధంగా ఉన్నప్పుడు తెల్లగాను, ఇసుము మొదలైన లోహాల కలయికవల్ల ఎరుపు, గోధుమరంగు, ఆకుపచ్చ, నీలం మొదలైన రంగుల్లోను, దొరకుతుంది. ఈ శిలాజాతికి చెందినవి చాలా రకాల ఇళ్ల కట్టడంలోను, రోడ్లువేయడంలోను, అలంకరణ సామాగ్రిగాను, ఎక్కువగా వాడుకలో ఉన్నాయి. సుద్ద, సున్నం, ఈరాతిజాతికి చెందినవే. (రా. 28).

లొట్ట1 : రూ. లొట్టె, లొండ. చూ. పర్యా. బొక్క. సహజంగా పడిన రంధ్రం (కో. 37).

లొట్ట2 : చూ. రూ. లొట్ట (తె. 9).

లొట్ట3 : గూన మధ్య తూము రావడానికి మట్టిలో బొటన వేలితో చేసిన గుంట (తె. 22).

లొట్టిడుచు : క్రి. గడ్డపారతో బొక్కపెట్టు (తె. 33).

లొట్టె : చూ. రూ. లొట్ట1 (రా. 13).

లొండ : చూ. రూ. లొట్ట1 (కో. 13).

లొది1 : పెంకుకప్పు కలిసే మూల. చూ. చిత్రం 17.9 (తె. 30, 36).

లొది2 : (1) చూ. పర్యా. సందు1(1). రాళ్ల వరసల మధ్యనున్న స్థలం (తె. 27) (2) ఆము పోయ్యిల కోసం వదిలే బాగీ (తె. 27).

లొదిమూల : మాడుమూల (తె. 30).

లొదివాసం : చూ. పర్యా. మూలదంతి. దూలం మీదనుంచి మూలకు వేసే వాసం (తె. 23, 30).

లొద్దు : తూముగా వాడబడే సిమెంటు గొట్టం (తె. 8, 11).

లోఆయం : పర్యా. గచ్చుకొలత, జాయిస్టు, లోకొట్ర, లోగాయం, లోగిలి2, లోదాయం, లోమయం, లోవుసులు. లోపలికొలత, గోడలమధ్యనున్న స్థలపు కొలత (కో. 41; రా. 11, 12).

లోకారం : ఉ. లవకారం, లవాకారం, లొవకారం. రూ. రవకారం. రాళ్లసందుల్లో నీళ్లుచల్లి సున్నం పుద్దటం (కో. 25; తె. 4, 5, 7, 12, 29, 40, 42).

లోకొల : చూ. పర్యా. లోఆయం. లోపలి కొలత. గోడల మధ్యనున్న స్థలపు కొలత (రా. 2).

లోగాడీకట్టు : కాడి లోపైపువరకేనివట్టు, చిరతను బిగువుగా పట్టిఉంచేది (రా. 7).

లోగాడిపుల్ల : చూ. పర్యా. చూడకుట్టుదిద్ద. పూరింటి ఆకు కప్పును కుట్టడానికి వాడే పరికరం. సాధారణంగా వెదురు బద్దకు ఒకవైపు మొనచెక్కి మొనకు కొంచెం పైగా రంధ్రం వేస్తారు. ఇరపదర్ద అయితే ఒకవైపు వంపు తిరిగిన మొన, రెండోవైపు కట్టువేసినవి పిడి ఉంటాయి. చూ. చిత్రం 121, 122 (రా. 2).

లోగావపుల్ల : చూ. పర్యా. చిర్ర. కాడికుప్ప రంధ్రంలో పెట్టే కొయ్యముక్క. దీనికి కాడిపలుపుమ తగిలిస్తారు. చూ. చిత్రం 54.12 (రా. 2).

లోగాయం : చూ. పర్యా. లోఆయం. లోపలి కొలత, గోడల మధ్యనున్న స్థలపు కొలత (రా. 10).

లోగిలి1 : (1) చూ. పర్యా. (వడిమి)ముల్ల. చుట్టూగదులున్న ఇంటి మధ్యమున్న వీరుపడే ఖాళీస్థలం. చూ. చిత్రం 19.1

(కో. 17, 19; రా. 14). (2). చూ.పర్యా. నట్టిల్లు. ఇంటి మధ్య గది. భాగం (కో. 34, 35).

లోగిలి2 : చూ. పర్యా. లోఆయం. లోపలి కొలత, గోడల మధ్యనున్న స్థలపు కొలత (తె. 7).

లోగిలి(ల్లు) : పర్యా. చతుర్భవంతి, చతుశ్శాల, చుట్టు గులారపిల్లు, చుట్టుబవంతి. చౌబార(భవంతి), చౌభవంతి నాలుగిళ్ల భవంతి, నాలుగుపార్లభవంతి, మండువా(యిల్లు). మధ్యనున్నభాస్థలానికి నాలుగువైపులా గదులున్న ఇల్లు. చూ. చిత్రం 19 (కో. 15, 18, 21, 22, 24; తె.2; రా. 31).

లోడేయు : క్రి. చూ. పర్యా. దేవు. మట్టిని గుంటనుంచి పైకి తోడు (రా. 6).

లోతట్టు : గూడు లోపలి భాగం (రా. 16).

లోతు1 : ఘనపరిమాణంలో పొడుగు వెడల్పులు పోగా మిగిలిన కొలత (కో. 4, 9, 21, 22, 25, 26, 31, 34, 37, 39, 40, 42_45; తె. 1, 4, 6_10, 13_17, 20_22, 25, 29, 30, 37, 38, 40,42, 43; రా. 3, 8, 14, 28, 29).

లోతు2 : పర్యా. పైఅంతరం, పైతరం, పైమిద్దె(2). మేడ మీది కప్పులేని భాగం (తె. 36, 41).

లోదాయం : చూ. పర్యా. లోఆయం. లోపలి కొలత, గోడల మధ్యనున్న స్థలపు కొలత (రా. 15).

లోబడికపై : చూ. పర్యా. చిర్ర. కాడికున్న రంధ్రంలో పెట్టే కొయ్యీముక్క. దీనికి కాడిపలుపును కలుపుతారు. చూ. చిత్రం 54.12 (రా. 16).

లోమయం : చూ. పర్యా. లోఆయం. లోపలికొలత, గోడల మధ్యనున్న స్థలపు కొలత(రా. 30).

లోయిల్లు : చూ. పర్యా. వట్టిల్లు. ఇంటి మధ్యగది; భాగం (రా. 32).

లోవుములు : చూ. పర్యా. లోఆయం. లోపలికొలత, గోడలమధ్యనున్న స్థలపు కొలత (తె. 37, 41).

వ

వక్క : ఉ. ఒక్క. చూ. పర్యా. పోక. తోటల్లోపెంచబడే పొడుగాటి చెట్టు. కాయ సుగంధద్రవ్యంగా వాడుకలో ఉన్నది. The Areca tree, *Areca catechu* (కో. 24; తె. 43; రా. 16).

వగ్గె : చూ. పర్యా. కొస్సు. పలుపు ముడివేయడానికి వీలుగా కాడికి బిగించిన ఇనపకొక్కెం (తె. 8).

వంక1 : చూ. రూ. వంకర (తె. 44).

వంక2 : ఏరులోఉండే డొంక (రా. 14).

వంకత్తి : చూ. పర్యా. పూటకత్తి. తాటిపను కొట్టి గోవ తీయడానికి వాడే వంపుకత్తి. చూ. చిత్రం127(కో.14).

వంకర : ఉ. అంకర. (బ. వంకర్లు). రూ. వంక. చూ. పర్యా. వంపు. వంగిఉండటం, వంగిఉన్నది (కో. 8; తె. 30; రా. 18).

వంకసీల : చూ. పర్యా. చింతకాయ. గానుగ దూలానికి చివర బిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం. దీన్నే 'వంపుసీల' అనికూడా పిలుస్తారు (తె. 1).

వంకార్చి : చూ. పర్యా. పక్కార్చి. పక్కభాగాలు వంపు లొంపులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (కో. 6).

వంకి1 : ఉ. ఒంకి. చూ. రూ. వంకై (కో. 37).

వంకి2 : చూ. రూ. వంకె1 (రా. 32).

వంకిడిమెట్టు : చూ. పర్యా. నత్తగుల్ల(క్రైవారం)మెట్టు. కింద విశాలంగా, పైకిపోనుపోను సన్నగా సుడితిరిగిఉండే మెట్టు (రా. 26).

వంకీ1 : చూ. పర్యా. నలికం1(2). ఆర్చికి పక్కన వచ్చే సొట్టకు వెలుపలిభాగం (కో. 6).

వంకీ2 : చూ. పర్యా. ఒంగు2.వంచిన వెదురుబద్ద(కో.27).

వంకి[3] : (బ. వంపులు). చూ. పర్యా. చింతకాయ. గానుగ చూలానికి చివర దిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం. దీన్నే 'కయ్యా' అనికూడా పిలుస్తారు (తె. 5).

వంకులార్చి : చూ. పర్యా. పళ్ళార్చి. పక్కభాగాలు ఒంపు లొంపులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231, 235, 236 (కో. 35).

వంకె[1] : రూ. వంకి[1]. చూ. పర్యా. పూటీ[1]. బండిచక్రం తయారీలో వాడే వంపుకొయ్య (రా. 19, 25, 27, 29).

వంకె[2] : చూ. పర్యా. కూను. తాపీరేకును పిడిని కలిపే వంగిన ఇనపచువ్వ. చూ. చిత్రం 83.2 (తె. 19).

వంకెన : (బ. వంకెన్లు). చూ. పర్యా. బింగు. వంచిన వెదురుబద్ద (కో. 15).

వంకె[1] : రూ. వంకి. చూ. పర్యా. చిలకకొయ్య(1). గోడలో బిగించిన కొయ్యముక్క (కో. 36).

వంకె[2]. చూ. పర్యా. గద్దగోడ.. కిటికీ రెక్కలు గాలికి వాలకుండా పట్టిఉంచే పరికరం.ఒకవైపు వంగిఉంటుంది. చూ. చిత్రం 208(తె. 6).

వంగు : చూ. పర్యా. పూటీ. బండిచక్రం తయారీలోవాడే వంపుకొయ్య (కో. 13).

వంగుడుబావి : ఉ. ఒంగుడు.. చూ. పర్యా. చేదుడుబావి. చుట్టుగోడఉన్న బావి. చూ. 296 (రా. 8).

వచ్చ : చూ. పర్యా. గురజ. ముక్క. భాగం (కో. 12). (2) రూ. బిచ్చ. వక్క. పక్షం (కో. 378).

వచ్చటం : రావడం, రాక (తె. 39).

వజను : (< హిం.). రూ. వదను(1). చూ. పర్యా. తూకం. ఎత్తు, తూకు, భారము (తె. 10, 12). (2) రూ. వదను(2). చూ. పర్యా. దమ్మ. బలం, ఆధారం (తె. 22).

వంజ : ఉ. వన్జ. చూ. పర్యా. బజనిక. 'జిడ్డు, జీవికి, బదనికి, బవనిక' అనికూడా పిలవబడే ఒక మొక్క. పెద్ద పెద్ద చెట్లమీద అల్లుకొని పరాన్నభుక్కుగా

(Parasite) పెరుగుతుంది. ఈ మొక్కను పండులో వేలాడిగట్టే గాని దాచగూడదు, చయ్యాక పిసికాడు, వాడే పద్ధతి. *Dendrophthoe falcata*, Br., *Loranthus buddleioides* or *Longi*, *Clorus* or *Scurrula*, Man., *Viscum orientale*, Man. (తె. 14).

వట్టం : గడ్డిపరిం (తె. 17).

వట్టి : చూ. పర్యా. పూటీ[1]. బండిచక్రం తయారీలో వాడే వంపు కొయ్య (రా. 17).

వట్టివేరు : ఉ. వొట్టివేరు. చూ. పర్యా. అగురు(గడ్డి). చీపురు పుల్లలవంటి కాడలతో, సువాసనగల వేళ్ళతో ఉండే తృణవిశేషం. పీటి చాళ్లలో పెరుగుతుంది. పశుగ్రాసంగాను, ఇంటి కప్పులమీద పరవడానికి వడికి వస్తుంది. వేసవిలో తడికలు, విసనకర్రలు అల్లుతారు. తడిపితే చల్లదనంకలిగిస్తుంది.వేడి వేసి పెంచెక్కట్టడానికి, తాపుగాకూడా వాడతారు. దీన్నే 'బాడు, ఉశీరం, లామజ్జకం, విడవలి' అనికూడా పిలుస్తారు. Cuss-cuss or Khus-khus grass, *Andropogon muricatus*, Watts. (కో. 28, 32).

వట్టి : ఉ. వట్టి, వొట్టి. చూ. పర్యా. అగురు(గడ్డి). చీపురు పుల్లలవంటి కాడలతో సువాసనగల వేళ్ళతోఉండే తృణవిశేషం. పీటి చాళ్లలో పెరుగుతుంది. పశుగ్రాసంగాను, ఇంటి కప్పులమీద పరవడానికి వడికివస్తుంది. వేసవిలో తడికలు, విసనకర్రలు అల్లుతారు. తడిపితే చల్లదనం కలిగిస్తుంది. వేడి పేసి పెంచెక్కట్టడానికి తాపుగా కూడా వాడతారు. దీన్నే 'బాడు, ఉశీరం, లామజ్జకం, విడవలి' అనికూడా పిలుస్తారు. Cuss-cuss or Khus-khus grass, *Andropogon muricatus*, Watts. (కో. 25, తె. 2, 5, 13–15).

వడంగుండు : ఉ. ఒడంగుండు. చూ. పర్యా. గుంపు. తాపీపనివాళ్ళు గోడల మట్టం పరిచూడటానికి వాడే పరికరం. తూకంబిళ్ల (చూ.)పై బిరుదుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువుగానోఉండే లోహపు ముద్దను చదరంగా ఉండే రేకు మధ్యనున్న బెజ్జంలో నుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారుచేస్తారు. చూ. చిత్రం 100 (తె. 40)

వడదిప్పు : కి. చూ. పర్యా. తింపు. తిరిగేటట్లుచేయు (రా. 9).

వడప : చూ. పర్యా. తడపు. పేనిన నార (కో. 18, 21, 28; తె. 5).

వడబెట్టు : క్రి. చూ. పర్యా. శోధించు. మురికి తొలగించు (తె. 33).

వడబోయు : క్రి. చూ. పర్యా. శోధించు. మురికి తొలగించు (తె. 10).

వడంబగుండు : ఉ. ఒడంబగుండు. చూ. పర్యా. గుండు[1](2). తాపీపనివాళ్లు గోడలమట్టం సరిచూడటానికి వాడే పరికరం. తూకంబిళ్ల (చూ.) కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువులాగానో ఉండే లోహపు ముద్దను చదరంగాఉండే రేకు మధ్యనున్న బెజ్జంలో నుంచి వేలాడదీసిన దారానికికట్టి దీన్ని తయారు చేస్తారు చూ. చిత్రం. 100 (తె. 11, 30, 33; రా. 26).

వడంబం : ఉ. ఒడంబం, వొడంబం. రూ. వడంబరం. చూ. పర్యా. గుండు[1](2). తాపీపనివాళ్ళు గోడలమట్టం చూడటానికి వాడే పరికరం. తూకంబిళ్ల(చూ.) కు బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో శంకువు లాగానో ఉండే లోహపు ముద్దను చదరంగా ఉండే రేకు మధ్యనున్న బెజ్జంలోనుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారు చేస్తారు. చూ. చిత్రం 100. (కో. 13, 16-20, 22, 23, 26, 28, 30, 32, 34, 39; తె. 2, 5, 7, 36).

వడంబరం : ఉ. ఒడంబరం, ఒరంబరం. చూ. రూ. వడంబం (కో. 6, 8, 9).

వడయం : చూ. రూ. వల(య)ం (కో. 48).

వడవేయు : క్రి. ఉ. వదేయు. చూ. పర్యా. శోధించు, మురికి తొలగించు (రా. 21).

వడి : (1) చూ. పర్యా. పురి[1]. తాడు పేనడంలో తిప్పే మెలిక (కో. 40). (2) మిట్టపల్లాలు (తె. 28). (3) చూ. పర్యా. వాక. వక్క, వైపు (రా. 14).

వడిసి : చూ. పర్యా. ఒడిశ. తుప్పగా సర్కారు జిల్లాలోని కొండ ప్రాంతాల్లో పెరిగే ముళ్ళచెట్టు. ఉష్ణకాలంలో తెల్లనిపూలు పూస్తుంది. డిసెంబరు – జనవరి నెలల్లో విత్తనాలు పంటకు వస్తాయి. రెండేసి కాయలు గుత్తిగా ఉండి చివరలు కలిసి ఉంటాయి. ఆకు పచ్చిఎరువుగాను, ముళ్ళమందలు కంచెగాను, పనికి వస్తాయి. బెరడు విషప్రాయమైనది. విత్తనాలు క్రిమినివారకాలుగా వైద్యంలో వాడబడుతున్నవి. ఎలుపుడాలుగా ఉండే కొయ్య చాలా మన్నికగాను, గట్టిగాను ఉంటుంది. వాసాలు, స్తంభాలు ఈ కొయ్యతో చేస్తారు. దీన్నే 'అంకుడు, కడిసె, కళింగం, కొడస, కొడిస, కొడివె (పాల). వొడిస' మొదలైన పేర్లలో పిలుస్తారు. Discous featherfoil, Speckle-barked rafter-wood, *Cleisanthus collinus*, Bth. Lush., *Coraya antidysentrika*, Roxb., *cluyita collina*, Willd., *Echites antidysentrika* Roxb, *Holarhhena antidysentrika*, Wall.,*Wrightia tinctoria*, Br. (కో. 1).

వడేరు[1] : పొదగా పెరిగే ఒకరకం మొక్క. కంప వంట చెరకుగా పనికి వస్తుంది. (రా. 8).

వడేరు[2] : చూ. పర్యా. మండి. బావి గోడకింద ఆధారంగా ఉండేటట్లు దించిన కొయ్యచక్రం. మొత్తటి నేలమీద ఈ చక్రం ఉంచి దీనిమీద గోడ కట్టుతారు (రా. 13).

వడేకు : చూ. పర్యా. ఒడ్డేపు. ఇనపబద్దీలను సాగగొట్టడానికి కింద ఆపుగాపెట్టిన రాతిదిమ్మ (కో. 35).

వడ్డి : (బ. వడ్డీలు). రూ. వడ్డె, వడ్డెర, వడ్ర, వడ్రీ. ఒక కులం (కో. 3, 33, 34, 37, 38, 41, 42, 46-49; తె. 6, 16-23, 31, 33; రా. 28).

వడ్డు : ఉ. అడ్డు,వొడ్డు.(బ. వడ్లు).చూ. రూ. వరి. (కో. 23, 30; తె. 1, 3, 9, 20).

వడ్డె : ఉ. ఒడ్డె, వొడ్డె. చూ.రూ. వడ్డి (తె. 3, 9, 24, 29; రా. 14-20).

వడ్డెతట్ట : చూ.పర్యా. ఉప్పరతట్ట. మట్టిమోతకు పనికివచ్చే తట్ట (రా. 3).

వడ్డెర : ఉ. ఒడ్డెర, వడ్డుర, వడ్డెరి. (బ. వడ్డెర్లు). చూ. రూ. వడ్డి (తె. 5, 7, 13, 28, 36, 39).

వడ్డెరాయన : (బ. వడ్డెరాయన్లు). వడ్డికులస్థుడు (తె. 7).

వడ్డెసిబ్బి : వెదురుగంప (రా. 30).

వడ్ర : ఉ. ఒడ్ర. చూ. రూ. వడ్డి (తె. 1-3, 34).

వడ్రబొగ్గు : చూ. పర్యా. కర్రెబొగ్గు. కర్రలు కాల్చి తయారుచేసిన బొగ్గు (రా. 1).

వడ్రి : చూ. రూ. వడ్డి (కో. 25).

వడ్లకొట్టు : చూ. పర్యా. ధాన్యంకొట్టు. ధాన్యం దాచుకొనే గది (కో. 25, 32).

వంటలు : బ. చూ. పర్యా. పిడకలు. పేడ, పొట్టు కలిపి పలుచని ముద్దలుచేసి ఎండిన తర్వాత వంట చెరకుగా వాడే ఉండలు (కో. 40).

వంటకొట్టడి : చూ. పర్యా. వంటగది. వంటచేసే గది.(రా. 16, 25).

వంటగది : పర్యా. గొందిల్లు, పంచాది, పొయ్యిల్లు, వంటకొట్టడి, వంటిల్లు. వంట చేసే గది. (కో. 8, 19, 21, 26-28, 30, 32-35, 37, 39, 41-46; తె. 5, 13, 41-43, రా. 3, 19, 20, 28).

వంటదిశ : చూ. పర్యా. అగ్నిమూల. ఆగ్నేయమూల (కో. 26).

వంటవంచ : చూ. పర్యా. వంటసాల. వంటచేసే పంచ (కో. 2, 7).

వంటవసారా : చూ. పర్యా. వంటసాల. వంటచేసే పంచ (కో. 24, 28, 32; తె. 1).

వంటసాల : ఉ. అంట_. పర్యా. వంటపంచ, వంటవసారా. వంటచేసేపంచ (తె. 13, 27, 29-31, 36; (రా. 29).

వంటిల్లు : ఉ. అంటిల్లు, వంటయిల్లు. చూ. పర్యా. వంటగది. వంటచేసే గది (కో. 4; తె. 7, 9, 21, 29, 38; రా. 15, 23, 26).

వండు : ముద్దపప్పు చేసే జాజాపని (తె. 22).

వత్తనంచెక్క : చూ. పర్యా. చెక్కతాపి. కాయ్యలో చేసిన తాపి. గుడకుగా ఉన్నచోట్లను చదరం చేయడానికి వాడేది. చూ. చిత్రం 92 (రా. 6, 7).

వత్తి : ఉ వట్టి. రూ. బత్తి. దేలాడు మంచును ముట్టించే తాడు (కో. 10, 30, 31, 37, 42, 48).

వత్తిచెక్క : ఉ-కెక్క. చూ. పర్యా. పక్కచెక్క. ద్వారబంధపు బిలపుకమ్మిపక్కన గోడకు ఆతికేచెక్క (కో. 20).

వత్తు : క్రి. పర్యా. పత్తు[1](2). గుచ్చు(2) గోడు[3], నాటు.(1)[4] (తరపరాతి) కప్పువేయు (కో. 30; తె. 3. 10, 11, 42).

వత్తుడి : చూ. పర్యా. తొక్కుడి. ఒత్తిడి, సమ్మర్దం (కో. 46).

వదను : (1) చూ. రూ. వజను (1). (తె. 3, 15); (2) చూ. రూ. వజను (2). (తె. 18).

వవకు : క్రి. ఉ. వొవకు. చూ. పర్యా. కుదులు. పాదుదప్పు (రా. 8).

వంతు : చూ. పర్యా. పాలు[1]. భాగం (కో. 13, 15, 26, 31).

వంతె : చూ. పర్యా. మెట్టు. ఎక్కడానికి, దిగడానికి వీలుగా కట్టిన నిర్మాణం (తె. 24, 26).

వన్నారి : వావలీళ్ల పోవడానికి ఇంటిముందు తవ్విన కాలవ (కో. 2).

వవ్రం : వవకు, వసతి (కో. 48).

వంపు[1] : (1) చూ. పర్యా. పూటీ[1]. బండిచక్రంతయారీలో వాడే వంపుకొయ్య (కో. 44, 45, 47, 48; రా. 2, 11, 15, 16, 18, 20, 21, 23). (2) బాణంలాగా వంచిన బద్ద (తె. 16).

వంపు[2] : ఉ. అంపు, ఒంపు, వొంపు. పర్యా. ఏన, కోసి, జవ్వ[1], మలుపు, వంకర. వంగిఉండటం, వంగిఉన్నది.

(కో. 18, 25, 32; తె. 9, 14, 23, 24, 28; రా. 1, 5, 12, 15).

వంపుడువాసం : ఉ. వంపుడోసం. చూ. పర్యా. రాకబద్ద. పంగగాఉన్న ఒసికర్రలమీద పొడుగ్గా పరిచిన కర్ర (రా. 9).

వంపుపట్టె[1] : చుట్టుగుడిసె చుట్టూ బొడ్డులాగా పెట్టే వంపు కొయ్య (కో. 44, 50).

వంపుపట్టె[2] : చూ. పర్యా. పూటీ[1]. బండిచక్రం తయారీలో వాడే వంగిన కొయ్య (కో. 42).

వంపుపెంకు : చూ. పర్యా. దోనెపెంకు. ఇంటి వెన్నుగాడి మీద పరిచే పెంపు. చూ. చిత్రాలు 19.3, 36, 73.14 (కో. 37, 41; రా. 13).

వంపురేకు : చూ. పర్యా. తోరియారేకు వంకులువంకులుగా ఉండే రేకు (కో. 43).

వంపులార్చి : చూ. పర్యా. పళ్ళార్చి. పక్కభాగాలు వంకు లొంకులుగాఉండే ఆర్చి. చూ. చిత్రాలు 231,235,236 (రా. 32).

వంపుల్వంతె : వంపులుతిరిగిన మెట్టు (తె. 26).

వంపుసీల : చూ. పర్యా. చింతకాయ. గానుగ దూలానికి బిగించే 'S' ఆకారపు ఇనపకొక్కెం. దీన్నే 'వంకసీల' అనికూడా పిలుస్తారు (తె. 1).

వమ్మ : (1) తడి, నెమ్మ (తె. 19). (2) చూ. పర్యా. కసువు. చిమ్మివేసిన గడ్డి గాదం మొదలైనవి (రా. 6).

వరంకట్టు : చూ. పర్యా. పిట్టగోడ. మిద్దెల పైఅంచుల దగ్గర, బిట్టీ మళల పక్కన, కట్టే పల్చని పొట్టిగోడ. చూ. చిత్రాలు 22.4, 23.2 (రా. 12).

వరంగోడ : ఉ. ఉరంగోడ, ఒరంగోడ, వరెంగోడ. రూ. మొరంగోడ. చూ. పర్యా. పిట్టగోడ. మిద్దె పైఅంచుల దగ్గర, బిట్టీ మళల పక్కనకట్టే పల్చని పొట్టిగోడ. చూ. చిత్రాలు 22.4, 23.2 (తె. 44; రా. 23, 25-28).

వరండా : (<ఆం. Verandah) చూ. పర్యా. పంచ. ఇంటిముందున్న కప్పుచేసిన అరుగు. చూ. చిత్రం 17.3 (కో. 3, 5, 6, 8, 9, 13, 16, 21-23, 25, 26, 28-31, 37, 41-43, 46, 48, 49; తె. 2, 5, 7, 11-13, 15, 22, 23, 28, 29, 31, 38, 42, 43; రా. 2, 6-8, 13, 16, 19, 25, 28, 31).

వరండా[2] : సున్నబ్బట్టీ పైభాగానఉన్న చదరంగాఉండే గోడ భాగం. చూ. చిత్రం 72.3 (కో. 44).

వరపు : వానరాకుండా వెలిసిపోయిన స్థితి (తె. 9).

వరం : రూ. వారం. చూ. పర్యా. మగులు. ప్రహరీ గోడ మీద ఆకు, మట్టి, రాయి మొదలైనవాటితో రక్షణకోసం గోడకంటే వెడల్పుగా పెట్టిన కప్పు. చూ. చిత్రాలు 284,2, 285.3, 286,5 (రా. 25).

వరలనుయ్య : చూ. పర్యా. వరలబావి. వరలువేసినబావి. చూ. పర్యా. 290 (కో. 21).

వరలబావి : ఉ. వర్ల- పర్యా. గూనలబావి, బొడ్డుబావి, వరలనుయ్య, వాడలబాయి. వరలువేసిన బావి. చూ. చిత్రం 290 (కో. 28, 31, 34).

వరస : (1) ఉ. ఉరస, ఉర్సు, ఒరస, ఒర్సు, వడస, వడిస, వొరస, వొర్సు, పంక్తి, చాలు (కో; తె; రా.). (2) చూ. పర్యా. దఫా. పర్యాయం, మాడు, తడవ (కో. 31).

వరసరాయి : మూ. పర్యా. కందిపొచరాయి. కట్టుబడికిగాని నేలపై పరవడానికిగాని, స్తంభాలుగా నిలపడానికిగాని, వాడే మలిచిన రాయి. చూ. చిత్రాలు 44, 165.4 (తె. 42). (2) ఉ. వరిసరాయి, వొరిసరాయి. చూ. పర్యా. ఉత్తరాతు. గోడల కట్టుబడికి పనికివచ్చే రాయి. (తె. 3, 4; రా. 24).

వరసరాయికట్టుబడి : చూ. పర్యా. కట్టురాయికట్టుబడి. రాతిని చెక్కికట్టే పద్ధతి. చూ. చిత్రం 165 (రా. 13).

వరి : (బ. వట్లు). ఉ. అరి, వొరి. రూ. వడ్లు. ప్రధానమైన ఆహారధాన్యం. ఇంటికప్పుకు వరిగడ్డి మంచి వాసుకలో ఉన్నది. Paddy, *Oryza sativa*, Sank. (కో. 7, 19, 27-29, 33-35,37, 41-47; తె. 2, 4-6, 11-86, 18, 19, 22, 26-28, 30, 33, 36, 38-

41; రా. 1, 3, 4, 5, 7, 10, 16, 19, 21, 22, 30, 32).

వరిగ : ఉ. వరిగె. చూ. బరుగ (కో. 37, 41).

వర్జు(కొను) : క్రి. చూ. పర్యా. ముగ్గుపోయు. కొలత ప్రకారం కావలసిన ఆకారాన్ని గీతలతో గుర్తించు (కో. 9, 10, 32).

వర్ణం : చూ. పర్యా. రంగు. వస్తువులకుండే ప్రధాన లక్షణాలలో ఒకటి; తెలుపు మొదలైనవి (కో. 28).

వర్షరౌతు : చూ. పర్యా. ఉత్తరౌతు. గోడల కట్టుబడికి పనికివచ్చేరాయి (తె. 17).

వలంగుండు : ఉ. వలింగుంటు. చూ. పర్యా. గుంపు[1](2). తాపీపనివాళ్లు గోడల మట్టం సరిచూడటానికి వాడే పరికరం. తూకంబిల్లకు (చూ.) బదులుగా దీన్ని వాడుతారు. గుండ్రంగానో, శంకువులాగానో ఉండే లోహపు ముద్దను, చదరంగా ఉండే రేకు మధ్యనున్న బెజ్జంలో నుంచి వేలాడదీసిన దారానికి కట్టి దీన్ని తయారుచేస్తారు. చూ. చిత్రం 100 (తె. 41, 44).

వలపోస : చూ. పర్యా. ఏట్ట[2]. దర్వాజా కిటికీ చట్రాలు గోడలో కదలకుండా నిలవడానికి కమ్మీలకు పక్కన బిగించిన ఇనప బద్దీ. వంపుగా ఉంటుంది (తె. 35).

వల(య)ం : రూ. వడయం. చూ. పర్యా. క్రైవారం[1]. గుండ్రటి వస్తువుల చుట్టుకొలత, పరిధి (కో. 46).

వలిదిప్పు : క్రి. ఉ. వొల్దిప్పు. చూ. పర్యా. రాపాసు (రానుగను) తిప్పు (రా. 12).

వలిపిరి : ఉ. వల్పిరి, వొల్పిరి. రూ. వెలిపిరి. వావడిల్లు (కో. 6, 9; రా. 28).

వలేరు : ఒకరకం గడ్డి. చీపురుగా కట్టడానికి పనికివస్తుంది (కో. 38).

వలజల్లెడ : (వల్డ<వడ్ల). వడ్లను జల్లించడానికి వాడే జల్లెడ (కో. 17).

వళంకి : దీపపు ప్రమిద (కో. 7).

వసల : ఎదురుగాళ్లు చెక్కిన రెండు కర్రలను కలిపి తగిలించడం (కో. 34).

వసారా[1] : ఉ. వపారి, వొసర. చూ. పర్యా. పంచ. ఇంటి ముందువున్న కప్పుగల ఆరుగు. చూ. చిత్రం 17.3 (కో. 7, 11, 14-19, 21-32, 34, 43; తె. 1-6, 10, 36).

వసారా[2] : గొల్లను కట్టివేసే పెందిరి (రా. 10-13).

వసారాకట్టి : చూ. పర్యా. సరం[1](1). పంచ స్తంభాలమీద వేసే అర్ధవాసం. చూ. చిత్రం 275.5 (కో. 22, 24, 25, 30-32).

వసారాదూలం : చూ. పర్యా. సరం[1](1). పంచ స్తంభాల మీద వేసే అడ్డవాసం. చూ. చిత్రం 275.5 (తె. 36).

వసారాపట్టె : చూ. పర్యా. సరం[1](1). పంచ స్తంభాల మీద వేసే అడ్డవాసం. చూ. చిత్రం 275.5 (తె. 2; రా. 9).

వసారాబొందు : చూ. పర్యా. సరం[1](1). పంచ స్తంభాల మీద వేసే అడ్డవాసం. చూ. చిత్రం 275.5 (కో.34).

వసికొయ్య : చూ. పర్యా. అడ్డకర్ర[2]. విచ్చెన విలువు కర్రలను కలుపుతూ మెట్టులాగాఉపకరించే చిన్నకొయ్య. చూ. చిత్రం 148.2 (కో. 14).

వస్త్రకాయం : వడపోత (కో. 22).

వాక[1] : పర్యా. తట్టు, పెడర[2], వడి(3). వ్యా. పక్క. వైపు (రా. 4, 5).

వాక[2] : చూ. పర్యా. ఒడ్డెన. ఇనపబద్దీలను పాగగొల్డానికి దానికి కింద అడ్డుగా పెట్టిన రాతిదిమ్మ(రా. 28).

వాకిలి : (1) ఉ. ఆకిలి, వాకిడి, వాకిరి. (బ. వాకిండ్లు, వాకిల్లా, వాకిట్లు.)పర్యా. గుమ్మం. ప్రవేశమార్గం; ఇంటి ముందటి స్థలం. చూ. చిత్రం 22.10 (కో. 33, 34, 37, 40, 41, 43, 44, 46, 47; తె. 4, 11, 16, 21, 27, 29, 30, 36-39, 41; రా. 3, 7, 8, 9, 11-14, 16-18, 20-29, 31). (2) బద్దీపాయ్యకి ఎదురుగావున్న స్థలం (కో. 26).

వాకిలిబండ : చూ. పర్యా. దాసబండ. దర్వాజా ఉత్తరాసి మీద పరిచే బండ (రా. 31).

వాగర్తి : కాలవల ఒడ్డునఉన్న నేల. ఇక్కడి ఇసక సిమెంటులో కలపడానికి మంచిది (కో. 41).

వాగు : చూ. పర్యా. ఏరు[1]. కొండల్లోపుట్టి వేగంగా ప్రవహించే కాలవ (కో. 29, 35; తె. 14, 32; రా. 29).

వాటకం : చూ. రూ. వాటం (తె. 26).

వాటకుండ : నీళ్లుపోసుకొనే కుండ (తె. 3).

వాటం : ఉ. వాటాం. రూ. వాటకం. పర్యా. ఏస[1](2). కోడు[2], పడుపు[4], పరువు, వార[2](3). వాలు[1](2). సొల్పు[1]. ఒరపు, జారుడు (కో. 3 6, 9, 13, 14, 17, 18, 21_23, 25, 26, 28_30, 32, 33, 37, 42, 43, 45_48; తె. 1, 34, 40; రా. 1, 4, 6, 13).

వాటంపరుపు : చూ. పర్యా. దోనెపాయ. నీళ్లు తూము వైపుకు త్వరగా పారడానికి వీలుగా ఏర్పాటుచేసిన ఎక్కువ వాటం (రా. 15).

వాటా : (బ. వాటాలు, వాట్లు). పర్యా. అయిటం, భాగం. నిర్మాణంలోని ప్రత్యేకంగా ఉండే భాగం (కో. 22,23, 25, 30, 32, 48; తె. 1, 7, 24, 25, 43).

వాటు[1] : (1) ఉ. ఆటు. (బ. వాట్లు). పర్యా. చాపు[1](2). మిద్దికడ్డీ. క్రేణిపల్లె. మిద్దె గోడలమీద వేసే అడ్డుకడ్డీ (తె. 1, 7_12, 34, 36_38, 40, 42, 44). (2) చూ. పర్యా. పల్లె[1](1). కొయ్యవాసం (తె. 42).

వాటు[2] : (బ. వాట్లు). పరైన గుర్తు (తె. 13).

వాడ : పర్యా. గడ్డ[7], గూడెం(1), లంప. ఒకేకులం వాళ్లుండే గ్రామభాగం (కో. 49, 50; తె. 7; రా. 10, 13).

వాడగిల్లిపెంకు : వాడగిల్లిమంచి తెచ్చిన పెంకు (కో.18).

వాడపల్లిబండ : వాడపల్లి గ్రామంనుంచి వచ్చే చలవరాయి (చూ. ఎర్రరాయి : Marble) (తె.7).

వాడపల్లిపెంకు : వాడపల్లి గ్రామంలో తయారైన పెంకు (కో. 23).

వాడబట్టి : (వాడ = ఓడ) చూ. పర్యా. కుప్పాము. ఊకతో రాళ్లను కాల్చే గుండ్రటి ఇటికబట్టి (కో. 5).

వాడలబాయి : చూ. పర్యా. వరలబావి. వరలువేసిన బావి. చూ. చిత్రం 290 (తె. 8).

వాడాకు : (1) చూ. పర్యా. వాడి. వాడిపోయిన ఆకు (రా 6). (2) (వాడ+ఆకు). ఉ వాడ్తేకు. పర్యా. సోగాకు. చెరకుగడచిట్టచివరఉండే సన్నని పొడుగాటి ఆకు. ఇంటి కప్పుకుకూడా వాడుతుంటారు (రా. 6).

వాడి : పర్యా. ఒగుపు, వాడాకు. వాడిపోయిన ఆకు (తె. 20, 28).

వాడుక : చూ. పర్యా. ఆచారం. కట్టుబాటు, మర్యాద (తె. 22).

వాత : చూ. పర్యా. పట్టె. ముగ్గుతోగీసిన గీత (తె. 18).

వాదనం : కూచాలమీద పరిచిన అడ్డవాసం (కో. 36).

వాదరి : చూ. పర్యా. దాపు. కత్తి మొదలైన వాటికున్న పదును (కో. 49).

వాని : చూ. పర్యా. నడవా(1). సింహద్వారానికి ముందు అరుగుల మధ్యగా ఉన్న నడిచే దారి. చూ.చిత్రం 26.5 (రా. 17).

వాను : క్రి. ఉ. ఆను. పర్యా. ఈను[1], ఊను(4). కుండలు చేయు (తె. 3, 8, 13).

వామి : ఉ. వామ; సంధిలో_ఆమి, ఓమి. రూ. వాము. పర్యా. కుప్ప(2). పరకలను పేర్చి వెంటితో బిగించిన కుప్ప. చూ. చిత్రం 320.4 (కో. 37, 41, 48; తె. 21; రా. 5_8, 14, 23).

వాము : ఉ. సంధిలో_ఆము, ఓము. చూ. రూ. వామి (కో. 8, 24, 34; తె. 15, 37; రా. 28).

వాయ : (1) ఉ. ఆయ, ఓయి. చూ. పర్యా. కుప్ప(1). గుట్ట, తిన్నె, తిప్ప (కో. 8, 13, 14, 18). (2) ఉ. వాయి, ఓయి. చూ. పర్యా. గొడ్డ. మట్టిఉండ (కో. 9, 34).

వాయి[1] : చూ. పర్యా. దారు. కత్తిమొదలైన వాటికున్న పదును (కో. 16).

వాయి[2] : చూ. పర్యా. పాదు[1](1). మధ్యలో వీల్లుపోసి గచ్చును గట్టిపరచడానికి వీలుగా మట్టితో కట్టివ కట్ట (కో. 28).

వాయి[3] : రాతి పేర్పులోని వరస (కో. 41).

వాయి[4] : చూ. రూ. వాయిలా[1] (తె. 16).

వాయిలా[1] : ఉ. వాయిల, వాయిలి. రూ. వాయి[4], వావిల. గుమ్మిల అల్ల కానికి పనికివచ్చే తీగ. 'వాయల' అని కూడా అంటారు. ఈజాతికి చెందినదే 'వల్లవావిల' (*Gendarussa vulgaris* or *Justicia gendarussa*, Man.)అనే మొక్క. Five leaved chaste tree, *Cleone pentaphylla*, Heyne., *Vitex ngeundo* or *trifolia*, Linn. (కో. 44; తె. 10, 13, 21, 33, 36_38, 40).

వాయిలు[2] : (<ఆం. Oil). గుడ్డమసి కలిపిన ఆముదం (తె. 18).

వార : పర్యా. వారవ(కట్ట). గోడ పక్కకు వాలిపోకుండా పోటీగా బయటివైపున కట్టినఅరుగువంటి గోడ (కో.2).

వార[2] : (1) తేడా, భేదం (తె. 42). (2). చూ. రూ. వాల (రా.14). (3) చూ.పర్యా. వాటం. వాలు(రా.17).

వారపాక : ఉ. వారపాకు, వోరపాక. రూ. మొరపాక. పర్యా. సాయిబాన్[2]. వాలు కప్పుగల పాక. చూ. చిత్రం 15 (కో. 34, 40; తె. 8, 44; రా. 8,14,17_22, 25_27, 29_31).

వారపాకిలి : ద్వారం ముందున్న చూరు (రా. 4).

వారం : చూ. రూ. వరం (రా. 24).

వారవ(కట్ట) : చూ. పర్యా. వార[1]. గోడ పక్కకు వాలిపోకుండా పోటీగా బయటివైపున కట్టిన అరుగువంటి గోడ (కో. 40).

వారి : ఇటికబట్టీ మీది మట్టికప్పు (రా. 4).

వారు : పటకా (తె. 44).

వారేయు : క్రి. చూ. పర్యా. అంపుకొను. వంచువంగువట్లు చేయు (తె. 27).

వాల్నెతాడు : చూ. పర్యా. ఏటతాడు. బంతిపోలి తాడును జవ్వాయ్‌మోపుకు కలిపే తాడు (తె. 10).

వాల : రూ. వార[2](2). చూ. పర్యా. వాకి[1]. పక్క, వైపు (రా. 8, 9).

వాలు[1] : (1) చూ. పర్యా. ఒడ్డు[4], ఒరుగు (కో. 36). (2) చూ. పర్యా. వాటం. ఒరపు, జారుడు (కో. 44).

వాలు[2] : చూ. పర్యా. ఆరవడి. బావికిచుట్టుగోడ కట్టడానికి చేయవలసిన గుంత్రపు స్థలం (తె. 6).

వాలుకీలు : చూ. పర్యా. బిందు[1](1). తలుపు రెక్కలను విడిపరిచేది లిరిగేటట్లు చేసే ఇనపబద్ది. ఒకవైపు చుట్టగా వంచి ఉంటుంది. రెండోవైపు తలుపు రెక్కకు బిగించి ఉంటుంది. దీన్నే 'తోకకీలు' అనికూడా వ్యవహరిస్తారు. చూ. చిత్రం 174.5 (రా. 2).

వాలుగీత : మూత కూవ అంచుకింద గీసే గీటు (కో. 36).

వాలుగోడ : ఉ. ఆలుగోడ. చూ. పర్యా. చెవ్వు(గోడ). చుట్టుగోడలమీద ముక్కోణం ఆకారంలో కప్పువరకు కట్టిన పక్కగోడ. చూ. చిత్రాలు 17.5, 247.3 (కో. 4).

వాలుపీటబంధ : (వాలుపీట <ఆం. Wall plate) చూ. పర్యా. ఎలకసుంచు. దూలానికి ఆధారంగా గోడమీద అడ్డంగా వేసే రాయి (రా. 21).

వాలుపెళ్లె : చూ. పర్యా. తొక్కుడు[1]. గోడి కట్టేటప్పుడే ముసుముందు పెంకుకోడానికి అనువాటుగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు వేర్చిన రాయి. చూ. చిత్రం 159.5 (రా. 11).

వాలువాపాం : ఉ. వాలోపాం. చూ. పర్యా. పక్కవాపం. మెుగ్రమంచి అడ్డపరంమీదికి వేసే వాపం (కో. 43)

వాలుసూరు : చూ. పర్యా. కొంకా(1). వాలుగా ఉన్న చూరు (కో. 16).

వాల్చారు : కిటికీల గుమ్మాలమీది చూరు (కో. 14).

వాల్‌పాటిరాయి : (వాల్‌పాటి <ఆం. Wall plate)చూ. పర్యా. ఒంకిరాయి. పంచలు దించడానికి వీలుగా అడ్డ వాసాలు వేయడానికి అనువుగా ఇంటిగోడల్లో ముందుకు పొడుచుకొని వచ్చేటట్లుగా బిగించిన రాయి. ఈరాతి ముందుభాగంలో చెక్కబడిన గాడిలో అడ్డవాసాలు వేస్తారు (కో. 8).

వాల్వేట(కమ్మ) : వసారా గోడలమీద పరిచే కడ్డీ(కో 25; తె. 2).

వాల్‌మేట్ : (ఐ. వాల్మేట్లు). చూ.పర్యా. ఆకిరి1. దూలాం మట్టం వరకు లేచిన గోడ. చూ.చిత్రం 168.5(తె.25).

వావిల : చూ. రూ. వాయిలు1 (రా. 23).

వాసకట్టు : చూ.పర్యా. వాసపోత. ఇంటికి వాసాలు ఎత్తటం (కో. 1, 4).

వాసకట్టువీధి : ఒకదానికొకటి ఆనించి వీధిపొడుగునా కట్టిన వాసిట్లగల వీధి. చూ. చిత్రం 323 (కో. 1).

వాసకూర్పు : చూ. పర్యా. వాసపోత. ఇంటికి వాసాలు ఎత్తటం (కో. 23).

వాసకొయ్య : చూ. పర్యా. పట్టె1(1), కొయ్యవాసం (కో. 38).

వాసగొల్పు : క్రి. చూ. పర్యా. వాసవుచ్చు. ఇంటికి వాసాలను వేయు (కో. 12).

వాసంతడప : తాటినార (కో. 26).

వాసపరుపు : ఉ. ఆస_. చూ. పర్యా. వాసపోత. ఇంటికి వాసాలు ఎత్తటం (తె. 34).

వాసపాక : పొడుగాటి పాక (కో. 13).

వాసవుచ్చు : క్రి. ఉ. ఆసుపుచ్చు, ఆసుబుచ్చు, వాసుపుచ్చు. పర్యా. వర్లించు, వాసగొల్పు, వాసపూయు, వాసపోయు, వాసాలు వడుపు. ఇంటికి వాసాలను వేయు (కో. 15; తె. 8, 24, 39, 40, 44).

వాస్తుపూజ : చూ. పర్యా. వాస్తుపూజ, పునాదిరాయి పాతే ముందు చేసే పూజ (తె. 7).

వాసపూయు : క్రి.చూ. పర్యా. వాసపుచ్చు. ఇంటికి వాసాలు వేయు (కో. 2).

వాసపోత : ఉ. ఆసపోత. రూ. వాసాప్పోత. పర్యా. పంజర(2),వాసకట్టు, వాసకూర్పు, వాసపుపు; ఇంటికి వాసాలు ఎత్తటం (కో. 6_8, 22, 28, 30, 32, 38; తె. 3, 13, 16, 16, 29, 33).

వాసపోయు : క్రి. ఉ. వాసుపోయు. చూ. పర్యా. వాసపుచ్చు. ఇంటికి వాసాలను వేయు (కో.34;తె.16).

వాసబట్టీ : చూ. పర్యా. పొడుగుసూల. పొడుగ్గా ఉండే ఇటికబట్టి. చూ. చిత్రం 59 (కో. 13).

వాసం : ఉ. ఆసం, ఓస, ఓసం, వాస, వాసాం.(బ. వాసలు, వాసాలు). దులాలకు అడ్డంగా కప్పుకింద చాలుగాపరచిన పొడుగాటి కొయ్య (కో. 2_5, 10, 13_16, 18, 19, 21_26, 28_35, 37_44, 47, 49, 50; తె. 1_4, 6, 8_17, 21, 23, 25_27, 29_31, 33_41, 44: రా. 1, 2, 7, 12, 14_22, 25, 26, 30_32).

వాసంబద్ద : చూ. పర్యా. రీపరు(పట్టె). ఇంటికప్పు వేయడంలో వాడే పలచని చెక్క. దంతుల మధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (కో. 28).

వాసాలునడుపు : క్రి. చూ. పర్యా. వాసవుచ్చు. ఇంటికి వాసాలువేయు (తె. 11).

వాసి : చూ. పర్యా. బారు2. పేడ్పులోని వరస (రా. 17).

వాసిలు : పర్యా. బారాకజు. పొడుగాటిఇల్లు.చూ. చిత్రం 7 (కో. 7, 8, 10, 11, 13, 14).

వాసూరకట్ట : పర్యా. చుట్టుకట్ట2 (1), చుట్టుపట్టె, చూరు పెండి(2), వాసూరచుట్ట(2). ఆకుకప్పు జారకుండా గోడల వెంటనే సపారాన్ని బిగించికట్టిన పెండెకట్టు (కో. 49).

వాసూరచుట్ట : (1) చూ. పర్యా. బెలుగు(3). చుట్టింటి గోడలమీదవేసే పుల్లల చుట్ట. చూ. చిత్రం 256.5 (రా. 3).(2) చూ.పర్యా. వాసూరకట్ట. ఆకుకప్పు జారకుండా గోడల వెంటనే సపారాన్ని బిగించికట్టిన పెండెకట్టు (రా. 3).

వాసూరపట్టి : వాసాలకు చూరుదగ్గర తొల్లవేసి బిగించిన చెక్క. చూ. చిత్రం 276.5 (రా. 2).

వాసూరుచెక్క : చూ. పర్యా. వాసూరుదబ్బ. పెంకుటింటి కాలిగుంజలమీద చూరు జారకుండా ఉంచేందుకు వేసే అడ్డు చెక్క (కో. 47).

వాసూరుదబ్బ : ఉ. వాసూరిదబ్బ. వాసూర్దబ్బ. రూ. వాసూరుదిద్ద. పర్యా. వాసూరు చెక్క. వాసూరుపట్టి. పెంకుటింటి ముంజూరుకింది కాలిగుంజలమీద చూరు జారకుండాఉంచేందుకు వేసే అడ్డుచెక్క (కో. 37, 43, 45, 49; రా. 1).

వాసూరుపట్టు : చూ. రూ. వాసూరుపట్టి (తె. 16).

వాసూరుపట్టి : రూ. వాసూరుపట్టు. చూ. పర్యా. వాసూరుదబ్బ. పెంకుటింటి ముంజూరుకింది కాలిగుంజలమీద చూరు జారకుండా ఉంచేందుకు వేసే అడ్డుచెక్క (కో. 18; రా. 2, 3).

వాసూరుబద్ద : చూ. రూ. వాసూరుదబ్బ (కో. 46, 50).

వాసు : రూ. వాస్తువ. ఇల్లు కట్టే చోటు (కో. 1, 8, 14, 22, 24-26, 29-30; తె. 5, 6, 10).

వాసుపూజ : ఉ.-పూజి. పర్యా. వాసపూజ. పునాదిరాయి పాతేటప్పుడు చేసే పూజ (కో. 1, 8, 14, 22, 25, 29, 30; తె. 5, 6, 10).

వాస్తువ : చూ. రూ. వాస్తు (తె. 37).

విఘుర్నదూలం : చూ. ఫర్యా. విల్లాదూలాం[1]. దూలానికి సమాంతరంగా గుజ్జులమీద వేసే చిన్నదూలం (కో. 19, 20).

విచ్చిపోవు : క్రి. ఉ. యిచ్చిపోవు. చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (రా. 2).

విచ్చు : క్రి. చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (రా. 31).

విచ్చెనకర్ర : చూ. పర్యా. కాలు[1](1). విచ్చెనకు రెండు వైపులా ఉండే పొడుగాటి కర్ర. చూ. చిత్రం 148.1 (కో. 16).

విచ్ఛిత్తు : చూ. పర్యా. కటువు. గట్టి. బలమైన (రా. 7).

విప్ప : చూ. రూ. ఇప్ప (తె. 43; రా. 15).

విరబిడు : క్రి. ఉ. విరిబిడి.. క్రి. చూ. పర్యా. ఇరులు. పగిలి మెత్తటి పొడిగా మారు (కో. 38, 42, 45; తె. 7; రా. 31).

విరుచు : క్రి. ఉ. ఇరుచు. చూ. పర్యా. ఇరిచోయు. విరబిబడ్లు చేయు (రా. 29).

విర్కిటి : పెద్ద ఇటికరాయి (తె. 27).

విలాసం : ఉ. విలాషం. పదును, వాడి (కో. 6).

విసనకర్రమెట్టు : చూ. పర్యా. అడుమెట్టు. అర్ధచంద్రాకారంగా ఉండేమెట్టు (కో. 6).

విసురురాయి : ఉ. ఇసురు-. చూ. పర్యా. తిరగలి. పిండి తయారు చెయ్యడానికి వాడే సాధనం (తె. 29).

వీడియాప్ప : నున్నగా మొచకేలి ఆకంగుళం పొచప్పుంటే ఉక్కుముక్క. ఆప్ప (చూ.)గా పనికి వస్తుంది (రా. 6).

వీదిపోటి : పర్యా. వీదిసూల. వీధికడ్డంగా ఇల్లుండటమనే తప్పు. వీధికి ఎదురుగా తలుపుగాని, కిటికీగాని ఉంటే ఈ తప్పు పోతుంది. చూ. చిత్రం 327 (రా. 3).

వీదిసూల : చూ. పర్యా. వీదిపోటి. వీధికడ్డంగా ఇల్లుండటమనేతప్పు. వీధికి ఎదురుగా తలుపుగాని, కిటికీగాని ఉంటే ఈ తప్పు పోతుంది. చూ. చిత్రం 327 (కో. 32).

వీధి : ఉ. ఈది, వీది. రూ. ఈదు[3]. పర్యా. గేరి, తోవ(1), దారి[1], బజారు. ముఖ్యమైన మార్గం. విశాలమైన బాట (కో. 19, 26, 32, 33, 37, 38, 41-44, 46-48, 50- తె. 5, 20, 22; రా. 3, 8, 10, 12, 13).

వీరము : చూ. రూ. ఈత (కో. 48).

వీళ్ళగోడ : చూ. పర్యా. పారుగోడ. పింపాద్వారానికి వెనకవున్న గోడ (తె. 41).

వీస : చూ. పర్యా. నగ్గు. తక్కువదనం (కో. 4).

వీసం : పదహారోవంతు (కో. 28_30; తె. 13).

వృషభాయం : పశువుల కొట్టాలకు పనికివచ్చే కొలత (కో. 49).

వెంకిలేటరు : ఉ. వెంక్లేటరు. చూ. రూ. ఎంటిలేటరు. (తె. 7, 28, 30, 31, 38).

వెంజాపు : ఉ. ఇంజాపు, ఎంజాపు, ఎన్నుజాపు, ఎన్ను సోపు. చూ పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పుకు మోసే కర్ర (కో. 37; తె. 41; రా. 12, 14_16, 18_21).

వెడల్పు : ఉ. ఎడలుపు, ఎడల్పు, ఎడెల్పు. రూ. వెలడ్పు. పర్యా. ఎడెలుము, ఎలుపు, వెల్లడి2. పొట్టిగాఉండే వైపు, దాని కొలత (కో. 4, 10, 13, 18_20, 23, 25, 26, 29_35, 37_40; తె. 1, 2, 9, 11, 13, 14, 38, 40_44; రా, 3, 19, 28).

వెంటి : ఉ. ఎంటి. (బ. వెంట్లు). గడ్డిపేనిన తాడు. చూ. చిత్రం 4.4 (కో. 19, 34, 39; తె. 9, 11, 27, 39; రా. 31).

వెంటికట్టు : చూ. పర్యా. అల్లిక. గడ్డితో కప్పే తీరు. చూ. చిత్రం 263.6 (కో. 12).

వెంటిడుపు : ఉ. ఎం_. చూ. పర్యా. గడ్డిమేటు. వెంటితో బిగించిన పెద్ద గడ్డికుప్ప (కో. 20, 49).

వెంటివేటరు : ఉ. వెంటేటరు. చూ. రూ. ఎంటిలేటరు (కో. 50; తె. 6).

వెంకెవిల్లిరాయి : వేంకెవిల్లి గ్రామంనుంచి వచ్చే చలవ రాయి (చూ. ఎర్రరాయి : Marble). (తె. 40).

వెంటేకు : ఉ. ఎంటేకు. చూ. పర్యా. చెన్నంగి. టేకు జాతికిచెందిన చెట్టు. దీనికొయ్య గృహనిర్మాణద్రవ్యంగా బాగా పనికివస్తుంది. దీన్నే 'వెంటాకు, వెంటేకు, వెట్టేకు' అవి కూడా పిలవబడుతుంది. Benteak, Venteak, White teak, *Lagerstroemia, lanceolata*, Wall., *L. parviflora*, Lendi. (రా. 7, 18, 28).

వెంటేపప : దర్వాజాలు, తలుపులు తయారు చెయ్యడానికి పనికి వచ్చే కలపనిచ్చే ఒక రకంచెట్టు (రా. 18).

వెంట్రేటు : చూ. రూ. ఎంటిలేటరు (తె. 3).

వెంట్లేటరుదర్వాజా : చూ.పర్యా. మూలజోడుచౌకోటు. పైన గాలికిటికీ ఉన్న ద్వారబంధం (తె. 7).

వెండిగోరు: (బ._గోట్లు). మొరివే తెలుపురంగు (కో.21).

వెదురు : ఉ. ఎదరు, (విణ. ఎదటి_.) యెదురు, వెదురు. (బ._ట్లు,_ట్లు). పర్యా. ఎల్తి, గడ, దాంబరు(కర్ణా). బొంగు1, బొంబు, మేదరి(కర్ణా/బద్ద) నిర్మాణద్రవ్యంగా సర్వసాధారణ వాడుకలోఉన్న తృణవిశేషం. స్థలబలాన్ని బట్టి రమారమి 60_70 అడుగుల ఎత్తువరకు పొదగా పెరుగుతుంది. కణుపులదగ్గర కొన్ని రకాలకు ముళ్ళు ఉంటాయి. జాతిభేదాన్నిబట్టి బోలుగా ఉండేభాగం ఎక్కువ తక్కువలతో ఉంటుంది. కణుపుల దగ్గర దొరికే గింజలను పేదలు తింటారు. ఈజాతిలో 'సాదనం' (చూ. కంక, ముల్లెం (చూ.ముల్లంపిడుం), కణాదిబొంగు, జాది వెదురు (*Dendrocalamus* hamiltonii, Man.) మొదలైన రకాలున్నాయి. సాధారణంగా దొరికే వెదురును 'Bamboo' అంటారు. (కో. 1_3, 5, 6, 8, 10, 12, 14_16, 18, 22_24, 26, 29_33, 35, 37_43, 47, 49, 50; తె. 1, 2, 5_8, 12, 13, 24, 26, 28_30, 38, 40, 42_44: రా. 1, 4, 5, 7, 8, 14, 15, 23, 28, 31).

వెనుగర్రకొమెర : ఉ. ఎన్గర్ర_. చూ. పర్యా. వడిమి కొమిరి. వెన్నుగాడిని మోసే కొమర (తె. 17).

వెనుగర్రపీట : ఉ. ఎను_. చూ. పర్యా. కొమరపీట. కొమరమీది పీట (తె. 4, 14).

వెను(గర్ర)సాలు : ఉ. ఎను_. కూనలను వెన్నుగాడి వెంటనే కప్పే తీరు (తె. 21).

వెనుగాదెదురు : ఉ. ఎనగాదెదురు. చూ. పర్యా. వెనుగాడిపోటీ. ఒక ఇంటివాకిలికి ఎదురుగా మరొక ఇంటి వెన్నుగాడి ఉండటమనే తప్పు. ఒకే వరసలో రెండిండ్ల వెన్నుగాళ్ళు ఉంటే ఈతప్పు పోతుంది. చూ. చిత్రం 325 (కో. 47).

వెనుగాడిగుజ్జు : ఉ. ఎనుగాడి-. చూ. పర్యా. కొమరగుజ్జ. వెనుగాడిని మోసే పెద్దగుజ్జ (కో. 38; రా. 5).

వెనుగాడిదోషం : ఉ. ఎను,_ఎన్ను. చూ. పర్యా. వెనుగాడిపోటీ. ఒక ఇంటివాకిలి ఎదురుగా మరొక ఇంటి వెన్నుగాడి ఉండటమనే తప్పు. ఒకేవరసలో రెండిండ్ల వెన్నుగాళ్లుఉంటే ఈ తప్పు పోతుంది. చూ. చిత్రం 325 (కో. 37, 41, 46).

వెనుగాడిపోటీ : ఉ. ఎను_. పర్యా. వెనుగాదెదురు, వెనుగాడిదోషం, వెన్జాపుపోటీ, వెన్నుపోటు, వెన్నుసూలి. ఒక యింటివాకిలి ఎదురుగా మరొక యింటి వెన్నుగాడి ఉండటమనేతప్పు. ఒకే వరసలో రెండిండ్ల వెన్నుగాళ్ల ఉంటే ఈ తప్పు పోతుంది. చూ. చిత్రం 325(కో. 40, 42_45; రా. 3, 10).

వెనుగాడిల్లు : ఉ. ఎను_. రూ. వెనుగానిల్లు. పర్యా. వెన్ను టిల్లు. వెన్నుగాడిగల ఇల్లు (కో. 37, 44; రా. 5, 7).

వెనుగానిల్లు : ఉ. ఎను_. చూ. రూ. వెనుగాడిల్లు (రా. 9).

వెనుగు : ఉ. ఎనుగు. చూ. రూ. వెదుగు (తె. 4, 13).

వెనుపెంక : ఉ. ఎనుపెంక. చూ. రూ. వెన్నుపెంక (తె. 11).

వెనుబద్ద : ఉ. ఎనబద్ద, ఎనుబద్ద. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి వడికప్పును మోసే కర్ర. చూ. చిత్రం 15.7 (కో. 18_24, 26).

వెనుబద్దగుజ్జు : ఉ. ఎను_. రూ. వెన్నుబద్దగుజ్జు. చూ. పర్యా. కొమరగుజ్జ. వెనుగాడిని మోసే పెద్దగుజ్జ (కో. 22).

వెనెలెటు : రూ. వెన్నిలైటు. చూ. పర్యా. గాలికిటికీ. వెలుతురు కోసం గోడల్లో ఎత్తువపెట్టే చిన్న కిటికీ (కో. 49).

వెన్జాపుపోటీ : ఉ. ఎంజాపోటి. చూ. పర్యా. వెనుగాడి పోటీ. ఒక ఇంటి వాలికికెదురుగా మరొక ఇంటి వెన్ను గాడి ఉండటమనే తప్పు. ఒకే వరపలో రెండిండ్ల వెన్నుగాళ్ల ఉంటే ఈతప్పు పోతుంది. చూ. చిత్రం 325 (రా. 12).

వెన్నిలైటు : చూ. రూ. వెనెలైటు (రా. 3).

వెన్ను : ఉ. ఎన్ను_. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి వడికొప్పును మోపేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 1, 3, 14, 15; తె. 2, 3, 36).

వెన్నుకమ్మి : ఎన్నుకమ్మి. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి వడికొప్పును మోపేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 8, 13).

వెన్నుకర్ర : ఉ. ఎనుకర్ర, ఎనుగర్ర, ఎనిగర్ర, ఎన్నుకర్ర, ఎన్నుగర్ర. చూ. పర్యా. వెనుగాడి. ఇంటి వడికొప్పును మోపేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 30; తె. 4_6, 14_20, 22_35, 37_40, 44).

వెన్నుకూన : ఉ. ఎన్నూన. వెన్నుమీద ఏరుచేకూన. చూ. చిత్రం 20.2. (తె. 27).

వెన్నుగాటి : ఉ. ఎవగాటి, ఎనుగాటి, ఎనుగాని, ఎన్నుగాటి. (ఐ_గాన్లు,_గాన్లు). పర్యా. కొప్పుకర్ర, చాపు[1](3). జంపు[3], తలపట్టి, పెండాపు. వెనుబిద్ద, వెన్ను, వెన్ను కమ్మి, వెనుకర్ర, వెన్నుగూటి, వెన్నుచెక్క, వెన్ను పట్టి, వెన్నుబాజు, వెన్నుమాను, వెన్నురవ్వ, వెన్ను వాపం, వెన్నుపరం, వెన్నుపాటి. ఇంటి వడికొప్పును మోపేకర్ర. చూ. చిత్రం 15.7 (కో.27_29, 32_35, 38, 39, 41_48; తె. 7_11; రా. 1, 13, 26, 28, 31).

వెన్నుగుజ్జు : చూ. పర్యా. కొమరగుజ్జు. వెనుగాడివిమోసే పెద్దగుజ్జు (కో. 3, 6, 28).

వెన్నుగూటు : ఎన్నుగూటు. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి వడికొప్పును మోపేకర్ర. చూ. చిత్రం 15 7 (కో. 50; రా. 2, 8).

వెన్నుచెక్క : ఉ. ఎన్నుచెక్క. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి వడికొప్పును మోపేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 11).

వెన్నుటిల్లు : చూ. పర్యా. ఎనుగాటిల్లు. వెన్నుగాడిగల ఇల్లు (కో. 11).

వెన్నుదూలం : ఉ. ఎన్ను—. పర్యా. గర్భదూలం, తల్లి దూలం. ముఖ్యమైనదూలం (కో. 15).

వెన్నుపట్టి : పెంటుకప్పు నడికొప్పునవేసే సున్నపుపట్టి. చూ. చిత్రం 16.2 (కో. 2).

వెన్నుపట్టె : ఉ. ఎన్నుపట్ట, ఎన్నుపట్టె. చూ. పర్యా. వెసుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 4—7, 9).

వెన్నుపెంక : ఉ. ఎన్ను—. రూ. వెసుపెంక. చూ. పర్యా. దోనెపెంకు. ఇంటి వెన్నుగాడి మీద పరిచేపెంకు. చూ. చిత్రాలు 19.3, 36, 73.14 (తె. 30, 31, 36).

వెన్నుపోటు : ఉ. ఎన్ను—. చూ. పర్యా. వెసుగాడిపోటీ. ఒక ఇంటి వాకిలికెదురుగా మరో ఇంటి వెన్నుగాడి ఉండటమనేతప్పు. ఒకే వరసలో రెండిళ్ల వెన్నుగాళ్లు ఉంటే ఈ తప్పు పోతుంది. చూ. చిత్రం 325 (కో. 14, 25, 28, 29, 32).

వెన్నుబిద్దగుజ్జు : ఉ. ఎన్ను—. చూ. రూ. వెసుబిద్దగుజ్జు (కో. 24).

వెన్నుబొజ్జు : ఉ. ఎన్నుబొజ్జు. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 16).

వెన్నుమాను : ఉ. ఎన్నుమాను. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర. చూ. చిత్రం 15.7(రా. 4, 5, 17).

వెన్నురవ్వ : ఉ. ఎన్నురవ్వ. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర. చూ. చిత్రం. 15.7 (కో. 2).

వెన్నువాసం : ఉ. ఎన్నువాసం, ఎన్నోసం. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర 15 7 (కో. 15, 17).

వెన్నుపరం : ఉ. ఎన్నుపరం. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర. చూ. చిత్రం 15.7 (కో. 15).

వెన్నుసాలు : ఉ. ఎన్నుసాలు. చూ. పర్యా. వెన్నుగాడి. ఇంటి నడికొప్పును మోసేకర్ర. చూ. చిత్రం 15.7 (తె. 21).

వెన్నుసూల : ఉ. ఎన్ను. చూ. పర్యా. వెనుగాడిపోటీ, ఒక ఇంటి వాకిలికెదురుగా మరో ఇంటి వెన్నుగాడి ఉండటమనేతప్పు. ఒకే వరసలో రెండిండ్ల వెన్నుగాళ్లు ఉంటే ఈ తప్పుపోతుంది. చూ. చిత్రం 325 (కో.32).

వెంపట : ఉ. ఎంపట. వెంబడి (రా. 12).

వెంపిలేటరు : చూ. రూ. ఎంటిలేటరు (తె. 22).

వెంపు : ఉ. ఎంపు. చూ. రూ. వేపు (కో. 21, 23).

వెలగ : ఉ. యలగ. 'ఎలగ' అనికూడా పిలవబడే ఒక మొక్క. ఇంటికి 'ముందు ములగ, వెనక వెలగ' ఉండకూడదంటారు. కాయలు తినడానికి, మొక్కలు కంచెమీద అల్లికపెట్టారు. Elephant apple, Wood apple, *Feronia elephantum*, Br., Sank. (కో. 3).

వెలంచు : ఉ. ఎంచు. బయటపైపునఉండే అడుగు అంచు (కో. 11).

వెలడ్పు : ఉ. ఎలడ్పు, ఎలెడ్పు. చూ. రూ. వెడల్పు (కో. 14; తె. 12).

వెలమ : ఉ. ఎలమ. చూ. పర్యా. చిర్మాని. దీన్నే 'కాకజంఘ, నేలవేము' అనికూడా అంటారు. 'చివికివెలమ' అనే ఈజాతికి చెందిన చెట్టును 'వెలమసంది' (*Andrographis paniculata*, Watts., *Anogeissus latifolia*, W. I., *Justicia paniculata*, Rox.) అనికూడా పిలుస్తారు. నిర్మాణద్రవ్యంగా ఉత్తమజాతికి చెందిన కలప ఈచెట్టునుండి దొరకుతుంది. కొయ్య చెదలుపట్టదు. నౌకానిర్మాణానికి గూడా ఈచెట్టు కలపను వాడ్తారు. కలపనిచ్చే మహావృక్షాల్లో ఇదిఒకటి. జనవరి—ఫిబ్రవరి నెలల్లో చెట్టు పుష్పిస్తుంది. రమారమి 30—35 అడుగుల ఎత్తువరకు పెరుగుతుంది. చేవగాఉన్న భాగం ముదురుగోధుమవన్నె ఉండే దీని మొదలు నిటారుగా వంకరలేకుండా పెరుగు

తుంది. Axle wood., *Conocsapus latifolia*, Roxb. (రా. 10, 14, 20, 21).

వెలాయం : (వెలి+ఆయం). ఉ.ఎలాయం. బయటికొలత (కో. 41; రా. 10).

వెలిగోడ : ఉ. ఎలిగోడ. బయటిగోడ (తె. 28).

వెలితి : ఉ. ఎల్తి. రూ. ఎల్దా, వెల్ది(2). చూ. పర్యా. సందు¹(1). రాళ్ల వరసల మధ్యనున్న స్థలం (కో.13, 16; తె. 35; రా. 11).

వెలిపిరి : ఉ. ఎలిపిరి. చూ. రూ. వలిపిరి (కో. 3, 7).

వెలి(పెళ్ల) : ఉ. ఎలిబెళ్ల. చూ. పర్యా. తొక్కుడు¹. గోడ కట్టేటప్పుడే ముమ్ముందు పెంచుకోడానికి ఆవవాల్తగా ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు వేర్చిన పెచ్చురాయి. చూ. చిత్రం 159.1 (రా. 4, 6, 8).

వెలుగద్ద : పెంకుటింటి కప్పులో వెలుతురుకై బిగించిన అద్దం (కో. 26).

వెలుగు : ఉ. ఎలుగు. రూ. వెనుగు, వెలుము. మధ్యమధ్య పుల్లలు మెదిగిన కంచె (కో. 4, 5, 10, 49; తె. 1, 3, 14, 15).

వెలుగుకిటికీ : చూ. పర్యా. గాలికిటికీ. వెలుతురుకోసం గోడల్లో ఎత్తువపెట్టే చిన్నకిటికీ (తె. 29).

వెలుగుదిద్దెం : చూ. పర్యా, గవాక్షం. వెలుతురుకోసం మిద్దె కప్పులో వెల్దివ రంధ్రం. చూ. చిత్రం 22.7 (తె. 8).

వెలుము : ఎలుము. చూ. రూ. వెలుగు (కో. 5).

వెల్తురు : ఉ. ఎల్తురు. బండరువేల్లో 6_7 అడుగుల ఎత్తున పెరిగే చిన్న ముళ్ళచెట్టు. ముళ్ళు కురచగా గట్టిగా ఉంటాయి. మానుగట్టిపోదెమ్మ, రోకలి తయారు చేయడానికి, తేలమన్ను రుబ్బుటలో ఉండే కొయ్యామ దిమ్మె కర్ర తాపికి, ప్రమాదాగ్రస్తాయ్, భూతిక్షరంగర లక్ష్మ, పాడి శుద్ధిలోని వాటి ప్రత్యేక లక్షణాలు : చిన్నగ్రు

సేద్రవైద్యంలో వాడుతారు. 'ఎల్తర, ఏడతర, వెలుతుడు, వెలుతురు' అనికూడా పిలుస్తారు. ***Dichrostachys cinerca***, W. & A. (కో. 40; తె. 14).

వెల్తురుకిటికీ : చూ. పర్యా. గాలికిటికీ. వెలుతురుకోసం గోడల్లో ఎత్తువపెట్టే చిన్నకిటికీ (తె. 7).

వెల్తురుగూడు : చూ. పర్యా. గవాక్షం. వెలుతురుకోసం మిద్దెకప్పులో పెట్టిన రంధ్రం. చూ. చిత్రం 22.7 (తె. 37).

వెల్తురుగూవ : చూ. పర్యా. కూవ. వెలుతురుకోసం గోడలో "ం ం" రూపంలో బిగించిన గూవపెంకులు (తె. 43).

వెల్తురుపొక్క : చూ.పర్యా. గవాక్ష¹(1). గోడలోపెట్టిన రంధ్రం; చువ్వలులేని కిటికీ. చూ. చిత్రాలు 27.7, 196-198 (తె. 7).

వెల్ది : (1) ఉ. ఎల్ద. ఆములోని కిందిపొయ్యికీ పైపొయ్యికీ మధ్యనున్న ఖాళీ (రా. 1, 6). (2) చూ. రూ. వెలితి (రా. 1).

వెల్దు : ఉ. యెల్దు. చూ. రూ. వెలితి (కో. 49).

వెల్ల : ఉ. ఎల్ల. పర్యా. ఓటుబాదు, తెల్లపూత, మన్నం పాలపూత, మన్నంపూత, మన్నంపాలపూత, మన్నపు పీటితో గోడలమీద పూమెపూత (తో. 8, 9, 13_15, 17_19, 21,23, 26, 30, 34).

వెల్లడి¹ : ఉ. ఎల్లడి చూ.పర్యా. వంటు(1). రాళ్లపరుపు మధ్యనున్న స్థలం (రా. 6).

వెల్లడి² : ఉ. ఎల్లడి. పర్యా. వెరతు. పొడిగాఉండే నెలను తానికొలత (రా. 28).

వెల్లడిపటి : ఉ. ఎల్లడి. రూలంమీదమేల మన్నెపొరలకోత నేసేపట్టి (కో. 27).

వెల్లిపట్టి : ఉ. ఎల్లిపట్టి. చూ. రూ. వెల్లిపట్టి. గోడ కడేభాగానికి మట్టిపూత వెయ్యకుండా వదిలేసిన

ముందుకు పొడుచుకొని వచ్చేటట్లు వేర్చిన వెచ్చురాయి. చూ. చిత్రం 159.5 (తె. 15).

వేదమూర్తి : చూ. పర్యా. సిద్ధాంతి. ఇంటి పట్టుబడికి ముహూర్తాన్ని, నిర్మాణపద్ధతులను, గోత్రంప్రకారం సూచించేవాడు (తె. 40).

వేవి : చూ. పర్యా. అరసందు. రెండిళ్ల మధ్యనున్న సందు. (రా. 24).

వేప : ఏప, యాప, యేప. రూ. ఈప. పెద్దమానయ్యే చెట్టు. దీని కలపను చూలాలుగా, దర్వాజా కమ్మీలుగా, తలుపుచెక్కలుగా వాడతారు. ఆకుపచ్చి ఎరువుగామంచిది. భిన్నభాగాలు వైద్యంలో వాడుకలో ఉన్నాయి. Neem or Margosa, *Azadiracha indica*, W. I., *Melia azadirachta*, Linn. (కో. 4, 14, 19, 23, 26, 29, 30, 33, 35, 37, 38, 41, 42, 47-49; తె. 7-9, 11, 15, 17-19, 25, 27, 29, 30, 33, 36-48; రా. 10, 15-18, 20-21).

వేపు : ఉ. ఏపు. రూ. వెంపు, వైపు. చూ. పర్యా. బాజు[2]. పక్క, వంక, వెంట (కో. 24, 25, 32).

వేరుశనగ : పెద్ద బండలను పగలగొట్టి తీసివరాయి (కో. 44).

వేరుశనగ : ఉ. ఏర్చనగ, ఏరిశెనగ. చూ. పర్యా. నేల వెనగ. దీన్నే ఇలాతికాయ, నేలవెపర, వల్లీ(కాయ), భూవెనగ, భీమవెనగ ఆవిధంగా పిలుస్తారు. దక్షిణ అమెరికాలో 16 వ శతాబ్దిలో ఇక్కడికి తేబడ్డది. ఒక వాణిజ్యపు పంట. కాయలు బండికి, ఆకు కప్పుకు, మానె పంటదిమముగా పనికివస్తాయి. Ground nut; pea-nut, *Arachis hypogaea*, Linn; Watts., Wild. (కో. 30. రా. 30).

వేర్పు : క్రి. చూ. పర్యా. కూర్పు[1] (1). వేర్చు. ఒకదానిపై ఒకటి క్రమంలో పేర్చు (రా. 31).

వైట్‌క్లే : (<ఆం. White clay) చూ. పర్యా. జేగురు సుద్ద. బాగా జీర్ణమైన పేలుడు రాళ్లనుంచి, (Igneous rocks) ఏర్పడి మట్టిరాళ్లు (Sedimentary rocks) శిథిలమైన సహజమృత్తికగా పరిణమించినప్పుడు ఏర్పడిన దీన్ని సాంకేతికంగా 'జిగుపమట్టి' (Clay) అంటారు. చెమ్మగిల్లటం, సాగటం, దీనికి సహజ లక్షణాలు. కాలక్రమాన ఇదే 'షేల్'గాను (చూ. నాపరాయి), 'పలక'గాను (చూ. సుద్దరాయి) మారుతుంది. ముఖ్యంగా అల్యూమినం సిలికేట్స్ అనే రసాయనిక ద్రవ్యాలవల్ల ఈమట్టి ఏర్పడుతుంది. ఇటికలు, కుండలు చేయడానికి ఈమట్టి చాలామంచిది (కో. 11).

వైపు : చూ. రూ. వేపు (కో. 26).

వైరుతీగ : (వైరు<ఆం. వైర్. Wire) చూ. పర్యా. తంతి[1]. ఉండేలుకు కట్టినతీగ. చూ. చిత్రం 81.4 (కో. 44).

వైశాల్యం : పర్యా. బిడుగు[2], పొడుగు వెడల్పుల కొలత; విస్తీర్ణం (కో. 32; తె. 6).

వొద్దు : చూ. రూ. పొద్దు (తె. 29).

వొరబెట్టు : క్రి. చూ. పర్యా. కుళ్లగించు. సాధనాలతో వేలము తిరగవేయు (తె. 26).

వొర్రేయు : క్రి. చూ. రూ. మొర్రేయు (తె 26).

వోవు : చూ. రూ. పోగు (కో. 5).

శ

శకటాబండి : చూ. పర్యా. కచ్చరం. గూడుబండి (రా. 31).

శంకు : ఉ. చెంకు, శంక, శెంకు, శెంఖు. రూ. సంకు. పర్యా. గంగమొగరం, పాలగుంజ, పూజకొయ్య, మూర్తంగుంజ, మూర్తంగెడ, మూలస్తంభం, సుంకు

ఉ. = ఉచ్చారణభేదం (=భేదాలు); కో. = కోపాటిల్లాలు; చూ. = చూడు; తె. = తెలంగాణ; పర్యా. = పర్యాయపదం (=పదాలు); రా. = రాయలసీమ; రూ. = రూపాంతరం; విణ. = విశేషణం; ఆం. = ఆంగ్లము; హిం. = హిందూస్తానీ

(ముగరం). కాప్రపద్ధతిలో చెక్కే గృహనిర్మాణానికి ఓంప్రథమంలో ఈశాన్యమూలను పాతే కొయ్య. దీన్ని మంచి రోజున పూజించి పని మొదలుపెడ్తారు. చూ. చిత్రాలు 154.2,155,156. (కో. 2, 3, 5, 6, 8, 10, 13, 14, 17_19, 23_26, 29, 32, 34, 37, 39; తె. 1, 3, 6, 7, 9, 10, 12, 28, 36, 39; రా. 4, 17, 20, 24, 25).

శంకుమూర్తం : శంకువు పాతే శుభసమయం (కో. 9; రా. 14).

శంకుస్థాపం : ఉ. శెంకుస్థాపం, సంకుస్థాపం. చూ. రూ. శంకుస్థాపన (కో. 13_15, 17_19, 23, 24, 26, 31; తె. 28).

శంకుస్థాపితం : చూ.రూ. శంకుస్థాపన (తె. 39; రా. 20).

శంకుస్థాపన : ఉ. చెంకు_, శెంకు_, సంకు_, _థాపన, స్థాపన, స్థాపనం. రూ. శంకుస్థాపం, శంకుస్థాపితం. పర్యా. దాడస్థాపన. గృహనిర్మాణానికి ముస్మొందుకట్టిన వేదికలో శంకుక్రమ మంత్రపూర్వకంగా పాతటం (కో. 2, 3, 5, 6, 8, 10, 12, 25, 29, 34, 37, 39; తె. 7, 9, 10, 12, 15, 30, 36; రా. 4, 17, 24, 25).

శంఖంమెట్టు : చూ. పర్యా. వత్తగుల్ల(కైవారం)మెట్టు. కింద విశాలంగా పైకి పోనుపోను పన్నగా సుతిమెరిగిఉండే మెట్టు (కో. 43).

శరీల్రాతు : చూ. పర్యా. అఖండశిల(రాయి). గోడలుకట్టే టప్పుడు చిన్నవైన ఇటికలను రాళ్లను మధ్యలుంచి సందులు తప్పించి పక్కాల మూలల్లో బలంకోసం ఉంచే పొడుగాటి పెద్దరాయి. చూ. చిత్రాలు 47,160.6 (తె. 25).

శలాకు : చూ. పర్యా. చెవాలి. పొడుగాటి కామగల ఒక రకం పార. మట్టి తవ్వకానికి స్థంభంగా ఉన్నచోటను ఎత్తి పోయడానికి పనికివచ్చే పరికరం. చూ. చిత్రం 136 (కాచి1).

శాక : ఉ. శాఖ. చూ. పర్యా. వెగ. మేటి, మేటిమి (తె. 22; రా. 4).

శాకం : చూ. పర్యా. కాక. వెగ, మేటి (రా. 21).

శాణం : చూ. రూ. పేవం (కో. 8).

శాపవ : శాపం (తె. 5).

శాబాదిరౌతు : ఉ. చాపాటి_, చాపాడి_, చాళిచే_, చాళాకి_, చాటాకు_, చాటాడు_, చాదరి_, చావాకి_, శాళాకి_, -దు_, షాబాదు_. తెలంగాణాలోని శాబాద్ గ్రామప్రాంతం నుంచి వచ్చే ప్రసిద్ధమైన చలవరాయి (చూ. ఎఱరాయి= Marble) పరుపురాయిగా ఇది ప్రశస్తం. ఇది సాధారణంగా పల్లపొడుపు, తెలుపు, గోధుమరంగు, పలుపు రంగుల్లో దొరుకుతుంది (తె. 5, 13, 18_23, 25_27, 29, 31, 33, 35, 38, 40, 43).

శాబాద్‌రాయి : ఉ. చాపాడు_, చావాడ_, శాళాడు_, శావాళ్_, శావాడు_, పాళాడు_, పేడాడు_, పాళాకు_. తెలంగాణాలోని శాబాద్ గ్రామప్రాంతం నుంచి వచ్చే ప్రసిద్ధమైన చలవరాయి (చూ. ఎఱరాయి = Marble) పరుపురాయిగా ఇది ప్రశస్తం. ఇది సాధారణంగా పల్లపొడుపు, తెలుపు, గోధుమరంగు, పలుపురంగుల్లో దొరుకుతుంది (కో. 38; తె. 3_10, 12, 16, 21, 28, 30_35, 36, 38, 41, 44).

శామ : చూ. పర్యా. చేమంతి. ఇంటి ఆవరణలో పెంచే పూలమొక్క. కంచెమద్ద ఆకర్షణకై పెంచుతారు. 'చామంతి, చేమంతి' అనికూడా పిలుస్తారు. Chrysanthemum, Chrysanthemum indicum, Watts, C. coronarium, W. I. (కో. 6).

శామాకు : ఉ. చెవాకు, చేమాకు, తేమాకు. చూ. పర్యా. గిలాకు. గోడమీది మన్ను మొదలైనవాటి తూలు (కో. 1, 5, 9, 10; తె. 3).

కాయిగొడుము : పెట్టుగా పంపు చేయటంకూడా ఉండే కొలమాన (కో. 38).

సద్దగం

వడ్డగం : కొలిమిలోని బొగ్గును పరిచేయడానికి వాడే ఇనప కమ్మి. ఒకవైపు కత్తిలాగా పట్టుకోడానికి వీలుగా వంచి ఉంటుంది (తె. 3).

వడ్డు : నువ్వుబట్టీలో మిగిలే గులక, మట్టి, బొగ్గుల మిశ్రమం (రా. 30).

వణికై : చెలకపార (రా. 4).

వంట్రింగు. (<ఆం. Centring). చూ. పర్యా. మూస. ఆర్చిలు, స్లాబులు మొదలైనవాటి నిర్మాణానికి పనికివచ్చే తాత్కాలికపు కట్టు. చూ. చిత్రం 77 (కో. 3, 30; తె. 1, 3, 4, 7, 15, 24, 36, 40, 42; రా. 17, 19, 22).

వత్తరుమిద్ద : చూ. పర్యా. యాసమూలమట్టం. వంకరగా ఉన్న మూలలు కొలవడానికి తాపీపనివాళ్లు వాడే త్రిభుజాకారపు రేకుపరికరం (తె. 13).

వత్తరువ : ఉ. వత్తరు. చూ. పర్యా. అటుకు1. వస్తువులు పెట్టుకోడానికి వీలుగా గోడలోపాతిన చిన్న గూటాలమీద ఇంటి కప్పుకింద అమర్చిన బల్ల. చూ. చిత్రం 168.4. (కో. 15, 16).

వత్తరువు(గోడ) : ఉ. వత్తరువు_, వత్రి_. చూ. పర్యా. చెన్న(గోడ). చుట్టుగోడలమీద ముక్కోణం ఆకారంలో కప్పునరపు కట్టిన చక్కగోడ. చూ. చిత్రాలు 17.3, 247.3 (కో. 3, 5, 6, 8, 9).

వత్తువ : చదువు, పాఠ (కో. 8).

వత్రం : ఉ. వత్రవ, వత్రవు. కాటుపారుం వసతికోసం కట్టిన కట్టడం (కో. 38, 42, 43, 45, 46; తె. 35; రా. 8, 11, 13, 28).

వదరు : క్రి. చూ. తూ. వరుసు (కో. 23).

వదిరిచేయు : క్రి. చూ. పర్యా. వెరుపు. ఎత్తుపల్లాలు సరిచేయు, చదునుచేయు (కో. 22).

వదురు : ఉ. వదరు. క్రి.చూ. పర్యా. వెరుపు. ఎత్తుపల్లాలు సరిచేయు, చదునుచేయు (కో. 15, 23; తె. 1, 3).

వతే : అరుదైన పన్నుల పేరు (తె. 41).

సద్ద : చూ. రూ. సజ్జ1. పర్యా. గంటి (కో. 43, 44, 48; రా. 2).

సనిగపార : చూ. రూ. చెలకపార (రా. 3).

సందకల్పిగోడ : చూ. పర్యా. ఆకిరి1. దూలాం మట్టం వరకు లేచినగోడ. చూ. చిత్రం 168.5 (తె. 26).

సంది : చూ. రూ. సందు (తె. 10, 21).

సందు1 : (1) పర్యా. ఉగ్గడి, ఉలువు1, ఎడం, ఎయ్యి, ఎస (1), కానా1(2), కాళీ, కుల్లా1, కొటము, గోర్జా, జాగా2, తొర్ర(2), దడ్డ, వెన, నొస, పర్ర2, బిందడి, బిముగు3, బెంది1, లొద్ది2(1), వెలితి, వెల్లడి1. రాళ్లవరసలకుమధ్య నువ్వు స్థలం. (కో. 3, 13, 19, 20, 28, 38, 39, 41, 43.48; తె. 7, 13, 21, 22, 25, 26, 29, 30, 39, 44; రా. 4, 7, 15, 20_22, 26, 29). (2). చూ. పర్యా. దడ్డ. గోడి కట్టేటప్పుడు రాళ్లమధ్య వచ్చే ఖాళీ. చూ. చిత్రం 160.5 (కో. 23).

సందు2 : రూ. సంది. పర్యా. గలి, జంతి. సన్నటి వీధి (కో. 26, 32; తె. 7; రా. 2, 3, 8, 10, 12,13).

సందు3 : చూ. పర్యా. గాడి1. గానుగరాతిచక్రం తిరిగే పన్నటి గుండ్రటి కాలవ. చూ. చిత్రం 54.13 (తె.3, 254,).

సందుకడీ : చూ.పర్యా. అడ్డగెనె. మొగరాలమీది దూలాల కింద పరచే అడ్డవాసం (కో. 29).

సందుగోడ : చూ. పర్యా. కడగోడ. ఇంటిపక్కగోడ. దీని తర్వాత గదులుండవు. చూ. చిత్రం 248 (తె. 7).

సందువలక : చూ. పర్యా. రీపరు(పల్లె). ఇంటికప్పు వేయడంలో వాడే పల్చని చెక్క. దంతులమధ్య బిగించేది. చూ. చిత్రం 268.1 (రా. 15).

సందుపోటీ : సందుకెదురుగా ఇల్లుండటమనే తప్పు. సందుకు ఎదురుగా కిటికీగాని, దర్వాజాగాని పెట్టితే ఈ తప్పు పోతుంది (రా.3).

సంబలోలా : భాగాలుగా కట్టిన ఇల్లు. చూ. చిత్రం 20 (తె. 27).

సందువాకిలి : చూ. పర్యా. దొడ్డివాకిలి. ఇంటి వెనుకనున్న ద్వారం; చిన్నది(రా. 32).

సందెన : చూ. పర్యా. చుట్టుగోడ. ఇంటికిచుట్టూకట్టిన గోడ (కో. 3).

సంద్ర : చూ. రూ. చేంద్రి (కో. 48).

సన్న : చూ. పర్యా. ఆపు[1]. రాతిపొరలు చీల్చేటప్పుడు గడ్డపారకింద మోపుకు పెట్టే ఉక్కుముక్క. చూ.చిత్రం 117 (రా. 12).

సన్నకండ్లజల్లెడ : చూ. పర్యా. సన్నజల్లెడ. మెత్తని పదార్థాలను జల్లించడానికి పనికివచ్చే జల్లెడ.కళ్లు చిన్నవి (తె. 37).

సన్నకర్ణి : చూ. పర్యా. కాడకర్ణి. డిజైన్‌పనికి వాడే చిన్న కరిణి (తె. 13, 16).

సన్నజల్లి : చూ. పర్యా. సన్నజల్లెడ. మెత్తని పదార్థాలను జల్లించడానికి పనికివచ్చే జల్లెడ. కళ్లు చిన్నవి (తె. 13).

సన్నజల్లెడ : పర్యా. సన్నకండ్లజల్లెడ, సన్నజల్లి.మెత్తని పదార్థాలను జల్లించడానికి పనికివచ్చే జల్లెడ. కళ్లు చిన్నవి (రా. 31).

సన్నతాపి : చూ. పర్యా. ఎదురాకుతాపి. సన్నగా పొడుగ్గా కోలగాఉండే రేకుగల చిన్నతాపి. సన్నపనులకు వాడేది. చూ. చిత్రం 85 (కో. 6, 33, 49, 50; తె. 19; రా. 29).

సన్నదూలం : చూ. పర్యా. గావిగకర్ర. గాముగరాతిని తగిలించే కొయ్యదూలం. చూ. చిత్ర 54.2 (తె. 38).

సన్నపవి : నగిషీపని (తె. 43).

సన్నపవితాపి : చూ. ఎదురాకుతాపి. సన్నగా పొడుగ్గా కోలగాఉండే రేకుగల చిన్నతాపి. సన్నపనులకు వాడేది. చూ. చిత్రం 85 (కో. 33).

పన్నవాసం : చూ. పర్యా. కాకివాసం. సన్నటివాసం. (కో. 32, 40).

సన్నసామాను : కట్టుబడిలోవాడే అడవి కర్రలు (కో.44).

సన్ని : చూ. పర్యా. బోద(రాయి) (2). నూరడానికి వచ్చే రాయి (కో. 7).

సన్నికాలు : చూ. పర్యా. బోచె(రాయి) (2). నూరడానికివచ్చే రాయి (కో. 16).

సన్నిగొడ్డ : నూరేరాయి (కో. 7).

సన్‌షేడు : (<ఆం. Sun-shade). ఉ. సవ్వైటు, సన్‌పేట్, సన్‌పేడ్, సన్‌వేటు. సన్‌వైటు, పన్‌వైటు. పర్యా. జల్లుపరదా, బోపన్[1], డాపా(2), పెటిక(2). సజ్జ[2](1). ఎండ, జల్లు తగలకుండా దక్షిణంగా కిటికీల మీదకు దించిన పలక. చూ. చిత్రాలు 25.11, 24.1 (కో. 9, 11, 13, 17–19, 21, 22; 24, 28–30, 32, 34, 35, 39, 45–50; తె. 5, 13, 15, 16, 19, 23; రా. 27, 31, 32).

సన్‌సెట్‌రాయి : (సన్‌వెట్ <ఆం. Sun shade). చూ. పర్యా. మోటీరాయి. కిటికీల పైభాగంలో ఎండా వానలు తగలకుండా గోడలోనుంచి ముందుపొడుచుకొని వచ్చేటట్లు బిగించిన రాయి. చూ. చిత్రం 241.2 (తె 6).

సపర : మూల. రెండుదిక్కుల మధ్యభాగం (కో. 40).

సపరం: ఉ. చపరు, చప్పర,చప్పరం, సప్పరం,సప్రం. (బ. సపరాలు, సప్రాలు. చూ. రూ. సపారం. (తె.11, 21, 26, 30, 37, 41; రా. 17, 18, 24).

సపరిగోడ : గడ్డికప్పువేసిన మట్టిగోడ. చూ.చిత్రం 248.1 (కో. 2).

సపారగోడ : పాట్టిగోడ (రా. 2).

సపారం : ఉ. చపార, చపారం,సపార, సోపారం. రూ. సవరం. పర్యా. కోడు[1], తట్టు, పాకుడు, సొల్పు[2]. వాలుగాఉన్న ఆకుకప్పు. చూ. చిత్రం 319.4 (కో.39–41, 43, 45, 46, 49; తె. 39, 40, 42, 44; రా. 2, 4, 31).

సపిరిగుర్రం : చూ. పర్యా. గుర్రపు కొయ్య. వంచే దించడానికి వీలుగా గోడలో వాటివ చివరచెక్కిన కొయ్య (కో. 3).

సపెర : చూ. పోతువాసం. మరవాసంలో తగిలించే మర చెక్కివవాసం. చూ. చిత్రం 257.1 (కో. 15).

సపోటు[1] : (<ఆం.Support). ఉ.సపోట్టు. సపోట్రు. సపోర్టు. చూ. పర్యా. పోటీ[1](1). కట్టుబడిసమయంలో దర్వాజాలు మొదలైనవి కదలకుండా నిలపటానికి రెండు కర్రలను పైపైపువ బిగించికట్టికించ పంగటించి నిలిపిన తాత్కాలికపు ఏర్పాటు. చూ. చిత్రం 172.5 (కో.6, 8; తె. 18, 20; రా. 2, 4, 8, 13, 20). (2) చూ. పర్యా. తన్ను(3). మూసపోటీకి విలిపివకర్ర. చూ.చిత్రం 77.2 (తె. 28).

సపోటు[2] : (ఉ. సపోట్లు). పర్యా. ఆపు[3], తనుసు[2], తన్ను(1), తరం[4], తాము, దండిగోడ, దాపు[1], దిమ్మె, పడికట్టు, పోటికట్ట, పోటీగోడ, బటువు[2],బోటు[1],మదద్, మేరువు[3],బట్టీగోడలుపక్కలకువాలిపోకుండాపోటీగాకట్టిన చిన్న గోడ. చూ. చిత్రాలు 59.6, 69.5 (కో. 5, 15, 25; తె, 24; రా. 31).

సపోటుకర్ర : చూ. పర్యా. కత్తిగర్ర. పోటీగా పెట్టిన కర్ర (కో. 6, 8).

పప్ప : చూ. పర్యా. సీల(1). గామగ చక్రం బెసగకుండా బిగించే కొయ్యాముక్క (కో. 9).

పప్పటరాయి : (పప్పట = చప్టా<తె. పపాట, హిం, పపాద్) రూ. చప్పట్రాయి. చూ. పర్యా. అమిగు రాయి. ఇంటి వేలమీదవరిచే పల్చనిరాయి. చూ. చిత్రం 170.1 (రా. 8).

పప్పిండ : చూ. పర్యా. ఆడుగురాయి. ఇంటి నేలమీద పరిచే పల్చని రాయి (రా. 17, 18).

పప్పేడ్రంగు : (పప్పేడ్<హిం.). చూ.పర్యా. తెఱుపు[1]. పేర్నపట్టితలోని మూడవర్ణాల మొత్తపు రంగు (కో. 43).

పబ్బాండ : చూ. పర్యా. కప్పుబండ. ఇంటి కప్పుకు వాడే రాయి (రా. 18).

పబ్బు : చూ. పర్యా. బండపేరు. మూడెకరాలకొలతలో ఒకవైపు మొదలెట్టి ఒకవైపు చివర్లో

కణుపుంటుంది. రాతికి కన్నాలు వెయ్యడానికి, కన్నాల్లో మందు కూరడానికి పనికివచ్చే పరికరం. మొనగలభాగం గుండ్రగాను కణుపుమీదిభాగం పలకలుగా ఉంటుంది (తె. 3).

సబ్బు : చూ. పర్యా. కంటు[1](1). రాతి కూచాలమీద అర్ధ చంద్రాకారపు సొట్టలాగా మలిచిన గుంట. చూ.చిత్రం 223.1 (తె. 30).

సమట్టం : (సమ+మట్టం). పర్యా. సరిలెవెల్. సమానమైన మట్టం (కో. 50).

సమంట్టం : స్తంభం (రా. 31).

సమసందు : ఉ. సవఁసందు. పర్యా. సరిసందు. రాతి పేర్పులో ఒకదానికొకటి ఎదురుగా వచ్చేసందు (రా. 8, 16, 28).

సమాటం : చూ. పర్యా. బరాబరి. సమానం (రా. 6).

సమానచెత్తు :(చత్తు <హిం. చత్) .వాలులేకుండాచదునుగా ఉన్న పెంకుకప్పు (తె. 31).

సమానపాటు : కూచాలు ఒకే వరసలో ఉండటం(కో.37).

సముద్ది : చూ. పర్యా. ఎచ్చు. అధికం (రా. 30).

సంపతిగీత : నాపరాళ్ల పరుపులో అతుకులమీద తాడుతో కొట్టే గీత (తె. 29).

సంపెట : చూ. రూ. పమ్మెట (రా. 28).

సంబం : చూ. రూ. స్తంబం (రా. 30).

సంబెట : చూ. రూ. సమ్మెట (తె. 37).

పమ్మెట : ఉ. సమ్మెట, పమ్మిటి. రూ. సంపెట, సంబెట: రాతిపనివాళ్లు వాడే పెద్దపెజు సుత్తె (కో. 1-3, 8, 9, 11, 13, 16, 17, 33, 36, 37, 42, 43; తె. 7, 25; రా. 2, 5, 8, 13-15, 17, 23, 24, 27).

పంపారి : చూ. పర్యా. యజమాని. ఇంటి సొంతదారు (కో. 9, 17).

శరద్దుగోడ : చూ. పర్యా. దొడ్డిగోడ. దొడ్డిపైభాగాని పొలాల్లోగాని ఒకేపైవున (హద్దుగా) కట్టిన చిన్నగోడ (కో. 19).

సరందూలం : (1). చూ. వర్యా. కడొత్తు. గుంటదూలానికి ఆధారంగా గోడలమీదవేసే చిట్టచివరి వాసం. చూ. చిత్రం 248.2 (తె. 17). (2) చూ.పర్యా.సరం1(1). పంచస్తంభాలమీద వేసే అర్ధవాసం. చూ.చిత్రం 275.5 (తె. 17).

సరప్పలక : దూలాలక్రింది మొగరాలను కలిపే వాసం (రా. 23).

సరప్పీట : మొగరంమీది సరప్పలక్రింద వేసిన పీట (తె. 19).

సరబోదె : దూలాలక్రింది మొగరాలనుతాకేపే అర్ధవాసం (రా. 23).

సరం1 : (1) రూ. సథాల. పర్యా.అడ్డదూలం, అడ్డపరం, పంచకమ్మి, పంచదూలం, బొండీకమ్మి, మోడుశ్రేణి, వసారాకడ్డీ, వసారాదూలం,వసారాపట్టె, వసాళీబొందు, శిరదూలం, సరందూలం. పంచ సంభాలమీదవేసే అడ్డ వాసం. చూ. చిత్రం 275.5 (కో. 47, 49, 50; తె. 18, 19, 21, 22, 29_31, 33, 37, 41; రా. 6). (2) చూ. పర్యా. తుళ్ళు1. కొమరల్లో ఒకటి (తె. 16. 19). (3) చూ. పర్యా. ఆసరకట్టె. దూలాల స్తంభాల మీదినుంచి పక్కళ్ళను కదలకుండా బిగించిన చెక్క (తె. 11).

సరం2 : థూ. తరం2. చూ. పర్యా. ఒంచె1. వడ్రంగి కోలాగా మడిచి కాళ్ళతో బిగ్గకు వేలాడదీసిన పాఠవం (కో. 37; రా. 11).

సరం3 : సరికాగల్గి దగ్గర్ల తిప్పలు దూర్చడానికి,తీయడానికట్టిన మట్టిపాము (తె. 1).

సరంకట్టె : (1) వడ్రంగము (వడ్రంగము) పాపే పట్టె (తె. 18). (2)దూలాల క్రింది దారుతుంక కింద వేసిన వాసం (తె. 33).

సరగది : చూ. సర్యా. గాదిమిది. అటుతరిక తడిక కప్పు మీద మట్టిపూత పూసే చూ. పటం 268. 284 (కో. 4).

సరంబీ : చూ. పర్యా. అటుకో. మొత్తంగా మొదటిరోజుకి పీంగా గోడతో పాటు చిన్న గూటాలమీద ఇటుకన్ను కింద అమర్చిన బర్లా. చూ. చిత్రం 164.4 (కో. 19, 22, 32; తె. 5).

సరంవాసం : ఉ. పరమాసం. గుడిపె వెనుగ్రతి సమాంతరంగా ఉండే పురుష వాసాంను మోసే వాసం (తె. 32).

సరసవట్టె : దూలాలపైన్న గుజ్జాపీటంమీదుగా వెనుగాడికిందుగా. వేసే వాసం (రా. 5, 8).

సరాకట్టు : ఏర్పాటు, మాట (రా. 4).

సరాతం : చూ. వర్యా. రంగుపార. చెవాల (చూ.) వంటి పొడుగాటి కామగల ఇనపపార. గాడుమన్నం తోడటానికి వాడేది (తె. 18).

సరాల : (బ. సరాళ్ల). చూ. రూ. సరం1(1) (తె. 28).

సరి : చూ. పర్యా. చొక్క(చెట్టు). ఇసుకవేల్లో. ఉప్పుటీరు గాని. ఉప్పుటీటిగాలిగాని బాగాతగిలే ప్రదేశాల్లో. విటారుగా 50 అడుగులఎత్తువరకు పెరిగే చెట్టు.ఎక్కువ సంవత్సరాలు కొట్టివేయకుండా పెంచిన చెట్టు లావుపాటి కొమ్మలను గూడావేస్తుంది.శలవ స్తంభాలకు,వాసాలకు, కంచెలకు, మంచి వాడుకలోకొస్తుంది. ఎండుకొట్టె. మంచి చెరకుగా. కట్టెను కాల్చితయారుచేసిన బొగ్గుకూడామంచిది. దీన్నే 'ఊలచెట్టు, చేమకు తొక్క వరప' అనికూడా పిలుస్తారు. The Beaf–wood tree, Beaf–wood of Australia, Casuarina, The Tinian pine, *Casuarina equisetifolia*, Forst; Watts. (కో. 31).

సరిక : ఉ. వరుసు. థూ. వరిగి. చూ. వర్యా. చొక్క(చెట్టు) ఇసుకవేల్లో. ఉప్పుటీటిగాని, ఉప్పుటీటిగాలిగాని బాగా తగిలే ప్రదేశాల్లో. విటారుగా 50 అడుగుల ఎత్తువరకు పెరిగే చెట్టు. ఎక్కువ సంవత్సరాలు కొట్టివేయకుండా పెంచిన చెట్టు లావుపాటి కొమ్మలనుకూడా వేస్తుంది. కలప స్తంభాలకు, వాసాలకు,కంచెలకు మంచి వాడుకలోకొస్తుంది. ఎండుకట్టె మంచి చెరకుగా, కట్టెను కాల్చితయారుచేసిన బొగ్గుకూడా మంచిదిగా. మంచిది. దీన్నే ఊలచెట్టు

చేమకు, చౌకు, సరవు' అనికూడా పిలుస్తారు. The beaf-wood tree, Beaf-wood of Australia, Casuarina, The tinian pine, *Casuarina equisetifolia*, Forst., Watts. (కో. 30, 31, 33, 34, 41; రా. 28).

సరికిచౌక : సరికి, చౌక అనే సమానార్థక శబ్దాలు రెంటితో ఏర్పడిన జంటపదం. చూ. చౌక(చెట్టు). సరికి (కో. 38).

సరిగి : సరుగు. చూ. రూ. సరికి, సరివి (కో. 38, 41; రా. 1).

సరితావు : చూ. పర్యా. చక్కన. ఎదురు (రా. 7).

సరిపెట్టు : క్రి. చూ. పర్యా. పోల్చు. కుదుర్చు. సరిపోవు వట్లు చేయు (కో. 13).

సరిమందడి : (1) చూ. పర్యా. నాట్వాటు. గోడరాళ్లు ఒక వరవలూఉండి తూకం పరిపోయేటట్లు కట్టటం (కో.3). (2) చూ. పర్యా. మట్టపులాదు. సమానమైన మట్టంలో ఇటికలను విలువున అతికి కప్పుచేయడం (కో. 8).

సరిలెవెల్ : చూ. పర్యా. సమమట్టం. సమానమైన మట్టం (కో. 34).

సరివి : ఉ. పరివు. పర్వి. చూ. రూ. పరికి (కో. 6, 7, 14, 23, 25, 26, 28, 32; తె. 7).

పరివందు : (1) చూ. పర్యా. నాట్వాటు. గోడరాళ్లు ఒక వరపలో ఉండి తూకం పరిపోయేటట్లు కట్టడం (కో. 23). (2) చూ. పర్యా. పమపందు. కాలవేళ్వులో ఒకవాలికొకటి ఎదుర్కొనవట్టేపందు (తె. 20).

పరిహారము : పరిష్కారణం (కో. 16).

పరిహారము : (ఇంగ్లీషు హాల్). ఉ. పరిహరు. చూ. పర్యా. పరిమేర. ఊరిబ్లి (కో. 19, 23, 34; తె. 1, 7; రా. 3).

పరుపు : చూ. పర్యా. కుంపో. గోతుల కట్టడిలో వాడే [illegible] (రా. 26).

పర్యాయపదం : చూ. పర్యా. చౌక(చెట్టు). ఇసుక వేరిల్లో [illegible]

నిటారుగా 50 ఆడుగుల ఎత్తువరకు పెరిగేచెట్టు. ఎక్కువ సంవత్సరాలు కొట్టివేయకుండా పెంచిన చెట్టు లావుపాటి కొమ్మలనుగూడా వేస్తుంది. కలప స్తంభాలకు, వాసాలకు, కంచెలకు మంచి వాడుకలోఉన్నది. ఎండుకట్టె వంట చెరకుగా, కట్టెనుకాల్చి తయారుచేసిన బొగ్గు ఇంధనంగా మంచివి. దీన్నే 'ఈలచెట్టు, చేమకు, చౌకు, సరవు' అని కూడా పిలుస్తారు. The beaf-wood tree, Beaf wood of Australia, Casuarina, The tinian pine, *Casuarina equisetifolia*, Forst., Watts. (కో. 39).

సరుదు : క్రి. రూ. సదదు. చూ. పర్యా. అద్దలించు(1). కొయ్యసాధనాలతో మెల్లగాకొట్టు, బాదు (తె. 4.)

సరులు : సరిసంఖ్యలు (కో. 19).

సర్జా : చూ. రూ. సజ్జా(2) (తె. 10).

సర్పరేఖ : పిట్టగోడలో అమర్చే పవితనంగల తడిక (కో. 6).

సర్మరాయి : కుమర్లు గూవలనుసరిచేయడానికి వాడే చదుపు రాయి (తె. 37).

సర్వ : (1) చూ. పర్యా. చట్టి. చిన్న మట్టిపాత్ర (తె.13). (2) పీళ్ల కాచే లోహపు కాగు (తె. 30).

సర్వీస్(చెట్టు) : చూ. పర్యా. చౌక(చెట్టు). ఇసుకనేలల్లో, ఉప్పునీరుగాని, ఉప్పునీటిగాలిగాని బాగాతగిలే ప్రదేశాల్లో నిటారుగా 50 ఆడుగుల ఎత్తువరకు పెరిగేచెట్టు. ఎక్కువ సంవత్సరాలు కొట్టివేయకుండా పెంచిన చెట్టు లావుపాటి కొమ్మలుగూడా వేస్తుంది. కలప స్తంభాలకు, వాసాలకు, కంచెలకు మంచి వాడుకలోఉన్నది. ఎండుకట్టె వంట చెరకుగా, కట్టెనుకాల్చి తయారు చేసిన బొగ్గుఇంధనంగా మంచివి. దీన్నే 'ఈలచెట్టు, చేమకు, చౌకు, సరవు' అని కూడా పిలుస్తారు. The beaf-wood tree, Beaf wood of Australia, Casuarina, The tinian pine, *Casuarina equisetifolia* Forst., Watts. (కో. 17).

సర్వేకొలతరాయి : (ఫర్వే <లాం. Survey). చూ. పర్యా. గుమ్మంరాయి. గ్రామాలకు చివర, పొలాలకు,

స్థలాలకు వీధులకు మధ్య, హద్దులను సూచిస్తూ పాతిపెట్టిన రాయి (కో. 26).

సర్వేరాయి : చూ. పర్యా. గుమ్మంరాయి. గ్రామాలకు చివర, పొలాలకు, స్థలాలకు,వీధులకు మధ్య,హద్దులను సూచిస్తూ పాతిపెట్టిన రాయి (కో. 8, 32, 45).

సలగ : దర్వాజా పట్టెలమీద లతలు చెక్కడానికి వాడే పనిముట్టు (తె. 28).

సలప[1] : (1) ఉ. సల్ప. పర్యా. చరుచురాయి, చరుత్తుడు, చెక్క, చెక్కగుద్దుడు, తుంట[1]. మట్టిని మెత్తగా వల గొట్టడానికి, మట్టి పాత్రను దట్టించడానికి, కుమ్మర్లువాడే సాధనం. కొయ్యదిగాని, రాతిదిగాని కావచ్చు. చూ. చిత్రం 73.10 (కో. 44; తె. 3, 17, 27,30).(2)మా.పర్యా. గూటం[2](1). బేల్దారులూ వడ్రంగులూ వాడే కొయ్య సుత్తె. చూ. చిత్రాలు 98.147 (తె. 27).

సలప[2] : ఉ. సల్ప. రూ. సిలప. చూ. పర్యా. పేలిక(2). రాతిబండలోని పగలగొట్టబడిన పల్చని భాగాలు (తె. 11, 31, 32, 36, 41).

సలపన : (బ.-పన్లు). చూ. పర్యా. కచ్చు[2](3). అచ్చులో ఉన్న పచ్చియిటికకు నేలమీది పన్నపన్న రాళ్లు, మట్టి, అతికనందున ఏర్పడిన బుడిపె (తా. 16).

సలాక[1] : (1) ఉ. సలక, సలాకి, సతాకు. చూ. పర్యా. చువ్వ[1](1). లావుపాటి తీగ. చూ. చిత్రాలు 54.8, 123.4 (తె. 3, 10, 14_17, 19, 20, 22, 23, 25_27, 30, 33, 38; రా. 17). (2) ఉ. వలక. చూ. పర్యా. కమ్మి. కిటికీలో అడ్డంగాగాని విలువోగాని బిగించిన ఇనపకడ్డీ. చూ. చిత్రం 178.5 (తె. 23,28).

సలాక[2] : రూ. సలాకి. పర్యా. దట్టపగడం, దట్టవ(చెక్క). ఇండ్లలో తొలిచిన బెజ్జాలలో తుపాకిమందు కూరడానికి వాడే ఇనపకడ్డీ. చూ. చిత్రం 57.5 (తె. 16, 18).

సలాక[3] : చూ. పర్యా. షాకదిడ్డ. బల్లపు వలిపంచే గడ గొయ్యలమీద అడ్డంగా వరిచిన కర్ర (తె. 31).

సలాక[4] : పాంచెమీద పేర్చబడే (తె. 5).

సలాకి : (ఉ. శలాతువు)చూ. సలాక[2] (రా. 15).

సలికపార : ఉ. వలికెపార, పలికపార. చూ. రూ. చెలక పార (కో. 35, 38; తె. 36_38, 41_43, రా. 24, 25, 27_32).

సల్ప[1] : బేసుమెంటు తుంచి రెండడుగుల ఎత్తున రాళ్లతో కట్టిన అరుగుచూరు (తె. 32).

సల్ప[2] : పలచన (తె. 37).

సల్లు : పడలు (కో. 37).

సల్లువావ : ఉ. వల్లోవ. చూ. రూ. పొల్లావాన (కో. 32).

సవర : చూ. పర్యా. చదరం[1]. మెత్తన, మన్నన, ఎగుడు దిగుళ్లు లేకుండడం (కో. 12; తె. 21).

సవరదవం : ఉబ్బుపరచటం (కో. 32).

సవరం : మట్టిగోడ మధ్యలో దడికట్టుకు బిగించే కర్ర. చూ. చిత్రం 167.2 (కో. 2).

సవా : ఉ. పవ్వా. చూ. పర్యా. పాత. వాలాగోవంకు (తె. 29, 30).

సవాయిదూలం : పెద్ద కొమ్మెరమీది పిల్లదూలం (తె. 30).

సవారాజన : (<పమూరాచన) పదిమందిని పిలిచిపెట్టే భోజనం (రా. 30).

సవారి : పర్యా. కచడా, గుడారం[1], గూళ్ళు. బండిమీది గూడు (రా. 21, 23, 25, 29).

సవిర్లిల్లు : ఉ. పవెర్లిల్లు. చూ. పర్యా. చౌకపిల్లు. పొడుగు వెడల్పులకు సమానంగా ఉన్న నిట్రాలిల్లు. చూ. చిత్రం 9 (కో. 28; తె. 2).

సాగ : చిన్న మొక్క. దీని మధ్యంతర కొమ్మలు వరుసగా ... దీని వార వాలగట్టిది కాబట్టి అల్లెకాడుగా వాడుతారు. ... మూర్వా. మోరిట ... మంచి తీవ వార కాబట్టి అల్లెకాడు ... చూశ్రీ. అంటారు. ... (తె. 14).

సాగుడు : (క) ... వెడల్పుగా ... మన్నిక. చెక్క (కో. 4). (ఖ) ... పర్యా.

తాపు(2). బట్టీపైకి ఎక్కడానికి మెట్లకు బదులుగా కట్టిన వాలుగోడ (తె. 10).

సాగుడుమెట్టు : చూ. పర్యా. సాదామెట్టు. వలుపలకలగా ఉండే అడుగుతో వంకలు వంపులు లేకుండా నిటారుగా కట్టిన మెట్టు (కో. 6).

సాంచె : ఉ. సాంచ, సాంచా, సాంఁ, సాంచు, సాంచె (బ. సాంచీలు, సాంచులు, సాంచెలు). చూ. పర్యా. అచ్చు[1](1) ఇటుక, పెంకు, తయారీలో వాడే మూస. చూ. చిత్రం 79 (తె. 3, 5-14, 16_21, 23_26, 28_44).

సాంచెకాడు : (బ. -కాండ్లు). పర్యా. అచ్చుమేస్త్రి, అచ్చువాడు, తీతవాడు, సాంచె మనిషి, సాంచెవాడు, సాంచెతడు, మూతరికాడు. ఇటిక అచ్చుతీసే పనివాడు (తె. 28, 29).

సాంచెమనిసి : చూ. పర్యా. సాంచెకాడు. ఇటిక అచ్చుతీసే పనివాడు (తె. 31).

సాంచెరాయి : కట్టుబడితో ఉన్న ఆర్చీకింద ఆధారంగా విరిసిన రాతిపలక (ర. 25).

సాంచెవాడు : ఉ. సాంచోడు. చూ. పర్యా. సాంచెకాడు. ఇటిక అచ్చుతీసే పనివాడు (తె. 18, 30).

సాంచెతడు : (సాంచె + అతడు) (బ. సాంచెతడ్లు). చూ. పర్యా. సాంచెకాడు. ఇటిక అచ్చుతీసే పనివాడు (తె. 34).

సాటవాకొయ్య : చూ. పర్యా. వలగధకొమ్మ. వపికొయ్య (తె. 32).

సాటు : (1) మట్టిదిమ్మ (కో. 15). (2) ఇంటి లోపల పోయించే మట్టి (కో. 60).

సాట్వా : చూ. పర్యా. చదం[2]. బండి ఇరుసుమీద నిలిచే ఎలివు అడ వేపెలా (తె. 28).

సాణ : చూ. పర్యా. చిక్కుఇరప, పటుగుమేకలుగా వేర్చిన ఇటుక వేర్పు (ర. 4).

సాతిపం [illegible] కంటె పన్నుగా పొడుగ్గా గట్టిగాఉండే భాగం చాలా తక్కువ. పొడివేలల్లో బాగా [illegible]

సాదా : ఇనపబుట్ట కట్టడానికి వాడే తిన్నటి ఇనపచువ్వ (కో. 32).

సాదాఆర్చి : చూ. పర్యా. మట్టమార్చి. పైభాగం బిల్లపటుపుగా ఉండే ఆర్చి. చూ. చిత్రాలు 238, 240 (కో. 32, 39; తె. 3).

(సాదా)కారు : పట్టుకాపు, వేడి వస్తువులను పట్టుకోడానికి వాడే పనిముట్టు (కో. 3, 36).

సాదాకిస్తీ : చూ. పర్యా. గడ్డకిస్తీ. చట్రంతో సమానమైన మట్టంలో ఉండే కిస్తీ (తె. 36).

సాదాగూడు : చూ. పర్యా. చౌకంగూడు. నలుపలకలుగా ఉండే గూడు. చూ. చిత్రం 209 (తె. 9; ర. 15, 27, 32).

సాదాచట్రం : గుజ్జులమీద కొమరులు, వాటిమీద పీటలు, ఆపైన వెన్నుగాడి గల కప్పుచట్రం (కో. 32).

సాదాచిడీ : చూ. పర్యా. సాదామెట్టు. నలుపలకలుగా ఉండే అరుగుతో వంకలు వంపులు లేకుండా నిటారుగా కట్టిన మెట్టు (కో. 22).

సాదాతంతె : చూ. పర్యా. సాదామెట్టు. నలుపలకలుగా ఉండే అరుగుతో వంకలు వంపులు లేకుండా నిటారుగా కట్టినమెట్టు (తె. 18, 21, 23, 25, 27).

సాదాతలుపు : పర్యా. దినితలుపు, బోడితలుపు, బోడుతలుపు, మోటుతలుపు, చెక్కడప్పని చేయని తలుపు (కో. 2, 9, 14, 19, 29; తె. 1, 13, 15, 38; ర. 17, 25, 26, 29, 32).

సాదానిచ్చెన : దీన్నే "కాళ్లనిచ్చెన" (చూ.) అనికూడా పిలుస్తారు. చూ. చిత్రం 148 (తె. 30).

సాదామెట్టు : పర్యా. నిచ్చెనమెట్టు, లైనుతంతె, సాగుడుమెట్టు, సాదాచిడీ, సాదాతంతె, సాపుచిడీ, సాపుతంతె, సాపుమెట్టు. నలువలకుండగా అరుగుతో వంకలు వంపులు

లేకుండా నిటారుగా కట్టిన మెట్టు (కో. 18, 28, 37, 43; తె. 13, 16; రా. 31).

సాదారణకట్టు : చూ. పర్యా. కాశిరాయికట్టుబిడి. చెక్కని రాళ్లతో కట్టే పద్ధతి. చూ. చిత్రం 164 (రా. 3).

సాదారాయి : (సాదా < హిం. సాదా). చూ. పర్యా. దొంటురాయి. సాధారణంగా పునాదులునింపడానికి(కొన్ని సమయాల్లో గోడల కట్టుబడికి కూడా)వాడబడే చెక్కని రాయి. చూ. చిత్రం 164.2 (కో. 25, 26, 29). (2). చూ. నల్లబండ[2]. జిగురుమట్టి (Clay), 'షేల్' (Shale: చూ. నాపరాయి). తీవ్రమైన ఒత్తిడికి లోనుకాగా ఏర్పడిన ఈమస్టురాయి (Sedimentary rock) సమానాంతరంగా ఉండే బీటలవెంటనే పగులిస్తుంది. సాంకేతికంగా 'స్లేట్' (Slate) అనబడే ఈరాతి పల్చని పొరలను పలకలుగాను, ఇంటికప్పుడు రాయిగాను, వాడుతున్నారు. ఇది సాధారణంగా బూడిద రంగు, నలుపురంగుల్లోను, అప్పుడప్పుడు గోధుమ రంగులోను దొరుకుతుంది. ఇది మెత్తగా మన్నగాఉండి పాలిష్ తీసుకుంటుంది. ఇది బూడిదరంగురాయి(రా. 31).

సాదారౌతు : చూ. పర్యా. సాధురౌతు. చదునుగా మన్నగా ఉన్న రాయి (తె. 19, 23).

సాదాసు : మామూలు (తె. 29).

సానె : చూ. రూ. సారె (తె. 29).

